కాశ్యప శిల్పశాస్త్రము













ప్రచురణ
దేవాదాయ ధర్మాదాయశాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
తిలక్‌రోడ్,
హైదరాబాదు - 500 001.
1986

CI



కాశ్యపశిల్ప శాస్త్రము

2 వ భాగము

ప్రచురణ

దేవాదాయ ధర్మాదాయ శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తిలక్ రోడ్

హైదరాబాదు - 500 001.

1986

ప్రచురణ :-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
దేవాదాయ ధర్మాదాయశాఖ
బొగ్గుల కుంట తిలక్‌రోడ్,
హైదరాబాదు - 500 001

ప్రతులు - 1000

హక్కులు ప్రకాశకులవి

మూల్యము

సంపాదకవర్గము :

శ్రీ ఎస్-ఎమ్-గణపతి స్థపతి

ప్రధాన సంపాదకులు

తీయుతులు :-

(లేటు) స్వర్ణ సుబ్రహ్మణ్యకవి

వ్యాకరణ శిరోమణి నరసింహాచారి

మాడభూషి వెంకటరాఘవాచార్యులు

ఆహూరి శ్రీనివాసాచార్యులు

పెదపాటి నాగేశ్వరరావు

కట్టారి వీరభద్రశాస్త్రి

డాక్టరు వారణాసి రామమూర్తి 'రేణు'



నందమూరి తారక రామారావు

అశంస.

భారత దేశానికి నాటినుంచి నేటి వరకు ఖండాంతరాలలో గౌరవ ప్రతిష్టలు లభించడానికి కారణాలు భగవదున్ముఖమూ, భగవన్మహిమోజ్జీవితమూ నైన ఆర్షవైదిక, వాఙ్మయము, వసుధైవ కుటుంబ సిద్ధాంతానికి కట్టుబడిన ఉదార జీవిత విధానము, దానిని ప్రత్యక్షముగా ప్రతిబింబింప చేయు అద్వితీయ శిల్ప కళాన్వితమైన ఆలయ సంపద అనునవియే. వీనిలో ముఖ్యముగా ఆలయ సంపద, అందలి వైవిధ్యముతో కూడిన శిల్ప సౌందర్యము, నేటికీ వేలాది విదేశీ యాత్రికులను విస్మయానందాలలో ముంచెత్తుతున్నవనే తథ్యం విస్మరింపరానిది.

భారతీయ శిల్పం వేదాగమ సమ్మితమైనది. ఈ కళను వ్యాపింపచేసిన వారిలో మయుడు, విశ్వకర్మ, కశ్యప బ్రహ్మ, మొదలైన ప్రముఖ మహర్షులెందరో ఉన్నారు. వారందరూ శిల్ప శాస్త్రమునకు సంబంధించిన ఉత్తమ ప్రామాణిక గ్రంథములెన్నో రచించి యున్నారు. అట్టివానిలో 'కాశ్యప శిల్ప శాస్త్రము' ప్రసిద్ధి చెందినది. ఈ గ్రంథము తమిళ గ్రంథ లిపిలో, తాటాకుల గ్రంథాలలోను, నాగరలిపిలోనూ లభ్యమౌతుంది. అయితే తెలుగులో ఇంతవరకూ ఈ అమూల్యమైన గ్రంథము వెలువడలేదు. ఆ కొరత తీర్చేందుకు మా ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ వారు సంకల్పించుకొని శ్రీ.ఎస్.ఎమ్. గణపతి స్థపతి పర్యవేక్షణలో ఒక సంపాదక మండలి నేర్పాటు చేసి, ఆహోరాత్రులు శ్రమించి ఆ గ్రంథములోని రెండవ భాగమును ముద్రించి శిల్ప శాస్త్ర విద్యార్థులకూ, శిల్పశాస్త్ర అభిమానులకూ, ఎంతో సహాయము చేశారు. తెలుగు పాఠక లోకం ఈ గ్రంధరాజాన్ని అన్ని విధాలా అభిమానించి స్వీకరింప గలదని ఆశిస్తున్నాను.

ఈ గ్రంథము వెలుగుకు వచ్చుటలో సహకరించిన వారందరకూ నా అభినందనలు.

నందమూరి తారక రామారావు
(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)

N(1)




యతిరాజారావు

అభినందనలు.

మాదేవాదాయ శాఖ వారు కాశ్యప శిల్ప శాస్త్రమనే ఉద్గ్రంధాన్ని ముంద్రించి ఎన్నాళ్ళుగానో తెలుగు సాహిత్యానికి గల లోటును తీర్చినారు. తెలుగులో ఎన్నో శాస్త్ర గ్రంథాలూ, కావ్యాలూ, ఉన్నా శిల్పశాస్త్రము మీద ప్రమాణికాలైన పుస్తకాలు చాలా కొద్దిగా ఉన్నట్లు తెలుస్తున్నది. అందులోనూ కాశ్యప శిల్పం వంటివి లేవనే చెప్పాలి. ఆ కొరతను తీర్చుటలో, కాశ్యప శిల్పం రెండవ భాగాన్ని సులభమైన తాత్పర్యముతో తెలుగు లిపిలో ప్రచురించి మాదేవాదాయ శాఖ, కొంతవరకూ సహకరిస్తున్నందులకు నేనెంతో ఆనందపడుతున్నాను. ఇలాంటి ఉత్తమ గ్రంథాలను ప్రకటించడం ఎంతో శ్రమ వ్యయ ప్రయాసలతో కూడిన పని. మా డిపార్టుమెంటులో స్థపతి గారైన శ్రీ ఎస్. ఎమ్. గణపతి గారు తమ సంపాదక వర్గముతో శ్రమించి ఈ ఘనకార్యాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రంథములో శివుడు, పార్వతి, గణపతి, మొదలైన దేవతల నిర్మాణానికి సంబంధించిన వివరాలను చిత్రాలతో సహా అందించారు. ఇలాంటి మహా గ్రంథము శిల్ప కళను బోధించే అధ్యాపకులకూ, నేర్చుకొనే విద్యార్థులకూ, ఆ శాస్త్రము మీద అభిమానంగల పెద్దలకూ ఎంతో ఉపయోగించ గలదనడంలో సందేహంలేదు. ఈ మహత్కార్యాన్ని నిర్వహించిన వారిని అభినందిస్తూ ఈ గ్రంథాన్ని తెలుగు వారికి అంకితము గావిస్తున్నాను.

ఎన్. యతిరాజారావు

దేవాదాయ శాఖామాత్యులు



ఆముఖము.

భారతదేశం లలిత కళలకు కాణాచి, అందులోనూ శిల్ప, చిత్ర, సంగీత కళలకు దక్షణాది పుట్టిల్లనినచో సత్య దూరము కాదు. తమిళనాడు, కర్ణాటకం, ఆంధ్ర మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలు ఈ కళాసంపదతో నేటికీ ప్రపంచ వ్యాప్తంగా ఇక్కడకువచ్చే విదేశీయులైన కళా ప్రియులనూ యాత్రీకులనూ, ఆశ్చర్య చకితులను చేస్తూన్నాయి. రామేశ్వరం, మధుర, శ్రీ రంగం, తిరుపతి, శ్రీశైలం, సింహాచలము, వరంగల్, రామప్పగుడి, తాడిపత్రి, లేపాక్షి, అలంపురము, భద్రాచలం, ద్రాక్షారామము హళేబిడు, శ్రావణబెళగొళ, భువనేశ్వరం, జగన్నాధపురి, అజంతా, ఎల్లోరా, మొదలైన క్షేత్రాలలోనూ, కళాకేంద్రాల్లోనూ మనకు దర్శన మిచ్చే అత్యద్భుతాలైన ఆలయ యల్వాలు, మహోన్నతాలైన ఏకశిలా విగ్రహాలు, వర్ణచిత్రాల సౌందర్యాలు ఒలకబోసే గుహాల శాలు, మన పూర్వీకులు మనకు వదలిన అపార శిల్ప సంపదలో కొన్ని మచ్చుతునుకలు మాత్రమే.

భారతదేశానికి ఇక్కడి సంస్కృతికి, ఆత్మ వైదిక వాఙ్మయము. పురాణాలు ఆగమాలు, శాస్త్రాలు, దర్శనాలు మొదలైన సాహిత్యమంతా వేద రహస్యాలను మానవుల కందించే వివిధ సాహితీ ప్రస్థానాలు మాత్రమే. మానవుని మనుగడకు తోడ్పడే శాస్త్రా దులన్నీ వేద చోదితాలే. భగవత్ప్రేరితాలే. అలాంటి శాస్త్రాలలో ఒకటి శిల్పశాస్త్రం. ఇందులో వాస్తు, మూర్తి, చిత్ర, హస్తకళలంటూ అనేక భాగాలున్నవి. వీటి సమాహారమే శిల్ప శాస్త్రము. ఇది కూడా తదితర శాస్త్రాలకు వలె భగవదత్తమే. పలు విధాలైన అగమాలు, పురాణాలు, శాస్త్రాల రూపంలో ఈ శిల్ప శాస్త్రాన్ని భగవంతుడూ. మహాపురుషులూ మనకు అనుగ్రహించారు. మయ మతము, మానసారము, సుప్రభేదా గమము, కారణాగమము, అగ్నిపురాణం, కాశ్యప శిల్ప శాస్త్రము ఇవి ఈ నాడు

ప్రచారములోనున్న బహుకొద్ది గ్రంధాలు. ఎన్నియో లెక్కలేవి గ్రంధరత్నాలు ప్రజలు, ప్రభుత్వము వారి ఆదరణ లేక మరుగున పడి పోయి ఉన్నవి. వానిని వెలుగు లోనికి తేవలసిన అవశ్యకత ఎంతైన ఉంది.

శిల్ప వాఙ్మయములో కాశ్యప శిల్ప శాస్త్రానికి గల ప్రామాణ్యము ప్రాముఖ్యం అసాధారణమైనది. దీనిని సాక్షాత్తు పరమ శివుడే కశ్యప మహర్షికి ఉపదేశించాడు. ఇది 92 పటలాల మహాగ్రంధము. వీనిలో మొదటి 45 పటలాలు వాస్తు శాస్త్రానికి (Architecture) సంబంధించినవి. 46 నుండి 92 పటలాల వరకూ గల భాగము వివిధ దేవతా మూర్తుల నిర్మాణ విధిని వివరిస్తుంది. ప్రస్తుతము మేము పాఠకలోకా నికి అందించు చున్నది, విగ్రహ నిర్మాణమునకు సంబంధించిన రెండవ భాగము.

ఈ కాశ్యప శిల్ప శాస్త్రము మొట్టమొదటగా, పూనా ఆనందాశ్రమ ప్రచురణలలో 1926 సంll న ప్రకటించబడినది. దీనిని నాగర లిపిలో ప్రఖ్యాత విద్వాంసులు శ్రీ వినాయక గణేశ అప్టే పరిశోధించి ముద్రించారు. దానిలో 88 పటలాలు మాత్రమే లభ్యమవుతున్నాయి. కాగా దక్షిణాదిన తంజావూరు నందలి సరస్వతీ మహలు గ్రంధాలయములోని లిఖిత ప్రతిలో92 పటలాలు ఉన్నాయి. దానిని మాతృకగా గ్రహించి ఆను వంశికముగా శిల్పకళను అరాధిస్తూ వచ్చిన కొందరు సమర్థులైన శిల్పుల పరామర్శతో, సరస్వతి మహలు లైబ్రరీ వారు, ప్రజోపకారార్థమై తమిళ గ్రంథ లిపిలో ఈ కాశ్యప శిల్ప శాస్త్రాన్ని 1960 వ సంవత్సరాన సంస్కృత మూలము తమిళ వివరణతో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ వారు, కాశ్యప శిల్ప శాస్త్రమును తెలుగు భాషలో ప్రచురింపనెంచి, దేవాదాయ శాఖ స్థపతి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత అయిన శ్రీ ఎస్. ఎమ్. గణపతి స్థపతి అధర్యములో ఒక సంపాదక మండలిని ఏర్పారచారు. శ్రీ గణపతి స్థపతి సుప్రసిద్ధ శిల్పుల వంశానికి చెందిన ప్రతిభాశాలి. ఆయన పర్యవేక్షణలో ఎంతో శ్రమించి సమర్థులైన పండితులు సరళానువాదముతో తెలుగు లిపిలో ఈ గ్రంధాన్ని తయారు చేశారు.

ఈ గ్రంధములో కాశ్యప శిల్ప శాస్త్రములోని 46 వ పటలము నుండి 92 పటలముల వరకూ గల మూర్తి నిర్మాణ విధానాదులుచేర్చబడినవి. మొదటి 45 పటలాల్లోని వాస్తు భాగము చేర్చబడలేదు. ఇందులో క్రమముగా శివ పరివార దేవతలూ వాటి నిర్మాణ పద్ధతులు, శివలింగములు, వాని భేదములు, ఉత్తమ దశ తాళము మొదలు సప్తతాళముల వరకు వేరు వేరు విగ్రహాల నిర్మాణానికి చెప్పబడిన కొలతలు, ప్రమాణములు, అష్టాదశ శివ మూర్తులు వాని భేదములు వీనితోబాటు కడపటి పటలములలో, విగ్రహములు చేయటంలో ఉపయోగింప బడే దారు (కొయ్య) (మృత్తిక) మట్టి - సిద్ధపరిచే విధానము, ధ్వజస్తంభ నిర్మాణము, వర్ణ (రంగులు)

సంస్కార విధి, విగ్రహములకు పై పూతలు, సుధా (సిమెంటు) లేపనము, చండికేశ్వర లక్షణము, శివభక్తుల లక్షణములు మొదలైనవి వివరింప బడియున్నవి.

ఈ గ్రంథము ఎందరో శిల్పులకు, శిల్పశాస్త్ర విద్యార్థ్యయన పరులకు ఎంతగానో ఉపయోగపడగలదనుటలో సందేహములేదు. ఇలాంటి ఉత్తమ గ్రంథము తెలుగులో లేనట్టి కొరతను తీర్చిన గ్రంథ సంపాదక వర్గము వారు అభినందనీయులు.

గ్రంథ ముద్రణలో అక్కడక్కడ దొరలిన ప్రమాదములను పాఠకులు సందర్భాను సారము అన్వయించుకొనగలరని కోరుచున్నాను. తెలుగు పాఠక లోకము ఈ గ్రంధాన్ని ఆదరించి అభిమానించగలరని ఆశించు చున్నాను.

M.K.R. వినాయక్, I.A.S.

(కమీషనర్)



సంపాదకుని విజ్ఞప్తి

దేవాదాయ శాఖవారి తరపున ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డిగారు ఏర్పాటు చేసిన సర్వశ్రేయోనిధి ద్రవ్యముతో రూపధ్యాన రత్నావళి ప్రకాశితమైన వెంటనే ఈ కాశ్యప మహా శిల్ప శాస్త్రమును అచ్చు వేయడానికి నిర్ణయము జరిగింది. ముఖ్యంగా శిల్పులకు ఉపయోగపడే విధంగా దీని రెండవ భాగమును ముందుగా ముద్రించుటకు నిర్ణయించినాము. ఇందులో మూర్తి నిర్మాణ విధానము వర్ణింపబడినది. ఆంధ్ర దేశమున తెలుగులో శిల్ప శాస్త్రములు చాలా అరుదుగా కానవచ్చు చున్నవి. అందుచేత ఈ కాశ్యప శాస్త్రమును తెలుగు లిపిలో సరళభావార్థముతో ముద్రించడ మైనది.

భారత దేశములో ప్రాచీన కాలమున ఎన్నియో శిల్ప శాస్త్ర గంధములు, ఎందరో శిల్పాచార్యులూ ఉన్నట్లు శాస్త్ర ప్రమాణములు లభ్యమౌతున్నాయి. మత్స్యపురాణము 18 మంది వాస్తు శాస్త్రోపదేశకులను పేర్కొనగా అగ్ని పురాణం 25 గురు ఆచార్యుల పట్టిక నొసగినది. మానసార మను ప్రసిద్ధ శిల్ప గ్రంథములో ఆపట్టిక యింకా పెరిగి 32 గురు ఆచార్యులు లెక్కించ బడినారు. వారు

విశ్వకర్మా చవిశ్వేశః, విశ్వసారః ప్రబోధకః।
వ్రతశ్చైవ, మయశ్చైన, త్వష్టాశ్చైవ మనుర్మలః॥
మానవిన్మాన కల్పశ్చ, మానసారో, బహుశ్రుతః।
ప్రష్టాచమానబోధశ్చ విశ్వబో ధోనయస్తథా।
ఆదిసారో, విశాలశ్చ, విశ్వకాశ్యప ఏవచ॥
వాస్తుబోధో, మహాతంత్రో, వాస్తు విద్యాపతిస్తథా।
పారా శరీయ కశ్చైవ, కాలయూ పేమహా బుషిః॥

చైత్యాఖ్యుః చిత్రకః అర్యుః సాధకసారసహితః।
భానుశ్చేంద్రశ్చ లోకజ్ఞుః, సారాఖ్యుః శిల్పివిత్తమః।
తే ఏవ బుషయుః ప్రోక్తాద్వాత్రింశతి సంఖ్యయూ॥

మాన సారం –68–5 నుంచి 9 శ్లోకాలు.

ఈ విధంగా శిల్ప శాస్త్రమునకు భారతదేశంలో ఎనలేని ప్రచారం లభించినది. ఈ కాశ్యప శిల్పశాస్త్రమును తెలుగులో ప్రచురించుటకై ఒక సంపాదక వర్గమునేర్పాటు చేసిదానికి నన్ను ప్రధానసంపాదకునిగా నియమించినారు. ఈ శాస్త్ర ప్రకాశనమెంలో కష్టముతో కూడినపని. ఇందుకు మొదటగా ప్రామాణికములైన మాతృకలను సంపాదించ వలసి యుండెను. దాదాపు 60 ఏండ్ల క్రితమే దీనిని నాగరి లిపిలోపూనాలో ఆనందాశ్రమమువారు ముద్రించియుండిరి. అది కాక తంజావూరు సరస్వతీ మహాలు లైబ్రరీవారు అనేక తాటియాకుప్రతులాధారంగా 1960లో తమిళ గ్రంథ లిపిలో కాశ్యప శిల్పమును వివరణతో ప్రచురించి యుండిరి. ఇదికాక మా వంశములో మాపూర్వీకుల కాలమునుండియు భద్రపరచ బడిన తాళపత్ర గ్రంథ మొకటి యున్నది. వీటినన్నింటిని పరిశీలించి తగిన సాధు పాఠములను గ్రహించి సంపాదక వర్గములోని పండితుల సహాయంతో ఈగ్రంథమును సిద్ధ పరచడమైనది. మాతృక లుగా గ్రహించిన గ్రంథములలో స్పష్టంగా లేనివియు, అన్వయ కాఠిన్యము కలిగి నవియు నగుచోట్లలో ఆను వంశిక శిల్పిగా నాకు గల అనుభవము నుపయోగించి పండితుల ఆమోదముతో వీలైనంత వరకు సాధు పాఠములను రూపొందించినాము. ఈ మహత్కార్యములో సహకరించిన సంపాదక మండలి విద్వత్సభ్యులు :—

శ్రీయుతులు (లేటు) స్వర్ణ సుబ్రహ్మణ్య కవిగారు
శ్రీయుతులు వ్యాకరణ శిరోమణి శ్రీ నరసింహాచారిగారు
,, మాడభూషి వెంకట రాఘవాచార్యులుగారు
,, ఆశూరి శ్రీనివాసాచార్యులుగారు
,, వెదపాటి నాగేశ్వరరావుగారు
,, కల్లూరి వీరభద్రశాస్త్రిగారు
,, డాక్టరు వారణాసి రామమూర్తి రేణు గారలు

వీరుగాక యింకను మా ఎండోమెంటు సహ ఉద్యోగులు కూడ ఈ బృహత్కార్య నిర్వాహణలో నాకు తోడ్పడినారు. వీరందరకు సంపాదకుడిగా నేనెంతో ఋణపడి యున్నాను.

ఈ గ్రంథ ముద్రాపకులు శ్రీ మెస్సస్ వికాస్ ప్రింటర్స్ వారెంతో చక్కగా దీనిని ముద్రించియిచ్చినారు వారలకు నేను కృతజ్ఞుడను. గ్రంథములో కొన్నిచోట్ల ముద్రణదోషములు దొరలినవి. వానిని విషయసందర్భమున కనుగుణముగా సరిదిద్ది కొని చదుపుకొనగలరనివిజ్ఞులు సహృదయులగు పాఠకులకు విజ్ఞప్తి.

ఈ గ్రంధమును తెలుగు పాఠకలోకము అభిమానించి ఆదరించగలరని ఆశిస్తున్నాము.

విధేయుడు
యస్.యమ్. గణపతి స్థపతి
('శిల్పశాస్త్ర రత్నాకర' 'శిల్పకళానిధి', 'శిల్పకళావిద్వన్మణి')

అనుక్రమణిక

విషయము	పటసంఖ్య
1. పరివారవిధి	
(46 వ పటలము)	1—85
వృషభలక్షణము.	
అగ్ని.	
వీరభద్రుడు.	
వినాయకుని లక్షణము.	
షణ్ముఖుడు	
జ్యేష్ఠాదేవి.	
దుర్గ	
విష్ణువు	
సప్తమాతృకలు	
ఇంద్రుడు.	
అశ్వినీ దేవతలు.	
పితృదేవతలు.	
యముడు.	
రోహిణి.	
నైఋతి.	
అప్సరసలు.	
వరుణుడు.	
సప్తర్షులు.	
మరుత్తులు.	
రుద్రుడు. సోముడు	
క్షేత్రపాలకుడు.	
ఈశానుడు.	
ఆదిత్యులు.	
అనంతుడు.	
అర్కుడు.	
భవుడు.	
మరుత్తు.	
అప్సరసలు.	
గౌరి.	

విషయము	కాశ్యప శిల్ప శాస్త్రము	పుటసంఖ్య
	శర్వుడు.	
	విరించి.	
	శివోత్తవుడు.	
	భృగుపు.	
	ఈశాగస్త్యులు.	
	కౌశికైకనేత్రులు.	
	విఘ్నేశుడు.	
	సరస్వతి	
	లక్ష్మి.	
	ఏకరుద్రపశుపతి.	
	వసువులు.	
	మహాదేవుడు.	
	త్రిమూర్తులు.	
	కుబేరుడు.	
	ఇంద్రుడు.	
	కాలాగ్నిరుద్రుడు.	
	శ్రీకంఠుడు.	
	నాగదేవత.	
	భీమభూమి.	
	శిఖండవరుత్తులు.	
	ఉగ్రుడు	
	శనైశ్చరుడు	
	పీఠలక్షణము.	
	మహాపీఠలక్షణము.	
2.	**శివలింగలక్షణము.**	
	(49వ పటలము)	85—116
	లింగస్వరూపము.	
	చలాది లింగ లక్షణవులు.	
	శిలా గ్రహణ విధి.	
	శిలాగ్రహణస్థలవు.	
	శిలాలక్షణము.	
	శిలాగ్రహణవిధి.	
	శిలాగుణదోషవులు.	

విషయము	కాశ్యప శిల్ప శాస్త్రము	పుటసంఖ్య
	స్త్రీనపుంసక శిలాలక్షణములు.	
	త్రివిధ శిలోపయోగములు.	
	శిలాముఖము.	
	శిలాగ్రహణమున ఆచరింపదగినవి.	
	లింగమానభేదము.	
	నాగరాది లింగలక్షణములు.	
	ఆయాదిలక్షణము.	
	నవలింగాది లక్షణము.	
	లింగములో బ్రహ్మ విష్ణు రుద్రభాగములు.	
	పానవట్టము చేయువిధి.	
	నవలింగలక్షణము.	
	వర్ధమానలింగలక్షణము.	
	శివాదిలింగలక్షణము.	
	స్వస్తికలింగలక్షణము.	
	సర్వతోభద్రలింగము.	
	సార్వదేశికలింగము.	
	ధారాలింగము.	
	ముఖలింగము.	
	స్థూలమూలలింగము.	
	ఆర్షలింగము.	
	స్వయంభూలింగము	
	బాణలింగము.	
	శివోవర్తనలింగము.	
3.	**లింగపీఠలక్షణము.**	
	(50 వ పటలము)	117—124
	నాగరలింగపీఠలక్షణము.	
	ద్రావిడ లింగపీఠలక్షణము.	
	వేసరలింగ పీఠలక్షణము.	
	పిండికా లక్షణము	
	పద్మపీఠము	
	భద్రపీఠము.	
	వేదిభద్రపీఠము.	
	వేదికాపీఠము.	

విషయము	కాశ్యప శిల్ప శాస్త్రము	పుటసంఖ్య
4.	పాదశైలాదిలక్షణము. (51వ పటలము.)	125—128
5.	లక్షణోద్ధారలక్షణము. (52వ పటలము)	129—139
6.	ప్రతిమా లక్షణము. (53 వ పటలము)	140—155
	అర్ధచిత్రాదిలక్షణము.	
	లోహజబీరబాదులు.	
	సుఖాసనాది పదునెనిమిదిమూర్తులు	
	నానావిధ మూర్తి మానములు.	
	జాత్యంశయోజనవిధి.	
	దినాదిగణనవిధి	
	యోని నక్షత్ర వారాదిఫలములు.	
7.	తాళభేదములు. (54 వ పటలము)	
	మూర్తినిర్మాణ మండపలక్షణము.	
	ఆచార్యశిల్ప కార్యములు.	
	ఉత్తమదశతాలాది మానములు.	
	ఆయాదేవతలకు తగిన తాళమానములు.	
8.	ఉత్తమదశతాళలక్షణము. (55 వ పటలము)	156—173
9.	మధ్యమ దశతాళ స్త్రీమాన లక్షణము. (56 వ పటలము)	174—183
10.	అధమ దశతాళ లక్షణము. (57 వ పటలము)	184—191
11.	ఉత్తమ నవతాళ లక్షణము. (58 వ పటలము)	192—193
12.	మధ్యమ నవతాళ లక్షణము. (59 వ పటలము)	194—195

విషయము	కాశ్యప శిల్ప శాస్త్రము	పుటసంఖ్య
13.	**ఉ. మ నవతాళ లక్షణము.**	
	(60 వ పటలము)	196—197
14.	**అష్ట తాళలక్షణము.**	
	(61 వ పటలము)	198—199
15.	**సప్తతాళలక్షణము.**	
	(62 వ పటలము)	200—201
16.	**మూర్తిస్థాపనవిధిః.**	
	(63 వ పటలము)	202—205
17.	**సుఖాసనమూర్తిలక్షణము.**	
	(64 వ పటలము)	206—217
	నవసూత్రములలో పూర్వసూత్రలక్షణము.	
	కటకహస్తము, సింహకర్ణహస్తము.	
	కర్తరీలక్షణము.	
	లింగమానాది లక్షణములు.	
	మకుటాది ఆభరణ లక్షణములు.	
18.	**సోమాస్కందమూర్తిలక్షణము.**	
	(65 వ పటలము)	218—224
	దేవీమానలక్షణము.	
	స్కందలక్షణము.	
19.	**చంద్రశేఖరమూర్తిలక్షణము.**	
	(66 వ పటలము)	225—235
	ప్రలంబ ఫలకా లక్షణము.	
	సూత్రస్థాన లక్షణము.	
	పూర్వాపర సూత్రమానములు.	
	దేవదేనీ లక్షణము.	
20.	**వృషభవాహనమూర్తిలక్షణము.**	
	(67 వ పటలము)	236—240
	సమభంగ అతిభంగ లక్షణములు.	
	ఇతరలక్షణములు.	

విషయము	కాశ్యప శిల్ప శాస్త్రము	పుటసంఖ్య
21.	**నృత్తమూర్తిలక్షణము.**	
	(68 వ పటలము)	241—256
	పూర్వసూత్రస్థానమానము.	
	అగ్నిపాత్రాది లక్షణము.	
	డమరుక లక్షణము.	
	ఇతర లక్షణములు మానములు.	
	అపస్మారలక్షణము.	
	పీఠలక్షణము	
	ప్రభామండల లక్షణము.	
	ద్వితీయ నృత్తలక్షణము.	
	తృతీయనృత్త లక్షణము.	
	చతుర్థ నృత్తలక్షణము.	
	పంచమ నృత్తలక్షణము.	
	షష్ఠనృత్తలక్షణము.	
	సప్తమ నృత్త లక్షణము.	
	అష్టమ నృత్తలక్షణము.	
	నవమ నృత్తలక్షణము.ు	
22.	**గంగాధరమూర్తిలక్షణ ము.**	
	(69 వ పటలము)	257—259
	మధ్యసూత్రాదిలక్షణములు	
	దేవీ లక్షణము.	
23.	**త్రిపురాంతక మూర్తి లక్షణము**	
	(70 వ పటలము)	260—268
	ఆభంగ సమభంగ అతిభంగలక్షణములు.	
	ఇతర త్రిపురాంతక భేదములు.	
24.	**కళ్యాణసుందరమూర్తి లక్షణము**	
	(71 వ పటలము)	269—272
	పార్వతిలక్షణము.	
	బ్రహ్మదేవునిలక్షణము.	
	విష్ణ్వాదులలక్షణములు.	
25.	**అర్ధనారీశ్వరమూర్తి లక్షణము**	
	(72 వ పటలము)	273—257

విషయము	కాశ్యప శిల్ప గ్రంథము	పుటసంఖ్య
26.	**గజసంహారమూర్తి లక్షణము.**	
	(73 వ పటలము)	276—279
27.	**పాశుపతమూర్తి లక్షణము.**	
	(74 వ పటలము)	280—282
28.	**కంకాళ మూర్తిలక్షణము.**	
	(75 వ పటలము)	283—294
29.	**హరిహరమూర్తిలక్షణము.**	
	(76 వ పటలము)	295—297
30.	**భిక్షాటనమూర్తిలక్షణము.**	
	(77 వ పటలము)	298—300
31.	**చండేశానుగ్రహమూర్తిలక్షణము.**	
	(78 వ పటలము)	301—302
32.	**దక్షిణామూర్తిలక్షణము.**	
	(79 వ పటలము)	303—307
	వ్యాఖ్యాన దక్షిణామూర్తి లక్షణము.	
	వీణాధర దక్షిణామూర్తి లక్షణము.	
	యోగదక్షిణామూర్తి లక్షణము.	
33.	**కాలసంహారమూర్తి లక్షణము.**	
	(80 వ పటలము)	303—312
34.	**లింగోద్భవమూర్తి లక్షణము.**	
	(81 వ పటలము)	313—315
35.	**వృక్షసంగ్రహణవిధి.**	
	(82 వ పటలము)	316—322
	త్రివిధ వృక్ష లక్షణములు.	
	శూలమునకు యోగ్యమైన వృక్షములు.	
	గ్రహింపతగినవి వర్జింపదగినవి.	
	వృక్షగ్రహణమున ఆచార్యశిల్పులు చేయదగినకార్యము.	

విషయము	కార్యపల్ప కాత్రము	పుటసంఖ్య
	వృక్షముఖ నిర్ణయము	
	వృక్షచ్ఛేదన శుభాశుభములు.	
	వృక్షములను కర్మాగారమునకు గొనివచ్చువిధానము.	
36.	**శూలదారునిర్మాణవిధి.**	
	(83 వ పటలము)	332—338
	శూలదారులక్షణము.	
	స్థానకబింబము.	
	ఆసన బింబము.	
	దేవీశూలమునందలి విశేషము.	
	ఉపశూల లక్షణము	
37.	**శూలస్థాపనవిధి,**	
	(84 వ పటలము)	
	మండప లక్షణము.	
	గౌరీసహిత బింబవిశేషము.	
	అక్కడ చేయవలసిన కార్యక్రమము.	
	శివబింబ స్థానమున ఆచార్యోచితకార్యములు.	
	స్థానకబింబ ఆసన బింబముల విశేషము.	
	ఆధారశిలయందు రత్నములుంచు విధానము.	
38.	**రజ్జుబంధన విధానము.**	
	(85 వ పటలము)	
	రాగి పట్టీతో శూలదారు బంధన పద్ధతి.	
	అష్టబంధన ద్రవ్యమానములు.	
	రజ్జుపరిమాణ నిర్ణయము.	
	నాడీసంఖ్యా వివరణము.	
	రజ్జులేపన పరిమాణము	
	రజ్జువేష్టనపద్ధతి.	
	హృత్పద్మ లక్షణాది కథనము.	
	త్రివిధ మృత్తిక లక్షణము.	
39.	**త్రివిధ మృత్తిక లక్షణము.**	
	(86 వ పటలము)	
	మృత్తికను సంగ్రహించువిధి.	

విషయము	కాశ్యప శిల్ప శాస్త్రము	పుటసంఖ్య

పలువిధముల మృత్సంస్కారము.
రజ్జు బంధన విధానము.

40. కల్కసంస్కారపద్ధతి.
(87 వ పటలము)

త్రివిధకల్కలేపనము.
పటాచ్ఛాదనవిధి.

41. వర్ణలేపన విధానము.
(88 వ పటలము)

వర్ణములు వాని జాతులు, అధిదేవతలు.
వివిధములైన వర్ణములు.
వర్ణోత్పత్తిస్థానములు.

42. సుధాబింబములకు ఉండవలసినవర్ణములు.
(89 వ పటలము.)

మిశ్రమవర్ణములు.

43. బింబముల వర్ణలేపనపద్ధతి.
(90 వ పటలము)

త్రివిధబంధములు వాని ఉపయోగములు

44. షడ్విధ వర్ణలేపనము.
(91 వ పటలము)

45. భక్తుల లక్షణము.
(92 వ పటలము)

చండికేశ లక్షణము. చతుర్విధ చండికేశ్వరులు.

సమాప్తము.

కాశ్యప శిల్ప శాస్త్రము
(ఉత్తర భాగము)

షట్చత్వారింశః పటలః

(పరివారః)

అథవక్ష్యే విశేషేణ పరివార విధిం క్రమాత్।
అష్టౌచ షోడశద్వేచ ద్వాత్రింశచ్చయధా క్రమమ్॥ 1

అంతర్మండలగైస్సర్వైః పరివారంనకల్పయేత్।
అంతర్మండల దేశేతు పరివారాష్టకం ద్విజ॥ 2

కలాస్యపరివారాంతర్మధ్య ప్రాకారే ప్రకల్పయేత్।
ప్రాకారేచ చతుర్ధ్వై ద్వాత్రింశత్పరివారకమ్॥ 3

తత్త్రత్వాకార మధ్యేవా సాలకుడ్యాశితేధవా।
ముఖాయామం వినాబీజం చతురశ్రీకృతే సతి॥ 4

నవాంశం విభజేద్బీజం అర్ధాంశేమూల హర్మ్యకమ్।
తధాదృష్టాన్య భాగేషు పూర్వాదిక్రమ యోగతః॥ 5

ప్రాచ్యాం వైవృషభస్సాధ్యః అనలస్త్వాగ్నేయ గోభవేత్।
దక్షిణే వీరభద్రశ్చ వామేచైవ వినాయకః॥ 6

కుమారం వారుణేదేశే జ్యేష్ఠంవైవాయుకోణకే।
ఏకబేరంతు వా యామ్యే నైబుత్యాంతు వినాయకమ్॥ 7

సౌమ్యేతు కేశవస్సాధ్యః తత్రకాత్యాయనీతువా॥
భాస్కరస్త్వీశ దిగ్భాగే తత్ప్రీతం ప్రతిమాతువా॥ 8

ఇంద్రానల శివాంశస్థాః పశ్చిమాభి ముఖాస్సిత్థాతాః।
రక్షోవారుణ వాయుస్థాః సర్వాశ్చ ప్రాఙ్ముఖస్థితాః॥ 9

విష్ణుశ్చేత్వాఙ్ముఖః సౌమ్యే దుర్గాచే ద్దక్షిణాననా।
మాతరస్సామ్య వక్త్రాస్యుఃవీరేశః పశ్చిమాననః॥ 10

మాతృవామస్థ విఘ్నేశః ప్రాచ్యాభి ముఖముచ్యతే।
ఆదౌహి ద్వితిభాగేవా అంశేచండేశ్వరాలయమ్॥ 11

త్రితిదండే బలిపీఠాగ్రే వృషస్థానం పరంభవేత్।
అపరే ధ్వజదండేన తయోర్మధ్యేఽష్ట భాజితే॥ 12

నవధాస్యాద్వృషస్థానం గోపురద్వార నిర్గతిః।
మండపాద్యాధ తన్నీవం వృత్తపీఠాంతరం భవేత్॥ 13

పరివారాష్టకం హ్యేవం షోడశంత్వధునాశృణు।
బీజేతు పంచ పంచాంశే శకభాగాదిషుక్రమాత్॥ 14

ఇంద్రాగ్నినౌచ వహ్నిశ్చ పితరశ్చయమస్తధా।
రోహిణీ నిబుతిశ్చైవ అప్సరోగణ ఏవచ॥ 15

వరుణో బుషయశ్చైవ వాయు రుద్రాస్తధైవచ।
సోమశ్చక్షేత్ర పాలశ్చ ఈశానశ్చాది భాస్కరః॥ 16

మూలగేహ సమీక్ష్యాన్ తాన్స్థాపయేత్తు ప్రదక్షిణమ్।
కర్ణ కాంశగతాన్ దేవాన్ ప్రాగ్దేశే పశ్చిమస్థితాన్॥ 17

పశ్చిమే ప్రాగ్వదనాన్ కల్పయేత్కల్ప విత్తమః।
షోడశంహ్యేవ మాఖ్యాతం ద్వాత్రింశదధునోచ్యతే॥ 18

చతుర్దసాల బీజంతు నందనంద విభాజితే।
బాహ్యేతు చతురష్టాంశేపూర్వాదిక్రమయోగతః॥ 19

అనంతోర్కభవశ్చైవ మరుతోఽప్సరసస్తధా।
గౌరీశర్వ విరించి శివోత్తమోభృగురీశ్వరః॥ 20

అగస్త్యః కౌశికశ్చైవ ఏకాక్ష్ణి విష్ణవేచ।
నరప్రతీచ లక్ష్మీశ్చ ఏకాక్షశ్చైకరుద్రకః॥ 21

పశుపతిశ్చవసవః మహాదేవస్తధైవచ।
త్రిమూర్తి ర్ధనదశ్చేంద్రః కాలాగ్నిరుద్రవేచ॥ 22

శ్రీకంఠో నాగదేవశ్చ భీమోభూమిః శిఖండకః
ఉగ్రశ్మనేశ్వరశ్చైవ ద్వాత్రింశత్పరివారకాః 23

అధాసు పృధివీస్థానే గౌరీస్థాపనమాచరేత్ 24

గౌరీస్థానేన్యసేత్సర్వం శేషంపూర్వవదాచరేత్।
అభ్యంతరాన్నాన్ సర్వాన్ స్థాపయేత్తు విశేషతః॥ 25

గౌర్యాస్తు వనమాలాథ విమానం వాధకల్పయేత్।
అన్యేషామపి దేవానాం విమానం వాథమంటపమ్॥ 26

మూలహర్మ్యప్రతిపాదంవా అర్ధంవా పాదమేవవా।
గర్భగేహ సమంవాపి గర్భార్ధం వాప్రతిపాదకమ్॥ 27

ప్రతిచతుష్పంచహస్తంవా పరివారాలయం భవేత్।
ఆభాససదనే తేనమానేనైవ ప్రకల్పయేత్॥ 28

శక్త్యాల యేతు యున్మానం గేఽహమేవం తధైవహి।
కారయేన్నాధికం గణ్యం విపరీతం విపత్కరమ్॥ 29

త్రైవర్గమండపాకారం చతుర్ద్వార సమన్వితమ్।
ఉక్తావాసం ప్రకర్తవ్యం శేషాణాంతు యధోచితమ్॥ 30

పరివారాలయంప్రోక్తం ప్రతిమాలక్షణం శృణు।
అధవక్ష్యే విశేషేణ పరివారవిధం శృణు।
పరివారాలయే ద్వారగర్భ మానేనైవభవేత్।
సకలానాంతుయున్మానం తన్మానం తత్రగృహ్యతే॥ 31

సర్వాసాందేవతానాంచ స్థానకం వాసనంతువా।
ద్వాత్రింశత్పరివారంతు జాతిహార్మ్యే ప్రకల్పయేత్॥ 32

భందేతు షోడశంఖ్యాతం శేషేతు అష్టకంభవేత్।
అధవాసర్వ హార్మ్యేషు సర్వంవాపరి కల్పయేత్।
జాత్యాయామాంశ కాదీని ప్రతిమాలక్షణోక్తవత్॥ 33

అథవృషభలక్షణమ్ :-

ఆదౌతు పరివారాణాం వక్ష్యేవృషభలక్షణమ్।
తుంగే పంచదశాంశేతు ఏకాంశంచాంగుళం భవేత్॥ 34

ద్వాత్రింశాంగుళాయామం గళాత్పృష్ఠావసానకమ్
మూర్ధాది గళపర్యంతం ధర్మమాత్రము దాహృతమ్ 35

తస్మాద్ధీవోచ్చమష్టాంశం శిరోచ్చం షోడశాంగుళమ్।
ఖురమానం ద్విమాత్రం స్యాత్తుంగమేవం ప్రకల్పయేత్॥ 36

శృంగాంతరంతు వస్వంశం శృంగోచ్చం చతురంగుళమ్॥
శృంగమూలవిశాలంతు చతురంగుళముచ్యతే॥ 37

అర్ధాంగుళం తదగ్రంతు వ్యాసంమూలాత్కృశం క్రమాత్।
కించి ద్వక్రసమాయుక్తా శృంగౌ బాహ్యాంతరేబుధ॥ 38

లలాటవ్యాసం నందాంశం ముఖవ్యాసం శరాంగుళమ్।
ఘనంచ తత్సమంఖ్యాతం నేత్రం ద్వ్యంగుళం భవేత్॥ 39

అత్యర్ధాంగుళ ముత్సేధం, మత్స్యాకృతి వద్భవేత్।
నేత్రమధ్యాత్లలాటోచ్చం వేదమాత్రము దాహృతమ్॥ 40

నేత్రాత్కర్ణ పర్యంతం పంచాంశం కర్ణదీర్ఘకమ్।
కర్ణమూల విశాలంతు ద్విమాత్రమితి కథ్యతే॥ 41

మధ్యవ్యాసం చతుర్మాత్రం అగ్రమంగుళవిస్తృతమ్।
ఘనమార్ధాంగుళంఖ్యాతం ఘ్రాణం సార్ధాంగుళాయతమ్॥ 42

వ్యాసమేకాంగుళం ఖ్యాతం గాఢంతత్సమముచ్యతే।
అంగుళం నాసికోర్ధ్వంతు తుంగమిత్యభిధీయతే॥ 43

ఆస్యం పంచాంగుళాయామం అధరోష్ఠంద్వయాంగుళమ్।
త్రిమాత్రం చోత్తరోష్ఠంచ యుక్తితః కల్పయేత్క్రమాత్॥ 44

జిహ్వాయామ విశాలోచ్చం త్రిద్వి ఏకాంగుళముచ్యతే।
గ్రీవావ్యాసో దశాంశః స్యాత్తన్మూల ద్వాదశాంగుళమ్।। 45

పృష్ఠగ్రీవస్య మూలస్య వ్యాసమష్టాంగుళం భవేత్।
పృష్ఠంగ్రీవాగ్ర విస్తారం షడంగుళముదాహృతమ్॥ 46

ककుదుచ్చం చతుర్మాత్రం తస్యవ్యాసం షడంగుళమ్।
గ్రీవాగ్రస్య ఘనంచాపి అత్యర్ధాంగుళముచ్యతే॥ 47

ककుదస్తు శరీరోచ్చం ద్వినవాంగుళముచ్యతే।
శరీరే మధ్యమేవ్యాసం చతుర్వింశాంగుళం భవేత్॥ 48

అపరేవ్యాసం భాన్యంశం శేషంయుక్త్యాసమాచరేత్।
వూర్వపాదోరుమూలస్య వ్యాసం పంచాంగుళం భవేత్॥ 49

తదూర్ధ్వాగ్రం చతుర్మాత్రం జంఘామూలంచ తత్సమవ్ం।
జంఘాగ్రం గుణమాత్రంస్యాత్ సార్ధాగ్న్యంశంఖురాస్మృతవ్ం॥ 50

అపరేచోరుమూలం స్యాత్వ్యాసం వైదశమాత్రకవ్ం।
అగ్రమష్టాంగుళం వ్యాసం. మూలవ్యాసం షడంగుళవ్ం॥ 51

జంఘాగ్రం శరాంగుళ్యం ఖురవ్యాసం త్రిమాత్రకవ్ం।
ఊరూపంచాంగుళాయామం జాను దీర్ఘంద్విమాత్రకవ్ం॥ 52

జంఘా పంచాంగుళం దీర్ఘం త్రిమాత్రంఖుర మానకవ్ం।
పుచ్ఛవ్యాసం త్రిమాత్రంస్యాత్ మూలాగ్రే సార్ధమాత్రకవ్ం॥ 53

పుచ్ఛం జంఘాగ్రసీమాంతం లంబయేత్ విశేషతః।
పుచ్ఛాగ్రేకేశ సహితే, వ్యాసం వేదాంగుళం భవేత్॥ 54

వాలాగ్రం ద్వ్యర్ధమాత్రం స్యాత్కేశదీర్ఘం యుగాంగుళవ్ం।
బీజాయామం విశాలంచ చతుర్వహ్న్యంశకం క్రమాత్॥ 55

ద్విమాత్రం ఘనమిత్యుక్తం శేషాయామం యుగాంగుళవ్ం।
ఉదరాదంగుళం వ్యాసం ఘనమిత్యభి ధీయతే॥ 56

స్థితం వా శయితం వాపి పద్మేవాభద్ర పీఠకే।
సుధయా చేష్టకాగర్భం శిలాజం లోహజంతువా॥ 57

ఘనం వాప్యఘనం వాపిలోహజం వృషభంకురు।
కించిద్ధీనం నకర్తవ్యం మానోన్మాన ప్రమాణకే॥ 58

తధాకర్త్రస్తు కర్తుత్వంతత్తల్లక్షణసంయుతవ్ం।
కర్తవ్యం విపరీతంచేత్ విపరీత ఫలప్రదా॥ 59

వృషభలక్షణం ఖ్యాతంశృణువహ్నేస్తు లక్షణవ్ం 60

అనలేశ్వర లక్షణమ్:-

ఉత్తమం దశతాలేన కర్తవ్యమనలేశ్వరవ్ం।
ద్విపక్తంత్వేక హృదయం ద్వినాసీచషట్కుక్షితు॥ 62

త్రిమేఖలం త్రిపాదంచ సప్తజిహ్వోభిరావృతమ్।
దక్షవక్త్రే చతుర్జిహ్వా వామవక్త్రే త్రిజిహ్వికా॥ 63

మేషారూఢంచతుః శృంగం జటామకుటమండితమ్।
దక్షిణేతు చతుర్హస్తం వామపార్శ్వే త్రిహస్తకమ్॥ 64

ఉషాశక్తి రగ్నిస్తథా (సుక్సు)వం దక్షిణోత్తరే।
(శక్తిమన్నంసృక్సు) వౌచభిభద్రై్వ దక్షిణేకరే)।
తోమరం వ్యజనంవామేఘృత పాత్రం విశేషతః ॥ 65

వపుఃస్వర్ణమిదం ఖ్యాతంనేత్ర పింగల సంనిభమ్।—
ప్రభామండల సంయుక్తం పద్మపీఠోపరిస్థితమ్।
దుకూలవసనో పేతం కల్పయేదనలేశ్వరమ్॥ 66

సప్తమాతృకా నామాని :-

బ్రాహ్మీమహేశ్వరీచైవ కౌమారీ వైష్ణవీతథా। 67

వారాహీచతథేంద్రాణీ చాముండా సప్తమాతరః। 68
దక్షిణేపక్షిణేచైవ వీరభద్ర వినాయకౌ॥

వీరభద్ర లక్షణమ్

చతుర్భుజస్త్రినేత్రశ్చ జటామకుట మండితః।
సర్వాభరణ సంయుక్తః శ్వేతవర్ణోవృషధ్వజః।
శూలాయుధభయశ్చాస్యభయం దక్షిణేతు కరద్వయే।
గదాచవరదంచాపి వామపార్శ్వే కరద్వయే,।
వీరభద్ర మితిఖ్యాతం బ్రాహ్మరూపంతతః శ్రుణు॥

చతుర్భుజేత్రినేత్రౌ చ జటామకుటమండితౌ।
సర్వాభరణ సంయుక్తౌశ్వేత వర్ణవృషధ్వజౌ॥ 69

సశూలాభయహస్తౌ చ దక్షిణేతు కరద్వయమ్।
గదావరదహస్తౌ చ వామపార్శ్వేకరద్వయమ్॥ 70

శ్వేతపద్మాసనాసీనౌ వటవృక్ష సమాశ్రితౌ।
చతుర్వక్త్ర చతుర్బాహు సంయుక్తౌ హేమసన్నిభౌ॥ 71

దక్షిణాభయశూలంచ వరదంచాక్షమాలికా।
సితపద్మాసనాసీనా హంసవాహనకౌతుకా॥ 72

జటామకుట సంయుక్తా పీతాంబర ధరావరా।
బ్రాహ్మీత్యేవ మాఖ్యాతా బ్రహ్మవృక్ష సమన్వితా॥ 73

చతుర్భుజాత్రినేత్రా చ అతిరక్తసమ్ప్రభా।
శూలాభయకరాసవ్యే వామేవరదహస్తకా॥ 74

జపమాలా సమాయుక్తా జటామకుట సంయుతా।
ఈశ్వరేణసమాహ్వేషా ఈశ్వరీతి ప్రకీర్తితా॥ 75

చతుర్భుజాత్రినేత్రా చ రక్తవస్త్రనిభాన్వితా।
సర్వాభరణ పంయుక్తా వాచికాబద్ధకుట్టిమా॥ 76

శక్తికుక్కుటహస్తా చ వరదాభయపాణికా।
మయూరధ్వజ వాహాచ ఉదుంబరసమాశ్రితా॥ 77

శంఖచక్రధరా దేవీవరదాభయపాణికా।
సుస్తనాచారువదనా శ్యామాచ సులోచనా॥ 78

పీతాంబరధరాదేవీ కిరీటముకుటాన్వితా।
రాజవృక్షం సమాశ్రిత్య గరుడధ్వజవాహినీ॥ 79

వైష్ణవీంకారయేద్దేవీం విష్ణుభూషణ భూషితామ్।
కరంజద్రుమ పంయుక్తా మహిషధ్వజవాహినీ॥ 80

చతుర్భుజాత్రినేత్రా చ పర్వాభరణభూషితా।
కిరీటముకుటో పేతా విద్రుమస్యనిభాననా॥ 81

అంకుశంచాభయం సవ్యేవామేవరదశక్తినీ।
కల్పద్రుమం సమాశ్రిత్య గజధ్వజ వాహినీ॥ 82

చతుర్భుజాత్రినేత్రాచ రక్తవర్ణార్ద్ర కేశినీ।
కపాలశూలసహస్తా చ వరదాభయ పాణినీ॥ 83

శిరోమాలాపరీతాచ పద్మపీఠో పరిస్థితా।
వ్యాఘ్రచర్మాంబరధరా నాగేంద్రాచ్ఛాదితస్తనీ॥ 84

దంష్ట్రాకరాలవదనా వటవృక్ష సమాశ్రితా।
చాముండాలక్షణం హ్యేవమేకబేరంచ తద్భవేత్॥ 85

దక్షపాదస్థితాః సర్వావామపాదంతులంబితమ్।
ఏవంవై సప్తమాత్యాణాం లక్షణం కథితంశృణు॥ 86

ఇతి కాశ్యపశిల్పే సప్తమాతృకాలక్షణం షట్చత్వారింశఃపటలః

సప్తచత్వారింశః పటలః

వినాయక లక్షణమ్

1. అధవక్ష్యే విశేషేణ వినాయకస్య లక్షణమ్।
పాదాద్యుష్ణిషసీమాన్తం చతుష్వ్యంశకం భవేత్॥

2. మూర్ధ్ని మస్తకసీమాన్త మంగులద్వయముచ్యతే।
తస్మాద్వైనేత్రసూత్రాంతం చతుర్మాత్రము దాహృతమ్॥

3. నేత్రసూత్రాన్ముఖాంత దీర్ఘమష్టాంగుల ముదీరితమ్।
గళాయామంత్రయంగుళంస్యాత్ హృదయాన్తం షడంగులమ్॥

4. హృదయాన్నాభిపర్యంతం షోడశాంగుళముచ్యతే।
నాభేస్తుమేఢ్రమూలాన్తం షడంగుల ము దాహృతమ్॥

5. ఊరుదీర్ఘం షడర్ధంస్యాత్ జానుదీర్ఘంగుణాంగుళమ్।
జంఘాచోరు సమందీర్ఘం గుణాంశం స్యాత్తలోదయమ్॥

6. సప్తాంగులం తలాయామమంగుష్టా గ్రావసానకమ్।
పాదాంగుష్ఠాయతం ద్వ్యంశం సార్ధాంశన్తు కనిష్ఠికా॥

7. తర్జన్యాది కనిష్ఠాంతం ప్రత్యేకన్తు యవోనకమ్।
త్రయోదశాంగులంబాహుః ప్రకోష్ఠన్తు నవాంగులమ్॥

8. తర్జన్యనామికేద్వేచ ఏకవింశయవాయతమ్।
కనిష్ఠాంగుష్ఠయోశ్చైవ దీర్ఘంసప్తదశంయవమ్॥

9. ద్వాదశాష్టానవాష్టాచ సప్తసంఖ్యా యవంక్రమాత్।
అంగుష్ఠాది కనిష్ఠాన్తం వ్యాసమిత్యభిధీయతే॥

10. తత్తద్వ్యాసప్రతిపాదంస్యాత్ నఖవ్యాసము దాహృతమ్।
నఖవ్యాసప్రతిపాదంస్యాత్ నఖదీర్ఘంతు వృత్తవత్।
(త్ర్యంశోధికం నఖవ్యాసాత్ నఖదీర్ఘంతు వర్తులమ్)॥

11. వేదంకరతలవ్యాసం మణిబంధం ద్వయూర్ధకమ్।
ప్రకోష్ఠకం యుగాంగుల్యం బాహువ్యాసం షడర్ధకమ్॥

12. బాహుమూలన్తు వస్వంశం హస్తకోష్టాంగులాంతకమ్।
సప్తాంగులంతుతన్నివ్నం ముఖమధ్యం దశాంగులమ్॥

13. హస్తమూలం షడంగుల్యం ద్వావింశత్యస్యదీర్ఘకమ్।
తదంగుల్యగ్రవిస్తారం సార్ధమాత్రం ద్విజోత్తమ॥

14. క్రమేణకృశతాహస్తే హస్తాగే సుషిరద్వయమ్।
వామదన్తాయుతం వేద మాత్రమిత్యభిధీయతే॥

15. దక్షిణేదన్తమూలంస్యాత్ వామం సమతలంభవేత్।
అధరస్యతునిష్క్రాన్తం లంబనం ద్వయమంగులమ్॥

16. నేత్రాయామంవిశాలంచ షడ్యవంపరికీర్తితమ్।
కంఠం భూతాంగులవ్యాస ముత్సేధం చైవతత్ భవేత్॥

17. అర్ధాంగులం ఘనంతస్య కర్ణమూలం ద్వయాంగులమ్।
యద్వద్గజాననం తద్వత్కర్తవ్యంతు ముఖంద్విజ॥

18. బాహుపర్యంత విస్తారం ద్వాత్రింశదంగులం భవేత్।
ఏకోనవింశదంగుల్యం కక్షాంతరము దాహృతమ్॥

19. స్తనాంతరందశాంగుల్యం హిక్కాయాస్తద్వదేవతు।
స్తనాక్షం ద్వియవవ్యాసం ద్వ్యంగులంస్తన మండలమ్॥

20. స్తనాధస్తాద్విశాలన్తు త్రిపంచాంగులముచ్యతే।
ద్వావింశదంగులంఖ్యాతం మధ్యోదర విశాలకమ్॥

21. నాభినిమ్నంవిశాలంచ అత్యర్ధాంగుల ముచ్యతే।
లింగాయామంగుణాంగుల్యంత స్యార్ధంతస్యవిస్తృతమ్॥

22. ముష్కాయామం విశాలంచ గుణాంగుళము దాహృతమ్।
ఊరువ్యాసన్తుభాన్వంశం జానువ్యాసం నవాంగుళమ్॥

23. జంఘామూలవిశాలన్తు సప్తమాత్రము దాహృతమ్।
నలకావిస్తృతంచాపి సార్ధత్ర్యంగుళ ముచ్యతే ॥

24. తలాగస్యతువిస్తారం సార్ధషణ్మాత్రమిష్యతే।
పార్ష్ణ్యయామం విశాలంచ గుణాంగుళముదాహృతమ్॥

25. ద్వాదశాష్టర్షిషట్పంచ యవంస్యాత్తుయధాక్రమమ్।
అంగుష్ఠాది కనిష్ఠాన్తం పానాంగుళ విశాలకమ్॥

26. తత్రిపాదం నఖవ్యాసం తదర్ధాయుతమండలమ్।
సాన్థకంవాసనంవాపి పద్మపీఠే విశేషతః॥

27. స్వదన్తదక్షిణేహస్తే వామహస్తేతులడ్డుకమ్
మోదకం గజహస్తేతు అంకుశం దక్షిణేకరే

28. వామహస్తేతుపాశంవా నాగంవాప్యక్షమాలికా
త్రినేత్రం హేమసంకాశం దుకూలవసనాన్వితమ్

29. ఆభఙ్గం సమభంగంవా స్థానకేతు ప్రకల్పయేత్
ఆసనంస్థానకంచేత్తు వామపాదన్తు శాయయేత్
(వామేతరంకుంచితంస్యాత్ ఊరుమూలస్థపార్ష్ణికమ్)

30. మానాంతరే మూర్ధ్నిపాదే పాదౌతు కుటికాంవినా
ఈషద్వ్రకతనుర్వామే కర్తవ్యన్తు విశేషతః
(మానసూత్రంతు మూర్ధ్నిస్యాత్ పాదయోరన్తరాళకే)

31. వ్యాళయజ్ఞోపవీతంచ కిరీటమకుటంతథా
కరండమకుటంవాపి జటామౌళిక మేవవా

32. సర్వాభరణసంయుక్తం ఏహాకాయం మహోదరమ్
ఏనం వినాయకంఖ్యాతం శృణు షణ్ముఖ లక్షణమ్

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే
వినాయక లక్షణం నామ సప్తచత్వారింశః పటలః

కాశ్యప శిల్ప శాస్త్రము ఉత్తర భాగము

46. వ పటలము

పరివారవిధి

1. ఇక పరివార కల్పన విధానము చెప్పబడుచున్నది. ఈ పరివారములు ఎనిమిది పదహారు--ముప్పదిరెండు అని మూడువిధములు.

2. అంతర్మండలము అను మొదటి ప్రాకారములోనేపరివారము కల్పించనవసరము లేదు. అంతర్మండలము అను మొదటి ప్రాకారములో అష్టపరివారము నుంచవలెను. లేక అంతర్హారములోనైన కల్పించవలెను.

3. మధ్యహారము అను ప్రాకారములో షోడశపరివారమునుంచవలెను. మూడవ ప్రాకారములో ఏమియు లేదు. నాల్గవ ప్రాకారమందు ముప్పదిరెండు పరివారములుంచవలెను.

4. ఆయాప్రాకారముల మధ్యలోగాని ప్రాకారము గోడనానుకొనిగాని వీటిని స్థాపించవలెను. దేవాలయ స్థలమునంత చదరముగచేసి

5. తొమ్మిదిభాగములు (ఎటుచూచిన) చొప్పున విభజించి మధ్యలోనున్న భాగములో గర్భాలయమును కల్పించవలెను. మిగిలిన భాగములలో ఎదార్చి నుండి మొదలుకొని

6. తూర్పున నంది, ఆగ్నేయమున అగ్నిదేవుడు, అతనికెడమవైపున నగ్ని దుర్గయు, అతని కెడమవైపున సప్తమాతృకలను స్థాపించవలయును.

7. వారికి దక్షిణమున వీరభద్రుడును, అతని కెడమవైపున వినాయకుడు నుండ వలెను. గణపతి ఒక్కడే యున్నచో నైఋతి దిక్కున నుండవలెను. పశ్చిమదిక్కున సుబ్రహ్మణ్యస్వామియు వాయువ్యమున జ్యేష్ఠదేవియు నుండ వలెను.

8. ఉత్తరమున విష్ణువుగాని కాత్యాయనినిగాని స్థాపించవలెను. ఈశాన్యదిక్కున సూర్యుని ఉంచవలెను. ఇట్లు విగ్రహములుండవలెను. విగ్రహములు గాక పోయినచో ఆయాదేవతలపేరున పీఠములనైన స్థాపించవలెను.

9. ప్రతివులైనచో వాటికి చిన్న దేవాలయములు కావలెను. పీఠములుమాత్రమే యైనచో గుడులక్కరలేదు. తూర్పు ఆగ్నేయము ఈశాన్యమునన్న దేవతలు పశ్చిమాభిముఖులై యుందురు.

10. నైబుతి–పశ్చిమ–వాయువ్యదిక్కునన్న వారు తూర్పుముఖముగ నుందురు. ఉత్తర దిక్కునన్నది కేశవుడైనచో తూర్పుముఖముగను, కాత్యాయనీదేవి యైనచో దక్షిణముఖముగ నుండును.

11. సప్తమాతలు ఉత్తరదిఙ్ముఖులై యుందురు. వీరభద్రుడు పశ్చిమముఖ ముగనుండును, మాతృదేవతల కెడమగనున్న గణపతి తూర్పుముఖుడై యుండును.

12. మొదటిప్రాకారములోగాని రెండవ, మూడవప్రాకారములలోగాని ఈశాన్య దిక్కున చండికేశ్వరుని ఆలయముండును. బలిపీఠమునకు ముందుగా మూడుదండములదూరములో నందియొక్క స్థానమును కల్పించవలెను.

13. దీనికి తరువాత అర్ధదండముదూరములో ధ్వజస్తంభముండవలెను. ఈ రెండిటికి మధ్యదూరమును 8 భాగములుచేసి 9 రకములుగానున్న కొలతలలో ఏ స్థానమునందైనను వృషభమును పెట్టవచ్చును.

14. గోపురద్వారము నుండి మండపమువరకు నున్న మధ్యస్థానములో వృషభపీఠము కల్పంపబడవలెను. ఇటు అష్ట పరివారము చెప్పబడినది. ఇక షోడశపరివారము చెప్పబడుచున్నది.

15. గర్భగృహమునుండి 5 భాగముల చొప్పున విభజింపగా తూర్పునుండి క్రమముగా (1) ఇంద్రుడు (2) అశ్వినులు (3) అగ్ని (4) పితృదేవతలు (5) యముడు

16. (6) రోహిణి (7) నిబుతి (8) అప్సరసలు (9) వరుణుడు (10) బుషులు (11) మరుత్తులు వాయువు (12) రుద్రులు.

17. (13) సోముడు (14) క్షేత్రపాలకుడు (15) ఈశానుడు (16) ఆదిత్యులు గర్భగృహములోని స్వామిని చూచుచుఉండినట్లు స్థాపించ వలెను.

18. వరుసగా తూర్పుననున్న దేవతలు పడమటివైపునకును, పడమటనున్నవారు తూర్పువైపునకును ముఖములుగల్గినట్లుగా కల్పింపవలెను.

19. ఇట్లు షోడశపరివారము చెప్పబడినది–ద్వాత్రింశత్ పరివారము చెప్పబడు చున్నది. నాల్గవ ప్రాకారమును 9×9 భాగములుచేయగా

20. వెలుపలి 32 పదములలో తూర్పుననుండి క్రమముగా (1) అనంతుడు (2) అర్కుడు (3) భవుడు (4) మరుత్తులు (5) అప్సరసలు

21. (6) గౌరి (7) శర్వుడు (8) బ్రహ్మ (9) శివోత్తముడు (1) భృగువు (11) ఈశానుడు (12) అగస్త్యుడు (13) కౌశికుడు (14) ఏక నేత్రుడు (15) వినాయకుడు.

22. (16) సరస్వతీ (17) లక్ష్మి (18) ఏకాక్షుడు (19) ఏకరుద్రుడు (20) పశుపతి (21) వసువులు

23. (22) త్రిమూర్తి (23) ధనదుకు (24) ఇంద్రుడు (25) కాలాగ్నిరుద్రుడు (26) శ్రీకంఠుడు (27) నాగదేవుడు (28) భీముడు (29) భూమి (30) శిఖండుడు

24. (31) ఉగ్రుడు (32) శనేశ్వరుడు అనువారు 32 పరివారము. వీరిలో పృథివికిబదులు గౌరీదేవిని గూడ స్థాపించవచ్చును.

25. గౌరి స్థానమున పృథివినిఉంచి మిగిలినది యధారీతిగానే ఉంచవలెను. వీరినందరిని (ముఖములు) మధ్యలోనున్న స్వామివైపు చూచుచున్నట్లు యుంచవలెను.

26. గౌరీదేవికి మాళికనుగాని విమానమునుగాని చేయవచ్చును. మిగిలినవారికందరికి మండపముగాని విమానములుగాని కల్పించవలెను.

27. ఈ దేవళములు గర్భాలయమునకు సమానముగాగాని $\frac{3}{4}$—$\frac{1}{2}$—$\frac{1}{4}$ కొలతలలోగాని కట్టవచ్చును.

28. పరివారము దేవళములు 3.4.5 హస్తములు మాత్రముండవలెను. ఇవి ఆభాసదేవళపుకొలతలు. ఆ కొలతలతోనే ఈ గుడులును ఉండవలెను.

29. శాంతికాదులైన గర్భగృహములకువలెనే వీటికిని కొలతలుండవలెను. ఎక్కువ తక్కువలు చేయగూడదు. విపరీతము విపత్కరము.

30. త్రివర్గముతోగూడిన మండపములు 4దిక్కుల ద్వారములతోనున్నదానిలో నందిని స్థాపించవలెను. మిగిలిన దేవతలకును తగిన ఆలయములు కట్టవలెను.

31. పరివారాలయములు చెప్పబడినవి. ఇక వాటి ప్రతిమాలక్షణములు వినుము.

48. అధ్యాయము


1. ఇక పరివారవిగ్రహముల లక్షణములు చెప్పబడుచున్నవి. పరివారాలయములలో విగ్రహములు ద్వారమానము—గర్భమానము—ల ననుసరించియే యుండును.

2. విగ్రహమునకు తగిన కొలతలు వీటికినుండవలెను. ఈ దేవతలందరు స్థానకములేక ఆసనములలో నుందురు.

3. జాతిహర్మ్యములకు 32 దేవతల పరివారములను—భందహర్మ్యమునకు షోడశపరివారమును మిగిలినవాటికి 8 పరివారము సరిపోవును.

4. లేక అన్నిరకములైన దేవాలయములందును అన్ని పరివారములైనను పెట్టవచ్చును. జాతిఆలయము— అంశము మొదలైనవన్నియు ప్రతిమాలక్షణమునననుసరించియే యుండును.

వృషభ (నంది) లక్షణము



పరివారములలో మొదటిదైన వృషభమునకు లక్షణము చెప్పబడుచున్నది. దీని ఎత్తు.

1. 50 భాగములు చేసికొన్న1 (ఒక) భాగమును అంగులముగా వ్యవహరింతము.

2. గళమునుండి పృష్ఠమువరకు 32 అంగుళములుండును. మూర్ధాది గళ పర్యంతము 10 అంగుళములు (తలనుండి కంఠమువరకు)

3. అటనుండి గ్రీవోచ్ఛము 8 అంగుళములు శిరోచ్ఛము 16 అంగుళములు. ఊరుదీర్ఘము 6 అంగుళములు.

4. జానువు 2 అంగుళములు. జంఘ 6 అంగుళములు. ఖుర (గిట్ట) 2 అంగుళములు. ఇది ఎత్తు.

5. రెండుకొమ్మల మధ్యదూరము 8 అంగుళములు. శృంగము ఎత్తు 4 అంగుళములు. శృంగమూలవిశాలము కూడ 4 అంగుళములు.

6. వాని చివరలు ½ అంగుళము దీని వ్యాసము మొదటినుండి చివరకు తగ్గుచు పోవును. ఇవి రెండునూ కొంచెము లోపలికి వంగియుండును.

7. లలాట వ్యాసము 9 అంగుళములు ముఖవ్యాసము 5 అంగుళములు. లావు 5 అంగుళములు నేత్రము 2 అంగుళములు.

8. నేత్రము పొడవు ½ అంగుళములు. దాని ఆకారము చేపవలెనుండును. నేత్రమునుండి లలాటముఎత్తు 4 అంగుళములు. నేత్రమునుండి కర్ణాంతము వరకు 5 అంగుళములు. కర్ణము పొడవు 5 అంగుళములు.

9. కర్ణమూలము 2 అంగుళములు దాని మధ్య వ్యాసము 4 అంగుళములు చివర 1 అంగుళము.

10. దాని లావు ½అంగుళము. ముక్కు 1½ అంగుళములు వెడల్పు కలిగి యుండును. దాని వ్యాసము 1 అంగుళము లోతుకూడ అంతే ఉండును.

11. ముక్కు ఎత్తు 1 అంగుళము నోరు 5 అంగుళములు వెడల్పును క్రింద దవడ 2 అంగుళములుండును.

12. పై దవడ 3 అంగుళములు లావుతో అందముగా యుక్తితో చేయవలెను. నాలుకయొక్క ఆయామ—విశాలము—ఎత్తులు 3—2—1— అం. లుండును.

13. మెడయొక్క చుట్టుకొలత 10 అంగుళములు. దాని మూలము 12 అంగుళములు మెడపై కంఠమూలముయొక్క వెడల్పు 8 అంగుళములు.

14. వృష్ణగీవము చివర 6 అంగుళములు. ककुత् (మూపు) ఎత్తు 4 అంగుళములు. దాని వ్యాసము 6 అంగుళములు గీవాగముయొక్క ఘనము కూడ 1 అంగుళములు ఉండును.

15. శరీరమునుండి ककుత్తు ఎత్తు 18 అంగుళములుండును. శరీర మధ్యములో వ్యాసము 24 అంగుళములు చివర 12 అంగుళములు. మిగిలినది యుక్తి యుక్తముగ చేయవలెను.

16. ముందు కాలితొడ—మొదట—వ్యాసము 5 అంగుళములు. దాని పైభాగము 4 అంగుళములు. అట్లే దాని జంఘయు 4 అంగుళములు.

17. జంఘచివర 3 అంగుళములు గిట్ట 3½ అంగుళములు. వెనుక కాలితొడ వెడల్పు 10 అంగుళములు.

18. చివర 8 అంగుళాల వ్యాసమున్న మూలవ్యాసము 6 అంగుళములున్న ఉండును. జంఘ చివర 5 అంగుళములు గిట్టవ్యాసము 3 అంగుళములు.

19. ఊరు వెడల్పు 5 అంగుళములు. జానువు 2 అంగుళములు. జంఘ 5 అంగుళములు ఖుర 3 అంగుళములు.

20. తోక వ్యాసము 3 అంగుళములు మొదట 1 అంగుళములు.

21. ఈ తోక మోకాటిచివరచివకు వ్రేలాడవలెను. దీని చివర వెంట్రుకలకుచ్చు వ్యాసము 2 అంగుళములు. దాని వెంట్రుకల పొడవు 4 అంగుళములు.

22. బీజముయొక్క ఆయామము—విశాలము $4 \times 3 = 12$ అంగుళములు. ఘనము 2 అంగుళములు. శేఫము పొడవు 4 అంగుళములు.


23. పొట్ట క్రిందభాగమునే ఘనమందురు. దీనిని నిల్చున్నట్లుగాని, పరుండి నట్లుగాని చెయ్యవచ్చును. దీనిని పద్మములోగాని భద్రపీఠముమీదగాని చేయవచ్చును.

24. సుధ—ఇష్టక—శిలా—లోహములతో గట్టిగాగాని బోలుగాగాని చేయవచ్చును.

25. కర్త దీనినిచేయునప్పుడు మానోన్మాన ప్రమాణముల ప్రకారమే చేయవలెను.

26. విపరీతముగచేసినచో విపరీత ఫలములనిచ్చును. ఇది నందినిచేయు విధానము.

అగ్నిదేవుని లక్షణమ్



1. ఉత్తమ దశతాళము కొలతలతో అగ్నిదేవుని విగ్రహము చేయవలెను. అతనికి రెండు ముఖములు ఒక హృదయము రెండు ముక్కులు ఆరు పొట్టలు నుండవలెను.


2. మూడు మొలతాళ్లు మూడు పాదములు ఏడు నాలుకలు నుండవలెను. కుడివైపుముఖమున నాలుగు నాలుకలు ఎడమవైపుముఖమున మూడు నాలు కలు నుండవలెను.

3. ఈ దేవుడు గొఱెపోతునెక్కి, నాలుగుకొమ్ములతో, జటామకుటముతో నుండును. ఇతనికి కుడివైపున నాలుగుచేతులు ఎడమవైపున మూడు హస్త ములు నుండును.

4. శక్తి—అన్నపుపాత్ర—స్రుక్కు—స్రువమును కుడివైపు చేతులలోను తోమరము—వ్యజనము—నేతిపాత్రలను ఎడమవైపుచేతులలోను ధరించియుండును.

5. అతని శరీరము బంగారుకాంతితో ప్రకాశించుచుండును. అతని కన్నులు పింగళవర్ణములోనుండును. అతని చుట్టును ప్రభామండలముండును. పద్మ పీఠముపై నిలిచియుండును. పట్టువస్త్రములు కట్టియుండును. ఇటి రూపముతో అగ్నిదేవుని విగ్రహమును చేయవలెను.

వీరభద్ర లక్షణము




6. నాలుగు భుజములు, మూడు కన్నులుధరించి, జటామకుటముతో పర్వాభరణ భూషితుడై, శ్వేతవర్ణముతో, వృషభధ్వజముతో శూలాయుధము అభయము లను కుడిచేతులలో ధరించి గదా, వరదములను ఎడమవె పుచేతులలో ధరించి యుండును.

నప్తమాతృకల లక్షణము


7. (1) బ్రాహ్మి (2) మాహేశ్వరి (3) కౌమారి (4) వైష్ణవి (5) వారాహి (6) ఇంద్రాణి (7) చాముండ అని సప్తమాతలేడుగురు. వీరికి కుడి ఎడములలో వీరభద్రుడు—వినాయకుడు నుందురు.

బ్రాహ్మి



8. నాలుగు భుజములు, మూడు కన్నులు, జటామకుటము, సర్వాభరణములు ధరించి తెల్లని శరీరచ్ఛాయతో, వృషభధ్వజముతో
9. కుడివైపు రెండుచేతులలో శూలము అభయములను ధరించి ఎడమవైపు రెండుచేతులలో గదను వరదములను ధరించియుండును.
10. తెల్లని పద్మముపై కూర్చుండియుండి, మఱిచెట్టుక్రిందనుండి నాలుగు ముఖములు నాలుగుచేతులు కలిగియుండి బంగారువంటి శరీరచ్ఛాయతో నుండును.
11. కుడివైపున అభయశూలమును, ఎడమవైపున వరదమును, జపమాలికను ధరించి, తెల్లని పద్మముపైకూర్చుండి, హంసవాహనమును కలిగియుండును.
12. జటామకుటముతో పీతాంబరధారియైన దేవిని బ్రాహ్మి అందురు. ఆమె బ్రాహ్మి మేడిచెట్టుక్రిందనుండును.


మహేశ్వరి



13. నాలుగుచేతులు మూడుకన్నులు కలిగి ఎఱ్ఱని శరీరచ్ఛాయతో వెలుగుచు కుడి వైపుచేతులలో శూలము అభయములను, ఎడమవైపునచేతులలో వరదముమ

14. జపమాలను ధరించి జటామకుటముతో వెలుగు దేవిని మాహేశ్వరి అందురు.


కౌమారి



15. నాలుగు భుజములు మూడుకన్నులు, ఎఱ్ఱనివస్త్రములు, సర్వవిధములైన ఆభరణములతోడను

16. శక్తి అను ఆయుధము, కోడి, వరదము అభయము అనునవి నాలుగుచేతుల యందు వెలుగుచుండగా, నెమలివాహనము నెమలిజండానుకలిగి మేడిచెట్టు నాశ్రయించి యుండును.

వైష్ణవి




17. శంఖము—చక్రము—వరదము—అభయములను ధరించి, చక్కని స్తనములతో అందమైన ముఖముతో, నల్లనిరంగుతో చక్కని కన్నులతో

18. పట్టుపీతాంబరములు ధరించి, కిరీటమకుటములతోనుండి, రాజవృక్షము క్రిందనుండి, గరుడవాహనము, గరుడధ్వజమును (జండా)కలిగియున్న

19. వైష్ణవీదేవిని, విష్ణువుధరించు భూషణములతో చేయవలెను.

వారాహి




20. గానుగుచెట్టునీడలో, దున్నపోతునెక్కి, దున్నపోతువాహనముతో నాలుగు భుజములతో, మూడుకన్నులతో, సర్వాభరణభూషణములతో కిరీటమకుటముతో, పగడమువంటి ముఖకాంతిలో నుండును.

ఇంద్రాణి



21. అంకుశము, అభయములను కుడివైపుచేతులలోను, ఎడమవైపు చేతులలో వరదము, శక్తి అను ఆయుధములు ధరించి కల్పవృక్షముక్రిందకూర్చుండి ఏనుగునెక్కి ఏనుగుధ్వజముతో నుండును.

చాముండి



22. నాలుగు భుజములు, మూడుకన్నులు, కలిగి ఎర్రని శరీరచ్ఛాయతో, పైకెత్తి కట్టబడిన వెంట్రుకల ముడితో కపాలము—శూలము—వరదము అభయములును చేతులలో ధరించి


23. శిరోమాలలతో, పద్మపీఠముపైనుండి, పెద్దపులి చర్మము ధరించి కుచము లపై పాములకట్టుబడితోనుండి

24. కోరలు బైటకివచ్చిన భయంకరమైన ముఖముతో, మట్టిచెట్టునీడవ ఏకత ముగనున్న శక్తికి చాముండాయని పేరు.

25. ఈ శక్తులందరు ఆసనముపై కుడివైపుకొన మడిచియుంచి ఎడమవైపు కొన క్రిందికి జారవిడిచియుందురు. ఇది సప్తమాతల లక్షణము.

కాశ్యప శిల్పశాస్త్రములో సప్తమాతృకల లక్షణముగల నలుబదియారవ పటలము

47. వ. పటలము



వినాయక లక్షణమ్

1. ఇక వినాయక విగ్రహలక్షణము చెప్పబడుచున్నది. పాదమునుండి ఉష్ణీషము వరకు గల శరీరమును 64 భాగములు చేసికొనగా.

2. మూర్ధమునుండి మస్తకమువరకు 2 అంగుళములుండును. అటనుండి నేత్ర సూత్రాంతమువరకు 4 అంగుళములుండును.

3. నేత్రసూత్రమునుండి ముఖముచివర వరకు 8 అంగుళములు. గళము 3 అంగుళములు హృదయము వఱకు 6 అంగుళములు.

4. హృదయమునుండి నాభిపర్యంతము 16 అంగుళములు నాభినుండి మేఢ్ర మూలమువరకు 6 అంగుళములు.

5. ఊరువు పొడవు 6 అంగుళములు. జానువు 3 అంగుళములు. జంఘ 6½ అంగుళములు. పాదము 3 అంగుళములు.

6. పాదము పొడవు 7 అంగుళములు. పాదము బొటనవేలు 2 అంగుళములు. చిటికెనవేలు 1½ అంగుళములు.

7. తర్జనినుండి కనిష్ఠవరకు ఒక్కొక్క యవ తగ్గుచు వచ్చును. బాహువు పొడవు 13 అంగుళములు ప్రకోష్ఠము 9 అంగుళములు.

8. తర్జని అనామికలు 21 యవల పొడవునను అంగుష్ఠము. కనిష్ఠక 17 యవలును ఉండును.

9. అంగుష్ఠము నుండి కనిష్ఠకవరకుగల ప్రేళ్ల వెడల్పులు=వరుసగా 12–8–9–8–7 యవలుండును.

10. ఈ వ్యాసములలో ప్రమముగా ¾ వంతు గోళ్లుండును. నఖవ్యాసములో¾ భాగము వాటి పొడవులుండును. నఖములు గుండ్రముగ నుండును.

11. ఇది హస్తము వెడల్పుల విషయము. మణిబంధము 2½ప్రకోష్ఠము 4 అంగుళములు. బాహువు వ్యాసము 6 అంగుళములు.

12. బాహుమూలము 8 అంగుళములు. తొండముయొక్క కోష్ఠము 1 అంగుళము. దాని లోతు 7 అంగుళములు. అది ముఖమునకు మధ్యగా నుండును. దానికి మొదట 10 అంగుళముల వెడల్పుండును.

13. దాని లావు 6 అంగుళములు. పొడవు 22 అంగుళములు. తొండము చివరవెడల్పు 1½ అంగుళములు.

14. తొండముపైనుండి ప్రకిందికి ప్రకమముగా సన్నబడి యుండును. చివర రెండు రంధ్రములుండును. ఎడవైపున్న దంతము 4 అంగుళములు పొడవుండును.

15. కుడివైపున దంతము విరిగిఉండును. దీని వెడల్పు ఎడమదంతము మూల ముతో సమానముగా నుండును. ప్రకింది పెదవి ప్రవేలాడియుండును. అది 2 అంగుళములు. ప్రకిందికి ఉండును.

16. నేత్రము పొడవు వెడల్పులు 6 యవలు. కంఠము వెడల్పు 5 అంగుళ ములు. ఎత్తుగూడ అంతే ఉండును.

17. దాని లోతు ½ అంగుళము. కర్ణమూలము 2 అంగుళములు. దాని ముఖము ఏనుగుముఖ మొట్టిరీతిలోనుండునో అట్లే ఉండవలెను.

18. బాహు పర్యంతవిస్తారము 32 అంగుళములు. రెండుచంకల మధ్యదూరము 19 అంగుళములుండును.

19. రెండు స్తనముల మధ్యదూరము 10 అంగుళములు. పిక్క పొడవు 10 అంగుళములు. స్తనాక్షము 2 యవలు స్తనమండలము 2 అంగుళము లుండును.

20. స్తనము క్రిందినుండి శరీరము వ్యాసము 15 అంగుళములు పొట్టమధ్యలో 22 అంగుళములు.

21. బొడ్డయొక్క లోతు—వెడల్పు—1½ అంగుళములుండును. లింగము 3 అంగుళములు. దాని వెడల్పు 1½ అంగుళములు.

22. ముష్కము పొడవు, వెడల్పులు 3 అంగుళములు. ఊరువ్యాసము 12 అంగుళములు. జానువ్యాసము 9 అంగుళములుండును.

23. జంఘమూలము 7 అం.లు. గళకవిస్తారము 3¼ అం. లుండును.

24. పాదము చివరవెడల్పు 6 అంగుళములు. పార్ష్ణి పొడవువెడల్పులు 3 అంగుళ

ళములుండును.

25. కాలివేళ్ల వెడల్పులు క్రమముగా పెద్దవేలినుండి చిటికెనవేలివరకు 12–8–7–6–5 యవలుండును.

26. దీనిలో ¼ భాగము గోరువ్యాసమున్న—దానిలో సగము పొడవున్న ఉండును. ఈ మూర్తిని స్థానకముగాగాని ఆసనకముగాగాని చేయవచ్చును. విశేషించి పద్మపీఠము వాడవలెను.

27. కుడిచేత తన దంతమును ఎడమచేత లడ్డును, తొండమున నొక లడ్డును, కుడిచేత (పరహస్తమున) నంకుశము నుండవలెను.

28. ఎడమచేత (పరహస్తమున) పాశమునుగాని నాగమునుగాని లేక జపమాలను గాని అలంకరింపవలెను. మూడుకన్నులతో బంగారుకాంతితో దుకూల వస్త్రములతో

29. స్థానకమూర్తిని ఆభంగములోగాని సమభంగములోగాని కల్పింపవలెను. కుడి వైపు తొడమొదట కుంచితము కావలెను.

30. మానసూత్రము తలమధ్యలోనుండి పాదము మధ్యవరకు వ్రేలాడదీయవలెను. శరీరమున ఎడమవైపునకు కొంచెము వంచియున్నట్లు చేయవలెను.

31. పామువో యజ్ఞోపవీతమును, కిరీటమకుటమును లేక కరండమకుటమును లేక జటామకుటమును గాని అలంకరింపవలెను.

32. సర్వాభరణ సంయుక్తముగను, పెద్ద శరీరముతో పెద్ద పొట్టతో వినాయక విగ్రహంబును చేయవలెను. ఇక షణ్ముఖుని లక్షణమును వినుము.

అథాష్ట చత్వారింశః పటలః

షణ్ముఖ లక్షణమ్

పంచతాలోక్త మానేన స్కందం కుర్యాద్విలక్షణమ్
మానోన్మానాదికం సర్వం ప్రోక్తంవై స్కందలక్షణే
ద్విభుజం వా చతుర్హస్తం షడ్భుజం భానుహస్తకమ్
శక్తిం బాణంచ ఖడ్గంచ, చక్రంప్రాస ప్రసారితమ్
సవ్యేవామేతు పింఛంతు ఖడ్గం కుక్కుటకం తథా
ధనుర్దండం హలంచైవ వామహస్తాన్వితే స్థితే
షడ్భుజస్య ద్వయం ఖడ్గం శక్తిర్దక్షిణ పార్శ్వకే
ఖేటకం చాక్షమాలాంచ కుక్కుటం వామహస్తకే
చతుర్భుజే౭ భయంశక్తిం దక్షిణేతు కరద్వయమ్
కుక్కుటం చాక్షమాలాచ వామహస్తే భవేత్
ద్విభుజం కుక్కుటం వామే శక్తిర్దక్షిణ హస్తకే
అత్రానుక్తంతు యత్సర్వం సోమాస్కందోక్తవత్కురు
స్కంద లక్షణ మాఖ్యాతం జ్యేష్ఠా విధి మతః పరమ్॥

అథా జ్యేష్ఠాదేవీ లక్షణమ్

ద్విభుజానల సంకాశా లంబోష్ఠా తుంగనాసికా
లంబమానస్తనా కుక్షిపీనా వా రక్తవాససీ
ఉత్పలం దక్షిణే హస్తే వామేతు కరకాన్వితా
భద్రపీఠే సుఖాసీనా। ప్రలంబిత పదద్వయా
సర్వాభరణ సంపన్నా విశ్లథా బంధమూర్ధజా
కాకధ్వజ సమాయుక్తా లలాటే కరకాన్వితా
తస్యా దక్షిణపార్శ్వేతు వృషోవై వృషవాహనః
ద్విభుజే దక్షిణహస్తే దండం వామేన సూచికా
లంబితం దక్షిణంపాదం వామముత్కుటి కాసనమ్
శ్వేతవర్ణా మహాకాయః సర్వాభరణ భూషితః
కరండముకుటోపేతో దుకూలవసనాన్వితః
వృషోవై దక్షిణేత్యేవం వామేత్వగ్ని స్తథాభవేత్
సుస్తనా యౌవనాంగాచ సర్వాభరణ భూషితా
కృష్ణాంజన నిభారక్తా వస్త్రేణైవ విభూషితా
ఏవం జ్యేష్ఠా సమాఖ్యాతా దుర్గాలక్షణముచ్యతే

అథ దుర్గా లక్షణమ్

చతుర్భుజా ద్వినేత్రాచ సాతుశ్యామనిభాపరా
సౌమ్యా పీతాంబరోపేతా పీనోరు జఘనస్తనా
కరండ ముకుటోపేతా సర్వాభరణభూషితా
అభయం దక్షిణేహస్తే కటకం వామహస్తకే
పరహస్తేతు సర్వేషాం చక్రం వామేతు శంఖకమ్
వహంతి సమపాదస్థా పద్మపీఠో పరిస్థితా
నాగేంద్రేణస్తనం బద్ధ్వాచ రక్తకంచుకధారిణీ
ఏవందుర్గా సమాఖ్యాతా విష్ణులక్షణ ముచ్యతే

విష్ణు లక్షణమ్

విష్ణుః కిరీటముకుట కటిసూత్రాది మండితః
పీతాంబరధరః సౌవ్యః చతుర్భుజ సమన్వితః
అభయం దక్షిణేహస్తే కటకం వామహస్తకే
గదాపద్మంచ వామేతు శంఖచక్రంచ దక్షిణే
వహన్వై పద్మపీఠస్థః సస్యశ్యామ నిభాకృతిః
ఆసీనం వాస్థితంవా వామపార్శ్వే శ్రియాన్వితః
శ్రియాయుక్తం కేవలంవా విష్ణుమూర్తిం ప్రకల్పయేత్
ఈషద్వికసతే పదే వహంతీ శ్రీః కరద్వయే
విష్ణులక్షణమేవం స్యాదింద్రలక్షణముచ్యతే

ఇంద్ర లక్షణమ్

ఏకవక్త్రః ద్విహస్తశ్చ జాతిలింగ సమప్రభః
కరండ ముకుటోపేతః సర్వాభరణ భూషితః
శక్తిం దక్షిణహస్తేతు వామహస్తం కుశాన్వితమ్
విశాలోదరం తధాగ్రీవం వామేశచీ సమన్వితమ్
ద్వినేత్రః సౌమ్యవదనః సింహాసనో పరిస్థితః
ఆసీనోవా ప్రకర్తవ్యః గజారూఢోప్యధాపివా
ఇంద్రలక్షణ సమాఖ్యాత మశ్వినావధ లక్షణంశృణు

అశ్వినోర్లక్షణమ్

భద్రసింహానాసీనా వశ్వినా వశ్వరూపిణౌ
దాడిమీ పుష్పసంకాశావభయౌ సోమపాయినౌ
పుల్ల రక్తోత్పలాక్ష్టౌచ కమండలు సుధారిణౌ
నాసత్యా దస్రనామానౌచూడా ముకుట ధారిణౌ

కరద్వయ సమాయుక్తౌ ప్రసగ్భూషణ విభూషితౌ
అభయం దక్షిణేహస్తే పుస్తకం వామహస్తకే
ప్రలంబ దక్షిణేపాదౌ వామే ముత్కుటికాన్వితౌ
దేవానాం భషజావేతౌద్వౌ చికిత్స విధాయకౌ
ద్వయోః పార్శ్వద్వయే విప్ర వామే చ దక్షిణక్రమాత్
ధృతిః సంజీవినీచైవ సంస్థితౌ చామరాన్వితౌ
పృష్ఠేవిశల్యకరణీ సంస్థితౌ చామరాన్వితౌ
వామే ధన్వంతరిశ్చైవ వామాత్రేయస్తధైవచ
పీతరక్త నిభావేతౌ సంస్థితౌ కృష్ణవాససౌ
ఖడ్గఖేటక సంయుక్తౌ సర్వాభరణ భూషితౌ
అశ్వినౌతు సమాఖ్యాతౌవహ్నిపూర్వవదేవహి.

అథపితరః

పితరః పీతవర్ణాభా వృద్ధాస్తే కేశోర్ధ్వబంధనాః
యజ్ఞసూత్ర సమాయుక్తాః ద్విభుజాః శ్వేతవాససః
నాగాభరణ సంయుక్తాః భస్మోద్ధూళిత విగ్రహాః
సితగంధసమాయుక్తౌ సౌమ్యదృక్వదనాన్వితౌ
ఫలకాభద్ర పీఠస్థాః పితరస్తు మహాసనాః
వామజానూపరిన్యస్త వామహస్త సవస్త్రితాః
సూచీదక్షిణ హస్తాస్తు పితరస్తు సమీరితాః
పిత్రాణాం లక్షణం ప్రోక్తం శృణు వైవస్వతంతతః

అథవైవస్వతః (అథయమ లక్షణమ్)

ద్విభుజః కృష్ణవర్ణశ్చ ఖడ్గఖేటక ధారకః
కరాల దంష్ట్రవదనః రక్తమాల్యాను లేపనః
రక్తవస్త్ర ధరశ్చోగ్రః కిరీటమకుటాన్వితః
దీప్తాగ్ని సదృశాక్షశ్చ మహామహిష వాహనః
వైవస్వతస్య పార్శ్వస్థా పమీప స్థాగ్రహోగ్రకౌ
చిత్రగుప్తః కింన్నరశ్చ ద్వారపార్శ్వేతు సంస్థితౌ
కృష్ణ శ్యామనిభౌతౌచ రక్త వస్త్రధరావుభౌ
పీఠపార్శ్వేస్థితౌ మృత్యు సహితౌ వుగ్రతేజసౌ
నీలలోహిత సంకాశౌ ద్వేచామర ధృతస్త్రియౌ
పురతః సంస్థితౌ విప్రశర్మ ధర్మసమాహ్వయౌ
యమః సింహాసనాసీనో మహిషారోహితస్తథా
యమలక్షణ మాఖ్యాతం రోహిణీ లక్షణంశృణు

అథ రోహిణీ లక్షణమ్

ద్విభుజా కరండ ముకుటారక్తవర్ణా సుశోభనా
సర్వాభరణ సంయుక్తా నాగహస్తా సితాంబరా
ఆసీనావా స్థితావాపి సప్తసంఖ్యాహి రోహిణీ
రోహిణ్యేవం సమాఖ్యాతా నైబుతేర్లక్షణం శృణు

అథనైబుతి లక్షణమ్

నిబుతిర్నీల వర్ణస్తు ద్విభుజశ్చ మహాతనుః
ఖడ్గం దక్షిణహస్తేతు వామహస్తేచ ఖేటకమ్
పీతవస్త్రధరో రౌద్రః కరాల ముఖదంష్ట్రకః
సర్వాభరణ సంయుక్తః శవారూఢో జగత్పతిః
నిర్బుతిస్త్వేవమా ఖ్యాతః తత్తస్త్వప్సరసః శృణు

అథాప్సరో లక్షణమ్

అతికాంతియుతా రక్తాః కేశభారాల కాన్వితాః
నానాబంధన సంయుక్తాః నానాపుష్పై రలంకృతాః
దుకూల వసనాః సర్వాః పీనోరుజ ఘనస్తనాః
సూక్ష్మమధ్యా సౌమ్యరూపాః కించిత్ప హసితాననాః
నానాగంధాను లిప్తాంగాః భద్రపీఠో పరిస్థితాః
సమభంగయుతా స్సప్తసంఖ్యా అప్సరసాంగనాః
ఏవమప్సరసః ప్రోక్తాః వరుణస్త్వధ వక్ష్యతే॥

అథ వరుణలక్షణమ్

వరుణః శ్వేతవర్ణస్తు ద్విభుజః పాశహస్తకః
సర్వాభరణ సంయుక్తః కరండ ముకుటాన్వితః
పీతవస్త్రధరః శాంతః మహాబల సమన్వితః
యజ్ఞసూత్ర సమాయుక్తో మకరాసన సంస్థితః
వరుణ లక్షణంప్రోక్త మృషీణాం లక్షణంశృణు

అథ సప్తర్షిలక్షణమ్

ఋషయః పీతవర్ణాస్తు నానావర్ణంబరాన్వితాః
వృద్ధాశ్చ ద్విభుజాశ్శాంతాః జటాచూడ సమన్వితాః
చుబుకాహృదయానాత్తశ్చ యజ్ఞోపవీత సంయుతాః
భస్మైనైవ త్రిపుండ్రలసితాః స్థానకం వాసనం తువా

దండం దక్షిణహస్తేతు ఛత్రం వామకరోద్ధృతమ్
ఛత్రదండే వినావాధ సర్వేతు జ్ఞానముద్రికా
వామజానూ పరిన్యస్త వామహస్త సమన్వితాః
భృగు రంగి రగస్త్యః వసిష్ఠ గౌతమాస్తధా
విశ్వామిత్రో భరద్వాజ ఋషయ స్సప్తకీర్తితాః

అథ మరుల్లక్షణమ్

ద్విభుజస్తు మహావీర్యః ధూమ్రాక్షో ధూమ్రసన్నిభః
ధ్వజంవై దక్షిణేహస్తే వామహస్తేచ దండధృక్
సుకుంచిత భుజయుతః శబలాంబర భూషితః
నానాలంకార సంయుక్తః విచలత్కేశబంధనః
సింహాసనో పరిష్ఠాత్తు శీఘ్ర యాత్రోత్సుకః స్థితః
వాయురేవం సమాఖ్యాతః రుద్రలక్షణ ముచ్యతే॥

అథ రుద్రలక్షణమ్

చతుర్భుజా స్త్రినేత్రాశ్చ జటామకుట మండితాః
శ్యామవస్త్ర ధరాస్సర్వే శుక్లవర్ణాః ప్రకీర్తితాః
స్థానకే సమపాదాశ్చ పద్మపీఠో పరిస్థితాః
సర్వాభరణ సంయుక్తాః సర్వపుష్పై రలంకృతాః
అభయం పరశుః సర్వే వామేస్యాత్ హరిణీవరమ్
మహాదేవశ్శివో రుద్రః శంకరో నీలలోహితః
ఈశానో విజయశ్చేశః దేవదేవో భవోద్భవః
కపాలీశస్త్వతి జ్ఞేయా రుద్రాస్త్వేకాదశ స్మృతాః

అథ సోమలక్షణమ్

సోమః సింహాసనాసీనః కుందశంఖ నిభద్యుతిః
ప్రభా మండల సంయుక్తః ద్విభుజ స్సౌమ్యవక్త్రకః
ఆసీనోవా స్థితోవాపి కుముదోత్పలహస్తకః
హేమయజ్ఞోప వీతాంగః సర్వాభరణ భూషితః
శుక్లవస్త్రధర శ్శాంతః సర్వపుష్పైరలంకృతః

అథ క్షేత్రపాల లక్షణమ్

త్రినేత్రః క్షేత్రపాలస్తు సత్వాది గుణయోగతః
శ్వేతో రక్తస్తథా కృష్ణః సాత్వికాది గుణైర్భవేత్

ద్వి చతుర్హస్తయుక్శాన్తః రాజసః షడ్భుజాన్వితః
తామసం చాష్ట దోర్దండం త్రినేత్రం సమపాదుకః
స్థానకేపద్మ పీఠంస్యాత్ భద్రపీఠ మథాపివా
శూలంతు దక్షిణే హస్తేతు కపాల మితరేవహన్
ద్విభుజస్యేవ మాఖ్యాతం చతుర్హస్త స్త్వధోచ్యతే
పరహస్తే సవ్యేస్యాత్ ఖట్వాంగం ఖడ్గమన్యకే
అథవా పూర్వహస్తే ద్వయంవాపి అభయం వరదంతథా
పూర్వవత్ పరహస్తాద్వే ఘంటాస్యాద్వామహస్తకే
సాత్త్వికం హ్యేవమాఖ్యాతం రాజసంశృణు సువ్రత
శూలం ఖడ్గంచ ఘంటాచ దక్షిణేతు కరత్తయే
ఖేటకంచ కపాలంచ నాగపాశంచ వామకే
తామసేతు ధనుర్బాణం దక్షిణే దక్షిణేకరే
శేషంరాజసవత్ ఖ్యాతం రక్తకేశోర్ధ్వ మండలః
ఉగ్రదృష్టి సమాయుక్తః నానానాగ విభూషితః
త్రినేత్రశ్చగ్ని రూపశ్చ ప్రకల్ప్యస్తాన్యత్ క్షేత్రపాలకః
(క్షేత్రేశ లక్షణం ప్రోక్తం ఈశస్య లక్షణం శృణు

అథ ఈశానలక్షణమ్

ఈశోవై ద్విభుజః ఖ్యాత స్సర్వాభరణ భూషితః
జటామకుట సంయుక్తః శుక్లవస్త్రద్యుతిః స్థితః
శుక్ల యజ్ఞోపవీతశ్చ శుక్ల పద్మోపరిస్థితః
శూలం దక్షిణ హస్తేచ కపాలం వామహస్తకే
వహన్నీశ స్సమాఖ్యాతః శృణు భాస్కరలక్షణమ్

అథ ఆదిత్యలక్షణమ్

ద్విభుజాః పద్మాహస్తాశ్చ రక్తపద్మాసనేస్థితాః
రక్తమండల సంయుక్తాః కరండ ముకుటాన్వితాః
రక్తాంబర ధరాస్సర్వే సర్వాభరణ భూషితాః
ఛన్న వీరసమాయుక్తాః భాస్కరా ద్వాదశస్మృతాః
వికర్తనో వివస్వాంశ్చ మార్తాండో భాస్కరోరవిః
లోకపాలః ప్రకాశశ్చ లోకసాక్షీ త్రివిక్రమః
ఆదిత్యశ్చ తథా సూర్యః అంశుమాలీ దివాకరః
ఏతేవై ద్వాదశాదిత్యాః ఉత్తరాది క్రమాస్థితాః
ఏవంషోడశ సంఖ్యాతాః ద్వాత్రింశ దధవక్ష్యతే.

అథ అనన్తలక్షణమ్

సౌమ్యశ్చతుర్భుజోనంతః సర్వాభరణ భూషితః
జపాపుష్ప నిభాకారః కరండ ముకుటాన్వితః
సితవస్త్ర ధరశ్శాంతః త్రినేత్రః పద్మసంస్థితః
అభయం వరదం ధక్కాం శూలంచ ధారయన్‌కరైః

అథ అర్కలక్షణమ్

అర్కశ్చతుర్భుజశ్శాన్తః సర్వాభరణ భూషితః
హిరణ్య సదృశప్రఖ్యః దుకూల వసనాన్వితః
అభయం వరదంచాపి ఖేటం కరైర్వహన్
సుస్థితః పద్మపీఠంతు ఆర్యమేవం ప్రకల్పయేత్

అథ భవలక్షణమ్

భవశ్చతుర్భుజశ్శాన్తః జటాముకుట మండితః
అతిరక్త సమప్రఖ్యః సర్వాభరణ భూషితః
హిరణ్య సదృశప్రఖ్యః దుకూల వసనాన్వితః
అభయ వరదోపేతః శూలపాశ ధరోభవః

అథ మరుల్లక్షణమ్

భోగిహస్త ద్వయోపేతాః సౌమ్యాత్మానః ద్వినేత్రకాః
అత్యంత సుందరాశ్శాన్తాః సర్వాభరణ భూషితాః
నానాగంధా నులిప్తాంగాః పుష్పైశ్చో పశోభితాః
కరండ ముకుటోపేతాః పద్మపత్రో పరిస్థితాః

అథ అప్సరోలక్షణమ్

కించిద్విలగ్న కుక్ష్యశ్చ పీనోరుజ—ఘనస్తనాః
దుకూలపట్ట హేమాంగాః పీనావస్త్ర ధరావరాః

అథ గౌరీలక్షణమ్

సస్యశ్యామనిభాకారా రక్తోత్పల ధరాకరా
ఆజాను లంబహస్తాచ సర్వత్ర సమభంగికా
మూక్ష్మనిల నిభాశాన్తా హేమవస్త్ర ధరావరా
చతుర్భుజా త్రినేత్రాచ సర్వాభరణ భూషితా
అభయంవరదం టంకం శూలంచ దధతంకరైః
గౌరీలక్షణ మాఖ్యాతం యధా సకలలక్షణే.
తధైవకారయే ద్ధీమాన్ స్థాపయేత్ కేవలాత్మికామ్

అథశర్వలక్షణమ్

శర్వః చతుర్భుజశ్శాన్తః సర్వాభరణభూషితః
జటామకుట సంయుక్తః శంఖ కుందేందు సన్నిభః
అభయో వరదోపేతః ఖడ్గ ఖేటక ధారకః
పద్మపీఠో పరిష్టాత్తు స్థానకః శర్వఏవహి.

అథవిరించి లక్షణమ్

చతుర్వక్త్రశ్చ తుర్బాహుః పింగాక్షః సర్వభూషణః
కృష్ణాజినోత్తరీయశ్చ యజ్ఞసూత్ర సమన్వితః
శుక్లవస్త్రధరః శాన్తః కటిసూత్రః సమేఖలః
శుక్ల మాల్యాను లేపశ్చ కర్ణేకుండల మండితః
దక్షిణే చాక్షమాలాంచ కూర్చం చైవతు ధారయేత్
కమండలుంకుశంనా మే దక్షిణే స్రుక్స్రువేతధా
ఆజ్యస్థాలీం కుశాంశ్చైవ వామహస్తేతు ధారయేత్
అభయ వరదౌపూర్వాహస్తౌవా ద్విజోత్తమ॥
ఆసనేతూ భయాంఘ్రీ రోధయేత్తు పరస్పరమ్
మేఢ్రమూలో పరిష్థాత్తు వామహస్తార్ద్వ వక్త్రకమ్
సవ్యహస్తంచ తస్యోర్ద్వ తత్రన్యస్తౌ సనమపిస్థితమ్
దక్షిణేచాక్ష మాలాంచ వామహస్తే కమండలుమ్
సరస్వతీ దక్షిణే భాగే సావిత్రీ వామపార్శ్వకే
ఆసీనా వాస్థితావాపి పద్మపీఠో పరిద్విజ.

అథ శివోత్తమ లక్షణమ్

శివోత్తమశ్శ్వేత వర్ణశ్చ తుర్భుజ సమన్వితః
సర్వాభరణ సంయుక్తః శుక్ల వస్త్రోపవీతకః
నేత్రత్రయ సమాయుక్తః కరండ ముకుటాన్వితః
అభయో వరదోపేతః శూలపాశ ధృతశ్శుచిః
పద్మపీఠో పరిష్థాత్తు స్థానకం సమపాదకమ్

అథ భృగులక్షణమ్

భృగుః శుకనిభః శాంతః శుక్లవస్త్ర ధరస్తథా
కరండ ముకుటోపేతో హస్తద్వయ సమన్వితః
అభయ వరదోపేతః సర్వాభరణ భూషితః
స్థానకం వాసనంవాపి పద్మపీఠే భృగుః శుభః॥

అథ ఈశాగస్త్య కౌశికైక నేత్రలక్షణమ్

పూర్వమేవో దితస్త్వీశస్తథాగస్త్యం ప్రకల్పయేత్
అగస్త్యవ త్కౌశికం స్థాపయేత్ స్థాపకోత్తమః
ఏకనేత్రశ్చతుర్బాహు ర్నేత్రత్రయ సమన్వితః
క్షౌమవస్త్రధరః శాన్తో బంధూక కుసుమప్రభః
జటామకుట సంయుక్తః సర్వాభరణ భూషితః
అభయ వరదోపేతో టంకశూల సమన్వితః

అథ విఘ్నేశలక్షణమ్

విఘ్నేశంపూర్వవత్కృత్వా స్థాపయేద్దేశి కోత్తమః

అథ సరస్వతీలక్షణమ్

సరస్వతీ చతుర్బాస్తాశ్వేత పద్మాసనాంచితా
జటామకుట సంయుక్తా ముక్తాహారా సులోచనా
వ్యాఖ్యా ముద్రాంచాక్ష సూత్రం దక్షిణేతు కరద్వయే
పుస్తకంకుండి కాంచాపి త్రినేత్రా చారురూపిణీ
బుగ్యజు స్సామభిశ్చాపి మునిభిః సేవితావరా
ఏవంలక్షణ సంయుక్తా వాగ్దేవీ పరికీర్తితా॥

అధలక్ష్మీలక్షణమ్

లక్ష్మీః పద్మాసనాసీనా ద్విభుజా కాంచనప్రభా
హేమరత్నోజ్వల కుండలమండితా
సుయౌవనా సురమ్యాంగా కుంచితభూ సవిభ్రమా
రక్తాక్షీ పీనగండాచ కంచుకా ధ్యస్తనద్వయా
శిరసోమండనం శంఖచక్ర సీమన్త పంకజం
అంబుజం దక్షిణేహస్తే వామేశ్రీ ఫలమిష్యతే
సుమధ్యా విపులశ్రేణీ శోభనాంబర వేష్టితా
మేఖలాకటి సూత్రాచ సర్వాభరణ భూషితా

అథ ఏకరుద్ర పశుపతి వసులక్షణమ్

ఏకాక్ష సదృశస్త్వేక రుద్రః కుర్యాద్విశేషతః
పశుపతింపూర్వవచ్చ స్థాపయేద్దేశి కోత్తమః
ధరోధ్రువశ్చ సోమశ్చ ఆపస్త్వనల ఏవచ
అనిలః ప్రత్యూషశ్చైవ ప్రభావశ్చతధైవచ

వసవశ్చాష్ట కాస్తేవై రక్తవర్ణా ద్విదోర్యుతా
పీతాంబర ధరాస్సర్వే ఆసీనోవాస్థితాశ్చవా
ఖడ్గఖేటక హస్తాస్తే సర్వాభరణ భూషితాః
కరండముకుటోపేతా రౌద్రాః సర్వే ప్రకీర్తితాః

అథమహాదేవ త్రిమూర్తి ధనదేంద్ర లక్షణమ్

కర్తవ్యః పశుపతివత్ మహాదేవో ద్విజోత్తమ
ఏకరుద్ర వత్కర్తవ్య స్త్రిమూర్తిక ద్విజసత్తమ
(ధనదః) సర్వయుక్తేశః సర్వాభరణ భూషితః
తప్తకాంచన సంకాశ హస్తద్వయ సమన్వితః
వరదాభయ హస్తశ్చ గదాంవా వామహస్తకే
పద్మపీఠో పరిష్థాత్తు ద్వినేత్రో మేషువాహనః
రక్తాంబరధరః సౌమ్యః శంఖపద్మ నిధీయుతః
శంఖ పద్మనిధీద్వాచ భూతాకార మహబలౌ
ఆసీనౌ పద్మపీఠేతు పద్మహస్తౌ ద్విజోత్తమ
కరండ ముకుటోపేతౌ సితవాసోత్తరీయకౌ
దక్షిణే దక్షిణే శంఖనిధిం పద్మనిధింక్రమాత్
ధనదస్యతు వామేచ దేవీం కుర్యాత్సలక్షణాం
ధనదోహ్యేవ మాఖ్యాతః ప్రాగ్వదింద్రాన్ ప్రకల్పయేత్.

అథ కాలగ్నిరుద్ర శ్రీకంఠలక్షణమ్

కాలాగ్ని రుద్రమూర్తేస్తు లక్షణం వక్ష్యతేధునా
చతుర్భుజం త్రినేత్రంచ జ్వాలా మాలోపశోభితమ్
ఖడ్గఖేటక సంయుక్తం శశాంకార్ద ధృతమ్ పరమ్
రక్తవస్త్ర ధరం రౌద్రం సర్వాభరణ భూషితమ్
రక్తోర్ద్వకేశ సంయుక్తం సింహాసనో పరిస్థితమ్
చతుర్భుజం త్రినేత్రంచ నీలోత్పల సమప్రభమ్
కరండ ముకుటోపేతం సర్వాభరణ భూషితమ్
అభయం వరదోపేతం టంకశూల ధృతంపరమ్
రక్తవస్త్ర సమాయుక్తం పద్మపీఠో పరిస్థితమ్

అథ నాగదేవ లక్షణమ్

శ్రీకంఠోహ్యేవ మాఖ్యాతో నగదేవస్త్వథోచ్యతే
త్రినేత్రం చతుర్భుజం సౌమ్యం రక్తాభం సితవాసనమ్
అభయం వరదోపేతం పరహస్తేతు నాగధృత్

కరండముకుటోపేతం నాగంపంచ ఫణాన్వితః
సర్వాభరణ సంయుక్తం పద్మపీఠో పరిస్థితః

అథ భీమభూమి లక్షణమ్

భీమశ్చతుర్భుజో రౌద్రః సర్వాభరణ భూషితః
అభయం వరదంచైవ శూలంపాశంచ ధారయేత్
సితవస్త్ర ధరశ్చైవ ఉగ్రదృష్టిః సందంష్ట్రకః
సస్యాంకుర నిభాభూమీ నీలాలక సమన్వితా
కరండ ముకుటోపేతః సర్వాభరణ భూషితా
పీతాంబర ధరశ్చైవ ప్రసన్న వరదాన్వితా

పద్మంవాప్యుత్పలం వాపి ఉభయేర్వాస్తయోధృతః
పద్మపీఠో పరిష్టాత్తు ఆసీనో వాస్థితస్తువా!!

అథశిఖండ మరుల్లక్షణమ్

శిఖండిః ఖంజనాభస్తు చతుర్భుజ సమన్వితః
కరండ ముకుటోపేతః సర్వాభరణ భూషితః
ఖడ్గఖేటక సంయుక్తః పద్మపీఠో పరిస్థితః
మరుద్గణాధూమ్రవర్ణా ద్విభుజాశ్చ సముద్గరాః
కేశభార సమా యుక్తాః సర్వాభరణ భూషితాః
దుకూల వసనాస్సర్వే నానాపుష్పై రలంకృతాః

టంకశూల సమాయుక్తాః పీనోరుజ ఘనస్తనాః
పాదపీఠో పరిష్ఠాత్తు అష్టవేతాన్ మరుద్గణాన్!!

అథ ఉగ్రలక్షణమ్

ఉగ్రశ్చతుర్భుజో రౌద్రో రక్తవస్త్ర సమన్వితః
కరండ ముకుటోపేతః సర్వాభరణ భూషితః
అభయం వరదోపేతం టంకశూల ధృతః పరః
స్థానకం పద్మపీఠేతు శుక్లవస్త్రధరః శుచిః

అథశనైశ్చర లక్షణమ్

శనైశ్చరః కృష్ణవర్ణో ద్విభుజః సితవక్త్రకః
కరండ ముకుటోపేతః సర్వాభరణ భూషితః
దండం దక్షిణ హస్తేతు వరదం వామ హస్తకే
స్థానకం పద్మపీఠేతు ఆసీనంవావిశేషతః
ఈషత్కుంచిత పాదస్స్యాత్ ఈషద్దస్వతనుః స్మృతః
ఏవంలక్షణ మాఖ్యాతం పీఠస్య లక్షణంశృణు

అథపీఠ లక్షణమ్

భానుద్వయాంగు లంతారముత్సేధం భానుమాత్రకమ్
మేఖలాత్రితయ సంయుక్తం వేదమాత్ర విశాలకమ్
గుణాంగుల సముత్సేధం పద్మోచ్చంతు గుణాంగులమ్
షడంగులం పద్మతారం శేషోర్ధ్వంకంపనీవకమ్
శిలాభిరిష్టకాభిర్వా సుధయావా ప్రకల్పయేత్
పరివార విష్టరోపేయం మహాపీఠ విధింశృణు॥

అథమహాపీఠ లక్షణమ్

ప్రాసాదస్యతు విస్తారం యత్తద్దండ మిహోచ్యతే
మూలహార్మ్యం సమాలంబ్య షడష్ట దండమానకే
దశ ద్వాదశ దండేవా మనుదండా వసానకే
షోడశోష్ట దశేవాపి మహాపీఠం ప్రకల్పయేత్
అధవాన్య ప్రకారేణ పీఠస్థానం విధీయతే
తృతీయే వా చతుష్పంచ సాలే యా మధ్యమే
మహాపీఠం ప్రకర్తవ్యం తస్యలక్షణముచ్యతే
మూలధా మ్నస్తు ద్వారోచ్చ ముత్తమం పీఠవిస్తృతమ్
ప్రతిపాదం మధ్యమం ప్రోక్తం తుంగార్ధ మధమం మతమ్
శుద్ధద్వారస్య విస్తారమధమం పీఠముచ్యతే
ద్విగుణం మధ్యమం ప్రోక్తం త్రిగుణం శ్రేష్ఠముచ్యతే
అధవా వ్యోమహస్తం స్యాదధమం పీఠవిస్తృతమ్
ద్విహస్త మధమంస్యాత్ త్రిహస్తం శ్రేష్ఠముచ్యతే
తద్విస్తార సమంతుంగం సప్తాష్ట నవవేదికమ్
ఉపానోత్ర ద్విభాగంస్యా త్పంచాంశం జగతీ భవేత్
కుముదోచ్ఛన్తు వేదాంశం కంపమేకాంశ ముచ్యతే
అగ్న్యంశం కర్ణమానం స్యాదూర్ధ్వ కంపంవాంశకమ్
మహాపట్టీ గుణాంశన్తు ద్విభాగంవా విశేషతః
వేదాంశం పద్మతుంగంతు ద్విభాగం కర్ణికోదయమ్
అధవాకర్ణికోత్సేధం గుణాంశం ద్విజసత్తమ
పద్మోచ్చం వేదభాగన్తు మహాపట్టీ ద్విభాగకమ్
ఉపానోచ్చం శివాంశన్తు శేషంపూర్వవదేవహి
అధపీఠాయతం విప్ర ధరాతల గతాంబుజమ్
తదూర్ధ్వ పద్మమానన్తు పీఠోత్సేధాంశముచ్యతే
అధిష్టానోక్త మార్గేణ వేశనిష్క్రాంత మాచరేత్
పద్మతరే యుగాంశంవా భూతాంశం కర్ణికాతతమ్


పద్మతారం యుగాశంవా వృత్తం వాష్టాశమేవవా
కలాతయాశం కర్తవ్యం హంసగారుడ లాంఛితవ్
లోహజం శైలజంవాపి ఇష్టకావయమేవవా
సుధయా వేష్టకాగర్భం నానాచిత్రైర్వి చిత్రితవ్
భూతైర్వా మకరైర్వ్యాళైః వృషభైశ్చ విభూషితవ్
నానావర్ణైర్విచిత్రంవా భూషయేద్ధేమరాజతైః
పీఠవ్యాసేతు షట్‌సప్త వసునందాంశకేపివా
అంశమానేనవా పీఠ ముపపీఠోక్తవత్కురు
తదూర్ధ్వతు మహాపీఠ ముక్తవ్యాసద్వయాంచితమ్
ఉపపీఠోక్త వత్పీఠం కర్తవ్యంవా ద్విజోత్తమ
ఆమోదంచపూర్వదళే పృధివీతత్వరూపిణవ్
ప్రమోదంచ యామ్యదళే యత్తత్స్యాదనిలాత్మకవ్
సుముఖం పశ్చిమేదళే తత్ భూతం స్యాజ్జలాత్మకవ్
దుర్ముఖం సౌమ్యదిగ్భగే వాయు తత్వాత్మకం తధా
అవిఘ్నం కర్ణికోర్ధ్వతు వ్యోమాత్మక ముదీరితవ్
తామసంచాసలదళే రాజసం సైబుతే దళే
సాత్వికం వాయుదిగ్భగే విఘ్నకర్తార మీశకే
ఏవం భూతగుణాకార మాత్మతత్వ ముదాహృతవ్
స్వర్గం భూమి రంతరిక్షం సర్వం భూత గుణాత్మకవ్
ఆత్మే త్యుక్తంతు తత్సర్వం మహాపీఠం ద్విజోత్తమ
తామసాది నివృత్త్యర్ధం నిత్యం బల్యంత మర్చయేత్
తస్మాదాత్మోపహారాయ నిత్యం కుర్యాత్ ప్రదక్షిణవ్
భూమి ప్రదక్షిణం త్వాదౌ ద్వితీయుం హ్యంతరిక్షకవ్
స్వర్గ ప్రదక్షిణం పశ్చాత్ కృతంతద్వాసినాం హితవ్
జగదార్తి వినాశార్ధం కల్పయేత్ సాధకోత్తమః
పశ్చిమాభిముఖే హార్మ్యే కించిద్ భేదం వదామ్యహవ్
వృషస్థానే కుమారంచ కౌమారే వృషభం న్యసేత్
వారుణేతు మహాపీఠం శేషంపూర్వవదాచరేత్

పరివారవిధిః ప్రోక్తః వక్ష్యతే లింగలక్షణవ్

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే

పరివార విధిర్నామ

అష్టచత్వారింశః పటలః




షణ్ముఖ లక్షణము (48వ పటలము)

పంచతాళమందు చెప్పిన మానముతో స్కందుని విగ్రహము నిర్మించవలెను. స్కంద లక్షణమందు మానోన్మాదికమంతయు చెప్పబడినది.

స్కందమూర్తిని రెండు భుజములుగాని నాల్గు లేక ఆరు లేక పండ్రెండు భుజములుపెట్టి నిర్మించవచ్చును.


శక్తి, బాణము, శంఖచక్రములు, పాసము, నెమలిపించము, ఖడ్గము, కుక్కుటము,(కోడి)ధనుర్దండము, హలము, అభయము, వరదముఅనుఆయుధములతో పండ్రెండు చేతులలో అలంకరించినపుడు, మూర్తిని నిలబడియున్నట్లుచేయవలెను. ఆరు భుజముల మూర్తికి రెండు చేతులలో ఖడ్గములు, శక్తిఖేటకము అక్షమాల కుక్కుటము అను ఆయుధముల నుంచవలెను. నాల్గు భుజములతో మూర్తిని తీర్చినపుడు కుడి రెండుచేతులలో అభయము, శక్తియును, ఎడమ రెండుచేతులలో కుక్కుటము అక్షమాలయు నుండవలయును. రెండు భుజముల మూర్తికి కుడిచేతిలో శక్తి, ఎడమచేతిలో కుక్కుటము ఉండవలయును. ఇందు చెప్పబడని లక్షణములు సోమస్కందమందున్న రీతిగా చేయవలయును. ఇదియే స్కందలక్షణము:—



జ్యేష్ఠాదేవి లక్షణము

అగ్నిజ్వాలవలె ఎర్రనిమూర్తి కలిగి, రెండు భుజములు వ్రేలాడు పెదవులు ఎత్తైన నాసిక లంబస్తనములు కుక్షిలో లీనమైనట్లుండును. రక్తవస్త్రములు ఒక చేత నల్ల కలువపుష్పము మరొకచేత కరకము (చీపురు) ధరించి, భద్రపీఠముపై కూర్చొని రెండుకాళ్లు చాపినమూర్తిని చేయవలెను. తలవెండ్రుకలు విరబోసికొని కాకధ్వజము ధరించి నొసట పెద్ద బొట్టుపెట్టి యుండవలెను. ఆమె దక్షిణ పార్శ్వమున వృషవాహనుడుండవలెను. రెండు భుజములు దక్షిణ హస్తమందు దండము వామ హస్తమందు సూచికము ఉండవలెను. కుడికాలు క్రిందకుసాచి ఎడమకాలు ఎత్తి మడచియుండవలెను. తెల్లని శరీరము మహాకాయముకలిగి సర్వాభరణములుకలిగి కరండమకుటముండి, దుకూల వస్త్రముధరించి, దక్షిణపార్శ్వమందు వృషుడు

(శివుడు) వామభాగమున అగ్నియు ఉండవలెను. జ్యేష్ఠదేవి ప్రవేలాడు స్తనములతో సర్వాభరణభూషితురాలై యుండి నల్లని కాటుకకాంతి కలిగి రక్తవస్త్రము కలిగి యుండవలెను. ఇది జ్యేష్ఠ లక్షణము.




దుర్గా లక్షణము

దుర్గాదేవి నాల్గుభుజములు రెండుకన్నులు నల్లని శరీరము శాంతముగా వసువుపచ్చని వస్త్రము ధరించియుండును.


పుష్టకల జఘనము స్తనములుండి, కరండ ముకుటముతోకూడి సర్వాభరణాలంకృతయై యుండవలయును. దక్షిణహస్తము అభయముద్రకలదియు వామహస్తమందు కటకముద్రకలదై యుండును. మిగిలిన రెండుచేతులలో కుడివైపున చక్రము, ఎడమవైపున శంఖము ధరించి, పద్మపీఠమందు సమపాదములతో నిలబడి

యుండవలేను, సర్పముతో స్తనపట్టికను బంధించి రక్తవర్ణముగల రవికధరించిన దుర్గామూర్తిని ఏర్పరచ వలయును.



విష్ణు లక్ష్మణము

విష్ణువు కటిసూత్రము కిరీటమకుటముకలిగి పీతాంబరమును ధరించి, సౌమ్యమూర్తియై రెండు లేక నాలుగు భుజములుకలిగి యుండవలయును. దక్షిణ హస్తమందు అభయము వామమందు కటకము లేక దక్షిణకరములందు శంఖ, చక్రములు వామ కరములందు గదాపద్మములు వహించి, పద్మపీఠమందు, కూర్చొనిగాని, నిలబడిగాని, యుండి, సస్యశ్యామలకాంతికలిగి, వామపార్శ్వమందు శ్రీదేవితోకూడి యుండవలెను. కేవలముగానైననులేక శ్రీదేవితోకూడి గాని యుండవచ్చును. శ్రీదేవిచేతు లలో కొంచెము వికసించిన పద్మములుండవలెను. ఇది విష్ణుమూర్తి లక్షణము:—



ఇంద్రలక్షణము


ఇంద్రునకు ఒకముఖము, రెండుభుజములుండును (జాతిలింగ పుష్పము) జాజి పువ్వువంటి శరీరకాంతి కలిగి యుండవలెను. కరండమకుటము సర్వాభరణములుండ వలెను. కుడి, ఎడమచేతులందు శక్తి, అంకుశములుండవలెను. విశాలవక్షము గ్రీవము, వామ పార్శ్వమున శచీదేవితోకూడి రెండునేత్రములు, సౌమ్యముఖము కలిగి సింహాసనము పై కూర్చున్నట్లుగాగాని ఏన్గు పైనున్నట్లుగాని ఇంద్రమూర్తిని నిర్మించవలయును.

అశ్వినీదేవతల లక్షణమ్

అశ్వరూపులైన అశ్వినులు భద్రసింహాసనమందు ఆసీనులై దానిమ్మపువ్వు రంగు కలవారై సోమమును త్రాగినవారై, ఎర్రకలువలవంటి నేత్రములు కలవారై కమండులువు ధరించి, చూడామకుటముధరించి రెండు చేతులుకలవారై పుష్పహారములు ధరించి, దక్షిణ వామహస్తములందు అభయముద్ర పుస్తకము ధరించి, కుడికాలు లంబితము ఎడమకాలు ఉత్కటికము కలిగినవారై, దేవవైద్యులైన వీరు చక్కనిచికిత్స చేయుదురు. వీరికి దక్షిణపార్శ్వమందు చామరము ధరించి, సంజీవినియు, వామ పార్శ్వమందు చామరధారిణియై ధృతి, వీరికి పృష్ఠభాగమందు చామరములను ధరించి, విశల్య కరిణీ అనుస్త్రీలు ఇరువురు ఉందురు. అదిగాక వామమందు ధన్వంతరి, అవామమందు ఆత్రేయుడు ఉందురు. ఈ ధన్వంతరి, ఆత్రేయులు, పీత, రక్తవర్ణములు కలవారై నల్లని వస్త్రములు ధరించియుందురు. ఖడ్గఖేటకములు ధరించియుందురు సర్వాభరణాలంకారములతో అశ్వనీదేవతలుందురు.

పితరుల లక్షణము


పచ్చనిరంగుకలవారై వృద్ధులై కేశబంధము, యజ్ఞసూత్రములు ధరించి రెండుభుజములు తెల్లనివస్త్రములు ధరించి, నానాభరణములు కలవారై చంద్రునివంటి ముఖవర్చస్సుకలవారై (చతురశ్రము) ఫలకాభద్రపీఠమందు మహాసీనులై పితరులుందురు. ఎడమ మోకాలిపై ఎడమచేతినుంచుకొని సూచీదక్షిణ హస్తముకలిగి యుందురు.



వైవస్వత లక్షణము (యముడు)

యముడు రెండుభుజములుకలవాడై కృష్ణవర్ణము, కలిగి ఖడ్గఖేటకములు ధరించియుండును, కరాల ముఖము, కోరలుకలవాడును, రక్తమాల్యములను, ధరించి, రక్తగంధమును పూసికొన్నవాడై. ఉగ్రరూపుడై రక్తవస్త్రములను ధరించువాడై, మహిష వాహనముకలవాడై, వైవస్వతుడుండవలెను కిరీటముకుటములతో కూడినవాడై. మండుచున్న అగ్నివంటి కన్నులుకలవాడు, నైవస్వతుని సమీపపార్శ్వములో ఉగ్రహుడు ఉండును. ద్వారపాలకులందు చిత్రగుప్తుడు కిన్నరులుఉందురు. వారిరువురు కృష్ణ, శ్యామ, వర్ణములు కలవారై రక్తవస్త్రములు ధరించియుందురు. పీఠపార్శ్వమందు మృత్యుసహితులు తీవ్రతేజస్సుగలవారు, నీలలోహితవర్ణము కలవారు చామరము ధరించిన ఇరువురు స్త్రీలుందురు. పీఠము ముందు శర్ముడు—ధర్ముడు అనుపేర్లు

గలవారుందురు. మహిష వాహనుడైగాని, సింహాసనాసీనుడైగాని ఉన్నట్లు యమును తీర్చవలయును.



రోహిణీలక్షణము

రెండుభుజములు కరండమకుటము రక్తవర్ణము, చక్కనిశోభకలిగి సర్వాభరణములు కలదై సర్పము చేతధరించి, తెల్లని వస్త్రముధరించి కూర్చుండిగాని, నిల్చునిగాని సప్తసంఖ్యతో రోహిణియుండును.



నైఋతి లక్షణము

నిఋతి నీలవర్ణముకలవాడు. రెండుభుజములు మహాశరీరము కలిగి దక్షిణహస్తమందు ఖడ్గము, వామహస్తమందు ఖేటకముఉండి పీతవస్త్రముధరించి రౌద్రరూపము కరాలవక్త్రము కోరలుకలిగి, సర్వాభరణములు అలంకరించుకొని, శవము నధిష్ఠించి జగత్పతి నిఋతి యుండును.




అప్సరసలు

చక్కని ఎఱ్ఱని కాంతికలవారై, మంచి తలకట్టు, అలకలుకల్గి, అనేక పుష్పములు, బంధనములతో, అలంకృతలై, పుష్టికల వక్షస్థలము జఘనములుకల్గి, దుకూలములు ధరించి, పవ్వని నడుములుండి సౌమ్యమైన ముఖములు చిరునగవులు కలవారై అనేక సుగంధములతోపూయబడిన శరీరములు కలిగి భద్రపీఠముపై నిలబడి సమభంగముతో తీర్చియుండవలయును. అప్సరసలు సప్తసంఖ్యలోనుందురు.




వరుణ లక్షణము

వరుణుడు తెల్లని కాంతి కలిగియుండును. పాశహస్తుడు. రెండు భుజములు, కలిగి సర్వాభరణములు ధరించి యుండును. కరండమకుటాన్వితుడై పచ్చని వస్త్రము ధరించును. మహాబలము కలిగి, శాంతమూర్తియై, యజ్ఞసూత్రము ధరించి (మొసలి) మకరాసీనుడై యుండునట్లు వరుణుని రూపొందించవలెను.



సప్తర్షులు

ఋషులు పీతవర్ణముకలవారు. అనేక రంగులవస్త్రములు ధరింతురు. వృద్ధులు యజ్ఞోపవీతధరులు. హృదయమువరకు గడ్డములు కల్గియుందురు. విభూతి త్రిపుండ్రములుండును. జటాజూటములు, రెండు భుజములు కలవారై కూర్చున్నట్లుగాని నిలబడియున్నట్లుగాని, చేయవచ్చును. దక్షిణహస్తమందు దండము: వామహస్తమందు భ్రత్రముండుటగాని, కుడిచేత జ్ఞానముద్రయుండి ఎడమచేయు మోకాలిపై ఆన్చిగానియుండవచ్చును. భృగు, వశిష్ఠ, గౌతమ, అంగిరస, అగస్త్య, విశ్వామిత్ర, భరద్వాజులు, సప్తర్షులు.



మరుల్లక్షణము


మరుత్తులు రెండుభుజములుకలిగి మహాబలవంతులైయుందురు కోపస్వభావము కలిగి ధూమ్రమాతులై, ధూమ్రమాకారముకలిగి యుందురు. కుడిచేత ధ్వజము, ఎడమచేత దండముధరించియుందురు. రంగురంగుల వస్త్రములు ధరింతురు. ఆభరణములు ధరింతురు. జడలు వేలాడుతూ గాలిలో ఎగురుచున్నట్లుందురు. పింహాసనమందుండి శీఘ్రముగా వెడలుచున్నట్లుందురు. ఇవి సప్తమరుత్తుల లక్షణములు

వహ్నిలక్షణము పూర్వముచెప్పినట్లుండును.




రుద్ర లక్షణము

రుద్రులు నాలుగు చేతులు కలవారై, మూడు కన్నులు కలవారై జటామకుట మండితులై వస్త్రములుధరించినవారై నల్లని తెల్లని శరీరకాంతికల్గినవారె పద్మ పీఠము పై సమపాదులుగా నిలిచివుందురు. అన్ని ఆభరణములు పుష్పములు అలంకరించు కొనియుందురు. కుడివైపున ఒక చేతితో అభయమును ఒక చేత గొడ్డలి వరదము నల్లని జింక ఎడమచేతులలోను ధరించివుందురు. వీరిపేర్లు వరుసగా మహాదేవుడు, శివుడు, రుద్రుడు, శంకరుడు నీలలోహితుడు ఈశానుడు, విజయుడు, ఈశ్వరుడు, దేవదేవుడు, భవోద్భవుడు, కపాలేశ్వరుడు, అనియుండును.



సోమలక్షణము


సోముడు సింహాసనముపై కూర్చొనియుండును. మల్లెపువ్వువలె తెల్లనికాంతి కల్గియుండును. అతని తలపై ప్రభామండలముండును. రెండు భుజములుకలవాడై, శాంతము కలవాడై, కలువపువ్వును, తామరపువ్వును, హస్తములలో ధరించినవాడై యుండును.





క్షేత్రపాల లక్షణము

క్షేత్రపాలకులు మూడు రకములు. 1. సాత్వికుడు. 2. రాజసుడు. 3. తామసుడునని. వారు తెలుపు ఎరుపు నలుపు రంగులలో నుందురు వారు రెండుభుజములు కలవారుగను, నాలుగు భుజములు కలవారుగను, ఆరు భుజములు కలవారుగను, ఉందురు. తామసుని ఎనిమిది చేతులతోకూడ చేయవచ్చును. వీరందరు స్థానక మూర్తివలె పద్మపీఠముపైగాని భద్రపీఠముపైగాని వుందురు. రెండు చేతులు కలవానికి కుడిచేతిలో శూలము, ఎడమచేత కపాలము ఉండవలేను. నాలుగు చేతులు కలవానికి పై రెండుచేతులలో కుడివైపు ఖట్వాంగము ఎడమవైపు ఖడ్గము పూర్వహస్తములలో అభయవరదములు వుండును. ఆరుచేతులమూర్తియై శూలము, ఖడ్గము, గంట, కుడివైపుమూడు చేతులలోను ఖేటకము, కపాలము, నాగపాశము, ఎడమవైపు నమండవ

లెను. తామస మూర్తికి, ధనుర్బాణము, ఎట్టని వెండ్రుకలు, మడచినట్లుగా వుండవలెను. రూపముకల్గి యుండవలెను. పాములు ఆభరణములుగా యుండవలెను. మూడుకన్నులు కలవాడై అగ్నివంటిరూపమువలె క్షేత్రపాలకుని చేయవలెను.







ఈశానలక్షణము

ఈశానుడు 2 చేతులుకలవాడై శాంతుడై సర్వాభరణభూషితుడై జటా మకుటముతో సౌమ్యుడై తెల్లనివస్త్రములుధరించి తెల్లని పద్మముపై ఉండి కుడిచేత శూలమును ఎడమచేత కపాలముధరించియుండవలెను.



భాస్కరలక్షణము


సూర్యులు (12) పన్నిద్దరు వారు వికర్తనుడు, వివస్వానుడు మార్తాండుడు భాస్కరుడు, రవి, లోకపాలుడు, ప్రకాశుడు, లోకసాక్షి, త్రివిక్రముడు, ఆదిత్యుడు, సూర్యుడు, అంశుమాలి, వీరందరు రెండు చేతులుకల్గి, చేతులలో పద్మములను ధరించి యుందురు. ఎఱ్ఱని తామరపై కూర్చుండి ఉండునట్లు ఎఱ్ఱనికాంతి చుట్టును ప్రసరించిన మండలములుకల్గి, కరండ మకుటములుకల్గి ఎడమవస్తముధరించి అన్ని రకములైన ఆభరణములు ధరించిచున్న వీరము తోనుందురు.

షోడశ పరివారము ముగిసినది. ద్వాత్రింశతి పరివారములో మిగిలిన వారిని గురించి చెప్పెదను.



అనంత లక్షణము

అనంతుడు వాలుగు చేతులతో శాంతమైనరూపముతో సర్వాభరణములుకల్గి ఎఱ్ఱని కాంతిగల్గి, కరండమకుటమును ధరించి, ఎఱ్ఱని వస్త్రములుధరించి, మూడు కన్నులుకల్గి పద్మముపైన ఉండునట్లు, అభయవరదములను, శూలమును, ధక్కను ధరించినట్లు చేయవలెను.




అర్కలక్షణము

నాలుగుభుజములుకల్గి శాంతుడె సర్వాభరణ భూషితుడై, బంగారువంటికాంతి గల్గి పట్టువస్త్రము ధరించి, అభయవరదములు ఖడ్గఖేటములు ధరించి పద్మ పీఠముపై ఉండునట్లు అర్కుని కల్పించవలెను.



భవలక్షణము

భవుడు నాలుగు భుజములతో శాంతుడై జటామకుట మండితుడై రక్తము వలె ఎఱ్ఱని కాంతికల్గి సర్వాభరణములుధరించి, బంగారు శరీరచ్ఛాయ పట్టువస్త్రములు ధరించి అభయవరదములు శూలపాశములు ధరించి ఉండును.




మరుల్లక్షణము

రెండు చేతులతో సర్పములు ధరించి శాంతమైన ముఖమునుకల్గి 2కన్నులతో అత్యంత సుందరశరీరముకల్గి సర్వ గంధములు పూసుకొని పుష్పమాలలువేసుకొని, కరండమకుటముతో పద్మపీఠముపై నిల్చున్నట్లుగాని కూర్చున్నట్లుగాని యుండవలెను.




అప్సరసలు

సన్ననిపొట్టతో ఊరువులు జఘనములు అతిమాత్రముగానుండి పట్టు వస్త్రములు ధరించి నల్లని శరీరకాంతితో ఎఱ్ఱని కలువలు చేతిలోధరించి వేరొక చేతిని మోకాలువరకు చాచియుంచి సమభంగముతో నిల్చున్నట్లుండవలెను.




గౌరీలక్షణము

సస్యశ్యామలమైన శరీరకాంతితో బంగారు వస్త్రములు ధరించి నాలుగు భుజముల తోను, మూడు కన్నులతోను, సర్వాభరణములతో అభయము వరదము, టంకము, శూలములు ధరించి ఒక్కతేవున్నట్లు గౌరీదేవిని స్థాపించవలెను.




శర్వలక్షణము

శర్వుడు చతుర్భుజుడు శాంతుడు సర్వాభరణ భూషితుడు జటామకుటము కల్గి తెల్లనివాడు అభయవరదములు ఖడ్గ ఖేటకములుధరించి పద్మపీఠముపై స్థానక మూర్తిగా నుండును.




విరించిలక్షణము

విరించి నాలుగు ముఖములు, నాలుగుచేతులు, ఎఱ్ఱనికన్నులు, కలిగి అన్ని భూషణములు దాల్చి జింక చర్మమే ఉత్తరీయముగావేసుకుని జందెమును, తెల్లని వస్త్రములు ధరించి శాంతుడై బంగారుమొలతాడు గల్గి తెల్లని పూలమాలను ధరించి చెవులకు కుండలములు ధరించి కుడివైపున జపమాలను, కమండలమును, స్రుక్స్రువములు, రాగిపాత్రను, దర్భపోచలను ధరించి అభయ వరదములను ధరించిఉండవలెను. రెండుకాళ్ళు మడిచి కూర్చున్నవాడుగా నుండ వలెను. కుడితొడపై చేయిపెట్టుకొని యుండవలెను. కుడివైపున జపమాలను, ఎడమవైపున కమండలము నుండవలెను. కుడివైపు సరస్వతీదేవి ఎడమవైపున సావిత్రీదేవి పద్మపీఠముపై కూర్చుండిగాని, నిలబడినట్లుగాని యుండవలెను.



శివోత్తమలక్షణము

శివోత్తముడు తెల్లనిరంగుతో నాలుగు భుజములుగల్గి సర్వాభరణములతో తెల్లని వస్త్రములతో ఉపవీతముతో రెండు కండ్లతో కరండమకుటముతో అభయవరదము లతో శూలపాశములను ధరించి పద్మపీఠము పై నిల్చున్నట్లుగా నుండవలెను.




భృగులక్షణము

భృగువు పచ్చనిరంగులో శాంతుడై తెల్లని వస్త్రములుధరించి కరండ మకుటముధరించి 2 చేతులలో అభయవరదములతో సర్వాభరణములతో నిల్చున్నట్లు గాని కూర్చున్నట్లుగాని చేయవలెను.


ఈశ అగస్త్యకౌశిక ఏకనేత్ర లక్షణము

ఈశ్వరలక్షణము ముందే చెప్పబడినది. అట్లే అగస్త్యుడు కౌశికుడుకూడ నుండవలెను. ఏకనేత్రుడు నాల్గుభుజములతో మూడు కన్నులతో ఎఱ్ఱనికాంతితో ఎఱ్ఱని వస్త్రములతో జటామకుటముతో సర్వాభరణములతో అభయవరదములతో టంక శూలములతో నుండవలెను.




వినాయకేశ్వర సరస్వతీ లక్ష్మీ లక్షణములు

వినాయకేశ్వరుని లక్షణము ముందుచెప్పబడినట్లుండవలెను.



సరస్వతీదేవి నాల్గుచేతులతో తెల్లని తామరపైనున్నట్లు జటామకుటము ధరించినదిగాను, తెల్లనిశరీరకాంతికలదిగను, తెల్లని వస్త్రములు ధరించినదిగను, యజ్ఞోపవీతము ధరించినదిగాను, ముత్యముల పేర్లవేసుకున్నదిగాను, అక్షమాలను ధరించి, వ్యాఖ్యానముద్రగల రెండు చేతులు గలదిగాను, మూడుకన్నులుకల్గి అంద మైనరూపముకలదిగను, బుగ్యజుస్సామములచేతను, ఋషుల, చేతను సేవింప బడుచున్నట్లు చేయవలెను.




లక్ష్మీదేవి పద్మపీఠముపై కూర్చుండి, యుండును రెండుభుజములతో బంగారుకాంతితోనుండును ఆమె రత్నకుండములుధరించి యవ్వన శరీరకాంతికల్గి, వంగిన కనుబొమ్మలుకల్గి, ఎఱ్ఱనికండ్లతో సన్నని స్తనములతో, శిరస్సుపై శంఖచక్రములు, పద్మములను ధరించి, ఆభరణములు ధరించి, కుడిచేతిలో పద్మము, ఎడమచేతిలో శ్రీఫలము ధరించి సన్నని నడుముకల్గి, శోభనాంబరములు, వధ్యాణము ధరించి సర్వాభరణములతోనున్నట్లు చిత్రించవలెను.

వహ్నిలక్షణముపూర్వము చెప్పినట్లు ఉండును.


ఏకరుద్ర, పశుపతి, వసువులు

ఏకనేత్రునివలెనే ఏకరుద్రుడుకూడ నుండవలెను. అట్లే పశుపతికూడ నుండవలెను. వసువులు ఎనమండ్రు ధరుడు, ధృవుడు, సోముడు ఆపస్సు, అనలుడు, అనిలుడు, ప్రత్యూష, ప్రభాసుడు అని వీరిపేర్లు. వీరందరు రక్తవర్ణముతో రెండు చేతులుకలవారై పీతాంబరధారులై ఖడ్గము ఖేటముధరించి సర్వాభరణ భూషితులై కరండమకుటోపేతులై క్రోధముగా నుందురు.



మహాదేవ-త్రిమూర్తి-ధనదఇంద్రులు

మహాదేవుని పశుపతివలె చేయవలెను. త్రిమూర్తిని, ఏకరుద్రునివలెచేయవలెను. కుబేరుడు యక్షులకు అధిపతి. అన్ని ఆభరణములుకల్గి, బంగారుచాయకల్గి, రెండుచేతులతో వరదాభయములతోగాని, ఏదోఒకచేత గదతోగాని, పద్మపీటముపై కూర్చున్నట్లుగాని, నరవాహనముపై ఎక్కినట్లు గాని చేయవలెను. ఇతడు ఎఱ్ఱనివస్త్రములు ధరించియుండును ఇతనికి రెండువైపుల శంఖనిధి, పద్మనిధియని, యిద్దరు సేవకులుందురు. వారు భూతాకారముతోనుందురు. పద్మపీఠములపై కూర్చుండి, పద్మములుచేతులలో ధరించి కరండమకుటముతో తెల్లనివస్త్రములు ఉత్తరీయములు ధరించి యుందురు. కుబేరునికి ప్రక్కన ఆతనిదేవినికూడ కల్పించవలెను. ఇంద్రుని పూర్వరీతిగానే చేయవలెను!




కాలాగ్నిరుద్ర-శ్రీకంఠులు

కాలాగ్నిరుద్రుడు మూడుకన్నులు నాలుగు భుజములుకల్గి జ్వాలామాలలతో ఖడ్గఖేటకములతో చంద్రవంకను ధరించియుండును. ఎఱ్ఱనివస్త్రములు ధరించి సర్వాభరణములతో సింహాసనముపైనుండి జడలుపైకి కట్టియుండును. శ్రీకంఠుడు నాల్గుభుజములతో మూడు కన్నులతో నల్లకలువవంటి కాంతికల్గి, కరండమకుటముతో సర్వాభరణములతో అభయవరదములు టంకశూలములు ఎఱ్ఱనివస్త్రములు ధరించి పద్మపీఠముపై నిల్చున్నట్లునుండవలెను. లేక కూర్చునట్లుండవలెను.




నాగదేవుడు

నాగదేవుడు మూడు కన్నులతో నాలుగు భుజములతో శాంతుడై ఎఱ్ఱని శరీరముతో తెల్లనివస్త్రములతో అభయవరదములతో నాగములతో కరండ మకుటముతో ఉండవలెను. పైనఐదు పడగల పాముఒకటి ఉండవలెను. సర్వాభరణము లతో పద్మపీఠముపై నిలబడివుండవలెను. లేక కూర్చుండి యుండవలెను.



భీమభూమిదేవతలు

భీముడు చతుర్భుజుడై రౌద్రుడై, సర్వాభరణ భూషితుడై అభయవరదము లు, శూలము, పాశము, ధరించి తెల్లనివస్త్రములుధరించి భీమాకారదృష్టితోనుండి నోటినుండి కోరలు బయటకు వచ్చినట్లుగా నుండవలెను.




పస్యశ్యామలమైన కాంతితో భూదేవి నల్ల కలువలుకల్గి, యుండవలెను. కరండమకుటముతో సర్వాభరణభూషితయై, పీతాంబరముతో ప్రసన్నవదనముతో రెండు చేతులలో తామరపువ్వులనుగాని, కలువపువ్వులనుగాని, ధరించి పద్మపీఠముపై నిలుచున్నట్లుగాకాని కూర్చున్నట్లుగా గాని వుండవలెను.)



శిఖండిమరుత్తులు

శిఖండివి వల్లవి కాంతితో నాలుగు భుజములతో, ఖడ్గఖేటములతో పద్మపీఠముపై విల్చున్నట్లు చేయవలెను. మరుత్తులు ధూమ్రవర్ణముతోవున్నట్లుగా ముద్గరములు ధరించి కేశభారములు కలిగి సర్వాభరణభూషితులై వట్టువస్త్రములు. పూలమాలలు, దాల్చి టంకములు శూలములు ధరించినవారుగ నుండవలెను, వీరు మరుత్తులు ఎనిమిది మంది.



ఉగ్రుడు

ఉగ్రుడు నాలుగు భుజములుగల్గి రౌద్రుడై ఎఱ్ఱనివస్త్రములు, కరండమకుట ము కల్గియుండవలెను సర్వాభరణములతో, అభయవరదములలో టంకశూలము లతో పీఠముపై నిల్చున్నట్లుచేయవలెను. తెల్లని వస్త్రములుధరించి యున్నట్లుగా కూడా చేయవచ్చును.

శనేశ్వరుడు

శనేశ్వరుడు నల్లనిరంగుతో రెండు భుజములతో నల్లనివస్త్రములతో కరండమకుటము సర్వాభరణములతో కుడిచేతిలో దండము ఎడమచేత వరదము ధరించి యుండును పద్మపీఠంపై కూర్చున్నట్లుగాని, నిల్చున్నట్లుగాని, చేయవలెను కాలు కొంచెము కుంచితముగానుంచి శరీరము కొంచెము వంగినట్లుగా చేయవలెను. ఇతడు కుంటివాడు.

పీఠ లక్షణము

పీఠమునకు, విస్తారముతో సమముగా ఎత్తు ఉండవలయును. దేవతావిగ్రహములకుబదులు పీఠములనుపెట్టి కూడ పూజింపవచ్చును. వానిని చేయుట ఎట్లనిన దానికి 7.8.9 వేదికల నమర్చవలెను. ఈపీఠమున ఉపానము (అడుగుభాగము) రెండు భాగములతో కల్పించవలయును. అందుపై జగతిఅను భాగమును 5 భాగములతో దానిపై కుముదము (2) భాగములు నాల్గు, అంశములతో కల్పించవలెను. తదుపరి (3) కంపమును ఒక అంశముతో (4) కర్ణికను మూడంశముతోను తదుపరి (5) కంపమును ఒక అంశముతోను మహాపట్టికను మూడంశములతోను లేక రెండింటితోగాని చేయవచ్చును. తదుపరి పద్మమును 4 అంశములతోచేయవలెను. అవసరమునుబట్టి యీ కర్ణికను మూడంశములతోనైన చేయవచ్చును. పద్మము 4 భాగములుండవలెను. మహాపట్టిక 2భాగములు ఉపానము1భాగముమిగిలినది పూర్వము వలెనే చేయవచ్చును. పీఠము వెడల్పులో క్రిందిపద్మములను అలంకరింప వలెను. మీదకూడ అలంకరించవలయును.

మహాపీఠ లక్షణము
పెద్దపీఠములకు మహాపీఠములనిపేరు

వానిని చేయునపుడు వేశములు నిష్క్రాంతములు అనగా (బైటకువచ్చునవి లోపలకు కుదింపబడినవి) ఆపీఠమునందు పద్మముల విస్తృతిలో 4, లేక 5 భాగములతో పెట్టి చేయవలెను. కర్ణికలను కూడా చేయవచ్చును.

వీటికిహంసలు గరుడాకారముగల పక్షులు చిత్రములను అలంకరించవచ్చును.

ఈపీఠములను లోహముతోగాని శిలలతోగాని, ఇటుకలతోగాని నిర్మించవచ్చును. ఇటుకలను మన్నముతో బంధించవలెను. దీనిని నానాచిత్రములతో భూతములతో మకరములతో, వ్యాళములతో (పెద్దపులిఆకారముగల జంతువులు) వృషభములతో అలంకరించవలెను. అనేక వర్ణములు బంగారువెండి మొదలైన వాటితో భూషించ వలెను.

పీఠముయొక్క వ్యాసములో 6,7,8,9 భాగములలో ఒకభాగము తీసికొని ఉపపీఠమును చేయవలెను. దానిపై మహాపీఠమునమర్చవలెను. పైచెప్పిన వెడ

ల్పు, పొడవులతో ఆమర్చవలెను. లేక ఉపపీఠమునకు వలెనే మహాపీఠమునుకూడచేయ వలెను. ఒక ఉపపీఠమువిూద ఒకసాధారణ పీఠమునుంచినచో మహాపీఠమునకు తుల్య మే అగును. ఈపీఠమునకు నాల్గువైపులను నాల్గు భూతాకారములనమర్చవలెను తూర్పున ఆమోదభూతము పృధివీతత్వాత్మకము. దక్షిణమున ప్రమోదము అనల తత్వాత్మకము పశ్చిమమున సుముఖుడు జలాత్మకతత్వము. ఉత్తరమున దుర్ముఖుడు వాయుతత్వము మీదికర్ణిక యందు ఆవిఘ్నుడు ఆకాశాత్మక తత్వము ఆగ్నేయదళ మందు తామసము నైఋతిలో రాజసము వాయువ్యమున సాత్వికభూతము ఈశా న్యమున విఘ్నకర్తను చేయవలయును. ఈ భూతములన్నింటికీ ఆత్మతత్వమనిపేరు. స్వర్గము, భూమి అంతరిక్షము భూతగుణములతోమండును. ఇవన్ని ఆత్మతత్వము.

నిత్యము తామసాదులు నివృత్తములగుటకు బల్యంతము ఆర్చించ వలెను. అందువలన ఆత్మతృప్తికై నిత్యము ప్రదక్షిణము చేయవలయును. మొదటిది భూ ప్రదక్షిణము రెండవది అంతరిక్షప్రదక్షిణము. మూడవది స్వర్గప్రదక్షిణము జగ ద్ధాత్రితొలగుటకు సాధకోత్తముడు ప్రదక్షిణ విధినాచరించవలెను. పశ్చిమాభిముఖమైన ప్రాసాదమందు కొంచెము భేదము కలదు. వృషస్థానమందు కుమారుని కౌమారస్థాన మందు వృషభమును ఉంచవలెను. వారుణమందు మహాపీఠము. మిగిలినదంతయు పూర్వమువలె చేయవలెను. ఇట్లు పరివార విధి చెప్పబడినది.

ఇది కాశ్యప శిల్పశాస్త్రమందు
పరివార విధియను నలువది ఎనిమిదవ పటలము

శివలింగ లక్షణమ్

శ్లో॥ అథవక్ష్యే విశేషేణ శివలింగస్యలక్షణమ్
సంసారవిషయే భూతాలయం గచ్ఛంత్యశేషతః॥ 1

శ్లో॥ యథాసృష్టిస్తథా తస్మాత్ సృష్టల్వాల్లింగముచ్యతే
సంసారే నిష్కలం శాంతం వాజ్మనోతీతగోచరమ్॥ 2

శ్లో॥ ముక్తిదం సర్వభూతానాం, స్వాత్మనః పరమం వినా
సర్వాభివ్యాపినం గుహ్యం సర్వలోకైకనాయకమ్॥ 3

శ్లో॥ తస్మాద్వై సృష్టికాలేతు శాంతితత్వ సముద్భవః
తచ్ఛాంతేః శక్తిసంభూతా తస్యానాదస్య సంభవః॥ 4

శ్లో॥ తస్మాద్బిందు సముత్పన్నం నాదంసాదాఖ్యముచ్యతే
బిందుమానేన విఖ్యాతా తస్మాదీశ్వర సంభవః॥ 5

శ్లో॥ ఈశ్వరాన్మహేశ్వరస్య సృష్టిస్తస్మాత్తు వైష్ణవమ్
తస్మాత్ ప్రజేశసద్భావః ప్రాజేశాత్తు విశేషతః॥ 6

శ్లో॥ త్రీణిచైవతు త్రింశచ్చ, త్రిశతం త్రిసహస్రకమ్
దేవతా ఋషయశ్చైవ దానవాసుర యోనయః॥ 7

శ్లో॥ సంభవోహ్యాదితో విప్ర తేష్వాదౌ త్రిణి నిష్కలమ్
శివంతం సకలంఖ్యాతం మిశ్రనాదం చ బిందుకమ్॥ 8

శ్లో॥ నాదం లింగాకృతిర్జ్ఞేయం బిందుపీఠాభముచ్యతే
లింగం శివమయం ఖ్యాతం పీఠం శక్త్యాత్మికం స్మృతమ్॥ 9

శ్లో॥ తస్మాచ్చి వాత్మికాచైవ అభిన్నే వానలోష్ణవత్
జగదార్తి వినాశార్థం సర్వప్రాణి హితావహమ్॥ 10

శ్లో॥ దేవాదీనాం హితార్థాయ ధ్యానపూజా నిమిత్తకమ్
లింగయోనిప్రకారేణ సాదాఖ్యం తత్సముద్భవమ్॥ 11

శ్లో శ్లో॥ సర్వేషా ముద్భవార్థంతు ప్రోచ్యతే లింగలక్షణమ్
తల్లింగం, త్రివిధం ఖ్యాతం చలంచైవా చలంతథా॥ 12

శ్లో॥ చలాచలంచ విఖ్యాతం క్రమేణైవ విశేషతః
రత్నజం లోహజం వాఽథ లింగంకృత్వా సయోనికమ్॥ 13

శ్లో॥ లింగద్రవ్యేతరం వాథ యోనింకృత్వా సలక్షణమ్
శిరసోవర్తనోపేతం లక్షణోద్ధార వర్జితమ్॥ 14

శ్లో॥ రత్నలింగస్యపీఠేతు లోహజంతు ప్రకల్పయేత్।
లోహలింగం తధాపీఠం శైలజస్య ప్రకల్పయేత్॥ 14ఎ

శ్లో॥ వృత్తాకార మశేషంతు కృతేలింగోదయార్థకమ్।
ఉదయాగ్నిక భాగంవా, వేదాంశేన తధాపివా॥ 15

శ్లో॥ పీఠే నివేశయే చ్ఛేషం దృశ్యమావ పమన్వితమ్।
గమాగమ క్షమశ్శేషందేశేఽన్యస్యోద్ధృతక్షమమ్॥ 16

శ్లో॥ యత్తల్లింగం చలంఖ్యాతం అచలంస్యాత్ త్రిభాగికమ్।
శైలజం బాణలింగం వా గర్భగేహేతు విష్టరే॥ 17

శ్లో॥ స్థాపయేత్ శైలవత్ వీరవేశం దృశ్యం చలాచలమ్।
అశ్మజంసూత్రసంయుక్తం బాణలింగం తు తద్వినా॥ 17ఎ

శ్లో॥ తేష్వాదౌ త్వచలం లింగలక్షణం వక్ష్యతేఽధునా।
పుమాపతిధి నక్షత్రలగ్నవారే శిలాంగహేత్॥ 18

శ్లో॥ ఆచార్యః శిల్పిసంయుక్తః శిలాగ్రహణమారభేత్।
దివ్యాంతరిక్షభౌమాని నిమిత్తా న్యుపలక్షయేత్॥ 19

శుభశకునాని

శ్లో॥ వాయసం దక్షిణే వామాదాగతం తథైవచ
శ్యేనంవై దక్షిణాత్ వామే గృధ్రం మాంసేనసంయుతమ్॥ 20

శ్లో॥ కన్యాగోదర్శనం చైవ, గవామా గమనం తధా।
దధినా పూర్ణకుంభంచ, క్షీరకుంభం తథైవచ॥ 21

శ్లో॥ పుష్పం పుష్పధృతం వాఽపి సుతవద్యువతిస్త్రియః।
అన్నంచ మాంసాహారంచ శివభక్తి పరాయణః॥ 22

శ్లో॥ జ్వాలానలంచ దీపంచ జలైః పూర్ణఘటాన్వితమ్।
వరాహంచ గజంచైవ వేశ్యాచాత్యంత సుందరీ॥ 23

అశుభశకునాని

శ్లో॥ శుభావ్యేతాని భౌమాని అశుభం విపరీతకమ్।
ఉల్కాపాతం దిశాం దాహం మహావాత ప్రవర్తకమ్॥ 24

శ్లో॥ అశుభాన్యంతరిక్షాని భౌమా శోభనముచ్యతే।
ముక్తకేశనరాశ్చైవ కీర్ణకేశాస్తథైవచ॥ 25

శ్లో॥ తైలాభ్యక్తాశ్చ నగ్నాశ్చ కాషాయవసనాన్వితాః
దర్శనేనైవ మృద్భాండం తైలపాత్రంతథైవచ॥ 26

శ్లో॥ ఛిన్ననాసా కర్ణకశ్చ, హీనాంగశ్చాధికాంగవాన్।
పుత్రహీనాతు నారీచ విధవాతు తథైవచ॥ 27

శ్లో॥ బహుభక్ష్యశ్చ భౌమాన్యేతాని వైవర్జయేచ్ఛుభే।
శుభం చేద్గమనం కుర్యాద శుభం చేద్విపర్జయేత్॥ 28

అశుభశకునదోష పరిహారః

శ్లో॥ అశుభే త్వగ్నిమాస్థిర్య శివేనైవ శతాహుతీః
సమిధా జ్యోదనైః కుర్యాన్నా నాన్నైర్నాగభూషణవ్॥ 29

శ్లో॥ దత్వాశివం నమస్కృత్య గచ్ఛేదాచార్యః శిల్పినః।
పర్వతే సాగరేతీర్థే క్షేత్రేచైవ వనేపునః॥ 30

శ్లో॥ క్షీరవృక్ష సమీపేచ దేవహర్మ్యసమీపకే।
నదీతటాకతీరేవా, శిలాం సంగృహ్యాశిల్పకః॥ 31

శ్లో॥ అన్యస్థానేన గృహీణ్యా దావాహితేఽశుభం మృతిః।
శ్వేతారక్తాచ పీతాచ, కృష్ణాచైవ చతుర్విదా॥ 32

శ్లో॥ గోక్షీరం శంఖకుందేందు, ముక్తాస్ఫటిక సన్నిభా।
మల్లికా కుసుమ ప్రఖ్యాశ్వేతా సప్తవిధాస్మృతా॥ 33

శ్లో॥ జపాకింశుక పుష్పాభా ఇంద్రగోప సమప్రభా।
జాతిలింగ సమాకారా శశరక్త సమప్రభా॥ 34

శ్లో॥ దాడిమీ పుష్పసంకాశా బంధూక కుసుమప్రభా।
మాతులింగ నిభాకారా రక్తాసప్త విధాఖ్యాతా॥ 35

శ్లో॥ సుంవర్ణసదృశాకారా। సర్షప పుష్పసన్నిభా॥
ఆసనేపుష్పసంకాశా, హరిద్రా చూర్ణవర్ణికా 35ఎ

కూష్మాండ పుష్పసంకాశా కోరంటకుసుమప్రభా।
ఆరగ్వధ సుమప్రఖ్యా, పీతాశైలాచ సప్తధా॥ 35బి

శ్లో॥ మహిషాక్ష్యంజనాభాసా నీలోత్పల సమప్రభా।
భృంగామయూర కంఠాభా మషీపత్ర సమాతథా। 36

శ్లో॥ రాజావర్త నిభాకారా కృష్ణ ముద్గ సమ ప్రభా।
హ్రస్వముద్గ సమాకారా కృష్ణ శైలా దశాస్మృతా॥ 37

శ్లో॥ శ్వేతారక్తా చ పీతా చ విప్రాదీనాం క్రమాత్ భవేత్।
ధర్మకామార్థ మోక్షంచ, తద్యోగ్య సంతానమేవచ॥ 38

శ్లో॥ పరేషామపరం శ్రేష్ఠం పరేషామపరంవినా।
ప్రతిలోమానులోమాభ్యాం। పూజాయోగ్యంతు గృహ్యతామ్।। 39

శ్లో॥ స్థపత్యాచార్యవర్యౌతౌ సితవస్త్రధరౌశుభౌ।
శుక్లమాల్యాను లిప్తాంగౌ పంచాంగభూషణాన్వితౌ॥ 40

శ్లో॥ కుఠారాదీని సంగృహ్య శిలాంగచ్ఛేత్ సమాహితౌ।
యస్మిన్‌దేశే శిలాశేతే తాంకృత్వాతు ప్రదక్షిణమ్।।

శ్లో॥ క్షీరేణ వారిణాచైవ సంస్నాప్యయధావిధి॥ 41
దోషవర్జాం శిలాందృష్ట్వా పరిచ్ఛేద్య విశేషతః।

శ్లో॥ వర్షాతపాగ్ని గంధాంచ సుకీర్ణాంక్షారవారిణా॥ 42
దుర్దేశస్థాం తటస్థాంచ కర్మాంతర క్రియోజితామ్।।

శ్లో॥ శర్కరాఢ్యాంచ రక్తాంచ జర్జరాంరూక్ష సంయుతామ్।। 43
రేఖాబిందు కలంకాది సంయుక్తాం పరివర్జయేత్।
సూత్రవద్వాతదాకారా రవిరశ్మి సమాయుతా 44

శ్లో॥ వర్షపాత వదాకారా రేఖావైత్రివిధాస్మృతా।
జంబూఫల సమాకారా స్తనాక్ష సదృశోపమా॥ 45

శ్లో॥ అన్యద్వావృత్త సంకాశా త్రివిధా బిందురేవహి।
కృష్ణలోహ నిభాకారా, కృష్ణభ్రమర సన్నిభా॥ 46

శ్లో॥ శిఖిపించ సమాకారా కలంకాచ చతుర్విధా।
ఖర్జూరపత్ర సంకాశా దూర్వా స్తంభనిభాతథా॥ 47

శ్లో॥ వైణవాంకుర సంకాశా లూతాపాదవదాయతా।
ఇక్ష్వర్గసమాకారా హరితా పంచధాస్మృతా॥ 48

శ్లో॥ కంసాభ హేమసదృశం కాంస్యలోహసమప్రభా।
నదీరభా సమాఖ్యాతా సర్వదోష భయాపహా॥
కూష్మాండ సంశితారేఖా సర్వసంపత్ సమన్వితా॥ 48ఎ

శ్లో॥ కృష్ణ కృష్ణావినాశాయ శ్వేతకృష్ణతధైవహి।
తస్మాత్ సర్వప్రయత్నేన ఇతరా పరిగృహ్యతామ్।। 49

శ్లో॥ హరితా కృష్ణశిలాగ్రాహ్యా సితవర్ణా విశేషతః।
ఖర్జూరపత్ర సంకాశా దూర్వాస్తంభాకృతిఃశుభా॥ 50

శ్లో॥ అన్యకృత్యాఽశుభాఖ్యాతా గోధాన్య ధననాశనమ్।
కలంకం రోగదంజ్ఞేయం రాజరాష్ట్ర వినాశనమ్॥ 51

శ్లో॥ బిందుః పుత్రవినాశః స్యాత్ధారా సర్వవినాశనమ్।
ఏవంపరీక్ష్య బహుధా కారయేల్లక్షణాన్వితమ్॥ 52

శ్లో॥ బాలా యువతిర్వృద్ధాచ పుంస్త్రీ నపుంసకంతథా।
స్వరై రాకృతి భేదైశ్చ పరిచ్ఛేద విధింశృణు॥ 53

శ్లో॥ ఖనకం సధ్వనిర్నాదం శిలాబాలా ఇతిస్మృతా।
ఘంటాధ్వని సమాదీర్ఘాయువతి: సాప్రకీర్తితా॥ 54

శ్లో॥ వితతధ్వని సంయుక్తా యాసావృద్ధాచ కీర్తితా।
ఘంటాధ్వని సమానాదా దీర్ఘాసా పుంశిలాస్మృతా॥ 55

శ్లో॥ తాలశబ్ద సమాకారా దీర్ఘా సాస్త్రీశిలాభవేత్।
ఆస్నేహా ఝర్ఘ రీరూక్షా స్వరహీనా నపుంసకా॥ 56

శ్లో॥ స్వరైరేవ సమాఖ్యాతా ఆకృత్యాభేద ఉచ్యతే।
చతురశ్రాచ వృత్తాశ్రా దశద్వాదశ కోణకా॥ 57

శ్లో॥ ఆయతాశ్రాచ వృత్తాశ్రా దశద్వాదశ కోణకా।
పుంలింగాసా శిలాఖ్యాతా సువృత్తాసా నపుంసకా॥ 58

శ్లో॥ దశాగ్ర ద్వాదశాగ్రాంచ బాలాం వృద్ధాంచవర్జయేత్।
పుంశిలాభిః కృతంలింగం స్త్రీశిలాభిస్తు పిండికా॥ 59

శ్లో॥ నపుంసక శిలాభిస్తు పాదాధార: సమాచరేత్।
కృతంచ విపరీతం యత్తత్స్యాత్ కర్తృనాశనమ్॥ 60

శ్లో॥ ప్రాగ్రగ్రాం వోదగ్రగ్రాంవా శిలాం సంగ్రాహ్యాదేశికః।
ప్రాగ్రగే పశ్చిమం మూలముదగ్రగంతు దక్షిణే॥ 61

శ్లో॥ శంభుసోమగతం యత్తల్లింగాంగ్రం తత్పకీర్తితమ్।
అదోభాగం ముఖంఖ్యాతం పృష్ఠమూర్ధ్వగతం భవేత్॥ 62

శ్లో॥ ఏవం పరీక్ష్యసంగ్రాహ్య గవైఃక్ష్ణాళ్య హృదాబుధః।
మంత్రేణ సంస్నాప్య గంధపుష్పాది భిర్యజేత్॥ 63

శ్లో॥ తస్యాస్తు శాంకరేదేశే శాంతిహోమంతు కారయేత్।
అగ్న్యాధానాదికం సర్వమగ్ని కార్యోక్తమాచరేత్॥ 64

శ్లో॥ సమిధో హృదయేనైవ మూలేనాఽఽజ్యంతుహోమయేత్।
చరుహోమ మఘోరేణ పురుషేణైవ తండులవ్॥ 65

శ్లో॥ తిలమిశ్రాన మంత్రేణ సర్వపంకవచేనతు।
సహస్రం శతమర్ధంవా ప్రత్యేకం జుహుయాత్ క్రమాత్॥ 66

శ్లో॥ స్విష్టకృదగ్నేతి మంత్రేణ పూర్ణాహుతి యధాఽఽచరేత్।
తతోవహ్నిం సముద్వాస్య పూజాపర్యుషితం న్యసేత్॥ 67

శ్లో॥ శిలాచ్ఛేదకరంశస్త్ర మస్త్ర మంత్రేణ పూజయేత్।
కవచంతుస ముచ్చార్య శిలాభేద నమాచరేత్॥ 68

శ్లో॥ గర్భగేహంతు పంచాంశం గుణాంశం శ్రేష్ఠ ముచ్యతే।
గర్భగేహ ప్రమాణంచ ద్వారమానం తథైవచ॥ 69

శ్లో॥ స్తంభంచ తాలమానంచ హస్తతాలాంగులం తథా।
లింగమానం ధ్రువం సప్తభేదాస్తే ప్రత్యనేకథా॥ 70

శ్లో॥ గర్భగేహంతు పంచాంశం గుణాంశం శ్రేష్ఠ ముచ్యతే।
గర్భార్ధ మధమం ఖ్యాతం తయోర్మధ్యేఽష్ట భాజితే॥ 71

శ్లో॥ శ్రేష్ఠమధ్యాధమంలింగం ప్రత్యేకం త్రిత్రిధాభవేత్।
అథవా గర్భగేహంతు నవభాగవిభాజితే॥ 72

శ్లో॥ గర్భగేహం సమంమానం ఉత్తమాదిత్రయ త్రయమ్।
శుద్ధద్వార సమంశ్రేష్ఠం త్రిధ్వ్యంశంతు కనీయసమ్॥ 73

శ్లో॥ తయోర్మధ్యేఽష్టభాగేతు నందభేదం ద్విజోత్తమ।
స్తంభాయామ సమాంశంతు నవభాగ విభాజితే॥ 74

శ్లో॥ శ్రేష్ఠార్ధమాని నవధా ప్రోచ్యతే ద్విజసత్తమ।
ప్రాసాదేత్వాది భూమౌతు దీర్ఘ స్తంభ సమన్వితమ్॥ 75

శ్లో॥ తదుత్తమ మితిఖ్యాతం తస్యార్ధ మధమం భవేత్।
తయోర్మధ్యేఽష్ట భాగంతునందభేదం ద్విజోత్తమ॥ 76

శ్లో॥ స్తంభాయామసమన్తంతు నవభాగ విభాజతే।
నవధాలింగమానంతు ద్వారమానం త్రిధాభవేత్॥ 77

శ్లో॥ అధిష్ఠానోదయం విస్తంభమానవదాచరేత్।
ఏకహస్తం సమారభ్య స్వాష్టాంశాంశ వివర్ధనాత్॥ 78

శ్లో॥ నవహ స్తావధింయావత్ సంఖ్యాషష్ఠిః సపంచకా।
షంచహస్తావిమానాని హర్మ్య హస్తవశాన్నయేత్॥ 79

శ్లో॥ పంచహస్తాదతో హర్మ్యం లింగహస్తం వశంవినా।
హస్తాది గుణహస్తాంతం వికల్పాభాసహర్మ్యయోః॥ 80

శ్లో॥ త్రిహస్తం షట్కరాతంతు లింగచ్ఛందవిమానకే।
షట్కరాది నవాంతంతు లింగజాతి గృహోచితమ్॥ 81

శ్లో॥ ఏవం హస్తవశాత్ ఖ్యాతం తాలమానమధ్యోచ్యతే।
తాలాది నవతాలాంతమేక తాలాది వర్ధనాత్॥ 82

శ్లో॥ లింగేహి నవసంఖ్యాస్యుః కల్ప్యం జాతీ తరాలయే।
త్రయోదశాంగులారభ్య ద్విద్వి అంగుళవివర్ధనమ్॥ 83

శ్లో॥ తావదేకోన పంచాశల్లింగం మానాంగుళేనతు।
త్రిభాగసహితం లింగహస్త క్షీణం నకారయేత్॥ 84

శ్లో॥ హస్తమానాక్షయం లింగం వృత్తాకార మశేషకమ్।
వేదానలేన ఏకాంశం విష్టరే యోజయేద్బుధః॥ 85

శ్లో॥ శేషంతు దృశ్యమానం స్యాద్వికల్పాభాసహర్మ్యయోః॥
విష్టరే ఈశలింగంతు వికల్పాల్ప గృహేవినా॥ 86

శ్లో॥ ఏకాంగులం సమారభ్య యావత్సప్తాంగులావధి।
లోహజం రత్నజం తావదూర్ధ్వ శైలజముచ్యతే॥ 87

శ్లో॥ త్రయోదశాంగులం లింగం శైలజంతు నకారయేత్।
ఏవం త్వనేకభేదేన ప్రోచ్యతే లింగమానకమ్॥ 88

శ్లో॥ నాగరం ద్రావిడం లింగంవేసరం చవదామ్యహమ్।
లింగోదయేతు వేదాంశే ఏకాంశం కన్యసస్తమమ్॥ 89

శ్లో॥ తుంగత్ర్యంశే శివాంశంతు విస్తారం శేష్మముచ్యతే।
తయోర్మధ్యేఒష్టభాగేతు నవధాతారముచ్యతే॥ 90

శ్లో॥ అధోధయే కలాంశేతు పంచాంశం శాంతికంభవేత్।
వేదాంశం పౌష్టికం ఖ్యాతం గుణాంశం జయదంభవేత్॥ 91

శ్లో॥ అద్భుతేచ ద్విభాగః స్యాద్వ్యాసమేవం చతుర్విధమ్।
ఏవంత్రయోదశవ్యాసం నాగరేతు విధీయతే॥ 92

శ్లో॥ లింగోర్ధ్వద్విర్నవాంశంతు రసభూత యుగాంశకే।
గుణాంశకే శాంతికాదిః స్యాత్ ద్రావిడేచ చతుర్విధమ్॥ 93

శ్లో॥ వేసరేలింగతుంగంతు వింశత్యంశ విభాజతే।
అష్టధాసప్తషట్పంచ భాగైర్వ్యాసం ప్రకల్పితమ్॥ 94

శ్లో॥ శాంతికం పౌష్టికంచైవ జయదం చక్రమేణతు।
వేసరంచ చతుర్భేదం హర్మ్యలింగంచ (పిండికా) పీఠికా॥ 95

శ్లో॥ హర్మ్యంలింగంచ పిండీచ పాదాధార శిలామపి।
ఏకభిస్తు కర్తవ్యం సంకరంతు నకారయేత్॥ 96

శ్లో॥ యత్రైవం కల్పితంలింగం వృద్ధి హేతు రుదాహృతమ్।
అన్యోన్య సంకరశ్చేత్తు రాజో దుఃఖ భయావహమ్॥ 97

శ్లో॥ తస్మాత్ సర్వప్రయత్నేన సంకరం నసమాచరేత్।
లింగానాం నాగారాద్యేవం ఖ్యాతమాయాదికం శృణు॥ 98

శ్లో॥ లింగోస్యోత్సేధమానంతు మానాంగులేన భాజయేత్।
మాత్రచ్ఛేదం ప్రవృద్ధ్యా వాహన్యాద్వా పరి పూరయేత్॥ 99

శ్లో॥ శేష్మాంతరాయామాత్రైర్మాత్రా పూర్ణం పరిగ్రహేత్।
ఉత్సేధమాత్ర మష్టాభిర్వ్యధితం బుక్షసంఖ్యయా॥ 100

శ్లో॥ స్వాష్టాంశేనం దినంఖ్యాత మశ్వన్యాది ద్విజోత్తమ।
నవభిర్గణితే సప్తహృతే త్వేకాది వారకే॥ 101

శ్లో॥ అనలైర్గణితే చాష్టహృతేయోనిరుదాహృతా।
అష్టాభిర్వర్ధితే భానుహృతేత్వాయ ముదాహృతమ్॥ 102

శ్లో॥ నవభిర్గణితే నాడీహృతే శేషమృణంభవేత్।
యుగవృద్ధ్యానవే ప్రాసేత్వంశకం తస్కరాదయః॥ 103

శ్లో॥ ఆయాధిక్యం వ్యయం క్షీణం సంపదామాస్పదం సదా।
ధ్వజసింహ వృషోహస్తి శుభయోని రుదాహృతాః॥ 104

శ్లో॥ నృపకర్తృక జన్మర్క్షలింగం బుక్షావసానకమ్।
తథైవ వాస్తుబుక్షాది గణయేత్తు శుభావహమ్॥ 105

శ్లో॥ జన్మత్రయంచ యుగ్మంచ వేదాశ్చబుతునందనాః।
శుభాయ విహితాహ్యేతే శేషకాస్త్వ శుభావహాః॥ 106

శ్లో॥ లగ్నాష్టకం చవైషష్ఠం ద్వాదశంచైవ మృత్యుకృత్।
వర్జితా త్వశుభాహ్యేతే యత్నతః పరివర్జయేత్॥ 107

శ్లో॥ భానువారాది సంయుక్తం సూర్యరా ది చతుశ్చతుః।
రిపుత్వం మరణం నాశమమృతం చ యథాక్రమాత్॥ 108

శ్లో॥ తస్కరం మరణం షండం మశకం పరివర్జయేత్।
శేషాంశకం పరిగాహ్యం శుభమానంతు సంగహేత్॥ 109

శ్లో॥ సమలింగం వర్ధమానం శైవాధికంతు స్వస్తికమ్।
సర్వతోభద్రలింగంచ, సార్వదేశికమేవచ ॥ 110

శ్లో॥ ధారాలింగం ముఖలింగం లింగమష్టవిధంభవేత్।
సమలింగంతు విప్రాణాం నృపాణాం వర్ధమానకమ్॥ 111

శ్లో॥ శైవాధికంతు వైశ్యానాం శూద్రాణాం స్వస్తికంభవేత్॥
సర్వేషామితరం లింగం సర్వకామఫల ప్రదమ్॥ 112

శ్లో॥ ఏకఏవ మహాదేవో లింగభేదా నృణాంహితః।
ఇష్టాయామ విశాలేన చతురశ్రీకృతంపురా॥ 113

శ్లో॥ పశ్చాద్భాగత్రయం కల్ప్యమనేన విధినాయుతః।
చతురశ్రమ ధోభాగం బ్రహ్మభాగం సముచ్యతే॥ 114

శ్లో॥ మధ్యేతు వసుకోణస్యా ద్విష్ణ్వంశం తత్ప్రకీర్తితమ్।
ఊర్ధ్వభాగంతు వృత్తంస్యాత్ తచ్ఛివాంశేతి విద్యతే॥ 115

శ్లో॥ వృక్షస్య మూలం మూర్ధాశం శాఖాపత్రం ఫలంత్వితి।
శబ్దః స్పర్శశ్చ రూపంచ రసో గంధస్తధైవచ॥ 116

శ్లో॥ యధేంద్రియ గుణైరేవ ఏకైకాంశం ప్రకీర్తితమ్।
యధాంశభేదో యుక్త్యైవ ప్రాణోభేదోనవిద్యతే॥ 117

శ్లో॥ తథైవ శివలింగస్య భాగం ప్రత్యభిధానకమ్।
లింగతారం యుగాశ్రంతు కృత్వాకోణార్ధకం గహేత్॥ 118

శ్లో॥ కోణాత్ కోణంతు సంకల్ప్య తేనమానేన దేశిక॥
తద్ బాహ్యం భేదయేత్ విద్వాన్ అష్టాశ్రం తద్భవేదితి॥ 119

శ్లో॥ అధవా లింగతారంతు సప్తభాగం విభాజితే।
గుణాంశం మధ్యభాగంస్యాత్ చేధయేత్త బహిర్బుధః॥ 120

శ్లో॥ అధవావసుభాగేతు మాధ్యపట్టం గుణాంశకమ్।
చేదయేత్తద్ బహిర్భాగం వస్వశ్రంతు తిథైవహి॥ 121

శ్లో॥ అష్టాశేపట్ట విస్తారం చతురస్రీ కృతేసతి।
తతోకోణార్ధేతు వస్వశ్రేకోణాత్ కోణాన్తులాంఛయేత్॥ 122

శ్లో॥ యద్బాహ్యేతు పరిచ్ఛేద్య కలాశ్రం తద్భవేదిహ
కలాశ్రేతు సంభేద్య వృత్తాకారం తుతద్భవేత్॥ 123

శ్లో॥ అష్టాశ్రాదీని విన్యాసే చతురస్రేతు లభ్యతే।
లింగాయామే త్రిభాగైకం ఏకాంశం చతురశ్రకమ్॥ 124

శ్లో॥ మధ్యేవ్యోమన్తు వస్వశ్రమశ్రే వృత్తం శివాంశకమ్।
సమలింగమితి ఖ్యాతం విప్రాదీనాన్తు వృద్ధిక్భత్॥ 125

శ్లో॥ భాను ద్యంశేతదాయామే సప్తాంశం చతురశ్రకమ్।
అష్టాశ్ర మష్టభాగేన నవాంశం వృత్తముచ్యతే॥ 126

శ్లో॥ షట్‌సప్త వసుభాగంవా పంచషట్‌సప్తవీవవా।
చతుష్పంచ షడంశంవా వర్ధమానం చతుర్విధమ్॥ 127

శ్లో॥ లింగాయామే దశాంశేతు గుణాంశం చతురశ్రకమ్।
వస్వశ్రంచైవ తత్తుల్యం యుగాంశం స్యాత్‌శివాంశకమ్॥ 128

శ్లో॥ శివాధిక మిదంఖ్యాత మధవాన్యత్ ప్రకారతః
వేదవేద శరాంశంవా పంచపంచ షడంశకమ్॥ 129

శ్లో॥ షట్‌షట్ సప్తాంశకం వాధ శైవాధిక్యం చతుర్విధమ్।
లింగాయామే నవాంశేతు చతురశ్రం ద్విభాగకమ్॥ 130

శ్లో॥ వస్వశ్రంతు గుణాంశేవ వేదాంశం వృత్తముచ్యతే।
స్వస్తికం హ్యేవమాఖ్యాతం సర్వతోభద్రముచ్యతే॥ 131

శ్లో॥ మూలాదగ్రం సువృత్తంతు లింగోత్తుంగ త్రిభాగికే।
స్థలేవేశం తదేకాంశం వ్యోమాంశం యోని బంధితమ్॥ 132

శ్లో॥ పూజాభాగం తదేకాంశం సర్వతో భద్రమేవహి
సార్వదేశిక లింగన్తు వృత్తాకారమశేషతః॥ 133

శ్లో॥ భూత వేదగుణాంశంవా లింగోచ్ఛేతు విభాజితే।
పీఠేతు వ్యోమవ్యోమాంశం (ప్రవేశయేదంశం) శేషం పూజాంశ
ముచ్యతే॥ 134

శ్లో॥ సార్వదేశిక లింగన్తు ఏకమేవ ప్రకల్పయేత్।
సమలింగేత్రయం నందభాగం కృత్వా విచక్షణః॥ 135

శ్లో॥ షడంశైర్వర్తుళం నాహం నప్తాంశం మధ్యనాహికమ్।
వసుభాగ మధోనాహం యత్తత్త్రైరాశికం భవేత్॥ 136

శ్లో॥ సర్వజాత్యర్హకంశస్తం త్రైరాసిక మిదంపరమ్॥
మూలాదగ్రం యుగాంశంతు ధారాలింగ ంచ తచ్ఛవై॥ 137

శ్లో॥ సమేతు మూలవేదాశం శేషం వస్వశమేవహి॥
చతురస్రసమధ్యోభాగ మష్టాశం మధ్యమంభవేత్॥ 138

శ్లో॥ పూజాభాగం కలాశన్తు ధారాలింగం త్రిధాభవేత్॥
తదశం మూర్ధపర్యన్తం యవార్ధంవా యవోన్నతమ్॥ 139

శ్లో॥ సమలింగన్తు ధారాస్యాత్ సర్వప్రాణి హితావహమ్॥
ధారాలింగ సమాఖ్యాతం ముఖలింగం విశేషత:॥ 140

శ్లో॥ శివాంశాధిక లింగేతు ముఖలింగం ప్రకీర్తితమ్॥
పూజాంశంతు త్రిధాకృత్వా ఊర్ధ్వభాగం ముఖంభవేత్॥ 141

శ్లో॥ పంచమూర్ధ్ని చతుర్వక్త్రం గ్రీవాచైకాంశ సంయుతా॥
కర్ణాష్టౌ తధాకృచ్చ సర్వలక్షణ సంయుతమ్॥ 142

శ్లో॥ లింగాకార మధస్తస్య తస్యార్ధం పీఠికాన్వితమ్॥
అధవా రుద్రభాగన్తు చతుర్వింశచ్చతాంశకే॥ 143

శ్లో॥ త్రియవాధిక చంద్రాంశ మష్టాస్రోచ్ఛముదాహృతమ్॥
కేశాంతమగ్నిభాగం స్యాత్ మూకాత్మాలాకృతిస్సదా॥ 144

శ్లో॥ కేశాంతా దక్షిసూత్రాంతం యుగాంశం త్రియవాధికమ్॥
నేత్రాంతంచ పుటాంతంచ పుటాత్ హన్వంతమానకమ్॥ 145

శ్లో॥ ప్రత్యేకంత్రియ వాధిక్యం యుగాంశం పరికల్పయేత్॥
హన్వాధిగళ మానన్తు చతుర్యవముదాహృతమ్॥ 146

శ్లో॥ యవైకోన చతుర్భాగం, కంఠోచ్ఛమితి కధ్యతే॥
శేషం లింగాకృతి ఖ్యాతం కల్పయేత్ లక్షణాన్వితమ్॥ 147

శ్లో॥ చతుర్వక్త్రైక వక్త్రంవా చతుర్బాహుర్ద్విబాహువా॥
స్తనసూత్రో పరిష్టాత్తు బింబలక్షణసంయుతమ్॥ 148

శ్లో॥ హిక్కాసూత్రో పరిష్టా ద్వాశేషం లింగాకృతిర్భవేత్॥
ముఖలింగ మితిఖ్యాతం బుషిభిః పూజితంపరమ్॥ 149

శ్లో॥ విష్కంభ మష్టధాకృత్వా మూలేమధ్యే తధాగకే॥
భాగహీనన్తు సంకల్ప్య సూత్రమూల ముదాహృతమ్॥ 150

శ్లో॥ ప్రాసయేద్ శివభాగాది శిరసూత్ర ముదాహృతమ్॥
ఏతదార్షమితి ఖ్యాతం బుషిభిః పూజతంపరమ్॥ 151

శ్లో॥ గుణాశ్రం పంచకోణంచ షట్‌సప్త ద్వాదశాశ్రకమ్‌।
దశాశ్రంచ నవాంశ్రంచాప్యశ్రేతర మనోహరమ్‌॥ 152

శ్లో॥ ఫలకాదర్పణాకార మేకరేఖ మరేఖకమ్‌
శిరసోవర్తనాహీనం మానోన్మానై రనన్వితమ్‌॥ 153

శ్లో॥ దివ్యంస్వాయంభువంచేతి ఖ్యాతందేవైః సుపూజితమ్‌।
బాణేన పూజితంచైవ బాణలింగ ముదాహృతమ్‌॥ 154

శ్లో॥ సూక్ష్మలం సూక్ష్మం శిరోమూలం క్రమేణ పరిపశ్యతే।
ఉన్నతన్తు ముఖం ఖ్యాతం స్పర్శనేత్వతి శీతలమ్‌ ॥ 155

శ్లో॥ బాణాలింగమితిఖ్యాతం మధువర్ణంచ మార్దవమ్‌।
విష్టరేతు ప్రవేశాంశం సార్వదేశికలింగవత్‌॥ 156

శ్లో॥ లోహజం రత్నజంచైవ స్వాదేశికలింగవత్‌।
లింగభేద స్సమాఖ్యాతః శిరసోవర్తనం శృణు॥ 157

శ్లో॥ లింగమూర్ధాధి కేశాన్తం శిరసోవర్తనంభవేత్‌।
తస్మాత్‌లింగోదయే కుర్యాత్‌ శిరసోవర్తనంద్విజ॥ 158

శ్లో॥ భ్రతాకారం భవేత్పూర్వం కుక్కుటాండం ద్వితీయకమ్‌।
తృతీయంత్రపుషాకార మర్ధచంద్రం తురీయకమ్‌॥ 159

శ్లో॥ యఃస్యలింగస్యవిష్కంభ మష్టధా విభజేత్‌బుధః
ఊర్ధ్వదర్ధాంశ మాలంబ్య ప్రథమం భ్రతశీర్షకమ్‌॥ 160

శ్లో॥ సర్వేషామభివర్ణానాం చత్రాకారం ప్రకల్పయేత్‌।
ద్వాత్రింశ ద్విభజేత్తారం మూర్ధ్నద్భూతాంశలంబితమ్‌॥ 161

శ్లో॥ చత్రాభంతద్‌ ద్వితీయంస్యాత్‌ సప్తాంశం తత్తృతీయకమ్‌।
చతుర్ధంతు నవాంశంస్యాత్‌ భ్రతాంభంతు చతుర్విధః॥ 162

శ్లో॥ ద్విజానాంచ నృపాణాంచ భ్రతాభం సర్వకామదమ్‌।
సర్వేషామపిలింగానాం భ్రతాభంతు ప్రశస్తకమ్‌॥ 163

శ్లో॥ వ్యాసేద్వాత్రింశ దంశేతు మనుపక్ష కలాం శకైః
సప్తదశాంశకైశ్చైవ కుక్కుటాండం చతుర్విధమ్‌॥ 164

శ్లో॥ వర్ధమానంచ లింగన్తు ప్రశస్తం క్షత్రియార్షకమ్‌।
ద్వాత్రింశేతు విస్తారే ధర్మరుద్రాంశకైస్తథా॥ 165

శ్లో॥ భానుత్రయో దశాంశైస్తు త్రపుషాభం చతుర్విధమ్‌
శివాధికం చలింగంతుశస్తం వైశ్యార్షకం మతమ్‌!! 166

శ్లో॥ త్రింశ త్రింశేశిరస్తారే ద్వావింశత్యేక వింశతిః।
వింశదేకోవ వింశాంశైరర్ధ చన్ద్రం చతుర్విధమ్॥ 167

శ్లో॥ స్వస్తికాఖ్యంచ లింగన్తు ప్రశస్తం శూద్రవృద్ధికమ్।
సార్వదేశిక లింగానా మన్యేషాచ విశేషతః॥ 168

శ్లో॥ భ్రతాది శీర్షాకారన్తు కర్తృజాతి వశాన్నయేత్।
ద్వైవికార్షకలింగానాం స్యాదష్టాశ్రక శీర్షకమ్॥ 169

శ్లో॥ శిరసోవర్తనోత్సేధం గుణభాగ విభాజితే।
ధూమ్రాంశన్తు లింగోచ్చం శిరసోవర్తనాంచితమ్॥ 170

శ్లో॥ ఉష్ణీష మానమాఖ్యాతం శిరోమానం తదుచ్యతే।
మూర్ధమధ్యాత్తదంశాంతం పరితోవర్తయేత్ క్రమాత్॥ 171

శ్లో॥ యావల్లంబన సీమాన్తం మూర్ధమధ్యాత్ క్రమానతమ్।
భ్రతశీర్షన్తులింగానాం మూర్ధ్న మధ్యోన్నతం యవమ్॥ 172

శ్లో॥ శేషంచ శీర్షాస్పర్వే ఏవం వక్త్రేవముచ్యతే।
చ్రతహీనన్తు యచ్ఛీర్షం ఏవం కేవలముచ్యతే॥ 173

శ్లో॥ శీర్షంచలింగతారోచ్చే ఉక్తాదన్యన్న కారయేత్।
ఉక్తాదన్యం కృతంచేత్తు రాజారాష్ట్ర భయావహమ్॥ 174

శ్లో॥ తస్మాత్ సర్వప్రయత్నేన ఉక్తమార్వేణ కారయేత్।
లింగలక్షణ మాఖ్యాతం పీఠికాలక్షణం శృణు॥

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే లింగలక్షణం నామ ఏకపంచాశత్పటల: —

శివలింగలక్షణ తాత్పర్యములు

1. ఇకముందు శివలింగముయొక్క లక్షణము చెప్పచున్నాను. సంసారవిషయమునుండి సమస్తప్రాణులు లయముపొందును; గాన లింగ మనియర్థము. లీనత్వాత్—లింగం. అన్నియుతనయందు లీనమగును. అని లింగశబ్ద వ్యుత్పత్తి.

2. సృష్టి ఎట్లు జరిగినదో అట్లే లింగముయొక్క సృష్టి జరిగినదని చెప్ప బడుచున్నది. ఆలింగము ఈ ప్రపంచములో నిష్కలము, శాంతము, వాఙ్మనోతీత గోచరమైన శక్తికలదియని చెప్పవచ్చును.

3. ఆలింగము సమస్తమైన జీవులకు మోక్షమునిచ్చునదియును, అంతట వ్యాపించునదియును, సృష్టిస్థితి లయము అను మూడు రూపములను కల్పించుచు, ఆడించుచు, పాడించుచు, మాయము చేయుచూ, ఈశ్వరు డను నామమును ధరించియుండెను.

4. సృష్టికాలమున ఆపురుషునివలన శాంతియను తత్వము కలిగినది ఆశాంతి వలన శక్తిపుట్టినది. ఆశక్తికి నాదము (ధ్వని) పుట్టినది.

5. ఆనాదమునుండి బిందువు పుట్టినది. నాదమునే సాదాఖ్యమని చెప్పచుం దురు. బిందువు వలన ఈశ్వరుడు పుట్టియుండెను.

6. ఆ ఈశ్వరునివలన మహేశ్వరునియొక్క సృష్టి కలిగినది. ఆసృష్టి వలన వైష్ణవము కలిగినది. ఆవైష్ణవమునుండి బ్రహ్మ మొదలగువారి నిర్మా ణము. బ్రహ్మవలన, మహేశ్వరునియొక్క ప్రకృష్టమైన ఆదేశమువలన సృష్టిశాఖోప శాఖలుగా పెరిగియుండెను.

7. ఆపెంపుకలుగుచు వచ్చినవివరములు చెప్పచున్నాడు. మొదట మూడు. తరువాత మూడుపదులు అయి ముప్పదియన బరగెను. ఆముప్పదిపదులు మూడువందలైనది. మూడువందలపదులు మూడువేలయినవి అని తెలి యవలెను. అందు దేవతలు, ఋషులు, దానవులు, నరులు అను భేదములుకూడ ఏర్పడినవి.

8. ఇట్లు సృష్టిజరిగిన వానిలో మొదటిమూడు నిష్కలము. అనగా స్త్రీ పురుషాది రూపరహితమైనది. అట్టి దానినే పరతత్వమని చెప్పుదురు. అంతట నాదము బిందువుకలసి లెక్కకుమించిన రూపములుగా ప్రకాశించి నవి.

9. ఆ రెంటిలో నాదము లింగాకారముగను, బిందువు పీఠరూపముగను నిర్ణయమైనది. కనుకనే లింగమును శివమయమనియు, పీఠమును దానియాత్మికమయమనియు, తెలియవలెను. కనుక అంతయును శివమయమే కాని వేరుకాదని అన్వయము.

10. కనుక నాదము బిందువు సమానమనియె తెలియవలయును. ఈరెంటికి ప్రధానము కళ. అగ్నియును, వేడియును, ఒకటియై యుండినట్లు, నాదబిందువులును, ఏకమనియే నిర్ణయింపవలయును. లోకముయొక్క దుఃఖమును నశింపజేయుటకు, అనగా సమస్త ప్రాణికోటికి సుఖము, శుభము, సంతోషము అభివృద్ధి మున్నగు సమస్తము పెంపగుటకుగాను,

11. దేవతలు మొదలగు అనేకశాఖల వారికిని, ఇంతేకాక సమస్త జీవులకును, ఆయురారోగ్యములు మున్నగు సమస్తమును వృద్ధియగుటకొరకు, జ్ఞానులకు ధ్యానము పూజ మొదలగునవి అభివృద్ధియగుటకును, లింగమున యోని రూపమున సాదాఖ్యజననము మూలమైనది.

12. ఈసమస్తమునకు పుట్టుకకొరకు లింగలక్షణరూపము. మార్గమైనదిగా తెలియవలెను. ఆలింగము మూడువిధములుగానున్నది. 1. చలలింగము. 2. అచలలింగము.

13. 3. చలాచలలింగము అవి రత్నజములు, లోహజములు అని చెప్పబడియున్నవి. లింగమును చేయునపుడు పీఠముతోకూడ చేయవలయును. లింగము యొక్క తలను గుండ్రముగా చేయవలయును. లక్షణోద్ధారమును వర్జింపవలయును.

14. రత్నలింగముయొక్క పీఠమునందు, లోహసంబంధమైన పీఠమును కల్పింపవలయును. లోహలింగముయొక్క పీఠమునందు శిలాసంబంధమైన దానిని కల్పింపవలయును.

15. లింగము అంతయును గుండ్రముగా జేసి, అందులో సగము ఉదయము. అనగా జన్మస్థానము మూడవవంతు. కనుకనే లోకభాగము (అగ్నీకము) అనినాడు. రెండవపక్షము మాటగా నాలుగవభాగమైనను అనిచెప్పినాడు. కాని బ్రహ్మ, విష్ణు శివాంశములని యుండుటలో మూడవభాగమనుటయే క్రమము.

16. పీఠమునందు క్రిందకు పోజేసి, మనకు కనబడుచున్నదానిని, విష్ణు శివభాగమని యెంచవలెను. పూజాసమయమునకు వెలుపలికి వచ్చుచు, షోడశోపచార పూజలు జరిపి ఉద్వాసనము చెప్పినతరువాత యథాస్థానమున దాచబడు లింగము అట్టి లింగములను పైకి తీయుటయును, మరల లోపల అణచుటయును కనిపించుటలో ఆక్షేపమేమి యుండదు.

17. ఏలింగమునకు కదలుటయు, నిలిచియుండుటయు కనుపించుటయు, కలదో ఆలింగమును చలలింగమనియును, కదలుచు మరల కదలకుండుట యు కలదానిని చలాచలలింగమనియు, ఎల్లప్పుడు కదలుచుండెడి, లింగ మును చరలింగమనియు పిలుతురు. లింగమునకు మూతయుంచి దాచి అవసరమయినపుడు పూజించుచు దాచుటయు కలదానిని చరలింగమనియు ను వచింతురు. బాణలింగమనునది యొకటికలదు.

18. పైనచెప్పబడిన లింగములలో మొదటిది అచలలింగము. దానిని రచించు టకై లక్షణములు చెప్పబడుచున్నది. మంచిమాసము, ఉత్తమ తిథి, నక్షత్ర, లగ్న, వారములలో శిలను గ్రహింపవలయును.

19. ఆచార్యుడును శిల్పియును రాళ్లను పరీక్షించి తెచ్చుటకై బయలుదేరున పుడు శకునములు చూడవలసియున్నది. ప్రాణికోటి సంచరించు విధాన మునుబట్టి శుభాశుభ దర్శనములను బట్టి వానిధ్వనులనుబట్టి, నిమిత్తము లను పరిశీలించి, శిలాసంగ్రహణమునకు బయలుదేరవలయును.

శుభశకునములు

20. కాకి ప్రయాణీకునకు ఎడమవైపునుండి కుడివైపునకు వచ్చుట, డేగ కుడివైపునుండి ఎడమవైపునకుపోవుట, గ్రద్దమాంసము నోటగరచుకొని, కుడినుండి ఎడమవైపుకు పోవుట,

21. కన్య, ఆవు, ఆలమంద ఎదురగుట, పెరుగుతో గూడిన మృణ్మయ పాత్ర గాని, పాలుగల బిందెగాని, చెంబుగాని, ఎదురగుట,

22. పువ్వుగాని, పూలదండను ధరించినవారుగాని, బిడ్డను చంకనెత్తుకొనివచ్చు చున్న ముత్తైదువగాని, ముత్తైదువలైన స్త్రీలుగాని అన్నము పెట్టుకొని

తెచ్చుచున్నమూట, పాత్ర మొదలుగునవిగాని, మాంసముతో చేయబడిన, భక్ష్య రూపముగాని, ప్రత్యేకమాంసముగాని, శివభక్తిపరుడైయున్న పురు షుడుగాని, యెదురగుట.

23 మండుచున్న అగ్నియును, దీపమును, నీళ్లతోనిండిన కడవ, (మృణ్మయ మయిన లోహజాతమైన దోషములేదు.) పంది, ఏనుగు, అందగత్తె వేశ్య, ఎదురగు నేని శుభము.

అశుభశకునములు

24. ఇంతవరకు చెప్పినవన్నియును శుభశకునములు. పైచెప్పినవానికి విరుద్ధమై లైనవి అపశకునములు. ఆకాశమునుండి ఉల్కయనునది భూమిపై పడుట, ఏవైపునైన తగులబడుచుండుట, ప్రళయవాతము, అనగా చెట్లు విరుగునంతటి పెద్దగాలితోగూడిన గొప్పవాన, (దీనినే గాలివానయందురు).

25. తిత్తిరిపిట్ట, గూబమొదలగు అంతరిక్ష సంచారపక్షులును, తలవెంట్రుకలు పైకిలేచి యుంగరములు తిరిగియున్నవారును, బోడితలగలవారును,

26. తలకు నూనెయంటుకొనినవారును, దిసమొలతో తిరుగుచున్న వారును, కావిరంగు గుడ్డలతో నున్నవారును, ఏవస్తువు లోపలలేని మట్టికుండయును, నూనెతో నిండియున్న పాత్రయును,

27. తెగిపోయిన ముక్కుగలవారు, చెవితెగినవాడు, అవయములలో ఏదైనఒకటి లేనివాడును, అధికముగా ఒక అవయవమున్నవాడును, సంతానములేనిస్త్రీ, భర్త చనిపోయిన స్త్రీయును,

28. ఎక్కువగా తిండితినువారు, ఎదురైనను, మంచిదికాదు. కావున భూలోకసంబంధమైన దుశ్శకునములు ఎదురైన ప్రయాణమును ఆపు చేయవలయును. ప్రయాణ సమయమున శుభశకునములు కలిగిన ప్రయాణము చేయవచ్చును. అశుభశకునములు ఐన ప్రయాణము మానవలయును.

అశుభశకున దోషపరిహారము

29. ఒకప్పుడు అపశకునదోషపరిహారము చేయవలసివచ్చెనేని అగ్న్యాధానము చేయవలయును "ఓంనమః శివాయస్వాహాః అని నూట ఎనిమిదిసార్లు హోమము ద్వారా శాంతిజరుపుకొనవలెను. సమిధలు, నెయ్యి, అన్నమును, ఆహుతీయవలెను. నానా విధములైన మధుపదార్థములతో, మహానైవేద్యమును చేసి పరమేశ్వరప్రీతిగా నివేదించి, ఆప్రసాదమును భక్తాదులకు వినియోగించిన శుభఫలము నొందుదురు.

30. ఆశివునకు నైవేద్యము సమర్పించి, నమస్కరించి ఆచార్యుడును, శిలా, చార్యుడును, కొండ యందుగాని, సముద్రమునగాని, మహానదియందుగాని మహాక్షేత్రమునందుగాని, అడవియందుగాని, శిలలను దీయవచ్చును. ఇతరస్థలములందుకూడ కొన్నిశిలలు లభించును.

31. పాలుగల మహావృక్షము లేవియున్నవో అవియన్నియు మంచివే. దేవాలయపు ప్రహరీలోపలగాని, ఏటియొడ్డునగాని, చెరువు ప్రక్కనుగాని, పరిశీలించి శిల్పాచార్యుడు శిలలను తీయవచ్చును.

32. ఈపై జెప్పబడిన ప్రదేశములయందుగాక బింబనిర్మాణార్థమై శిలనుతీయరాదు. ఒకవేళ తెలియక తెచ్చినను అశుభములు మరణము కలుగును. కావున బహు జాగరూకతతో శిల్పాచార్యుడు ప్రవర్తింపవలయును. ఆచార్యుడనగా శిల్పశాస్త్రమును చదివినవాడు కనుక ఏపొరపాటు రాకుండ శాస్త్రోక్తముగా కార్యము జరుపవలయును. శిలశ్వేతము, రక్తము, పీతము, కృష్ణము, అని నాలుగు వర్ణములలో నుండును.

33. ఆవుపాలు, శంఖము, మొల్లపువ్వులు, చంద్రుడు, ముత్యము, స్ఫటికము, మల్లెపువ్వు, ఇట్లు ఏడువిధములుగా తెలుపువన్నె చెల్లును. కాన శిల్పాచార్యుడు శిలను పరిశీలించి తెచ్చుట ఉత్తమము.

34. ఎరుపువన్నె, జపాపుష్పము, మోదుగపూవు, ఇంద్రగోపము ఆరుద్రపురుగు దానిమ్మపువ్వు, కుం దేటి నెత్తురలవలె ఉండును.

35. ప్రతిపువ్వువలెను, మాదీఫలపు చెట్టుపూతవలెను, గోరంటపూవువలెను, పసుపువన్నెగల రాళ్లు, 7 విధములుగానుండును.

36. దున్నపోతు కన్నువలెను, కాటుకవలెను, నల్లకలువ పూవువలెను, తుమ్మెద వలెను, నెమలికంటమువలెను, సిరాచేయుమసి ఆకువలెను, నలుపులోరకములుండును.

37. నల్ల అగిసెపుష్పమువలెను, మినుములవలెను, నల్ల పెసలవలెను, (అనగా అడవి పెసలు) నలుపురంగుగల శిలలు పదిభేధములు కలిగియుండును.

38. తెలుపు, ఎఱుపు, పసుపు, నలుపు, రంగులు వరుసగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులకుపయోగింపవలయును. అట్లుపయోగించిన ధర్మ కామార్థ మోక్షములును, ఉత్తమగుణములు గలిగిన సంతానమున్న కలుగును.

39. ఇతరమైన జాతులవారికి వారివారి యిష్టానుసారముగ ఏవన్నెగల రాయిని కోరుకొందురో అట్టి రాతినిమాత్రము స్త్రీ, పుం, నపుంసకాది భేదములను, ఆకారములను, తెలిసికొని చేయవచ్చును.

40. ఆచార్యుడును, శిల్పాచార్యుడును, తెల్లని వస్త్రములు ధరించి, తెల్లనిపూల దండలను శ్వేతచందనమును, అలంకరించుకొని పంచాంగ భూషణాన్వితులై (పంచాంగభూషణములు అనగా శిరోవేష్టనము, కర్ణాభరణములు కంఠమువ శ్రేష్ఠమైన హారము, హస్తాభరణములు, అంగుళ్యాభరణములు.)

41. శిల్పాచార్యుడే ప్రధానముగానుండి, సమాహితమనస్కుడై ఆయుధములను స్వీకరించి శిలయొద్దకు వెళ్లవలయును. ఏ ప్రదేశమున శిలపడుకొని యున్నదో అచ్చటకుపోయి దానిని పరిశీలించి మున్మూరు ప్రదక్షిణముచేసి, తరువాత పాలతోగాని నీటితోగాని శిలను శాస్త్రవిధిననుసరించి సంస్కరించి,

42. దోషరహితమైన దానినిగా పరిశీలించి, శిలను తెగగొట్టి తేవలయును. ఆ శిలకు ఈక్రింది దోషములు ఉండకూడదు. వర్షమువలన, ఎండవలన, పగుళ్లుకలదికాని, నిప్పువలన సెగతగిలినదిగాని, చెడువాసన గలదిగాని, బురదకలదిగాని, ఉప్పునీళ్లలోమండి బలము తగ్గినదిగాని పనికిరాదు.

43. చెడుతావున ఉన్నరాయిగాని, చెరుక్రఒడ్డినవుండి ఎండతగిలే రాయిగాని, కర్మాంతర క్రియలకుపయోగింపబడినదిగాని, ఇసుకవలె పొరలుకలదిగాని, ఎట్టినిరంగుగలదిగాని, జీర్ణత్వము పొందినదిగాని, చాలకఠినమైనదిగాని రాయి పనికిరాదు.

44. చార, చుక్క, మచ్చకల రాళ్లుకూడ, పనికిరావు. దారమువలె సన్నగా నున్న రాయిగాని, సూర్యకిరణ ప్రసారమువలన, వేడెక్కిన శిలగాని, ఉప యోగింపరాదు.

45. రేఖాకారముగల శిల మూడువిధములుగానుండును. 1. వర్షాపాతము వలె పొడనైన ఏటవాలుచార, 2. నేరేడుపండువలె గుండ్రనిచార, 3. స్తనాకృతివలె నుండు చార ఇవిగల శిలలు వర్జింపదగినది.

46. ఇదిగాక గుండ్రని ఆకారముగల గీతలున్న శిలలు మూడువిధములు. 1. అంతయు ఒకటేమచ్చగావున్నది. 2. నల్లలోహమువంటి ఆకారముకలది. 3. గండుతుమ్మెదవంటి రూపముకలది. ఇట్టిశిలలు ఉపయోగింపరాదు.

47. నెమలిపించముతో సమానమైన వన్నెగల శిలమంచిది. మచ్చ నాలుగు రకములు కర్పూరపు ఆకులు చీలియున్నట్లున్నదియు, గరిక అల్లుకొని నట్లున్నదియును, అట్లేవెదురు

48. మొలకతో సమానమైనదియును, సాలెపురుగు కాళ్లవలె పొడవుగానున్నది యును, ఈమచ్చలుగల శిలలు వాడకూడదు. ఈచెప్పబడిన రాలలో అన్ని రంగులలోను, తెల్లచారయుండుట మంచిదని చెప్పబడుచున్నది. సర్వసం పత్సమృద్ధియని స్పష్టీకరించుచున్నారు.

49. నల్లనిచారలుగల నల్లరాయి నశింపజేయును. తెల్లరాతిపై నల్లచారలుండి నను, మరణమేయని చెప్పబడుచున్నది. కనుక అన్ని ప్రయత్నములతో, శుభరేఖలుగల రాలనేచూచి తీసికొనవలయును.

50. నల్లరాయిపై పసుపువన్నెగల రేఖలుగాని, ఖర్జూరపు ఆకువంటిరేఖలుగాని, పసుపువన్నెతోను, తెలుపుతోను ఉండెనేని మిగుల శుభములను, ఐశ్వర్య మును కలుగజేయును.

51. నల్లరాళ్లలో దోషముకలవి చాలకలవు. కాన అవి పశువులను, పంటలను, ధనమును నశింపజేయునవియై యున్నవి. అంతేగాక అన్నివిధములయిన వ్యాధులను కలిగించును. ఏరాజు ఇట్టిరాలచేత ప్రతిమలను చేయించునో ఆరాజుయొక్క పరిపాలనా ప్రదేశమంతయు నశించును.

52. నల్లనిచుక్కలుగలరాయి సంతానమును నశింపజేయును. చారలుగలరాయి సమస్తమును నశింపజేయును. కావున శిలలను అన్నివిధముల చక్కగా పరిశీలనచేసి శుభలక్షణములుగల శిలలను మాత్రమే స్వీకరింపవలెను. వానితో నిర్మాణము చేయవలయును.

53. స్త్రీశిలలలో బాల్యము, యౌవనస్థితి, వార్ధకము, కలిగియుండును, శిలలలో పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ శిలలుకూడ కలవు. ధ్వనిభేదములచేత రూపభేదములచేత లింగనిర్ణయము చేయబడును. ఇకముందు రాలను పగులగొట్టునట్టి పద్ధతులు చెప్పబడుచున్నవి. వినుము.

54. తప్పెటమ్రోతవంటి మ్రోతకలిగి, కురుచరూపము కలది బాలశిలయని చెప్పబడును. కంచుతో చేయబడిన గంటయొక్క ధ్వనితో సమానమైన ధ్వనికలదియు, పొడవుకలిగియున్నది యగురాయి యువతిశిల అనబడును.

55. విస్తారమైన మ్రోతకలిగి, మిక్కిలి పొడవును కలిగియున్నశిలను వృద్ధశిల యందురు. మరియు కంచుగంట మ్రోగినట్లు మ్రోగుచు పొడవుగా నుండినరాయి పురుషశిలయని శాస్త్రవచనము.

56. ఇత్తడితాళవాలను, కంచు తాళములను చేతబట్టి వాయించుధ్వని తాళ శబ్దము. ఇంతకుముందు జెప్పిన కంచుగంట ధ్వనికంటె తక్కువ ధ్వని కలదియని భావము. పొడవైన రూపముగల రాయి స్త్రీశిలయేయగును. లోపలసారముపోయి పగుళ్ళు కలిగి, గట్టిగానుండినను, ధ్వనితక్కువ యగుటవలన దానిని నపుంసకశిల యందురు. ఇకముందు ఆకారభేదములు చెప్పబడుచున్నవి. నాలుగుపల కలుగాని, ఎనిమిదికోణములుగాని కలిగినరాయి స్త్రీ శిలయనబడుచున్నది.

57. కోణములు సమానముగాకాక కొన్నిపెద్దవి, కొన్నిచిన్నవి 10.12 కోణములు కలది పురుషశిలయనబడును. గుండ్రముగానున్న శిల నపుంసకశిల అందురు.

58. దశాస్ర ద్వాదశాస్రములనగా 10–12 కోణములుండిన రాతిని పదలవలయును. బాల అనగా లేతరాతిలోనికి గట్టిదనమురానిది. ఇప్పుడు మనము చూచుచున్న సుద్దరాయివంటిది. కాన బాలశిలను వదలవలయును. చెట్టునకు చేవఎట్లో రాతికి జిగురు అట్టిది. జీర్ణత్వము అనగా లోపలబలము తగ్గి, పగుళ్ళు, పొరలు కలుగుట. ఇవి వార్ధక్యలక్షణములు. ఇట్టిరాతిని కూడ వదలవలయును. కావున పురుషశిలతోనే లింగమును చేయవలయును. స్త్రీశిలతో పీఠమును రచింపవలయును. పీఠికను నపుంసకశిలతో చేయవలెను.

59. నపుంసకశిలలతో పాదశిలను, ఆధారశిలను చేయవలయును. తెలియక అశ్రద్ధతో చేసిరేని యజమాని నశించును. మరల ఏర్పడిన కర్తకూడ నశించుచండును.

60. తూర్పు శిరస్సుగలదిగాని, ఉత్తరశిరస్సు గలదిగాని, అయినరాతిని శాస్త్రజ్ఞుడు చూచి తీయవలెను. తూర్పుశిరస్సుగలదానికి పడమర మొదలును, ఉత్తరము శిరస్సుగలదానికి దక్షిణము మొదలును అయియుండును.

61. లింగముయొక్కతల ఉత్తరముగాని ఈశాన్యముగాని యుండుట, శ్రేష్ఠము. శుభకరము. సర్వైశ్వర్యప్రదము. రాయిలోపలి భాగమును ముఖమందురు. పైభాగమును వీపుఅని చెప్పదురు. ఈవిషయము శిల్పాచార్యుడు గుర్తుంచుకొని చేయవలయును.

62 పైచెప్పిన ప్రకారముగా శిలను చక్కగాపరీక్షించి, గ్రహించి గవ్యములు (ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి, ఆవుపంచితము, గోమయము) అట్టి పరిశుద్ధమైన పంచగవ్యములతో, శిలను చక్కగా కడిగి "సద్యోజాతమను" వేదమంత్రోచ్చారణ పూర్వకముగా, అచటమంచిగంధము, సువాసనగల పుష్పములతో పూజింపవలయును.

63. ఆశిలను ఉత్తరపు ప్రక్కకుచేర్చి, ఈశాన్యమున యధా శాస్త్రీయముగా శాంతిహోమములు చేయవలయును.

64. హోమములు చేయు విధములనుగూడ చెప్పచున్నాడు. సమిధలుహృదయ మంత్రముచేతను, నెయ్యి మూలమంత్రముతోడను, చరుహోమమును అఘోర మంత్రముతోను పురుషసూక్తముతో తండులములను (బియ్యమును) సమర్పింపవలయును.

65. నువ్వులు ఈశానమంత్రముతోను, ఆవాలు కవచమంత్రముతోను హోమమున సక్రమముగా అర్పించవలెను. వెయ్యిసారులుగాని, నూరుసార్లుగాని, ఏబదిమారులుగాని, ఒక్కొక్కనామముతో ప్రత్యేకముగా వేల్పవలయును.

66. "స్విష్టక్పదగ్నే" అనుమంత్రముచేత పూర్ణాహుతిని చేయవలయును. తరువాత వెలుపలికితీసి ఉద్వాసనమను మంత్రమునుజెప్పి, తరువాత పర్యుషితము అనగా శేషముగా మంత్రవాక్యము లుచ్చరించి, యచటనుంచవలయును.

67. శిలను పగులగొట్టునపుడు శస్త్రమంత్రముతో పూజింపవలెను. అపసర్పణము అనగా శిలను ప్రక్కకుతొలగించి ఆరూప నిర్మాణమునకు తగిన రీతిగా, కొన్నిచెక్కలను పగులగొట్టి, కొంతబరువుతగ్గించి, నిర్మాణశాలలో నుంచవలెను.

68. గర్భాలయమును అయిదుభాగములుచేసి, అందు బింబము మూడుభాగములుండునట్లు చేయుట శ్రేష్ఠము. ద్వారముతో సమానముగ విగ్రహము యొక్క వెడల్పునుంచవలెనని చెప్పచున్నారు.

69. స్తంభము ననుసరించియు, ఆలయ విస్తారముననుసరించియు, హస్తమాన మునుబట్టియు, తాలమానమును బట్టియు మానాంగుళము ననుసరించియు, లింగమానము ఏడువిధములుగా చెప్పబడియున్నవి.

70. గర్భాలయము ఐదుభాగములుచేసి, లోపలిగర్భము మూడుభాగములుగానుంచుట శ్రేష్ఠము. గర్భములో నగముచేయుట అధమపక్షము. మొదట

చెప్పిన కొలతకును రెండవసారిచెప్పిన కొలతకును మధ్య తొమ్మిది భేదములు చెప్పియున్నాడు. అనగా అంతకు తక్కువగా కాకూడదు. ఎక్కువ చేయరాదు. అనగా ఆరెండుకొలతలమధ్య నందును, ఎనిమిది విధములుగా చేయవలెను.

71. లింగప్రమాణమునుగూడ శ్రేష్ఠము, మధ్యమము, అధమము అనిమూడు విధములుగా విభజింపవచ్చును. ఎట్లనగా శ్రేష్ఠపద్ధతిలో మూడుభాగములు. మధ్యమ పద్ధతిలో మూడుభాగములు. అధమపద్ధతిలోమూడు భాగములు. ఇట్లు తొమ్మిదిగా భాగించి చేయవచ్చును.

72. గర్భాలయముతో సమానముగా గాని, ఒకటిన్నరభాగముగాని, ఉత్తమ' మధ్యమ, అధములని చెప్పచు, ఆఒక్కొక్కదానిలో మూడు విధములుగా కల్పించి, మొత్తము తొమ్మిదివిధములుగా రచింపవచ్చుననియు చెప్పచున్నారు. ప్రధానద్వారముతో సమానము శ్రేష్ఠము. లేక మూడుభాగములుచేసి, అందులో ఒకభాగమును తీసివేసి, కడమ రెండుభాగములు చేయడము కనీసము. అనగా పైనచెప్పినట్లు, తొమ్మిదిభాగములుచేసి, ఉత్తములలో మూడువిధములు; అధమములో మూడువిధములు మొత్తము తొమ్మిదివిధములైనవి.

73. స్తంభముయొక్క పొడవును కొలచి దానితో సమానముగాని, దానినికూడ మూడుభాగములుచేసి, ఒకభాగమువదలి, రెండుభాగములవరకు గల ఈప్రదేశమును తొమ్మిదిగా చేయవలెను. శ్రేష్ఠములో మూడును, మధ్యములో మూడును, అధమములో మూడును, అన్నియును కలిసితొమ్మిది విధములయినవి అని చెప్పచున్నాడు)

74. ప్రాసాదమునందు మొదటి అంతస్తులో స్తంభముతో సమానముగా నుండుట మంచిది. (కనుక అంతకు పొచ్చుచేయరాదని పొడవులోను ఇంత కంటె తగ్గించరాదని తరుగులోను హద్దులుచెప్పి, ఆమధ్యతొమ్మిది విధములు. అందులో ఉత్తమము మూడు. మధ్యమము మూడు. అధమము మూడు అనిలెక్కకు తొమ్మిదిచూపించుచున్నాడు.

75. ఇంతకముందు జెప్పినవి యెట్లో ఇదికూడఅట్లు, ఆస్తంభమధ్యమునకు సమానముగా గాని, దానిలో సగముతగ్గించి, ఈరెంటినడుమ ఎనిమిదిభాగములుచేసి, ఉత్తమములో మూడూ మధ్యమములో మూడు, అధమములో మూడు. అన్నియు కలసి తొమ్మిదియైనవి.

76. స్తంభముయొక్క పొడవుకొలచి, అందులో ఒకభాగమును తగ్గించి, దిగువ రెండు భాగములుంచి, గుర్తులు పెట్టినచో, ఆమూడవవంతు ప్రదేశమునే ఎనిమిది భాగములు లింగమునుచే యవచ్చుననియు, ఆతొమ్మిది లింగములకును, ఉత్తమములను, మధ్యమములును, అధమములును, మూడునుచేయవచ్చును.

77. అధిష్ఠానమునొక్క పొడవునుకొలిచి దానిని హస్తముకొలతతో అనగా ఒకహస్తము మొదలుకొని, రెండుహస్తములు, మూడుహస్తములు, నాలుగు హస్తములు, ఐదుహస్తములు ఆరుహస్తములు, ఏడుహస్తములు ఎనిమిది హస్తములు, తొమ్మిదిహస్తములు, అనునంతవరకు అరువదియగును.

78. ఇట్లు తొమ్మిది హస్తములకు ఒక్కొక్కపరకచొప్పున పెంచుచురాగా అరువదియైదు పద్ధతులగును. మరియు ఐదు హస్తములతో నారంభించి,

79. ఐదుహస్తములనుండి యొక్కొవకొలతగల హర్మ్యములకు లింగవశమునగాని, స్తంభవశమునగాని కాకుండ వేరుగా వికల్పహర్మ్యములను, ఆభాసహర్మ్యములను రచించుపద్ధతి చెప్పచున్నాడు. ఒకహస్తము మొదలుకొని మూడుహస్తముల వరకును, మరియు జాతిగృహములను చెప్పచున్నాడు.

80. మూడుహస్తములు మొదలు ఆరుహస్తముల వరకును, విస్తార ఆయతములను పెంచుచు, చేయుపద్ధతికలదు. లింగచ్ఛంద వివానమునను ఇట్లు చేయబడును.

ఇవ్విధముగా ఇరువదియైదు భేదములు చేయవచ్చును.

81. ఒకతాలము మొదలు తొమ్మిది తాలములవరకు పెంచుచు, రాగా ఇదిజాతి హర్మ్యలక్షణము అయినది. ఛందహర్మ్యములకు కొలతలు ఎట్లనిన

82. పదమూడు అంగుళములు మొదలు 21వరకు పెంచినచో అరువదియైదు అగును.

ఆసంఖ్యనుండి 19 వరకు పెంచినచో నలుబదితొమ్మిది యగును.

83. ఈచెప్పిన ప్రకారము మానాంగులముతో కొలిచి, లింగనిర్మాణము చేయవలయును. మరియు మూడు భాగముల వెడల్పును, మూడుభాగముల పొడవును, అనగా నలుచదరము అనుట. ఇందుహస్తము తక్కువజాతిని చేయరాదు.

84. హస్తమాన ప్రమాణముతో చేయబడినలింగము అక్షయఫలమొసగును. అయితే లింగము అంతయును దిగువనుండి పైవరకు చక్కగా గుండ్రముగా నుండవలెను. నాలుగింట ఒకపాలుగాని, మూడింట ఒకపాలుగాని పీఠమున రంధ్రమును కల్పింపవలయును.

85. లింగము ఆక్రమించిన ప్రదేశము తప్ప మిగిలిన ప్రదేశమంతయును విశాలముగ నుండును. వికల్పము, ఆభాసమునను పద్ధతులలో నిట్లు చెప్పబడినది.

86. ఒక్కఅంగుళము మొదలు ఏడుఅంగుళములవరకు పొడవుగల లింగమును చేయుటకు బంగారము, వెండి రాగి తొమ్మిది రత్నములును పనికివచ్చును. ఇదివరకు చెప్పబడిన కొండరాళ్లలో శుభకరమైన లక్షణములుగల రాయినే

తెచ్చి శాస్త్రోక్తప్రకారముగను మనోహరముగను, నిండుభక్తితో చేయ వలయును.

87. పదమూడంగుళముల ఎత్తుగల శిలాలింగమును, మానవగృహములలో, పూజించరాదు. ఆలయము సృజించి, అందుంచి నిత్య పూజా నైవేద్యమహో త్సవాదుల కర్హతకలదియగుటచే మానవగృహమునకు తగదు.

88. శివలింగభేదము చెప్పుచున్నాడు. నాగరము, ద్రావిడము వేసరము అని మూడు దేశభేదములుండును.

89. శివలింగమును రచించయుక్తమగు శిలపొడవును మూడుభాగములు చేసి మొదలు బ్రహ్మరూపము ఆతరువాత విష్ణురూపము పైభాగము శివ రూపము ఇట్లు సమానభేదములుగా చేయుట శ్రేష్ఠము. పైమూడు భాగములలో తలగుండ్రముగా ఒకభాగము చేయవచ్చును.

90. ఆ శివలింగముయొక్క తల పదునారు భాగములు పొడవుగలిగి అందుపై భాగము 6 భాగములును దిగువ రెండుభాగములు కలసి పదిభాగములును మొత్తము పదునారు భాగములైనవి. కనుక శివస్వరూప పైభాగము ఎక్కువగానుండినందున అదిశాంతిక మనుపేరుగల లింగమగును. పైన వలయము 4భాగములే కలిగియున్నచో పౌష్టికలింగమనిపించుకొనును. అదిబలము నొసంగును. శుభకరమైనదే. 3 భాగములు గుండ్రముతో తలయుండెనేని, జయదమగును. అది ఎల్లప్పుడును జయముకలిగించుచుం డును.

91. అద్భుతలింగము రెండంశములతో నుండును. కొంచెముతక్కువైనను, ఎక్కువైనను, మూడుభాగములనే యుద్దేశముతో చేయుచుండిరేని దోష ములు రావు. పైచెప్పబడిన రీతిగా నాగరమున వ్యాసము త్రయోదశ సంఖ్యనుండి, చెప్పబడినది. లింగముయొక్క పైభాగము 6 అంగుళము లుగాని 5 అంగుళములుగాని, ద్రావిడమున 3 భాగములే శాంతికాది లింగ శీర్షవలయమును చెప్పియున్నారు. ద్రావిడములోను, నాలుగులింగములు కలవు.

92. వేసరలింగమునకు భాగములు చెప్పుచున్నాడు. లింగాకారముపొడవు 20 అంగుళములుండెనేని 8,7,6,5, భాగములు శివమస్తకము అనుభాగమును చేయవచ్చును.

93. సామాన్యముగా మూడు భాగములు చేయుచు పైశివభాగము అధికమైన దోషము లేదుకాని హీనమైనచో దోషము.

94. శాంతికము, పౌష్టికము, జయదము. ఇవివరుసగా వేసరమునకు కలవు. హర్మ్యలింగమునకు పీఠము అనియుండవలెను. శివలింగము పీఠముతో

కూడ తయారుచేయబడుశిలయెన్నటికిని ఒక్కటియేయై యుండవలయును. కనుక రెండవజాతి కలియరాదు.

95. దేవాలయము, లింగము, పీఠము, ఆధారశిలలను, ఒకేజాతి శిలలతోచేయుట శ్రేష్ఠము. సంకరము చేయకూడదు.

96. ఎక్కడ శాస్త్రసిద్ధాంతము ననుసరించి లింగము తయారు చేయబడునో అక్కడ సర్వసంపద్సమృద్ధి కలుగును. ఎక్కడైతే లింగమునకొకరాయి, పీఠమున కొకరాయి సంకరముచేసి చేయించునో అటు చేయించినరాజు దుఃఖములను భయములను పొందును.

97. శిల్పాచార్యుడు శిలాపరీక్షయందు జాగ్రత్తగా పరీశీలించి పుంశిలతోనే లింగములను పీఠములను చేయవలయును. సంకరము చేయరాదు. ఆలయము మొదలగువానిని చెప్పుచున్నాను వినుము.

98. లింగముయొక్క ఎత్తును మానాంగుళములచేత కొలువవలయును. మాత్రాంగుళములచేత కొలచి చేసినను తప్పలేదు. తగ్గింపుకూడ చేయవచ్చును.

99. పొడవును మాత్రాంగుళములతోనైనను, నిండురూపమును చేయవలెను. ఎత్తుమాత్రము ఎనిమిదిచే పెంచి, ఇరువది యేడిటిచే భాగించినచో నక్షత్రము వచ్చును. ఆనక్షత్రము దేవగణమై యుండవలయును.

100. అశ్విన్యాది నక్షత్రములలో దేవతాగణమై యుండవల యును. ఆసంఖ్యనే తొమ్మిదింట పెంచి, ఏడింట భాగింపగా వచ్చినశేషము వారమగును.

101. మూడింటిచే పెంచబడిన ఆబింబముయొక్క పొడవుకొలతసంఖ్యను, ఎనిమిదింట భాగించగా ఆయము వచ్చును. మరల ఆసంఖ్యనే ఎనిమిదింటపెంచి పదిరెంట భాగించినచో ఆదాయమువచ్చును. మరల ఆసంఖ్యనే ఎనిమిదింటపెంచి, పదింట భాగించినచో ఆదాయము వచ్చును. (దానిని ధనమని చెప్పుదురు).

102. బింబముయొక్క పొడవు అంగుళసంఖ్యను తొమ్మిదిచే పెంచి, మూడింటిచే భాగించినశేషము ఋణమని చెప్పుదురు.

103. ఆయము అధికముగా నుండవలయును. శుభయోను లనగా, ధ్వజము, సింహము, వృషభము, గజము, ఈనాలుగుమంచివి. మిగిలినవి పనికిరావు.

104. రాజుయొక్కయు, శిల్పయొక్కయు, జన్మనక్షత్రమునుండి లింగనక్షత్రమునకు లెక్కించి, చూడగా శుభకరములై యుండవలెను.

105. జన్మనక్షత్రమునకు రెండవది మూడవది, నాలుగవది, ఆరవది తొమ్మిదవదియగు నక్షత్రములు శుభకరములు. మిగిలినవి అశుభకరములు గనుక వర్జింపవలెను.

106. యజమాని జన్మలగ్నమున కెనిమిదవలగ్నము ఆరవస్థానము, ద్వాదశస్థానము ఇట్టి ప్రదేశముల యందుండెడి గ్రహములు శుభఫలముల నీయజాలవు. ఇట్టి దోషములు లేకుండ శుభఫలములధికముగా నుండునట్టి ముహూర్తమును చక్కగా పరిశీలించి, ముహూర్తమును నిశ్చయింపవలెను. (తంజావురి ముద్రణ గంధాక్షరిలో "లగ్నాష్ట మంచవైనాశం తధైవ నరరాక్షసవ్" అని యున్నది: ఇందలియర్థము, రాక్షసగణము మానవ గణము పనికిరాదని)

107. సూర్యుని వారముతో కూడినదియును, సూర్యుడున్న నక్షత్రమునకు నాలుగవ నక్షత్రమున నున్న గ్రహమును, సూర్యుడున్న నక్షత్రమున కెనిమిదింటనున్న గ్రహమును, పదిరెండవ నక్షత్రమునకు ఉన్నగ్రహములను, దోషములను చెప్పచు, సూర్యునకు పదిరెండవ నక్షత్రమున నున్నవాడు దోషము కలిగించదని యెన్నియో శాస్త్రములు చెప్పచున్నవి. (మరియు సూర్యుడు 3,6,11, స్థానములయందుట శుభుడని తెలియవలెను.)

108. మరియు అంశఫలముల చెప్పచున్నాడు. తస్కరము, మరణము, నపుంసకము. ఈమూడును పనికిరావు. మిగిలిన యంశములు శుభకరములు.

109. లింగరూపమును పొడవుగుర్తులు పెట్టినపుడు, మూడుభాగములు సమమైనచో వర్ధమానలింగమందురు. శివభాగమధికమయ్యేనేని స్వస్తిక లింగము. మరియు సర్వతోభద్ర లింగమనియు, సార్వదేశికమనియు, వచింతురు.

110. ధారాలింగము, ముఖలింగము ఇట్లు ఎనిమిదివిధముల లింగములు కలవు. పమలింగము బ్రహ్మతేజస్సునిచ్చును. వర్ధమానలింగము రాజ్యాభివృద్ధి కలిగించును.

111. శైవాధికమగు లింగము వ్యాపారాభివృద్ధి కలిగించును. స్వస్తికలింగము పాడి పంటలను సమృద్ధిగా నిచ్చుచుండును. ఇతరములైన శివలింగములుకూడ అన్నికోరికలను నఫలముచేయుచు రక్షించుచుండును.

112. మానవులు లింగములెన్ని భేదములలో చేసినను, పరమేశ్వరుడు ఒకడేకనుక అందరికి కోర్కెలు తీర్చునది చతుర్ముఖ లింగమేనని పెద్దలుచెప్పచుందురు.

113. నాలుగుకోణములు సమానముగా చేసిన పిమ్మట మూడు సమభాగములుచేసి మొదటిభాగములు నలుచదరముగా చేసిన బ్రహ్మరూపమనియందురు.

దాని తరవాత విష్ణుభాగము

114. బ్రహ్మభాగము శివభాగమునకు నడుమ విష్ణుభాగమై యున్నది. అదియును బ్రహ్మభాగముతో సమానముగనే యుండవలెను. ఎక్కువ తక్కువగా నుండరాదు. ఈవిష్ణుభాగము 8కోణములు సమానముగా నుండవలయు

ను. ఈభాగముపైన శివస్వరూపము గుండ్రముగా నుండవలెను.

115. వృక్షమునకు మూలము, మధ్యము, అగ్రము వుండునట్లు, శాఖలు, పుష్పములు, వుండునట్లు శబ్ద స్పర్శ రూప రసగంధములుండునట్లు శివలింగమునకు వివిధభాగములు అమరియున్నవి.

116. సమస్తము శివాంశమేయైనను, అందు బ్రహ్మ, విష్ణు శివభాగములుగా చెప్పినపుడు మొదలు బ్రహ్మము, నడుమ విష్ణువు, తలశివుడు. ఇట్లు మూడు భాగములు చేయవలయును. బ్రహ్మభాగము నలుచదరము విష్ణు భాగము ఎనిమిదికోణములు శివభాగము గుండ్రము అని తెలియవలెను.

117. ఇంద్రియగుణములకు వలెనే అంశభేదముకూడ చెప్పబడినది. అంశభేదమైనను ప్రాణిభేదములేదు.

118. అట్లు శివలింగముయొక్క భాగములపేర్లు చెప్పబడినవి. లింగముయొక్క వెడల్పును (ఆధారముగా) చతురస్రముచేసి, దానికర్ణార్ధమును గ్రహింపవలయును.

119. ఒకకోణమునుండి మరియొకకోణమునకు కొలిచి బాహ్యములను భేదించుటచే అష్టాస్రము అగును.

120. లేక శివలింగముయొక్క వ్యాసమును, ఏడుభాగములుచేసి, మూడు అంశములు మధ్యభాగముగ చేయవలెను.

121. లేక ఎనిమిదిభాగములుచేసి, మధ్యపట్టము మూడు అంశములతో చేయవలయును. ఇట్లు అష్టాస్రము మూడురకములుగా చేయవచ్చును.

122. అష్టాస్రమును కోణార్ధముగా మలచవలెను. ఒకకోణము నుండి, మరియొక కోణమునకు సరిచూడవలెను.

123. ఎక్కువైనభాగమును ఖండించుటతో 16 కోణములుగల లింగము తయారగును. ఈ 16 కోణములను భేదించినచో వృత్తాకారము సులభముగా అగును.

124. అష్టాస్రము మొదలైనవాని విన్యాసములలో చతురస్రము గుర్తించి లింగముయొక్క పొడవులో 3:1 భాగము చతురస్రముగా నుంచవలయును.

125. మధ్యలోనున్నభాగము 8 కోణములుగను, దానిపైభాగము వృత్తముగను నుండవలెను. మొదలు ఒకభాగము, మధ్య ఒకభాగము, చివర ఒకభాగము ఉండి మూడుభాగములు సమానముగా నున్నచో, దానిని సమలింగమందురు అది విప్రాదులకు వృద్ధికరమైనది.

126. శివలింగముయొక్క ఎత్తు 24 భాగములైన చతురస్రము ఏడుభాగములు, అష్టాస్రము 8 భాగములు, వృత్తము 9 భాగములుగాని,

127. ఆరు, ఏడు ఎనిమిదిభాగములుగాని 5,6,7, భాగములుగాని, 4,5,6,

భాగములుగాని పెట్టి, వర్ధమానలింగమును నాల్గురకములుగా చేయవచ్చును.

128. శివలింగముయెత్తు 10భాగములైన చతురస్రము 3 అష్టాస్రము 3 వృత్తము 4 భాగములు చేయవలయును.

129. దీనిని శివాధికలింగమందురు. దీనిని ఇంకొకరకముగా చేసినచో 4,4,5 భాగములతో 5,5,6 భాగములతోగాని,

130. 6,6,7 భాగములతోగాని, శివాధిక లింగమును, నాలుగురకములుగా చేయవచ్చును.. లింగముయొక్కఎత్తు 9భాగములైన చతురస్రము 2 భాగముల

131. అష్టాస్రము 3 భాగనులతో వృత్తము 4 భాగములతో చేసినచో దానిని స్వస్తికలింగమందురు. ఇక సర్వతో భద్రము చెప్పబడును.

132. మొదటినుండి చివరవరకు గుండ్రముగా నుండి, మూడుభాగములలో ఒక భాగము పీటములోను, ఒకభాగము పైనను,—

133. పూజాభాగమొక భాగముగ నున్నచో సర్వతోభద్రమగును. సార్వదేశికలింగము మొత్తము గుండ్రముగా నుండును.

134. శివలింగము ఎత్తును మొత్తము 5,4,3 భాగములుచేసి, పీఠమున ఒక భాగము మధ్యలో ఒకభాగము మిగిలినది పూజాభాగముగ నుంచవలెను.

135. ఇది సార్వదేశిక లింగవిధానము. సమలింగములో మొత్తము 9భాగముల చేసి, ఒకభాగమును సమానమైన కొలతలతో చేయవలయును.

136. 6 భాగములు వర్తులము 7భాగములు మధ్యమము, 8భాగములు ఒకింది భాగముకలది త్రైరాశిక లింగమనబడును.

137. ఈత్రైరాశికము అన్నిజాతులవారికి సరిపోయినది. మంచిది. ఇక ధారా లింగమనబడునది, క్రిందినుండి పైవరకు చతురస్రముగానుండి,

138. మూలము 4 భాగములు, మధ్య 4 భాగములు చివర 4భాగములుకలిగియుండును. క్రిందిభాగము నలుచదరముగను, మధ్యభాగము 8పలకలుగను ఉండును.

139. పూజాభాగము 16 పలకలుగనుండును. ఇట్లది మూడురకములు. ఈ పలక అనునది క్రిందినుండి పైవరకు నుండును. 11 యవలలావుతో కోణము ఏర్పడియుండును.

140. సమలింగములో ధారలు (పలకలు) ఏర్పరుపవచ్చును. ఇది సర్వప్రాణిహితావహము. ధారాలింగమువంటిదే ముఖలింగముకూడను.

141. శివాంశాధిక లింగమునకే ముఖలింగమని పేరు. పూజాంశములో 3భాగములు చేసి పైభాగమున ముఖము ఉంచవలయును.

142. ఐదుముఖములుగాని, నాల్గుముఖములుగాని ఉండవచ్చును. ఒకఅంశముతో కంఠమును చేయవలయును. కర్ణములు, పెదవులు, కండ్లు, మొద లైనవన్నియు లక్షణయుతముగా నుండవలయును.

143. లింగాకారము, దానిక్రింద పీఠము యథాప్రకారముండవలయును.ు శివ లింగములోనున్న రుద్రభాగములను 124 భాగములుచేసి,—

144. 1 అంగుళము 3 యవన కొలతతో భాగములను ఉష్ణీషముగా చేయవల యును. 3 భాగములతో కేశాంతమును చేయవలయును. దానికి ముత్య ములహారములు అలంకరింపవలెను.

145. కేశాంతమునుండి, అక్షిసూత్రాంతమువరకు 4 అంగుళము 3 యవలు భాగములుండవలెను. నేత్రాంతమునుండి పుటాంతము, అటనుండి హన్వంతము.

146. ఒక్కొక్కటి 4 అంగుళము 3 కొలతలతోనుండవలయును. హనువులనుండి గళమువరకు 4 యవలు.

147. 3 అంగుళములు 7 యవలు భాగములు కంఠముఎత్తు ఉండవలయును. మిగిలినది శివలింగము. ఇవన్నియు లక్షణ సమన్వితములుగా నుండవల యును.

148. 4 ముఖములుగాని, 1 ముఖముగాని, నాల్గుచేతులుగాని, రెండుచేతులుగాని, ఉండి స్తనసూత్రము మీదుగా, విగ్రహలక్షణమున కనుకూలముగానుండ వలెను.

149. హిక్కాసూత్రమునకు మీదుగానైనను, మిగిలినభాగమును శివలింగముగా చేయవచ్చును. ఇది బుషులు పూజించిన శివలింగముయొక్క లక్షణము.

150. శివలింగముయొక్క విష్కంభమును 8 భాగములుచేసి, మొదటుగాని, మధ్య గాని, చివరగాని, ఒక్కొక్కభాగము తగ్గించిచేసినచో దానిని స్థూలసూక్ష్మాల లింగమందురు.

151. శివభాగములో ఇట్లు కొలతలను మార్చినచో, శిరస్థూల లింగము అం దురు. ఇదే బుషులచే పూజింపబడిన ఆర్షలింగము.

152. మూడు పలకలు, 5పలకలు 6,7,12,10,9, లేక పలకలులేనిది.

153. అద్దమువలె నునుపైనది. ఒకరేఖతోనున్నది, రేఖలేనిది. శిరోవర్తనము లేనిది, కొలతలకు లొంగనిది.

154. అనుదానిని దివ్యములేక స్వాయంభువము అనికూడ అందురు. దీనిని దేవ తలు పూజింతురు. బాణునిచేత పూజింపబడినది బాణలింగము.

155. స్థూలము, సూక్ష్మము, శిరోమూలము, అని వీనిలో రకములు. ఎత్తైన భాగము ముఖముగను, స్పర్శచేతనే అతిశీతలమయినదియు,

156. మార్దవమైన మధువర్ణము కలిగినదియు, నగుదానిని బాణలింగమందురు. దీనికి సార్వదేశిక లింగలక్షణములే యుండును.

157. లోహములతోను, రత్నములతోను, ఈలింగములను చేయవచ్చును. వీటి యొక్క శిరోవర్తనము వినుము.

158. లింగముయొక్క మూర్ధాదినుండి కేశాంతమువరకున్న భాగమును శిరసోవ ర్తనము అందురు. కనుక ఇది లింగముపై భాగమున నుండును.

159. 1. ఛత్రాకారము 2. కుక్కుటాండము 3. త్రిపుష ము 4.అర్ధచం ద్రము అని వీనిలోరకములు.

160. శివలింగముయొక్క విష్కంభమును 8 భాగములుచేసి, పైనుండి, అర్ధ అంశము వర్తనము కలది మొదటిదైన ఛత్రశీర్షము.

161. అన్ని వర్ణములకును ఈఛత్రాకారలింగము కల్పింపవచ్చును. శిరోవ్యాసము 32 భాగములుచేసి దానిలో 5భాగములు లంబనము చేసినచో.

162. అదిరెండవరకమైన ఛత్రాభము 7 భాగములుచేసినచో మూడవరకమైన ఛత్రాభము 9 భాగములైనచో నాల్గవ ఛత్రాభము ఇట్లిది నాల్గురక ములు.

163. ద్విజులకు, రాజులకు, ఛత్రాభము సర్వకామప్రదము, లింగములన్నింటిలోను ఇదిప్రశస్తమైనది.

164. ఇక కుక్కుటాండలింగము 4 రకములు. ఇందులో వ్యాసమును 32 భాగములుచేసి 14,15,16,17 అంశములతో లంబనము చేయవల యును.

165. ఇక వర్ధమానలింగము క్షత్రియులకు ప్రశస్తమైనది. ఇందులో విస్తార మును 32 భాగములు చేసి, 10,11,

166. 12,13 భాగములతో ఆలంబనము చేయవలయును. ఇట్లు ఈత్రిపు షాభము నాల్గురకములు. తరువాత శైవాధిక లింగము చెప్పబడుచున్నది. ఇది వైశ్యులకు తగినది.

167. శిరోవ్యాసమును 33 భాగములు చేసికొని, 22,21,20,19 భాగము లతో అర్ధచంద్రశిరస్సు గలిగిన లింగముయొక్క ఆలంబనము 4రకములు.

168. స్వస్తికలింగము శూద్రవృద్ధిని కలుగజేయునది. సార్వదేశికలింగమునకు, ఇతరములైనవాటికిని

169. ఛత్రాది శీర్షాకారములను, కర్తయొక్క జాతిననుసరించి చేయవలెను.

ద్వైవికార్షకలింగములలో శిరస్సు అష్టాస్రముగానుండును.

170. శిరోవర్తనమును 3 భాగములుచేసి ఒకభాగము ఆలంబముగను.

171. దానినే ఉష్ణీషమనియును నందురు. మూర్ధమధ్యమునుండి, 10వవంతు రేఖగీయవలయును.

172. లంబనము చివరివరకును, మూర్ధమధ్యమునుండి, ఒక్కొక్కయవ తగ్గుచు రావలెను. ఇది చత్రశీర్షకము.

173. మిగిలిన శీర్షములుకూడ ఇట్లే వక్త్రమునననుసరించి చేయవలయును. ఛత్ర ములేని శీర్షముగలదానిని కేవల శీర్షలింగమందురు.

174. శీర్షము అనుదానిని వ్యాసమునననుసరించియే చేయవలయును. శాస్త్రములో చెప్పబడినట్లే చేయవలయును. అట్లుచేయనిచో రాజునకు, రాష్ట్రము నకు అపాయము కలుగును.

175. కనుక అన్నివిధముల ప్రయత్నించి, శాస్త్రోక్తరీతిగనే శివలింగమును తయారు చేయవలయును.

లింగ పీఠ లక్షణమ్

అధవక్ష్యే విశేషేణ పిండికానాన్తు లక్ష ణమ్
అధాతో నాగరాదీనాం లింగానాం పీఠలక్షణముచ్యతే 1

ఆదౌతు వక్ష్యతేవిప్ర సకలనాంతతో విదుః
శైలజేశిలయాపీఠం సుధయేష్టకయాపివా 2

దారుజే దారుజంవాధ ఇష్టకామయమేవవా
రత్నలోహజలింగానాం సాయోనిర్లోహ జంతువా 3

లింగోదయసమంపీఠం విస్తారేణోత్తమంభవేత్
పూజాంశోచ్చసమం పీఠతారం కన్యసముచ్యతే 4

తయోర్మధ్యేష్టభాగేతు ఉత్తమాదిత్రయం త్రయమ్
పీఠవ్యాసం త్రిధాభాజ్య ద్విభాగం చోత్తమోత్తమమ్ 5

వ్యాసార్ధమధమోత్సేధం తయోర్మ ధ్యేష్ట భాజితే
నవధా పీఠతుంగంచ ఉత్తమాదిత్రయం త్రయమ్ 6

క్రమేణ కథితం విప్ర నాగరంచైవ ముచ్యతే
లింగస్యోచ్చ సమంవ్యాసంశ్రేష్ఠం తన్నవభాజితే 7

నవధా విస్తృతం ఖ్యాతం బ్రహ్మ విష్ణ్వంశయోరపి
ఉదయం న(వసుధా) భజ్యద్విభాగం వాతలాంశకమ్ 8

ఏకాంశం వావిశేషణ స్థలాంశేతు నివేశయేత్
శేషం పీఠోదయం ఖ్యాతమేవం ద్రావిడమాచరేత్ 9

పూజాంశస్య పరీణాహ సమంశ్రేష్ఠం విశాలకమ్
పరీణాహేకలాంశేతు భాన్వంశ మధమంతువా 10

తయోర్మధ్యేష్ట భాగేతు నవధాపీఠవిస్తృతమ్
విష్ణుభాగ సమోచ్చంతు పీఠంకన్యసముచ్యతే 11

సపాదం శ్రేష్ఠమానంతు తయోర్మధ్యేష్ట భాజతే
నవధా పిండికాతుంగం వేసరం హ్యేవమాచరేత్ 12

అష్టవాలింగ విష్కంభం త్రిగుణం పీఠవిస్తృతమ్
ధఅవాలింగ విష్కంభం చతురశ్రీకృతేసతి 13

తత్కర్ణ ద్విగుణంవా ధ సార్ధం ద్విగుణమేవవా
త్రిగుణంవా విశాలంతు పీఠానాంతు విశేషతః 14

గర్భగేహే (హ) ద్విభాగైకం చతుర్భాగైకమేవవా
పీఠవ్యాసం సమాఖ్యాతం విష్ణుభాగసమోన్నతమ్ 15

సామాన్యం నాగరాదీనాం లింగానా పిండికాస్త్వమే
ఉపాన బాహ్యవిస్తారం సర్వేషాంతు విశేషత: విధీయతే 16

దశనందాష్టభాగేన హీనంవా త్రగవిశాలకమ్
విష్ణుభాగ సమోత్తుంగం సపాదం సార్ధమేవవా 17

సామాన్యం పిండికానాంతు నాగరాది సమున్నతమ్
లింగానాం సకలానాంతు సామాన్యం పీఠలక్షణమ్ 18

సకలోదయ (వా)నవాంశేతు వ్యోమాంశం కన్యసోదయమ్
గుణాంశం త్రశేష్టమానంతు తయోర్మ ధ్యేష్టభాజితే 19

నవధాపీఠతుంగంతు తస్యవిస్తారముచ్యతే
పీఠతుంగసమం వ్యాసమధమం పీఠముచ్యతే 20

ద్విగుణంచోత్తమం వ్యాసం తయోర్మ ధ్యేష్టభాజతే
నవధావిస్తృతం ఖ్యాతం సకలానాం విశేషతః 21

పిండికాగోముఖోపేతా లింగానాం విధీయతే
గోముఖంతు వినాపీఠం సకలానాం విశేషతః 22

సమాత్రశం సమపృష్ఠం (వృత్తం) వాలింగానాంతు విధీయతే
చతురత్రాప్యవృత్తంచ త్రతిమానాం విధీయతే 23

పద్మపీఠం భద్రపీఠం వేదికా పరిమండలమ్
పీఠంచతుర్విధం ఖ్యాతమలంకారం ద్విజోత్తమ 24

కలాంశం విభజేత్తుంగ ముపానోచ్చం ద్విభాగకమ్
భూతాంశోచ్చమధోపద్మంక ణ్ఠం పాదుకసదృశమ్ 25

ఊర్ధ్వపద్మంతు వేదాంశం ద్విభాగం పట్టికోదయమ్
శివాంశం ఘృత వార్యుచ్చం షోడశదళ సంయుతమ్ 26

దళమధ్యేక్షుత్రదళం వాత్రగపాదమహాదళమ్
అర్ధాంగుళదళోచ్చా (విశాలాత్రగం) మానాంగులేనసుత్రత 27

లింగదేహాంగులార్ధంవా దళాత్రగాణాం సముచ్చ(చ్ఛ)యమ్
పీఠతార త్రిభాగైకం గోముఖం దీర్ఘముచ్యతే భవేత్ 28

తద్దీర్ఘ సదృశంతస్య మూల వ్యాసముదాహృతమ్
మూలతార త్రిభాగైకం తదగ్ర విపులం భవేత్ (తస్యాగ్రవిస్తృతం భవేత్) 29

మూలాదగ్రం క్రమాత్ క్షీణం తత్ఘన వ్యాసమానకే
సాదృశం త్రిపాద మర్ధనీవంవా త్రిభాగైకాంశమేవవా 30

వ్యాస త్రిభాగ భాగంతు జలమార్గవిశాలకమ్
పట్టి(కార్ధ) సమంనివ్నం తస్మాదవ (సై్వచసమమ్)తువా 31

ఉపానాద్యంగ వేశంచ నీవం సౌందర్యమానయేత్
అధిష్ఠానాంగ వద్వేశం నీవంవా పరికల్పయేత్ 32

పద్మపీఠం సమాఖ్యాతం భద్రపీఠమధోచ్యతే
కృత్వాపోడశధోత్సేధం భాగేనోపానముచ్యతే 33

జగత్యుచ్ఛంతు వేదాంశం గుణాంశం కుముదోదయమ్
శివాంశం కంపమానంతు గుణాంశం కంఠమానకమ్ 34

తదూర్ధ్వం కంపమేకాంశం ద్విభాగంతు పట్టికాభవేత్
శశ్యంద్వయాం) శం ఘృతవారిస్యాత్ భద్రపీఠమిదంపరమ్ 35

పీఠోచ్ఛేతు కలాంశేతు ద్విభాగం పాదుకోదయమ్
గుణాంశం జగతీమానం కుముదోచ్ఛ్రంతు తత్సమమ్ 36

వ్యోమాంశం కంప (పట్ట) మానంతు కంఠమానంద్విభాగకమ్
తస్యోర్ధ్వకంపమేకాంశం గుణాంశం పట్టికాభవేత్ 37

ఏకాంశం ఘృతవారిస్యాత్ ఏతత్ భద్రముచ్యతే
భద్రమేవం సమాఖ్యాతం వే(దీ) పీఠమధోచ్యతే 38

త్రయోదశాంశం పీఠోచ్ఛ్రం త్రిభాగం పాదుకోదయమ్
తదూర్ధ్వం పద్మముక్తాంశం కంపమంశేన కారయేత్ 39

ద్విభాగం కంఠమానంతు ఊర్ధ్వకంపంశివాంశకమ్
తదూర్ధ్వ పద్మంపక్తాంశం, పట్టికం చైవతత్సమమ్ 40

ఘృతవార్యుదయం వ్యోమభాగేన పరికల్పయేత్
అధోదయేతు వస్వంశే ఉపానోచ్ఛ్రంశివాంశకే 41

ఏకాంశం ఘృతవారిస్యాత్ శేషంవేది గుణాశయమ్
వేదికాపీఠమాఖ్యాతం తదేవాక్తాంశ పట్టికా(కం) 42

కర్తవ్యం త్రిధామానంతు వేదికా పీఠముచ్యతే
పద్మంవా భద్రపీఠం వావృత్తంతు పరిమండితమ్ 43

అధిష్ఠానాంగవత్‌వాధ పీఠాంగం పరికల్పయేత్ 44
ఉపపీఠాంగవత్ వాధతత్తన్నామ్నైవ ప్రకీర్తితమ్

జయదం చతురశ్రాభం యోన్యాకారం ప్రజాకరమ్ 45
శాంతిదం ధనురాకారం గుణాశ్రం రిపునాశకమ్

వృద్ధిహేతుశ్చ వృత్తంస్యాత్ పంచాశ్రం పుష్టితుష్టిదమ్
అష్టకోణం రోగనాశం స్యాదేవమేవక్రమాద్విదుః 46

ఏష్వాకారేషు పీఠాంగాన్ ప్రాగుక్తవిధినాకురు
ద్రవ్యేతుశేష్ట పీఠంతు జీర్ణధారే ద్విజోత్తమ: 47

పూర్వాకృతి ర్యధాకార్యం తధాకుర్యాత్ పునః పునః
పశ్చాదన్యా కృతాతీత కర్తవ్యే కర్త్రనాశనమ్ 48

తస్మాత్ సర్వప్రత్నేన పూర్వాకారం ప్రకల్పయేత్
పాదోన ద్విగుణంవాధ పాదంవాధ ద్విగుణాత్తతః 49

సాపేక ంయత్తుతత్తారాత్ సపాదం సార్ధమేవవా
ఆర్జవం ముఖభద్రంవా భద్రంచోప భద్రవత్ 50

లింగానాంసాయతంపీఠం నకుర్యాత్తు కదాచన
సమాశ్రం సమవృత్తంచ సాయతంవా తదన్యకమ్ 51
సర్వేషాంసకలానాంతు కర్తవ్యం సంపదాస్పదమ్
పిండికాలక్షణం ప్రోక్తం పాదశైలోదయం శృణు 52

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే లింగపీఠలక్షణంనామ పంచాశత్తమ: పటల:

లింగపీఠలక్షణము భావము

1. పిండికాలక్షణము చెప్పబడుచున్నది. నాగరము, మొదలైన లింగము లకు పీఠలక్షణము చెప్పబడుచున్నవి.

2. ముందు విగ్రహములయొక్క పీఠములు చెప్పబడుచున్నవి. రాతివిగ్రహమునకు రాతిపీఠము, యిటుకవిగ్రహమునకు యిటుకపీఠము, సున్నముతో చేసినదానికి సున్నపుపీఠమును చేయవలెను.

3. కొయ్యదానికి కొయ్యపీఠము, లేక యిటుకలపీఠముకూడ అమర్చవచ్చును. రత్నములు, లోహములతో చేసినవాటికి లోహపీఠమునే అమర్చవలెను.

4. లింగముఎత్తుతో సమానమైన విస్తారముకలది ఉత్తమమైన పీఠము. కేవలము శివలింగముయొక్క పూజాభాగముఎత్తుతో సమానమైన పీఠము అధమమైనది.

5. ఈఉత్తమ అధమములయొక్క మధ్య అంతరము ఎనిమిదిభాగములుచేసి, మధ్యమపీఠమును నిర్మించవలెను. పీఠవ్యాసమును మూడుభాగములుచేసి రెండువంతులలో చేయునది ఉత్తమము.

6. సగమువ్యాసముతో చేయునది అధమము. ఈఉత్తమ అధమములమధ్య అంతరమును ఎనిమిదిభాగములుచేసి, మొత్తము పీఠముఎత్తు తొమ్మిది రకములుగా గుణించి ఉత్తమాదులను మూడేసి కొలతలతోచేయవలెను.

7. ఇట్లుచెప్పబడినది నాగరము. శివలింగముయొక్కఎత్తుతో సమానమైన వ్యాసముకలది శ్రేష్ఠమైన పీఠము. దానిని తొమ్మిదిభాగములుచేసి,

8. బ్రహ్మ, విష్ణు అంశములను ఎనిమిదేసిచొప్పన భాగించి రెండు భాగములతో పాదతలము చేయవలెను.

9. లేక ఒకభాగముచేతనైనను, స్వలాంశమున కూర్చుండబెట్టవలెను. ఇది ద్రావిడపద్ధతి.

10. పూజాభాగము వెడల్పుతో సమానమైనది శ్రేష్ఠమైనపీఠము యీవెడల్పును పదహారు భాగములుచేసి, పన్నెండు భాగములతో చేయునది అధమము

11. ఈఉత్తమ అధమములమధ్య అంతరమును ఎనిమిదిభాగములుచేసి, మొత్తముపీఠములను తొమ్మిదిరకములుగా చెప్పవచ్చును. విష్ణు భాగముతో సమానమైనపీఠము అధమము.

12. 1¼ కొలతకలది శ్రేష్ఠము. ఈశ్రేష్ఠము, అధమములమధ్య అంతరమును ఎనిమిదిభాగములుచేసి, తొమ్మిదిరకములైన పీఠములను చేయవచ్చును. ఇట్లు వేసరపీఠముచెప్పబడినది.

13. లేక లింగవిష్కంభమునకు మూడురెట్లు పీఠముయొక్క విస్తారముగా చెప్పబడినది. లేకలింగముయొక్క విష్కంభముతో చతురస్రముచేసి,

14. దానికర్ణమునకు రెండింతలు 1½ మూడుభాగములు కొల్తలతోపీఠములను చేయవచ్చును.

15. గర్భగేహము కొల్తలో రెండింట ఒకభాగము, లేక నాలుగింటఒకభాగము పెట్టి, పీఠవ్యాసమును చేయవచ్చును. దీనిని విష్ణుభాగమునకు సమానమైన ఎత్తులో ఉన్నట్లుచూడవలెను.

16. ఇది సామాన్యముగా నాగరాది లింగపీఠములకు చేయబడు పీఠముల యొక్క లక్షణము. అన్ని పీఠములలోను, ఉపానముయొక్క బాహ్య విస్తారమును,

17. 10, 9, 8 భాగములు తక్కువగా అగ్రవిశాలము వుండవలెను. విష్ణు భాగమునకు సమానమైన ఎత్తు 1¼, 1½ కొల్తలతో ఉండవచ్చును.

18. ఇది నాగరాది శివలింగములకును, విగ్రహములకును, సామాన్యమైన పీఠలక్షణము.

19. విగ్రహము ఎత్తు తొమ్మిది భాగములుచేసి, అందులో మూడుభాగముల ఎత్తుతో పీఠముచేసినచో అది శ్రేష్ఠమనియు, ఒకభాగముతోచేసినచో, అది కనిష్ఠమనియు, తెలియవలెను.

20. శ్రేష్ఠకనిష్ఠముల అంతరమును ఎనిమిదిభాగములు చేసినచో, మొత్తము తొమ్మిదిరకములైన కొలతలు వచ్చును. ఈ అంతరము మధ్యము పీఠముయొక్క కొలత.

21. పీఠము ఎత్తుతో సమానమైన వ్యాసముకలది అధమపీఠము. రెండింతల వ్యాసము కలది ఉత్తమపీఠము. ఈ ఉత్తమ అధమముల మధ్య, అంతరమును ఎనిమిది భాగములుచేసి తొమ్మిది రకములైన పీఠములు వచ్చును. ఇవి విగ్రహములకు విశేషించి చెప్పబడినది.

22. శివలింగముయొక్క పీఠమునకు గోముఖము తప్పక వుండవలయునని చెప్పబడినది. విగ్రహపీఠములకు దీని అవసరములేదనియు, చెప్పబడినది

23. చతురస్రము, సనువృత్తము,నగు పీఠములు శివలింగములకును, కేనలను చతురస్రములైన పీఠములు ప్రతిమలకును, చెప్పబడినది.

24. పదపీఠము 2. భద్రపీఠము 3. వేదిక 4. పరిమండలము అని పీఠములు నాల్గురకములు. దానికి అలంకారములు చెప్పబడుచున్నది.

25. మొత్తము ఎత్తు పతహారు భాగములైన ఉపనము 2 అధఃపద్మము 5. కంఠం 2.

26. ఊర్ధ్వపద్మము 4. పట్టిక 2. ఘృతవారి 1. భాగలతో చేయనలెను. పద్మములు షోడశదళములతో ఉండవలెను.

27. దళమునకు, దళమునకు మధ్య క్షుద్రదళములు పాదాగమున మహా దళములు వుండవలెను. దళము ఎత్తు ½ అంగుళము ఉండవలెను.

28. లింగదేహముననుసరించి దళాగ్రములు ½ అంగుళములు వుండుట్లు చేయవలెను. పీఠముపెడల్పులో మూడింట ఒకభాగము గోముఖము ఉండవలెను.

29. దాని పొడవుతో సమానముగా మూలముయొక్క వ్యాసముండును. మూలము వెడల్పులో మూడింట ఒకభాగము దాని చివరివెడల్పుఉండును.

30. మూలమునుండి, క్రమముగా తగ్గుచు, (ఘనము, వ్యాసముకూడ) అగ్రము వుండును. ¾, ½, ½, కొల్తలతో

31. జలమార్గముయొక్క వైశాల్యములును చేయవలెను. దానిలోతు పట్టిక లో సగము ఉండవలెను. లేక పట్టికంతగాని ఉండవచ్చును.

32. ఉపానము, లేక ఆద్యంగముయొక్క, వేశము, నీర్వములు, సౌందర్యముగా నుండవలెను. ఇవి అధిష్ఠానాంగవేశము నీర్వములతో సమానముగ నుండవలెను.

33. పద్మపీఠము చెప్పబడినది. ఇక భద్రపీఠము చెప్పబడును. మొత్తము ఎత్తును పదహారుభాగములుచేసి ఒకభాగముతో ఉపానము చేయవలెను.

34. జగతి ఎత్తు నాలుగు అంశములు, కుముదము మూడు అంశములు, కంపము 1. కంఠము 3 ఉండవలెను.

35. దానిపై కంపము 1. పట్టిక 2. ఘృతవారి 1 భాగముతో చేసినచో భద్రపీఠమగును.

36. లేక పీఠము మొత్తము ఎత్తు పదహారుభాగములలో పాదుక 2. జగతి 3 కుముదము 3.

37. కంపము 1. కంఠము 2. ఊర్ధ్వకంపము 1. పట్టిక 3.

38. ఘృతవారి 1 భాగములతోకూడ భద్రపీఠము చేయవచ్చును. వేదిపీఠము చెప్పబడును.

39. ఎత్తును పదమూడు భాగములుచేసుకొని పాదుక 3. పద్మము 2. పట్టిక 2.

40. కంఠము 2. ఊర్ధ్వకంపము 1. పద్మము 2. పట్టిక 2.

41. ఘృతవారి ఒకభాగముతో చేయవలెను. క్రిందిఎత్తు ఎనిమిదింటిలో ఉపానము 1.

42. ఘృతవారి 1. మిగిలిన వేది 3 భాగములతో చేసినచో దానిని వేదికా పీఠమందురు. దానికి పట్టిక 2 చేయవలెను.

43. ఇట్లు 3 కొల్తలతో వేదికా పీఠము చెప్పబడినది. పద్మముగాని. వృత్తముగాని, పరిమండలముచేయవలెను.

44. అధిష్ఠానాంగమువలె, లేక ఉపపీఠాంగమువలె, భాగములుపెట్టి, పీఠములు చేయవలెను.

45. చదరముగావున్న పీఠము జయప్రదము. యోన్యాకారముగా వున్నది సంతాన వృద్ధికరము. ధనురాకారముకలది శాంతిదము. ముక్కోణము లోనున్నది శృతనాశకరము.

46. వృత్తముగనున్నది వృద్ధికారి. ఐదుకోణములతోనున్నది పుష్టితుష్టికారి (ఎనిమిదికోణములు కలది) రోగనాశకకారి, అని తెలియవలెను.

47. ఈ రూపములతో పీఠాంగములను ముందు చెప్పబడినట్లు చేయవలెను, ఇష్టమైన ద్రవ్యముతో పీఠములను చేయవచ్చును. జీర్ణమైన పీఠమును,

48. పూర్వాకృతిననుసరించి మాత్రమే చేయవలెను. ఆ నియమమును తప్పి చేసినచో కర్తకు దుష్టఫలితములు కల్గును.

49. అందువలన ఎల్లప్పుడును పూర్వాకారమునే కల్పించవలెను. $\frac{3}{4}$, $\frac{1}{2}$ కొల్తలును,

50. వెడల్పుననుసరించి $\frac{1}{4}$, $\frac{1}{2}$, కొల్తలతో ముఖభద్రము, భద్రము, ఉపభద్రము పెట్టి చేయవలెను.

51. లింగములకు ఆయతపీఠములుపెట్టి, చేయగూడదు. విగ్రహములకు చతురము, సమవృత్తము, దీర్ఘచదరము.

52. మరికొన్ని రూపములుపెట్టి, పీఠములు చేయవచ్చును.

ఇది పిండికాలక్షణము, ఇక పాదశైలమునుగూర్చి చెప్పబడును.

పాదశైలాది లక్షణమ్

1. అధవక్ష్యే విశేషేణ పాదశైలాది లక్షణమ్।
లింగతారత్రయం వ్యాసం తత్రిపాద సమున్నతమ్॥

2. శ్రేష్ఠమధ్య కనిష్ఠంచ తయోర్మధ్యేష్టభాజితే।
వ్యాసంతు నవధాప్రోక్తంతుంగం తత్రిపాదోన్నోత్తమమ్॥

3. తదర్ధ మధమం తుంగం తయోర్మధ్యేష్ఠభాజితే।
తుంగంతు నవధాప్రోక్తం పాదాశ్మం నాగదేవిదుః॥

4. గర్భగేహ విశాలార్ధం శ్రేష్ఠవ్యాసము దాహృతమ్॥
తదర్ధం కన్యసం ప్రోక్తం తయోర్మధ్యేష్ఠభాజితే॥

5. వ్యాసంతు నవధాప్రోక్తం తత్రిపాదోత్తమోదయమ్॥
తదర్ధ మధమంఖ్యాతం తయోర్మధ్యేష్ఠభాజతే॥

6. నవధా తస్యతుంగంతు ద్రావిడేష్వేవముచ్యతే।
లింగవ్యాస ద్వయాధిక్యం వ్యాసం తద్వసు భాజతే॥

7. ఏకాంశమవటేనిమ్నం లింగమూల ముదాహృతిః।
నవరత్న ప్రమాణేన నవకోష్ఠం ప్రకల్పయేత్॥

8. అన్యతస్యమత్యాకుర్యాత్ ఆధారాఖ్యశిలస్మృతా।
తదస్మాత్ పీఠసీమాన్తం నంద్యావర్త శిలోదయమ్॥

9. లింగపీఠ సమానంవా ఏకద్విత్యంగుళాధికమ్॥
నంద్యావర్త శిలావ్యాసం నాగరేషువిధీయతే॥

10. పీఠవ్యాసాధికేవాధ ద్రావిడేక్వాగ్నికాధికమ్॥
లింగవ్యాసే నవాంశేతు పీఠాదేకైకవర్ధనాత్॥

11. నంద్యావర్త శిలావ్యాసం నవధావేసరంహితత్।
లింగస్య పరితః కల్ప్యం చత్వారి చతురశ్రకమ్॥

12. చతురశ్ర శిలాయామం తేషాం దీర్ఘ ముదాహృతమ్॥
ఉత్తరాగ్రంతు ప్రాగ్భాగే ప్రాగగ్రం దక్షిణేన్యసేత్॥

13. పశ్చిమే చోత్త రాగ్రంచప్రాగగ్రం చోత్తరేన్యసేత్।
శాంకరే ప్రధమస్యాగ్ర మనలాగ్రం ద్వితీయకమ్॥

14. తృతీయం నిబుతే వాయుమూలం చతుర్థకమ్।
నంద్యావర్త శిలాస్త్వేవం యోజయేత్ కల్పవిత్తమః॥

15. తదూర్ధ్వేష్మ బంధనంకుర్యాత్ స్థాపయేత్ పిండికాంబుధః।
సుధయావజ్ర బంధేనాలిప్య పీఠం ప్రయోజయేత్॥

16. ఏకాశ్మ చోత్తమంపీఠం ద్వాభ్యాంవై మధ్యవిష్టరమ్।
త్రితుః పంచభిర్వాధ కన్యసం పీఠముచ్యతే॥

17. పీఠానాంతు గళాదూర్ధ్వ మర్ధ్మకేన సమాచరేత్।
బలవత్తత్ గళాధస్తాత్ పీఠసంధిం గశేకురు॥

18. గళాధస్తాత్ వృషభంచేత్ తత్పార్శ్వేవా పరేన్యసేత్।
త్రయంచేదగ్ర తత్పేకం వామావామే పరేద్వయమ్॥

19. చత్వారిచ చతుష్కోణం చతురశ్రం ప్రకల్పయేత్।
విచారజ్ఞైస్తు కర్తవ్యం పిండికా లక్షణాన్వితమ్॥

20. సుధయాష్మ బంధనైర్వాపి నిశ్ఛిద్రం సుదృఢంకురు।
ఇష్టికాభిశ్శిలాభిర్వా దృఢంస్యాత్ సుధయాన్వితమ్॥

21. లోహజం రత్నజంవాపి దారుజం చైకవివవా।
సర్వేషాం బంధనం చాష్మబంధనమిత్యభిధీయతే॥

22. విష్ణుభాగోర్ధ్వసీమాన్తం పిండికోర్ధ్వం సమున్నయేత్।
తదున్నతం, నకర్తవ్యం కృతంచేత్ కర్త్రనాశనమ్।

23. నపుంసక శిలాభిస్తు పీఠాధస్తాత్ శిలాంన్నయేత్।
ఏవంబ్రహ్మ శిలాదీని ప్రోక్తాన్యేవ విశేషతః।

ఇతి కాశ్యపశిల్పశాస్త్రే పాదశైలాది లక్షణం నామ ఏక పంచా శత్తమః పటలః

పాదశైలాది లక్షణము

(శివలింగమునకు క్రింద ఏర్పరచు పెద్దశిలకు పాదశైలమని, బ్రహ్మశిలఅని పేర్లు. దీనినిగూర్చిన వివరము ఈ అధ్యాయమున గలదు).

1. ఇక పాదశైల లక్షణము చెప్పబడుచున్నది. పాదశైలము శివలింగము వెడల్పునకు మూడింతలు కొలతతోను, 3 భాగముల ఎత్తుతోను ఉండవలయును.

2. దీని వ్యాసము శ్రేష్ఠము, మధ్యమము, కనిష్ఠము అని మూడురకముల కొలతలు కలిగియుండును.

3. నాగరలింగమునకు ఈ శిలపైచెప్పబడిన తొమ్మిదిరకముల కొలతలతో ఏర్పరచవచ్చును.

4. గర్భగృహ విశాలమునకు ½ కొలతతో సమానమైన వ్యాసము కలది శ్రేష్ఠమైనది. దీనిలో సగము కొలతగలది కనిష్ఠమైనది. ఈ శ్రేష్ఠ కనిష్ఠములయొక్క అంతరమును, ఎనిమిది భాగములుచేయగా,

5. తొమ్మిది రకములైన వ్యాసములయొక్క కొలతలువచ్చును. మూడు వంతులు ఎత్తుగలది ఉత్తమము, సగమెత్తుగలది అధమమని తెలియ వలయును. ఈ రెంటిమధ్య అంతరమును ఎనిమిది భాగములుచేసి,

6. ఎత్తును తొమ్మిదిరకములుగా కొలవవచ్చును. ఇది ద్రావిడపద్ధతి. శివలింగవ్యాసమును రెండింతలుచేసి, దానిని ఎనిమిదిభాగములుచేసి,

7. ఒకభాగపు కొలతఎత్తుతో శివలింగమూలము నిలుపవలయును. దాని క్రింద తొమ్మిది గదులేర్పరచి, వానిలో నవరత్నములను నింపవలయును.

8. దానిపై ఆధారశిలను పెట్టవలయును. ఇక్కడనుండి పీఠముచివర వరకు ఉన్నదానిని "నంద్యావర్త" శిలయందురు.

9. ఈ శిల లింగపీఠమునకు సమానముగా గాని, 1,2,3 అం. అధికముగా గాని ఉండవచ్చును. ఇది నాగరలింగముయొక్క లక్షణము.

10. పీఠవ్యాసమునకన్న 1,2,3 భాగములు ఎక్కువగానుండుట ద్రావిడ పద్ధతిలో చెప్పబడినది. శివలింగవ్యాసములో తొమ్మిదిభాగములుచేసి, ఒక్కొక్కభాగము పెంచుకొనుచు,

11. నంద్యావర్తశిలను చేయవలెను. దీనిని వేసరపద్ధతి అందురు. శివ లింగముచుట్టును నాలుగువైపుల చదరముగా

12. వచ్చునట్లు చూడవలయును. ఉత్తరాగ్రము తూర్పునకును, తూర్పు చివర దక్షిణమునకు ఉండవలయును.

13. పటమటి ఉత్తరాగ్రమునుంచవలయును. ఈశాన్యమునకు మొదటి కొనయు, ఆగ్నేయమునకు రెండవకొనయు,

14. నైఋతికి మూడవకొనయు, వాయవ్యమునకు నాల్గవకొనయు ఉండు నట్లు చేయవలయును. ఇట్లు నంద్యావర్తశిలను కల్పింపవలయును.

15. దీనివీఁద అష్టబంధనముచేసి, పిండికను స్థాపింపవలయును. సున్నము చేఁగాని, వజ్రలేపముచేఁగాని, పీఠమును దృఢము చేయవలయును.

16. ఒకేరాతితోచేసిన పీఠముత్తమమైనది. రెంటితో చేసినది మధ్యము. మూడు, నాలుగు, ఐదురాళ్లతో చేసినది అధమపీఠము అని చెప్పబడును.

17. పీఠముల గళముమీఁద పెద్దరాతితో గళసంధిని చేయవలయును. అది గట్టిగా నుండవలయును.

18. గళముక్రింద వృషభము ముందు వెనుకలను చేయవలెను. ముందు రెండు ప్రక్కలనుకూడ చేయవచ్చును.

19. నాలుగువైపుల నాలుగు కోణములతో చతురస్రము కల్పింపవలయును. ఇట్లు పిండికను లక్షణాన్వితముగా చేయవలయును.

20. సున్నముతోగాని, అష్టబంధనములతో క్రిందిలోతైన భాగములను పూడ్చి గట్టిచేయవలయును. ఇటుకలు, శిలలు, చేర్చి, సున్నముతో గట్టిచేయ వలయును.

21. లోహము, రత్నము, కొయ్యలతోచేసిన ఒకే పీఠముగా నుండునట్లు చూడవలయును. (అనగా భాగములు జతచేయుట కలుపుటలేకుండా ఏకాకారముగా నుండవలయును) అన్నిటికి శ్రేష్ఠమైన బంధనమునకు అష్టబంధనమని పేరు.

22. శివలింగములో విష్ణుభాగము చివరవరకు పిండికను చేయవచ్చును. అంతకుమించి చేయకూడదు. చేసినచో కర్తనశించును.

23. పీఠమునకు క్రిందనుండు శిలను నపుంసకశిలతో చేయవచ్చును. దీనినే బ్రహ్మశిలయందురు.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో పాదశైలాది లక్షణము అను ఏబది ఒకటవ పటలము.

లక్షణోద్ధార లక్షణమ్

అథవక్ష్యే విశేషేణ లక్షణోద్ధార లక్షణమ్।
లింగస్యముఖ నిర్మాణం లక్షణోద్ధారముచ్యతే॥ 1

ప్రాసాదస్యాగ్రతోవాపి శాంకరే దక్షిణేపివా।
నవాష్ట సప్తహస్తంవా మండపం చతురశ్రకమ్॥ 2

షోడశ స్తంభ సంయుక్తం సర్వాలంకార సంయుతమ్।
మండపస్యత్రిభాగైకం తన్మధ్యే వేదికాతతమ్॥ 3

హస్తమాత్రం తదుత్సేధం దర్పణోదర సన్నిభమ్।
గోమయాలేపనంకృత్వా పిష్టచూర్ణై రలంకృతమ్॥ 4

నానాధూపైశ్చ, దీపైశ్చనానా పుష్పైరలంకృతమ్।
శాలిభిః స్థండిలంకుర్యాత్ వేదికాయాం విశేషతః॥ 5

తండులైశ్చతిలైః దర్భైః లాజైః పుష్పైరలంకృతమ్।
అథమత్రయలింగానామేవం మండపమాచరేత్। 6

శేషాణాంలింగ దీర్ఘంస్యాత్ వేదికా విస్తృతంభవేత్।
తస్యైకత్రిగుణవ్యాసం మండపస్య విశాలకమ్॥ 7

అన్యత్సర్వమలంకారం ప్రాగివైవసమాచరేత్।
వేద్యూర్ధ్వశాయయేల్లింగం పాకిర్మశ్చోర్ధ్వ వక్త్రకమ్॥ 8

పరితోష్ట ఘటాన్న్యస్య సకూర్చాన్ సాపిధానకాన్।
ససూత్రాన్ నవవస్త్రాడ్యాన్ గంధతోయేన పూరితాన్॥ 9

సాపిధానాన్ సశోభాడ్యాన్ లోకపాలాది దైవతాన్।
గంధపుష్పైశ్చ ధూపాద్యై రర్చయేత్ తస్యనామతః॥ 10

లింగమూలస్యవామేతు పిండికాండం విభావయేత్।
రక్తవస్త్రాది నావేష్ట్యలింగపీఠం సమర్చయేత్॥ 11

వేదికాయాం తద్రైంద్రేతు కుండంవా స్థండిలంకురు।
అగ్న్యాధానాదికం సర్వం అగ్ని కార్యోక్తమాచరేత్॥ 12

లింగపీఠం భవేద్వామే అగ్నింకృత్వాతు సవ్యతః।
ఆవో రాజాది మంత్రేణ ప్రత్యేకాష్ట శతాహుతీః॥ 13

బ్రహ్మ వృక్ష సమిద్భిశ్చ హోమం కృత్వావిధానతః।
ఆపోహిష్టేతి మంత్రేణ ఇదం విష్ణ్ణశ్చ మంత్రతః॥ 14

బ్రహ్మజజ్ఞాన మంత్రేణ ఆజ్యహోమం సమాచరేత్।
చరుహోమ మఘోరేణ ప్రత్యగష్ట దశాహుతీః॥ 15

ఏవంకృత్వా జాగరణం రాత్రౌ ప్రభాతే సన్మహార్తకే।
ఆచార్యస్త్ధ పతిర్భూత్వా సకళీకృత విగ్రహః॥ 1

సితవస్త్రోత్తరీయాఢ్య స్సితమాల్యానులేపనః।
సర్వలక్షణ సంయుక్తః స్థపతిర్వరవేషయక్॥ 17

ప్రాగ్వదగ్నిం సమభ్యర్చ్యస్విష్టవ్ పూర్ణాహుతిః చరేత్।
ప్రతిసరంబంధయేద్ధత్వా లింగపీఠం ద్విజోత్తమః॥ 18

స్వర్ణ రజత కార్పాస సూత్రేహ్యదయేనతు।
ప్రభాతే సుముహూర్తేతు లక్షణోద్ధారమాచరేత్॥ 19

పాయసం ఘృతసంయుక్తం శిరస్థానే బలింహరేత్।
రక్తశాలిం పరిత్యజ్య గంధాద్యైరర్చయేత్ హృదా॥ 20

రత్నేన ధాతునా లింగమధ్యేసూత్రంతు పాతయేత్।
ముఖభాగస్య మధ్యేతు నాళంకుర్యాత్ సలక్షణమ్॥ 21

లింగమానేన మతిమాన్ సూత్ర విస్తారకంనయేత్।
రుద్రభాగోదయం గృహ్య శిరసోవర్తనాంచితమ్॥ 22

సవేదవింశతంభాగం కృత్వైకాంశంతు విస్తృతమ్।
అంగుళం వసుధాభజ్య ఏకాంశం యవముచ్యతే॥ 23

ఉత్తమోత్తమ లింగస్యసూత్రం పంచయవం తతమ్।
శేషాణా మపిలింగానాం యదార్ధం ప్రతిహాసయేత్॥ 24

అధమాధమ లింగస్య సూత్రతారం యవంభజేత।
సూత్రవిస్తారమేవంస్యాత్ ఖాతం చైవతు తత్సమమ్॥ 25

ఏకాంశమూర్ధ్వతో వర్జ్యం స్తనాదూర్ధ్వం తదంశకే।
అధస్తాదంశయోర్విప్ర లక్షణోద్ధారమాచరేత్॥ 26

లక్షణే శిరసివ్యాధిః లలాటేమరణంభవేత్।
నేత్రసూత్రేత్వ పస్మారమాస్యే ధాన్యవినాశనమ్॥ 27

చిబుకే బంధునాశంస్యాత్ కంఠేస్కంధ వినాశనమ్।
స్తనదేశే సుతంహంతి తస్మాదేతాని వర్జయేత్॥ 28

శిరసాసహ రుద్రాంశం గుణాంశం విభజేత్సమమ్।
పద్మస్యముకుళాకారం లింగాకారం యధోచితమ్॥ 29

ద్విజనా మభివృధ్యర్ధం నృపాణాంచ జయావహం।
ఖడ్గా పృథక్ ద్వికాకారౌ కుంజరాక్ష మివాకృతిః॥ 30

శంఖాభః భ్రుతాభంచ నృపాణా మభివృద్ధయే।
కరాంజలి సమాకారం గోకర్ణ కృతివత్ వర్తులమ్॥ 31

వైశ్యానాంతత్ త్రికోణంచ శూలవృత్తాయతంతధా।
శూద్రవృద్ధి కరంత్రీణి సూత్రం గృహ్యాతు లక్షణమ్॥ 32

లక్షణోద్ధార యుక్తాంశం రుద్రభాగ విభాజితమ్।
ముకుళోదయమేకాంశం తద్వ్యాసంచాపి తత్సమమ్॥ 33

తన్మూలాత్ నాళదీర్ఘంతు నవభాగముదాహృతమ్।
తన్నాళమేకసూత్రంనా సూత్ర ద్వితియుతంతు వా॥ 34

సూత్రద్వయ యుతంచేత్ సూత్రాంతరం యవత్రయమ్।
యవద్వయాంతరంవాధ నాళతారం ద్విజోత్తమ॥ 35

నాళమూలేచ తస్యాగ్రేసీమాసూత్రం సమాలఖేత్।
తన్నాళంచైక సూత్రంచేత్ లింగమధ్యే విశేషతః॥ 36

సూత్రోక్తం వ్యాసఖాతంచ నాళాయామేతు కల్పయేత్।
నాళాధస్తాత్ వ్యోమాంశం త్యజేత్ విష్ణ్వంశ కోపరి॥ 37

మణిరేఖాతతః కార్యాముకుళం స్థూలింగమంతగౌ।
మణిరేఖ యోరంతః పద్మమూలం సమంతువా॥ 38

పద్మతారం త్రిభాగైకం వేదాంశేత్ర్యంశ ఏవవా।
పంచాంశేతు యుగాంశంవా పద్మతారార్ధమేవవా॥ 39

ముకుళమూలాంతరం హ్యేవం నాళ మూలాంతరంశృణు।
నాళాయామ సమంవా సార్ధపాదం పాదోనయుగాంశకమ్॥ 40

త్రిభాగం పంచభాగేతు వేదభాగ మధాపివా।
నాళమూల సమంవాపి మణిరేఖాద్వయోత్తరమ్॥ 41

మూలాదగ్రం క్రమాత్క్షీణం మణిరేఖాంతరంకురు।
నాళమూలేసమే తిర్యగ్గతే పృష్టేతు బంధయేత్॥ 42

మణిరేఖా వ్యాసఖాతం లింగస్యోచితం సూత్రయేత్।
తత్పాదమూల పర్యంతం వసుభాగవిభాజతే॥ 43

మణిరేఖాలంబనం విప్రవనవధా పరికీర్తితా।
సర్వేషు లక్ష్ణోద్ధారేషు అష్టధా మణిరేఖికా॥ 44

ప్రథమం లక్ష్ణం ప్రోక్తం ద్వితీయం లక్ష్ణం శృణు।
లక్ష్ణోద్ధరణోర్ధ్వాంశం దశభాగ విభాజతే॥ 45

ముకుళోదయమేకాంశం నవాంశం నాళదీర్ఘకమ్।
నాళాధస్తాత్ వ్యోమాంశం నీత్వాశేషంతుపూర్వవత్॥ 46

ద్వితీయం లక్ష్ణం ఖ్యాతం తృతీయం లక్ష్ణంశృణు।
లక్ష్ణోద్ధరభాగంతు ధర్మభాగ విభాజితే॥ 47

ఏకాంశం ముకుళోచ్ఛంతు నవాంశం నాళదీర్ఘకమ్।
శేషంపూర్వవదుద్దిష్టం చతుర్ధం లక్ష్ణంశృణు॥ 48

లక్ష్ణాంశంతు నవధాభజ్యైకాంశంతు కుడ్మలమ్।
అష్టాంశం నాళదీర్ఘంతు శేషం పూర్వవదేవహి॥ 49

చతుర్ధం లక్ష్ణంప్రోక్తం పంచమం లక్ష్ణంశృణు।
లక్ష్ణ్యంశం వసుధాభజ్య వ్యోమాంశం ముకుళోదయమ్॥ 50

షడంశం నాళదీర్ఘంతు నాళాధస్తాత్ శివాంశకమ్।
తదేవసప్తభాగంతు నాళదీర్ఘ ముదాహృతమ్॥ 51

శేషం ప్రాగివకర్తవ్యం సప్తమం లక్ష్ణంశృణు।
లక్ష్ణాంశేతు సప్తాంశే శశ్యంశం ముకుళోదయమ్॥ 52

భూతాంశం నాళదీర్ఘంతు శేషంపూర్వవదేవహి।
షడంశంవాధ తన్నాళదీర్ఘం శేషంతుపూర్వవత్॥ 53

ఏవం మష్ట విధంఖ్యాతం నాళాయామం ద్విజోత్తమ।
అగ్రతారేజ్య ముకుళం వసుసంఖ్యాతు సువ్రత॥ 54

యదేష్టనాళం కర్తవ్యం వసుసంఖ్యాసుదేశిక।
ధృధసూత్రం ప్రకర్తవ్యం లింగేషూక్త ప్రమాణతః॥

స్థాపయేత్తు తతోలింగం ప్రాగ్గ్రగందారువిష్ట్రరే।
లక్ష్యేత్పిండికా వక్త్రం లింగం సౌమ్యం నిధాపయేత్॥ 56

కలశేస్థాపితం చైవలింగ పీఠోహ్యుదాహృతః।
గవ్యైః గంధోదకైః స్నాప్యస్థపతీనాంతు కారయేత్॥ 57

తత స్సహాయభిర్భక్త్యాగంధపుష్పాది భిర్యజేత్।
లంబకూర్చ సమాయుక్తం సర్వాలంకార సంయుతమ్॥ 58

రథేవాశి బికాయాంవా ప్రగామంక్ర్యాత్వా ప్రదక్షిణమ్।
తతో జలాశయంప్రాప్య జలాధివాసనం కురు॥ 59

లక్షణోద్ధారమా ఖ్యాతం ప్రతిమాలక్షణంశృణు.

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే లింగలక్షణోద్ధార లక్షణం నామ ద్విపంచాశత్తమః పటలః:—

లక్షణోద్ధార లక్షణము

1. శివలింగముయొక్క ముఖనిర్మాణమునకు లక్షణోద్ధారమనిపేరు. దానిని గూర్చి చెప్పబడుచున్నది. ఈ లక్షణోద్ధారమును ప్రారంభించుటకు ముందు చేయవలసిన క్రతువునుగూర్చి చెప్పబడుచున్నది.

2. దేవాలయమునకు ముందుగాని, ఈశాన్యమునగాని, దక్షిణమునగాని, ఒక మండపమును చతురస్రముగా నిర్మింపవలయును. అది 9,8,7, హస్తముల కొల్తలతో నుండవలయును.

3. దానికి 16 స్తంభములు, అలంకారములుండవలయును. దానిమధ్యలో ఒక వేదిక ఉండవలయును. ఆ వేదిక, మండపము వెడల్పులో $\frac{1}{3}$ భాగము ఉండవలయును.

4. దానిఎత్తు ఒకహస్తము ఉండవలయును. విూదిభాగము నున్నగా అద్దమువలె ఉండవలయును. ఆ వేదికను ఆవుపేడతో అలికి, పిండితో ముగ్గులు పెట్టవలయును.

5. అనేక ధూపదీపములు, పుష్పములతో నలంకరింపవలయును. వేదిక విూద ధాన్యముపరచి, స్థండిలము చేయవలయును.

6. దానివిూద బియ్యము, వానిపై నువ్వులు, వానిపై దర్భలు వానిపై పేలాలు, వానిపై పుష్పములు అలంకరింపవలయును. ఇట్లు అధమ త్రయలింగములకు మండపమును ఏర్పాటు చేయవలయును.

7. మిగిలిన పెద్దలింగములకు శివలింగము పొడవుతో సమానముగా వేదికను ఏర్పాటుచేయవలయును. వేదికకు మూడింతలు మండపము యొక్క వ్యాసముండునట్లు చూచుకొనవలెను.

8. మిగిలిన యలంకారములన్నియు, ముందు చెప్పబడినట్లే చేయవలయును. వేదికవిూద శివలింగమును తూర్పువైపు తలఉండునట్లుగను, పైకి ముఖముండునట్లుగను ఏర్పరచవలయును.

9. దానికిచుట్టు ఎనిమిది ఘటములు ఏర్పాటు చేయవలయును. వానికి కూర్చలుపెట్టి (దర్భలతో ఏర్పాటు చేయబడిన పొడుగైన కట్టలు) పైన మూతలుపెట్టి సూత్రములుచుట్టి, నవవస్త్రములుపెట్టి, గంధము కలిపిన నీళ్లను నింపవలయును.

10. ఈ ఎనిమిది కుండలయొక్క మూతలమీద, అష్టదిక్పాలకులను ఆవాహనచేసి, గంధపుష్పములు, ధూపదీపములుపెట్టి పూజింపవలయును.

11. శివలింగమునకు ఎడమవైపున, పీఠమునకు సంబంధించిన కుండను పెట్టి దానికి ఎఱ్ఱని వస్త్రమునుచుట్టి, పూజింపవలయును.

12. వేదికకు తూర్పువైపున అగ్నికుండమును తయారుచేసిగాని, లేక కేవలము స్థండిలమువిూదగాని, అగ్నికార్యమును చేయవలయును.

13. లింగపీఠము ఎడమవైపునఉన్న, అగ్నిని కుడివైపున ఏర్పాటు చేయ వలయును. "ఆవోరాజా" మంత్రముతో 108 ఆహుతులు ఈయ వలయును.

14. బ్రహ్మ మేడిపుల్లలతో హోమము చేయవలయును. "ఆపోహిష్ఠా—, ఇదం విష్ణు—" అను మంత్రములతోను,

15. "బ్రహ్మ జజ్ఞాన" అఘోర" మంత్రముతో అన్నముచేయుచు, ప్రతి మంత్రమునకు 18 ఆహుతులీయవలయును.

16. ఇట్లు రాత్రియంతయు జాగరణయుచేసి, ఉదయమున ఆచార్యస్థపతి సకలీ విగహుడై

17. తెల్లని వస్త్రమును, ఉత్తరీయమును ధరించి, తెల్లని పూలమాలనుధరించి, తెల్లగంధమును పూసుకొని, మంచి వేషముతో సర్వలక్షణ సంపన్నుడై

18. ముందు చెప్పినట్లుగనే, అగ్నిని రగిల్చి, స్విష్ట కృద్ధోమమునుచేసి, పూర్ణాహుతిసల్పి, లింగమునకు, పీటమునకు, ప్రతిసరబంధనము చేయ వలయును. (కంకణములు కట్టవలెను).

19. వీనిని బంగారుతీగతోగాని, వెండితీగతోగాని, మామూలు దారముతోగాని, చేయవచ్చును. వానిని కట్టునపుడు హృదయమంత్ర ముచ్చరింపవల యును. లక్షణోద్ధరక్రియ ఉదయమున, సుముహూర్తమున చేయ వలయును.

20. నేతిని పాయసమును లింగముయొక్క శిరస్థానములో బలిగాసమర్పించి హృదయమంత్రము చెప్పుచు, ఎఱ్ఱని అక్షతలను చల్లి, పూవులు, గంధము చల్లిపూజింపవలయును.

21. రత్నములతోగాని, ధాతువ్రలతోగాని, శివలింగముయొక్క మధ్యలో సూత్ర మును గీయవలయును. ముఖమునకు మధ్యలో నాళమును ఏర్పాటు చేయవలయును.

22. శివలింగపు కొలతననుసరించి, ఈ సూత్రమును ఏర్పాటుచేయవలయును. రుద్రభాగము ననుసరించి, శిరోవర్తనము చేయవలయును.

23. శిరోవర్తనమును 124 భాగములుచేసిన 1 భాగము అంగుళముగను, దానిని ఎనిమిది భాగములుచేసిన ఒకభాగమును యవముగను గుర్తింప వలయును.

24. ఉత్తమోత్తమలింగమునకు సూత్రము ఐదు యవలలా వుండును. మిగిలినవాటికి ఒక్కొక్క యవ తగ్గించుకొనుచు ఏర్పాటుచేయవలయును.

25. అధమాధమ లింగమునకు సూత్రము ఒక యవ ఉండవలయును. ఇంతే లోతుకూడ ఉండవలెను.

26. ఒక అంశము పైనుండివదలి, ఒక అంశము స్తనములమొదినుండి వదలి, ఈ లక్షణోద్ధారమును చేయవలయును.

27. ఈ లక్షణోద్ధారము శిరస్సునకు తాకినచో వ్యాధియు లలాటమును తాకిన మరణమును, నేత్రసూత్రములకు తాకిన అపస్మారమును, నోటికితాకిన ధాన్యవినాశనమును,

28. చిబుకమును తాకిన బంధునాశనమును, కంఠమును తాకిన స్కంధనాశన మును, స్తనములయెడ తాకిన, పుత్రనాశనమును సంభవించును. కనుక వీనిని వర్జింపవలయును.

29. శివలింగముయొక్క రుద్రభాగమును, మూడు సమానభాగములు చేసి, అందులో ముఖమును (మధ్యలో) గుర్తింపవలయును. అది పద్మముల యొక్క మొగ్గవలె ఉండవలయును. ఇది బ్రాహ్మణపరమైనది.

30. రాజులకు రెండు ఖడ్గములు లేక ఏనుగు కన్నులు లేక శంఖములు చక్రములవలె ఉన్నచో మంచిది

31. శంఖమువలె గొడుగువలెవున్నది. రాజులకు అభివృద్ధికరము. కరాంజలి వలె, గోకర్ణమువలె, గుండ్రని సున్నావలెవున్నది

32. వైశ్యులకు శుభకరము త్రికోణము, శూలము, ఆయతవృత్తము అని రూపములు గలది శూద్రులకు శుభమైనది. ఇట్లు లక్షణవంతములైన సూత్రములను, గ్రహింపవలెను.

33. లక్షణోద్ధారము చేయవలసినచోటును పదకొండు భాగములుచేసి, పద్మ ముకులము ఒకభాగము, దానివ్యాసము ఒకభాగము చేయవలెను.

34. దాని మొదటినుండి నాళము పాడవును తొమ్మిదిభాగములు చేయవలెను. ఆ నాళము అనునది ఒకేసూత్రమువలెగాని రెండు, లేక, మూడుకలసి యున్నట్లుగా గాని, వుండవచ్చును.

35. రెండు సూత్రములు చిత్రించినచో రెంటికిమధ్యదూరము మూడు యవలుగాని, రెండు యవలుగాని, వుండవలెను.

36. నాళమూలమునను, దాని చివరను, సీమాసూత్రము గీయవలెను. నాళమును అనుదానిని ఒకేసూత్రముతోచేసినయెడల అది శివలింగమునకు మధ్యగా నుండవలెను.

37. ఆ సూత్రము దాని ఖాతము నాళమువెడల్పు కలిసి వుండవలెను. నాళమునకు క్రింద ఒక అంశమును వదిలి విష్ణ్వంశముపైకి వచ్చునట్లు చేయవలెను.

38. మణిరేఖను చిత్రించి ముకుళము తెలియునట్లు చేయవలయును. మణి రేఖలమధ్య పద్మమూలము సమానముగా నుండునట్లు చూడవలెను.

39. పద్మము వెడల్పు మూడులో ఒకటి. నాలుగులో మూడు ఐదులో నాలుగు, లేక పద్మమువెడల్పులో సగముగాని,

40. ముకుళముయొక్క మూలముండునట్లు చేయవలెను. తదుపరి నాళ మూలము విషయము వినుము. నాళాయామమునకు సమానముగాగాని

41. ఐదింట మూడుభాగములు, లేక నాలుగుభాగములు, లేక నాళములతో సమానముగాగాని, రెండు మణిరేఖలు గీయవలెను.

42. అవి మూలమునుండి చివరకు తగ్గివుండునట్లు చేయవలెను. నాళ మూలము సమానముగా వుండి, దాని వెనుకకు బంధించవలెను.

43. ఈ మణిరేఖలయొక్క వ్యాసము, ఖాతములు, లింగమునకు తగినవిగా వుండవలెను. లింగముయొక్క పాదమూలమువరకు నున్నపాడవును ఎనిమిదిభాగములు చేసి,

44. ఆలంభన భాగముతోకలిపి తొమ్మిదిభాగముల కొల్తను కల్పించవలెను. ఇట్లు అన్ని విధములైన లక్షణోద్ధారములకును, మణిరేఖలు వుండవలెను.

45. ఇది మొదటి రకము. ఇక రెండవరకములో లక్షణోద్ధారభాగమును పది భాగములుగా విభజించిన

46. ముకుళముయొక్క ఎత్తు ఒక అంశమును దాని నాళము తొమ్మిది అంశముల పొడవుతోను దానిక్రింద ఒక అంశము ఖాళీతోను పూర్వోక్త రీతితో చేయవలెను.

47. ఇది రెండవరకము. ఇక మూడవరకము చెప్పబడును. లక్షణోద్ధారము చేయవలసిన భాగమును 10 భాగములు చేసి,

48. ఒక భాగము ముకుళము తొమ్మిది భాగములు నాళదీర్ఘముచేసి మిగిలినది పూర్వోక్తరీతిలోనే చేయవలెను. ఇక నాల్గవరకములో

49. లక్షణాంశమును తొమ్మిదిగా విభజించి, ఒక భాగము కుట్మలము ఎనిమిది భాగములు నాళదీర్ఘము మిగిలినదానిని పూర్వోక్తరీతిగను చేయవలెను.

50. నాల్గవరకమైన లక్షణము చెప్పబడినది. ఐదవరకము లక్షణములో లక్ష్యాంశమును ఎనిమిదిభాగములు చేసి, ఒక భాగముతో ముకుళము చేయవలెను.

51. నాళము ఆరు అంశముల పొడవుపెట్టి, దానిక్రింద ఒక అంశము ఖాళీ చేయవలెను. అట్లే లక్ష్యాంశమును ఏడుభాగములుచేసి, నాళమును ఐదుభాగములు చేయవలెను.

52. మిగిలినది ముందుచెప్పినట్లే చేయవలెను. ఇక ఏడవరకమైనపద్ధతిలో లక్షణాంశమును ఏడుభాగములుచేసి, ఒక భాగము ముకుళోదయము చేయవలెను.

53. నాళము ఐదు అంశములు పొడవుపెట్టి, మిగిలినది పూర్వోక్తరీతిలో చేయవలెను. పక్షాంతరమున నాళమును ఆరు భాగములు పెట్టికూడ చేయవచ్చును.

54. ఇట్లు నాళము ఎనిమిదిరకములైన కొలతలతో నుండును. అట్లే ముకుళముకూడ ఎనిమిదిరకములైన కొలతలతోనుండును.

55. ఈ ఎనిమిదిరకములలో దేనినొకదానిని ఎన్నుకొని, శివలింగమునకు ప్రమాణబద్ధమైన దృఢసూత్రమును చేయవలెను.

56. శివలింగములకు కొయ్యతోచేయబడిన పీఠములైనచో ప్రాగ్గ్రముగా స్థాపించవలెను. పిండికముఖము ఉత్తరమునకు తిరిగియుండవలెను.

57. కలశమును స్థాపించి, లింగపీఠమును పంచగవ్యముతోను, గంధోదకముతోను, స్థపతి అభిషేకము చేయవలెను.

58. కూర్చములు, గంధపుష్పములు అమర్చిపూజచేయవలెను.

59. రథము పైగాని, మేనలోగాని పెట్టి, గ్రామ ప్రదక్షిణము చేయవలెను. చెరువుదగ్గరకువచ్చి జలాధి వాసము చేయవలెను. ఇది లక్షణోద్ధారలక్షణము.

త్రిపచాశత్తమః పటలః

ప్రతిమాలక్షణమ్

అథవక్ష్యే విశేషేణ ప్రతిమాలక్షణం శృణు।
అచలంచ చలంచైవ చలాచల మితిత్రయమ్॥ 1

మృణ్మయం శార్కరంచైవ సౌధజం చాచలంస్మృతమ్।
శైలజం దారుజంచైవ ధాతుజం రత్నజంతథా॥ 2

చలాచల మితిఖ్యాతం చలమేవంతు లోహజమ్।
అర్ధచిత్రం పూర్ణచిత్రం చిత్రాభాస మితిత్రిధా॥ 3

అర్ధాంగ దర్శితం బింబమర్ధచిత్ర మితిస్మృతమ్।
సర్వావయవ సందృష్టం యత్రచిత్ర మితీర్యతే॥ 4

నిమ్నోన్నతేపటే భిత్తౌ బింబత్వాభాసముచ్యతే।
అర్ధచిత్రంతు సుధయా అన్యచిత్ర మధార్ధకమ్॥ 5

ఆభాసంధాతుభిః కుర్యాచ్చిత్ర కర్మవిధానతః।
చిత్రాభాసంతు దేవానాం ఫలంశ్రేష్ఠంత రాధమమ్॥ 6

ఇష్టకాభిర్వరం బింబం పీఠాదాభాసకం వరమ్।
ఆభాసాదర్ధ చిత్రంతు తస్మాద్వై మృణ్మయంవరమ్॥ 7

మృణ్మయా ద్దారుజంశ్రేష్ఠం దారుజాచ్ఛైలజం వరమ్।
శైలజాల్లోహజం శ్రేష్ఠం కర్తౄణాంతు ఫలంతథా॥ 8

లోహజేషూత్తమం స్వర్ణం మధ్యమం రజతం భవేత్।
తామ్రజం చాధమం ఖ్యాతం తేషు తేషు ఫలంతథా॥ 9

బింబమానంచ ద్రవ్యంచ శ్రేష్ఠమధ్యాధమం భవేత్।
సర్వద్రవ్యేషు దేవత్వం సమమేవతు విద్యతే॥ 10

సమంచేదేషు దేవత్వం ఫలంశ్రేష్ఠాధికం కథమ్।
ఊషరేస్నిగ్ధ భూమౌచ మార్ధవేచ మహీతలే॥ 11

పృథగ్వై జాతివృక్షాణాం స్థాపనేతు విశేషతః।
ఫలం స్థలాను రూపేణ యథాలాభం తథాభవేత్॥ 12

స్థలభేదేన వృక్షం భేదమాత్రం నవిద్యతే।
తధా దివ్యఫలేతుల్యం ద్రవ్యభేదం ఫలప్రదమ్॥ 13

తస్మాదేషు యథాలభం ద్రవ్యేణ సకలంకురు।
యోనరః కృతవాన్‌భూమౌ పుత్రమిత్ర కళత్రయుక్‌।। 14

యధేష్ట విభవోపేతః యిష్టాది విషయం సుఖమ్‌।
భుంక్తే చ క్రమతో విప్రసాలోక్యాది ఫలాశితమ్‌॥ 15

మనసా కర్మణా వాచాయోనరః బింబకారకః।
స్థాపికర్మాను సారేణ సక్తకృత్స్న ఫలానుభాక్‌॥ 16

తస్మాధాధ్యేన కర్తవ్యం సకలంతు శివాత్మకమ్‌।
సుఖాసన స్థితంబింబం ఉమాస్కంద సమంద్విజ॥ 17

తృతీయం చంద్ర చూడంస్యాత్‌ చతుర్థం వృషవాహనమ్‌।
పంచమం నృత్తమూర్తింతు గంగాధర మనంతరమ్‌॥ 18

సప్తమం త్రిపురారించాష్టమం కళ్యాణ సుందరమ్‌।
నవమం చార్ధనారీశం దశమం గజహారకమ్‌॥ 19

తతఃపాశుపతం విధ్యాత్‌ కంకాలం ద్వాదశంస్మృతమ్‌।
హర్యర్ధం త్రయోదశంస్యాత్‌ భిక్షాటనం చతుర్దశమ్‌॥ 20

చండేశ్వర ప్రసాదంతు పంచదశ ముదాహృతమ్‌।
షోడశం దక్షిణామూర్తింతతః కాలారి సంజ్ఞకమ్‌॥ 21

లింగోద్భవాఖ్య మూర్తించ భేదాశ్చాష్టదశాఃస్మృతాఃl
సర్వేషాం ప్రతిమానాంతు మానమాదా వదామ్యహమ్‌॥ 22

సర్వేషామపిలింగానాం శిరోమానం వినోదయమ్‌।
గృహీతో విద్యమానేతు నాన్యేషు శిరసాసహ॥ 23

స్థూలదేశే పరీణాహం విస్తారం చైవత్రతవై।
పూజాంశం ద్విగుణం గ్రాహ్యం ద్వాత్రింశ ద్విభజేత్‌ సమమ్‌॥ 24

తేషువై సప్తవింశాంశం పంచవింశాంశ మేవవా।
త్రిభాగాధిక వింశాంశమేక వింశతిరేవవా॥ 25

ఏకోనవింశ దంశంవా షోడశంవా త్రయోదశమ్‌।
రుద్రాంశం నందభాగం వాసప్తాంశం పంచవింవవా॥ 26

అధవా రుద్రభాగాంతం నవభాగ విభాజతే।
తేష్వేకాంశం సమారభ్య ఏకైకాంశ వివర్ధనాత్‌॥ 27

యావచ్చ సప్తవింశాంశం తావద్వై సప్తవింశతిః।
పూజాంశకేతు బింబోచ్చంసాష్ట త్రింశతి భేదకమ్॥ 28

తద్వైవలింగతారోచ్చం లింగనాహేచ కల్పయేత్।
లింగాద్బింబోచ్చ భేదంతు తత్వాధిక శతంభవేత్॥ 29

గర్భగేహం తథానందభాగం నందవిధం భవేత్।
అథవా గర్భగేహంతు త్రినవాంశ విభాజతే॥ 30

సప్తవింశతి మానంస్యా త్త దేకాంశవర్ధనాత్।
పంచాంశముత్త మోత్సేధం మధ్యమం చతురంశకమ్॥ 31

అధమంతు గుణాంశంస్యాత్ త్రివిధం ద్వారమానకమ్।
అధమోత్తమ యోర్మధ్యే వసుభాగ విభాజతే॥ 32

నవధా సకలోత్తుంగం ద్వారమానం విధీయతే।
అథవా ద్వారతుంగంతు సప్తనింశతి భాజితే॥ 33

ఏకైకాంశ విహీనేన బింబోచ్చం సప్తవింశతిః।
ఏవంవా ద్వారమానేతు షట్త్రింశం కౌతుకోదయమ్॥ 34

తధాఽధిష్ఠానమానేన స్తంభమానేచ కల్పయేత్।
సద్మవద్బాహ్యవిస్తారే అథవైవం ప్రకల్పయేత్॥ 35

ఏకాది నవహస్తాంతం నవధాహస్తమానకమ్।
తాలాది నవతాలాంతం తథా నవవిధం భవేత్॥ 36

కర్తుశ్చోదయ తుల్యంవా యజమా వ శాదిదమ్।
అథవా కర్తృతుంగంతు నవభాగ విభాజితే॥ 37

ఏకైకాంశ విహీనేన యావత్తు సకలోదయమ్।
చతుర్వింశత్ శతంభాగంపూజాంశోచ్చంతు భాజతే॥ 38

ఏకాంశంచాంగులం ఖ్యాతం మూలం లింగాంగులం విదుః।
మానాంగులంతు వాప్రోక్తం నవప్రాసాదమానకే॥ 39

కర్తుర్దక్షిణ హస్తేతు మధ్యమాంగుల మధ్యమే।
పర్వదీర్ఘంతు తారంవా మానాంగులం ద్విధాస్మృతమ్॥ 40

సప్తాంగులం సమారభ్య ద్విద్వ్యంగుల వివర్ధనాత్।
త్రయోవింశాధికం యావచ్ఛతాంతం త్రిభిరంగులైః॥ 41

బింబమానంతు కర్తవ్యమాదౌ ద్వాభ్యాం పరార్ధకమ్।
గృహీత్వాత్మార్ధ బింబానాం మానంమాత్రాంగులేనతు॥ 42

కర్తవ్యమన్యధా చేత్తు కర్తవ్యే కర్తృనాశనమ్।
అంగులే నిర్మితంబింబం సర్వజాత్యర్హకం పరమ్॥ 43

అంగులాంగుల వృద్ధ్యాహి లయాదిషట్ శుభేక్షణమ్।
త్ర్యంగుల ప్రమాణేషు జాత్యాంశం నరోపయేత్॥ 44

అంగులాదన్య ద్యన్మానం తద్వేదాశీతిధాభవేత్।
ఏకాంశం రోపయేత్తస్మాత్ జాత్యంశం తద్ ద్విజార్హకమ్॥ 45

ద్విభాగాధిక షష్ట్యంశం భాగైకాంశ సమన్వితమ్।
నృపజాత్యం శకం జ్ఞేయం నృపాణాం వృద్ధికారకమ్॥ 46

చతుర్వింశతి భాగంతు కృత్వాభాగ సమన్వితమ్।
వైశ్యజాత్యర్హకం ఖ్యాతం వైశ్యానామభి వృద్ధిదమ్॥ 47

షోడశాంశం సమారోప్య శూద్రవృద్ధి కరాంశకమ్।
ఏవంజాత్యంశ సంయుక్త మంశమష్ట గుణీకృతమ్॥ 48

సప్తవింశతి సంఖ్యాతు హృతంశేషం దినం భవేత్।
తత్దినం జాతి బుక్కం స్యాత్తద్దినం సుఖసంపదే॥ 49

సుశోభనంతు యుక్తంచేత్ కర్తుర్వాస్తు నృపాదినామ్।
త్రింశచ్ఛతాంత భాగాంతం బింబోచ్ఛంతు విభాజితే॥ 50

తదంశం యోజయే ద్యావచ్ఛుభాధిక ఫలంభవేత్।
తన్మానం కౌతుకోచ్ఛంతు పాదాద్యుష్ణ్యష సీమకమ్॥ 51

ఆయా ద్యంశ మిదం ఖ్యాతం అంశైరాయాది కల్పయేత్॥ 52

అష్టాభిర్వర్ధయే దంశం భానుభిస్తు హరేత్ ద్విజ।
శేషమాయ మితిఖ్యాత మంశమష్ట గుణీకృతమ్॥ 53

సప్తవింశతి హృచ్ఛేష మశ్విన్యాదితు సంభవేత్।
నవభిర్గుణితే త్వంశేరాసి (నాడిభిస్తు) భిస్తుహృతే తతః॥ 54

శేషం వ్యయమితిఖ్యాతం తదంశ మనలేనతు।
వర్ధితం వ్యసుభిర్నిఘ్నం శేషం ధ్వజాదికం భవేత్॥ 55

నవభిర్గుణితే సప్తహృతే రవ్యాది వాసరమ్।
సంభవంతీర్థ యేద్వేద సంఖ్యయా నవభిర్హరేత్॥ 56

శేషమంశ మిత్యుక్త మేతదాయాది షడ్భవేత్।
ఆ యాధికం వ్యయం క్షీణం లాభదం చైవశోభనమ్॥ 57

ధ్వజోధూమశ్చ సింహశ్చ శ్వాఖో బ్భుక్ష భోగజః।
కాకశ్చ యోనయశ్చాష్ట హరిధ్వజ వృషాగజః॥ 58

ధ్వజాది యోనయః శుభాః ఇతరా విపరీతకాః।
విపదం ప్రత్యరించైవ వధం వైనాశకం తధా॥ 59

షష్టాష్టమం శేషరిపూష యూవదావ్।। (నక్షత్రం శుభదాయకవ్)
కర్తుశ్చ జన్మ నక్షత్రం నృపవాస్తు దినంతధా॥ 60

గణయేద్ బింబ బుక్షాంతం శుభమానంతు పరిగహేత్।
వారం సూర్యాదిశుభదం భౌమవారంచ వర్జయేత్॥ 61

సూర్యవాంరంచ సౌరస్య మధ్యం శేషం శుభావహవ్।
భానువారాది సంయుక్తం విశాఖాది చతుష్టయవ్॥ 62

వియోగం మరణం నాశమమృతంచ యథాక్రమవ్।
తస్కరోభుక్తి శక్తిశ్చ ధాన్యం రాజా షండకః।। 63

అభయం ధనమృణంచైవ నవాంశక సుదాహృతవ్।
తేషుషండం తస్కరంచ బుణం చైవతువర్జయేత్॥ 64

గణితవ్యః సురమానుషం యోగమాత్రం వివర్ధయేత్।
ఏవం పరీక్ష్య శోభార్థ్యం ఆయాంశంతు సుశోభయేత్॥ 65

చాతుర్వర్ణ్యభి వృధ్యర్ధం జాత్యంశకం ప్రయోజయేత్।
తస్మాతు దాయభాగోచ్చం ప్రశస్తయైవ కాశ్యపవ్।। 66

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే ప్రతిమాలక్షణం కధనం నామ్రతి పంచాశత్తమః పటలః

అథ తాలభేదకథనమ్

ఉత్తమ దశతాలాది లక్షణం వక్ష్యతేఽధునా।
మృణ్మయం చేత్తు బింబంవై శూలస్థాపన మాచరేత్॥ 1

శైలజం ప్రతిమాం చేత్తు శిలాగ్రహణ పూర్వకమ్।
లోహజం సకలంచేత్తు మధూచ్ఛిష్టేన నిర్మితమ్॥ 2

స్థండిలం శాలిభిః కుర్యాత్ ఆలయాగ్రేతు మండపే।
కుశేశయంతు సంకల్ప్యదర్భైః పుష్పైః పరిస్తరేత్॥ 3

తదూర్ధ్వ ఫలకాన్యస్య దారుజం ప్రాగుదాహృతమ్।
ఆచార్యః శిల్పికర్తాచ శుభమానం పరిగహేత్॥ 4

తన్మానస్యో చితాంగానిసు (సికేతే) స్నిగ్ధేనైవ కారయేత్।
ప్రాక్‌శిరశ్చోర్ధ్వ వక్త్రంచ ఫలకాయాంనిధాపయేత్॥ 5

గంధపుష్పైశ్చ ధూపైశ్చ దీపైరర్ధైశ్చ పూజయేత్।
తస్యదక్షిణ పార్శ్వేతు శివాగ్నించ ప్రకల్పయేత్॥ 6

సమిధాజ్య చరుద్రవ్యం హుత్వాచాష్ట శతాహుతీః।
హోమాంతేఽ ప్యాహుతిం హుత్వా పూర్ణాహుతి సమాచరేత్॥ 7

ధ్యాత్వా బింబాకృతిం త్వగ్ని మధ్యేమూలముదాహరన్।
ఆత్మానం భావయేదగ్నిం హృన్మంత్రేతు సముచ్చరన్॥ 8

ఆగ్నేహి పుమాన్ సంధానం కారయేత్తు యథావిధి।
శిరః సంధాన మీశేన మకుటం కవచేనతు॥ 9

అస్త్రేణహస్త సంధానం పాదౌ సద్యేన సంధయేత్।
ఆదౌ పశ్చాత్తు సర్వాంగాన్ క్రమాత్ సంపూర్ణ మాచరేత్॥ 10

ఉపాంగస్తు తతఃకల్ప్య ప్రత్యంగాస్తు తతఃకురు।
అష్ట త్రింశత్కలాన్యాసం తత్తదంగేషు విన్యసేత్॥ 11

వస్త్ర మాభరణం యజ్ఞసూత్రం చోపాంగమిష్యతే।
అస్త్రం ప్రతికృతే శ్చిహ్నం ప్రత్యంగ మితివిద్యతే॥ 12

ధర్మాతాలాత్ త్రితాలాంతం శ్రేష్ఠాంతరాధమం త్రయమ్।
ఉత్తమం దశతాలాఖ్యం చతుర్వింశచ్చ తాంగులమ్॥ 13

మధ్యమం దశతాలాంతు భానుపంక్త్యంగులంభవేత్।
కలాధిక శతాంగుల్య మధమం దశతాలకమ్॥ 14

సద్వాదశ శతం భాగం నవతాలోత్తమం భవేత్।
అష్టోత్తర శతాంశంతు మధ్యమం నవతాలకమ్॥ 15

అధమ నవతాలంతు వేదాధిక శతంభవేత్।
తాలం ప్రత్యేకమేవంతు క్రమాత్ వేదాంగులం హరమ్॥ 16

ఉత్తమం దశతాలేన బ్రహ్మవిష్ణు మహేశ్వరాః।
మధ్యమంద శతాలేన ఉమాసరస్వతీ తధా॥ 17

ఉషా భూమిశ్చ దుర్గాచ లక్ష్మీశ్చ మాతరస్తధా।
జ్యేష్ఠాచైవ ప్రకర్తవ్యా స్వస్వాంగైస్తు సమన్వితాః॥ 18

చంద్రాది త్యాశ్వినీ చైవ బుషింశ్చైవ గ్రహాంస్తధా।
ఆర్యంచ షణ్ముఖంచైవ చండేశం క్షేత్రపాలకమ్॥ 19

అధమం దశతాలేన కారయేద్ ద్విజసత్తమ।
వసువర్గాష్ట మూర్తింశ్చ విద్యేశాన్ లోకపాలకాన్॥ 20

అన్యాంశ్చ దేవతాశ్చైవ నవతాలోత్తమేనతు।
యక్షాప్సరో గణాశ్చైవ అస్త్రమూర్తి మరుద్గణాన్॥ 21

మధ్యమం నవతాలేన విద్యాధర గణాంస్తధా।
అసురాన్ సిద్ధగంధర్వాన్ పితరశ్చతధైవచ॥ 22

అధమం నవతాలేన కారయేత్తు విచక్షణః।
అష్టతాలేన (మనుష్యాస్తు) సాధ్యాస్తు పిశాచాన్ సప్తమేనతు॥ 23

రసతాలేన కుబ్జాంస్తు కారయేదే శి కోత్తమః।
పంచతాలోక్త మానేన విఘ్నేశం కారయేత్ బుధః॥ 24

తన్మధ్య మాధమేనైవ సర్వభూత గణాన్‌కురు।
బాలాంస్తు వేదతాలేన త్రితాలేనైవ కారయేత్॥ 25

ద్వితాలం కిన్నరాంశ్చైవ ఏకతాలేతు కూర్మకమ్।
ఏవంతాల క్రమం ప్రోక్తం బేరానా మనుకూలకమ్॥ 26

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే తాలభేద కథనం నామ చతుఃపంచాశత్తమః పటలః॥

కాశ్యపశిల్పేత్రి పంచాశత్తమః పటలః

ప్రతిమాలక్షణము

1. ప్రతిమా లక్షణమును చెప్పచున్నాను వినుము. ప్రతిమ అచలము చలము, చలాచలము అని మూడువిధములు.

2. మట్టితోను, సున్నముతోను చేయబడిన ప్రతిమను అచల ప్రతిమ అందురు. రాళ్లతోను, కొయ్యతోను, ధాతువులతోను, రత్నములతోను చేయబడిన ప్రతిమలను,

3. చలాచల ప్రతిమలందురు. లోహముతో చేయబడిన దానిని చల ప్రతిమ అందురు. ప్రతిమలు అర్ధచిత్రములని, పూర్ణచిత్రములని, చిత్రాభాసములని మూడు విధములుగా నిర్ణయింపబడినవి.

4. శరీరములో సగభాగము మాత్రమే కన్పించునట్లుచేయు చిత్రమునకు అర్ధ చిత్రమనియు, సర్వావయవములు కన్పించునట్లు చిత్రించు చిత్రమును పూర్ణచిత్రమనియు చెప్పదురు.

5. నిమ్నోన్నతమైన పటమునందు (గుడ్డమీద) గోడమీద వేయబడు చిత్ర మును చిత్రాభాసమందురు. అర్ధచిత్రమును సున్నముతోను, ఇతర చిత్ర ముల నిష్పన్నమువచ్చిన పదార్ధములతోను చేయవచ్చును.

6. ఆభాసచిత్రమనగా దానిని ధాతువులతో రంగులతో శిల్పి చిత్రముల కల్పనా నైపుణ్యముతో చేయవలయును. చిత్రము, అర్ధచిత్రము, చిత్రా భాసము అనునవి క్రమముగా శ్రేష్ఠ, మధ్యమ, అధమ ఫలములనిచ్చును.

7. ఇటుకలతో చేసిన ప్రతిమ శ్రేష్ఠమైనది. తదుపరి సున్నముతో చేసిన ఆభాసకము శ్రేష్ఠము. దానికన్న అర్ధచిత్రము శ్రేష్ఠము. దానికన్న మృణ్మయము శ్రేష్ఠము.

8. మట్టితో చేయబడిన ప్రతిమకంటె, కొయ్యతో చేయబడినది శ్రేష్ఠము కొయ్య ప్రతిమ కంటె రాతి ప్రతిమ శ్రేష్ఠము. రాతి ప్రతిమకన్న లోహ ప్రతిమ శ్రేష్ఠము. ఒకదానికంటె మరియొకటి ఎక్కువ కాలము శిథిలము కాక యుండును. తయారు చేయించువారికి లేక చేయువారికి శుభఫలము కూడ నిర్మాణ ప్రతిమ ననుసరించియే లభించును.

9. ప్రతిమలలో బంగారముతో చేయబడిన ప్రతిమ ఉత్తమమనియు, వెండితో చేయబడినది మధ్యమమనియు, రాగితో చేయబడినది అధమమనియు చెప్ప బడినది. వాని నిర్మాణమువలన కలుగు ఫలితముకూడ, ఉత్తమ, మధ్యమా, ధమముగనే యుండును.

10. ప్రతిమయొక్క పరిమాణములోగాని, వాని నిర్మాణమునకై యుపయోగించు సువర్ణాది లోహములలోగాని శ్రేష్ఠ, మధ్యమాధమత్వము లుండవచ్చును. కాని అన్ని ద్రవ్యరూపములోను దైవశక్తి సమముగనే యుండును.

11. అన్ని దేవతా ప్రతిమలయందు దైవశక్తి ఒక్కటే అయినపుడు, ఫలములో భేదమెందులకు? చవిటినేలయందు, పదునైన భూమియందు, మిక్కిలి మెత్తని నేలయందున్న,

12. వేరువేరు జాతుల వృక్షములను పాతినపుడు నేలయొక్క స్థితినిబట్టి చెట్లు పెరుగుటయో నశించుటయో జరుగును. ఫలితముకూడ నేలనుబట్టియే వచ్చును.

13. నాటిన చెట్లన్నియు, ఒకేవిధమైనవైనను, భూసారమునుబట్టి ఫలితము భిన్నమగుచున్నది. అట్లే మోక్షఫల విషయమున సమమైనను, ఊషర క్షేత్రములవంటి దుష్టుల సంపర్కముగల ప్రదేశములలో దేవాలయములు అందు సువర్ణాది విగ్రహములుంచిన నిర్మాతకు లభించు ఫలముకూడ భిన్నముగానుండునని భావము.

14. అందువలన ప్రతిమల నిర్మాణ విషయమున శక్తిననుసరించి చేయుము. ఏ మానవుడు భార్యాపుత్ర మిత్ర సమేతుడై ప్రతిమాది నిర్మాణము చేయునో,

15. ఆతడు లౌకిక సుఖభోగములననుభవించి, అంత్యమున సాలోక్యఫలమునందును.

16. ఏ మనుజుడు మనోవాక్కాయ కర్మలచే భగవంతుని నమ్మి విగ్రహనిర్మాణము చేయించునో, ఆతడు తన పూర్వజన్మ సుకృతముననుసరించి గొప్ప పుణ్య ఫలమునే యనుభవించును.

17. అందువలన కర్త సర్వము పరమేశ్వరార్పణము అని భావించి ప్రతిమా నిర్మాణమునకు పూనవలయును. శివునియొక్క రూపముల నీక్రింది క్రమ ములో నిర్మింపవలయును. 1. సుఖాసనమూర్తి 2. ఉమాస్కందమూర్తి,

18. 3. చంద్రశేఖరమూర్తి, 4. వృషవాహనమూర్తి, 5. నృత్తమూర్తి, 6. గంగాధరమూర్తి.

19. 7. త్రిపురాంతకమూర్తి, 8. కల్యాణసుందరమూర్తి, 9. అర్ధనారీశ్వర మూర్తి, 10. గజాసురాంతకమూర్తి.

20. 11. పాశుపతాస్త్ర ప్రదానమూర్తి, 12. కంకాళమూర్తి, 13. హరిహర మూర్తి, 14. భిక్షాటనమూర్తి,

21. 15 చండేశానుగ్రహమూర్తి, 16. దక్షిణామూర్తి, 17 కాలాంతకమూర్తి.

22. 18 లింగోద్భవమూర్తి, అని శివమూర్తులను 18 పేర్లతో పేర్కొనిరి. ఈ పై శివమూర్తులకు ఇకముందు కొలతలను చెప్పచున్నాను.

23. శివలింగము లన్నిటికిని శిరోభాగములను వదలి పాడవుయొక్క కొలతలను తీసికొనవలయును. ప్రతిమలకు శిరస్సుతోకూడ కలిపి కొలతలను తీసికొన వలయును.

24. లావుగలచోట కొలిచి, దానినే కొలతకు తీసుకొనవలయును. శివలింగము 32 అంగుళములున్నచో, దానిని 3 భాగములుచేసి ఒకభాగమును వదలి మిగిలిన రెండుభాగములనే లెక్కగా తీసికొనవలెను. దీనినిపూజాంశమందురు.

25. పైన జెప్పిన 32 అంగుళములలో 27గాని, 25గాని, 23గాని, 21గాని పూజాంశమునుగా చేయవచ్చును.

26. పూజాంశమును మరియొక విధముగాగూడ చేయవచ్చును. 19–16–13–11–9–7–5 భాగములతోకూడ చేయవచ్చును.

27. అట్లుగాకున్నను, రుద్రభాగాంతమువరకు 9 భాగములు చేసి, ఒక భాగము మొదలుకొని, ఒక్కొక్క భాగమును పెంచుకొనుచు,

28. ఎంతవరకు 27 భాగములు వచ్చునో, అంతవరకు 27 పూజా భాగమునకు బింబమును ఎత్తుచేయవచ్చును. ఈ విధముగాపూజాంశము 38 భేదములు కలిగియున్నది.

29. అట్లే లింగముయొక్క వెడల్పుననుసరించి, లింగముయొక్క చుట్టుకొలత కల్పింపవలయును. ఈ శివలింగము ననుసరించి, విగ్రహముయొక్క ఎత్తు 125 భాగములు చేయవచ్చును.

30. గర్భగేహమును తొమ్మిది భాగములుచేసి, ఆ కొలతలనే అనుసరించి విగ్రహమునుగూడ తొమ్మిది రకములుగ చేయవచ్చును. లేక గర్భగృహమును, 9–3–27 భాగములు చేసిన

31. ఒక్కొక్క భాగము కొలతతో, విగ్రహమును చేయవలయును. ఈ కొలతలకు 5 అంశములు ఎక్కువగాపెట్టి తయారుచేసిన విగ్రహము ఉత్తమమైనది. 4 అంశములు ఎక్కువపెట్టి చేసినది మధ్యమము.

32. 3 అంశములు ఎక్కువపెట్టి చేసిన విగ్రహము అధమమైనది. ఈ మూడు కొలతలతో ద్వారమానమునందనుసరించి విగ్రహములు చేయవలయును. అధమమైనకొలది ఉత్తమమైన కొలతల అంతరమును 8 భాగములు చేసికొనగా,

33. మొత్తము ఎత్తు కొలతలు 9 రకములగును. లేక ద్వారముయొక్క ఎత్తును 27 భాగములుచేసి

34. ఒక్కొక్కభాగము తగ్గించుకొన్న విగ్రహముయొక్క ఎత్తు 27 రకములుగ వచ్చును. ఈ విధముగా ద్వారమానము ననుసరించి 36 రకములయిన విగ్రహముల ఎత్తులు చేయవచ్చును.

35. అట్లే అధిష్టానముయొక్క కొలతల ననుసరించియు, స్తంభముయొక్క కొలతలననుసరించియు, విగ్రహములు చేయవచ్చును. అట్లే దేవాలయము యొక్క బయటికొలత ననుసరించికాని, లోపలికొలత ననుసరించికాని విగ్రహములను చేయవచ్చును.

36. ఒకటిమొదలు తొమ్మిదివరకు హస్తమానముతోగాని, ఒకటిమొదలు తొమ్మిది వరకు తాళమానముతోగాని కొలతలను తీసికొనవచ్చును.

38. యజమానియొక్క ఎత్తును ఒక్కొక్కభాగము తగ్గించుకొనుచు కావలసిన కొలతవచ్చువరకు చూచి, ఆకొలతననుసరించి విగ్రహమును చేసికొనవచ్చును.

శివలింగముయొక్క పూజాంశమును 124 భాగములు చేసికొనగా

39. అందులో ఒక్కొక్కభాగమును అంగుళము అందురు. ఆ అంగుళమును లింగాంగుళమందురు. దీనినే మానాంగుళమనియునందురు. ఈ కొలతలన్నియు క్రొత్తగా దేవాలయములు నిర్మించునపుడుపయోగింపదగినవి.

40. కర్తయొక్క కుడిచేతి మధ్యవేలిమధ్యభాగమును మానాంగుళమందురు. ఇట్లు మానాంగుళము రెండురకములు.

41. ఏడుఅంగుళముల మొదలుకొని, రెండేసి అంగుళములు పెంచుకొనుచు, 23 అంగుళముల వరకును, తదుపరి మూడేసి అంగుళములు పెంచుకొనుచు, నూరంగుళముల వరకును,

42. విగ్రహముయొక్క ఎత్తును చేయవలయును. ముందు చెప్పబడినరెండు కొలతల ననుసరించి పరార్ధపూజకుపయోగించు విగ్రహములను చేయవలయును. ఆత్మార్ధపూజకు (ఇండ్లలో ఉపయోగించుపూజకు) ఉపయోగించు విగ్రహములను, మానాంగుళములతోనే కొలవవలయును.

43. ఇట్లుగాక వేరొకవిధముగా చేసినచో, కర్తకు వినాశము కలుగును. అంగుళమానముతో నిర్మించిన విగ్రహములు అన్నిజాతుల కుపయోగించును.

44. విగ్రహమునకు అంగుళముల కొలతలను సవరించుట (పెంచుట, తగ్గించుట) ద్వారా 6 విధములయిన ఆయాది కొలతలువచ్చును. మూడు అంగుళములకు తక్కువయిన దానికి జాతిగాని, అంశముగాని లెక్కింప వలసిన అవసరములేదు.

45. అంగుళములకంటె భిన్నమైన కొలతలతో విగ్రహమును కొలచిన అది 84 రకములగును. దానికి ఒకభాగము కలిపిన అది ద్విజులకు శుభముల నిచ్చును.

46. 62 భాగములకు ఒకభాగమును కలిపి విగ్రహమును తయారుచేయించిన అది క్షత్రియులకు వృద్ధినిచ్చును.

47. 24 భాగములుచేసి దానికి ఒకభాగమును కలిపి నిర్మాణముచేసిన వైశ్య జాతికి అభివృద్ధినిచ్చును.

48. 16 భాగములనుండి ఒక్కొక్కభాగము పెంచుకొనుచు విగ్రహనిర్మాణము చేసిన నది శూద్రజాతికి నభివృద్ధి కలిగించును.

49, విగ్రహముయొక్క మొత్తము కొలతను 27చే భాగింపగా వచ్చినశేషము నక్షత్రమగును. ఆ నక్షత్రము, విగ్రహము చేయించు యజమాని నక్షత్రము, ఒకేజాతికి చెందియున్నచో అది యజమానికి సుఖసంపదల నిచ్చును.

50. విగ్రహముయొక్క ఎత్తు 130 భాగముల వరకుఉన్నచో అదియుజమాని నక్షత్రమునకు అనుకూలమైన తిథి, వార, నక్షత్రాయ వ్యయాదులున్నచో నిర్మాణముచేయించిన దాతకు సమస్తశుభములు కలుగును.

51. ఆవిగ్రహమునకు శుభఫలముల నిచ్చుకొలతలు కలుగువరకు అంశములను సవరించుకొని కొలతలను ఏర్పాటుచేసికొనవలయును. ఆకొలతలు అనునవి పాదములనుండి ఉష్ణీషము చివరవరకు ఉండునట్లు చూచుకొనవలెను.

52. ఈఅంశములననుసరించి ఆయాది గణితము చేయవలయును. విగ్రహముయొక్కకొలతను ఎనిమిదిచే గుణించి, పంచడెండుతో భాగింపవలెను.

53. మిగిలిన శేషమును అంశము అందురు. అట్లే విగ్రహముయొక్క కొలతలు ఎనిమిదిచే గుణించి, 27చే భాగించిన మిగిలినది అశ్వన్యాది నక్షత్రమనబడును.

54. విగ్రహము కొలతను 9చే గుణించి, 10చే భాగించిన, వచ్చుశేషము వ్యయమనబడును. విగ్రహము కొలతను మూడుచే గుణించి

55. ఎనిమిదిచేభాగించిన వచ్చు శేషము ధ్వజము మొదలైన యోగములుగా గుర్తింపవలయును. విగ్రహము కొలతను 9చే గుణించి, ఏడుతోభాగించిన వచ్చిన శేషము ఆదివారము మొదలగు వారములగును.

56. విగ్రహము కొలతను నాలుగుచే గుణించి, 9చే భాగించిన వచ్చుశేషము అంశమను భాగమగును. ఇట్లు ఆరురకములయిన ఆయాది లక్షణములు చెప్పబడినవి.

57. ఆదాయ మధికముగను, వ్యయము తక్కువగను నున్న గణితమునేయొన్ను కొన్న లాభము శుభము కల్గును. 1ధ్వజము 2, ధూమము 3,సింహము, 4, శ్వానము, 5, ఖరము, 6, వృషభము 7, గజము

58. 8 కాకము—అనునవి అష్టయోనులు. వీనిలో సింహము,ధ్వజము,వృషభము గజము అనునవి శుభకరయోనులు. మిగిలినవి అశుభకరములు.

59. విపత్తు, ప్రతి, వధ వైనాశకము, షష్ఠాష్టమము, అనువానిని వదలి శుభకరములైన నక్షత్రములనే తీసికొనవలయును.

60. కర్తయొక్క జన్మనక్షత్రమునుండి, రాజుయొక్క (యజమాని యొక్క) నక్షత్రమువరకును, అట్లే వాస్తువుయొక్కయు (దేవాలయముయొక్కయు) లేక విగ్రహముయొక్కయు నక్షత్రము వరకును, గ్రహించిన, శుభకరమైన కొలతనే యెన్నుకొనవలయును.

61. ఆదివారము మొదలు ఏడువారములలో మంగళవారమును వర్జింపవలయును. ఆదివారము మధ్యమము. మిగినిలినవి శుభకరములు.

62. ఇట్లు ఆదివారము మొదలగు వానితో విశాఖాది నక్షత్రములు. నాలుగు వర్జింపవలయును. వియోగము,, మరణము నాశము, లమృతము అను ఫలములు పై నాలుగు నక్షత్రముల వలన క్రమముగా కలుగును.

63. 1, తస్కరము 2, భుక్తి 3. శక్తి 4. ధ్యానము 5. రాజు 6. షండకము 7. అభయము 8, ధనము, 9, ఋణము అని అంశములు తొమ్మిది విధములు.

64. వీనిలో షండము, తస్కరము, ఋణము అనువానిని వర్జింపవలయును. మిగిలిన శుభాంశములను గ్రహింపవలయును.

65. ఇట్లు బహువిధములుగా నుత్తమమైనవానిని పరీక్షించి తగినలెక్కలను తీసికొనవలయును.

66. నాలుగు వర్ణముల వారికిని, తగిన జాత్యంశకమును ప్రశస్తమైన గుణ ములు కలదానిని గ్రహించి ప్రయోగింపవలయును.

ఇట్లు కాశ్యప శిల్పశాస్త్రమునందు ప్రతిమా లక్షణమను 53వ పట లము సంపూర్ణము.

54వ పటలము తాళభేదకథనము

1. ఉత్తమదశతాలము మొదలగు వానియొక్క లక్షణములు చెప్పబడుచున్నవి. విగ్రహమును మట్టితో చేయదలచినచో శూలస్థాపనచేయవలెను.

2. విగ్రహమును రాతితోచేయదలచినచో ముందు శిలాగ్రహణము చేయవలెను. విగ్రహమును లోహముతో నిర్మింపదలచినచో ముందు సుధూచ్ఛిష్టముతో (మైనముతో) నిర్మాణము చేయవలెను.

3. దేవాలయమునకు ముందు మండపములో మధ్యలో బియ్యమునుపరచి, స్థండిలము ఏర్పాటు చేయవలెను. దానిమీద దర్భలు, పరచి, పుష్పములు చల్లవలెను.

4. వానిమీద కొయ్యతో ఏర్పాటు చేయబడిన పీటను పెట్టవలెను. దానిమీద ఆచార్యుడు, శిల్పి, కర్త, విగ్రహముయొక్క శుభకరమైన కొలతను పెట్టవలెను.

5. ఆకొల్తలకు తగిన శరీరభాగములను పచ్చిమట్టితో తయారుచేసి, పీటపై పరుండబెట్టవలెను. ఆవిగ్రహము యొక్క తల తూర్పునకు, ముఖము పైకి తిరిగి యుండవలెను.

6. ఈపీఠమునకు కుడివైపున శివాగ్నిని రగిల్చి, నూటఎనిమిదిసార్లు సమిధలు, నెయ్యి, అన్నములతో ఆహుతులనివ్వవలెను.

7. అట్లు హోమముచేసి, చివరకు పూర్ణాహుతి చేయవలెను. మూలమంత్రముతో, అగ్నిమధ్యలో మూర్తిహోమముచేయవలెను.

8. "అంగాన్యంగాని"—అనుమంత్రముతో హోమముచేసి, సూత్రసంధానము చేయవలెను.

9. ఈశమంత్రముతో శిరస్సును, మకుటమంత్రముతో కవచమును. అస్త్రమంత్రముతో హస్తములను, సద్యోజాత మంత్రములతో పాదములను సంధానము చేయవలెను.

10. ముందు వెనక ముఖ్యాంగములనుచేసి, తరువాత చిన్న చిన్న అంగములను సంధానము చేయవలెను.

11. ముప్పదిఎనిమిది కళాన్యాసములు చెప్పి, ఆయా అవయవములపై సంధానము చేయవలెను. వస్త్రము, ఆభరణము, యజ్ఞసూత్రములను ఉపాంగములందురు.

12. అస్త్రము ప్రతికృతి చిహ్నము కనుక దానిని ప్రత్యంగము అందురు. పదియవ తాళమునుండి మూడవ తాళమువరకునున్న కొల్తలలో శ్రేష్ఠ, మధ్యమ, అధమములని మూడు రకములున్నవి.

13. ఉత్తమ దశతాళమునకు నూటయిరువదినాలుగు అంశములు. మధ్యమ దశతాళమునకు నూటయిరువది అంగుళములు.

14. అధమదశతాళమునకు నూటపదహారు అంగుళములు ఉత్తమ నవతాళమునకు నూటపన్నెండు అంగుళములు.

15. మధ్యమ నవతాళమునకు నూటఎనిమిది అంగుళములు. అధమనవ తాళమునకు నూటనాలుగు అంగుళములు.

16. ఇట్లే ప్రతితాళమునకు నాలుగేసి అంగుళములు తగ్గించుకొనుచువచ్చిన వాని కొలతలు తెలియును. ఉత్తమదశతాళములో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల విగ్రహములను చేయవలెను.

17. మధ్యమదశతాళములో ఉమ, సరస్వతి, ఉషా, భూమి, దుర్గ, లక్ష్మి, సప్తమాతృకలు.

18. జ్యేష్ఠ, అను స్త్రీదేవతలను చేయవలెను.
చంద్రుడు, సూర్యుడు, ఋషులు, యితరగ్రహములు.

19. ఆర్యులు, సుబ్రహ్మణ్యుడు, చండేశ్వరుడు, క్షేత్రపాలకుడు, అనుదేవతలను, కనిష్ఠదశతాళములో చేయవలెను.

20. వసువులు—అష్టమూర్తులు — విద్యేశ్వరులు — లోకపాలకులను, యితర దేవతలను, ఉత్తమతాళములో చేయవలెను.

21. యక్షులు, అప్సరసలు, అస్త్రమూర్తులు, మరుత్తులను, విద్యాధరులను, మధ్యమనవతాళములో చేయవలెను.

22. రాక్షసులు, సిద్ధులు, గంధర్వులు, పితరులు, అనువారిని కనిష్ఠనవతాళములో చేయవలెను.

23. అష్టతాళములో మనుష్యులను, సప్తతాళములో పిశాచములను, షట్‌తాళములో కుబ్జులను చేయవలెను.

24. పంచతాళములో విఘ్నేశుని, ఉత్తమ, మధ్యమ, అధమ కొల్తలతో సర్వ భూతగణములను చేయవలెను.

25. నాల్గవతాళములో బాలకులను, మూడవతాళములో కిన్నరులను, రెండవ తాళములో కింపురుషులను, మొదటితాళములో కూర్మమునుచేయవలెను.

ఇట్లు వివిధ విగ్రహములకు తగిన తాళమానము చెప్పబడినది.

ఇది కాశ్యపశిల్పశాస్త్రములో తాళభేదమును వివరించు ప్రయోబదినాలుగవ పటలము ముగిసినది.

ఉత్తమ దశతాళమ్

పంచపంచాత్తమః పటలః

ఉత్తమం దశతాలంతు శృణువక్ష్యే ద్విజోత్తమ।
సవేద వింశదంశంచ శతం బింబోదయంకురు॥ 1

తేష్వేవ తాలమాత్రంస్యాత్ తన్మాత్రం వసుభాజితే।
ఉష్ణీ షాత్ పాదపర్యంతం అంగమానం ప్రమీయతే॥ 2

ప్రతియవాధిక చంద్రాంశ ముష్ణీ షోచ్చముదాహృతవ్।
తస్మాదా పూర్వ కేశాంత మంగభాగ ముదాహృతవ్॥ 3

కేశాంతాదక్షి సూత్రాంతం యుగాశం ప్రతియవాధికవ్।
అక్షిసూత్రాత్ పుటాంతంచ పుటాత్‌హన్వంత మానకవ్॥ 4

ప్రత్యేకం ప్రతియవాధిక్యం యుగాంశో దయమిష్యతే।
హన్వాది గలమానంతు చతుర్య వముదాహృతవ్॥ 5

యవైకోన యుగాంశంతు కంఠోచ్చమితి కథ్యతే।
కంఠమూలాద్ధను సూత్రం హిక్కాసూత్రముదా హృతవ్॥ 6

హిక్కా దాహృద యాన్తంచ హృదయాన్నాభి సీమకవ్।
నాభేస్తు మేఢ్రమూలంతు సమంగుణ యవాధికవ్॥ 7

మేఢ్రమూలాత్ సూత్రమధ్యం అర్ధసూత్రం తదుచ్యతే।
అర్ధసూత్రా దధశ్చోరు దీర్ఘంనక్షత్రమానకవ్॥ 8

తస్మాద్వేదాంగుళం జానూజంఘోరు సదృశాయతవ్।
యుగంపాద తలోత్సేధం ఏవ ముత్సేధ ముచ్యతే॥ 9

అంగుష్టాగ్రాత్తు పార్ష్ణ్యంతం తలదీర్ఘం సప్తదశాంగుళవ్।
హిక్కాసూత్రా దధో బాహుదీర్ఘం బుక్కాంగుళం భవేత్॥ 10

కూర్పోచ్చం ద్విభాగం స్యాదేకవింశత్ ప్రకోష్ఠకవ్।
సార్ధత్రయోదశాంగుల్యం మధ్యమాంగులి సీమకవ్॥ 11

అగ్రతోముఖ విస్తారం సార్ధభాన్వంగుళం భవేత్।
ముఖేకర్ణాంత విస్తృతం త్రయోదశాంగుళాయతవ్॥ 12

గ్రీవాగ్రం సార్ధనందాంశం గ్రీవామూలం దశాంగుళవ్।
హృదయాద్ బాహుసీమాన్తం చత్వారింశచ్చతార్ధకవ్॥ 13

సార్ధద్వ్యంశ దంగుల్యం కక్ష్యయోరం తరస్తనమ్।
నవాంశం చతుర్యవోపేతం బాహుమూల విశాలకమ్॥ 14

ఏకవింశతి బాహుఃస్యాత్ స్తనదేశస్యవిస్తరమ్।
హృదయావధి విస్తారమేకోన వింశదంగుళమ్॥ 15

కలాంశం చతుర్యవోపేతం మధ్యవ్యాస ముదాహృతమ్।
ఏకోనవింశ దంశంతు శ్రోణిహారముదాహృతమ్॥ 16

కటేరగ్రవిశాలంతు ద్వినవాంగులముచ్యతే।
తదధః కటిపార్శ్వంతం విస్తారస్సార్ధవింశతిః॥ 17

పాదోన మనుభాగంతు, ఊరుమూల విశాలకమ్।
సపాద ద్వాదశాంతంతు ఊరుమధ్య విశాలకమ్॥ 18

పాదోన ధర్మభాగంతు జానువిస్తారముచ్యతే।
సపాద వసుభాగంతు జంఘామూల విశాలకమ్॥ 19

పాదోన పంచభాగంతు నళకావిస్తృతం భవేత్।
తృతీయవాధిక పంచాంశం గుల్ఫాక్ష వ్యాసముచ్యతే॥ 20

అక్షాదాతల తుంగంతు తస్యవిస్తారముచ్యతే।
పార్ష్ణితారంచ తత్తుల్యం పార్ష్ణ్యరుచ్చం తధైవహి॥ 21

తలమధ్యం షడంశంస్యాత్ యవద్వయ సమాయుతమ్।
తలాగ్రవిస్తృతం సప్తభాగ మిత్యభిధీయతే॥ 22

తృతీయోపేత వేదాంశం పాదంగుష్ఠాయతం భవేత్।
తృతీయోపేత వేదాంశం తర్జన్యాయామముచ్యతే॥ 23

పాదోనవేదభాగంతు మధ్యాంగుల్యాయతం భవేత్।
యవోపేతాగ్ని భాగం త్వనామికాయామ మిష్యతే॥ 24

సార్ధపక్షాంశ మానంతు కనిష్ఠాంగుళి దీర్ఘకమ్।
కనిష్ఠాద్యంగుళీతారం సప్తాష్టార్ధాష్టనందకమ్
యవమానం స్వతారార్ధం నఖం పూర్వోక్తవద్విదుః॥ 25

తత్తదంగుళి విస్తారం వేదాంశం విభజేద్బుధః।
తృతిభాగ మంగుళోత్సేధం శేషంస్యాత్తునఖాంతరమ్॥ 26

తృతీయాధిక వస్వంశం బాహుమధ్య విశాలకమ్।
సపాద సప్తభాగంతు కూర్పరవ్యాసముచ్యతే॥ 27

పాదోన రసభాగంతు ప్రకోష్ఠమధ్యవిస్తరమ్।
పాదోన చతురంశంతు మణిబంధవిశాలకమ్॥ 28

సప్తాంశంతు తలాయామం సార్ధషణ్మధ్య మాంగుళవ్.।
సపాద వేదభాగం త్వనామికా యామ ముచ్యతే॥ 29

యవాధికంతు పంచాంశం తర్జ న్యాయామ ముచ్యతే।
సపాదవేద భాగంతు కనిష్ాంగుష ం ద్దైర్ఘ్యకవ్॥ 30

అంగుష్టమూలవిస్తారం సపాదాంశ ముదాహృతవ్.।
తర్జన్యష్ట యవాఖ్యాతా నవసంఖ్యాతు మధ్యమా॥ 31

అనామికాచాష్ట యవా సప్త సంఖ్యాకనీయసీ।
అంగుష్ ం ద్యంగులీనాంతు మూలవిస్తారమేవహి॥ 32

తత్తన్మూల కలాంశేంశ హీనమ్రగ విశాలకవ్.।
అ్రగతార రసాంశేతు పంచాంశం నఖవిస్తృతవ్॥ 33

పార్శ్వయో ర్మాంసలంశేషం వృత్తాయతం నఖాకృతి।
సపాదం నఖతారంతు నఖాయామ ముదాహృతవ్.॥ 34

నఖాయామ ద్వయంచాధః పర్వదీర్ఘం ప్రశస్యతే।
మూలాగ్ర పర్వయోర్మధ్యే పర్వదీర్ఘంతు పూర్వవత్॥ 35

అంగుష్ ంతు ద్విపర్వంస్యాత్ శేషాః ప్రతిపర్వసంయుతాః।
అంగుష్మూల పర్వస్య దీర్ఘం సప్తదశయవాః॥ 36

తర్జనీమూల పర్వంతు అనామికా ద్వయాంగుళవ్.।
మధ్యమా మూలపర్వస్య ద్దైర్ఘ్యమాష్టదశ యవాః॥ 37

కనిష్ా మూలపర్వంతు త్రయోదశ యవాఃస్మృతాః।
మూలాగ్ర పర్వయోర్మధ్యే దీర్ఘ మధ్యస్థ పర్వసు॥ 38

సార్ధ భూతాంగుళం విప్ర తలాగ్రవిపులం భవేత్।
రసాంశం మధ్యవిస్తారం హస్త స్యైవ తలస్యతు॥ 39

తలమూల విశాలంతు సార్ధషట్ భాగముచ్యతే।
అంగుష్మూల మారభ్య తర్జనీ మూలమ్రాతకవ్॥ 40

సార్ధంతు ద్వ్యంగుళంప్రోక్తం శుకోదర మధోచ్యతే।
అంగుష ం మూలమారభ్య మణిబంధావసానకవ్॥ 41

దీర్ఘం వేదాంగుళం ప్రోక్తం ద్వ్యర్ధాంశంతు ఘనంభవేత్।
పార్ష్ణిహస్త ఘనాగ్న్యంశ మ్రగమంగుష్ వక్ష్యయవ్॥ 42

అంగులీనామ ధస్తాత్తు ద్వ్యర్ధాంశం మాంసలంతతః।
ద్విభాగం పార్ష్ణి హస్తస్థ శుకోదర విశాలకవ్॥ 43

శేషం మధ్యతలం నిమ్నం భూతవేదాగ్నికం యవమ్।
సూక్ష్మ రేఖాం లిఖేత్తస్మిన్ శంఖంవా చక్రశూలవత్॥ 44

పద్మాభంవా కుశాభంవా తలరేఖాం ప్రకల్పయేత్।
యవాష్టాంశనతం నిమ్నం రేఖాణాంతు ద్విజోత్తమ॥ 45

వృత్తా భేపేక్షితాంగేషు వ్యాసం పంచ విభాజితే।
ఏకాంశంతు పరిగ్రాహ్యం విస్తారం త్రిగుణాంచితమ్॥ 46

యత్తన్నాహ మితిఖ్యాతం నాహతః తారకల్పితమ్।
కర్ణార్ధేవ శిరసోనాహం సాష్టత్రింశాంగుళం భవేత్॥ 47

కర్ణార్ధేవ్రతు శిరస్తారం యవోన ద్వాదశాంగుళమ్।
కర్ణయోాః పూర్వనాళంతు ద్వావింశదంగుళం భవేత్॥ 48

కర్ణయోర్ నాహంతు భాన్వంగుళ ముదాహృతమ్।
తయోర్మధ్యస్థ పృష్ఠభాగంతు కర్ణస్థితి రుదాహృతమ్॥ 49

శిరసోమధ్య మామూర్ధ మండలం చతురంగుళమ్।
తస్మాత్తదగ్ర కేశాంతం నవాంగుళ ముదాహృతమ్॥ 50

తతోవై మండలాత్ కర్ణకేశాంతంచ నవాంగుళమ్।
మండలాత్ పృష్టకేశాంతంసార్ధ మధ్యాంగుళం భవేత్॥ 51

లలాటేతు తిరశ్చీనం నవాంగుళ ముదాహృతమ్।
కేశాంతా దక్షిసూత్రస్య ద్వయోర్మధ్యే భ్రువోస్థితిః॥ 52

భ్రువాగ్రాతు నవాంగుల్యం చాపాకారం యధాకురు।
బాలచంద్రార్ధవత్ క్షీణం భ్రువాగ్రే తస్య మధ్యమాత్॥ 53

కనీనికాయావిస్తారం యవమాన ముదాహృతమ్।
కృష్ణ మండల విస్తారం చోత్సేధం షడ్యవం భవేత్॥ 54

సితాంశం తత్ సమవ్యాసం, కృష్ణమండల పార్శ్వయోాః।
శఫరాకృతికంవాపి ధనురాకృతి రేవవా॥ 55

అర్ధచంద్రాకృతిర్వాధ నేత్రాకారం ప్రకల్పయేత్।
తదాకారానుకూలేన సితమండల యోర్ద్విజ॥ 56

నేత్రాంతేర్ధయవం రక్తమండలంతు సితాంశకే।
కృష్ణమండల మధ్యేతు జ్యోతిర్మండలకం యవమ్॥ 57

తదష్టాంశైక భాగంతు తన్మధ్యే దృష్టి మండలమ్
సార్ధాంశ యవమానంతు ఊర్ధ్వవర్మతతం భవేత్॥ 58

అధోవర్మచ తత్తుల్యం దీర్ఘమష్టాదశం యవమ్।
ఊర్ధ్వవర్మ ప్రభువోరంతః సార్ధషట్కాయవం భవేత్॥ 59

అధోస్థితా విప్ర నేత్రసూత్రం విధీయతే।
కర్తృనాశ మధోదృష్టి రూర్ధ్వ దృష్టిర్విపత్కరమ్॥ 60

బహునాశం భవేత్ పార్శ్వదృష్టిశ్చేత్ గ్రామవాసినామ్।
తస్మాత్సర్వ ప్రయత్నేన సమమేవ నిరీక్షణమ్॥ 61

నేత్రమేవం సమాఖ్యాతం నాసికాలక్షణం తతః।
నాసికాపుట బాహ్యన్తు తారమష్టాదశం యవమ్॥ 62

యవార్ధం మధ్యవిస్తారం తస్యార్ధం మూలవిస్తృతమ్।
ద్వారస్యాన్తర్గతం వ్యాసం సార్ధసప్త యవంభవేత్॥ 63

పుటతారం పంచయవంపుటం నిష్పావబీజవత్।
తిలపుష్ప వదాకారం నాసికాకార మేవహి॥ 64

ఏకాంశం నాసికోత్సేధం తద్ధనంతు యవంభవేత్।
ఊర్ధ్వోష్ఠ స్యోర్ధ్వనిమ్నంతుగోజీ పుట యోర్మధ్యభిత్తిస్తు॥ 65
పుష్కరం చేతికథ్యతే

సార్ధవేద యవంగోజి దీర్ఘం తస్యార్ధ విస్తృతమ్।
ఊర్ధోష్ఠ స్యోర్ధ్వ నిమ్నంతు గోజినామ్నా ప్రకీర్తితమ్॥ 66

యవమాన నతంగోజీ తదూర్ధ్వం నాసికాస్థితిః।
సపాదం చతురంశం త్వాస్య దీర్ఘం తిర్యగ్విదుః॥ 67

ఉత్తరోష్ఠ యుతం చాస్య దీర్ఘతుల్య ముదాహృతమ్।
ఉత్తరోష్ఠస్య మద్యేతు తారం సార్ధత్రయం యవమ్॥ 68

అనుపూర్వ్యకృశం తారమాస్యసీమా వసానకమ్।
యవమాన ఘనం పాలీ ఉత్తరోష్ఠస్య చోపరి॥ 69

ప్రతివక్రావనతా పాలీ తదోష్ఠ సదృశాయతా।
అష్టాదశయవం ప్రోక్త మధరోష్టస్య దీర్ఘకమ్॥ 70

యవాధికాంగులం తస్య విస్తారం ద్విజ సత్తమ।
అధరపాలి కాసార్ధ యవతార మధోగతమ్॥ 71

చిబుకా దధరోచ్చంతు సార్ధషడ్యవముచ్యతే।
కించిత్ ప్రహసితాకారమాస్యం యుక్త్యాతు కారయేత్॥ 72

అధరాత్ చిబుకాలంబం సార్ధపక్షాంగుళం భవేత్।
చిబుకోత్తంగ శర్వాంశం సార్ధాష్ఠ యవముచ్యతే॥ 73

సార్ధద్వయాంగులం తస్యతార మాయతవర్తులమ్।
హనోస్సంధౌ కర్ణబంధాంతరం తుద్వాదశాంగులమ్॥ 74

హనోర్బాహ్యం సమారభ్య పాదోన గుణమాత్రకమ్।
కర్ణస్యతు విశాలంతు అష్టాదశ యవాఃరిస్మృతాఃII 75

అక్షి సూత్రోర్ధ్వతః కర్ణతుంగం చాష్టదశం యవమ్।
తదూర్ధ్వం చోర్ధ్వ బందేతు శేషం వృత్తంతుసార్ధతఃII 76

నేత్రసూత్రాదధః కర్ణస్రోతః కర్ణస్యమధ్యతః।
నేత్రసూత్రాదధః కర్ణబంధం సప్తదశం యవమ్॥ 77

సార్ధ వేదాంగుళం తస్మాత్తస్యమానం కర్ణనాళం ప్రలంబయేత్।
పూర్వనాళాయతం వ్యోమభాగం సార్ధాంగుళం పరమ్॥ 78

నాళాంతరం ప్రతిపాదంచ వేదాంశం విస్తృతాయతమ్।
కర్ణతుంగ మశేషంతు యవైకోన నవాంగుళమ్॥ 79

పిప్పలీఘున మర్ధాంశం ద్విగుణం హితదాయతమ్।
ఉత్సేధం సార్ధమాత్రం స్యాత్మూలా దగ్రం క్షయానుగమ్॥ 80

ద్విభాగం పించూషి దీర్ఘం ద్వియ వార్ధాంశతత్తతిః।
అక్షిసూత్రాదధః కర్ణద్వార మర్ధాంగులం భవేత్॥ 81

కర్ణద్వారోత్తరం నిమ్నం సనుమేవహి లక్షితమ్।
కర్ణపాలీఘనం సార్ధయవం నీవ్రం చతుర్యవమ్॥ 82

పృష్ఠకర్ణస్య విస్తార మధ్యర్ధాంశ ముదాహృతమ్।
కేశాంతాత్ పృష్ఠకర్ణాంత మంతరం సార్ధమాత్రకమ్॥ 83

పృష్ఠ కేశావసానేతు నాడ్యర్ధాంశంతు తదాయతమ్।
తస్యాధఃపృష్ఠగ్రీవోచ్చం యుగాంశం ప్రతియవాధికమ్॥ 84

కృకటికాయాఃపృష్ఠాగ్రం గ్రీవాగ్రంతు నవాంగులమ్।
పృష్ఠ గ్రీవస్య, మూలస్య, తారం సార్ధదశాంగుళమ్॥ 85

మూలాదగ్రం క్రమాత్కృణం గ్రీవం వృత్తాభముచ్యతే।
హిక్కాసూత్రతో పరిస్కంధ తుంగంతు చతురంగుళమ్॥ 86

స్కంధ సందే రధస్సార్ధ షణ్మాత్రం స్కంధ సీమకమ్।
సప్తాంగుళం, ఘనం స్నిగ్ధం హిక్కావధి క్రమాత్ ద్వయమ్॥ 87

పృష్ఠగ్రీవా దధస్తాత్తు, కకున్మానం దశాంగుళమ్।
తస్మాదాకటి సీమాంతం, వంశం బుక్కాంశ మాయతమ్॥ 88

తద్వంశ నతవిస్తారం సార్ధషోడశకం యవమ్।
వంశమానా దధస్తాత్తు వంశమూలం గుణాంగుళమ్॥ 89

పార్శ్వయోాः తుంగమేవంస్యాత్ తస్మిన్ వ్యాసంవదామితే।
సార్ధ మష్టాంగుళం ప్రోక్తం కక్ష్యయోారంతరం ద్విజ॥ 90

కక్ష్యయోారంశ ఫలకతుంగం సప్తాంగులం భవేత్।
కక్షోర్ధ్వ బాహు సీమాంతం సప్తాంగుళ ముదాహృతమ్॥ 91

సార్ధ షోడశ మాత్రంతు మధ్యవ్యాస ముదాహృతమ్।
కక్ష్యస్యాగ్ర విశాలంతు సప్తమాత్ర ముదాహృతమ్॥ 92

నాభిసూత్రేతు విస్తారం సార్ధ వింశాంగులంభవేత్।
కటిసంధేస్తు విస్తారం త్రిషడంశ ముదాహృతమ్॥ 93

పాదోన ధర్మ భాగంతు స్పిక్ పిండస్యతు విస్తృతమ్।
సువృత్తౌతౌ—సమాఖ్యాతౌ తయోార్మధ్యం చతుర్యవమ్॥ 94

అపరేతార మేవోక్తం పార్శ్వవ్యాస మధోచ్యతే।
కక్ష్యస్యాగ్ర విశాలంతు సప్తమాత్ర ముదాహృతమ్॥ 95

సపాద షోడశం మాత్రం స్తనసూత్రేతు విస్తృతమ్।
సపాద ద్వాదశాంశంతు మధ్యపార్శ్వఘనం భవేత్॥ 96

శ్రోణిమధ్యే ఘనంపార్శ్వ సప్త దశాంగుళం భవేత్।
తతః శ్రోణ్యుదయం విప్రగుప్తమాత్ర ముదాహృతమ్॥ 97

నాభిసూత్రా దధశ్చోర్ధ్వ చతుర్వింశాంగులం భవేత్।
శ్రోణ్య ధస్తాఖ కటేరుచ్చం సార్ధభూతాంగుళం భవేత్॥ 98

తత్ కటేస్తు ఘనంధీమన్ సార్ధభాన్వంగుళం భవేత్।
స్పిక్‌పిండం చోరుమూలాత్తు నీవ్రం సార్ధయుగాంగుళమ్॥ 99

తత్ పిండలం ఘనం త్వర్ధసూత్రా దర్ధాంగులంభవేత్।
కక్ష్యాదధరనివ్నంతు సార్ధ ద్వ్యంగుళకం భవేత్॥ 100

కంఠమూలేనతం తారం తుంగం చైవ చతుర్యవమ్।
హిక్కాయాస్త్వక్ష మాత్రంచ జత్రుసూత్ర ముదాహృతమ్॥ 101

హిక్కా మధ్యాత్తు కక్ష్యంత మగ్న్యంశం పాదహీనకమ్।
హృదయస్తన యోార్మధ్యే నివ్నమధ్యర్ధ మాత్రకమ్॥ 102

నిమ్నంవై కంఠమూలేతు యవత్రయ ముదాహృతమ్।
అత్యర్ధాయామ సంయుక్తం కల్పయేత్తు త్రిపుండ్రవత్॥ 103

కంఠమూలేన తద్ హిక్కా సూత్రాధస్తాత్ర ప్రకల్పయేత్।
హిక్కాసూత్రతో పరిష్ఠత్తు నీలవర్ణం ప్రకల్పయేత్॥ 104

హృదయస్తన పీఠోచ్ఛ్రంద్వ్యాంగుళ ముదాహృతమ్।
సప్తదశ యవంఖ్యాతం స్తనమానీల విస్తృతమ్॥ 105

తన్మధ్యేచూచు కోచ్ఛ్రంతు వ్యాసంచైవ యవద్వయమ్।
నాభేస్తు నతవిస్తారం వ్యోమాంశం ద్వియవాధికమ్॥ 106

నాభిః ప్రదక్షిణావర్తం మూలతారం యవద్వయమ్।
తన్నాభివృత్త మధ్యస్థం నాభిసూత్రం ద్విజోత్తమ॥ 107

నాభే రధస్తాత్ పాదోనం శ్రోణ్యుచ్ఛ్రం పంచమాత్రకమ్।
తదధస్తాత్ కటిశ్రోణి సార్ధద్వ్యంగుళముచ్యతే॥ 108

తస్మాదామేఢ్ర మూలాంతం మేఢ్రపీఠం యుగాంగుళమ్।
సపాద పంచభాగంతు లింగదీర్ఘ ముదాహృతమ్॥ 109

లింగమూల నిశాలంతు సప్తదశయవాః స్మృతమ్।
లింగాయా మ్రతిభాగైక మ్రగగణ్యాయతం భవేత్॥ 110

తదగ్ర గ్రంధి మూలంతు యవమానం బృహత్తరమ్।
రక్తోత్పలస్య ముకుళాకారం లింగాగ్రముచ్యతే॥ 111


ముష్కాయామం విశాలంచ సార్ధవేదాంగుళం భవేత్।
ఘనం సార్ధగుణాంశంతు తన్మూలాత్తోరు వర్ధనమ్॥ 112

మేఢ్ర పీఠస్య మూలస్య వ్యాసం సప్తార్ధమాత్రకమ్।
మేఢ్ర పీఠస్య మూలాంత మూరుములస్య మాంసలమ్॥ 113

జానుమండల విస్తారం సపాదం చతురంగుళమ్।
సార్ధద్వ్యంగుళకం ప్రోక్తం జానుమండల నీవకమ్॥ 114

సార్ధద్వ్యంగుళకం ప్రోక్తంపృష్ఠ జానున్నతం భవేత్।
మధ్యేతు పార్శ్వయోః శేషం యధా సౌందర్య మాచరేత్॥ 115

ఇతి కాశ్యపశిల్పే ఉత్తమ దశతాల పురుషమానం, నామ పంచ పంచాశత్తమః పటలః



ఉత్తమ దశతాళము

విగ్రహముయొక్క కొలతలు వివరింపబడుచున్నవి. దీనికి పాఠకులు తప్పక ముందున్న చిత్రముయొక్క సహాయమును వినియెగించుకొనవలెను.

1. ఓ బ్రాహ్మణోత్తమా! ఉత్తమదశ తాళము యొక్క లక్షణమును చెప్పుచున్నాను, వినుము. విగ్రహము ఎత్తును 124 అంశములతో చేయుము.

2. ఆ అంశములు లేక భాగములతోకూడిన దానినే తాళమని యందురు. 124 భాగములతోనే ఉష్ణీషమునుండి పాదము వరకుగల శరీరముయొక్క కొలత అగును.

3. ఉష్ణీషముయొక్క ఎత్తు ఒక అంగుళము మూడుయవలు (1.3) అని చెప్పబడినది. అక్కడనుండి కేశాంతము వరకు తలయొక్క భాగముగా చెప్పబడినది.

4. కేశాంతమునుండి అక్షిసూత్రము వరకు నాలుగు అంగుళముల మూడు (4–3) యవలు. నేత్రసూత్రము నుండి పుటాంతము వరకు, నాసా పుటమునుండి హన్వంతము వరకు.

5. ప్రత్యేకముగా (అనగా ఒక్కొక్క భాగము) 4 అంశముల 3 యవలు ఎత్తు ఉండును. దౌడ కొలతనుండి గళమువరకు 4 యవలు పొడ వుండును.

6. కంఠముయొక్క ఎత్తు యవ తక్కువ నాలుగు అంగుళములు. కంఠ మూలమునుండి హనువువరకు కొలచు సూత్రమును హిక్కా సూత్ర మందురు.

7. హిక్కా సూత్రము నుండి హృదయము వరకు, హృదయమునుండి బొడ్డు వరకు, బొడ్డు (నాభి) నుండి మేఢ్రమూలము వరకు, ప్రతి భాగము పదమూడు అంగుళముల మూడు యవల పొడవు ఉండును.

8. మేఢ్రమూలము నుండి మధ్యగావచ్చు మధ్య సూత్రమును అర్ధసూత్ర మందురు. అర్ధసూత్రము నుండి క్రిందనున్న తొడ పొడవు యిరువది యేడు (27) అంగుళములు.

9. దానినుండి జానువు నాలుగు అంగుళములు (4). జంఘ నాలుగు (4) అంగుళములు.

10. బొటనివ్రేలు చివరనుండి మడమ చివరి వరకుగల పాదము పొడవు పదునేడు అంగుళములు. హిక్కా సూత్రమునుండి క్రింది బాహువు పొడవు (27) ఇరువదియేడు అంగుళములుండును.

11. కూర్పరముయొక్క ఎత్తు 2 అంగుళములు. ముంజేయి 21. అంగుళ ములు. మధ్య వ్రేలు పదమూడు అంగుళములు నాలుగు యవలు ($13\frac{1}{2}$) పొడవులతో నుండును.

12. ముఖము నుందుభాగము వెడల్పు పండ్రెండు అంగుళముల నాలుగు యవలుండును ($12\frac{1}{2}$). ముఖము నుండి చెవుల చివరవరకు ఉన్న వెడల్పు పదమూడు అంగుళముల నాలుగు యవలు.

13. గొంతు చివరవరకు 9 అంగుళముల 4 యవలు పొడవుండును. గొంతు యొక్క మొదట వెడల్పు 10 అంగుళములు. హృదయమునుండి రెండు బాహువుల మధ్య అడ్డకొలత.

14. రెండు చంకల మధ్యదూరము 22అం. 4 యవలు. బాహువులయొక్క మొదట వెడల్పు 9 అం. 4 యవలుండును.

15. స్తనములమీదుగా రెండు బాహువుల మధ్యదూరము 21 అం.లు హృదయముదగ్గర శరీరముయొక్క వెడల్పు 19 అంగుళములు.

16. నడుముయొక్క అడ్డకొలత 14 అం. 4 యవలు. అని చెప్పబడినది. నడుము (కిందిభాగము అడ్డకొలత అనగా (శోణితారము 19 అంగుళములు.

17. కటియొక్క ముందుభాగము వెడల్పు 18 అం. కటి (కిందిభాగము 20 అం. 4 యవలు.

18. తొడల మొదటి వైశాల్యము 13 అం. 6 యవలు. ఊరువుల మధ్య వైశాల్యము 12 అం. 2 యవలు ఉండును.

19. జానువుయొక్క వెడల్పు 9 అం. 6 యవలు. జంఘ మూలముయొక్క వెడల్పు 8 అం. 2 యవలు.

20. జంఘనుండి నళక (పాదము (కీగాలు కలియు (పదేశము) వరకు 4అం. 6 యవలు. గుల్ఫము (అనగా చీలమండ) యొక్క చుట్టుకొలత 5అం. 3 యవలు.

21. అక్షము నుండి పాదతలము ఎత్తు వరకు దాని వెడల్పు చెప్పబడును. పార్ష్ణి తలము (దాని (పక్కభాగము) వెడల్పుకూడ దీనికి సమానమే. ఎత్తు కూడా సమానమే.

22. పాదతలము యొక్క మధ్యభాగము 6 అం. 2 యవలు. పాదతలము యొక్క చివర విస్తారము 7 అంగుళములు.

23. పాదముయొక్క బొటనివేలు పొడవు 4 అం. 3 యవలు. పాదము చూపుడువేలి పొడవు 4 అం. 3 యవలు.

24. పాదము మధ్యవేలి పొడవు 3 అం. 6 యవలు. పాదములోని అనామిక పొడవు 3 అం. 1యవ.

25. పాదము చిటికెనవేలి పొడవు 2 అంగుళముల 4 యవలు.

26. ఆయా (వేళ్లయొక్క వెడల్పు 4 అంగుళములు. (వేలికణుపు పొడవులో 3వ భాగము గోటి పొడవగును.

27. బాహువుల మధ్య వైశాల్యము 8 అం. 3యవలు. కూర్పరముయొక్క వ్యాసము 7 అంగుళముల 2 యవలు.

28. ప్రకోష్ఠము యొక్క మధ్య విస్తారము 5 అంగుళముల 6 యవలు. మణి బంధపు వైశాల్యము 3 అంగుళముల 6 యవలు. (మణిబంధమునే తెలుగున చేతి మణికట్టు అని చెప్పుదురు.)

29. హస్తతలముయొక్క వెడల్పు 7 అంగుళములు. మధ్యప్రవేలు 6 అం.ల 4యవలు అనామిక 4 అంగులముల 2 యవలు.

30. తర్జనీప్రవేలి కొలత 5 అంగుళముల 1 యవ. కనిష్ఠాంగుళి 4 అంగుళముల 2 యవలు.

31. బొటనప్రవేలి మొదలు కొలత 1 అంగుళము 2 యవలు. తర్జనీప్రవేలు 8 యవలు పొడవుండును. మధ్యమప్రవేలు 9 అంగుళములు.

32. అనామిక (ఉంగరపు ప్రవేలు) 8 యవలు. చివరి ప్రవేలు 7 యవలు. ఈ విధముగా అంగుష్ఠము మొదలు చివరిప్రవేలి వరకు పొడవుల కొలతలు చెప్పబడినవి.

33. ప్రవేలి చివరి వెడల్పు ప్రవేలి మొదటి కొలతలో 16వ భాగము. ప్రవేలి చివరిభాగపు వెడల్పులో 6లో 5 వంతు గోటి విస్తారముండును.

34. ప్రవేలి గోటికి రెండువైపుల ఉబ్బిన మాంసముండును. దాని కొలత 6లో 5వ వంతు ఉండును. గోటిరూపము గుండ్రముగా నుండవలెను.

35. గోటిపొడవు వెడల్పుకన్న 1 భాగము అధికము. ప్రవేలియొక్క భాగములను కణుపులందురు. (పర్వములు) కణుపు వెడల్పు గోటికి రెండింతలు. మొదట, మధ్య, చివరలయందున్న కణుపులు ముందు చెప్పినట్లే యుండును.

36. బొటనప్రవేలికి రెండు కణుపులు. మిగిలిన ప్రవేళ్లకు మూడేసి కణుపులు ఉండును. బొటనప్రవేలి మొదటి కణుపు 17 యవల పొడవుండును.

37. తర్జనీ ప్రవేలి మొదటికణుపు, అనామికయొక్క మొదటి కణుపుకు సమానము. దాని పొడవు 2 అంగుళములు. మధ్యప్రవేలి మొదటి కణుపు పొడవు 18 యవలు.

38. కనిష్ఠికయొక్క మొదటి కణుపు 13 యవలు. మొదటి కణుపుకన్న చివరి కణుపుకన్న మధ్యకణుపు పెద్దదిగా నుండును.

39. అరచేతి చివర వెడల్పు $5\frac{1}{2}$ అంగుళములు. మధ్య వెడల్పు 6 అం.లు.

40. తలమూల విశాలము 6 అంగుళములుండును. అంగుష్ఠమూలము నుండి తర్జనీ మూలమువరకు.

41. $2\frac{1}{2}$ అంగుళములుండును. అంగుష్ఠమునకు క్రిందనున్న ఉబ్బెత్తు మాంసమును శుకోదరమందురు. అంగుష్ఠమూలమునుండి మణిబంధము చివరివరకు,

42. పొడవు 4 అంగుళములని చెప్పబడెను. అంగుష్ఠమూలముయొక్క ఘన వ్యాసము $2\frac{1}{2}$ అంగుళములు. చేతి ప్రక్కలావు 3 అంగుళములు. అంగుష్ఠము యొక్క చివర తగ్గియుండును.

43. ప్రవేళ్ల యొక్క క్రిందిభాగమున $2\frac{1}{2}$ అంగుళముల ఉబ్బెత్తు మాంసముండును. ప్రక్కనున్న శుకోదరముయొక్క లావు 2 అం. లు.

44. మిగిలిన చేతి మధ్యభాగము (అరచేయి) పల్లముగా నుండును. ఆ పల్లము 5గాని 4గాని 3గాని యవలుండును. అరచేతియందు సన్నని గీతలను గీయవలయును. అవి శంఖాకారములోగాని చక్రాకారములోగాని శూలాకారములోగాని ఉండునట్లు గీయవలయును.

45. హస్తతలములో రేఖలు పద్మముల రంగులోగాని, దర్భల రంగులోగాని కల్పింపవలయును. ఆ రేఖలయొక్క పల్లము యవలోని ఎనిమిదవ భాగముండవలయును.

46. వృత్తాకారములోనున్న అవయవములను మొదట ఐదు భాగములుచేసి, అందు నొకభాగమును స్వీకరించి, దానిని మూడింతలు చేసినచో నది అవయవముయొక్క చుట్టుకొలతయగును.

47. దానినే అడ్డకొలతయనియు చెప్పుదురు. దాని ననుసరించి వెడల్పు నిర్ణయింపవలయును. కర్ణములమీదుగా శిరస్సు యొక్క చుట్టుకొలత 38 అంగుళములుండును.

48. కర్ణములపైనుండి శిరస్సువరకు 11 అంగుళముల 7 యవలు చుట్టుకొలతయగును. రెండు చెవుల ముందు భాగము శిరస్సు చుట్టుకొలత 22 అంగుళములు.

49. చెవుల కొలత 12 అంగుళములు. ఆ రెంటి మధ్య ముందుభాగము చెవులకు చెప్పినట్లే యుండును.

50. శిరస్సుయొక్క మధ్యభాగము 4 అంగుళములు. తల మధ్యనుండి ముందు కేశాంతమువరకు 9 అంగుళములుండును.

51. తల మధ్య (మాడు) నుండి చెవులమొదుగానున్న వెంట్రుకల చివరవరకు 9 అంగుళములుండును. తల మధ్యనుండి పృష్ఠకేశాంతమువరకు (ముచ్చిలిగుంట వరకు) $3\frac{1}{2}$ అంగుళములుండును.

52. లలాటముయొక్క అడ్డుకొలత 9 అంగుళములు. కేశాంతమునకు అక్షి సూత్రమునకు మధ్య కనుబొమ ఉండును.

53. కనుబొమ్మలయొక్క వెడల్పు 9 అంగుళములు. కనుబొమ్మ చాపాకారముగా చేయవలయును. కనుబొమ్మల మధ్యనుండి చివరవరకు బాలచంద్రుని వలె చివర సన్నగా నుండునట్లు చేయవలయును.

54. కనుపాప విస్తారము 1 యవ. కంటిలోని నల్లపాప విస్తారము 6 యవలు.

55. కంటిలోని నల్లగుడ్డుకు ప్రక్కలనున్న తెల్లగుడ్డు 12 యవలు కన్ను చేప ఆకారములోని గాని ధనస్సుయొక్క ఆకారములోగాని చేయవలయును.

56. నేత్రాకారము అర్ధచంద్రాకారములోకూడ చేయవచ్చును. ఆ ఆకారము ననుసరించి, రెండు తెల్లని మండలములయందు.

57. అర్ధ యవ ప్రమాణముగల రక్తమండలము కల్పింపవలెను. కృష్ణమండలము మధ్యలో 1 యవ ప్రమాణముగల జ్యోతిర్మండలముండును.

58. జ్యోతిర్మండల మధ్యభాగమున 8వ భాగము దృష్టి మండలముండును. కంటి పైరెప్ప కొలత $1\frac{1}{2}$ యవ. ఉండును.

59. క్రిందిరెప్పకూడ పైరెప్పంతయే యుండును. కంటి పొడవు 18 యవలుండును. కంటి పైరెప్పకు, క్రిందిరెప్పకు మధ్య దూరము $6\frac{1}{2}$ యవలుండును.

60. నేత్ర సూత్రమును క్రిందిరెప్ప ఉండుచోట విధింపవలయును. విగ్రహ దృష్టి క్రిందికిపెట్టిన కర్తృనాశము కలుగును. ఊర్ధ్వదృష్టిపెట్టిన ఆపదలు కలిగించును.

61. పార్శ్వదృష్టియైన గ్రామప్రజలకు వినాశము సంభవించును. అందువలన జాగ్రత్తవహించి సమదృష్టియుండునట్లు చేయవలయును.

62. కంటినిగురించి ఇంతవరకు చెప్పబడినది. ఇకముందు నాసికాలక్షణము చెప్పబడును. ముక్కుపుటల బయటికొలత 18 యవలు.

63. మధ్యదూరము 9 యవలు. నాసాపుటమూలము 4 యవలు. ముక్కులోని రంధ్రముయొక్క వ్యాసము $7\frac{1}{2}$ యవలు.

64. పుటతారము (ముక్కుపుటపు గోడ) 5 యవలు. ముక్కుపుటపు సగము పొట్టుతీసిన గింజవలె ఉండవలెను. ముక్కు ఆకారము నువ్వుపువ్వువలె ఉండవలయును.

65. ముక్కుకొన ఎత్తు 1 అంగుళము, దాని మందముకూడ 1యవ. పై పెదవికి పైనఉన్న పల్లమును "గోజీ" అందురు.

66. గోజీ దీర్ఘము 4¼ యవలు. దాని విస్తృతము 2¼ యవలు.

67. గోజీ లోతు 1 యవ ప్రమాణము. దానిపైన ముక్కుండును. పెదవి పొడవు 4¼ అడ్డముగానుండునట్లు చెప్పబడెను.

68. పై పెదవి పొడవుకూడ దానికి సమానము. పెదవులమధ్య వెడల్పు 3½ యవలు.

69. పై పెదవి పోనుపోను తగ్గుచుండును. పై పెదవి అంచును పాళి అందురు. అది 1యవ ప్రమాణముండును.

70. పాళీ 3 వంకరలు కలిగియుండును. పై పెదవియొక్క పొడవు 18 యవలు. అధరోష్ఠముయొక్క విస్తారము.

71. 1 అంగుళము 1యవ ఉండును. క్రింది పెదవియొక్క పాళి 1½ యవ లావుండును.

72. గడ్డమునుండి అధరము చివరవరకు ఎత్తు 6 ½యవలుండును. చిరునవ్వు నవ్వుచున్నట్లు నోటిని నిర్మింపవలయును.

73. పెదవినుండి చుబుకమువరకు 2½ అంగుళములు. క్రింది పెదవినుండి గడ్డమువరకు ఎత్తు 8½ యవలుండును.

74. వర్తులముగా నున్న గడ్డముయొక్క అడ్డకొలత 2 అంగుళములు. హనువుల సంధినుండి కర్ణమూలమువరకు 12 అంగుళములుండును.

75. హనువులయొక్క బయటినుండి 2¾ యవలుండును. కర్ణముయొక్క వైశాల్యము 18 యవలని చెప్పబడెను.

76. కర్ణముయొక్క విశాలము అక్షిసూత్రము పైనుండి 18యవలు. కర్ణము యొక్క చివర వృత్తమువలె గుండ్రముగా నుండును.

77. కర్ణశ్రోతములనగా కర్ణముల లోపలనుండు పల్లపు ప్రదేశము. నేత్ర సూత్రమునుండి క్రింది కర్ణబంధము 17 యవల దూరములో నుండును.

78. అక్కడనుండి 4½ అంగుళముల వేలాడుచున్నట్లు కర్ణనాళము నుంచ వలెను. పూర్వనాళము 1 అంగుళము, పొడవును, పరనాళము 1½ అంగు ళము పొడవు నుండవలయును.

79. నాళముయొక్క మధ్యభాగము 3¼, విస్తారము 4 అంశములు చెవియొక్క మొత్తము ఎత్తు 8 అంగుళముల 7యవలుండును.

80. పిప్పలి (పిప్పలియనగా చెవిలోని రంధ్రమునానుకొనియున్న చిన్న గోడ) యొక్క లావు అంగుళము (ఇది చెవి మధ్యలో నుండును). పిప్పలి వెడల్పు 1 అంగుళము, ఎత్తు $1\frac{1}{2}$ అంగుళము, పిప్పలి మొదటినుండి చివరవరకు క్రమముగా సన్నమగును.

81. పించూషి (పించూషి యనగా చెవిడొప్పు) 2 భాగములు. దాని పొడవు $2\frac{1}{2}$ యవలు. అక్షిసూత్రము నుండి దిగువ కర్ణద్వారమునకు అంగుళము దూరములో నుండును.

82. కర్ణద్వారములోని పల్లము సమానముగనే యుండును. కర్ణపాలియొక్క ఘనము $1\frac{1}{2}$ యవ. పొడవు 4 యవలు.

83. చెవి వెనుకభాగముయొక్క వెడల్పు 1 అంగుళము. కేశాంతమునుండి చెవి వెనుకవరకు $1\frac{1}{2}$ అంగుళముండును.

84. కేశాంతము వెనుకనుండి నాడి అంగుళముండును. దానిక్రింద మెడ క్రింది ఎత్తు 4 అంగుళముల 3 యవలుండును.

85. కృకటిక అనగా ముచ్చిలిగుంట. కృకటికయొక్క వెనుకభాగము మెడచివరి వరకు 9 అంగుళములు వ్యాపించియుండును. మెడయొక్క వెనుక $10\frac{1}{2}$ అంగుళములుండును.

86. వృత్తాకారమైన మెడకొలత మొదటినుండి చివరవరకు క్రమము లావు తగ్గుచుండును. హిక్కా సూత్రమునుండి మెడవరకు ఎత్తు 4 అం.లు.

87. భుజముల కలయిక క్రింద భుజములకొలత $6\frac{1}{2}$ అంగుళములు. హిక్కా వరకు లావు 7 అంగుళములు.

88. మెడ వెనుకనుండి క్రిందివైపునకు మూపురము కొలత 10 అంగుళములు. అక్కడనుండి నడుము వరకు, వెన్ను పొడవు 27 అంగుళములు.

89. ఆ వెన్నుముక వంపు $16\frac{1}{2}$ యవలు. వెన్నుపూస మూలభాగమున వెడల్పు 3 యవలు.

90. ప్రక్కలయొక్క ఎత్తుకూడ ఇట్లే యుండును. ఇక చుట్టుకొలతను చెప్పచున్నాను వినుము. ప్రక్కల అంతరము కొలత $8\frac{1}{2}$ అంగుళములు.

91. ప్రక్క చంకల ఎత్తు 7 అంగుళములు. ప్రక్క చంకలపైన బాహువుల వరకు 7 అంగుళములని చెప్పబడెను.

92. మధ్య వ్యాసము $16\frac{1}{2}$ అంగుళములు. ప్రక్కలయొక్క చివరి వెడల్పు 7 అంగుళములు.

93. నాభిసూత్రము దగ్గర విస్తారము $20\frac{1}{2}$ అంగుళములుండును. కంటి సంధియొక్క విస్తారము 18 అంగుళములు.

94. పిరుదుల విస్తారము $9\frac{3}{4}$ అంగుళములు. అవి రెండు గుండ్రముగా నుండునట్లు చేయవలయును. వాని రెంటి మధ్యదూరము 4 యవలుండును.

95. వాని ప్రక్కల వ్యాసమింక చెప్పబడును. పిరుదులయొక్క మొది వెడల్పు ప్రక్క విస్తారముమొదుగా 7 అంగుళములు.

96. స్తనసూత్రము మొదుగా వైశాల్యము 16 అంగుళముల 2 యవలు. మధ్య పార్శ్వఘనము 12 అంగుళముల 2 యవలుండును.

97. శ్రోణి మధ్యఘనము 17 అంగుళములు. శ్రోణి ఎత్తు 7 అంగుళములు.

98. నాభిసూత్రము నుండి క్రిందుగా 24 అంగుళముల వ్యాసపు దూరములో శ్రోణి యుండును. శ్రోణికి క్రిందుగా కటిఎత్తు 5 $\frac{1}{2}$అంగుళముండును.

99. ఊరుమూలము నుండి శ్రోణి ముందుగా వచ్చినభాగము $4\frac{1}{2}$ అంగుళ ములు. కటియొక్క ఘనము $12\frac{1}{2}$ అంగుళములు.

100. మధ్యసూత్రము నుండి పిరుదుల ఘనము $\frac{1}{2}$ అంగుళము దూరములో మొదలగును. చంక ఎదుటి లోతు 2 అంగుళములు.

101. కంఠమూలములో పల్లపు వెడల్పు, ఎత్తుకూడ 4 యవలు. హిక్కా సూత్రమునకు జత్రుసూత్రమని పేరు.

102. హిక్కా మధ్యలోనుండి రెండు కక్షలమధ్య 2 అంగుళముల 6 యవలు. రెండు స్తనములమధ్య హృదయముయొక్క పల్లము $1\frac{1}{2}$ అంగుళములు.

103. కంఠమూలములో పల్లము 3యవలని చెప్పబడెను. కంఠమునందు త్రిపుండ్రములవలె $1\frac{1}{2}$ యవల వెడల్పులో మూడు భాగములు కల్పింపవలెను.

104. కంఠమూలమున నున్న ఈ పల్లపు ప్రదేశము హిక్కా సూత్రమునకు క్రిందుగా కల్పింపవలయును. మెడ నల్లని వర్ణముతోనున్నట్లు నిర్మింప వలయును.

105. హృదయమునుండి స్తనపీఠముయొక్క ఎత్తు 2 అంగుళములు. స్తన విస్తారము 17 యవలు.

106. స్తన మధ్యమునన్నున్న చూచుకము (బుడిప) ఎత్తు 2 యవలు. నాభి (బొడ్డు)యొక్క లోపలి విస్తారము 1 అంగుళము 2యవలుండును.

107. నాభియొక్క ఆసేర్తమూలము వెడల్పు 2 యవలు. ఆ నాభి వృత్తము మధ్యలో నాభిసూత్రముండును.

108. నాభికి క్రిందుగా శ్రోణి పావుతక్కువ 5 అంగుళము లుండును. దానికి క్రిందుగా నడుము $2\frac{1}{2}$ అంగుళములు దూరములో నుండును.

109. అక్కడనుండి మేఢ్రమూలము వరకు మేఢ్రపీఠము 4 అంగుళములు. లింగముయొక్క పొడవు $5\frac{1}{4}$ అంగుళములుండును.

110. లింగమూల వైశాల్యము 17 యవలు. లింగమూల విశాలములో మూడింట ఒకభాగము చివరి గ్రంధిమూలముండును.

111. దానిచివరి గ్రంధిమూలము 1యవ. లింగాగ్రము ఎట్టికలువపూవుయొక్క మొగ్గవలె ఉండవలెనని చెప్పబడినది.

112. బీజముయొక్క పొడవు వెడల్పుల వైశాల్యము $4\frac{1}{2}$ అంగుళములుండును. ఘనము $3\frac{1}{2}$ అంగుళములు మూలమునుండి లావు పెరుగును.

113. మేఢ్ర పీఠమూల వ్యాసము $7\frac{1}{2}$ అంగుళములు. మేఢ్రమూలము ఊరు మూలమువలె లావుగా నుండును.

114. జానువుయొక్క విస్తారము 4 $\frac{1}{4}$అంగుళములుండును. జానువు ముందుకు వచ్చిన భాగము $2\frac{1}{2}$ అంగుళములు.

115. జానువునకు వెనుకవైపున వచ్చిన ఉన్నతము $2\frac{1}{2}$ అంగుళములు. రెండు పార్శ్వముల మధ్యలో మిగిలినదానిని సౌందర్యానుసారముగ చేయవలయును.

కాశ్యప శిల్పశాస్త్రమునందు ఉత్తమ దశతాళమను పురుషమానము—గల 55వ పటలము సంపూర్ణము.

మధ్యమ దశతాళమ్-స్త్రీమానమ్

అథ షట్పంచాశత్తమః పటలః

మధ్యమం దశతాళేన స్త్రీమాన మధవక్ష్యతే।
సరస్వతీచ దుర్గాచ ఉమాభూమిశ్చ మాతరః॥ 1

లక్ష్మీశ్చైవతు జ్యేష్ఠాంచ అనేన విధినా కురు।
ఈశస్య బ్రహ్మణో విష్ణోశ్చశక్త యశ్చేతికీర్తితాః॥ 2

తేషామనుగుణం మానం తన్మధ్యేతేస్తు మానకమ్।
శంభునాసాగ్ర సీమాన్తం శక్త్యాచ్చ ముత్తమోత్తమమ్॥ 3

శంభోర్వైస్తన సీమాన్త మధమాధమ ముచ్యతే।
తయోర్మధ్యేష్ట భాగేతు నవధాశక్తి మానకమ్॥ 4

శంభోర్ష్ణిఖ్యాత ముద్దిష్టం స్తనాంత మధమాధమమ్।
తయోర్మధ్యేష్ట భాగేతు నవధాశక్తి మానకమ్॥ 5

ఏవం ద్వ్యర్నవధోత్తుంగంపాదా దుష్ణీష సీమకమ్।
తేషాం జాత్యంశ మాయామేయోజయేత్ సిద్ధిరుచ్యతే॥ 6

త్రిభంగాసన నృత్తానాం చాన్యమానవ మూర్తినామ్।
దేవ్యుచ్చం సమపాదేతు స్థానకేహ్యేవ యుక్తితః॥ 7

దుర్గా జ్యేష్ఠాంచ లక్ష్మీశ్చ మాతరశ్చ విశేషతః।
మానకల్పేతు లింగాద్య మానైస్సంకల్ప్యదేశికః॥ 8

జాత్యంశం చైవ తన్మానే రోపయేత్తు యధావిధి।
మూల లింగస్య గౌరీంతు లింగమానేన కల్పయేత్॥ 9

సవింశతి శతంభాగం స్త్రీమానేతు విభాజతే।
ఏకాంశ మంగుళం ఖ్యాతం తదష్టాంశం యవం భవేత్॥ 10

తదంగులైః యవైశ్చైవ అంగమానం ప్రమాయతే।
ఉమాదీనాంతు దేవీనామేత దేవాంగులాయతమ్॥ 11

ఉష్ణీషోదయ మేకాంశం కేశాంతంతు గుణాంగుళమ్।
కేశాంతా దక్షిసూత్రాంతం సప్తిపాదం యుగాంశకమ్॥ 12

అక్షిసూత్రాత్ పుటాంతంతు సార్ధ వేదాంశమిష్యతే।
నాసాపుటాత్తు హన్వంతం సత్రిపాదం గుణాంశకమ్॥ 13

తస్యాధః గ్రీవమానంతు చతుర్భాగ ముదాహృతమ్।
కంఠా దాహృదయాన్తంచ హృదయాన్నాభి సీమకమ్॥ 14

నాభేశ్చయోని పర్యంతం సమం త్రయో దశాంగులమ్।
ఊరు దీర్ఘంతు షడ్వింశత్ జానుదీర్ఘం యుగాంశకమ్॥ 15

ఊరు దీర్ఘసమం జంఘా దీర్ఘం పాదతలంయుగమ్।
కలాంశంతు తలాయామం పార్ష్ణ్యంగుష్ఠాగ్ర సీమకమ్॥ 16

తర్జన్యంగుష్ఠ యోర్దీర్ఘంః చతుర్భాగార్ధ ముచ్యతే।
సార్ధత్రిభాగ మధ్యంస్యాత్ త్రిభాగం తదనామికా॥ 17

సార్ధద్విభాగమానంతు కనిష్ఠాంగుళి దీర్ఘకమ్।
ద్విషష్ట—సా(ష్టషష్ట)ర్ధపాతాల పాతాల రసభిర్యవైఃః॥ 18

అంగుష్ఠాది కనిష్ఠాంతం చరణాంగుళి విస్తృతమ్।
త్రిద్వ్యంశంతు నఖవ్యాసం పాదో నాయతపర్తులమ్॥ 19

అంగులీనాం ముఖోచ్చంతు నఖవ్యాస సమంభవేత్।
పాదతలాగ్ర విస్తారం షణ్మాత్ర మితికథ్యతే॥ 20

మధ్యం పంచాంగులం పార్ష్ణివిస్తారం చతురంగులమ్।
అక్షిగుల్ఫాంత విస్తారం పంచభాగం విధీయతే॥ 21

నళకాంతం త్రివేదాంశం జంఘామూధ్యం రసాంగులమ్।
జానోర్వ్యాసంతు సప్తాంశం భాన్వంశ వ హారుమూలకమ్॥ 22

భానుద్విగుణ భాగంతు విస్తారం కటిబంధకమ్।
యోనిపీఠ విశాలంతు సప్తాంగుల ముదాహృతమ్॥ 23

యోనిభాగం చతుర్భాగ మధోగాశ్వత్థ పత్రవత్।
విస్తార సదృశోత్సేధం యోనింకుర్యాత్ సమాంసలమ్॥ 24

శ్రోణిస్థానేతు విస్తారం సయువం వింశదంగులమ్।
నాభేస్తు నతవిస్తారం షడ్యవం పరికీర్తతమ్॥ 25

మధ్యమస్య విశాలంతు రుద్రాంగుళ ముదాహృతమ్।
స్తనాధస్తాత్తు విస్తారం సార్ధత్రయో దశాంగులమ్॥ 26

స్తనాంతరం నవాంశంస్యాత్ ద్యంగులం స్తనచూచుకమ్।
స్తనోచ్చం సార్ధవేదాంశ మక్షమర్ధాంగు లోన్నతమ్॥ 27

స్తనాక్షంచ స్తనంచైవ వృత్తం కుర్యాత్సుందరమ్।
స్తనాంతరం యవాష్టాంశం భన్నవీరంచ తత్సమమ్॥ 28

కక్ష్యయోరంతరం విప్ర సప్త దశాంగులం స్మృతమ్।
బాహు పర్యంత విస్తార మేకత్రింశాంగులం భవేత్॥ 29

హిక్కాధో బాహుదీర్ఘంతు షడ్వింశ దంగులంభవేత్!
కూర్పరోచ్చం ద్విభాగంస్యాత్ ప్రకోష్ఠం ద్వినవాంగులమ్॥ 30

మణి బంధాత్తలాయామం సప్తాంగుల ముదాహృతమ్।
తస్మాన్మధ్యాంగుళిః షడ్భిః పంచభిస్తర్జనీ భవేత్॥ 31

అనామికా తర్జనీవత్ యుగాంగుష్ఠ కనిష్ఠయోః।
అంగులీనాం దీర్ఘమేవం హస్తయోరుభయోరపి॥ 32

నవసప్తాష్ట సప్తర్తు యవమంగుష్ఠ తస్తతమ్।
తత్షడంశే చతుర్భాగం నఖతారమిహోచ్యతే॥ 33

యవద్వయాధికం త్వంశం నఖాయామంతు తీక్ష్ణవత్।
హస్తస్య తలవిస్తారం పంచాగుళం విధీయతే॥ 34

మణిబంధ విశాలోగ్నిః భూతాంశం కూర్పరస్యతు।
షడంశం బాహువిస్తారం సప్తాంశం బాహుమూలకమ్॥ 35

తస్మాదామణిబంధాంతం తరుణవేణు పత్కృశమ్।
హస్త విస్తారమేవంస్యాత్ సప్తాంశం గ్రీవవిస్తృతమ్॥ 36

అగ్రేమూలేతు విస్తారం వస్వంశంస్యాద్యవాధికమ్।
రుద్రాంశం ముఖవిస్తారం కుక్కుటాండ సమాకృతిః॥ 37

భ్రువఃకేశాంతస్య మధ్యం సార్ధంతు ద్వ్యంగులం భవేత్।
భ్రూమధ్యాన్నేత్ర సూత్రాంతం సపాద ద్వ్యంగులం భవేత్॥ 38

పుటాదాస్యావసానంతు సయువైకాంగులం భవేత్।
తదర్ధం గోజిదీర్ఘంతు తదర్ధం తస్యవిస్తృతమ్॥ 39

త్రిభాగం కర్ణవిస్తారం సపాద చతురంశకమ్।
కర్ణదీర్ఘ మితిఖ్యాతం తస్మాన్నాళం ప్రలంబయేత్॥ 40

హస్తి హస్తోపమం పాదం (తతం) భాన్వంగులంభవేత్।
శేషముత్తమ తాలోక్త మార్గేణైవ సమాచరేత్॥ 41

స్త్రీణాం సామాన్యమేతద్ధి విశేష మధునాశృణు।

అధగౌరీలక్షణమ్

గౌరీ వైద్విభుజాశాన్తా ద్విసేత్రా షట్ప్రభాసితా।
కరండ ముకుటోపేతా కిరీట ముకుటాంచితా॥ 42

కిరీట ముకుటోత్సేధ మష్టా దశాంగులాధమవ్।
ఏక వింశాంగులం మధ్యం శ్రేష్ఠం భాను ద్వయాంగుళవ్॥ 43

యవాధికం శిరోనాహాత్ ముకుటమూల విస్తృతవ్।
మూలం సప్తాష్టధాభజ్య భాగోనాగ్ర విశాలకవ్॥ 44

కిరీట ముకుటంచైవం కేశబంధైవ మాచరేత్।
మూలాదగ్రం క్రమాత్క్షీణం కరండమకుటస్యతు॥ 45

పద్మస్య ముకులాకారం ముకుటాగ్రం ప్రకల్పయేత్।
త్రిపంచసప్తనం ద్వైర్వా కరండైస్తు విరాజితవ్॥ 46

చతుష్పారిమ సంయుక్తం నానాపుష్పైర్విరాజితవ్।
హారోపగ్రీవసంయుక్తం ముక్తాదామై రలంకృతవ్॥ 47

కర్ణాకుండల సంయుక్తౌ చతుర్మాత్రోన్నతౌతధా।
మకరం కుండలంవాధ వృత్తకుండల మేవవా॥ 48

కటకైః కటిసూత్రంచ హారోపగ్రీవసంయుతవ్।
బాహుపూరిమ సంయుక్తం భన్నవీరసమంచితవ్॥ 49

యజ్ఞోపవీత సంయుక్తం కేయూరాధ్యాం సుశోభనవ్।
దుకూలవసనా దేవీం శ్యామవర్ణాం చసుస్తనీవ్॥ 50

ఉత్పలం దక్షిణేహస్తే వామహస్తం ప్రలంబితవ్।
ఆ భంగం సమభంగంవా కల్పయేదతి సుందరవ్॥ 51

దక్షిణం సుస్థితంపాదం వామపాదంతు కుంచితవ్।
ఆభంగేతు గుణాంశంతు వేదాంశం సమభంగకే॥ 52

నతమానం సమాఖ్యాతం సూత్రంవక్ష్య యధాక్రమవ్।
లలాట మధ్యాద్వామేతు నేత్రాంతేచ పుటాంతకే॥ 53

హనోర్వామే సమాలంబ్య స్తనయోరంతరే తధా।
నాభేర్దక్షిణ పార్శ్వేతు వామోరు దక్షిణం స్పృశన్॥ 54

అవామ చరణే పార్ష్ణి వామపార్శ్వేతు లంబయేత్।
పాదాంగుష్ఠ ద్వయోశ్చైవాప్యంతరం షోడశాంగులవ్॥ 55

తత్రిభాగైక భాగంతు పార్ష్ణ్యంతర ముదాహృతవ్। 56

ఏవమాభంగ మాఖ్యాతం సమభంగ మథశృణు।
లలాటమధ్యే నాసాగ్రే పాదపాంష్ణ్యోశ్చ మధ్యమే॥ 57

ప్రసార్యం బ్రహ్మసూత్రంతు ద్వ్యంతరంతు ప్రమాయతే।
తత్సూత్రాత్ స్తనయోర్మధ్యం దక్షిణేతు గుణాంగుళమ్॥ 58

తత్సూత్రాత్ దక్షిణేనాభి నీవంద్వ్యంగులకం భవేత్॥ 59

తత్సూత్రాత్ దక్షిణే యోనిమూల మధ్యం యుగాంగుళమ్।
తత్సూత్రాత్ దక్షిణే జానునీవంగుణాంగుళం భవేత్॥ 60

శేషం పూర్వవదుద్దిష్టం గౌరీలక్షణమేవహి।
సరస్వత్యాది శక్తీనాం ప్రాగివైవ ఉక్తంతు లక్షణమ్॥ 61

ఇతి కాశ్యపశిల్పే మధ్యమదశతాళ స్త్రీమాన కథనం నామ షట్పంచాశత్తమః పటలః సమాప్తః॥

మధ్యమదశ తాళము – స్త్రీ మానము

1. మధ్యమదశ తాళమునందు స్త్రీ విగ్రహముల కొలతలు చెప్పబడుచున్నవి. సరస్వతీదేవి, దుర్గాదేవి, ఉమాదేవి, భూదేవి, సప్తమాతృకలు.

2. లక్ష్మీదేవి, జ్యేష్ఠదేవి, వీరందరి విగ్రహముల కొలతలు క్రింద చెప్పబోవు విధముగా తయారుచేయవలయును. శక్తులు ఈశ్వర, బ్రహ్మ, విష్ణువులకు సంబంధించినవారుగా కొనియాడ బడుచున్నారు.

3. మధ్యమదశ తాళమునందలి కొలతలు వారికి తగిన కొలతలగును. ఈశ్వరుని ముక్కు చివరవరకు దేవియొక్క ఎత్తు ఉంచిన ఉత్తమోత్తమ ఫలము నిచ్చును.

4. శివుని స్తనసీమవరకు దేవి యెత్తుంచిన అధమాధమ ఫలమునిచ్చును. ఈ

5. రెండు కొలతలయొక్క అంతరమును 8 భాగములు చేసికొనగా మొత్తము, తొమ్మిది రకములుగా శక్తులయొక్క కొలతలు చెప్పబడినది.

6. ఇట్లు పాదములనుండి ఉష్ణీషమువరకున్న కొలత మరల 9 భాగములు చేసి కొనగా మొత్తము 18 రకములైన కొలతలతో స్త్రీ విగ్రహము చెప్పబడు చున్నది. దానికి తగిన అంశములతో చేసినప్పుడు సిద్ధి కలుగుచున్నది.

7. 3 రకములైన భంగములలోనున్న మూర్తులను, ఆసనమున నున్న మూర్తి, నృత్తమున నున్న మూర్తి, ఇతర మానవమూర్తులను, దేవి యెత్తునుబట్టి సమపాద భంగిమలో స్థానకమూర్తిని చేయవలయును.

8. దుర్గా, జ్యేష్ఠ, లక్ష్మి, యిను దేవతలను, సప్తమాతృకలను, శివలింగము యొక్క మానము ననుసరించి, శిల్పాచార్యులు కల్పింపవలయును.

9. ఈ కొలతలు నిర్ణయించునపుడు శాస్త్రములో జెప్పబడిన జాత్యంశమును గూడ ఉపయోగింపవలయును. శివాలయములో మూల లింగము ననుసరించి గౌరీదేవిని కల్పింపవలయును.

10. స్త్రీమానము ప్రకారము 120 భాగములతో శరీరము కల్పింపవలెను. అందులో ఒక్కొక్కభాగము అంగుళము అందురు. ఆ అంగుళములో 8వ భాగమును యవ అందురు.

11. అట్టి అంగుళముల చేతను, యవలచేతను శరీరము కొలత కొలవబడుచున్నది. ఉమా మొదలైనదేవీ విగ్రహములకు దేవాంగుళముల కొలత ఉపయోగింప బడును.

12. ఉష్ణీషముయొక్క ఎత్తు ఒక అంశము. కేశాంతముయొక్క ఎత్తు మూడంగుళములు. కేశాంతమునుండి యక్షి సూత్రాంతము వరకు నాలుగు అంగుళముల ఆరు యవలు కొలతఉండును.

13. అక్షిసూత్రము నుండి ముక్కుపుటముల చివరివరకు నాలుగున్నర అంశముల దూరము. నాసాపుటము నుండి హన్వంతము వరకు మూడంగుళముల ఆరు యవల దూరముండును.

14. దానికింద గొంతుకయొక్క పొడవు నాలుగంగుళము లుండవలయును. కంఠమునుండి హృదయము వరకును, హృదయమునుండి నాభి వరకును,

15. నాభినుండి యోనివరకును, సమానమైన కొలతలతో నుండును. అనగా ఒక్కొక్కభాగము పదుమూడంగుళముల కొలతకలిగి యుండును. తదుపరి తొడయొక్క పొడవు ఇరువదియారు అంగుళముల పొడవును, జానువు (కాలి ముడుపు—మోకాలి చిప్ప)యొక్క పొడవు నాలుగంగుళములుండును.

16. తొడపొడవుతో సమానముగ జంఘా (కీగాలు) పొడవుండును. అనగా ఇరు వదియారు అంగుళములు. పాదముయొక్క ఎతు నాలుగంగుళములుండును. పాదతలము పొడవు అనగా మడిమనుండి బొటనివ్రేలి చివరివరకు పదునారం గుళముల పొడవుండును.

17. తర్జనీ (చూపుడు వ్రేలు) అంగుష్ఠము (బొటని వ్రేలు) పొడవులు నాలుగున్నర అంగుళముల చొప్పున ఉండును. మధ్యవ్రేలు మూడున్నర యంగుళములు. అనామిక మూడంగుళములుండును.

18. చిటికెన వ్రేలు రెండున్నర యంగుళముల పొడవుండును. ఈ వ్రేళ్లయొక్క వెడల్పులు చెప్పబడుచున్నవి. పండ్రెండు, ఎనిమిది, ఎనిమిదిన్నర, ఏడు, ఆరు యవలతో,

19. మొదటి ప్రవేలినుండి చివరిప్రవేలివరకు అనగా బొటనప్రవేలినుండి చిటికెన ప్రవేలివరకు వెడల్పులు చెప్పబడినవి. ప్రవేలిపొడవు మూడింట రెండువంతులు గోటివెడల్పుగా చెప్పబడినది. గోటియొక్క రూపము ఆయతవృత్తముగా నుండును. అనగా పొడవైన వృత్తము.

20. ప్రవేళ్లయొక్క ముఖములు నఖవ్యాసమునకు సమానముగా నుండును. పాద తలములో ముందు భాగపు వెడల్పు ఆరంగుళములుండును.

21. పాదము మధ్యలో వెడల్పు ఐదంగుళములుండును. పాదము చివర మడిమ యొక్క వెడల్పు నాలుగంగుళములుండును. పాదము గిలకయొక్క విస్తారము ఐదంగుళములుండును.

22. నలక చివరివరకు, పంప్రెండంగుళములును, జంఘామధ్యము ఆరంగుళము లును, జానుమధ్యము ఏడంగుళములును, ఊరుమధ్యము పంప్రెండంగుళము లుండును.

23. కటి (నడుము)యొక్క నెడల్పు ఇరువది నాలుగంగుళములును, యోని పీఠము వెడల్పు ఏడంగుళములుండునట్లు చెప్పబడినది.

24. ప్రకిందికి తిరిగిన రావిచెట్టు ఆకువలె నాలుగంగుళముల వెడల్పుతో యోని భాగముండును. దీని విస్తారముతో సమానముగ ఎత్తునుకూడ కల్పింప వలెను. ఈ భాగమును పుష్టి గాఉండునట్లు చేయవలెను.

25. శోణిదగ్గరి వెడల్పు ఇరువది యంగుళముల ఒక యవ ఉండును. నాభి యొక్క లోపలి వెడల్పు ఆరు యవలుగా చెప్పబడినది.

26. శరీర మధ్యముయొక్క వెడల్పు పదకొండంగుళములని చెప్పబడినది. తదుపరి స్తనముల ప్రకిందుగానున్న యడ్డుకొలత పదమూడున్నర యంగుళములు.

27. రెండు స్తనముల మధ్యదూరము తొమ్మిది అంగుళములు. స్తనములమొదటి బుడిపె రెండు అంగుళములు. స్తనముల ఎత్తు నాలుగున్నర యంగుళములు. దాని అక్షము అర అంగుళము.

28. స్తనాక్షమును, స్తనమును, గుండ్రముగను అందముగను చేయవలయును. రెండు స్తనముల మధ్య దూరములో ఎనిమిది యవల లావుతో భిన్నవీరమను ఆభరణమును అలంకరింపవలయును.

29. తదుపరి పైభాగమైన రెండు చంకలయొక్క మధ్యదూరమును చెప్పు చున్నాడు. అది పదునేడంగుళములని చెప్పబడినది. ఆమొదట రెండు బాహువుల చివరివరకున్న అడ్డుకొలత, ముప్పది ఒక్క అంగుళమని చెప్ప చెప్పబడినది.

30. హిక్కా సూత్రమునకు క్రిందుగా బాహువుయొక్క పొడవు ఇరువదియారం గుళములని చెప్పబడినది. కూర్పరము (చేతిముడుపు) రెండంగుళములుగను, ప్రకోష్ఠము (ముంజేయి) పదునెనిమిది యంగుళములుగను చెప్పబడినది.

31. మణికట్టునుండి అరచేతి చివరివరకు ఏడంగుళములని చెప్పబడినది. అటనుండి మధ్యవ్రేలి చివరివరకు ఆరంగుళములుండును. దాని ప్రక్కనున్న తర్జనీ (చూపుడు వ్రేలు) వ్రేలి పొడవు ఐదంగుళములుండును.

32. అనామిక (ఉంగరపు వ్రేలు) తర్జనితో సమానమైన ఎత్తులోను (అనగా ఐదంగుళములు) బొటన వ్రేలు, చిటికెన వ్రేళ్ళు నాలుగు అంగుళముల పొడవుతో నుండును. ఇట్లు రెండు చేతులకుండు వ్రేళ్ళయొక్క పొడవులు చెప్పబడినవి.

33. వాటియొక్క వెడల్పులు ఎరుసగా, తొమ్మిది, ఏడు, ఎనిమిది, ఏడు, ఆరు, యవలని చెప్పబడినవి. ఇందు ఆరింట నాలుగువంతులు గోటియొక్క పొడవుగా చెప్పబడినది.

34. పొడవునకు రెండు యవ లధికముగా దాని వెడల్పు చెప్పబడినది. అరచేతి వెడల్పు ఐదంగుళములని చెప్పబడినది.

35. మణికట్టు వెడల్పు మూడంగుళములనియు, కూర్పరము వెడల్పు ఐదంగుళ ములనియు, బాహువు వెడల్పు ఆరంగుళములనియు, చంకలదగ్గర ఏడంగు ళములనియు చెప్పబడినది.

36. బాహుమూలము నుండి మణికట్టువరకున్న చేతియొక్క రూపము మంచి సారవంతమైన వెదురుక్రవలె పైనుండి క్రిందకు తగ్గుచువచ్చి యుండ వలెను. ఇది స్త్రీ హస్తముయొక్క పద్ధతి. తదుపరి కంఠమునుగూర్చి చెప్పబడుచున్నది. గ్రీవా విస్తారము ఏడంగుళములని చెప్పబడినది.

37. దానిక్రింది విస్తారము ఎనిమిది యంగుళముల ఒక యవ ఉండును. ముఖముయొక్క వెడల్పు పదునొకండు అంగుళములుండును. ఈ ముఖమును కోడిగుడ్డువలె కోలగా అందముగా దీర్ఘవలయును.

38. రెండు కనుబొమలు కేశాంతముల మధ్యదూరము రెండున్నర అంగుళముల దూరముండును. భ్రూమధ్యము నుండి నేత్రసూత్రాంతము వరకు రెండు అంగుళముల పావు భాగముండును.

39. ముక్కుపుటముల నుండి నోటి చివరివరకు ఉన్న మధ్యదూరము ఒక యంగుళము ఒక యవ ఉండును. బోజి పొడవు దానిలో సగము. దాని వెడల్పు దానిలో సగముండును.

40. కర్ణవిస్తారము మూడంగుళములు, దీని పొడవు నాలుగుంబాతిక యుంగుళములు. అటునుండి కర్ణనాళము క్రవేలాడు చుండును.

41. ఏనుగు తొండమువలె కాలును కల్పింపవలెను. దాని వెడల్పు పండ్రెండంగుళములుండవలెను. మిగిలిన విశేషములు ఉత్తమ దశతాళప్రమాణము ననుసరించి సవరించుకొనవలయును.

ఇది స్త్రీ విగ్రహములకు సామాన్యముగా చెప్పబడు లక్షణము. ఇక విశేషమును వినుము.

గౌరీ లక్షణము

42. గౌరీదేవిని రెండు భుజములతో, శాంతమైన రూపముతో, రెండు కన్నులతో, కరండమకుటముతో గాని, కిరీటమకుటముతోగాని చేయవలయును.

43. కిరీటమకుటముయొక్క ఎత్తు పదునెనిమిది యంగుళములైనచో నధమము, ఇరువదియొక్క యంగుళమైనచో మధ్యమము ఇరువదినాల్గు అంగుళములైనచో శ్రేష్ఠముగా చెప్పబడినది.

44. ఈ కిరీటముయొక్క మొదటి వెడల్పు శిరస్సు వెడల్పుకన్న ఒక యవ అధికముగా నుండవలెను. దీని మూలమును ఏడు, లేక ఎనిమిది భాగములుచేసి, అందులో నొకభాగము వెడల్పు దీని చివరభాగమగునట్లు చేయవలయును.

45. కిరీటమకుటము నైనను, కరండమకుటము నైనను, కేశబంధము నైనను, మూలము నుండి చివరివరకు తగ్గుచునున్న రూపములోనే చేయవలయును.

46. పద్మముయొక్క మొగ్గవలె ముకుటాగ్రమును కల్పింపవలయును. ముకుటమునకు చుట్టును కరండములు కల్పింపవలయును. అవి మూడు, ఐదు, ఏడు తొమ్మిది సంఖ్యలలో నుండవచ్చును.

47. ముకుటమునకు నాలుగువైపుల నాలుగుపూరిములుండవలయును. వానిప్రక్కన పుష్పములుండవలయును. హారములు, ఉపహారములు, ముక్తాదామములు (ముత్తెపుసరులు) అలంకరింపవలయును.

48. రెండు చెవులకు కుండలము లలంకరింపవలయును. అందొక్కక్కటి నాలుగంగుళముల పొడవుండవలయును. అవి మకర కుండలములుగాని వృత్త కుండలములుగా గాని ఉండవచ్చును.

49. కటకములు, (గాజులు) కటి సూత్రములు, హారములు, ఉపహారములు, బాహువులకు పూరిమములు, హృదయముపై ఛన్నవీరము,

50. దానిప్రక్కన యజ్ఞోపవీతము, కేయూరములు, అలంకరింపబడి పట్టువస్త్రములు ధరించిన దేవి శ్యామల వర్ణకాంతితో, సుస్థనియై నిలబడియుండును.

51. కుడిచేత ఉత్పలమును ధరించి, ఎడమచేయి క్రిందికి చాపియుంచి, ఆభంగ ములోగాని, సమ భంగములోగాని, నిలబడినట్లు సుందరముగా కల్పింప వలయును.

52. దక్షిణపాదము సుస్థితముగను, వామపాదము కుంచితముగను ఉంచి నిలబడ వలెను. ఆభంగములో నిలిచినపుడు, మూడంగుళములును, సమభంగములో నిలిచినపుడు, నాలుగంగుళములును,

53. నతమానము చెప్పబడినట్లు తెలియవలయును. ఇక సూత్ర ప్రసారణమును గూర్చి చెప్పబడును.

54. లలాట మధ్యమునుండి, ఎడమవైపుగా నేత్రాంతమును తాకుచూ, పుటాంతము మీదుగా, హనువులకు ఎడమ ప్రక్కనుండి, స్తనముల మధ్యలోనుండి పోవుచు,

55. నాభియొక్క దక్షిణపార్శ్వమును ముట్టి, ఎడమతొడ కుడిభాగమును తాకి, కుడిపాదము పార్ష్ణియొక్క ఎడమవైపు వరకు మధ్యసూత్రము ప్రవేలాడ వలయును.

56. రెండు పాదముల బొటనవేళ్లయొక్క దూరము - పదునారంగుళముల లుండవలయును. అందు మూడింట నొకభాగము పార్ష్ణ్యంతరముగా చెప్పబడినది.

57. ఇట్లు ఆభంగ లక్షణము చెప్పబడిన తరువాత సమభంగమునుగూర్చి వినుము. లలాట మధ్యమునుండి, నాసాగము మీదుగా పాదపార్శ్వముల మధ్యనుండి,

58. బ్రహ్మసూత్రమును ప్రసారముచేసి, కొలతల యంతరము చెప్పబడుచున్నది. ఈ సూత్రము నుండి స్తనముల మధ్యము కుడివైపున మూడంగుళము లుండును.

59. ఈ సూత్రమునకు కుడివైపునుండి, నాభి నీవము రెండంగుళములుండును. ఈ సూత్రమునకు కుడివైపుగా యోనిమూల మధ్యము నాలుగంగుళముల దూరముండును.

60. ఈ సూత్రమునకు కుడివైపుగా, జాను నీవము మూడంగుళములుండును. మిగిలినది పూర్వము చెప్పబడిన కొలతలననుసరించి సవరించుకొనవలయును.

61. సరస్వతీ మొదలైన శక్తులకుకూడ ముందు చెప్పబడిన వేళ్ల లక్షణములను నూహించుకొనవలయును.

కాశ్యపశిల్పము నందు మధ్యమదశ తాళములో స్త్రీమాన కథనమను పేరుగల యేబదియారవ పటలము సమాప్తము.

అథ సప్తపంచాశత్తమః పటలః

అథమ దశతాలమ్

కనిష్ఠం దశతాళన్తు శృణువక్ష్యే ద్విజోత్తమ।
చంద్రాదిత్యాశ్వనౌ చ బుుషింశ్చైవ గుహంతథా॥ 1

ఆర్యం శతమఖం చైవ చండేశ్వర క్షేత్రపాలకమ్।
కనిష్ఠ దశతాలేన కారయేత్తు విచక్షణః॥ 2

కలాధిక శతాంశః స్యాదధమం దశతాలకమ్।
ఉష్ణిష మంగులం ప్రోక్తం కేశమానం గుణాంగులమ్॥ 3

కేశాత్తు హనుపర్యంతం సార్ధ భాన్వంగులం భవేత్।
యుగాంగుల మితిఖ్యాతం కంఠమానం ద్విజోత్తమ॥ 4

హిక్కాదిస్తన సూత్రాంతం సార్ధరవ్యంగులం భవేత్।
స్తనాత్తు నాభిపర్యంతం తత్సమం చేతికీర్తితమ్॥ 5

నాభేస్తు మేఢ్రమూలాంతం సార్ధ ద్వాదశమాత్రకమ్।
మేఢ్రమూలాత్ ఊర్వగ్రం పంచవింశతిమాత్రకమ్॥ 6

వేదభాగంతు జానూస్యాత్ జంఘూచోరు సమాభవేత్।
వేదాంశం చరణోత్సేధం తుంగమేవం విధీయతే॥ 7

ఉష్ణిషాత్ పృష్ఠకేశాంతం సార్ధభాన్వంగళం భవేత్।
ఉష్ణిషాత్పార్శ్వ కేశాంతం పంచాగుల ముదాహృతమ్॥ 8

కేశాంతాద్ధను పర్యంతం త్రిభాగన్తు భాజితే।
కేశాంతా దక్షిసూత్రాంతం వ్యోమాంశ మితివిద్యతే॥ 9

అక్షిసూత్రాత్ పుటాంతంచ పుటాత్ హన్వంతకం తథా।
యవోపేత ద్విమాత్రంతు నేత్రయో రంతరంద్విజ॥
తత్సమం నయనాయామం భూతమాత్రంతు వాఽయతమ్॥ 10

భ్రూమధ్యాదూర్ధ్వ కేశాంతం సప్తదశయవాఃస్మృతాః।
యవం భ్రూమధ్య విస్తార మానుపూర్వ్యాకృశంక్రమాత్॥ 11

షడ్యవం నేత్రవిస్తార మూర్ధ్వవర్మ యవార్ధకమ్।
అధోవర్మతు తత్తుల్యం కరవీరయవం భవేత్॥ 12

నేత్రాయామం త్రిధాకృత్వా ఏకాంశం కృష్ణమండలమ్।
కృష్ణమండల మధ్యేతు జ్యోతిర్మండలకం యవమ్॥ 13

యూకమానేన దృష్టిఃస్యాత్ జ్యోతిర్మండల మధ్యమే।
అధోవర్మణితత్రత్త సూత్రం కుర్యాద్విశేషతః॥ 14

తస్యకేశాంతయోర్మధ్యే భ్రూస్థితి ర్బాల చంద్రవత్।
కర సాగంచ కరంచ ఉత్తమం దశతాలవత్॥ 15

ఘ్రాణమూలస్య విస్తారం యవమాత్ర ముదాహృతమ్।
నాసికాగ్ర విశాలంతు వ్యోమాంగుల ముదాహృతమ్॥ 16

అధరోష్ఠస్య చాయామం పక్ష్మాంగుల ముదాహృతమ్।
తదర్ధం తస్యవిస్తారం చిబుకంతు యవాంగుళమ్।। 17

విస్తారం తత్సమం విద్యా న్నిమ్నమర్ధ యవంభవేత్।
తస్మాదధర నిష్క్రాంతం యవోనవ్యోమ మాత్రకమ్॥ 18

గ్రీవామూల విశాలంతు వస్వంగుల ముదాహృతమ్।
గ్రీవ ఒగ్రస్యతు విస్తారం సార్ధ సప్తాంగులం భవేత్॥ 19

వక్షః స్థలస్య విస్తారం సప్తత్రింశతి మాత్రకమ్।
పంచవింశతి మాత్రంతు బాహుదీర్ఘ ముదాహృతమ్॥ 20

ఆయామంతు ప్రకోష్ఠస్య ఏకోనవింశ దంగులమ్।
తస్మా దామధ్యమగ్రాంతం సార్ధద్వాదశ మాత్రకమ్॥ 21

తదర్ధంతు తలాయామం శేషమర్ధాంగులాయతమ్।
అంగుష్ఠస్యతు దీర్ఘంతు అష్టాదశయవాః స్మృతాః॥ 22

సార్ధవేదాంగులంప్రోక్తం అనామాయామ్తు దీర్ఘకమ్।
తధైవ తర్జనీదీర్ఘం కనిష్ఠాయా యుగాంశకమ్॥ 23

ధర్మాబ్ధి వసుషట్‌భూత మంగుష్ఠాది తద్యవమ్।
తన్మూలేఒష్టాంశ హీనంతు శేషమగ్ర విశాలకమ్॥ 24

అగ్రవ్యాసేన భూతాంశే వేదాంశం నఖవిస్తృతమ్।
విస్తారాత్ పాదమాధిక్యం నఖాయామ ముదాహృతమ్॥ 25

అంగుష్ఠేతు ద్విపర్వస్యా దన్యేషాంతు త్రిపర్వకమ్।
తలమధ్యేగ్న రేఖాభిః శూలాభం పార్శ్వవత్తలే॥ 26

తలమూల ప్రదేశస్యఘనం కోలకముచ్యతే!
అష్టాంశ హీనమగ్రంతు ఘన(కర) మిత్యభిధీయతే॥ 27

తలాయామ సమంజ్ఞేయం తలస్యైవతు విస్తృతమ్।
మణిబంధస్య విస్తారం త్రిమాత్రం ద్వియవాధికమ్॥ 28

ప్రకోష్ఠమూల విస్తారం సార్ధభూతాంశ ముచ్యతే।
బాహ్యాగస్యతు విస్తారం సార్ధషణ్మాత్ర ముచ్యతే॥ 29

బాహ్యోర్మధ్య విశాలంతు సప్తాంగుల ముదాహృతమ్।
బాహుమూల విశాలంతు సప్తాంగుల ముదాహృతమ్॥ 30

బాహుపర్యంత విస్తారం అష్ట త్రింశంశాగులం భవేత్।
ద్వావింశ దంశం సంప్రోక్తం కక్ష్యయోరంతరాయతమ్।
హృదయావధి విస్తార మష్ట దశాంగులం భవేత్॥ 31
హిక్కాసూత్రాత్ కక్ష్యంతం వస్వంగుల ముదాహృతమ్।

షడ్యవం నాభివిస్తారం నిమ్న మర్ధయవం భవేత్।
స్తనమండల విస్తార మర్ధాంగుల ముదాహృతమ్॥ 32

చూచుకం ద్వియవం ప్రోక్తం ముత్సేధం తత్సమమ్॥ 33
ఉదరస్యతు విశాలంతు సప్తదశాంగులం భవేత్।

శ్రోణిప్రదేశ విస్తారం అష్టాదశాంగులం భవేత్॥ 34
స్తనద్వయాక్ష యోరంతం సార్ధద్వాదశ మాత్రకమ్।

ముష్కాయామంతు వేదాంశం విస్తారం చైవతత్సమమ్॥ 35
లింగం పంచాగుంలా యామం తదగ్రం ముకులోపమమ్॥

కటిప్రదేశ విస్తారం షడ్యవాష్ట దశాంగులమ్॥ 36
ఊరుమూల విశాలంతు సార్ధాష్టమాత్రముచ్యతే।

ఉర్వగస్య విశాలంతు సార్ధనందాంగులం భవేత్॥ 37
జానుమధ్య విశాలంతు సార్ధషణ్మాత్ర ముచ్యతే।

జంఘామూల విశాలంతు సార్ధషణ్మాత్రముచ్యతే॥ 38
నలకాయాస్తు విస్తారం సార్ధవేదాంగులం భవేత్।

అంఘ్రితలాగ్ర విస్తారం కౌశికాంగుల ముచ్యతే॥ 39
తలమధ్య విశాలంతు భూతాంగుల ముదాహృతమ్।

పాదాంగుష్ఠస్య చాయామం చతుర్మాత్ర ముదాహృతమ్॥ 40
తస్యాగాత్తు గుల్ఫమధ్యాంతం సార్ధద్వాదశ మాత్రకమ్।

తర్జన్యాస్తు దీర్ఘాంతం చతుర్మాత్రం యవాధికమ్॥ 41
మధ్యాంగులం తత్తుల్యం వేదాంశంతు అనామికమ్।

కనిష్టికాయా దీర్ఘాంతు సార్ధ మగ్న్యంగులంభవేత్॥ 42
సప్తాష్ట నవధర్మంచ త్రయోదశ యవం క్రమాత్।

కనిష్ఠాద్యంగులీ నాంతు విస్తారం ప్రవిధీయతే॥ 43
అగ్రమూల సమంప్రోక్తం విస్తారంతు త్రిభాజితే।

ద్విభాగం నఖవిస్తారం తత్తుల్యాయామ వర్తులమ్॥ 44
తలాగ్రాంగుష్ఠస్యమూలేతు, ద్విమాత్రంతు ఘనంభవేత్।

కనిష్ఠా యాస్తుమూలేతు ఘనంనవ యవం భవేత్॥ 45
లక్ష్మ్యాత్ పార్శ్వంతరం భాగం పార్శ్వోత్సేధంచ తత్సమమ్।
ణ్ణి ణ్ణి

పృష్ఠమండల విస్తారం పాదోనం నవమాత్రకమ్॥ 46
వక్షఃస్థలే పరేవ్యాసం పంచవింశతి మాత్రకమ్।

కక్ష్యయో రంతరం పృష్ఠే చతుర్వింశతి మాత్రకమ్॥ 47
అత్రానుక్తంతు యత్సర్వ ముత్తమం దశతాలవత్।

ఏషాం లక్షణమాఖ్యాతం తేషా, పూర్వవదాకృతిః॥ 48

ఇతి కాశ్యపశిల్పే అధమ దశతాలంనామ సప్తపంచాశత్తమః పటలః॥

ఆధమదశ తాళ లక్షణము

1. కనిష్ఠదశ తాళము వివరము చెప్పబడుచున్నది. ద్విజోత్తముడైన కశ్యపుడా! వినుము. చంద్రుడు, సూర్యుడు, అశ్వనీ దేవతలు, ఋషులు, సుబ్రహ్మణ్యుడు మరియు,

2. అర్యముడు, ఇంద్రుడు, చండేశ్వరుడు, క్షేత్రపాలకుడు, మొదలైన దేవతలను కన్యసదశ తాళముతో చేయవలెను.

3. ఈ అధమదశ తాళమునకు (116) నూటపదహారు అంశములుండవలెను. అందు ఉష్ణీషమొక యంగుళమనియు, కేశమానము మూడంగుళములనియు దెలియవలయును.

4. కేశముల నుండి హనువుల పర్యంతము పెండ్రెండున్నర అంగుళములుండును. కంఠము నాలుగంగుళము లుండును.

5. హిక్కానుండి స్తన సూత్రీము చివరవరకు పండ్రెండున్నర అంగుళము లుండును. స్తనముల నుండి నాభివరకును, పండ్రెండున్నర అంగుళములే యుండునని చెప్పబడినది.

6. నాభినుండి మేఢ్రమూలము వరకు పండ్రెండున్నర అంగుళములని చెప్ప బడెను. మేఢ్రమూలము నుండి, ఊర్వగ్రము వరకు (తొడ చివరివరకు) ఇరువది యైదంగుళములుగా చెప్పబడినది.

7. జానువు నాలుగు భాగములు, జంఘ ఇరువది యైదంగుళములు. చరణము నాలుగు భాగములు అని చెప్పటతో మొత్తము ఎత్తు చెప్పబడినది.

8. ఉష్ణీషము నుండి, వెనుకవైపు కేశాంతము వరకు, పండ్రెండున్నర యంగుళ ములుండును. ఉష్ణీషమునుండి పార్శ్వకేశాంతము ఐదంగుళములుగా చెప్ప బడినది.

9. కేశాంతము నుండి హనువుల వరకు మూడు భాగములు చేసికొనవలెను. అందులో కేశాంతమునుండి అక్షిసూత్రాంతము వరకు ఒక భాగము.

10. అక్షిసూత్రము నుండి పుటాంతము వరకు ఒక భాగము. పుటముల నుండి హన్వంతమువరకు ఒక భాగము చేయవలయును. రెండు కనుల మధ్యంతరము రెండంగుళముల ఒక యవ. ఒక్కొక్క కన్నుకొలతకూడ అంతే యుండును. కనుబొమ కొలత ఐదంగుళములు.

11. కనుబొమల మధ్యనుండి కేశాంతము వరకు, నున్న పొడవు పదునేడుయవల దూరముండును. కనుబొమ మధ్యలో లావు ఒక యవ. కనుబొమ క్రమముగా తగ్గుచు ఉండును.

12. నేత్రముయొక్క వెడల్పు ఆరు యవలు. అందు పై రెప్ప ఒకటిన్నర యవ. క్రిందిరెప్ప దానితో సమానముగ నుండును.

13. కంటి వెడల్పును మూడు భాగములుచేసి, ఒక భాగమును కృష్ణమండలము (నల్లగుడ్డు)గా చేయవలయును. ఆ నల్లగుడ్డు మధ్యలో జ్యోతిర్మండలము ఒక యవ ప్రమాణము చేయవలయును.

14. దానిలో ఒక యూక ప్రమాణముతో దృష్టిని పెట్టవలయును. అది జ్యోతిర్మండలమునకు మధ్యలో నుండవలయును. నేత్రసూత్రము అనుదానిని రెండుకన్నుల క్రిందిరెప్పలను తాకుచున్నట్లు చేయవలయును.

15. నేత్రసూత్రమునకు కేశాంతమునకు మధ్యలో కనుబొమ్మలను బాలచంద్రుని వలె తీర్చవలయును. కర్ణ స్థానమును, కర్ణమును ఉత్తమదశ తాళములో చెప్పబడినట్లు చేయవలయును.

16. ముక్కుయొక్క మూలము ఒక యవ యుండునట్లు చేయవలయును. ముక్కు చివరియొక్క వెడల్పు ఒక యంగుళముండునట్లు చేయవలయును.

17. క్రింది పెదవియొక్క వెడల్పు రెండంగుళములని చెప్పబడెను. దీని లావు ఈ కొలతలో సగముండవలయును. చిబుకము ఒక యంగుళముమించిన ఒక యవ యుండును.

18. దాని వెడల్పు పొడవుతో సమానముగా నుండును. మధ్యలోనున్న లోతు అర్ధ యవ యుండును. దీనిమించినుండి క్రిందిపెదవి క్రిందిభాగము ఏడు యవల పొడవుండును. (ఒక యంగుళమునకు ఒక యవ తక్కువ).

19. కంఠముయొక్క మొదటి వెడల్పు ఎనిమిది అంగుళములని చెప్పబడినది. కంఠముయొక్క చివర ఏడున్నర అంగుళముల వెడల్పుండును.

20. వక్షఃస్థలముయొక్క విస్తారము ముప్పది యేడంగులములుండును. బాహువు యొక్క పొడవు ఇరువది యైదంగుళములుండును.

21. ప్రకోష్ఠముయొక్క పొడవు పందొమ్మిది యంగుళము లుండును. అటనుండి మధ్యక్రిందికి చివరివరకు పండ్రెండున్నర యంగుళములుండును.

22. అరచేతి వెడల్పు వీనిలో సగముండును. లావు అర్ధ అంగుళముండును. బొటనవ్రేలి పొడవు పదునెనిమిది యవలుండును.

23. అనామిక పొడవు నాలుగున్నర యంగుళములుండును. అల్పా తర్జనియొక్క పొడవును, కనిష్ఠికయొక్క పొడవును సమానముగ నాలుగంగుళములే యుండును.

24. ఈ ప్రదేశమొక్క మొదట లావులు, పది, యెనిమిది, యెనిమిది, ఆరు, ఐదు, ఐదు యవల చొప్పున ఉండును. చివరలు ఈ కొలతలలో ఎనిమిదవభాగము తగ్గియుండును.

25. ప్రదేశి చివరి వెడల్పులో ఐదింట నాలుగువంతులు గోటియొక్క విస్తారముగా చెప్పబడినది. విస్తారమునకు పావు అధికముగా గోటి పొడవు చెప్పబడినది.

26. బొటనప్రదేశికి రెండు పర్వములును, అంగుష్ఠమునకు రెండు పర్వములును, మిగిలినవానికి మూడు పర్వములును చెప్పబడినవి. (పర్వమనగా కణుపు) హస్త తలమునకు మధ్యలో రేఖలు శూలముల వలె ఉండును.

27. హస్తతల మూల ప్రదేశముయొక్క లావు ఆరంగుళములు. దాని చివర యెనిమిదవ వంతు తగ్గియుండును.

28. అరచేయి పొడవునకు సమానముగా వెడల్పుకూడ ఉండును. మణికట్టు యొక్క వెడల్పు మూడంగుళముల రెండు యవలు.

29. ప్రకోష్ఠముయొక్క మూలము ఐదున్నర యంగుళములు. బాహువుయొక్క మొదటి వెడల్పు ఆరున్నర యంగుళములు.

30. బాహువు మధ్యవెడల్పు ఏడంగుళములు. బాహుమూలము వెడల్పుకూడ ఏడంగుళములే యుండును.

31. రెండు బాహువుల చివరివరకు ఉన్న వైశాల్యము ముప్పది యెనిమిది యంగుళములు. రెండు చంకల మధ్య వైశాల్యము ఇరువది రెండంగుళములు. హృదయము మొదుగానున్న మధ్య వైశాల్యము పదునెనిమిది అంగుళములు.

32. హిక్కా సూత్రము నుండి కక్షాంతము వరకు ఎనిమిదంగుళముల దూర ముండును. నాభియొక్క వెడల్పు ఆరు యవలు. దాని లోతు అర్ధ యవ. స్తన మండల విస్తారము అర్ధాంగుళము.

33. స్తనముయొక్క బుడిపె రెండు యవలు. స్తనముల ఎత్తు రెండు యవలు. ఉదరముయొక్క వెడల్పు పదునేడు అంగుళములు.

34. శ్రోణి ప్రదేశము దగ్గర వెడల్పు పదునెనిమిది యంగుళములు. రెండు స్తనముల అక్షముల మధ్యభాగము పంప్రడెండున్నర అంగుళములు.

35. ముష్కాయామము నాలుగంగుళములు, దాని విస్తారముకూడ అంతే యుండును. లింగము ఐదంగుళముల పొడవుండును. దాని చివర మొగ్గవలె ఉండును.

36. కటియొక్క వెడల్పు పదునెనిమిది యంగుళముల ఆరు యవలు. ఊరు మూలము ఎనిమిదిన్నర యంగుళములుండును.

37. ఊరువు చివరి వెడల్పు తొమ్మిదిన్నర అంగుళములు. జానువు మధ్య వెడల్పు ఆరున్నర యంగుళములు.

38. జంఘా మూలము ఆరున్నర యంగుళములు. నలకా విస్తారము నాలుగున్నర యంగుళములుండును.

39. పాదతలముయొక్క చివరి విస్తారము ఆరున్నర యంగుళములుండును. పాద తలముయొక్క మధ్య విస్తారము ఐదంగుళము లుండును.

40. పాదాంగుష్ఠముయొక్క పొడవు నాలుగంగుళములు.

41. దాని చివరనుండి గుల్ఫమధ్యము వరకు పండ్రెండున్నర యంగుళములుండును. తర్జనీ ప్రదేశియొక్క పొడవు నాలుగంగుళముల ఒక యవ.

42. మధ్య ప్రదేశి పొడవు దీనితో సమానముగా నుండును. అనామిక నాలుగంగు ళముల పొడవుండును. కనిష్ఠిక మూడున్నర యంగుళముల పొడవుండును.

43. ఈ ప్రదేశ్లయొక్క వెడల్పులు ప్రమముగా కనిష్ఠికనుండి లెక్కించినచో ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, పదమూడు యవలుండును.

44. ఈ ప్రదేశ్ల గోళ్ల వెడల్పులు ఆయా ప్రదేశ్ల చివరిభాగముల విస్తారములో మూడింట రెండు వంతులుండును.

45. అంగుష్ఠమూలము దగ్గర హస్తతలము రెండంగుళముల లావుండును. కనిష్ఠికయొక్క మొదట తొమ్మిది యవల లావుండును.

46. చీలమండల ప్రక్కభాగము దానియెత్తుతో సమానముగ నుండును. పుడిమ యొక్క విస్తారము ఎనిమిది ముప్పావు యవలుండును.

47. పక్షస్థలమునకు వెనుకవైపు శరీరవ్యాసము ఇరువదియైదంగుళములుండును. అట్లే దానికి మీద రెండు చంకలమధ్యభాగము ఇరువది నాలుగంగుళము లుండును.

48. ఇక్కడ చెప్పబడిన కొలతలన్నియు, ఉత్తమదశ తాళములోని కొలతల ననుసరించి సర్దుకొనుచు చేయవలయును.

కాశ్యప శిల్పశాస్త్రమునందు అధమదశ తాళమను పేరుగల యేబదిఏడవ పటలము సంపూర్ణము.

ఉత్తమ నవతాల లక్షణమ్

అధ అష్ట పంచాశత్ తమః పలః

ఉత్తమం నవతాలంతు శృణుష్వైకాగ్రమానసః।
వసవశ్చాష్ట మూర్తింశ్చ విద్యేశాం ల్లోకపాలకాన్॥ 1

అన్యాశ్చ దేవతాశ్చైవ నవతాలోత్తమే కురు।
సద్వాదశం శతం భాగం బేరమానే విభాజితే॥ 2

ఉష్ణీషం చైకభాగేన కేశాంతంతు గుణాంగులమ్।
కేశాంతా దక్షిసూత్రాంతం వేదమాత్రం విధీయతే॥ 3

తస్మాదాపుట సీమాంతం హన్వంతం వేదమాత్రకమ్।
కంఠమానంతు వేదాంశం భాన్వంశం హృదయావధి॥ 4

హృదయాన్నాభి సీమాంతం, తధాద్వాదశ మాత్రకమ్।
నాభ్యాది మేఢ్రమూలాంతం భానుమాత్రం విధీయతే॥ 5

ఊరుదీర్ఘం చతుర్వింశ దశం జానూయుగాంశకమ్।
జంఘాదీర్ఘం చోరుతుల్యంస్యా ద్వేదాంశం చరణోదయమ్॥ 6

హిక్కాధో బాహుదీర్ఘంస్యా చ్చతుర్వింశతి భాగతః।
ద్విర్నవాంశం ప్రకోష్ఠంస్యాత్ రసాంశంతు తలాయతమ్॥ 7

తస్మాన్మధ్యాంగులా యామం షడంగులముదాహృతమ్।
అధమం దశ తాలోక్త మార్గేణ శేషమాచరేత్॥
తస్మాదవ యవార్ధంచ అంగం ప్రత్యంగమాచరేత్।
మానమేవం సమాఖ్యాతం లక్షణం కథితం పురా॥ 9

ఇతి కాశ్యసశిల్పే ఉత్తమ నవతాలం నామఅష్టపంచా శత్తమః పటలః॥

ఉత్తమ నవతాళ లక్షణము

1. ఉత్తమ నవతాళ లక్షణమును ఏకాగ్ర మనస్కుడవై వినుము. అష్టవసువు లను, అష్టమూర్తులను, విద్యేశులను, లోకపాలకులను,

2. ఇతరములైన దేవతామూర్తులను, ఉత్తమ నవతాళములో చెప్పబడిన కొలతల ప్రకారము చేయుము. మొదట ప్రతిమ ఎత్తును నూట పండ్రెండు అంగుళములుగా విభజింపవలయును.

3. అందు ఉష్ణీషమొక భాగము, ఉష్ణీషమునుండి, కేశాంతము వరకు మూడు భాగములు, కేశాంతమునుండి అక్షిసూత్రాంతము వరకు నాలుగు భాగములు తీసికొనవలయును.

4. నేత్రసూత్రము నుండి నాసాపుటము చివరివరకు నాలుగు భాగములు, నాసాపుటము నుండి హన్వంతము వరకు నాలుగు భాగములు, అక్కడనుండి రొమ్మువరకు పండ్రెండంగుళములుండును.

5. హృదయము నుండి నాభిసీమ వరకు పండ్రెండంగుళములు. నాభినుండి మేఢ్రమూలము వరకు, కూడ పండ్రెండంగుళములే యుండవలయును.

6. తొడ పొడవు ఇరువది నాలుగంగుళములు. మోకాలిచిప్ప నాలుగంగుళములు. పిక్క పొడవు తొడతో సమానము. పాదము ఎత్తు నాలుగంగుళములు.

7. హిక్కకు దిగువ బాహువుయొక్క దీర్ఘము ఇరువది నాలుగంగుళములు. ముంజేయి పదునెనిమిది యంగుళములు. అరచేతి వెడల్పు పదిరెండంగుళము లుండును.

8. హస్తమునుండి నడిమ్రవేలి పొడవు ఆరంగుళములు. మిగిలిన అంశము లన్నియు, అధమ దశ తాళమునందు చెప్పబడినట్లు చేయవలయును.

9. అంగ ప్రత్యంగముల కొలతలు మాత్రము చెప్పబడినవి. కాని లక్షణములు ఆయా ప్రతిమల ననుసరించి చెప్పబడినట్లు చేయవలయును.

కాశ్యప శిల్పశాస్త్రమునందు ఉత్తమ నవతాళమను పేరుగల ఏబది ఎనిమిదవ పటలము సంపూర్ణము.

మధ్యమ నవతాల లక్షణమ్

అథ ఏకోనషష్టితమః పటలః

మధ్యమం నవతాలంతు వక్ష్యే సంక్షేపతః క్రమాత్।
యక్షాప్సరో గణాశ్చైవ అస్తమూర్తి మరుద్గణాః॥

మధ్యమం నవతాలేన కర్తవ్యం ద్విజసత్తమ।
అష్టోత్తర శతాంశంతు ప్రతిమోచ్ఛంతు విభాజితే॥ 2

ఉష్ణిషం వ్యోమభాగేన కేశం పాదోన కానలమ్।
కేశాంతాన్నేత్ర సూత్రాంతం చతుర్భాగం యవోనకమ్॥ 3

పుటాంతం చైవ తత్తుల్యం హన్వంతంచ తథాభవేత్।
పాదోన చతురంశంతు గ్రీవమాన ముదాహృతమ్॥ 4

త్రియవోనంతు భాన్వంశం హిక్కాదా హృదయావధి।
తస్మాన్నాభి పర్యంతం మేఢ్రాంతంతు తదంశకమ్॥ 5

పాదాధిక గుణోపేతం వింశాంశం చోరు దీర్ఘకమ్।
జానుగ్రీవ సమంతుంగం జంఘాచోరు సమాభవేత్॥ 6

జానుతుల్యం తలోత్సేధం బాహుశ్చోరు సమోభవేత్।
సప్త దశాంగులం ప్రోక్తం ప్రకోష్ఠస్యతు దీర్ఘకమ్॥ 7

షడంశంచ యవోనంతు తలాయామం కరస్యతు।
తత్సమం మధ్యమాయామం శేషంయుక్త్యా సమాచరేత్॥ 8

ఇతి కాశ్యపశిల్పే మధ్యమ నవతాలకం నామ ఏకోనష్టితమః పటలః

మధ్యమ నవతాల లక్షణము

1. క్రమముగా మధ్యము నవతాల లక్షణమును కల్పత్తముగా చెప్పెదను. యక్షులను, అప్సరసలను, అస్త్రవిద్యామూర్తులను మరుద్గణమును,

2. ఓ బ్రాహ్మణ శ్రేష్ఠ! కశ్యపా! మధ్యమ నవతాళము ననుసరించియే చేయవలయును. ప్రతిమయొక్క ఎత్తు నూటయెనిమిది యంగుళములుగా తీసికొనవలయును.

3. అందు ఉష్ణీషము ఒక భాగముతోను, కేశములవరకు రెండంగుళముల ఆరు యవలతోను, కేశాంతమునుండి నేత్రసూత్రమువరకు మూడంగుళముల ఏడు యవలతోను ప్రతిమా నిర్మాణము చేయవలయును.

4. నాసికాగ్రము వరకు కూడ అంతే ప్రమాణము. ముక్కు చివరనుండి హనువు చివరవరకుకూడ అంతే కొలతయుండును. మెడ పొడవు నాలుగంగుళములకు రెండు యవలు తక్కువ ఉండవలయును.

5. హిక్కా సూత్రము నుండి హృదయమువరకు పదునొకండంగుళముల అయిదు యవలుండును. హృదయమునుండి నాభివరకు, నాభినుండి మేఢ్రాంతము వరకు, కూడ పైకొలతయే యుండును.

6. తొడయొక్క పొడవు ఇరువది మూడంగుళముల మూడు యవ లుండును. మోకాలు మెడ ఎత్తుతో సమానము. పిక్క పొడవు తొడతో సమానముగా నుండవలయును.

7. పాదతలము పొడవు మోకాలు పొడవుతో సమానము. భుజము ఎత్తు తొడ పొడవు సమము. ముంజేతి పొడవు పదునేడంగుళములుండును.

8. అరచేతి పొడవు ఐదంగుళముల యేడు యవలు. నడిమివ్రేలు దానితో సమానముగా నుండవలయును. మిగిలినవ్రేళ్లు పై శాస్త్రములో చెప్పినట్లు ఆలోచించి యుక్తిగా చేయవలయును.

కాశ్యప శిల్పశాస్త్రమునందు మధ్యమ నవతాళమను పేరుగల యేబది తొమ్మిదవ పటలము సంపూర్ణము.

అధాధమ నవతాల లక్షణమ్

అథ షష్టితమః పటలః

అధమం నవతాలస్య లక్షణం వక్ష్యతేఽధునా।
విద్యాధర గణాశ్చైవ అసురాశ్చ తథైవచ॥ 1

పితరః సిద్ధగంధర్వా నవతాలోత్త మేనతు।
సవేద శతభాగంతు కౌతుకోచ్చే విభాజితే॥ 2

ఉష్ణిషోచ్ఛ్రం త్రిపాదం స్యాత్కేశం సార్ధద్విభాగతః।
కేశాంతాన్నేత్ర సూత్రాంతం పాదోన చతురంశకమ్॥ 3

తస్మాన్నేత్రాద్ధ హన్వంతమాననం స్యాత్తధోదితమ్।
సార్ధత్రయాంగులం గ్రీవా మానమిత్య భిధీయతే॥ 4

సపాద రుద్రభాగం హిక్కా దాహృదాయాంతకమ్।
తస్మాన్నాభ్యంతరం తద్వత్ మేఢ్రమూలాంతరం తధా॥ 5

ఊరుదీర్ఘంతు ద్వావింశమాత్రమేవ విధీయతే।
గ్రీవాయతం తలంజానూ తుల్యం జంఘోరు సదృశమ్।

బాహుదీర్ఘం చోరుసమం ప్రకోష్ఠంషోడశాంగుళమ్॥ 6

తల దీర్ఘంతు భూతాంశం తత్సమం మధ్యమాంగుళమ్।
శేషం యుక్త్యాతు కర్తవ్యం సర్వాంగంతు విధీయతే॥ 7

ఇతి కాశ్యపశిల్పే ఽధమ నవతాలం నామషష్ఠితమః పటలః

అధమ నవతాళ లక్షణము

1. ఇప్పుడు అధమ నవతాళ లక్ష్ణమము చెప్పబడుచున్నది. విద్యాధరులు, అసురులు అట్లే

2. పితృదేవతలు, సిద్ధులు గంధర్వులును, నవతాళము నందలి అధమపద్ధతి కొలతలతో నిర్మింపబడవలెను. ప్రతిమయొక్క ఎత్తు నూటనాలుగంగుళ ములుగా విభజింపబడినది.

3. ఉష్ణీషము ఎత్తు ఆరు యవలు. ఉష్ణీషమునుండి కేశముల వరకు రెండు న్నర యంగుళములు. కేశముల నుండి అక్షిసూత్రము వరకు మూడంగుళ ముల ఆరు యవలు కొలతతో చేయవలయును.

4. నేత్రసూత్రమునుండి ముక్కుపుటమువరకు, ముక్కుపుటనుండి హన్వంతము మూడున్నర యంగుళములే యుండును. గ్రీవామానము కూడ మూడంగుళ ముల నాలుగు యవలుండును.

5. హిక్కానుండి హృదయము వరకు పదకొండంగుళముల రెండు యవలు. హృదయమునుండి నాభివరకు, నాభినుండి మేఢ్రమూలము వరకు కూడ నంతే కొలతయుండును.

6. ఊరు దీర్ఘము ఇరువది రెండంగుళములు. మెడ జానుతుల్యము. జంఘ ఊరు సదృశము. బాహువుల దీర్ఘము ఊరువులతో సమానము. ముంజేయి పదునారంగుళములు ఉండును.

7. పాదముయొక్క అడుగుభాగము యొక్క విస్తారము అయిదంగుళములు. మధ్యమాంగుళము దానితో సమానము. మిగిలిన యవయవములన్నియు యుక్తిచేతను, పై జెప్పిన తాళమానములననుసరించియు, చేయవలయును.

కాశ్యప శిల్పశాస్త్రము నందలి అధమ నవతాళ లక్ష్ణమను పేరుగల ఆరువది యవ పటలము సంపూర్ణము.

అథ అష్టతాళ లక్షణమ్

ఆథఏకషష్ఠితమః పటలః

అథవక్ష్యే విశేషేణ అష్టతాలం విధింపరమ్।
శతాంశం మధ్య (మర్త్య) బింబోచ్చ ముష్ణీషంతు శివాంశకమ్॥ 1

సార్ద్ధ ద్వ్యంశంతు కేశాంతం కేశాంతాత్ హనుసీమకమ్।
పాదోనైకాదశ భాగంస్యాత్ తత్త్రిభాగం విభాజతే॥ 2

శివాంశం త్వక్షి సూత్రాంతం పుటాంతంచైవ తత్సమమ్।
పుటాద్ధన్వంత కంశేషం సార్ద్ధత్ర్యంశం గళోదయమ్॥ 3

హిక్కాది హృదయాంతంతు పాదోనైకా దశాంశకమ్।
నాభ్యంతం చైవతత్తుల్యం మేఢ్రమూలాంతకం తథా॥ 4

సార్ద్ధత్రిసప్తభాగంతు ఊరుదీర్ఘ ముదాహృతమ్।
జానూకంఠ సమంతుంగం జంఘాచోరు సమాభవేత్॥ 5

జానుతుల్యం తలోత్సేధం బాహుశ్చోరు సమాయుతః।
ప్రకోష్ఠంతు కలాంశంస్యాత్ సార్ద్ధభూతాంగులంతలమ్॥ 6

త్రిపంచమాత్ర మిత్యుక్తం హస్తస్యతు తలాయుతమ్।
తదర్ద్ధం మధ్యమాంగుల్యం శేషంత్రిపాగ పరోదితమ్॥
అత్రానుక్తంతు యత్సర్వం కన్యసదృశతాలవత్॥ 7

ఇతి కాశ్యపశిల్పేఽష్ట తాలంనామ ఏకషష్టతమః పటలః।

అష్టతాళ లక్షణము

1. తరువాతిదైన అష్టతాళ ప్రతిమా లక్షణమును జెప్పచున్నాను. ప్రతిమ యొక్క ఎత్తు నూరంగుళముల మానము కలిగియుండవలెను. ఉష్ణీషము ఒక భాగము.

2. తలవెంట్రుకలనుండి తలవరకు రెండంగుళముల నాలుగు యవలు. అక్కడ నుండి హనుసీమ వరకు పది అంగుళముల ఆరు యవలుండును. ఆ ముఖ భాగమును మూడు సమభాగములుగా విభజింపవలయును.

3. అక్షి సూత్రము వరకు ఒక భాగము, ముక్కుపుటవరకు ఒక భాగము, హనువువరకొక భాగము. అక్కడనుండి హృదయము వరకు (అనగా కంఠము) మూడంగుళముల నాలుగు యవ లుండును.

4. హిక్కా నుండి హృదయము వరకు, పావుతక్కువ పదకొండు అంగుళములు. అక్కడ నుండి నాభివరకు, నాభినుండి మేఢ్రమూలమువరకుకూడ పొడవు అంతే యుండును.

5. ఊరువు పొడవు ఏడు అంగుళముల నాలుగు యవలు. మోకాలిచిప్ప పొడవు కంఠము పొడవుతో సమానము. అనగా మూడంగుళముల నాలుగు యవలు. జంఘ ఊరువుతో సమము.

6. పాదతల వైశాల్యము జానువుతో సమము. బాహువు ఊరువుతో సమానము. ప్రకోష్ఠము పదునారు అంగుళములు.

7. హస్తతల వైశాల్యము పదునైదు అంగుళములు. మధ్యమాంగుళి దానిలో సగము. మిగిలినవి ఇక్కడ చెప్పనివి అధమ దశతాళము ననుసరించి చేయ వలయును.

కాశ్యప శిల్పశాస్త్రమునందు అష్టతాళమను పేరుగల అరువది ఒకటవ పటలము సంపూర్ణము.

అథసప్తతాళ లక్షణమ్

అథద్విషష్ఠతమః పటలః

అథవక్ష్యే విశేషేణ సప్తతాల విధింపరమ్।
పిశాచ ప్రతిమోత్సేధం సాష్ట్యంశకం భవేత్॥ 1

ఉష్ణీషం అర్ధభాగేన కేశాంతం శశిభాగయా।
సార్ధ ద్వ్యంశంతు నేత్రాంతం సార్ధాగ్న్యంశం పుటాంతకమ్॥ 2

చిబుకాంతం చ తత్తుల్యం వేదాంశంతు గళోదయమ్।
స్తనాంతం సప్తభాగంతు రుద్రాంశం నాభిసీమకమ్॥ 3

తథైవయోని మూలాంతం వింశకం చోరుదీర్ఘకమ్।
జానుమాన విభాగేన జంఘాచోరు సమంభవేత్॥ 4

చరణోచ్ఛ్రం ద్విభాగేన మన్వంశంతు తలాయతమ్।
ఊరుదీర్ఘ సమంబాహు ప్రకోష్ఠాంతు త్రిపంచకమ్॥ 5

తలాయామంతు భూతాంశం వేదాంశం తస్య విస్తృతమ్।
తత్తలా యామసదృశం మధ్యమాంగుళి దీర్ఘకమ్॥ 6

శేషంప్రాగుక్త మార్గేణ ప్రహాసం కుర్యాత్ యథోచితమ్।
సప్తతాలం సమాఖ్యాతం శేషం ప్రాగివ చోదితమ్॥ 7

ఇతి కాశ్యపశిల్పే సప్తతాలంనామ ద్విషష్టి తమః పటలః

సప్తతాళ లక్షణము

1. సప్తతాళ ప్రమాణమును గూర్చి చెప్పచున్నాను. ఇందు పిశాచ ప్రతిమల లక్షణములు చెప్పబడును. ప్రతిమయొక్క ఎత్తు ఎనుబది ఎనిమిది అంగుళ ములుండును.

2. ఉష్ణీషము అర్ధభాగము అనగా నాలుగు యవలు, కేశాంతము ఒక అంగుళము, నేత్రాంతము రెండంగుళముల, నాలుగు యవలు, పుటాంతము మూడంగుళ ముల నాలుగు యవలు ఉండును.

3. చుబుకము వరకు అంతే పొడవుండును. మెడ ఎత్తు నాలుగంగుళములు. మెడనుండి స్తనముల వరకు ఏడంగుళములు. స్తనముల నుండి నాభివరకు పదకొండు అంగుళములు ఉండును.

4. అక్కడ్నె నాభినుండి యోనిమూలము వరకు పదునొకండు యంగుళములుండును. లింగస్థానము నుండి మోకాలివరకు ఇరువది యంగుళములు. మోకాలు రెండంగుళములు. పిక్క తొడతో సమానమైన పొడవు కలిగియుండును.

5. పాదము ఎత్తు రెండంశములు పాదము పొడవు పదునాలుగంగుళములు. బాహుపొడవు తొడపొడవుతో సమానముగ నుండును. ముంజేయి పది నైదంగుళములుండును.

6. అరచేతి పొడవు అయిదంగుళములు. దాని వెడల్పు నాలుగంగుళములు. మధ్యరేఖ పొడవు అయిదంగుళములు.

7. మిగిలిన కొలతలుపూర్వము చెప్పిన లక్షణముల ననుసరించి కుదించుకొనుచు యధోచితరీతిలో తయారు చేయవలెను.

ఇట్లు సప్తతాళ లక్షణము చెప్పబడినది. మిగిలినది ముందు చెప్పిన శాస్త్ర పద్ధతిననుసరించి చేయవలెను.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో సప్తతాళ లక్షణమునియెడి అరువది రెండవ పటలము.

మూర్తిస్థాపన విధిః

త్రిషష్ఠతమః పటలః

అథశైవానంతరం స్యాద్వి విష్ణోస్తు స్థాపనే విధిః।
నగరే పశ్చిమేవాపి మధ్యేవా ఉత్తమోత్తమమ్॥ 1

మత్స్యాది కల్క్యంతంవా అవతారంతు శంసితమ్।
తత్పదే వాస్తుదేవాంశ్చ స్థాపయేత్ శిల్పికోత్తమః॥ 2

ఖగంతు విష్ణుపురతః ఆంజనేయ మథాపివా।
అంజలీహస్త సంయుక్తంపూర్వేవా అగ్రతస్తథా॥ 3

ఆలయేఽన్యకే వాపి తటాకే పుణ్యతీర్థకే।
గ్రామేవా వాస్తుమధ్యేవా భవేత్పూర్వ ఉదఙ్ముఖే॥ 4

వారుణే విష్ణుమూర్తించ యామ్యే చైంద్రేతు స్థాపయేత్।
ఐశాన్యే వాప్యథాగ్నేయే వాయవ్యాం నైబుతేఽర్చయేత్॥ 5

అథవక్ష్యే విశేషేణ సకలస్థాన ముత్తమమ్।
శాంకరే నృత్తమూర్తింతు ఆగ్నేయ్యాం వృషవాహనమ్॥ 6

ఉమాస్కంద యుతంవిప్ర నైబుత్యాం పరికల్పయేత్।
కంకాళం వాయుదిగ్భాగే భిక్షాటనం జయాంతకే॥ 7

సుఖాసనంతు సత్యాంశే విధ్యంశే త్రిపురాంతకమ్।
సుగ్రీవే హరిరర్ధంస్యాత్ గంధర్వే చంద్రశేఖరమ్॥ 8

శేషే చండానుగ్రహంచ యామ్యే కాలారిమూర్తికమ్।
ఉదితే త్వర్ధనారీశం ఐంద్రే కళ్యాణసుందరమ్॥ 9

క్షేత్రపాలంతు పర్జన్యే యామ్యేవా దక్షిణేశ్వరమ్।
లింగోద్భవం నారుణేచ సౌమ్యేతు గజహారిణమ్॥ 10

ఇత్యేవ మాలయేప్రోక్తం అంతరాలేషు కల్పయేత్।
మూలేమధ్యేతు సంవేశ్య సకలంస్థాపనంకురు ॥ 11

ప్రాకారేష్ట చతుర్దిక్షు ద్వారశోభాది కల్పయేత్।
ప్రాకారాంతాది మధ్యేచ దీర్ఘమధ్యేచవేశనమ్॥ 12

అథవా హర్మ్యస్యమధ్యేన ద్వేకమంశకమ్।
ప్రధాన ద్వారమేకంవా త్వగ్నేవాచాలకం ద్విజ॥ 13

ఇతి కాశ్యపశిల్పే సకలమూర్తి స్థాపన విధిర్నామ ప్రతిష్ఠితమః పటలః
సమాప్తః

మూర్తిస్థాపన విధి

అరవది మూడవ పటలము

1. శివమూర్తుల తరువాత విష్ణుమూర్తియొక్క స్థాపనగురించి చెప్పబడు చున్నది. నగరమునకు పశ్చిమమునగాని, మధ్యలో గాని, ఈ స్థాపనచేయుట ఉత్తమోత్తమము.

2. విష్ణుమూర్తికి మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, శ్రీరామ, బలరామ, శ్రీకృష్ణ, కల్కి, అని పది అవతారమూర్తులు గలవు. విష్ణ్వాలయములలో ఆయా దేవతల ప్రతిష్టలు చెప్పబడినవి. శిల్పాచార్యుడు వాస్తుపదముల ననుసరించి ఆయా దేవతలను స్థాపించవలెను.

3. ఈ దేవాలయములకు ముందు గరుత్మంతునిగాని, హనుమంతునిగాని, అంజలిబట్టి నిల్చున్నట్లు, స్వామివైపుకు తిరిగిగాని, ముందుకుగాని ఉండు నటు స్థాపించవలెను.

4. విష్ణుమూర్తియొక్క ఆలయము, వనములు, తటాకములు, పుణ్యతీర్థముల ప్రక్కలగాని, గ్రామమధ్యమునగాని, తూర్పుముఖముతోనైనను, పడమటి ముఖముతోనైనను, నిర్మించవచ్చును.

5. పడమట, దక్షిణమున, తూర్పున, ఈశాన్యమున, ఆగ్నేయమున వాయవ్య మున, నైఋతియందును,కూడ విష్ణుమూర్తికి అర్చన చేయవచ్చును.

6. ఇక శివాలయములలో ఏయే దిక్కున ఏయే శివమూర్తులను, స్థాపించవలయునో, చెప్పచున్నాడు. ఈశాన్యమున నృత్తమూర్తిని, (నటరాజ మూర్తిని) ఆగ్నేయమున వృషవాహనమూర్తిని,

7. నైఋతిలో సోమాస్కందమూర్తిని, వాయువ్యమున కంకాళమూర్తిని, జయంత పదమున, భిక్షాటనమూర్తిని, స్థాపించవలెను.

8. సత్యపదములో సుఖాసనమూర్తిని, బ్రహ్మపదములో త్రిపురాంతకుని, సుగ్రీవ పదములో, హరిహరమూర్తిని, గంధర్వపదములో చంద్రశేఖరుని,

9. శేషపదమున చండేశానుగ్రహ మూర్తిని, యమపదమున కాలసంహారమూర్తిని, తదిఉపదమున అర్ధనారీశ్వరుని, ఇంద్రపదమున కళ్యాణసుందరమూర్తిని,

10. పర్జన్యపదమున క్షేత్రపాలకుని, దక్షిణమున, దక్షిణామూర్తిని, పశ్చిమమున లింగోద్భవమూర్తిని, ఉత్తరమున గజసంహారమూర్తిని, స్థాపించవలెను.

11. ఇట్లు ఆలయమునందును, అంతరాళమునందును, స్థాపించి, మిగిలిన విగ్రహములను, తగినచోటులలో నుంచవలెను.

12. ప్రాకారమునకు నాలుగువైపులను, ద్వారశోభ మొదలైన గోపురములను నిర్మించవలెను. వాటియొక్క వేశనములు ప్రాకారమునకు లోపలగా నుండవలెను.

13. అట్లుగానిచో హర్మ్యమధ్యమునగాని, ప్రధాన ద్వారము ప్రక్కనగాని, వీటిని స్థాపించవచ్చును.

ఇది కాశ్యప శిల్పము నందు సకలమూర్తి స్థాపనమునను అరువది మూడవ పటలము సమాప్తము.

1. సుఖాసనమూర్తి లక్షణమ్

అథవక్ష్యే విశేషేణ సుఖాసన విధిం పరమ్।
ఆసనం (ఆర్జవం) రాజసం భావం భద్రపీఠోక్త మాసనమ్॥ 1

వామాంఘ్రిం శాయయేత్ పీఠే దక్షిణాంఘ్రిమ్తు లంబయేత్।
ఊర్ధ్వకాయో పరిష్టాత్తు సార్ధవేదాంగు లాధికమ్॥ 2

స్ఫిక్ పిండమానమేతద్ధి ఆసనోర్ధ్వ విశేషతః।
ఆసనాత్ పూర్వకేశాన్తం జానోర్బాహ్యావసానకమ్॥ 3

జానూర్ధ్వం పూర్వకేశాన్తం జాను బాహ్యాగ సీమకమ్।
పరహస్త మణిబంధ మధ్యమంచ సమంభవేత్॥ 4

ఆసనే నవసూత్రాణి పూర్వసూత్రేఽధునాశృణు।
వౌళి మధ్యాత్తు నాసాగే స్తనాస్తే నాభిమధ్యమే॥ 5

వామాంఘ్రి గుల్ఫ మధ్యేతు బ్రహ్మసూత్రం ప్రలంబయేత్।
సూత్రాద్దక్షిణ జాన్వంత మేక త్రింశాంగులం భవేత్॥ 6

అధనా త్రింశదంగుల్య మేకోన త్రిశతంతువా
సూత్రాత్త దంఘ్రి నళకాన్తరం ద్వాదశాంగుళమ్॥ 7

త్రయోదశాంగులంవాధ మన్వంగుల మథాపివా
పీఠాత్త దంఘ్రి పార్ష్ణిస్తు నీవం ద్వి త్ర్యంగులన్తువా॥ 8

తత్సూత్రా దభయేహస్తే మధ్యరేఖా వసానకమ్।
చతుర్దశాంగులంప్రోక్త మన్తరన్తు ద్విజోత్తమ॥ 9

అభయే మధ్యాంగుళాగన్తు చూచుకోర్ధ్వ సమంభవేత్।
తత్సూత్రాత్ కటకేహస్తే మణిబంధస్య మధ్యమాత్॥ 10

పంచ దశాంగుళంప్రోక్త మన్తరం ద్విజసత్తమ।
ఊరోస్తు మణిబన్ధాన్తం ద్వ్యన్తరం త్ర్యంగుళన్తువా॥ 11

కటకం సింహకర్ణంవా తద్ధస్తం ప్రవిధీయతే।
తర్జన్యాది కనిష్టాన్తం తన్మూలాగ్ర వక్రగాః॥ 12

ఈషద్వక్రం తదంగుష ం మేవంస్యాత్ కటకాకృతిః।
మధ్యామధ్య తలాన్తంతు అర్ధమర్ధం త్వనామికా॥ 13

(మధ్యాభుగ్నా తలాన్తంతు అర్ధభుగ్నా త్వనామికా)
వక్రంశేషాంగుళం ప్రాగ్వత్ సింహకర్ణ మిదం పరమ్।

హిక్కాసూత్రసమం కుర్యాత్ కర్తర్యగ్రం పరేకరే॥ 14
వక్రా వనామి కాంగుష్ఠా తలమధ్యా వసానకా।

కించిద్వక్రా కనిష్ఠాపి శేషాద్వాతు బుజుక్రియా॥ 15
కర్తర్యాకృతి రేవంస్యాత్ లక్షణాంచిత సుందరమ్।

కూర్పరం శ్రోణి పార్శ్వాతు పంచషట్ సప్తమాత్రయా॥ 16
కుక్షిమధ్యంచ నాసాగ్రం పూర్వసూత్రాన్తు సంస్పృశేత్।

మేఢ్రమూలాత్తు వామాంఘ్రి గుల్ఫమధ్యం రసాంగుళమ్॥ 17
అధవాసప్త మాత్రన్తు పంచమాత్రమధాపివా।

నాభిమధ్యాత్తు వామాంఘ్రి నళకాగ్రం చతుర్దశ॥ 18
త్రయోదశాంగుళం వాధ భాన్వంగుళ మధాపివా।

వౌళ్యగ్రాత్ మధ్యసూత్ర మన్తరం మనుమాత్రకమ్॥ 19
సార్ధత్రయోదశాంశంవా త్రయోదశాంశమేవవా।

బుజ్వాయతం సుఖాసీనం ప్రవాళ సదృశప్రభమ్॥ 20
త్రినేత్రం ప్రసన్నవదనం సంపన్నం రాజసం గుణమ్।

వ్యాఘ్రాజినాంబరోపేతం దుకూల వసనాన్వితమ్॥ 21
కర్తరీ పరహస్తాద్వా బాహ్యా వాభ్యన్తరాననా।

దక్షిణే పరశుః వామే కృష్ణశ్చాన్య కరద్వయే॥ 22
అభయం దక్షిణంవామే కటకం సింహ కర్ణవత్।

వామే కర్ణవిశేషేణ శంఖపత్రం నిధాపయేత్॥ 23
త్రిచతుః పంచమాత్రంవా పత్రమంకలవిస్తృతమ్।

కర్ణనాళ ఘనంచైవ త్రిగుణం (యవం) పత్రవిస్తృతమ్॥ 24
యవం పత్రఘనం ప్రోక్తం భేదాపాద్విమార్దవమ్।
దక్షిణే కర్ణమేవం (మకరాఖ్యం) తుకుండలం (వ్యాళంవా) సింహ
ఏవవా॥ 25

కుండలం వ్యాసతుంగంతు త్రిచతుః పంచమాత్రకమ్।
యుక్త్యాతత్ కుండలం కృత్వా కర్ణత్స్కంధోపరిన్యసేత్॥ 26
అధవా కర్ణయోర్విప్ర వృత్తకుండలకంన్యసేత్।
వృత్తకుండల విస్తార మష్టాదశ యవంభవేత్॥ 27

వేదాంగులంతు తత్తుంగం కుంభాబ్జ ముకుళోపమవ్।
అన్యద్వా సుందరోపేతం కల్పయేత్ వృత్తకుండలవ్॥ 28

జటామకుట సంయుక్తం యుగ్మసంఖ్యా జటాన్వితవ్।
మకుటస్యోదయం విప్ర చతుర్వింశాం గుళం భవేత్॥ 29

త్రిసప్తాంగుళ తుంగంవా ద్విర్నవాంగుళ మేవవా।
కేశాన్తాన్మకుటోచ్చన్తు లలాట పట్ట సంయుతవ్॥ 30

ముఖాన్త సదృశం విప్ర మకుట మూలస్య విశాలకవ్।
తత్సప్తాష్ట నవాంశైకం హీనమగ్ర విశాలకవ్॥ 31

చతుష్పారిమ సంయుక్తం భాన్వంశం పూరిమోదయవ్।
సవ్యేనాగార్క పుష్పంచ వామేత్వర్ధశశిన్యసేత్॥ 32

దక్షిణేర్ధ శశిర్వాధ వామే నాగార్క పుష్పభృత్।
కటిసూత్రం త్రిసంఖ్యాదిసూత్రం ప్రతియువం ఘనవ్॥ 33

కటిసంధ్యుపరిష్టాత్తు కటిసూత్రన్తు బన్ధయేత్।
పంచషట్ సప్తమాత్రంవా కీర్తమానన విస్తృతవ్॥ 34

తద్విస్తార సమోత్తుంగం మేఢ్రోర్ధ్వం పరికల్పయేత్।
కటిసూత్రాదూరు దామ మూరుత్యంశావసానకవ్॥ 35

ముక్తాదామోరు దామస్యాదన్తరే రత్నసంయుతవ్।
కటిసూత్రం సమాఖ్యాతం కటకం వలయాన్వితవ్॥ 36

కటక వలయోపేతం ప్రకోష్ఠం ద్విజసత్తమ।
కనిష్ఠాంగుళి పరీణాహం వలయం మూర్ధవంహితత్॥ 37

అధవా వలయస్యైవఘనం ద్వితియవన్తువా।
పరాజితంతు వలయం యుగ్మం ప్రకోష్ఠేనిధాపయేత్॥ 38

భాస్వరం రత్నబంధంవా కృత్వాతు వలయేద్విజ।
కేయూరం కూర్పరేన్యస్య వలయస్య ఘనాన్వితవ్॥ 39

ఏకాకారన్తు కేయూరం వాష్ట పత్రాబ్జసంయుతవ్।
నానారత్న సమాయుక్తం శైలవాహమధాపివా॥ 40

పత్ర పూరిమ సంయుక్తం బాహుమధ్యేద్విజోత్తమ।
పత్ర పూరిమ నాళన్తు కేయూర సదృశం ఘనవ్॥ 41

తత్ పూరి మాదధోనాళం బాహువ్యాస సమన్తు వా
త్రిచతుః పంచమాత్రంవా పత్ర పూరిమ విస్తృతవ్॥ 42

చచ్ఛ్యసూత్ర తుంగస్తు పదోసం ద్విగుణస్తువ ।
ద్విగుణంవాపి తుంగస్తు తద్బాహువలయం భవేత్॥ 43

మధ్యాంగుళ్య వినాశేషాస్త్వం గుళ్యా: ముద్రికాంచితా:।
ముద్రికామూల పర్వస్థా వృత్తాయారత్నసంయుతా॥ 44

ఉదరబంధవిశాలం చై కద్విత్రి యుగస్తువా।
యవంవా ద్వియవంవాధ ఉదరంబన్ధనం భవేత్॥ 45

నానాలంకార సంయుక్తం నానారత్నైర్విచిత్రితవ్।
నాభేరూర్ధ్వ గుణాంశస్తు నీత్వాచోదర బన్ధనవ్॥ 46

పాదయో: మధ్యమా న్యాశ్చాప్యం గుల్యావలయాన్వితా:।
కాలయవద్వయ ఘనమంగులానాంతు మధ్యమవ్॥ 47

పాదాజాలక సంయుక్తౌ గుల్ఫాధస్తా ద్విజోత్తమ।
పాదకాబన్ధ సూత్రస్తు యవద్వయ ఘనాన్వితవ్॥ 48

తత్సూత్రజాల నాళంస్యాత్ త్రిపంచ యవమానకవ్॥
త్రియవం జాలకానాళం శేషం వైజాలకోదయవ్॥ 49

తదున్నత సమంవ్యాసం యవమానంచ తత్సమవ్।
శేషంహనం ఘనం గాధం యస్యయచ్చయధోచితవ్॥ 50

గాధావృత్తంతు యుక్తంస్యాదంత: పాషాణసంయుతవ్।
ఘనంపాషాణ హీనస్తు గాడనీ్రవం తదోచ్యతే॥ 51

పరశుహరిణౌ దీర్ఘం భాన్వంగుళ ముదాహృతవ్।
పరశుం పారిణీంచైవ యుక్త్యాసౌందర్యమాచరేత్॥ 52

యజ్ఞోపవీతసంయుక్తం యవాష్టాంశ ఘనాన్వితవ్।
ఉపవీతం త్రిసూత్రంస్యాదుదరస్య సమంభవేత్॥ 53

వాస:స్కంధో పరిన్యస్యనాభ్య ధస్తాత్త దంగుళవ్।
యజ్ఞోపవీతసూత్రంస్యాత్ నాభేర్దక్షిణ పార్శ్వకే॥ 54

అపరంవామమూశిత్య యజ్ఞసూత్రం నిధాపయేత్।
ఊరుసూత్రం సమాలంబ్య స్తనాదష్టాంగుళోత్తరవ్॥ 55

యజ్ఞోపవీత మేవంస్యాత్ ఛన్నవీర మధ:శృణు।
యజ్ఞోపవీతవత్ విప్ర స్కంధయో రుభయోరపి॥ 56

పార్శ్వయోశ్చైవ శ్రోణ్యార్ధ్వ సపాత్తంగుళం తధైవచ।
గ్రీవాహారం విజానీయాత్ హిక్కాధస్తాత్ షడంగుళవ్॥ 57

లంబం వేదయువంతారం యువ్రతయ ఘనాన్వితమ్।
నానారత్నైర్విరాజైశ్చ హారంకృత్వాతి సుందరమ్॥ 58


హిక్కాసూత్రాద ధస్తాత్తు ఉన్నగీవంచ బంధయేత్।
రుద్రాక్షంవాధ రత్నంవాహేమ సూత్రమధాపివా॥ 59

ఉపగ్రీవం సమాఖ్యాతం నానాపుష్ప విరాజితమ్।
కంఠాదుదర బన్ధంవా సూత్రాంతం హ్యక్షమాలాన్తులంబయేత్॥ 60

ఏతత్ హృదయ మాలాస్యాత్ స్కంధమాలా తధోచ్యతే।
స్కందేతు స్కంధమాలాస్యాత్ నానారత్నైర్విరాజితా 61

సర్వాంగ సుందరం హ్యేవం శేషం యుక్తాన్య సమాచరేత్।
ఏవంసుఖాసనం ప్రోక్త ముమాస్కంద యుతంశృణు॥ 62

ఇతి కాశ్యపశిల్పే సుఖాసనమూర్తి లక్షణం నామ చతుష్షష్ఠితమ: పటల:
సమాప్త:



సుఖాసనమూర్తి లక్షణము

సుఖాసనమూర్తి లక్షణము

1. ఇక సుఖాసనమూర్తియొక్క లక్షణము చెప్పబడుచున్నది. స్వామి భద్రపీఠ ముపై కూర్చుండి యుండును. రాజస భావముతో నుండును.

2. ఎడమకాలును పీఠముపై పరుండబెట్టి యుండును. కుడికాలును క్రిందికి వ్రేలాడవైచి యుంచును. పీఠముమొదినుండి 41 అంగుళములు అధిక ముగ—ఊర్ధ్వకాయమునకు కొలతచేర్చి యుండును.

3. ఆసనముమొదనుండి ఈకొలత స్పిక్‌పిండము (పిరుదు) యొక్క కొలత యగును. ఆసనము మొదినుండి పూర్వకేశములవరకును, రెండుజానువుల వెలుపలి అంచులవరకును,

4. జానువులమొదనుండి పూర్వకేశాన్తము వరకును, పరహస్తములయొక్క మణి బంధముల మధ్యమువరకును—సమానమైన దూరములో నుండును.

5. ఆసనము మొదినుండి తొమ్మిదిసూత్రములు వ్రేలాడదీయబడును. అందు లో పూర్వసూత్రమునుగూర్చి వినుము. అది మూళిమధ్యమునుండి, ముక్కు చివరిమొదుగా, స్తనములమధ్యనుండి, నాభిమధ్యమునుండి,

6. వామాంఘ్రి (ఎడమపాదము) గుల్ఫము (చీలమండ) మధ్యమునుండి ఈ బ్రహ్మసూత్రము వ్రేలాడుచు పోవును. ఈసూత్రమునుండి కుడిముంగాలు చివర, 31 అంగుళముల దూరములో నుండును.

7. లేక 30 అంగుళములు, 29 అంగుళములుగాని ఉండవచ్చును. పూర్వ సూత్రమునుండి ఆపాదముయొక్క నళక 12 అంగుళముల దూరములో నుండును.

8. 13 అంగుళములు, 14 అంగుళములుగాని, ఉండవచ్చును. పీఠమునుండి ఆపాదముయొక్క పార్ష్ణి ముందుకువచ్చిన భాగము 2, లేక 3 అంగుళము లుండును.

9. ఆసూత్రమునుండి అభయహస్తము మధ్యరేఖవరకు 14 అంగుళముల దూర ముండును.

10. అభయహస్తముయొక్క మధ్యవ్రేలు చివర స్తన చూచుకము వరకుండును. ఆసూత్రము కటకహస్తముయొక్క మణికట్టు మధ్యనుండి పోవును. అది

11. ఆసూత్రమునుండి 15 అంగుళముల దూరములోనుండును ఉరము(ఛాతీ) నుండి మణికట్టువరకు (అభయహస్తము మణికట్టువరకు) దూరము 2 లేక 3 అంగుళములుండును.

12. ఆహస్తము కటకముద్రలోగాని, సింహకర్ణముద్రలోగాని ఉండవచ్చును. ఆ చేతిప్రవేళ్ళు తర్జనినుండి కనిష్ఠకవరకు వక్రముగానుండును.

13. కటకముద్రలో ప్రవేళ్ళుకొంచెము వంగిఉండును. మధ్యప్రవేలు పూర్తిగావంగి యుండును. అనామిక సగమువరకు వంగియుండును.

14. మిగిలినప్రవేళ్ళు ముందుచెప్పబడినట్లు వంగి ఉండును. ఇది సింహకర్ణముద్ర పరహస్తములు కర్తరీముద్రలో నుండును. అవి హృత్సూత్రమువరకు ఉండును.

15. అనామిక–అంగుష్ఠములనునవి లోపలికి వంగియుండును. చిటికెన ప్రవేలు కొంచెము వంగియుండును మిగిలిన రెండుప్రవేళ్ళు నిడివిగా నిలచియుండును.

16. ఇది కర్తరీహస్తముయొక్క లక్షణము. ఇది సుందరముగ నుండవలెను. కూర్పరము శ్రోణిపార్శ్వమునుండి 5–6–7 అంగుళముల దూరములో నుండవలెను.

17. విగ్రహము మధ్యసూత్రము నాసాగ్రమును–కుక్షి మధ్యమును తాకవలెను. మేఢ్రమూలము నుండియు, పరుండబెట్టిన వామపాదముయొక్క గుల్ఫమధ్య మము 6 అంగుళముల దూరములో నుండును,

18. లేక 7–లేక 5 అంగుళముల దూరములో నుండును. నాభిమధ్యమునుండి ఎడమపాదము నఖికా చివరినరకు 14 అంగుళములు,

19. లేక 13 అంగుళములు, లేక 12 అంగుళములు ఉండును. మౌలిచివరి నుండి మధ్య సూత్రముల మధ్యదూరము 14 అంగుళములు.

20. 13½ అంగుళములు 13 అంగుళములు ఉండును. సుఖాసనమూర్తి (బుజపుగా) నిడివిగా కూర్చుండి యుండును శరీరము పగడమువలె నిరనిరంగులో ప్రకాశించు చుండును.

21. మూడుకన్నులతో ప్రసన్నమైన ముఖముతో రజస గుణసంపన్నుడై వ్యాఘ్ర జినాంబరోపేతుడై దుకూల (పట్టు) వస్త్రములు ధరించియుండును.

22. రెండు కరహస్తములు సృక్కెత్తబడియుండును. నాటిముఖములు లోవైపు లిరిగిగాని, బైటిముఖములుగాగాని ఉండవచ్చును. కుడిచేత గొడ్డలి ఎడమ చేత లేడియుండును. మిగిలిన రెండుచేతుల యందును,

23. కుడివైపు నభయమును ఎడమవైపు కటకమునుగాని, సింహకర్ణమునుగాని ఉంచవలెను, చెవికి శంఖపత్రము నలంకరింపవలెను.

24. ఆకర్ణపత్రముయొక్క విస్తారము 3–4 లేక 5 యవలుండవలెను. కర్ణనాళము పత్రవిస్తారము కన్న 3 యవలు అధికముగానుండును.

25. ఆపత్రములావు 1 యవ. కుడివైపున చెవికి మకరమునుగాని, వాళమునుగాని, సింహమునుగాని, అలంకరింపవలెను.

26. కుండలముయొక్క వ్యాసము, ఎత్తులు 3–4–5 యవలుండును. అలంకారయుతముగ ఆకుండలములు చేసి చెవినుండి భుజములమీదికి వ్రేలాడుచున్నట్లు అలంకరింపవలెను.

27. లేక రెండుచెవులకు వృత్తకుండలములుంచవలెను. ఆవృత్తకుండలముల వ్యాసము 18 యవలుండవలెను.

28. వాటిఎత్తు 4 అంగుళములు. అవికుండలవలెగాని పూమొగ్గలవలెగాని–మరియే విధముగానైనను సుందరముగానుండునట్లు వృత్తకుండలములను తయారు చేయవలెను.

29. జటామకుటముతోగూడి రెండు రెండుగానుండి మకుటముయొక్క ఎత్తు ఇరువది నాలుగంగుళములుండును.

30. అది 21 అంగుళములుగాని, 18 అంగుళములుగాని ఉండవచ్చును. అది కేశములనుండి మకుటముయొక్క చివరివరకునున్న ఎత్తు. దానికి క్రింద లలాటపట్టము కట్టబడియుండును.

31. మకుటమూలముయొక్క వైశాల్యము ముఖముయొక్క చివరలవరకుండును. దానిలో 7–8–9 భాగములుచేసి, ఒకటితగ్గించి దానిచివరిని చేయవలయును

32. ఆమకుటమునకు నాలుగువైపుల పూరిమములుండవలెను. ఆ పూరిమములు ఒక్కొక్కటి 12 అంగుళముల పొడవుండవలెను. కుడివైపు నాగార్క పుష్పములును ఎడమవైపున అర్ధచంద్రుడును ఉండవలెను.

33. లేక కుడివైపుననైన అర్ధచంద్రునుంచవచ్చును. ఎడమవైపున పామును జిల్లేడు పూవును ఉంచవచ్చును. కటిసూత్రము మూడుపేటలుకలిగియుండును. ప్రతిపేటయు ఒకయవలావుండును.

34. ఈ కటిసూత్రము అనుదానిని (మొలత్రాడును) కటిసంధిమీద మాత్రమే బంధించవలెను. దానికి పృష్ఠములో 5–6–7 మాత్రల విస్తారముతో కీర్తిముఖమును కట్టవలెను.

35. వెడల్పుకు సమానమైన ఎత్తుతో దానిని మేఖ్రమువిూద కట్టవలెను. కటిసూత్రమునుండి ఊరుదామ మనునది—ఊరువులలో 3వ వంతువరకు వ్రేలాడునట్లు రచింపవలెను.

36. ఆ ఊరుదామములు ముత్యములతో నుండవలెను. వానికిమధ్యలో రత్నము లుండవలెను. దీనిని కటిసూత్రమందురు. కటకములు గుండ్రముగానుండ వలెను.

37. ముంజేతిపై కటకవలయము లుండవలెను. ఆవలయము చిటికెనవ్రేలంత లావుండవలెను.

38. లేక ఆవలయము రెండులేక 3 యవల లావుండవలెను. ప్రకోష్ఠముపై ఈ వలయముల జంటనుంచవలెను.

39. ఈవలయములో రత్నములను పొదిగియుంచవలెను. కూర్పరముపై కేయూ రము నలంకరింపవలెను. అది వలయము అంతలావుగనే ఉండవలెను.

40. ఈ కేయూరము సాదాగాని ఎనిమిదిరేకుల పద్మముతో కూడిగాని అనేక రత్నములతోకూడిగాని పత్రములతోకూడిగాని ఉండవలెను.

41. బాహుపునకు మధ్యలో పత్రపూరిమ నలంకరింపవలెను. ఈపూరిమ కూడ కేయూరములావుతో సమానముగా నుండవలెను.

42. ఆ పూరిమయొక్క ప్రకింజల్కము బాహువుయొక్క వెడల్పునకు సమానముగ నుండవలెను. పత్ర పూరిమ 3—4—5 యవల వెడల్పు ఉండును.

43. దానివ్యాసముతో సమానమైన ఎత్తుతోగాని $1\frac{3}{4}$ లేక 2 భాగముల ఎత్తుతో ఆబాహువలయముండును.

44. మధ్యదానికి లస్న తక్కినవ్రేళ్లన్నిటికి ఉంగరములుండును. ఉంగరములు మూలపర్వముపై (వ్రేలికణుపు మొదట) నుండును. గుండ్రముగానుండి రత్నములతో గూడియుండును.

45. ఉదరబంధనము అలంకరము 1—2—3—4 యవల వెడల్పుతోనుండును. 1 లేక 2 యవలలావులో ఉదరబంధనముండును.

46. ఈఉదరబంధనము నాభికివిూదుగా మూడంగుళముల దూరములో అనేక రత్నములతో అలంకరయుతనుగా నుండును.

47. పాదము వ్రేళ్లకుకూడ పంయనులుండును. వీటిలోకూడ మధ్యవ్రేళ్లకు వలయములుండవు.

48. పాదములకు జాలకములుండును. అది గుల్ఫము క్రిందుగా వ్రేలాడుచుం డును. వీనిజాలముల లావు రెండుయవలుండును.

49. ఆసూత్రముల నాళము 15 యవల లావుండును. క్రిందికి వ్రేలాడిన జాలము 3 యవలు. మిగిలినది జాలకముఎత్తుగా నుండును.

50. ఎత్తుకు తగినలావు దానికి తగినలోతు మొదలయినవి యవలకొలతలతో ఎక్కడికి తగినట్లు అక్కడ అమర్చి చేయవలెను.

51. రాతితో కలిసియుండిన లావులును, మధ్యలో పరస్త్రలములు తీసివేసి నీర్వము లను ఏర్పాటు చేయవలెను.

52. పరహస్తములలో అలంకరింపబడిన గొడ్డలిని లేడిపిల్లను 12 అంగుళముల పొడవుతో చేయవలెను. ఆరెంటిని యుక్తితో అందముగా చేయవలెను.

53. స్వామికి యజ్ఞోపవీతమును 8 యవల లావుతో చేయవలెను. దానికిమూడు పోగులుండవలెను. అది కడుపువరకుండవలెను.

54. పైమోది వస్త్రము భుజముపైనుండవలెను. అది బొడ్డుక్రింద ఒక అంగుళమువరకు ఉండవలెను. జందెము బొడ్డుకు కుడిప్రక్కగానుండ వలెను.

55. ఈజందెము ఎడమభుజముపైనుండి ఊరుసూత్రమువరకు వ్రేలాడునట్లు మర్చవలెను. అది స్తనములనుండి 8 అంగుళములు పైకుండవలెను.

56. ఇట్లుజందెము నమర్చినపిదప భన్నవీరము నలంకరింపవలెను. దానిని య జ్ఞోపవీతమువలెనే రెండుభుజముల మీదునుండి వ్రేలాడునట్లమర్పవలెను.

57. శ్రోణికిమీదుగా రెండుప్రక్కల 7 అంగుళములుండునట్లుండవలెను. హిక్కానుండి ఆరంగుళములు క్రిందికివ్రేలాడుచుండునదిగా గ్రీవాహారము నలంకరింపవలెను.

58. దానివెడల్పు 4 యవలు దాని ఘనము 3 యవలు. దానిని అనేక రత్నము లతోను బంగారముతోను సుందరముగా చేయవలెను.

59. హిక్కాసూత్రమునకు క్రిందుగా 'ఉపగ్రీవము' అను అలంకారము నలంక రింపవలెను. తదుపరి రుద్రాక్షమాలనుగాని రత్నమాలనుగాని హేమమాలను గాని, అలంకరింపవలెను.

60. ఉపగ్రీవమునకు పిదప పుష్పమాలను అలంకరింపవలెను. కంఠమునుండి ఉదరబంధమువరకు అక్షమాల వ్రేలాడునట్లు అలంకరింపవలెను.

61. దానిని హృదయమాల అందురు. తదుపరి స్కంధముల మీదనుండి వ్రేలాడు స్కంధమాల నమర్చవలెను. దానినేక రత్నములతోకూర్చి అమర్చవలెను.

62. ఇట్లు సర్వాంగసుందరముగా అలంకారములమర్చ వలెను. ఇవిగాక మిగిలిన వేమైన యున్నచో వానిని యుక్తి యుక్తముగా నమర్చవలెను. ఇట్లు సుఖాసనమూర్తి లక్షణము చెప్పబడినది. ఇక సోమాస్కంధమూర్తినిగూర్చి వినుము.

ఇట్లు కాశ్యపశిల్పశాస్త్రములో సుఖాసనమూర్తి లక్షణము అను అరువది నాలుగవ పటలము ముగిసినది

సోమాస్కందమూర్తి లక్షణమ్

అధవక్ష్యే విశేషేణ సోమాస్కందేశ్వరం ద్విజ।
సుఖాసనం యధాప్రోక్తం తధాదేవంచవిధీయతే॥ 1

దేవస్య వామపార్శ్వేతు పార్వతీంచ సుఖాసనామ్।
శాయయేద్దక్షిణాంఘ్రిసుం తామపాదం ప్రలంబయేత్॥ 2

ఆసనస్యోపరిష్టాత్తు స్పిక్‌పిండం చతురంగులమ్।
ఊర్ధ్వకాయ సమన్వితం ఆసనోపరికల్పయేత్॥ 3

కించిద్దేవాశితం వక్త్రం బింబం అంగసమాయుతమ్।
వరదంవామహస్తేతు ఉత్పలం దక్షిణేకరే॥ 4

కించిద్వక్రాంగులాస్సర్వే హమహస్తం తదూర్ధ్వకమ్।
వరదంత్వితి విఖ్యాతం పుష్పధృత్ సింహకర్ణకమ్॥ 5

రక్తాంబరధరాదేవీ భస్మవీర సమన్వితా।
దూర్వాశ్యామనిభా శాంతా సర్వాభరణభూషితా॥ 6

అధవాన్య ప్రకారేణ దేవ్యాసీనంవదామితే।
వామోరుబాహ్యే పీఠేతు వామహస్తతలం న్యసేత్॥ 7

ప్రాగ్వదుత్పల సంయుక్తం దక్షిణం హస్తముచ్యతే।
పీఠాత్తు దక్షిణేజానుం కించిదు ధృతసంయుతమ్॥ 8

త్రిచతుష్పంచ మాత్రంవా పీఠం జాన్వంతరం భవేత్।
షట్ సప్తాష్టకంవాధ పీఠ జాన్వంతరం భవేత్॥ 9

ఏవం ద్వివిధమిత్యా హుర్దేవీభంగం విధీయతే।
స్త్రీమానే చోక్తమార్గేణ దేవీమానం ప్రకల్పయేత్॥ 10

స్నానకానాంతు దేవానాం దేవీంచ స్నానకంభవేత్।
ఆసనేత్వాసనం ఖ్యాతం విపరీతం విపత్కరమ్॥ 11

స్కందలక్షణము

దేవీలక్షణమేనోక్తం స్కందలక్షణముచ్యతే।
దేవీ దేవేశ యోర్మధ్యే స్థాపయేత్ స్కందమూర్తికామ్॥ 12

దేవ్యా హిక్కావసానంతు స్కంధమానం తదుత్తమమ్।
స్తనాన్తంతం కనిష్ఠస్యాత్ తయోర్మధ్యేష్టభాజితే॥ 13

నవస్కందమానంతు ఉత్తమాదిత్రయం త్రయమ్।
జాత్యంశయుతం వాఽపి హీనంవాఽపి ప్రకల్పయేత్॥ 14

సవేద రసధర్మాంశం తన్మానంతు విభాజతే।
ఏకాంశమంగులం ప్రోక్తం తదష్టాంశం యవంభవేత్॥ 15

ఏకాంగులం శిరోమానం కేశాంతం చైవ తత్సమమ్।
ద్విభాగం నేత్రసూత్రాంతం పుటాంతంచైవ తత్సమమ్॥ 16

గుణాంశం హనుసీమాంతం గ్రీవోచ్ఛంతు గుణాంగులమ్।
హిక్కాసూత్ర స్తనాంతంతు నవభాగ ముదాహృతమ్॥ 17

తస్మాన్నాభ్యవసానంతు వస్వంగుల ముదాహృతమ్।
నాభేస్తు మేఢ్రసీమాన్తం సప్తభాగమితి స్మృతమ్॥ 18

భాన్వంశ మూరుదీర్ఘస్యా జ్జానుద్వంగులకం భవేత్।
జంఘాచోరు సమంతుల్యం ద్వ్యంశం పాదతలోన్నతమ్॥ 19

దశాంగ్రితలాయామం బాహుదీర్ఘం చతుర్దశ।
ప్రకోష్టాయామం దశాంశం తలంవేదాంగులం భవేత్॥ 20

యుగాంశం మధ్య మాంగుల్యం సార్ధాగ్న్యంశ మనామికా।
తత్సమం తర్జనీ దీర్ఘం కనిష్ఠా యాంగుణాంగుళమ్॥ 21

అంగుష్ఠం దీర్ఘ మగ్న్యంశం యుగాంశం తలవిస్తృతమ్।
ప్రకోష్ఠాగంగుణాంశంతు తన్మూలం చతురంగులమ్॥ 22

భూతాంశం బాహుమూలంస్యాత్ విస్తారం ద్విజసత్తమ।
సార్ధాష్టాంశం ముఖవ్యాసం అర్ధాంశం కర్ణవిస్తృతమ్॥ 23

కక్ష్యయోరంతర వ్యాసంత్రయోదశాంగులం భవేత్।
భాన్వంశం హృదయవిస్తారం రుద్రాంశం మధ్యవిస్తృతమ్॥ 24

శ్రోణిస్థానేతు భాన్వంశం కటిస్థానే త్రయోదశ।
ఊరు మూలవిశాలన్తు వస్వంగులముదా హృతమ్॥ 25

షడంగులం జానువిస్తారం జంఘామూలం యుగాంగులమ్।
గుణాంశం నలకాతారం షడంశం తలవిస్తృతమ్॥ 26

పార్శ్వవ్యాసం యుగాంశంస్యాత్‌శేషం యుక్త్యా తుకల్పయేత్‌।
కేశాంతేచ శిఖాంవాపి కరండమకుటం భవేత్‌॥ 27

ఉభయోరస్త్యో పుష్పం వామేవరద మేవవా।
కటకం వామహస్తం సింహకర్ణమధాపినా॥ 28

కర్ణే దక్షిణే పుష్పం వామకర్ణేతు కుండలమ్‌।
దక్షిణే పుష్పహస్తంవా కసిత్ఛ్రమ ఫలన్తువా॥ 29

కటిసూత్ర ధృతంనగ్నం భన్నవీర సమన్వితమ్‌।
ఆసనే చరణాద్వాతు విష్ట్రంోపరిశాయయెత్‌॥ 30

స్థితౌ పాదతలౌ ద్వాతు సమభంగ వివస్థితౌ।
చరణాకుంచితౌ ద్వాతు యుక్త్యా జానూపరివృతౌ॥ 31


ద్వాపాదౌ కించిత్‌ కించిత్‌ గమనవివా।
నృత్తంచేత్‌ సుస్థితం సవ్యపాదం వక్రసమన్వితమ్‌॥ 32

ఉద్ధృతం త్వన్యపాదన్తు పీఠాత్‌ సప్తాంగులావధి।
షణ్మాత్రం పంచమాత్రంవా తదుద్ధృతమ్‌॥ 33

పరేన వరదం వామహస్త మన్యత్తు సూచితమ్‌।
అధవా వామహస్తన్తు ఫలకోర్ధ్వ ప్రసారయేత్‌॥ 34

హిక్కాసూత్ర సమంధృత్వా మణిబంధోర్ధ్వ సీమకమ్‌।
ద్వ్యంతరం లంబసూత్రంచ నృత్తమూర్తి మివాచరేత్‌॥
సోమాస్కందమిదం ప్రోక్తం శృణుష్వచంద్రకళాధరమ్‌॥ 35

ఇతిశ్రీ కాశ్యపే శిల్పశాస్త్రే సోమాస్కందమూర్తి లక్షణం నామ పంచ షష్ఠితమః పటలః



సోమాస్కందమూర్తి

సోమాస్కందమూర్తి

1. ఇక సోమాస్కందేశ్వరునిగూర్చి చెప్పబడుచున్నది. సుఖాసనమూర్తిలోవలెనే స్వామివారిని అమర్చవలెను.

2. దేవుని ఎడమప్రక్కన పార్వతీదేవి సుఖాసనములో కూర్చొని వుండివుండవలెను. ఆమె కుడికాలు ఆసనముపై పరుండబెట్టి, ఎడమకాలిని, క్రిందికి చాపివుంచవలెను.

3. ఆసనముమీదినుండి పిరుదు నాలుగు అంగుళముల ఎత్తు వుండవలెను. ఆసనముమీదినుండి ఊర్ధ్వకాయమును కల్పించవలెను.

4. అమ్మవారిముఖము కొంచెము దేవునివైపు తిరిగివున్నట్లు వుండవలెను. ఎడమచేత వరదముద్రయు, కుడిచేత ఉత్పలమును ధరించివుండవలెను.

5. చేతిప్రేళ్ళు అన్నియు కొంచెమువంగియుండవలెను. వామహస్తము దీనిమీదుగా వుండవలెను. అది వరదముద్రలోవుండును. పుష్పముధరించిన చెయ్యి సింహకర్ణముద్రలోవుండును.

6. అమ్మవారు ఎర్రని చీరధరించి, భిన్నవీరముతోనుండును. ఆమె సస్యశ్యామలమైన రంగులోవుండి శాంతచిత్తముతో సర్వాభరణ భూషితయైయుండును.

7. ఇంకోకరకముగా చెప్పెదను వినుము. పీఠముపై ఎడమతొడ ప్రక్కగా ఎడమచేతిని ఆనించియుండును.

8. ముందు చెప్పినట్లు కుడిచేతిలో కలువ పూవు ధరించివుండును. పీఠముండి కుడిమోకాలు కొంచెము పైకెత్తినట్లుండవలెను.

9. పీఠమునుండి యీకాలు మోకాలు 3,4,5, అంగుళముల దూరములో వుండవలెను. లేక, 6,7,8, వరకు కూడ పెంచవచ్చును.

10. ఇట్లు రెండురకములుగా దేవీ విగ్రహముయొక్క ఆసన భంగము చెప్పబడినది. విగ్రహము దేవీమానము ప్రకారము కల్పించవలెను.

11. స్వామివారు నిలబడివున్నచో అమ్మగారుకూడ నిలబడియే వుండవలెను. అయ్యవారు కూర్చున్నచో అమ్మవారుకూడ కూర్చొనియే వుండవలెను. ఇట్లుకాక విపరీత పద్ధతిలో చేసినచో ఆపదలు కలుగును.

స్కందలక్షణము

12. దేవీ లక్షణము చెప్పబడిన తరువాత స్కందలక్షణము చెప్పబడుచున్నది. స్వానినారికి, అమ్మనారికి మధ్య స్కందమూర్తిని స్థాపించవలెను.

13. అమ్మనారికి పిక్కావరకు స్కందుని ఎత్తు వుండుట ఉత్తమము. స్తనాక్షి ములవరకుండుట కనిష్ఠము. ఈ రెండు కొలతల మధ్యలో కల అంతర మును, ఎనిమిది భాగములుగా చేసినచో అది మూడవరకమైన కొలత.

14. ఇట్లు స్కందుని కొలత తొమ్మిది రకములుగా చెప్పబడుచున్నది. ఉత్తమము మూడురకములు. అధమము మూడు రకములు. అది తెలియవలెను. ఈ విగ్రహమునకు జాత్యంశము పెట్టిగాని, పెట్టకుండగా గాని, తయారు చేయువచ్చును.

15. ఈ విగ్రహము మొత్తను ఎత్తును 64 భాగములు చేయగా అందులో 1 భాగము అంగుళమనియు, దానిలో ఎనిమిదవభాగము యవమనియు, వ్యవహరింపబడును.

16. శిరస్సు 1 అంగుళము. కేశాంతము 1 అంగుళము, నేత్రసూత్రాంతము 2 అంగుళములు, నాసాపుటాంతము 2 అంగుళములు.

17. హన్వతము 3 అంగుళములు. గ్రీవ 3 అంగుళములు. స్తనాంతము 9 అంగుళములు చెప్పబడినది.

18. నాభివరకు 8, మేఢ్రమువరకు 7.

19. ఊరువు 12 అంగుళములు. జానువు 6 అంగుళములు, జంఘ, 12 అంగుళములు, పాదము 2 అంగుళములు.

20. పాదము పొడవు 10 అంగుళములు. బాహువు పొడవు 14 అంగుళములు. ముంజేయి 10 అంగుళములు. హస్తతలము, 4 అంగుళములు, అని చెప్పబడినది.

21. చేతికి మధ్యవేలి పొడవు 4 అంగుళములు, అనామిక $3\frac{3}{4}$ అంగుళములు. తర్జని $3\frac{1}{2}$ అంగుళములు. కనిష్ఠిక 3 అంగుళములు.

22. అంగుష్ఠము 3 అంగుళములు పొడవు చెప్పబడినది. అరచేయి వెడల్పు 4 అంగుళములు. ముంజేయి వెడల్పు 3 అంగుళములు. దాని చివర 4 అంగుళముల వెడల్పు.

23. బాహుమూలము 5 అంగుళముల వెడల్పు. ముఖవ్యాసము 8 అంగుళములు చెవి వెడల్పు అర్ధ అంగుళము.

24. రెండుచంకల వెడల్పు 13 అంగుళములు. హృదయము దగ్గర వెడల్పు 12 అంగుళములు. దానిక్రింద కడుపు మధ్యలో వెడల్పు 11 అంగుళములు.

25. శ్రోణిస్థానమున వెడల్పు 12 అంగుళములు, కటిస్థానమును 13 అంగుళ ములు. ఊరుమూలము వెడల్పు 8 అంగుళములు అని చెప్పబడినది.

26. జానువు వెడల్పు 6 అంగుళములు. జంఘ వెడల్పు 4 అంగుళములు. నలక 3 అంగుళములు. పాదము 6 అంగుళములు.

27. పార్ష్ణివ్యాసము 4 అంగుళములు పెట్టి, శరీరమునంతయు యుక్తియుక్తముగా కల్పించవలెను. తలపై శిఖనుగాని, కరండమకుటమునుగాని పెట్టవలయును

28. రెండు చేతులలోను, పుష్పములనలంకరింపవచ్చును. లేక ఎడమచేత వరదము లేక కటకముద్ర, లేక సింహకర్ణ ముద్రతోనైనను అలంకరింపవచ్చును.

29. కుడి చెవిలో పువ్వును ఎడమచెవికి కుండలమును, అలంకరింపవలెను. కుడి చేతిలో పుష్పమునుగాని, పచ్చివెలగకాయనుగాని, మావిడిపండునుగాని వుంచ వచ్చును.

30. మొల్తాడు ధరించి నగ్నముగావున్న స్వామికి భిన్నపీఠముండును. ఆసనముపై రెండు కాళ్లు పండినట్లు వుండవలెను.

31. నిల్చున్నప్పుడు రెండుపాదములు సమభంగములోనున్నట్లు వుండవలెను. లేక రెండు పాదములు కుంచితములుచేసి, జానువులను పైకివచ్చునట్లు చేసి, నిలుచున్న రూపములోనైనను చేయవచ్చును.

32. రెండు పాదములు కొంచెము నడుచుచున్నట్లుగాకూడ చేయవచ్చును. నృత్త భంగిమ కల్పించినచో కుడికాలు సుస్థితముగనుంచి,

33. తక్కిన పాదమును పైకెత్తినట్లుంచవలెను. అది పీఠమునుండి 5,6,7, అంగుళములువరకు ఎత్తులో వుండవచ్చును.

34. కరహస్తములలో ఎడమవైపు చేయి వరదముద్రతోను, రెండవది సూచీ ముద్రతోను వుండవలయును. లేక ఎడమచేతిని పీఠముపై చాపివుంచ వచ్చును.

35. హిక్కాసూత్రమునకు సమానముగా రెండు మణిబంధములను ఎత్తి, నృత్త మూర్తికివలె లంబసూత్రములను కల్పించి, సోమాస్కందమూర్తిని చేయ వలెను.

ఇట్లు కాశ్యప శిల్పశాస్త్రములో సోమాస్కందమూర్తి లక్షణమును అరువది యైదవ పటలము ముగిసినది.

చంద్రశేఖరమూర్తి లక్షణమ్

అథషష్టితమః పటలః

అథవక్ష్యే విశేషేణ చంద్రశేఖర మూర్తినమ్।
కేవలం గౌరీసహితం చాలింగంచ త్రిధాభవేత్॥ 1

కేవలం గౌరీ రహితం సహజం గౌరీ సంయుతమ్।
ఆలింగ్య చైకహస్తేన దేవీదేవౌ పరస్పరమ్॥ 2

కృతమాలింగ మాఖ్యాతం ఏవం త్రివిధముచ్యతే।
కేవలం సమపాదంతు స్థానకం సహితం తథా॥ 3

సమభంగాని భంగంవా ఆలింగం చంద్రశేఖరమ్।
కేవలం ముక్తిదం ఖ్యాతం సహితమభయ ప్రదమ్॥ 4

తేష్వా సమపాదంతు స్థానకంశ్రుణు సువ్రత।
బింబమానోదయం సర్వం ప్రాగేవ పరికీర్తితమ్॥ 5

లంబమానోప మానంచ, హ్యధునా వక్ష్యతే క్రమాత్।
ప్రలంబ ఫలకాయామం చత్వారింశత్ శివాంశకమ్॥ 6

అష్టాదశాంగులం తారం సార్ధం వా ద్వ్యంగులం ఘనమ్।
చతుష్పాద సనాయుక్తం పాదోచ్చం ప్రతిమోదయమ్॥ 7

బుక్ష్టాంగుల సమాయుక్తం స్థాపయేత్స సమభూతలే।
సీమసూత్రం వినిశ్చిత్య ప్రలంబ ఫలకోపరి॥ 8

పూర్వేఽపరేచ పార్శ్వేచ మానసూత్రం ప్రలంబయేత్।
అంతరేసుషిరం కల్ప్య అంతసూత్రంతు కల్పయేత్॥ 9

తత్సూత్రాను గుణంబింబం కారయే ద్విజసత్తమ।
పూర్వేచ పార్శ్వయోఃపృష్ఠ్ంకాయమధ్యే చ లంబయేత్॥ 10

ఏతాని పంచసూత్రాణి బ్రహ్మసూత్ర ముదాహృతమ్।
కక్ష్యంతరే ముఖాంతేచ ద్వేద్వేసూత్రే ప్రలంబయేత్॥ 11

ఏవంహి నవసూత్రాధ్యం ఆసీనం స్థానకంతథా।
మకుటం మధ్యమంచైవ లలాటస్యతు మధ్యమే॥ 12

నాసాగ్ర మధ్యమంచైవ హనోర్మధ్యం తధైవచ।
హిక్కామధ్యం చహృదయం ఏధ్యేనాభేశ్చ మధ్యమే॥ 13

లింగమూలోరు మధ్యేతు పాదయోశ్చతలాంతరే।
లంబయేత్ పూర్వసూత్రంస్యాదపరస్తా దధోచ్యతే॥ 14

మకుటస్య మధ్యమా ద్భ్రు కృకాట్యాయాస్తు మధ్యమాత్।
ఉన్మధ్యాత్వంశ మధ్యాత్ స్పిక్‌పింద స్యాంతరయోరపి॥ 15

ఊరుజానోశ్చ జంఘయోశ్చ పాదోష్ణ్యోశ్చద్వ్యంతరేతధా।
ఏవం స్యాల్లంబయేత్సూత్రం అపరాశయమేవహి॥ 16

పార్శ్వయోః కర్ణవల్ల్యంతం గ్రీవామధ్యే తధైవచ।
బాహ్యాస్తు మధ్యమాలంబ్య గుల్ఫమధ్యేతు లంబయేత్॥ 17

దేహమధ్యే గతేనైవ పంచసూత్రం ప్రలంబయేత్।
శ్రోత్రాభ్యంతర్గతం సూత్రం స్తనచూచుక మధ్యమే॥ 18

పాదమధ్యే ప్రదేశిన్యాం క్రమాత్ మధ్యేతులంబయేత్।
పాదోరుమధ్య దేశేంత్యే, మధ్యమేతు ప్రలంబయేత్॥ 19

ఊరుజాన్వోశ్చ సీమాంతం పార్ష్ణి ద్వయాంతరేతధా।
కక్ష్యయోకటి పార్శ్వేతు మధ్యేచైవంతు లంబయేత్॥ 20

పూర్వసూత్ర వైశాల్యమ్రగం మధ్యం షణ్మాత్రముచ్యతే।
పూర్వసూత్రం లలాటాంతం ద్వ్యంతరం ద్వ్యంగులంభవేత్॥ 21

అపరసూత్రం శిరః పృష్ఠం పాదోనంతు యుగాంగులమ్।
పూర్వసూత్రాత్తు హన్వంతం సయువం ద్వ్యంశమిష్యతే॥ 22

కృకటి కాపరసూత్రంతు యవోనం ద్వ్యంగుళాంతరమ్।
పూర్వసూత్రంతు హిక్కాంతం ద్వ్యంతరంతు రసాంగులమ్॥ 23

ఉరసః పరసూత్రంతు షోడశంతు యవాంతరమ్।
ఉరసః పూర్వసూత్రంతు ద్వ్యంతరంతు ద్విమాత్రకమ్॥ 24

మధ్యోదర స్పృశేత్ పూర్వసూత్రం వైతత్సమం పరే।
వంశనిమ్నం పరంసూత్రం పాదోనాష్టాంశకం మతమ్॥ 25

ప్రాక్సూత్రాన్నాభి నిమ్నంతు ద్వ్యంతరం సార్ధమాత్రకమ్।
నాభిసూత్రాంతరే పరే పృష్ఠేసార్ధ పక్షాంగులం భవేత్॥ 26

పాక్సూత్రాత్ మేఢ్రమూలాంతం గుణాంగులము దాహృతమ్।
తత్సమంతు పరేసూత్రే ద్వ్యంతరంతు సార్ధద్విమాత్రకమ్॥ 27

ఊరుసుధ్యేతు పురత జాను మధ్యేత ధైవచ।
జంఘా మధ్యేచ నలికామధ్యేచైవ పురోగతమ్॥ 28

తిర్యక్ సూత్రంతు సంకల్ప్య ద్వ్యంతరంతు ప్రమాయతే!
తత్తత్స్థానే పురశ్చైవ తిర్యక్‌సూత్రం ప్రసారయేత్॥ 29

ఊరుమధ్యాంగ సూత్రాత్తు పూర్వసూత్రాత్తు ద్వ్యంగులమ్।
తత్రైవా పరసూత్రంతు యవోన చతురంగుళమ్॥ 30

జాను మధ్యాంగ సూత్రాంతం పూర్వసూత్రం రసాంగులమ్।
తత్రైవా పరసూత్రంతు పాదోనం పంచమాత్రకమ్॥ 31

జంఘామధ్యంతు ప్రాక్సూత్రం వస్వంగుల ముదాహృతమ్।
తత్రైవా పరసూత్రాంతం యహీన చతురంగుళమ్॥ 32

ప్రాక్సూత్రాన్నల కామధ్యం సార్ధం వస్వంగులం భవేత్।
నలకా పరసూత్రాంతం పాదోనం పంచమాత్రకమ్॥ 33

ద్వయార్ధ మంగుష్ఠ యోరగ్రం పూర్వసూత్రం విశేషతః।
తత్సూత్రపార్ష్ణి పర్యంతం సార్ధమన్వంశ మిష్యతే॥ 34

కాయమధ్యస్థ సూత్రంతు శిరః పృష్ఠ యుగార్ధకమ్।
తత్కాయమధ్యసూత్రంతు కకుత్ పంచాంగులార్ధకమ్॥ 35

ఉరోమధ్య ప్రదేశేతు పృష్ఠం సార్ధషడంగులమ్।
సూత్రమధ్యోదరే పృష్ఠే సార్ధవేదాంగులం భవేత్॥ 36

నాభిప్రదేశ పృష్ఠేతు సార్ధభూతాంగులం భవేత్।
కటినీవ్రం షడర్ధంస్యాత్ సార్ధాష్టాంశం స్ఫిక్‌గ్రకమ్॥ 37

ఊరుమధ్యాంశకం వేదో జానుపృష్ఠం తధైవచ।
జంఘామధ్యే గుణాంశంతు నలకా ద్వ్యంగులాభవేత్॥ 38

పార్శ్వసూత్రా చమధ్యస్థ సమసూత్రంతు సంస్థితమ్।
పార్శ్వసూత్రాత్ పురోబాహు పర్యంతం చతురంగులమ్॥ 39

తత్సూత్రా దపరేబాహు పర్యంతం వసుమాత్రకమ్।
పూర్వాపర కరయోర్మధ్యే కూర్పరాంతంత వలగ్నకౌ॥ 40
తత్కరౌ బాహ్యనిస్తారౌ చతురంగులనిష్యతే।

కర్తరీ పరహస్తా హిక్కాసూత్రం సమంభవేత్॥ 41
మధ్యాంగులాగ్ర మభయేస్తనసూత్ర సమంభవేత్।

అభయం దక్షిణేహస్తే వరదం వామముచ్యతే॥ 42
ప్రాక్సూత్రా ఉభయేహస్తే మధ్యంపంచ దశాంగులవ్.

నరదం వామహస్తంతు అధోముఖం ప్రకల్పయేత్॥ 43
తలమూలం కటిం స్పృష్ట్వామేఢ్రాగ్రంతు తతఃపరే.

మధ్యాంగుల్యగ్ర మాలంబ్య చోర్వంతంతు యుగాంగులవ్॥ 44
ఊర్ధ్వవక్త్రంతు వరదం పృష్ఠం నాభి సమోద్ధృతవ్.

వరదంహస్త తలమధ్యం పూర్వసూత్రాత్ కలాంగులవ్॥ 45
కర్తరీ మణిబంధాంతం బాహ్యంతం ద్వాదశాంగుళవ్.

అధవారుద్ర భాగంతు దశాంగుల మధాఽపివా॥ 46
కూర్పరాత్ పూర్వసూత్రాంతం నీవం సప్తదశాంగులవ్.

అష్ట దశాంగులం వాధ ఏకోనవింశపివవా॥ 47
జంఘయోరేకోన వింశమూరుమూలం ద్వయాంశకవ్

గుల్ఫయోరంతరం చైవ ఏకాంగుల ముదాహృతవ్
ఊరోర్మధ్యం తరాంగుల్యం వింశాద్యంవా ఉదాహృతవ్॥ 48

జాన్వంతరం చతుర్మాత్రం జంఘయోః పంచమాత్రకవ్.
నలకాంతం రసాంశంతు భూతాంశం గుల్ఫయోర్భవేత్.

పార్ష్ణ్వంతరం చతుర్మాత్రం రసంపాద తలాంతరవ్॥ 49
పాదాంగుష్ఠ ద్వయోరన్తం ద్వంతరం వసుమాత్రకవ్

ఆర్జవం రాజసంభావం కల్పయే ద్ద్వావ్ద్విజోత్తమ.
కర్తరీపరహస్తా ద్వాటంకం వైదక్షిణేకరే॥ 50

హరిణీ వామహస్తేతు కరంకృత్వా బహిర్ముఖవ్.
హరిణీ బాహ్యవక్త్రంవా అభ్యంతరముఖం తువా॥ 51

జటామకుట సంయుక్తం దక్షిణే చార్ధచంద్రకవ్.
వా మేపి చంద్రఖండం వా ప్రవాలసదృశ ప్రభవ్. 52

త్రినేత్రం సౌమ్యవదనం సర్వాభరణ భూషితవ్.
పీతాంబరధరం దేవం వస్త్రాగ్రౌ నలకాంతకౌ॥ 53

ఉభయో పార్శ్వయోరేవం అంబరం ఊరుకూర్చమువ్.
కేవలం శివమాఖ్యాతం, వామే గౌరీయుతంశృణు॥ 54

భిన్నపీఠైక పీఠం వా భవేద్వా భంగ సంయుతవ్.
తద్వారీ సంయుతం చోరుభిన్న పీఠైక మేవవా॥ 55


త దేవ భంగసంయుక్తం దేవదేవ్యా పరస్పరమ్।
దేవ్యా వరదహస్తేన దేవీ మూలంబ్య సంవిశేత్॥ 56

స్తన నాభ్యంతరే వామపార్శ్వ మాలింగనం కురు।
నీలోత్పలం పరిగ్రహ్య వామహస్తం ప్రలంబయేత్॥ 57

అథవా పార్శ్వదేవేశో దేవ్యస్తు దక్షిణేకరే।
పార్శ్వసూత్రాత్స రేవమం బాహుమాలింగనంతువా।
దేవీ దక్షిణ హస్తేన శంభోర్దక్షిణ పార్శ్వతః। 58
ఏవ మాలింగ మూర్తిశ్చ త్రిధామార్గేణ కల్పయేత్।

సర్వాభరణ సంయుక్తం ప్రభామండల మండితమ్।
చంద్రశేఖర మాఖ్యాతం, వృషారూఢ మధశ్శణు॥ 59

ఇతి కాశ్యపశిల్పే చంద్రశేఖర మూర్తి లక్షణం నామ షట్ షష్ఠితమః పటలః



శ్రీచంద్రశేఖరమూర్తి

చంద్రశేఖరమూర్తి

1. ఇక చంద్రశేఖరమూర్తిని గూర్చి చెప్పబడుచున్నది. ఇందులో మూడు రకములు గలవు. అని. 1. కేవలచంద్రశేఖరమూర్తి. 2. గౌరీసహిత చంద్రశేఖరమూర్తి. 3. ఆలింగన చంద్రశేఖరమూర్తి. అని,

2. కేవలమూర్తిలో గౌరీదేవి వుండదు. గౌరీ సహితములో గౌరితోకూడి యుండును. దేవియు, దేవుడు, ఒకరినొకరు హస్తముతో ఆలింగనము చేసికొనియుండునది,

3. ఆలింగనమూర్తియని చెప్పబడును. ఇట్లది మువ్విధములు. కేవలమూర్తి సమపాదస్థానకములో నుండును.

4. ఆలింగన చంద్రశేఖరమూర్తి సమభంగములోగాని, అతిభంగములోగాని, యుండును. కేవలమూర్తి ముక్తినిచ్చుననియు, గౌరీసహితమూర్తి అభయప్రదుడని చెప్పబడును.

5. ఇందు కేవలమూర్తి సమపాదములోను, స్థానకముగాను, ఉండును. ఈ విగ్రహముయొక్క కొల్తలు ముందు చెప్పబడినట్లే యుండును.

6. లంబమానము, ఉపమానము యిప్పుడు చెప్పబడును. దానిని కొలుచుటకు ప్రలంబ ఫలకమును ఏర్పాటు చేయవలెను. దాని ఎత్తు 41 అంగుళములు వుండవలయును.

7. దాని వెడల్పు 18 అంగుళములు ఉండవలయును. దాని లావు $1\frac{1}{2}$ లేక, 2 అంగుళములు ఉండవలెను. దానిక్రింద పీటవుండవలెను. దానికి 4 కళ్ళుండవలెను. ఆ పీటకాలు విగ్రహము ఎత్తుతో సమానముగా నుండవలెను.

8. నక్షత్రాదుల గణ్యము చూచి, దానిని సమానమైన స్థలములో ప్రలంబ ఫలకమును స్థాపించవలెను.

9. ముందు, వెనుక, ప్రక్కలన సూత్రములను ప్రవేశదీయవలెను. విగ్రహమునకు తొర కల్పించి, లోనుండికూడ సూత్రములను ప్రవేశదీయవలెను.

10. ఈ సూత్రముల ననుసరించి విగ్రహములను తయారుచేయవలెను. ముందు, ప్రక్కలన, వెనుక, శరీర మధ్యమున సూత్రములను ప్రవేశదీయవలెను.

11. పీఠిని ముఖ్యమైన పంచసూత్రము లందురు. మధ్యలోనున్న దానిని బ్రహ్మ సూత్రమందురు. 2. చంకలనుండి, ముఖమున కిరువైపులను, రెండురెండు సూత్రములను ప్రవేశదీయవలెను.

12. ఈ మొత్తము తొమ్మిది సూత్రములగును. స్వామి నిల్చున్నను, కూర్చున్నను ఈ తొమ్మిది సూత్రములుండవలెను. దీనికి మధ్య పూర్వసూత్రము మకుట మధ్యమునుండి, లలాట మధ్యమునుండి,

13. నాసాగ్రమధ్యము నుండి హనుమధ్యము నుండి, హిక్క, హృదయము, నాభి మధ్య నుండి,

14. ఊరు మధ్యమునుండి, పాదతలముల ప్రక్కనుండి, ప్రవేశనట్లు పూర్వ సూత్రమును ప్రవేశదీయవలెను. తదుపరి,

15. పృష్ఠ సూత్రము, కకుత్‌మధ్య నుండి, కృకటినుండి, విశమధ్యము నుండి. స్పిక్ పిండముల మధ్యనుండి.

16. ఊరు, జానువు, జంఘ, మధ్యనుండి, అపరసూత్రమును, ప్రవేశదీయవలెను.

17. ప్రక్కలందును, కర్ణవలి అంతము, గ్రీవామధ్యము, బాహుమధ్యముల ననుస రించి, గుల్ఫమధ్యమునుండి, ప్రవేశదీయవలెను.

18. విగ్రహ శరీర మధ్యమునుండి, ఈ ఐదు సూత్రములను ప్రవేశదీయవలెను. చెవుల మధ్యనుండి వచ్చు సూత్రము, స్తన చూచుకముల మధ్యనుండి ప్రవేశదీయవలెను.

19. పాదమధ్యము నుండి ప్రదేశిని వరకు యీ పార్శ్వ సూత్రములుపోవలెను, పాదములు, ఊరువుల మధ్యవరకు ప్రవేశదీయవలెను.

20. ఊరు జానువుల చివరివరకు 1 పార్ష్ణిద్వయాంతరము, 1 చంకలు, కటి పార్శ్వ మధ్యనుండి, ఒక్కొక్కటి పార్శ్వసూత్రములను ప్రవేశదీయవలెను.

21. పూర్వసూత్రము నుండి కకాల్యగ్ర మధ్యము 6 అంగుళముల దూరములో వుండును. అట్లే పూర్వసూత్రమునకు, లలాటమధ్యమునకు దూరము 2 అంగుళములు ఉండును.

22. తలవెనుక నుండి అపరసూత్రము $3\frac{3}{4}$ అంగుళముల దూరములో వుండును.

23. కృకటికనుండి అపరసూత్రము 1. యవ తక్కువ 2 అంగుళముల దూర ములో వుండును. హిక్కాంతము వరకు పూర్వసూత్రము 6 అంగుళముల దూరములో వుండును.

24. ककుత్తునుండి పరసూత్రము 16 యవల దూరములో వుండును. హృద యము మొదినుండి పూర్వసూత్రము 2 అంగుళముల దూరములో వుండును.

25. పూర్వసూత్రము మధ్యదూరమును తాపుచు పోవలెను. వెన్నెముక చివరినుండి పరసూత్రము $7\frac{3}{4}$ అంగుళముల దూరములో వుండును.

26. పూర్వసూత్రము నుండి నాభినిమ్నము $1\frac{1}{2}$ అంగుళముల దూరములో వుండును. నాభిసూత్రము నుండి వెనుకవైపున పృష్ఠసూత్రము వరకు మధ్యదూరము 15 అంగుళములుండును.

27. పూర్వసూత్రము నుండి మేఢ్రమూలాంతము 3 అంగుళముల దూరములో వుండును. అట్లే పరసూత్రము నుండి కూడ దాని దూరము $2\frac{1}{2}$ అంగుళముల దూరములో వుండును.

28. ముందువైపున ఊరుమధ్యము, జానుమధ్యము, జంఘామధ్యము, నళకా మధ్యములనుండి ముందుకు పోవలెను.

29. ఈ నిలువు సూత్రములకు తొడల అడ్డుసూత్రములను కూడ కల్పించి, మధ్యలో నున్న అంతరమును కొలవవలెను. ఆయా స్థానములందును అట్లే వెనుకవైపునను, తిర్యక్ సూత్రములను పట్టవలెను.

30. ఊరుమధ్య సూత్రము నుండి పూర్వసూత్రము 2 అంగుళముల దూరములో వుండును. అక్కడినుండియే అపర సూత్రము 3 అంగుళముల 7యవల దూరముండును.

31. జానుమధ్య సూత్రము నుండి పూర్వసూత్రము 6 అంగుళముల దూరములో వుండును. అటనుండి అపరసూత్రము 2 యవలు తక్కువగా 5 అంగుళముల దూరములో వుండును.

32. జంఘా మధ్యనునుండి పూర్వసూత్రము 8 అంగుళముల దూరములో వుండును. అటనుండి అపరసూత్రము 1 యవతక్కువగా 4 లంగుళము లుండును.

33. పూర్వసూత్రము నుండి, బొటనవ్రేళ్ళు $8\frac{1}{2}$ అంగుళముల దూరములో వుండును. నళకనుండి అపర సూత్రము $4\frac{3}{4}$ అంగుళముల దూరములో వుండును.

34. పూర్వసూత్రము నుండి బొటనవ్రేళ్ళు $2\frac{1}{2}$ అంగుళముల దూరములో నుండును. ంూా సూత్రమునుండి పార్ష్ణిచివర $14\frac{1}{2}$ అంగుళములు ఉండును.

35. కాయమధ్యస్థసూత్రము తల చివరనుండి $4\frac{1}{2}$ అంగుళముల దూరములో నుండును. కాయ మధ్యస్థసూత్రము నుండి కకుత్తు 5 అంగుళముల దూరనులో ఉండును.

36. ఉరో ముష్య ప్రదేశము నుండి పైపు $6\frac{1}{2}$ లంగుళముల దూరములో వుండును మధ్యసూత్రము నుండి కడుపు వెనుక $4\frac{1}{2}$ అంగుళముల దూరముండును.

37. బొడ్డు వెనుకభాగము $5\frac{1}{2}$ అంగుళముల దూరముండును. కటినీర్వము $6\frac{1}{2}$ అంగుళములు వుండును. స్పిక్ $8\frac{1}{2}$ అంగుళముల దూరముండును.

38. కాయ మధ్యసూత్రము నుండి ఊరుమధ్యము 4 అంగుళములుండును. జానుపృష్ఠము 4 అంగుళము లుండును. జంఘామధ్యము 3 అంగుళము లుండును. నలక 2 అంగుళములుండును.

39. పార్శ్వసూత్రములు, మధ్యసూత్రము నుండి సమానమైన దూరములో వుండవలెను. పార్శ్వసూత్రము నుండి బాహువు చివరివరకు 4 అంగుళముల దూరముండును.

40. ఈ బాహుసూత్రము నుండి, బాహువు వెనుకవైపు వరకు 8 అంగుళముల దూరముండవలెను. చేతులకు ముందు వెనుకల మధ్యయు, కూర్పరాంత మును కలిసియుండవలెను.

41. ఈ బాహువుయొక్క బాహ్య విస్తారము 4 అంగుళములు. పెకెత్తియుంచిన కర్తరీహస్తము, కర్తరీముద్రగల పరహస్తములు రెండును, హిక్కాసూత్ర మునకు సమానముగా వుండునట్లు ఎత్తివుంచవలెను.

42. అభయ హస్తముయొక్క మధ్యరేఖ చివర స్తన సూత్రమునకు సమానముగా వుండవలెను. ఎల్లప్పుడు అభయముద్రను కుడిచేతను, వరదముద్రను ఎడ మచేతను వుంచవలెను.

43. పరసూత్రమునుండి అభయహస్తమధ్యము 15 అంగుళముల దూరములో ఉండును. ఎడమవైపునవున్న వరదహస్తము, అధోముఖముగనుండును.

44. ఆహస్తముయొక్క మొదలు కటినిప్రాకుచు మేఢ్రాగముపరకు వుండునట్లు వుంచవలెను. ఆవరదహస్తముయొక్క మధ్యరేఖలు చివరనుండి ఊరుపు చివరవరకు 4 అంగుళముల దూరముండును.

45. ఈవరద హస్తముయొక్క పైచివర నాభికి సమానముగా ఎత్తివుంచవలెను. ఈవరద హస్తముయొక్క మధ్యముల పూర్వసూత్రమునుండి, 16 అంగు ళముల దూరములో నుండును.

46. కర్తరీహస్తముయొక్క మణిబంధము బాహువునుండి 2 అంగుళముల దూర ములో నుండును, లేక 11, 10, అంగుళముల దూరములోకూడ అమ ర్చవచ్చును.

47. కూర్పరమునుండి, పూర్వసూత్రాంతమువరకు 17, 18, లేక 19 అంగు ళములో అమర్చవచ్చును.

48. రెండుజంఘుల మధ్యదూరము 19 అంగుళములు. ఊరుమూలము 2 అంగుళములు. రెండు గుల్ఫముల మధ్యదూరము 1 అంగుళము. రెండు

ఊరువుల మధ్యదూరము $1\frac{1}{2}$ అంగుళములు. రెండు జానువుల మధ్య దూరము 4 అంగుళములు. (రెండు జంఘలు 5 అంగుళములు.)

49. రెండు నలకల మధ్యదూరము 6 అంగుళములు. రెండు గుల్ఫములమధ్య దూరము 5 అంగుళములు. రెండు పార్ష్ణ్యంతముల మధ్యదూరము 4అంగుళములు. రెండు పాదతలముల మధ్యదూరము 6 అంగుళములు. రెండు పాదముల బొటనవ్రేళ్ల మధ్యదూరము 8 అంగుళములు.

50. విగ్రహములో రాజసభావముట్టి పడునట్లు కల్పించవలెను. కర్తరీముద్రలో పరహస్తము లుండవలెను. కుడిచేతటుంకముండవలెను.

51. ఎడమచేత లేడిపిల్ల పుండవలెను. దానిముఖము బైటికుండవలెను. లేక లోనికి పుండునట్లుగాకూడ అమర్చవచ్చును.

52. తలపై జటామకుట ముండవలెను. దానికి కుడివైపున అర్ధచంద్రుడుండవలెను. అర్ధచంద్రుని ఎడమవైపున కూడ అమర్చవచ్చును. స్వామిపగడపు కాంతితో వెలుగుచుండవలెను.

53. మూడుకన్నులతో శాంతమైన ముఖములో సర్వాభరణములతో పీతాంబరము వలంకరించుకొని, దేవుడుండవలెను. వస్త్రము నలకాగ్రమువరకు పుండవలెను.

54. వస్త్రమునకు రెండువైపులను ఊరువు దగ్గర కూర్చములుండవలెను. ఇది శివునియొక్క రూపము. ఇతనికి ఎడమవైపున గౌరిదేవిపుండవలెను. ఆమె రూపము వినుము.

55. ఆమెను వేరేపీఠము మీదగాని, యిదే పీఠముమీదగాని, చేయవచ్చును. ఆమెను భంగిమలో పుండునట్లు చేయవలెను.

56. అప్పుడు భంగిమలోపున్న దేవుడు భంగిమలోవున్న దేవిని వరదహస్తముతో అక్కునచేర్చినట్లు పుండవలెను.

57. స్తనములమధ్య ఎడమవైపునుండి ఆలింగనము చేసికొన్నట్లుండవలెను. అమ్మవారు కుడిచేత నీలోత్పలమును ధరించినట్లును, ఎడమచేతిని లంబహస్తముగా చాచియుంచినట్లును చేయవలెను.

58. లేక ప్రక్కనున్న దేవుడు అమ్మవారి కుడిచేతిని పార్శ్వసూత్రము మీదినుండి ఎడమచేతితో ఆలింగనము చేయుచున్నట్లు చేయవచ్చును. అమ్మవారికుడిచేతితో శివుని కుడిచేతి ప్రక్కను పట్టుకున్నట్లుగాకూడ చేయవచ్చును.

59. ఇట్లు మూడురకములుగా ఆలింగన చంద్రశేఖరమూర్తిని చేయవచ్చును. సర్వాభరణములు, ప్రభామండలము, ఏర్పాటుచేసి, చంద్రశేఖరమూర్తిని చేయవలెను. ఇక వృషారూఢమూర్తిని గూర్చివినుము.

4 వృషవాహన మూర్తి లక్షణమ్

చతుష్షష్టితమః పటలః

వృషవాహన మూర్తేస్తు లక్షణం వక్ష్యతేఽధునా। 1
భంగేషు సమభంగేన కల్పయే చ్ఛిల్పవిత్తమ:॥ 1

దక్షిణం సుస్థితం పాదం వామపాదంతు కుంచితమ్।
ఉష్ణీషాన్మ ధ్యమాద్వామే లలాట మధ్యవామకే॥ 2

వామనేత్రావసానేతు వామనాసా పుటాంతికే।
దక్షిణేస్తన పీఠంస్యాత్ వామనాభిశ్చమధ్యమే॥ 3

వామోరు మధ్యపార్శ్వాశ్చ మధ్యసూత్రం ప్రలంబయేత్।
ఏవంతు సమభంగం స్యాన్నతమానం యుగాంగుళమ్॥ 4

ముఖే పూర్వవదుద్దిష్టం దక్షిణేతుస్తనే తథా।
నాభేర్వామే గుణాంశంతు వామోరూ మధ్యమే తథా॥ 5

సుస్థితాంఘ్రిస్తు గుల్ఫస్య మధ్యేసూత్రం ప్రలంబయేత్।
అతిభంగ మితిఖ్యాతం నతం పంచాంగులం భవేత్॥ 6

వృషస్యమస్త కోర్ధ్వేతు న్యసేద్వైవామ కూర్పరమ్।
హిక్కాసూత్రం తథావిస! కలాంశం వాద్వినవాంగులమ్॥ 7

వామకూర్పర లంబంస్యాత్ తస్మాదాసన సీమకమ్।
వృషభస్యోచ్ఛయం ఖ్యాతం పాదమస్తకనీ ప్రమకమ్॥ 8

వృషభోదయమా ఖ్యాతం వృషం లక్షణవత్కురు।
వృషమూర్ధ్నితు హస్తేతు మధ్యాంగుల్యగ్ర సీమకమ్॥ 9

నాభిసూత్రసమం కుర్యాదంగులం వానలోన్నతమ్।
తత్హస్త తలమధ్యేతు పూర్వసూత్రం యవద్వయమ్॥ 10

అధోముఖం ప్రకర్తవ్యం తద్హస్తంతు ప్రసారయేత్
దక్షిణే పూర్వహస్తేతు పార్ష్ణినాభే రధోబుధ॥ 11

పక్షోషోడశ మాత్రంచ నతం తత్సింహకర్ణవత్।
వక్రదండోత్థితం తస్మిన్ కల్పయేత్తు చరాచలమ్॥ 12

స్థిరాంఘ్రిజాను రూర్ధ్వాసు హిక్కాసూత్రం. సమున్నతమ్॥..
కనిష్ఠాంగుళి పరీణాహమగ్రం వక్రత్రయాన్వితమ్॥ 13

లోహజం దారుజంవాధ వక్రదండైవ మాచరేత్।
అధస్థాన్మణి బంధస్తు ఊరుమూలం ద్వయాంతరమ్॥ 14

పంచషట్ సప్తమాత్రంవా వసునందాగుంలంతువా।
పరహస్తద్వయం చైవ టంకకృష్ణ మృగంధరేత్॥ 15

టంకం దక్షిణహస్తేతు వామహస్తే మృగంధరేత్।
పరహస్త ద్వయోర్మగం హిక్కాసూత్ర సమంభవేత్॥ 16

ఏకద్విత్రి చతుః పంచమావమోన్నతంతువా।
జటామకుట సంయుక్తం జటాభారస్తులంబితమ్॥ 17

జటాబంధ శిరోవాపి కర్తరిచ్ఛావశాన్నయేత్।
సర్వాభరణ సంయుక్తం రక్తాభం రక్తవాసకమ్॥ 18


వామ పార్శ్వ ఉమాదేవి దక్షిణేవా విశేషతః।
స్వస్తికం దక్షిణం పాదం వామపాదంతు కుంచితమ్॥ 19

ఉత్పలం దక్షిణేహస్తే వామహస్తం ప్రసారితమ్।
స్త్రీమానోక్త విధానేన ఉమా దేవీంతు కారయేత్॥

వృషవాహన మాఖ్యాతం నృత్తమూర్తి రధోచ్యతే। 20

ఇత్యంశు నుద్భేదే కాశ్యపశిల్పే వృషవాహనమూర్తి

లక్షణం నామ చతుష్షష్టితమః పటలః



శ్రీ వృషవాహన మూర్తి

1. ఇప్పుడు వృషవాహనమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. శిల్పాచార్యుడు ఈ మూర్తిని సమభంగములో కల్పించవలెను.

2. దక్షిణపాదము సుస్థితముగను, వామపాదము కుంచితముగనుండవలెను. ఈ విగ్రహమునకు మధ్యసూత్రమును ఉష్ణీషము మధ్యనుండి ఎడమవైపునకు తాకుచు లలాటమధ్యమునకు ఎడమవైపుగా,

3. ఎడమకన్ను చివరలను తాకుచు ఎడమ ముక్కుపుటమును తాకుచు, కుడివైపు స్తనపీఠము మీదుగా, నాభికి ఎడమవైపుగా మధ్యలోనుండిపోవును.

4. ఎడమకాలు తొడమధ్యనుండి క్రిందికి వ్రేలాడుచు, పార్ష్ణికి తాకుచుపోవునట్లు ఈమధ్య సూత్రమును వ్రేలాడదీయవలెను. ఇది సమభంగము. ఇందులో నతమానము నాలుగు అంగుళములుండును.

5. ముందుచెప్పినట్లుగా కాక అతిభంగములో మధ్యసూత్రము ముఖముమీద నుండి, కుడివైపుస్తనము మీదినుండి, నాభికి ఎడమవైపునుండి పోవును. ఇక్కడ నాభినుండి మూడుఅంగుళములు దూరముండును. తదుపరి ఎడమ తొడ మధ్యమును తాకుచుపోవును.

6. సరిగా నిలబెట్టబడిన పాదముయొక్క గుల్ఫము మధ్యనుండి సూత్రమును వ్రేలాడదీయవలెను. ఇందులో నతమానము ఐదు అంగుళములుండును. దీనిని అతిభంగమందురు.

7. నందితంమీదనుండి స్వామియొక్క ఎడమచేయి ఆనింపబడి యుండును. ఇక్కడనుండి యీ విగ్రహముయొక్క హిక్కాసూత్రమువరకు 16 లేక 18 అంగుళముల దూరములోనుండును.

8. వామకూర్పరమునుండి క్రింద పీఠమువరకు నున్న ఎత్తు వృషభముయొక్క ఎత్తుఅగును,

9. ఈవృషభమును ఈసూత్రములో చెప్పబడిన వృషభలక్షణము ప్రకారము చేయవలెను. నందితలపై బెట్టిన హస్తము మధ్యవ్రేలు,

10. స్వామియొక్క నాభిసూత్రమునకు సమానముగా నుండవలెను. ఒక అంగుళము నతమానముండవచ్చును. ఈ హస్తతలమధ్యమునుండి పూర్వసూత్రము రెండు యవల దూరములో నుండును.

11. ఈహస్తము క్రిందకు చాపబడి అధోముఖముగా నుండవలెను. కుడివైపు పూర్వహస్తము నాభికిక్రిందుగా లంబహస్తమై యుండును.

12. అది సింహకర్ణముద్రలో నుండును. అది 15 లేక 16 అంగుళముల పొడపులోనుండును. ఆ చేతిలో వక్రదండము పట్టుకొనినట్లుగానుండును. దీనిని చలాచల విగ్రహములకు రెండింటికిని చేయవచ్చును.

13. ఊర్ధ్వకడండము స్థితపాదమునొక్క జానువు పైనుండి హిక్కాసూత్రమునకు సమానముగా నుండవచ్చును. దీనిలావు విగ్రహము చిటికెన వేలంతయుండ నచ్చును. దీనికి మూడునంకరలుండవలెను.

14. దీనిని లోహము, దారువు, లేక శిలతోనైనను, చేయవచ్చును. ఇది స్వామి వారి చేతి మణిబంధమునకు క్రిందుగా ఊరుమూలమునకు ప్రక్కగానుం డును.

15. ఊరునుండి 5,7,8,9 అంగుళముల దూరములో నుండవచ్చును. పై కెత్తబడిన రెండు చేతులయందును స్వామివారు టంకమును, కృష్ణమృగ మును (లేడిని) ధరింపవలెను.

16. కుడివైపున టంకమును, ఎడమవైపున మృగమును ధరింపవలెను. ఈపర హస్తముల చివరలురెండును హిక్కాసూత్రమునకు సమానముగానుండవలెను.

17. 1,2,3,4,5, అంశములు వామభాగమునందు నతమానము కల్పించవచ్చు. జటామకుటము ఉండవలెను. జటాభారము వ్రేలాడుచుండవలెను.

18. శిల్పాచార్యుని యిచ్ఛానుసారము జటాబంధమునైనను, కల్పింపవచ్చును. సర్వాభరణములతో ఎరని శరీరకాంతిగల స్వామిని, ఎరని వస్త్రములతో అలంకరింపవలెను.

19. ఎడమవైపుగాని, కుడివైపుగాని, ఉమాదేవిని చేయవలెను. కుడిపాదము స్వస్తికముగను, వామపాదము కుంచితముగను, చేయవలెను.

20. అమ్మవారికి కుడిచేతిలో ఉత్పలమును పెట్టి, ఎడమచేతిని, ప్రసారితముగా నుంచవలెను. స్త్రీమానము పద్ధతిలో ఉమాదేవిని చేయవలెను.

వృషవాహనమూర్తి లక్షణము చెప్పబడినది. ఇక నృత్తమూర్తిచెప్పబడును.

నృత్త మూర్తి లక్షణమ్

అధవక్ష్యే విశేషేణ నృత్తమూర్తేస్తు లక్షణమ్।
ఉత్సాహ వర్ధనార్థాయ ఉద్భూతా చర్మముండికా॥
రురుండావదనం కృత్వాస్పిక్యాత్పణనితంతథా

హింసోత్సుకాసనాదేవీతత్సుఖాసన వృద్ధయే॥ 2
కరిష్యతి తధానృత్తం సర్వలోక హితాయవై।

దేవానాం మూర్తినాధాయ రాజరాష్ట్ర వివర్ధనాత్॥ 3
నృత్తమష్టాదశం హ్యేవం తేషాద్వౌ నవముచ్యతే।

ప్రాగ్వత్తం విధినాగాహ్యం బింబమానం ద్విజోత్తమ॥ 4
ఉత్తమం దశతాలేన సర్వాంగం పరికల్పయేత్।

భాను రుద్ర దశాంశంవా తుంగనృత్త నతంభవేత్॥ 5
ఉష్ణిష మధ్యమాత్స వ్యేలలాటంమధ్య దక్షిణే॥

సిత్వాశివాంగులం సవ్యేనేత్రాంతం చపుటాంతకే॥ 6
హనో: సవ్యేతు హిక్కాయాం మధ్యేనాభేశ్చ మధ్యమే।

వామోర్వాభ్యంతరే లంబ్య స్థితాంఘ్రి గుల్భమధ్యమే॥ 77
ప్రభామండల మధ్యేతు పూర్వసూత్రం ప్రలంబయేత్।

లలాటత్తు సూత్రతనీవంతు యుగాంశం చార్ధహీనకమ్॥ 8
గుల్భసూత్రాంతరం చైవ తద్వదేవ విధీయతే।

హిక్కా మధ్యాత్తు సూత్రాంతం సార్ధసప్తనవాంగులమ్॥ 9
మకుటబంధ పక్షాగాత్సూత్రాంతరం తధైవచ।

ఊర్ధ్వకుక్షిం స్పృశే పూర్వసూత్రాలంబం ప్రకల్పయేత్॥ 10
తత్సూత్రాత్ డోలబాహ్వగ్ర మర్ధాదిక కలాంగులమ్।

తస్మాదపర బాహ్వగ్రం యుగాంగుల ముదాహృతమ్॥ 11
తస్మాదగ్ని కరాగ్రాంతం సాష్టత్రింశాంగులంతువా।

చత్వారింశతి మాత్రంవా తస్మాద్విగుణ మాత్రకమ్॥ 12
హిక్కాసూత్రసమో ధృత్య తత్హస్తమధ్య మాగ్రకమ్।

తద్ధస్తతల మధ్యేవా మధ్యాంగుల్యగ్రపర్వకే॥ 13
మధ్యపర్వేధవాధృత్వాఅనలం పాత్రసంయుతం।

పాత్రం వినాఽధవాగ్రం పంచాంశ విస్తృతంభవేత్। 14
తుంగం సప్తాంగులం వాష్ట నవమాత్రమథాపివా।

త్రిపంచ సప్తజిహ్వావా కల్పయేత్ యథోచితవ్॥ 15
ఉరోక్త మధ్య జిహ్వాయాం మాన్యం క్షీణకరం కురు।

దక్షిణే పూర్వసూత్రంతు బాహ్వగ్రం వింశదంగులవ్॥ 16
తస్మాత్ డమరుకేహస్తే మణిబంధస్య బాహ్యకవ్।

అష్టవింశతి మాత్రంవా త్రింశదంగులంతువా॥ 17
చత్వారింశతి మాత్రంవాపి సంఖ్యా క్రమాన్నయేత్।

తద్ధస్తే మణిబంధోర్ధ్వం హిక్కాసూత్ర సమంభవేత్॥ 18
డమరుకే మధ్యమం పీడ్యసూచీ కర్ణాంతముద్ధృతవ్।

తర్జన్యగ్రంతు సూచీస్యాత్ తర్జనీ బుజుర్భవేత్। 19
అథవా చర్మసూత్రంతు పీఠ్యమధ్యాంగులోపరి।

అనామికా చోపరిష్టాత్తు డమరుం పరికల్పయేత్॥ 20
డమరోర్ద్విర్ఘ విస్తారం వసుపంచాంగులం క్రమాత్।

మధ్యంగుణాంగుల వ్యాసం పద్మాకారం ప్రకల్పయేత్॥ 21
వలయద్వయ సంయుక్తం చర్మసూత్రేస్తు బంధితవ్।

యద్ద్రవ్యేన కృతంబింబం తద్ద్రవ్యేణ ఆచరేత్॥ 22
సూచ్యగాత్క కర్ణసీమాంతం చత్వారింశతి మాత్రకవ్।

సపంచ చత్వారింశచా పంచాశన్మాత్రకంతువా॥ 23
పార్శ్వసూత్ర సమంసూచీ చాగ్నిహస్తే మధ్య మాంగులవ్।

దక్షిణే పూర్వహస్తంతు అభయం పరికల్పయేత్॥ 24
ప్రాక్‌సూత్రాదభయహస్తే మధ్యం భాను ద్వయాంగులవ్।

తన్మధ్య మాంగుల్యంతు హిక్కాసూత్ర సమంభవేత్॥ 25
ద్విచత్వారింశ దంగ్యుల్యం సూత్రాత్‌కూర్పర నిర్గమవ్।

అభయం ప్రకోష్ఠమధ్యేతు భుజంగవలయం న్యసేత్॥ 26
ప్రకోష్ఠ మధ్య నాహంస్యాత్స సపాదం తస్యదీర్ఘకవ్।

తత్సూత్రాత్ పరిఖ్యాతా ఫణం భాన్వంగులంభవేత్॥ 27
సప్తాంగుల విశాలంతు ఫున మేకాంగులం భవేత్।

పురః స్థితాన్ సమీక్షేత్తు జిహ్వాద్వయ సమన్వితవ్॥ 28
భుజంగం వలయం హ్యేవం కల్పయేచ్ఛిల్ప విత్తమః।

సూత్రాత్ కక్షాంతరం సర్వేపార్శ్వ ద్వాదశమాత్రకమ్॥ 29
సూత్రాన్మధ్యోదరం వామేనవాంగుల ముదాహృతమ్।

వామే స్పిక్‌పిండ నిర్వస్తు సూత్రాదష్ట దశాంగులమ్॥ 30
సూత్రాత్ కుంచితజానోస్తు అంతరంతు దశాంగులమ్।

నవాంగులం చాష్టమాత్రం జానునీవం యథాక్రమమ్॥ 31
భానురుద్ర దశాంగుల్యం నతమానంతు కల్పయేత్।

స్థితాంఘ్రి జానోర్వామాంఘ్రి జానునీవం కలాంగులమ్॥ 32
త్రిపంచ మనుమాత్రంవా జానోరభ్యంతరం త్రిధా।

స్థితాంఘ్రి నలకామధ్యాత్ వామపార్శ్వాంతరం బుధః॥ 33
అంగులన్ వక్ష్యతే విప్ర షష్ట సప్తాష్టకం నతమ్।

సవేద చత్వారింశత్యంగులంతు విధీయతే॥ 34
సప్తషట్ పంచ చత్వారింశ త్యంగులం వానతంభవేత్।

ఉధృతాంఘ్రేస్తు తలాంతంచస్థిత జానూర్ధ్వ సమంభవేత్॥ 35
కూర్పరాత్ డోల హస్తన్య నాభిసూత్రా ద్దశాంగులమ్।

ఏకాదశాంగులం వాఽధ కల్పకం కూర్పరాంతకమ్॥ 36
తద్ధస్త మణిబంధాత్తు వామజాన్వసు ద్వ్యంతరమ్।

దశాంగులం వా కర్తవ్యం నవాంగుల మథాపివా॥ 37
డోలహస్తేతు మధ్యస్థా దశాంగులార్ధ విశేషతః।

వామపాదేతు జంఘాయాః ద్వ్యంతరం ధర్మాంగులం భవేత్॥ 38
నవాంగులం శ్రేష్టతరం వాపి రుద్ర మథాపివా।

డోలహస్తా దభయ మాద్యంతం ద్వ్యంతరంతు దశాంగులమ్।
అన్యోన్యయుక్త నిర్వాణి యథా సౌందర్యమాచరేత్॥ 39
కేశాంతాలక పక్షస్య తుంగమష్ట దశాంగులమ్।

సప్త దశాంగులం వాఽధ షాడశాంగుల మేవవా॥ 40
త దర్ధంవా త్రిపాదంవా తస్యవిస్తార మేవహి।
సువికీర్ణ జటాభారం పంచషట్ సప్తనందవా॥ 41

రుద్రసంఖ్యాఽధవా విప్ర ఉభయోః పార్శ్వయోస్తథా।
ద్వాత్రింశాంగుల మారభ్యచైక షష్ట్యంగులాంతకమ్॥ 42

అంగులాంగుల వృద్ధ్యాతు జటాదీర్ఘ ముదాహృతమ్।
అధో జటా దీర్ఘమేవం తస్మాదూర్ధ్వంతు హీనకమ్॥ 43

కనిష్ఠాంగుల పరీణాహం జటానాహ ముదాహృతవ్‌।
జటాంతం పుష్పమాలాభి రలంకృత్య విశేషతః॥ 44

నాగం చైవార్క పుష్పంచ దుత్తూర కుసుమంతథా।
హస్తి శిరీషకం చైవ కరోతిరత్న బంధనవ్‌॥ 45

భూషయిత్వాతు మకుటే దక్షిణేతు చంద్రశేఖరవ్‌।
సిందూరాలంకృతో రస్కం అక్షమాలావలంబితవ్‌॥ 46

భస్మో ద్ధూళిత దివ్యాంగం కించిత్‌ ప్రహసితాననవ్‌।
యజ్ఞోపవీత సంయుక్తం ఉరస్నాత సమన్వితవ్‌॥ 47

దేవాంగస్యోదరే మధ్యే బాహువామేన నిర్ఋతిః।
ప్రభామండల మాశ్రిత్యోదర బంధాగ కోజ్వలవ్‌॥ 48

వ్యాఘచర్మాంబరో వేదత్రింశావసానకవ్‌।
డోల బాహూర్ధ్వతే బాహు వ్యాఘచర్మం ద్విజోత్తమ॥ 49

లంబనం బాహుమూలేతు భాను మనుమాత్రకవ్‌।
తదర్ధంవా త్రిపాదంవా విస్తారం తచ్చక్రమండలవ్‌॥ 50

పాదౌ నూపుర సంయుక్తౌ సర్వాభరణ భూషితౌ।
హస్త పాదాంగులం సర్వం రత్నహేమాంగులీయుతవ్‌॥ 51

మధ్యాంగుళి విసర్జేత్తు శేషంవై ముద్రికాన్వితవ్‌।
దక్షిణం కుంచితంపాద మపస్మారోపరిస్థితవ్‌॥ 52

తిర్యక్‌ పాదతలం న్యస్యాన్నత్తం కుర్యాన్మహేశ్వరః।
వామపాధం తతో ద్ధృత్యసతత్తిర్యగ్దక్షిణాన్వితవ్‌॥ 53

అపస్మార లక్షణమ్‌

చతుష్పంచ మాత్రంవా అపస్మారస్య దీర్ఘకవ్‌।
అష్టచత్వారి అంశంవా అపస్మారో దయంకురు॥ 54

ఉష్ణీషంచైక భాగేన కేశాంతం తత్సమంభవేత్‌।
వస్వంశంతు ముఖాయామం గళంతద్ద్వయాంగులవ్‌॥ 55

అత్యర్ధాంగుల మాయామం కంఠస్యతు విశేషతః।
హిక్కా దాహృదయాంతంతు రసాంగుల ముదాహృతవ్‌॥ 56

హృదయాన్నాభి పర్యంతం తత్సమం పరికీర్తితవ్‌।
నాభ్యాది మేఢ్రమూలాంతం మానంచైవ షడంగులవ్‌॥ 57

సప్తభాగోరు చోరుదీర్ఘంస్యాజ్జానుదీర్ఘం ద్వయాంగులవ్‌।
జంఘాచోరు సమందీర్ఘం ద్వంశంచ చరణోదయవ్‌॥ 58

మన్వంశంతు కరం హిక్కా మధ్యమాంగులికాంక్రిమకమ్।
శేషం యుక్త్యాతు కర్తవ్యం శాయయేత్త మధోముఖమ్॥ 59

శంభోః సవ్యేశిరః స్థాప్యసమపాదే వికీర్ణకమ్।
అపస్మారో దంష్ట్రంతు దర్శనందాష్ట మాక్రతకమ్॥ 60

తన్ముఖంతు సముద్ధృత్య వ్యాళలీలా ముఖాన్వితమ్।
వ్యాళంవై వామహస్తేతు దక్షిణే తస్యముద్రికా॥ 61

పస్యశ్యామ నిభాకార మపస్మారం ద్విజోత్తమ।
కళాంశం పద్మపీఠోచ్చం విస్తారం చతురంగుళమ్॥ 62

పపాదం సార్ధంపాదోన ద్విగుణంతు తదాయతమ్।
ఊర్ధ్వపద్మ మధోపద్మం——లక్షణోక్తవత్॥ 63

ప్రభామండల సంయుక్తం అనేన విధినాకృతమ్।
గుణాంగులం సమారభ్య యావత్ శతాంగులమ్॥ 64

తావ దేవాంగులానాంతు నైకతస్య నీశతోదయమ్।
ఏకాంగులం సమారభ్యైకైకాయవ వర్ధనాత్॥ 65

ప్రాగ్వత్సంఖ్యా ఘనంఖ్యాతం దండఃస్యాత్ ప్రథమస్యతు।
తత్తదష్టాంశ హీనంతు ఊర్ధ్వార్ధ్వతు క్రమాత్కృశమ్॥ 66

ఏకద్వితి చతుష్పంచ షట్‌సప్త వసుమాత్రకమ్।
పునః పునః తధాసంఖ్య ముపకుర్యాత్ ప్రకల్పయేత్।
67

కర్తురిచ్ఛా వశాత్తేషు దండ సంఖ్యాతు తత్కరు।
నానాదళ లతాభిశ్చ నానాపుష్పైశ్చ శోభితమ్॥ 68

తస్యోపరిష్టా దనలహస్తే అగ్నిబలా కృతిః।
కర్తవ్యం పరితోవిప్ర కర్తవ్యం ద్వ్యన్తరాన్వితమ్॥ 69

భానుమండల వాదీమాన్ ప్రభామండల వర్తనమ్।
తస్యవామే ఉమాదేవీ ప్రాగుక్త విధినాకురు॥ 70

ద్వితీయ నృత్త లక్షణము

ఏతస్య ప్రథమం నృత్తం సర్వలోక హితావహమ్।
తదేవ దక్షిణేపార్శ్వే జటాగ్రే జాహ్నవీ యుతమ్॥ 71

శంభోర్దేహాంగులేనైవ షోడశాంగుల మున్నతమ్।
స్త్రీ మానోక్త సంపూర్ణం హృదయే కాంజల సంయుతమ్॥ 72

తృతీయ నృత్త లక్షణమ్

ఏవం జాహ్నవి సంయుక్తం నృత్తం యత్తద్ద్వితీయకమ్।
తదేవ వామపాదంతు అపస్మారో పరిస్థితమ్॥ 73

ఉద్ధృతం దక్షిణంపాదం వామాత్తుంగ ప్రసారయేత్।
లలాటమధ్యాద్వామేతు వామనాసా పుటాంతకే॥ 74

లంబయేద్బ్రహ్మసూత్రంతు స్థితపాదస్య గుల్ఫకే।
శేషంప్రాగివ కర్తవ్యం ఏతన్నృత్తం తృతీయకమ్॥ 75

చతుర్థ నృత్త లక్షణమ్

సువికీర్ణ జటాభారం జటామకుట మండితమ్।
జటామండల సంయుక్తం శేషం ప్రథమ నృత్తవత్।
చతుర్థం నృత్తమేవంతు సర్వప్రాణి హితావహమ్॥ 76

పంచమ నృత్త లక్షణమ్

ఉష్ణీష సమాన్త సవ్యపాదం సముద్ధృతమ్।
సుముఖం వామపాదంతు అపస్మారో పరిస్థితమ్॥ 77

అభయంశూలపాశౌచ డమరుం దక్షిణేకరే।
కపాలమగ్ని పాత్రంచ ఘంటాం హస్తికరో ముఖమ్॥ 78

గజహస్తోపమం హస్తం ప్రసార్య వామ పార్శ్వకమ్॥
యద్వత్ ప్రథమ నృత్తస్యపూర్వసూత్రం ప్రసారయేత్।
చిహ్నం పంచమ నృత్త మేవంస్యాత్ 79

షష్ట నృత్త లక్షణమ్

దోర్భిః షోడశభిర్యుక్తం వామే గౌరీ సమాయుతమ్।
హస్తాభ్యా ముద్ధృతౌ స్కంధన్యస్తౌ పాదం ప్రసారితమ్॥ 80

స్కంధంధృత్వా వామహస్తేన సవ్యహస్తస్య అంజలిః।
తదంజల క్రమే మధ్య అగ్రం హక్కావసాసకమ్॥ 81

స్కంధోభయ క్రమాఖ్యాత్తు మాతృస్తన ముదాహృతః।
ఏవం గౌరీ సముచ్ఛేదం భీతాస్తుంగ విస్మయమ్॥ 82

అభయం డమరుకం చైవ వజ్రశూలం తధైవచ।
పాశంటంకం గదాదండం నాగంవై దక్షిణేకరే॥ 83

అభయం శూలపాశంచ ఖడ్గం డమరుకమ్।
వేతాళం శూలహస్తంచ దక్షిణేత్వష్ట క్రమం భవేత్॥ 84

సవ్యానుకకుదం డోలం వామంచైవ గజోపమమ్।
అనలమిధునం చైవ వలయాంశేతు మేవవా॥ 85

ఘనాఖేట కపాలంచ వామపార్శ్వ చహస్తకమ్।
అనలం హస్తాభం ఖేటకం విస్మయం తథా॥ 86

ఫణంచైవ కపాలంచ అక్షమాలికా సూచిమేవచ।
వామేత్వష్ట భుజం కుర్యాత్ శేషం పంచమనృత్తవత్॥ 87

పాదౌ పంచమనృత్తంస్యాత్ యత్తత్ తద్వద్విధీయతే।
షష్టమం ఏవమాఖ్యాతం సప్తమం శృణు సువ్రత॥ 88

సప్తమ నృత్త లక్షణమ్

త్రినేత్రం చాష్టహస్తంచ సువికీర్ణ జటాయుతమ్।
కుంచితం వామపాదంతు అపస్మారో పరిస్థితమ్॥ 89

ఉద్ధృతం వామపాదంచ అంగుష్ఠం చాగ్రసీమకమ్।
పూర్వసూత్రాత్ పృష్ఠంతం భాన్వంగుళం భవేత్। 90

నతమానం దశాంశం స్యాద్వామేగౌరీ సమాయుతమ్।
సప్తమం నృత్తమాఖ్యాతం జగద్దుఃఖ వినాశకమ్॥ 91

అష్టమ నృత్త లక్షణమ్

త దేవ షడ్భుజోపేత మభయం డమరుం తథా।
శూలం దక్షిణహస్తేషు కపాలం విస్మయం తథా।
గజహస్తోపమం వామే సూత్రం ప్రాగ్వత్తదష్టమమ్॥ 92

నవమ నృత్త లక్షణమ్

చతుర్భుజం త్రినేత్రంవా జటామకుట మండనమ్।
అభయం డమరుం యామ్యే వామేఽగ్నిర్గజ హస్తవత్॥ 93

అపస్మారం వినాపీఠే యామ్యపాద కనిష్ఠకే।
తత్పాదం కుంచితం యుక్త్వాసూత్రం యుక్త్వాతులంబయేత్।
నవమం నృత్త మాఖ్యాతం గంగాధర మతః పరమ్॥ 94

ఇత్యంశుమద్భేదే కాశ్యపశిల్పే
నృత్తమూర్తి లక్షణం నామ పంచ షష్టి పటలః



శ్రీ నట రాజ మూర్తి

1. ఇక నృత్తమూర్తి లక్షణము చెప్పెదను వినుము. ఈ మూర్తి చూచుటకు అందముగా నుండి ఉత్సాహము పెంపొందచేయును. చర్మముండిక యను క్రూరదేవత క్రోధోన్మత్తవదనంతో జగత్సంహారంచేయ నుద్యుక్తురాలు కాగా శివుడీ నృత్యము చేసెను. అది చూచి ఆ దేవతకు నవ్వువచ్చినది. దానితో ఆమె శాంతించినది.

2. స్వామి ప్రక్కనేయున్న దేవి ఉత్సాహముతో స్వామివారిని చూచుచున్నట్లుండ వలెను.

3. ఈ నటరాజమూర్తి సర్వలోకములకు హితము చేయునది దేవతామూర్తులలో ఉత్తమమైనది. ఈ మూర్తివలన రాజుకు, రాష్ట్రమునకు అభివృద్ధి కలుగును.

4. ఈ నృత్తమూర్తిలో 18 రకములున్నవి. అందులో తొమ్మిది యిప్పుడు చెప్పబడుచున్నవి. ఈ మూర్తియొక్క ఎత్తు ముందు చెప్పబడిన రీతిగానే ఉత్తమ దశతాళములో నుండును.

5. ఉత్తమ దశతాళములోనే అంగములన్నియు చేయవలెను. నృత్తమూర్తి ఎత్తు 124 అంశములు. (ఉత్తమదశతాళము యొక్క కొలత).

6. మధ్యసూత్రము ఉష్ణీషముయొక్క మధ్యనుండి, లలాటము మధ్యనుండి, కుడివైపుగా నేత్రాంతము నుండి, పుటాంతము నుండి ఒక అంగుళము ప్రక్కగా.

7. హనువులు ప్రక్కనుంచి కుడివైపుగా, హిక్కా మధ్యమునుండి, నాభి మధ్య నుండి, ఎడమతొడ మధ్యనుండి నిలిచియున్న కాలు మడిమ మధ్యనుండి,

8. ఈపూర్వ సూత్రము అనునది ప్రభామండలము మధ్యనుండి ప్రవేలాడదీయ వలెను. లలాటమునకు ఈ సూత్రమునకు మధ్యదూరము $4\frac{1}{2}$ అంగుళము లుండును.

9. గుల్ఫము నుండి సూత్రము వరకు పన్నెండు అంగుళములు దూరముండును. హిక్కా మధ్యనుండి సూత్రము వరకు $7\frac{1}{2}$ అంగుళములుగాని, 9 అంగుళ ములుగాని యుండవలెను.

10. మకుటము నుండి సూత్రమును ప్రవేలాడదీయవలెను. ఇది పాట్టమొదుగా తగులుచూ పోవలెను.

11. ఈ సూత్రము నుండి డోలహస్తము $16\frac{1}{2}$ అంగుళముల దూరముండును. ఈ డోలహస్తము నుండి రెండవ చేయి 4 అంగుళముల దూరములో నుండును.

12. దీనినుండి అగ్నిని ధరించిన చేయిదూరము 38 అంగుళములుగాని, 40 అంగుళములుగాని, 43 అంగుళములుగాని యుండవచ్చును.

13. ఈ అగ్నిహస్తము అనునది హిక్కాసూత్రమునకు సమానముగా ఎత్తి ఉంచ వలెను. హస్తముయొక్క మధ్యలోగాని, నడిమిప్రవేలు మొదటిలో గాని,

14. ముందు చెప్పినట్లుగా అగ్నిపాత్రతో కూడుకొన్నదిగా నుండవలెను. పాత్ర కాక అగ్నియొక్క వైశాల్యము ఐదు అంగుళములు ఉండవచ్చును.

15. ఈ అగ్నియొక్క ఎత్తు 7 అంగుళములుగాని, 8 అంగుళములు గాని, తొమ్మిది అంగుళములు గాని ఉండవచ్చును. దానికి మూడుగాని, ఐదుగాని, ఏడుగాని, తగినట్లుగా జ్వాలలు కల్పించవలెను.

16. ఇట్లు చెప్పబడిన అగ్నియొక్క జ్వాలలు కుడివైపునకు తిరిగియుండును. ఆ జ్వాలలలో మధ్యజ్వాల పెద్దదిగానుండును.

17. పూర్వసూత్రమునకు డమరుక హస్తము 28 అంగుళములలో గాని 30 అంగుళములలో గాని, ఉండవలెను. ఈ హస్తముయొక్క మణిబంధము బయటికి ఉండును.

18. 40 అంగుళముల దూరములో గాని ఉండవలెను. ఈ హస్తముయొక్క మణిబంధము హిక్కాసూత్రమునకు సమానముగా నుండును.

19. డమరుకము పట్టుకున్న చేయి సూచీముద్రలో వుండి చెవి వరకు ఎత్తి వుండవలెను. తర్జనీవ్రేలు సూచీముద్రలో నిలువుగా వుండవలెను. తక్కిన వ్రేళ్లతో డమరుకమును, వత్తిపట్టి వుండవలెను.

20. చేయి నడిమివ్రేలువిూదుగా వచ్చునట్లుగాని అనామిక వ్రేలుగా వచ్చునట్లుగా గాని డమరుకమును కల్పించవలెను.

21. డమరుకము యొక్క ఎత్తు విస్తారము మూడు అంగుళములుగాని, ఐదు అంగుళములుగాని, వుండవలెను. దానిలో మధ్యలో వ్యాసం మూడు అంగుళములు. దానిని పద్మముయొక్క ఆకారములో కల్పించవలెను.

22. ఈ ధక్కకు రెండువైపుల గుండ్రముగా నున్నదానిపై పశువుయొక్క తోలు కప్పవలెను. దానికి చర్మసూత్రములో ఉపయోగించవలెను.

23. చూపుడు వ్రేలునుండి కర్ణసీమ వరకు 40, 50, 55, అంగుళములు దూరముగాని ఉండవచ్చును.

24. పైకెత్తిన చేతులయొక్క చూపుడు వ్రేళ్ల పార్శ్వసూత్రములననుసరించి వుండవలెను. క్రిందగావున్న కుడిచేతిలో అభయము కల్పించవలెను.

25. పూర్వసూత్రము నుండి ఈ అభయహస్తము యొక్క మధ్యలో వరకు 24 అంగుళముల దూరముండును. ఈ చేతియొక్క నడిమివ్రేలు హిక్కాసూత్ర మువరకు వుండవలెను.

26. పూర్వసూత్రము నుండి ఈ చేతినుండి ముడుపు 40 అంగుళముల దూర ములో వుండును. ఈ అభయము వున్న చేతికి పామును చుట్టవలెను.

27. ప్రకోష్ఠము యొక్క మధ్యకొలతగాని పాడప్రకన్న ఒక పావు ఎక్కువ వుండును. దీనివిూద పావుయొక్క పడగ 5 అంగుళములు వుండవలెను.

28. ఆ పడగయొక్క వెడల్పు 7 అంగుళముల వరకు వుండవచ్చును. లావు 1 అంగుళము. అది ముందుకు చూచుచున్నట్లుగా వుండవలెను. దానికోరలు ముందుకు వుండవలెను.

29. భుజంగ వలయమును ఈ విధంగా కల్పించవలెను. సూత్రము నుండి కక్షలు 12 అంగుళములు వుండును.

30. పూర్వసూత్రము నుండి ఎడమవైపుగా పొట్టమధ్యకు తొమ్మిది అంగుళముల దూరములో వుండును. ఇదే సూత్రము నుండి స్పిక్‌పిండము 18 అంగుళముల దూరములో వుండును.

31. మధ్యసూత్రము నుండి వంచిన మోకాలు పది అంగుళముల దూరములో వుండును. లేక 9 అంగుళముల దూరములో గాని 8 అంగుళముల దూరములోగాని వుండును.

32. ఈ కాలియొక్క వంపు 12, 11, 10, అంగుళముల వరకు వుండవచ్చును. చక్కగా నిల్పివుంచిన ఎడమకాలు మామూలుగానే ఉండును.

33. 15, 14, అంగుళములు రెండు జానువుల మధ్యదూరము ఉండవచ్చును స్థితపాదము యొక్క నలకనుండి ఎత్తిన ఎడమకాలుయొక్క ప్రక్కమడిమ వరకు;

34. 44, 45, అంగుళములుగాని వుండును. 48, 47, 45, అంగుళములు నతమానము వుండును.

35. కుడికాలుయొక్క పార్ష్ణ్యము నుండి కొలత 34, 33 అంగుళములుగా గాని వుండును.

36. పైకెత్తివుంచిన కాలియొక్క ముడుపు నాభిసూత్రమునకు సమానముగా ఉండును. డోలహస్తముయొక్క కూర్పరం మధ్యసూత్రము నుండి 10 అంగుళములు దూరములో వుండును.

37. 11 అంగుళములు కూడ ఉండవచ్చును. ఆ హస్తముయొక్క మణిబంధము నుండి ఎడమకాలు జానువు వరకు.

38. 10, 9 అంగుళములుగాని చేయవచ్చును. డోలహస్తముయొక్క ప్రవేళ్లు విడివిడిగా చాపిఉండవలెను.

39. వామపాదము నుండి జంఘా మధ్యసూత్రము 1 అంగుళము దూరములో నుండిపోవును. డోలహస్తము 11 అంగుళము లుండును.

40. డోలహస్తము నుండి వరదహస్తము వరకు 10 అంగుళముల దూరము వుండును. ఇందులో చెప్పబడని కొలతలను సౌందర్యానుసారముగా మార్చి కూడ చేయవచ్చును.

41. కేశాంతము నుండి బకపక్షము (కొంగరెక్క) అను అలంకారము 18,17,16, గాని అంగుళములు ఉండును.

42. ఈ బకపక్షములో (కొంగరెక్క) సగముదాక వెడల్పు ఉండును. స్వామియొక్క జడలు 5గాని, 7గాని, 9గాని ఉండవలెను.

43. ఆ జడలు 11వరకు కూడ ఉండవచ్చును. ఆ జడలను రెండువైపుల వేయవలెను. ఈ జడలు 32 అంగుళములు వరకు పొడవు వుండవచ్చును. ఎక్కువగా నున్నచో 61 అంగుళములకు మించరాదు.

44. ఇది క్రిందకు వ్రేలాడుచున్న జడలయొక్క లక్షణము. ఇక తలపైవున్న జడలయొక్క లక్షణము చెప్పబడును.

45. పై జడలు చిన్న వ్రేలంత లావు ఉండవలెను. జడల చివర పుష్పము ఉండవలెను.

46. పాము, జిల్లేడుపువ్వు, ఉమ్మెత్తపూవు, ఏనుగు (పుష్పవిశేషము)సంపెంగ పూవు ధరించి ఉండవలెను. తలపై రత్నబంధముకూడ నుండవలెను.

47. తలపై చంద్రుని ధరించి యుండవలెను. స్వామికి రత్నములయొక్క హారములు వ్రేలాడుచుండవలెను.

48. స్వామికి శరీరమునిండ భస్మము పూసి యుండవలెను. కొంచెము నవ్వు ముఖములో ఉన్నట్లు ఉండవలెను. యజ్ఞోపవీతము ఉండవలెను. హారము ఉండవలెను.

49. స్వామివారి ఉదరము విూదనుండి బాహుమూలపు పొడవును ప్రభామండలమును త్రాకుచు, ఉదరబంధము ఉండును.

50. స్వామికి ఊరువుల మధ్యవరకు పులిచర్మము కప్పి యుంచవలెను. డోల హస్తముఉన్న చేయి మూపువరకు ను పులితోలును ఉత్తరీయముగా వేయవలెను.

51. పులితోలు వేసికొన్న బాహువుయొక్క మూలము 12 అంగుళములు గాని, 13 అంగుళములు గాని ఉండును. దాని చుట్టుకొలత దానిలో సగముగాని మూడు వంతులుగాని ఉండును.

52. పాదములకు మూపురములు మొదలైన అలంకారములు ఉండవలయును. చేతి వ్రేళ్లకు, కాలి వ్రేళ్లకుకూడ అంగుళీయకములు ఉండవలయును.

53. మధ్యవేలు తప్ప తక్కినవాటి కన్నిటికి ఉంగరములు ఉండవలెను. కుడి కాలు పైకెత్తి వంచియుండును. ఎడమకాలు అపస్మారునిపై గట్టిగా ఆని యుండును.

54. పరమేశ్వరుడు నాట్యము చేయుచున్నపుడు అతని పాదము అడ్డముగా తిప్పి ఉంచినట్లు కనబడును. ఎడమకాలు ఎత్తి ఉంచినపుడు కుడికాలు అడ్డము గాని కలిగి యుండును.

55. డోలహస్తము చివరకు మాత్రమే అపస్మారుని పాడవు ఉండవలెను. అప స్మారుడు 3,4,5, వంకరలు కలిగి ఉండవచ్చును.

56. ఆ అపస్మారునికి ఉష్ణీషము 1 భాగము కేశాంతము 1 భాగము ముఖము 8 భాగములు గళము, ½ అంశముండవలెను.

57. కంఠముయొక్క విస్తారము 1¼ అంగుళములు ఉండును. హిక్కనుండి, హృదయము వరకు 9 అంగుళము లుండును.

58. హృదయము నుండి నాభివరకు 9 అంగుళములు. నాభినుండి మేఢ్రమువరకు 6 అంగుళము లుండును.

59. ఊరువు పాడవు 7 అంగుళములు. జానువు 2 అంగుళములు. జంఘా ఊరువుతో సమానము పాదము 2 అంగుళములు,

60. గా నుండును. మిగిలిన అవయవములన్నియు, ఆ శరీరము వరకు తగినట్లు గా చేయవలెను. అపస్మారుని పడుకున్నట్లుగా చేయవలెను. అతనిముఖము క్రిందకు వంగియున్నట్లుండవలెను.

61. స్వామి పాదము క్రింద ఉన్న అపస్మారుని యొక్క తల కుడివైపుకు ఉండ వలెను. వాని కాళ్లు ఎడమవైపుకు ఉండవలెను. వాని శరీరముయొక్క ఎత్తు 10, 9, 8 అంగుళములలో ఉండవలెను.

62. అతని ముఖము పైకిఎత్తి ఉండవలెను. అపస్మారుడు పామును పట్టు కొన్నట్లుగా ఉండవలెను. కుడిచేతితో చిన్న కొడవలిని పట్టవలెను.

63. ఈ అపస్మారుడు సస్యశ్యామలమైనరంగులో ఉండును. అతని క్రింద పద్మ పీఠము ఉండును. దాని ఎత్తు 16 అంగుళములు, దాని వైశాల్యము 64 అంగుళములు.

64. 1½, 1¼, 2, దాని లావు ఉండును. ఈ పీఠమునకు అధోపద్మము, ఊర్ధ్వపద్మము, అన్ని పద్మములను ఏర్పాటు చేయవలెను.

65. ఈ ప్రభామండలములో 1 అంగుళము నుండి 2 అంగుళములు పెంచుచూ పోవలెను.

66. ఈ ప్రభామండలమునకు మధ్యలో రేఖలు పైనుండి సన్నవిగా వచ్చును.

67. ఈ ప్రభామండలములో 1,2,3,4,5,6,7,8, అట్లు 8 చొప్పున భాగములు గుర్తించవలెను.

68. ఈ ప్రభామండలములో దండములను గుర్తు పెట్టి, ఆకులు పుష్పములు, కల్పించవలెను.

69. వాటి మీదనుండి ఐదు జ్వాలలతో కాని, మూడు జ్వాలలతో కాని, అగ్ని శిఖలు ఏర్పాటు చేయవలెను.

70. ప్రభామండలము ప్రక్క సూర్యమండలమును కల్పించవలెను. దానిప్రక్క ఎడమవైపున పార్వతీదేవిని కల్పించవలెను.

71. ఈ విధముగా చేసినది నటరాజమూర్తులలో మొదటి రకము. ఇక రెండవది చెప్పబడుచున్నది. మూర్తినంతయు మామూలుగా చేసి తలమీద జడల మీద కుడివైపున గంగను ఉంచవలెను.

72. ఈ గంగాదేవిని పరమేశ్వరుని శరీరము కొలతలను అనుసరించి చేయవలెను. ఈమెను 16 అంగుళములకు ఎక్కువలేకుండ చేయవలెను. ఈమె విగ్ర హము హృదయముపై అంజలిముద్రతో ఉన్నట్లు చేయవలెను.

73. ఈ విధముగా దేవితో కూడుకొనివున్న నృత్తమూర్తి రెండవ రకము నటరాజ లక్షణము. ఇక మూడవ రకము చెప్పబడుచున్నది. స్వామి ఎడమకాలును అపస్మారునిపై ఉంచవలెను.

74. కుడికాలును ఎత్తి, ఎడమకాలిపై నిలిచినవాడుగా ఉండవలెను. ఇప్పుడు సూత్రములు ఎట్లు ఉండుననగా మధ్యసూత్రము లలాటము మధ్యము నుండిముక్కు పుటముయొక్క ఎడమవైపునుండి వచ్చును.

75. ఆ బ్రహ్మసూత్రము నిలిచిన పాదముయొక్క గుల్ఫము వరకు వ్రేలాడును. తక్కినది మొదటిదానిలో వలెనే ఉండును. ఇది మూడవ నటరాజమూర్తి.

76. ఈ నాలుగవ నృత్తములో తలపై ఆభరణములు ఉండవు. జడలు ముడి వేసుకొని, చుట్టును జడలు విరబోసుకొని, వెంట్రుకలు విప్పారుకొని ఉండ వలెను. మిగిలిన విశేషములన్నియు, మొదటి నటరాజమూర్తి లక్షణములే.

77. ఇక ఐదవ నృత్తము చెప్పబడుచున్నది. ఇందులో స్వామి కుడికాలు చెవివరకు ఎత్తి ఉంచవలెను. ఎడమకాలు కుంచితముగా నుండవలెను.

78. ఈ మూర్తికి ఎనిమిది చేతులుండును. కుడివైపున అభయము, శూలము, పాశము, డమరువు ఉండును.

79. ఎడమవైపున కపాలముగాని, అగ్నినిగాని, పాముగాని, ఘంటనుగాని, యుంచ వచ్చును. ఒక చేతిని గజహస్తమువలె ప్రవేలాడుచున్నట్లుగా చేయవలెను.

80. ప్రథమ నృత్తమూర్తికి పూర్వసూత్రము ఏ విధముగా ప్రవేలాడదీయబడినదో అదే విధముగ ఈ ఐదవ నృత్తమూర్తికి కూడ ప్రవేలాడదీయవలెను.

81. ఇప్పుడు 6,5 నృత్తమూర్తులగురించి చెప్పబడుచున్నది. ఈ మూర్తికి 16 చేతులు ఉండును. ఎడమవైపున గౌరీదేవి నిల్చొని ఉండును. ఒకచేయి గౌరీదేవియొక్క వక్షస్థలమువరకు చాపి ఉండును.

82. కుడివైపున ఉన్న చేతులలో అభయము, శూలము, పాశము, ఖడ్గము, డమరుకము, ధ్వజము, వేతాళము, సూచీహస్తము ఉండవలెను. ఎడమవైపు 8 చేతులలో అగ్ని, గజహస్తము, ఖేటకము, విస్మయహస్తము, ఘంట, కపాలము, చిన్నకత్తి, సూచీహస్తము ఉండవలెను.

84. ఇవి ఎడమవైపు 8 చేతులు. మిగిలిన దంతయు పంచమ నృత్తము వలె నుండును. ఈ ఆరవ నృత్తమూర్తి రాజునకు, దేశమునకు శుభకారి.

85. 7వ రకము నాట్యమూర్తిలో స్వామికి మూడు కండ్లు, ఎనిమిది చేతులు, విరబోసిన జడలు ఉండును. ఎడమకాలు అపస్మారునిపై ఉంచి యుండును.

86. స్వామిముఖము ఎడమవైపునకు తిరిగి యుండవలెను. ప్రకిందపాదము కుడి వైపునకు తిరిగియుండవలెను. సుస్థిత పాదముయొక్క బొటనవేలు పైకి ఎత్తి యుండవలెను.

87. పూర్వసూత్రము నుండి ఈ బొటనవేలియొక్క చివర 12 అంగుళముల దూరములో నుండును. ఈ స్వామికి అభయము శూలము, పాశము, డమరుకము, కుడివైపు చేతులలో ఉండును.

88. ఎడమవైపున కపాలము, అగ్నిపాత్ర, విస్మయము, గజహస్తము, ఉండును.

89. కుడిచేయి గజహస్తములోను, ఎడమచేయి, వ్యాళహస్తముగాను, ఉండవలెను. పూర్వసూత్రము లలాటమధ్యము నుండి స్తనమధ్యము నుండి పోవును.

90. ప్రబ్రహ్మసూత్రము ఎడమకాలియొక్క నలకమధ్య నుండి ప్రవేలాడదీయవలెను. ఈ సూత్రము ప్రకిందనుండి ఎడమకాలి జానువు చివరివరకు ఎత్తు తొమ్మిది అంగుళములు

91. ఈ మూర్తిలో నతమానము 10 అంగుళములు స్వామివారికి ఎడమవైపున గౌరీదేవి నిల్చుండి యుండవలెను. ఇది ఏడవ రకమైన నటరాజమూర్తి. ఈ మూర్తిని పూజించినచో జగత్తులోని దుఃఖములు పోవును.

92. అష్టమ వృత్త లక్షణము:—పై చెప్పినట్లే స్వామివారిని చేసి, 6 భుజము లతో కల్పించవలెను. అభయము, డమరుకము, శూలములు, కుడివైపు చేతులలోను, కపాలము, విస్మయము, గజహస్తము, ఎడమవైపు చేతులలోను, అలంకరింపవలెను.

93. నవమ వృత్త లక్షణము:—4 భుజములు, 3 కన్నులు, జటామకుట ముండవలయును. అభయము, డమరుకము, అనునవి కుడివైపునను, అగ్ని, గజహస్తము, కుడివైపునను, ఉండవలెను.

94. పీఠముపై అపస్మారుడు లేకుండ కుడికాలు బొటనవేలుపై నిలబడి యుండును. ఆ కాలు కుంచితముగను, సూత్రములను యుక్తితో చేయవలెను. ఇది తొమ్మిదవ రకమైనటువంటి నృత్తము. తదుపరి గంగా ధరమూర్తిని గురించి చెప్పబడుచున్నది.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో నృత్తమూర్తి లక్షణమను 68 వ పటలము.

గంగాధరమూర్తి లక్షణమ్

గంగాధర మహం వక్ష్యే సంక్షేపాదధునాశృణు।
సుస్థితం దక్షిణంపాదం వామపాదన్తు కుంచితమ్॥ 1

లలాట మధ్యమాత్సవ్యే నీత్వా నవ యవాంతరమ్।
దక్షిణేచాక్షి సీమాన్తే సవ్యనాసా పుటాంతరే॥ 2

హిక్కా మధ్యేచ హృదయాత్ నాభేస్తు సవ్యేద్వ్యంగులకేతధా।
దక్షిణే మేఢ్రమూలస్య మధ్యాత్ వేదాంగుళాంతరే॥ 3

పార్శ్వ్యశ్చ మధ్యమేచైవ, మధ్యసూత్రం ప్రలంబయేత్।
దక్షిణే పూర్వహస్తన్తు వరం దేవ్యాననాభితమ్॥ 4

గుణాంశం నతమాననన్తు పాదాంగుష్ట ద్వయాన్తరమ్।
అష్టాదశాంగుళంప్రోక్తంత్ర్యంశంపార్ష్ణి కాంతరమ్॥ 5

విశ్లధంచ జటాబంధం వామేత్వీషన్నతాననాం।
దక్షిణేపూర్వహస్తంతు కురుదేవీ (స్తనాభితమ్) ముఖాభితమ్॥ 6

వామేనపూర్వహస్తేన దేవీ మాలింగనం కురు।
దక్షిణే పరహస్తేతు జటాజాహ్నవి సంయుతమ్॥ 7

ఉష్ణీషాన్తం సముద్ధృత్య వామే కృష్ణ మృగంధరమ్।
దేవస్య వామపార్శ్వేతు దేవీనిహిత మాననమ్॥ 8


సుస్థితం వామపాదన్తు దక్షిణం కుంచితం భవేత్।
సమభంగనతం సూత్రం కల్పయేత్ శిల్పివిత్తమః॥ 9

ప్రసార్య దక్షిణంహస్తం వామహస్తం సపుష్పకమ్।
అధవా దక్షిణం హస్తం ప్రకోష్ఠ తిర్యకం భవేత్॥ 10

శోణ్యధస్తాత్ తలంలంబ్య వస్త్రధృత మివాకృతిః।
సర్వాభరణ సంయుక్తం సర్వాలంకార సంయుతమ్॥ 11

భగీరధో దక్షపార్శ్వే బుషిభిః ప్రార్థితేశ్వరః।
గంగాధర కృతిర్ హ్యేవం కథయామి త్రిపురాంతకమ్॥ 12

కాశ్య పీయే శిల్పశాస్త్రే గంగాధర మూర్తి లక్షణమ్।
నామ ఏకోన సప్తతి తమః పటలః॥ 13



గంగాధరమూర్తి

1. గంగాధరమూర్తియొక్క లక్షణము సంక్షేపముగా చెప్పబడుచున్నది. ఈ స్వామియొక్క దక్షిణపాదము సుస్థితముగను, వామపాదము కుంచితముగను ఉండును.
2. ఈ స్వామి విగ్రహమునకు బ్రహ్మసూత్రము లలాటమధ్యము నుండి కుడి వైపునకు వ్రేలాడుచు తొమ్మిది యవల దూరములో నుండును. అటనుండి కుడిచెవిపుగా కను చివరలను తాకుచు ముక్కుయొక్క కుడిపుటము తాకుచు,

3. హిక్కా మధ్యము నుండి హృదయము మీదుగా నాభికి కుడివైపున రెండు అంగుళముల నుండి క్రిందుగా మేఢ్రమూలమునకు కుడివైపున నుండి, నాలుగు అంగుళముల దూరములో వ్రేలాడుచు పోవును.

4. ఆదిపాదముయొక్క పార్ష్ణిమధ్యము నుండి వ్రేలాడుచు పీఠము వరకు ఉండును కుడివైపున పూర్వహస్తము అమ్మవారియొక్క ముఖమును తాకుచున్నట్లు ఉండవలెను.

5. స్వామియొక్క విగ్రహములో మూడు అంగుళములు నతమానముండవలెను రెండు పాదముల యొక్క బొటనవ్రేళ్లమధ్య పదునెనిమిది అంగుళముల దూరముండవలెను. ఆ పాదముల మడిమలయొక్క మధ్యదూరము, దానిలో (అనగా ఆ పదునెనిమిది అంగుళములలో) మూడవ వంతుండును.

6. స్వామియొక్క జటాబంధము విడివడియుండును. ముఖము ఎడమవైపున కొంచెము వంగియుండును. కుడివైపుపూర్వహస్తము అమ్మవారి ముఖమును తాకుచున్నట్లు ఉండవలెను.

7. ఎడమవైపు పూర్వహస్తము, దేవిని ఆలింగనము చేసికొనుచు ఉన్నట్లుండ వలెను. కుడివైపు పరహస్తము జడలలోని గంగాదేవిని తాకుచున్నట్లుండ వలెను.

8. ఎడమవైపు హస్తములో కృష్ణమృగము స్వామివారి ఉష్ణీషము చివరివరకు నుండవలెను. స్వామివారి ఎడమవైపున అమ్మవారు తలవంచుకొని నిలబడి నట్లుండవలెను.

9. అమ్మవారి వామపాదము, సుస్థితముగను, దక్షిణ పాదము కుంచితముగను ఉండవలెను. సమభంగ సూత్రములతో నతమానము కల్పించవలెను.

10. అమ్మవారి కుడిచేయి ప్రసారము చేయబడి యుండవలెను. ఎడమచేతిలో పుష్పము ఉండవలెను. లేక కుడిచేయి ప్రకోష్ఠమువరకు ఎత్తియుండవలెను

11. శ్రోణికి క్రిందుగా వస్త్రము అలంకరింపబడి పాదతలము వరకు వ్రేలాడునట్లు ఉండవలెను. సర్వాభరణములతో, సర్వాలంకారములతో నుండవలెను.

12. కుడివైపున భగీరథుడు ఋషులతోకూడి పరమేశ్వరుని ప్రార్థించుచున్నట్లు నిలబడి యుండవలెను. ఇది గంగాధరమూర్తి యొక్క లక్షణము. తదుపరి త్రిపురాంతకమూర్తిని గురించి చెప్పబడును.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో గంగాధరమూర్తి లక్షణమను 69వ పటలము

త్రిపురాంతకమూర్తి లక్షణమ్

త్రిపురాంతకమూర్తేస్తు లక్షణం వక్ష్యతేధునా।
త్రిచతుష్పంచ మాత్రం స్యాన్నతమానం యథాక్రమమ్॥ 1

ఆభంగం సమభంగంచ అతిభంగ మితి త్రిధా।
ప్రతిమోచ్చం నతంతుంగం మానమేవంహి కల్పయేత్॥ 2

పాదాంగుష్ఠ ద్వయోశ్చైవ ద్వ్యంతరం షోడశాంగులమ్।
ఆభంగం తద్విజానీయాద్సమమష్టా దశాంగులమ్॥ 3

వింశత్యంగులమాఖ్యాత మతిభంగ మితిస్మృతమ్।
తత్ త్రిభాగైక భాగన్తు పాదోష్ణ్యస్తు ద్వ్యంతరంభవేత్॥ 4

ఉష్ణీషాద్వామ పార్శ్వేతు నేత్రాంతేచ పుటాంతకే।
హనోర్వామే సమాలంబ్య దక్షిణస్తన వామకే॥ 5

నాభేర్దక్షిణ పార్శ్వేతు వామోరు సవ్యపార్శ్వకే।
దక్షిణాంఘ్రేస్తు పార్ష్ణితు వామపార్శ్వేతు లంబయేత్॥ 6

ఆభంగం పూర్వమాఖ్యాతం సమభంగ మధోశృణు।
లలాట మధ్యనాసాగ్రాత్ పాదయోఃపార్ష్ణి మధ్యమే॥ 7

లంబయేత్ పూర్వసూత్రన్తు ద్వ్యంతరన్తు వదామ్యహమ్।
తత్సూత్రాద్వామ పార్శ్వేతు హిక్కామధ్యం శివాంగులమ్॥ 8

అర్ధాంగులన్తు తత్సూత్రాత్ వామే హృదయ మధ్యమమ్।
తత్సూత్రాద్దక్షిణే నాభిమధ్యన్తుస్యాద్ ద్వయాంగుళమ్॥ 9

తత్సూత్రాద్దక్షిణే మేఢ్రమధ్యంతు యుగాంగులమ్।
తత్సూత్రా ద్వామతో జానో రంతరం ద్వాదశాంగులమ్॥ 10

సమభంగ మితిఖ్యాత మతిభంగ మధోశృణు।
ఉష్ణీష ద్వామపార్శ్వేతు నేత్రాంతేచ పుటాంతకే॥ 11

దక్షిణేస్తన మధ్యాంతం తత్సమాత్తు గుణాంగులమ్।
నాభిమధ్యాత్తు వామేతు సూత్రనీవం గుణాంగులమ్॥ 12

తత్సూత్రాత్ వామజాన్వంత మర్ధమాత్రం విధీయతే।
వామాంఘ్రి పార్ష్ణిసవ్యేతు తత్సూత్రంచ ప్రలంబయేత్॥ 13

స్పర్శనం వేశనం నీ్రవం సమపాదస్థాన కోక్తవత్।
ఏవం త్రిభంగ సూ్రతంస్యాత్ సంమి్రశన్తు నకారయేత్॥ 14

ఉత్తమం చాతిభంగంస్యాత్ సమభంగన్తు మధ్యమమ్।
ఆభంగ మధమంఖ్యాతం త్రిపురాంతకమూర్తినః॥ 15

దక్షిణంసుస్థితం పాదం వామపాదన్తు కుంచితమ్।
దక్షిణే పూర్వహస్తార్ధ్వ నాభిసూ్రతావసానకమ్॥
సింహకర్ణన్తు తద్ధస్తం బాణమధ్యన్తు పీడితమ్॥ 16

బాణాయామన్తు సప్త దశాంగులం విధీయతే।
కవిష్ఠాంగుళి పరీణాహం దేవేశస్య కరస్యతు॥ 17

ఆస్యం పంచాంగుళవ్యాస మాస్యోచ్చం వ్యాససదృశమ్।
ఆస్యతుంగ సమంపుచ్ఛం తుంగమస్యాంగులం తతి॥ 18

వామహస్తే ధనుంచైవ కక్షాంతం తత్ కరోర్ధ్వతమ్।
ఏకద్వి త్ర్యంగుళంవాపి తస్మాత్ కరోర్ధ్వకం తథా॥ 19

శతాంగులోన్నతంవా త్రిపంచ సప్త నవాంగుళమ్।
హీనంవాప్యధికంవాపి నవధా ధనుషోదయమ్॥ 20

పూర్వముష్టిస్తు నాహంస్యాత్ మధ్యాదగ్రం క్రమాత్ కృశమ్।
అగ్రం మధ్యాంగులంవ్యాసం వృత్తం వర్ణైః విచి్రతితమ్॥ 21

బాణనాహ త్రిభాగైకం రజ్జునాహన్తు తన్తునా।
ధనుర్ద్ఘాష్ట భాగేతు సప్తాంశం రజ్జుదీర్ఘకమ్॥ 22

తద్దీర్ఘ స్యానుకూలన్తు ధనుర్వ్రకముదాహృతమ్।
త్రివ్రకసహితంవాధ బాలచం్రదాభమేవవా॥ 23

ధనురాకృతిరేవంస్యా ల్లోహజం దారుజంతువా।
కర్తరీ పరహస్తాతు టంకం కృష్ణమృగాన్వితా॥ 24

టంకం దక్షిణహస్తేతు వామహస్తే మృగోద్ధృతమ్।
జటామకుట సంయుక్తం సర్వాభరణ భూషితమ్॥ 25

ప్రవాళ సదృశ్రపఖ్యం వామే గౌరీ సమాశ్రితమ్।
త్రిపురాంతకమూర్తేస్తు ప్రథమం లక్షణం త్విదమ్॥ 26

దేవస్య వామపాదన్తు అపస్మారో పరిస్థితమ్।
శేషం ప్రాగివ కర్తవ్యం ద్వితీయం లక్షణంత్విదమ్॥ 27

సుస్థితం వామపాదన్తు దక్షిణం కుంచితంభవేత్।
శేషం ప్రాగివకర్తవ్యం సూత్రాద్వితః పార్శ్వకమ్॥ 28

తృతీయం లక్షణంప్రోక్తం చతుర్థం లక్షణంశృణు।
తదేవ వామపాదన్తు అపస్మారశిరఃస్థితః॥ 29

ప్రాగివైవావశేషన్తు చతుర్థం లక్షణంశృణు।
కటకే బాణధరేహస్తే మధ్యసూత్రాత్ కలాంగులమ్॥ 30

తిర్యంశం మన్వంశం త్రయోదశాంగులన్తువా।
భానురుద్రాంగుళంవాధ ద్వ్యంతరం షడ్విధం భవేత్॥ 31

తత్కటే కూర్పరం నీర్వంశ్రోణిపార్శ్వం తధాభవేత్
కక్షాంత ధనుర్హస్తే మణిబన్ధాన్తరం తథా॥ 32

తత్కటే కూర్పరంనీర్వం హృదయాన్త ముదాహృతమ్।
ఏకద్విత్రి చతుష్పంచమాత్రం తస్మాన్నతంతువా॥ 33

సర్వేషామపి సామాన్యం ద్వ్యంతరం కథితంమయా।
తదేవ పూర్వహస్తాద్వా కటకా హ్యదిసీమకమ్॥ 34

వామదక్షిణ హస్తాతు క్రమాదూర్ధ్వ ముధోముఖమ్।
బాహుమూల ధృతంసవ్యం వామం బాణాగ్రన్తు ధృతమ్॥ 35

పరేతుదక్షిణే టంకం గౌరీతద్ వామహస్తకే।
యామ్యపార్శ్వే మృగంచైవ వామేగౌరీ సమాశ్రితమ్॥ 36

అపస్మారం వినాపాదం నతం ప్రాగివసూత్రితమ్।
ఏవం చతుర్భుజో పేతమూర్తిః పంచవిధాభవేత్॥ 37

అతిభంగం నతోపేత మష్టహస్త సమన్వితమ్।
బాణంచ పరశుం ఖడ్గం వజ్రంవై దక్షిణేకరే॥ 38

ధనుర్విస్మయ ఖేటంస్యుర్ కటకన్తు చతుష్టయః।
వామపార్శ్వ మిదంఖ్యాతం యధాశోభన తుంగకమ్॥ 39

(కల్పయేద్ గౌరీసంయుతంపూర్వసూత్రాత్ కరాంతకమ్)
షష్టమిత్యేవ మాఖ్యాతం సప్తమం దశదోర్యుతమ్। 40

బాణం చక్రం తధాసూచీ విస్మయం ఖేటకం తథా।
వామే పంచకరం ఖ్యాతం అతిభంగం తధోపరి॥ 41

తదేవ దక్షిణంజాను స్తతోపరి విసూచయేత్।
వామపాదన్తు తలంన్యస్యాన్య రథోపరి॥ 42


రథన్తు ముకుళోపేతం ముకుళన్తు రజ్జునాధృతమ్।
ముకుళాభ్యన్తరే బ్రహ్మచతుర్వక్త్రశ్చతుర్భుజః॥ 43

తస్యదక్షిణహస్తే ద్వౌ వేణుదండ కమండలౌ।
కుండికాపద్మ పాశంచ వామహస్త ద్వయేధృతమ్॥ 44

రథస్య ముకుళాధస్తాత్ వృషభం శ్వేతవర్ణకమ్।
రథాచయన మార్గేణ కల్పయేత్కల్ప విత్తమః॥ 45

త్రిపురాంతక మాఖ్యాత మష్టభేదం ద్విజోత్తమ।
ప్రవాళసదృశం వర్ణం సత్వరాజస మిశ్రితమ్।
సర్వాభరణ సంయుక్త మేకవక్త్రం త్రినేత్రకమ్।
తస్యవామే ఉమాదేవీం ప్రాగుక్త విధినాకురు॥
సామాన్యలక్షణం వాన్యం త్రిపురాంతకమూర్తినః। 46 47

ఇతి కాశ్యపీయే శిల్పశాస్త్రే త్రిపురాంతకమూర్తి లక్షణం నామ సప్తతి తమః పటలః



త్రిపురాంతకమూర్తి

1. త్రిపురాంతకమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. ఈ స్వామి నిలుచుండి నపుడు 3, 4, 5, అంగుళముల నతమానము కల్పించవలయును.

2. స్థానమి నిలుచున్నపుడు మూడురకములైన భంగములు చెప్పబడుచున్నవి. ఆ భంగము, సమభంగము, అతిభంగము, అని వాని పేర్లు. ప్రతి విగ్రహమునకును ఎత్తు, లావు, కొలతలు వీని ననుసరించి కల్పింపవలెను.

3. ఆభంగ విగ్రహములో పాదముల దగ్గర రెండు బొటనవేళ్లమధ్య పదహారు అంగుళముల దూరముండును. సమభంగములో పదునెనిమిది అంగుళముల దూరముండును.

4. అతిభంగము నందు యిరువది అంగుళముల దూరముండును. రెండు పార్శ్వ భాగముల మధ్య దూరము ముందు చెప్పబడిన కొల్తలలో $\frac{1}{8}$వ వంతుండును

5. ఆభంగ విగ్రహమును చేయుటకు మధ్యసూత్రమును ఉష్ణీషము నుండి పట్టుకొని ఎడమవైపుగా కనుచివర ముక్కుపుటముల ప్రక్కన హనువుల ప్రక్కన ప్రవేలాడదీయుచు కుడివైపు స్తనమునకు ఎడమప్రక్కగా ప్రవేలాడదీయవలెను.

6. నాభికి కుడిప్రక్కను, ఎడమతొడకు కుడి ప్రక్కను, కుడి పాదమునొక్క పార్ష్ణి ఎడమప్రక్కను, ప్రవేలాడదీయవలెను.

7. ఇట్లు ఆభంగము ఐన తదుపరి సమభంగ విగ్రహము పద్ధతి చెప్పబడు చున్నది. నొసటిమధ్యనుండి మొదలిడి నాసాగ్రము మీదనుండి ప్రకిందివరకు వచ్చి, రెండు పాదముల మధ్యనుండియు, వాని పార్శ్వభాగముల మధ్య నుండియు.

8. పూర్వసూత్రము ప్రకిందికి ప్రవేలాడుచుండును. ఇక శిరస్సూత్రము నుండి వివిధ శరీరభాగములు ఎంతెంత దూరములోనుండునో చెప్పెదను వినుము. ఈ సూత్రము నుండి హిక్కామధ్యము ఒక అంగుళము దూరములో నుండును.

9. ఈ సూత్రము నుండి అర్ధాంగుళము దూరములో హృదయమధ్యముండును. ఈ సూత్రము నుండి కుడివైపుగా నాభిమధ్యము రెండు అంగుళముల దూరములో నుండును.

10. ఈ సూత్రమునకు కుడివైపుగా మేఢ్రమధ్యము నాల్గు అంగుళముల దూరము లో నుండును. ఈ సూత్రమునకు ఎడమవైపుగా జానున్వంతరము 12 అంగుళముల దూరములో నుండును.

11. ఇది సమభంగముయొక్క లక్షణము. ఇక అతిభంగము గురించి చెప్పబడును వినుము. ఉష్ణీషమునుండి ఎడమవైపుగా బయలుదేరి నేత్రాంతమును తాకుచు, పుటాంతము మీదినుండి.

12. కుడివైపున స్తనమధ్యమును తాకుచు పోవును. సూత్రము నుండి ఈ స్తన మధ్యము మూడు అంగుళముల దూరములో నుండును. నాభి మధ్యనుండి యీ సూత్రము ముప్పది అంగుళముల దూరములో నుండును.

13. ఈ సూత్రము నుండి వామజాన్వంతము అర్ధ అంగుళము దూరములో నుండును. ఎడమపాదము మడిమవరకు కుడివైపున ఈ సూత్రము వ్రేలాడును.

14. సూత్రముతాకుట, దానిపట్టు, దానిని శరీరమునుండి ఎంత దూరములో నుంచవలసినది అను విషయములను సమపాదస్థానకమూర్తికి వినియోగించిన పద్ధతిలోనే చెప్పబడినది. ఇట్లు మూడురకములైన భంగములకు సూత్రములను ఏర్పాటుచేయుట చెప్పబడినది. ఒకదాని పద్ధతి మరియొకదానికి వినియోగించి మిశ్రమము చేయకూడదు.

15. త్రిపురాంతకమూర్తి విగ్రహము చేయుటలో అతిభంగములోనున్నది ఉత్తమ విగ్రహమనియు, సమభంగముననున్నది మధ్యమమనియు ఆభంగమున నున్నది అధమమనియు తెలియవలెను.

16. ఈస్వామినిలబడినపుడు దక్షిణపాదము సుస్థితముగను, వామపాదము కుంచితముగను, నుండవలెను. కుడిచెపునున్న పూర్వహస్తము నాభిసూత్రముపరకు పై కెత్తబడియుండవలెను. ఆహస్తము సింహకర్ణముద్రలోనుండి బాణము మధ్యలో పట్టుకొని యుండవలెను.

17. బాణముపొడవు 17 అంగుళములుండవలెను. దేవునిచేతి చిటికెనవ్రేలు లావంత ఈబాణములావుండును.

18. దీనిముఖము 5 అంగుళములుండవలెను. ఈముఖముపొడవు వెడల్పుతో సమానముగా నుండవలెను. దాని లావు ఒక అంగుళముండవలెను.

19. ఎడమచేతిలో ధనుస్సును ధరించి ఉండవలెను. ఆచేయి చంకలవరకు ఎత్తయుండవలెను. చేతినుండి ఆబాణముచివర 1,2,3 అంగుళములు దూరము ఉండవచ్చును.

20. ఈసదస్సుయొక్క ఎత్తు 100 అంగుళములుండవలెను. 3,5,7,9,అంగుళములు ఎక్కువగాని, తక్కువగాని ఉండవచ్చును. ఈవిధముగా ధనస్సు ఎత్తు తొమ్మిదిరకములని చెప్పబడినది.

21. ఆధనుస్సుయొక్క వెడల్పు ఒక పూర్ణముష్టి అంతఉండును. మధ్యనుండి. చివరకు సన్నగాతగ్గును. చివరకు అరఅంగుళము వ్యాసమువరకు వచ్చును. అది గుండ్రముగా ఉండును. దీనిని పలురంగులతో చిత్రింపవలెను.

22. బాణము వెడల్పుతో $\frac{1}{3}$వభాగము దాని త్రాట్ వెడల్పుఉండును. అట్లే ధనుస్సుపొడవు ఎనిమిది భాగములలో 7 భాగములపొడవున దాని నారిపొడవు ఉండును.

23. బాణము పొడవుననుసరించి వింటియొక్క వంపు చెప్పబడినది. మూడువంకరలుగాని, లేక బాలచంద్రునిరూపములోగాని,

24. ధనుస్సుయొక్క ఆకృతిని చేయవలెను. దీనిని లోహములోగాని, కొయ్యతోగాని, చేయవచ్చును. కర్రీముద్రగల పరహస్తములలో టంకమును, కృష్ణమృగమును అలంకరింపవలెను.

25. కుడివైపున టంకమును, ఎడమవైపున మృగమును అలంకరింపవలెను. జటామకుటముతో కూడి సర్వాభరణ భూషితుడై.

26. పగడమువంటి కాంతిగల శరీరముతో ఎడమవైపున గౌరీదేవితో గూడియున్నది, మొదటిరకమైన త్రిపురాంతకమూర్తి లక్షణము.

27. దేవుని వామపాదము అపస్మారునిపై పెట్టి, నిలబడినట్లు చేసినది రెండవ రకమైన త్రిపురాంతకమూర్తి యొక్క లక్షణము.

28. వామపాదము సుస్థితముగనుంచి, దక్షిణముకుంచితమొనర్చి, మిగిలినదంతయు పూర్వోక్తమార్గములోనే చేయవలెను.

29. ఇది మూడవరకము. ఇక నాల్గవరకములో స్వామియొక్క వామపాదము అపస్మారుని తలపైవుంచునట్లు చేయవలెను.

30. మిగిలినది, మిగిలిన విషయములన్నియు, ముందు చెప్పబడినట్లే చేయవలెను. నాల వరకవైన విగ్రహములో కటకముద్రతో బాణము ధరించిన హస్తము మధ్యసూత్రమునుండి పదునారు అంగుళముల దూరములోనుండవలెను.

31. 15,14,13,12,11 అంగుళములుకూడ నుండవచ్చును. ఇది ఆరు విధములు.

32. ఈవిగ్రహముయొక్క కూర్పరము, నీవము, శ్రోణిపార్శ్వము, అట్లేయుండును. చంకలవరకు పెకెత్తిన ధనుహస్తమునుండి, మణిబంధము కూడ అంతేదూరములోనుండును.

33. ఈచేతికూర్పరముయొక్క నీవము హృదయాంతమువరకుండవలెను. 1,2,3,4,5, అంగుళములు నతమానము ఉండవచ్చును.

34. ఈవిషయము అన్నిరకములైన త్రిపురాంతకమూర్తులకును సామాన్యము పూర్వహస్తములోనున్న కటకముద్రలు, హృదయసీమను దాటకూడదు.

35. వామ దక్షిణహస్తములు ఊర్ధ్వముఖము, అధోముఖముగను ఉండవలెను. సవ్యహస్తము బాహుమూలము వరకు నుండవలెను. వామహస్తము బాణాగ్రము ధరించియుండవలెను.

36. పరహస్తములలో కుడివెపున టంకముతోను, లేక గౌరిదేవి వామహస్తమును ధరించునట్లుగాని దక్షిణము ప్రక్కన మృగమును, దానిప్రక్కన గౌరిదేవిని నిలబడినట్లు చేయవలెను.

37. అపస్మారుడు లేకపోయినను, పాదమునక్రిందుగా యుంచి, వతమానములతో, సూత్రములతో, నాల్గు భుజములతో, ఈ మూర్తిని, ఐదువిధములుగా చేయవచ్చును.

38. అతిభంగములో ఎనిమిదిచేతులు, బాణము, పరశువు, ఖడ్గము, వజ్రములను, కుడివెపునను,

39. ధనుస్సు, విస్మయము, ఖేటము, కటకము, అను నాల్గు ఎడమవైపుచేతులలో అందముగా చేయవలెను.

40. గౌరీసహితపునమూర్తిని, పూర్వసూత్రమునుండి, చేయుచివర వరకు ఉండునట్లు చేయవలెను. ఐది ఆరవరకమైన త్రిపురాంతకమూర్తి. 7వరకమైన మూర్తిలో పదిచేతులుండును.

41. ఈమూర్తియొక్క ఎడమవైపునగల ఐదుచేతులలోలోను, బాణము, చక్రము, సూచీ, విస్మయము, ఖేటకములను, ధరించియుండును. అతిభంగములో నుండును

42. దక్షిణజానువుపై, సూచీహస్తము ధరించియుండవలెను. వామపాదము రథముపై పెట్టి యుండవలెను.

43. రథముమీద ఒకపుష్పము మొగ్గఉండవలెను. దానికి ప్రాడుచుట్టి ఉండవలెను. పుష్పములో బ్రహ్మ, నాలు ముఖములు, నాలుచేతులతో కూర్చుండియుండును.

44. అతని కుడివైపున రెండుచేతులలోను. వేణుదండము, కమండలము ధరించియుండవలెను. ఎడమవైపు రెండుచేతులలోను, కుండికను, పద్మపాశమును, ధరించియుండవలెను.

45. ఈరథమునకుగల పద్మముకులమునకు క్రిందతెల్లని ఎద్దు ఉండవలెను. అది రథమును లాగుచున్నట్లు కల్పించవలెను.

46. ఇట్లు త్రిపురాంతకమూర్తి ఎనిమిది విధములుగా చెప్పబడినది. ప్రవాళవర్ణములో సత్వరాజసగుణములు కలిసిన రూపముతో,

47. సర్వాభరణ సంయుక్తుడై, త్రినేత్రములతో ఏకవక్త్రుడై యున్న స్వామిని కల్పించవలెను. ఇతనికి ఎడమభాగమునందు ఉమాదేవిని పూర్వోక్త విధానమున చేయవలెను. ఐది త్రిపురాంతకమూర్తి యొక్క సామాన్య లక్షణము.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో త్రిపురాంతకమూర్తి లక్షణమును డెబ్బదియవ పటలము

కళ్యాణసుందరమూర్తి లక్షణమ్

అధకళ్యాణ మూర్తేస్తు లక్షణం వక్ష్యతేఽధునా।
లలాటమధ్యే వామేతు వామనేత్రా వసానకే॥ 1

వామ నాసాపుటాంతేచ హిక్కామధ్యేచ లంబయేత్।
దక్షిణం నాభిమధ్యేతు వేదవహ్న్యంగులన్తువా॥ 2

నీత్వా స్థితాంఘ్రి గుల్ఫస్య మధ్యేసూత్రం ప్రలంబయేత్।
ద్వ్యంతరం నతమానంచ సమభంగం యథాక్రమమ్॥ 3

సుస్థితం వామపాదన్తు దక్షిణం కుంచితం భవేత్।
దక్షిణం పూర్వహస్తన్తు గౌరీ దక్షిణహస్త ధృత్॥ 4

వరదం వామహస్తన్తు పరహస్త ద్వయోపత్థా।
దక్షిణే పరశుశ్చాపివామే కృష్ణమృగం తథా। 5

జటామకుట సంయుక్త: సర్వాభరణ భూషిత:।
దేవ: ప్రవాళ వర్ణాభ: దేవేశస్య విశేషత:॥ 6

సస్యశ్యామ నిభాదేవీ ప్రాగ్వన్మానాది సంయుతా।
ఉత్పలం వామహస్తేతు తథా దక్షిణహస్తకమ్॥ 7

శంభోర్వామస్తేవ సంగృహ్య లజ్జాలంబన సంయుతా।
పార్వత్యనుగతౌ శిరూపసర్వాభరణ భూషితౌ ॥ 8

హస్తన్తు సంస్పృశేద్దేవ్యా: గౌర్యాస్తు కటిసీమకం
దేవాగ్రేకారయేత్కుండే హోమకర్మ ప్రజాపతి:॥ 9

శంభోర్వైస్తన సీమాన్తం ప్రజేశస్యోదయం భవేత్।
చతుర్భుజం చతుర్వక్త్రం సర్వాభరణ భూషితమ్॥ 10

కుండి కాంచాక్షమాలాంచ వామదక్షిణత: పరే।
స్రుక్స్రువౌ పూర్వహస్తే ద్వాసవ్యేవామే కరాత్క్రమాత్॥ 11

ఉత్తరాభిముఖాసీనో పద్మపీఠే ప్రజాపతి:।
ప్రాగ్గేదేవీ దేవేశా దేవీ దేవస్యదక్షిణే॥ 12

దక్షిణాభిముఖో విష్ణు: హోమస్యోత్తరదిక్స్థిత:।
శంభోర్వైస్తనాసి సీమాన్తం ప్రశేష్యాయామం స్తనాంతకమ్॥ 13

తయోర్మ ధ్యేష్టభాగంస్యాత్ నవధాకేశవోదయమ్।
శ్యామవర్ణం సమభంగం శంఖం చక్రం పరే కరే॥ 14

హిరణ్యకరకేనైవ పూర్వహస్త ద్వయోపరి।
సంగ్రాహ్య వరదేహస్తే దద్యాదుదక పూర్వకమ్॥ 15

తీర్థాంబు స్వర్ణకలశం పూర్వహస్త ద్వయేస్థితమ్॥
శంఖచక్ర ద్వయంచైవ వామదక్షకరస్థితామ్॥ 16

అనాది గోత్రసంభూత: శ్రీశివ: పరమేశ్వర:।
ఆది గోత్రాం ఉమాంగౌరీం తవైవాద్య దదామ్యహమ్॥ 17

ఇత్యుక్త్వా వరదేహస్తే దద్యాత్ హస్తోదకం హరి:।
అష్ట విద్యేశలోకేశ సిద్ధయక్ష గణాదయ:॥ 18

ఋషయశ్చైవ గంధర్వా: మాతరశ్చాన్య దేవతా:।
తత్తత్శక్తి సమోపేతా హృదయాంజలి సంయుతా।
సంభ్రాన్త మనసోపేతా సంవీక్ష్యపరిత: స్థితా:॥ 19

ఏవం కళ్యాణమూర్తిస్స్యాత్ అర్ధనారీశ్వరం తత:॥

ఇతికాశ్యపశిల్పశాస్త్రే

కల్యాణసుందరమూర్తి వర్ణనమ్ నామ ఏకసప్తతితమ: పటల:

1. కళ్యాణసుందరమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. ఈ విగ్రహమునకు బ్రహ్మసూత్రము లలాటమధ్యమునుండి వ్రేలాడుచు ఎడమకన్ను, చివరను తాకుచు,

2. ఎడమముక్కు పుటమును తాకుచు హిక్కామధ్యమునుండి పోవుచు నాభికి కుడివైపుగా 3, లేక, 4, అంగుళముల దూరములోనుండి క్రిందికిపోవును.

3. అది స్థితపాదముయొక్క గుల్ఫము మధ్యగాపోయి, పీఠమును తాకును. ఈ విగ్రహము సభంగముయొక్క నతమానమును కలిగియుండును.

4. ఎడమపాదము సుస్థితముగను, కుడిపాదము కుంచితముగను వుంచవలెను. కుడివైపు నిజహస్తము గౌరిదేవి కుడిచేతిని పట్టుకున్నట్లుగా వుండవలెను.

5. ఎడమచేతిలో వరదముద్రయు, పైనున్న పరహస్తముల రెండింటియందును, కుడివైపున పరశువు, ఎడమవైపున కృష్ణమృగమును వుంచవలెను.

6. స్వామికి జటామకుటము, సర్వాభరణములును వుండును. స్వామి ప్రవాళ వర్ణములోవుండును.

7. అమ్మవారు సస్యశ్యామల వర్ణములో నుండును. ముందుచెప్పబడినటు' మానోన్మానములు అమరియుండును. వామ హస్తమందు ఉత్పలమున్న్ల దక్షిణహస్తము,

8. శివుని హస్తమును పట్టుకొని, లజ్జచేత వంచిన శిరస్సుకలదై యుండును. పార్వతీదేవి ప్రక్కన శ్రీదేవియు, భూదేవియు, సర్వాభరణ భూషితలైయుందురు.

9. వారిద్దరు తమచేతులతో గౌరీదేవి కటిబంధమును తాకుచున్నట్లు నిలచి వుందురు. స్వామివారిముందు బ్రహ్మదేవుడు హోమముచేయుచున్నట్లు కూర్చొనివుండును.

10. శివుని ఆసనమువరకు బ్రహ్మదేవుని కల్పించవలెను. అతనికి నాలుగుభుజ ములు, నాలుగుముఖములు, సర్వాభరణములు అలంకరింపవలెను.

11. కుండికయు, అక్షమాలయు, ఎడమకుడి పైచేతులలోను, స్రుక్స్రువములను వానిని క్రింది రెండుచేతులలోను ధరించియుండును.

12. బ్రహ్మదేవుడు పద్మపీఠముపై ఉత్తరాభిముఖుడై, కూర్చొని యుండును. తూర్పువైపున దేవీ దేవతలు వుందురు. అమ్మవారు అయ్యవారికి ఎడమ వైపున నుండును.

13. విష్ణుమూర్తి హోమమునకు ఉత్తరమునందుండి, దక్షిణమునకు చూచుచుండును. ఇతనిని శివునిముక్కు వరకు ఎత్తువుండునట్లు కల్పించవలెను. లేక కనీసము శివుని స్తనములవరకు వున్నట్లైనను కల్పించవలెను.

14. కనీసపుఎత్తు శ్రేష్ఠమైన ఎత్తులమధ్య అంతరమును, ఎనిమిది భాగములు చేసుకొని, మొత్తము తొమ్మిదిరకములైన కొలతలతో విష్ణుమూరి విగ్రహము చేయవచ్చును. శ్యామలవర్ణము, సమభంగము పరహస్తములందు శంఖచక్రములు అలంకరింపవలెను.

15. వరదముద్రలోనున్న క్రిందిరెండు చేతులలో బంగారుచెంబుతో నీరుపోయుచున్నట్లు వుండవలెను.

16. నీరుగల బంగారుచెంబు నిజహస్తములలోను, శంఖచక్రములు పరహస్తముల లోను, వుండవలెను.

17. ఆనాది గోత్రజుడైన పరమేశ్వరుడైన శివునకు ఆదిగోత్రజయైన ఉమాదేవిని గౌరిని నేడు నీకిచ్చుచున్నాను.

18. అని చెప్పుచు విష్ణుమూర్తి హస్తోదకమును విడచుచున్నట్లు వుండవలెను. వీరికిప్రక్కన అష్టదిక్పాలకులు, విద్యాధరులు, లోకేశులు, సిద్ధయక్షగణములు.

19. ఋషులు, దైత్యులు, గంధర్వులు, సప్తమాతృకలు, ఆయా దేవతలుపత్నులు, శక్తులు, చుట్టునుకూడి, సంభ్రాంతమానసులై, చూచుచు హృదయాంజలి ఘటించుచు, నిల్చియున్నట్లు చేయవలెను.

ఈవిధముగ కళ్యాణసుందమూర్తిని కల్పించవలయును. తర్వాత అర్ధనారీశ్వరమూర్తి విధానము చెప్పబడును.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో కల్యాణసుందరమూర్తి వర్ణనమును
డెబ్బదియొకటవ
పటలము

అర్ధనారీశ్వరమూర్తి లక్షణమ్

అర్ధనారీశ మూర్తేస్తు లక్షణం వక్ష్యతేశ్రణు।
చతుర్భుజం ద్విభుజంవా ద్వివిధం పరికీర్తితమ్॥ 1

సమభంగం స్థానకం తస్యమూర్ధ్నైవనతో దయమ్।
సుస్థితం దక్షిణం పాదమితరం కుంచితం భవేత్॥ 2

వామార్ధం పార్వతీరూపం దక్షిణార్ధం మహేశ్వరమ్।
అభయం పరశుం సవ్యేహస్తాతు శివాంశకే॥ 3

వృషమూర్ధని విన్యస్త వామకూర్పర మన్యథా।
తదన్యద్ వామహస్తన్తు కటకం పుష్పసంయుతమ్॥ 4

ద్విభుజే వరదం పూర్వం పరహస్తన్తు పుష్పధృత్।
శివస్యాభరణం సవ్యే వామేస్తి భూషణాన్వితమ్॥ 5

పుంస్తనం దక్షిణేపార్శ్వే వామే నారీపయోధరమ్।
అధవాకుంచితం సవ్యం వామపాదన్తు సంస్థితమ్॥ 6

సవ్యేశూలంధరం హస్తం వామే పుష్పధరం కరమ్।
వరదం దక్షిణం హస్తం వృషమూర్ధ్నస్తు కూర్పరమ్॥ 7

కపాలం దక్షిణేహస్తే వామే పుష్పధృతం కరమ్।
దక్షిణే రౌద్రదృష్టిస్స్యాత్ వామపార్శ్వేతు శీతలమ్॥ 8

దుకూలంచోరు మధ్యస్థం సవ్యం గుల్ఫాంతక స్థితమ్।
ఏవం విస్తారత: ప్రోక్త మర్ధనారీశ్వరం పరమ్॥ 9

ఇతి కాశ్యపశిల్పశాస్త్రే అర్ధనారీశ్వరమూర్తి వర్ణనమ్నామ
ద్విసప్తతితమ: పటల:



అర్ధనారీశ్వరమూర్తి

1. అర్ధనారీశ్వరమూర్తి యొక్క లక్షణము గురించి చెప్పబడుచున్నది. ఈమూర్తిని రెండు భుజములతోగాని, నాలుగుభుజములతోగాని చేయవచ్చును.

2. సమభంగములో నిలబడిన మూర్తికి దక్షిణపాదము సుస్థితముగను, రెండవది కుంచితముగను ఉండును.

3. ఎడమవైపు సమభాగము పార్వతీరూపముగను కుడివైపు సగభాగము శివుని రూపముగను ఉండును. కుడివైపున వున్న రెండు చేతులలోను ఒకదానిలో అభయము, వేరొకదానిలో పరశువువుండును.

4. ఎడమముంజేయి వృషభముయొక్క తలపై చేర్చివుంచునట్లును, పైకెత్తిన మరియొక ఎడమచేతిలో కటకముద్రలో పుష్పమువు ధరించియున్నట్లును ఉండవలెను.

5. విగ్రహమును రెండు చేతులతోనే చేసినపుడు పూర్వహస్తము వరదముగను యింకోక హస్తములో పుష్పమును వుంచవలెను. కుడివైపున శివునికి వుండవలసిన ఆభరణములను, ఎడమవైపున పార్వతీదేవికి వుండవలసిన ఆభరణములతోడను అలంకరించవలెను.

6. కుడివైపు భాగమునందు పురుషునికి వుండవలసిన స్తనమును, ఎడమవైపున స్త్రీకివుండవలసిన స్తనమును, చేయవలెను. పాదముల అమరికలో సవ్య పాదమే కుంచితముగను, వామపాదము సుస్థితముగను చేయవచ్చును.

7. ఈవిగ్రహమునకు వస్త్రముల నమర్చుటలోకూడ భేదమున్నది. కుడివైపు దుకూలము ఊరువువరవెను, కుడమవైపున వస్త్రము గుల్ఫాంతమువరకును అమర్చవలెను. ఇట్లు అర్ధనారీశ్వర విగ్రహమును చేయవలెను.

ఇతి కాశ్యప శిల్పశాస్త్రములో అర్ధనారీశ్వరమూర్తి వర్ణనము అను
డెబ్బది రెండవ పటలము

గజసంహారమూర్తి లక్షణమ్

అధవక్ష్యే విశేషేణ గజహామూర్తి లక్షణమ్।
లలాటమధ్య నాసాగ్రం వామేత్తుస్తన మధ్యమాత్॥ 1

వామస్పిక్ పిండమధ్యాత్తు పూర్వసూత్రం నిధాపయేత్।
తత్సూత్రాద్దక్షిణేవామే పాద పార్ష్ణ్యంతరం ద్విజ॥ 2

అష్టత్రింశతి మాత్రంవా షట్త్రింశత్యంగులంతువా।
తత్సూత్రా ద్వామతో సవ్యపాదాంగుష్ఠాంతకం ద్విజ॥ 3

ఏకవింశతి మాత్రంవా ఏకోన వింశదేవవా।
సర్వాభరణ సంయుక్తం చతుర్హస్తంచాష్ట హస్తకమ్॥ 4

చతుర్భుజం చేత్పాశం గజచర్మంచ దక్షిణే।
గజశృంగంచ చర్మంచ వామపార్శ్వ కరద్వయే॥ 5

చతుర్భుజ సమాయుక్తం అష్టహస్త మధోచ్యతే।
శూలంచ డమరుకం పాశం గజచర్మంచ దక్షిణే॥ 6

గజశృంగంచ కపాలంచ గజచర్మంచ విస్మయమ్।
(వామ పార్శ్వే చతుర్ణాంచహస్తానాం సంప్రకీర్తితమ్॥)
ఏవం పార్శ్వేతు చత్వారోహస్తమేవం ప్రకల్పయేత్॥ 7

శంభోర్వామాంఘ్ర్య ధస్తాత్తు గజస్యేవతు మస్తకమ్।
మకుటస్యో పరిష్టాత్తు గజపుచ్ఛం ప్రకల్పయేత్॥ 8

పార్శ్వయోర్గజ పాదాంస్తు యధాయుక్త్యాతు కారయేత్।
ప్రభామండల మచ్ఛేషం గజచర్మం ప్రకల్పయేత్॥ 9

వ్యాఘ్ర చర్మాంబరోపేతం దుకూలవసనాన్వితమ్।
సర్వాలంకార సంయుక్తం అతిరక్త సమప్రభమ్॥ 10

ఏవన్తు గజమూర్తిం ప్రధమన్తు విధీయతే।
శూలం ఖడ్గం తధాచర్మం గజశృంగంచ దక్షిణే॥ 11

కపాలంఖేటకం ఘంటాం గజచర్మంచ వామకే।
లలాట మధ్యాత్ నాసాగ్రాత్ దక్షణస్తసమధ్యమాత్॥ 12


సవ్యస్పిక్ పిండమధ్యాత్తు లంబయేద్ బ్రహ్మసూత్రకమ్।
సుస్థితం వామపాదన్తు గజస్య మస్తకోపరి॥ 13


ఉధృతం దక్షిణంపాదం తిర్యక్ కుటికం భవేత్।
తదంఘ్రి పార్ష్ణ్యా స్పిక్‌పిండాత్ ద్వ్యంతరం చతురంగులమ్॥ 14

తజ్జాను వామకక్ష్యస్య సీమాసూత్రం సమున్నయేత్।
ఏవం ద్వివిధరీత్యాతు గజహామూర్తి రుచ్యతే॥ 15

స్కందోచ్ఛితా ఉమాదేవీ శంభోర్వామే భయాన్వితా।
ఏవంహి కల్పితం బింబం రాజా విజయ మాప్నుయాత్॥ 16

ఇత్యంశు మద్‌భేదే కాశ్యపశిల్పశాస్త్రే గజసంహారమూర్తి లక్షణమ్
నామ త్రిసప్తతితమః పటలః





గజసంహారమూర్తి

1. గజసంహారమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. ఈమూర్తినిలిచివుండును. అప్పుడు ఆవిగ్రహముయొక్క బ్రహ్మసూత్రము లలాటమధ్యమును, నాసాగ్ర మును తాకుచు, ఎడమవైపున స్తననముననకు మధ్యనుండి క్రిందికిపోవును.
2. ఎడమవైపున స్పిక్‌పిండము మధ్యనుండి (పిర) పూర్వసూత్రమును వేలాడ దీయవలెను. దీనికి కుడివైపునుండి ఎడమకాలిపార్శ్వ ,

3. ముప్పది ఎనిమిది అంగుళములుగాని, ముప్పది ఆరుఅంగుళములుగానిఉండును. ఆసూత్రమునుండి ఎడమవైపుగా కుడికాలు బోటనవ్రేలు వుండును.
4. అది యిరువదియొకటి అంగుళముల దూరములోగాని, పందొమ్మిది అంగుళముల దూరములోగాని వుండును. ఈమూర్తిని అన్నివిధములైన అలంకారములతోను, చేయవలెను. నాల్గుహస్తములుగాని, ఎనిమిది హస్తములుగాని, వుంచవచ్చును.
5. నాలుగు భుజములైనచో పాశము, గజచర్మముకుడివైపునను, ఏనుగుదంతము, చర్మము, ఎడమవైపుచేతులలోను వుంచవలెను.
6. ఎనిమిదిహస్తములతో చేయదలచినచో శూలము, డమరుకము, పాశము గజచర్మము, అనునాలుగింటిని, కుడివైపుచేతులలోను,
7. దంతము, కపాలము, గజచర్మము, విస్మయహస్తము, అనువాటిని, ఎడమ వైపు చేతులలోను అలంకరింపవలెను.
8. శివుని ఎడమపాదమ్రకింద గజాసురుని తలకాయ వుంచవలెను. మకుటము నకు మీద గజపుచ్ఛమును, (ఏమగుతోకను) కల్పించవలెను.
9. స్వామికిమీద రెండువైపులను, ఏమగుపాదములను, అందముగా కల్పించవలెను. ఏనుగు చర్మమును ప్రభామండలమువలె విస్తరించియుండునట్లుకల్పించవలెను.
10. స్వామికి వ్యాఘ్రచర్మాంబరము, దుకూలము, అలంకరింపవచ్చును. అన్ని అలంకారములు అమర్చవలెను. శరీరము ఎర్రని కాంతికల్గియుండవలెను.
11. ఇట్లు మొదటిరకమైన గజసంహారమూర్తిని చేయవలెను.
ఇక రెండవవిధము వివరింపబడుచున్నది శూలము, ఖడ్గము, చర్మము, దంతము, కుడివైపుచేతులలోను,
12. కపాలము, (కేటము దారు) ఘంట, గజచర్మము, ఎడమవైపుచేతులలోను అలంకరింపవలెను.
ఈవిగ్రహమునకు బ్రహ్మసూత్రము లలాటమధ్యమునుండి, నాసాగ్రమువిూది నుండి, దక్షిణస్తన మధ్యమునుండి పోవును.
13. ఎడమవైపు పిరుదువిూదుగా వ్రేలాడవలెను. స్వామియొక్క వామపాదము గజాసురుని తలవిూద సుస్థితముగా వుంచవలెను.
14. కుడిపాదమును ఎత్తి అడ్డముగా కుంచితముగా వుంచవలెను. యీపాదము యొక్క పార్ష్ణిస్ఫిక్‌పిండమునుండి నాలుగు అంగుళముల దూరములోఉండును.
15. ఈపాదము జానువు ఎడమప్రక్కనుండి సీమాసూత్రమును దించవలెను. ఇట్లు రెండువిధములుగా గజసంహారమూర్తిని తయారుచేయుట చెప్పబడినది.
16. ఈ విగ్రహమునకు ఎడమప్రక్కన ఉమాదేవి, కుమారస్వామిని ఎత్తుకొని భయముతో నిల్చొని ఉండును.

ఇట్లు కల్పింపబడిన విగ్రహము రాజునకు విజయమునుచేకూర్చును.

ఇది కాశ్యపశిల్పశాస్త్రములో డెబ్బదిమూడవ పటలము

పాశుపత మూర్తిలక్షణమ్

అథవక్ష్యే విశేషేణ పాశుపతస్య లక్షణమ్।
సమపాద స్థానకం ప్రోక్తం చంద్రశేఖరమూర్తివత్॥ 1

త్రినేత్రం చతుర్భుజం సౌమ్యం ఊర్ధ్వ కేశంతనుమ్।
అభయంశూల హస్తంచ దక్షిణేతు కరద్వయే॥ 2

వరదం చాక్షమాలాంచ వామపార్శ్వ కరద్వయమ్।
ప్రవాలసదృశ ప్రఖ్యం సౌమ్యం నేత్రాతిశీతలమ్॥ 3

సర్వాభరణ సంయుక్తం కించిత్ ప్రహసితాననమ్।
విత్యోత్సవాయ బింబంతత్ స్థానకం చాసనన్తువా॥ 4

తధైవాగ్ని సమంవర్ణం రక్తాక్షం కుటిల భ్రువమ్।
తీక్ష్ణదంష్ట్ర సమాయుక్తం వ్యాళయజ్ఞోపవీతినమ్॥ 5


అగ్నిజ్వాల సమాకార మతిరక్తాంబర ధృతమ్।
శూలం త్వధోముఖం ధృత్వా కపాలం వరదం ధృతమ్॥ 6

అథవాభయం వినాశూలం ధృత్వాతు తత్కరే।
శూలాగ్రం వరదేనైవ సంగృహ్యాతు తతోధృతమ్॥ 7

దక్షిణే త్వపరేహస్తే డంకాఖడ్గంచ వామకే।
రౌద్రం పాశుపతం హ్యేతచ్చల లింగేతు పూజ్యతే॥ 8

ధ్యాన పూజానిమిత్తాయా మేతన్మూర్తిం వదామ్యహమ్।
ఏతన్మూర్తిం సకృత్ ధ్యాయేత్ సర్వశత్రు వినాశనమ్।
ఏవన్తు రౌద్రమూర్తిన్తు ప్రతిమాంనైవ కారయేత్॥ 9

ఇతి శ్రీ కాశ్యపశిల్పశాస్త్రే పాశుపత మూర్తివర్ణనమ్ నామ
చతుఃసప్తతితమః పటలః



పాశుపతమూర్తి

1. పాశుపతమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. ఈమూర్తిని చంద్రశేఖర మూర్తివలె సమపాదస్థానకములో చేయవలెను.

2. మూడుకన్నులు. నాలుగుచేతులు సౌమ్యమైన ముఖము ఊర్ధ్వకేశములు కల్గి, కుడివైపు రెండుచేతులలో అభయము, శూలమును ధరించియుండును.

3. ఎడమవైపు రెండుచేతులలో వరదము, జపమాలయు ధరించియుండును. ఎఱ్ఱని శరీరకాంతితో సౌమ్యమైన ముఖముతో చల్లని చూపులతోనుండును.

4. సర్వాభరణ సంయుక్తుడై చిరునవ్వుమొగముతో నుండును. దేవాలయములలో నిత్యోత్సవముల కొరకు ఈమూర్తిని స్థానకముగాను, ఆసనముగగాని చేయవచ్చును.

5. ఇదేమూర్తిని అగ్నివర్ణములో ఎఱ్ఱని కండ్లతో ముడిచిన కనుబొమ్మలతో బైటికివచ్చిన కోరలతో పాములపేర్లతో,

6. అగ్నిజ్వాలలతో, ఎఱ్ఱనివస్త్రములతో క్రిందికి తిరిగి వున్న శూలమును ధరించి కపాలము, వరదములను ధరించి,

7. శూలములేనప్పుడు ఆచేత అభయమును ధరించి, లేక వరదహస్తములో శూలాగ్రమును ధరించివుండవచ్చును.

8. కుడివైపు పరహస్తములో డక్కయు, ఎడమవైపు పరహస్తములో ఖడ్గమున ధరించి రుద్రుడైన పాశుపతమూర్తిని, చలలింగముగా పూజించవలెను.

9. కుడివైపు పరహస్తమందు పరశువును, ఎడమవైపు పరహస్తమునుందు ఖడ్గమును వుంచి, రౌద్రుడైన పాశుపతమూర్తిని చలలింగముగా పూజించవచ్చును.

10. ధ్యానముకొరకు, పూజకొరుకు యీ మూర్తి చెప్పబడినది. సర్వశత్రువినాశముకొరకు యిది మిక్కిలి ఉపయోగకారి, కాని, సామాన్య పూజకు యీ మూర్తిని ఉపయోగించకూడదు.

ఇది కాశ్యపశిల్ప శాస్త్రములో శ్రీ పాశుపతమూర్తి వర్ణనము అను డెబ్బదినాలుగవ పటలము.

కంకాళమూర్తి

అధకంకాళమూర్తేస్తు లక్షణంవక్ష్యతేఽధునా।
పాదాతుపాదుకోపేతా కంకాళంభిక్షులక్షణమ్॥ 1

రక్షార్ధం పరివారార్ధం మోక్షార్ధంతు వీధీయతే।
స్నానకం గమనం గ్రాహ్యం ద్వివిధంతు ప్రవక్ష్యతే॥ 2

స్నానకం మూలబేరంచ గమనం చోత్సవంభవేత్।
దారుజాలోహజావాఽధ సుధామృత్ శర్కరామయ॥ 3

శిలాంచచిత్రంవా కుర్యాత్ ప్రతిమాంవాయధా విధి।
ఏవంచ ప్రతిమాంకుర్యాత్ మానోన్మాన ప్రమాణవిత్॥ 4

ప్రమాణ మంగైర్వా కృత్వామానం సంగృహ్యాబుద్ధిమాన్।
అంగుళైర్యవ సంయుక్తై: హస్తతాలవితస్తిభి:॥ 5

ఆయాది శుభం సంగ్రాహ్యం మానం శుధ్యర్ధకం భవేత్।
పాదాధిష్ఠానసమంవా ద్వారతుంగసమంతువ॥ 6

మూలలింగ సమోత్తుంగం సార్ధం ద్విత్రిగుణంతువా।
తన్మధ్యే త్వష్టభాగేతు నవధాతుంగ మానకమ్॥ 7

ఉత్సవోదయ మానేన సమస్తవిధి రుచ్యతే।
వామపాదం స్థితంచైవ దక్షిణంగమనోద్యతమ్॥ 8

పాదోపాదుక యాయుక్తో దక్షిణం కుంచితం భవేత్।
పార్శ్వేదృగ్భవేర్ష్ణి పూర్వం బ్రహ్మసూత్రం ప్రలంబయేత్॥ 9

పూర్వహస్తం కృతంవాపి దక్షిణేకర్ణకే ధృతమ్।
హిరణ్యస్యకృతం వాపి తర్జన్యం గుష్ట స్పృశ్యయ।। 10

యోని సీమావసానేన దూర్వాకార ఇవాపివా।
అధ దక్షకరేపాత్రం నాభిసీమావసానకమ్॥ 11

డమరుం పూర్వహస్తేతు (పర) హనుసీమావసానకమ్।
వామేశూలస్య హస్తంవా శిఖిపింఛమధాపరే॥ 12

కంకాళంచ తదగ్రేతు బద్ధంతుహృదయోపరి।
బాహు సీమావసానేన తత్కన్యాచవికం భవేత్। 13

ఏకద్వి త్రి చతుర్మాత్రం నతంచాధికమేవవా।
స్థానకే పూర్వసూత్రంవా భంగమానం అధోశృణు॥ 14

లలాట వామపార్శ్వేచ నేత్రాంతేచ పుటాంతకే।
హనోర్వామేతు హిక్కాయాం హృదయే మాత్రకోలకమ్॥ 15

నాభేశ్చ దక్షిణేసూత్రం పక్షాంగుళమధత్రయమ్।
యోనినీత్రాత్తు సూత్రాద్వా దక్షిణేయుగమాత్రకమ్॥ 16

వామపాద స్థితంవాపి ద్విపాదాంతరమధ్యమే।
సాన్థకం హ్యేవమాఖ్యాతం గమనేతు విధీయతే 17

గమనస్యతు సూత్రంతు లలాటే వామపార్శ్వకే।
వామాంఘ్రి గుల్పమధ్యేతు పూర్వత: సూత్రకం భవేత్॥ 18

సూత్రంలలాట మధ్యేచ దక్షిణేతు ద్వయాంగుళమ్।
వామేచ పుటపార్శ్వేతు హిక్కాహృదయమధ్యమే॥ 19

నాభివామే ద్వయాంగుల్యం యోనివామే యుగాంగులమ్।
వామాంఘ్రి గుల్పస్పర్శం స్యాత్ గమనస్యతు సూత్రకమ్। 20

ఆభంగ స్యోక్తమార్గేణ నతమానంచ బుద్ధిమాన్।
గమనే సూత్రకంవాపి హస్తయోర్ నీవమేవవా॥ 21

సవ్యహస్తే తృణంకుర్యాత్ సూత్రాదంతరమంశకమ్।
ద్వావింశత్యంగు ళంవాపి త్రయంవింశతి రేవవా॥ 22

మణిబంధే మధ్యమాంతం బాహ్యంచైవ తధైవహి।
నీవంతత్ త్రివిధం చైవపాత్రే వామకరేపివా॥ 23

కలాసప్తదశం చాష్టాదశమాత్రంచ నీవకమ్।
నాభిసీమావసానేతు కూర్పరంతస్య నీవకమ్। 24

పంచాంగుళమధోవాపి తిధిషోడశమేవవా।
దక్షిణే తృణకంహస్తే యోనిసీమావసానకే॥ 25

ఏకద్వి త్రిచతుర్మాత్రం మృగాస్యేతు ప్రలంబయేత్।
జ్ఞానముద్రాం సింహకర్ణం యధాసౌందర్య మాచరేత్॥ 26

వామహస్తే పరేశూలం బాహుసీమావసానకమ్।
పూర్వసూత్రాత్త ధైవస్యాత్ శిఖిపింఛస్యనీవకమ్॥ 27

చత్వారింశతి మాత్రంవా శూలంతుకకుదోపరి।
శూలాగ్రేఘాతుకోపిస్యాత్ కంకాళం బంధయేత్సుధీ:॥ 28

దక్షిణేపరహస్తేతు డమరుంకటకేపివా।
కటిదీర్ఘంచ విస్తారం నవాంశే రితి కథ్యతే॥ 29

మధ్యం క్షీణం యుగాంగుల్యం పద్మాకారం దిఃపార్శ్వకే।
వలయత్రయ సంయుక్తం తర్జనీ ఋజుతోభవేత్। 30

తర్జన్యాంగృహ్యమేవంహి హనుసీమావసానకమ్।
మణిబంధస్యనీవ్రంతు పూర్వసూత్రాత్ తధైవచ॥ 31

చత్వారింశతి మాత్రంస్యాత్ అంశాధికమధాపివా।
వామే కపాలపాత్రంవా భాన్వంశం రసనీవకమ్॥ 32

ఘన మేకాంగులంవాపి సువృత్తం నిర్వ్రణంభవేత్।
మకరకుండలంవాపి శంఖ పత్రంతు వామకే॥ 33

జటామకుటమేవోక్తం వికీర్ణం కేశమండలమ్।
దక్షిణేతు శేఖరంవా పన్నగోవాబకోపివా॥ 34

కంఠిమాలాబంధంచ ధుత్తూరకుసుమావృతమ్।
బకపక్షం తధైవోక్తం అర్కపుష్పై శ్చ దూర్వకైఃః॥ 35

పికకేకాది బంధంచకటౌ రుద్రాక్షమాలికా।
నాగకంకణ కోష్మేషు నానారత్న విభూషితమ్॥ 36

ఏతత్కంకాళకంనామ వామస్కంధో పరిస్థితమ్।
అనేకభూతైర్జయాభిఃః సేవితం వందితంచతైఃః॥ 37

బలిపాత్రో ద్ధృతం భూతమాగేమాంస సమన్వితమ్।
దత్తమన్నంతు తత్పాత్రే నిధాయరక్త ధారయా॥ 38

కించిత్ప్రకాశిత యోనిసంయుక్తాఃః నతవాససఃః।
సంభ్రాంత మనసోపేతా జాయా స్సర్వత్రనైకశుఃః॥ 39

దక్షిణేకటిపార్శ్వేతు క్షురికాంచైవ బంధయేత్।
క్షురికా హేమసంకాశా ముపత్సరు బంధయేత్।। 40

ఉభయో పార్శ్వయోర్హస్తే నానానాగైర్వి భూషితమ్।
ఋషిభిర్దేవగంధర్వై స్సిద్ధ విద్యాధరాధిభిఃః॥ 41

హృదయేంజలి సంయుక్తైఃః సంభ్రాంత మనసాంచితైఃః।
సర్వనిత్యం సదానందం సేవితంచ సుపూజితమ్॥ 42

వీధీంసమ్మార్జయేద్వాయుఃః పర్జన్యస్సేచయేజ్జలమ్।
పుష్పవృష్టి కృతోదేవాఃః ఋషయఃః స్తోత్రపాఠకాఃః॥ 43

బుగ్యజుస్సామా థర్వాణఃసూక్తిం కుర్యుఃపరేపరే।
చర్మబంధంచ కాంస్యంచ వీణాంసుషిరమేవచ॥ 44

శంఖధ్వని సమాయుక్తం పంచవాద్యం సమారభేత్।
తుంబురుర్ నారదశ్చైవ జయవాద్యం సలక్షణమ్॥ 45

చంద్రాదిత్యాదిభి రాజశ్చామర దివ్యయోషితః।
సర్వలోకోపకారార్థ మింద్రస్య సవనాదిషు॥ 46

వాభూతా గమనాదేవాయోని సీమావసానకమ్।
పంచతాలేన భూతంచ మానోన్మాన ప్రమాణకమ్॥ 47

భూతేతుశిరసః పాత్రం ద్విహస్త స్పర్శఏవవా।
పాత్రవిస్తారకంచాపి వింశతిరంగుళంతువా॥ 48

నిమ్నమానం దశాంగుళ్యం ఘనమేకాంగుళం భవేత్।
హరిణందక్షదిగ్భాగే జానుసీమావ సానకమ్॥ 49

మూర్ధాది పాదపర్యంతం హరిణీ తుంగమేవచ।
దేవస్య పూర్వసూత్రేతు స్పర్శమానం తధైవహి॥ 50

నాసాగ్రే లంబయే త్సూత్రం వామాంగుష్ఠస్యమూలకే।
జటాగ్రం వింశదంగుల్యం త్రయోవింశ దధాంగుళమ్॥ 51

స్పర్శనం కుక్షినాసాగ్ర మంగుష్ఠమూలం లంబయేత్।
సూత్రవామేతు నీవంవా మంగుష్ఠాంగుల్యంతంశరాంగుళమ్॥ 52

తత్సూత్రా ద్దక్షిణాంగుష్ఠ నీవకంతు నవాంగుళమ్।
దశరుద్రాంగుళం వాపి ద్వాదశాంగుళమేవవా॥ 53

సూత్రస్థానంతు నిమ్నం సవ్యపార్శ్వంతరేపివా।
ద్వావింశ దంగుళంవాపి త్రయోవింశతిరేవవా॥ 54

సూత్రార్ధ పార్శ్వంతు సీమాంతం దక్షిణాంగుష్ఠ నిమ్నకమ్।
ఏకద్విత్రి చతుఃపంచ రసాంగుల్యంతు నీవకమ్॥ 55

పీఠే దక్షిణపార్శ్వేతు వేదపంచరసాంగులమ్।
పాదుకాయావ కంవాపి పాదతలా వసానకమ్॥ 56

ఉత్సేధేన గుణాంగుల్య మూర్ధ్వమానంతు పద్మకమ్।
తర్జన్యంగుష్ఠ యోర్మధ్యే ముకుళాకృతి బంధయేత్॥ 57

ద్వ్యంగుళంకుముదోత్సేధం సువృత్తం సుందరంభవేత్।
కైలాసశిఖరే రమ్యే శ్రీగంధే దేవనాయకః॥ 58

ఋషీణాం సంగమే ప్రీత్యాజగాద పరమేశ్వరః।
దండకారణ్య లీలాయాం మునీనాంగర్వశాంతయే॥ 59

తేషాంస్త్రీణాంచ పౌరంధ్ర్యా విభూతాయచలీలయా।
భిక్షాట రూపీనగ్నశ్చ కటిసూత్ర వివర్జితః॥ 60

ఇత్యేవం గతోహం పరమేశానః కైలాసంచ విహాయకమ్।
భిక్షాంకరోమ్యహం విప్ర! కంకాళ మోక్షనాయచ॥ 61

కాశ్యపఉవాచ :-

త్వయా వైవర్ధితంచాస్య కంకాళస్యబలం కథమ్॥ 62

శివఉవాచ :-


ఇదానీం పురతోవిప్ర! కథ్యతే తవసవిస్తరమ్।
తదహం భువనాదీని యాచేభయపురస్కరః॥ 63

కంపితంతు సమస్తాని భువనాన్య ధవాసితః।
ప్రార్థయేద్యస్తు మాం భిక్షాం మాంసం భయనివృత్తయే॥ 64

అండానాం సుస్థితార్థంచ సర్వలోకోపకారకమ్।
కంకాళయోచనాంతంతు తద్ధనైవ మహాంద్విజ॥
భిక్షాంతేమోచయే దేతత్ కంకాళ మభయంభవేత్। 65

కాశ్యప ఉవాచ :

ఏవం కంకాళ మాఖ్యాతం హరిహరార్థ మధోశ్శణు।
ఇతి కాశ్యపశిల్పే కంకాళమూర్తి లక్షణమ్
నామ పంచసప్తతితమః పటలః 66



కంకాళమూర్తి

1. కంకాళమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. పాదములకు పావుకోళ్ళు ధరించి, కంకాళమూర్తి భిక్షువువలె ఉండును.

2. ఈ మూర్తిని దేవాలయముల రక్షణకొరకును, పరివారదేవతగను, మోక్ష పరదేవతగను కొలవవచ్చును. ఈ మూర్తి స్నానకమూర్తిగను, గమనమూర్తి గను రెండువిధముల చేయవచ్చును.

3. స్థానకమూర్తి మూలవిగ్రహముగను, గమనమూర్తిని ఉత్సవవిగ్రహముగను, ఈ మూర్తిని దారువు (కట్టె) లోహము, లేక, సున్నము, మట్టి, యిసుక,

4. రాయి, అను పదార్థములనుపయోగించి, విగ్రహముగా గాని, చిత్రముగాని, చేయవచ్చును. మానము, ఉన్మానము, ప్రమాణము, మొదలైన కొలతలతో ప్రతిమలను చేయవలెను.

5. ఆ విగ్రహమునకు కావలసిన కొలతలను, అంగుళములు, యవలు, హస్తము, తాళము, వితస్తి, మొదలైనవానితో కొలిచి, ప్రమాణబద్ధమైన కొలతలను తీసికొనవలెను.

6. ఆ కొలతో ఆయాది గణితము ప్రకారము సుఖఫలితముల నిచ్చునవిగా చూచి పాదము (స్తంభము) అధిష్టానము, ద్వారము—

7. మూల లింగములకు సమానమైన కొలతలతోగాని, $1\frac{1}{8}$, 2. 3, రెట్లు అధికముగా గాని, వీటిలో అంతరమును, 8, భాగములుచేసి, అందులో ఒక భాగమును గ్రహించిగాని, మొత్తము తొమ్మిదిరకములైన కొలతలతో యీ విగ్రహమును చేయవచ్చును.

8. ఉత్తమ విగ్రహము ఎత్తుతో అన్నికొలతలు సవరించుకొనవలెను. ఈ విగ్రహమునకు వామపాదము స్థితముగను, దక్షిణపాదము వెళ్ళుచున్నట్లుండ వలెను.

9. రెండు పాదములకు పాదుకలుండవలెను. కుడికాలు కొంచెము కుంచితముగా నుండవలెను. బ్రహ్మసూత్రము ముందువైపున పార్ష్ణిమీదుగా ప్రసరించి యుండును.

10. పూర్వహస్తము కృతమై దక్షిణహస్తము కర్ణకధృతముగా నుండవలయును. యిది బంగారుతో చేయబడి వుండవలెను. దీనిని తర్జనీ అంగుళము పట్టుకొని, ఉన్నట్లుగా వుండవలెను.

11. అది యోన్యంతము వుండవలెను. దర్భవలె వుండవలెను. కుడిచేతిలో పాత్ర నాభిసీమవరకుండవలెను.

12. డమరువు (పూర్వ) హస్తములో హస్వంతము వరకుండవలెను. వామ హస్తములో శూలము, పరహస్తములో శిఖిఫించము, ఉండవలెను.

13. దాని చివర కంకాళమును హృదయము మీదుగా కట్టివుంచవలెను. ఆ శూలము బాహువులమీదుగా అడ్డముగా పెట్టుకొని వుండవలెను.

14. 1,2,3,4, మాత్రలుగాని, కొంచెము ఎక్కువగాని, కొలతలతో నతమానము ను కల్పించవలెను. స్థానకములో భంగముల ననుసరించి పూర్వసూత్రము ఎట్లుపోవునో చెప్పెదను వినుము.

15. లలాటవామపార్శ్వము నుండి, నైఋతాంతము మొదినుండి, పుటాంతము నుండి, హనువు వామభాగమునుండి, హిక్కానుండి, హృదయము నుండి 6 అంగుళముల దూరములో నుండును.

16. నాభికి కుడివైపునుండి, 2 లేక 3 అంగుళముల దూరములో నుండిపోవును. యోనిమొదినుండి, సూత్రము కుడివైపున నాల్గు అంగుళముల దూరములో నుండును.

17. ఎడమకాలు స్థితముగ నుండవలెను. సూత్రము రెండు పాదముల మధ్యగా పోవలెను. యిది స్థానక విగ్రహముయొక్క లక్షణము. ఇక గమనవిగ్రహ ముయొక్క లక్షణము చెప్పబడుచున్నది.

18. గమన విగ్రహములో సూత్రము, లలాటముయొక్క, వామ పార్శ్వమునుండి, వామపాదము, గుల్ఫమధ్యమునకు,పూర్వసూత్రము వ్రేలాడును.

19. ఆ సూత్రము లలాట మధ్యము నుండి కుడివైపున రెండు అంగుళముల దూరములో వుండును. ముక్కునకు వామపుటము ప్రక్కగా నుండును. హిక్కానుండి, హృదయమధ్యము నుండి,

20. నాభికి ఎడమవైపునుండి రెండు అంగుళముల దూరములో యోనికి ఎడమ వైపునుండి, నాల్గు అంగుళముల దూరములో నుండి, క్రిందికి ఎడమ పాదము గుల్ఫమును తాకుచు, సూత్రముపోవలెను. ఇది గమనవిగ్రహము యొక్క లక్షణము.

21. ఆభంగపద్ధతిలో స్వామిని నడుచుచున్నట్లు అమర్చి, దానికి తగిన నతమానము కూర్చి, సూత్రములు, హస్తములు, వాని నీక్షణములు చేయవలెను.

22. కుడిచేతిలో గడ్డిని పట్టుకొన్నట్లుండవలెను. అది పార్శ్వసూత్రమునుండి ఒక అంశము దూరములో నుండవలెను. 22, లేక 23 అంగుళముల దూరములో నుండును.

23. ఈ దూరమును చేతి మణిబంధ మధ్యమునుండి చేయి ఈ చివర, ఆ చివరనుండి కొలవవలెను. అప్పుడు మూడు రకములైన కొల్తలు వచ్చును. ఎడమచేతిని పాత్రను ధరింపజేయవలెను.

24. ఆ చేయి 16, 17, 18, అంగుళముల నీక్షణములో నుండును. ఆ చేతి ముడుపు నాభి సీమావసానకముగా ఉండును. (బొడ్డువరకు వుండును). చేతిలోనున్న గడ్డి,

25. 5 అంగుళముల పొడవున గాని, 15 లేక 16 అంగుళముల పొడవు వరకు వుండవచ్చును. అది యోని సీమావసానముగా వుండవలెను.

26. ఈ గడ్డి క్రిందనిల్చున్న లేడినోటినుండి 1,2,3,4, అంగుళముల దూరములో వుండవలెను. ఆ గడ్డిని పట్టిన స్వామిచేయి, జ్ఞానముద్ర, లేక సింహకర్ణముద్రికలో నుండి, సుందరముగా నుండవలెను.

27. పరహస్తము, ఎడమవైపు శూలము, బాహువులవరకుండవలెను. అట్లే పూర్వసూత్రము నుండి శిఖిపించముకూడ (నెమలి పించము) అంతే నీడ్రవముతో నుండవలెను.

28. మూపున పెట్టుకున్న శూలము 40 అంగుళముల పొడవు వుండవలెను. ఆ శూలము చివర ఆ ఘాతకుని కంకాళము బంధింపబడి యుండవలెను.

29. కుడివైపు పరహస్తములో కటుకముద్రతో డమరువును పట్టుకున్నట్లుండవలెను. దాని నడుము తొమ్మిది అంగుళములు నుండవలెను.

30. తగ్గుతూవచ్చి, మధ్యలో నాల్గు అంగుళముల వరకు వుండవలెను. రెండు వైపులను ఆ డమరువుపై పద్మములు చిత్రింపబడి వుండవలెను. వాని చుట్టు మూడురెఖలుండవలెను. దానినిబట్టిన చేయి చూపుడువేలు, నిడివిగా నుండవలెను.

31. ఆ తర్జని హనువులవరకు మాత్రమే వుండవలెను. ఆ చేతిమణిబంధము యొక్క నీడ్రవము పూర్వసూత్రము నుండి,

32. 40 లేక 41 అంగుళముల దూరములో వుండవచ్చును. ఎడమచేతిలో కపాలపాత్ర ముండవలెను. దాని పొడవు 12 అంగుళములు. దాని ఎత్తు 6 అంగుళములు.

33. దాని లావు 1 అంగుళము. అది గుండ్రముగా నుండును. స్వామి చెవులకు మకరకుండలములుండును. లేక ఎడమచెవుకు శంఖపత్రముండవచ్చును.

34. జటామకుటము అలంకరింపవలెను. లేక వెంట్రుకలు విరబోసుకొన్న కేశమండలమైనను అలంకరింపవచ్చును. కుడివైపున చంద్రుని, పామును, చిన్న కొంగను అలంకరింపవలెను.

35. కంఠమాలాబంధము (జడను మాలికగా కట్టివుంచుట) దానిపై ఉమ్మెత్త పూవుల అలంకరణ, దాని వెనుక బక పక్షము (కొంగ ఈకలవరుస) తదుపరి అర్కపుష్పములు (జిల్లేడిపూవులు) వానిపై గరికపోచలు అలంకరింపవలెను.

36. అట్లే కోకిల, నెమలి, ఈకలతోకూడ అలంకరణచేసి, నడుమున సన్నటి రుద్రాక్షమాలతో అలంకరించి, చేతులుకు నాగకంకణము అలంకరించి, వాని మూలలలో రత్నములను పెట్టి, అలంకరింపవలెను.

37. ఎడమభుజము మీద కంకాళము వుంచవలెను. స్వామిచుట్టును అనేక భూతములు, వారి భార్యలతోకూడ కలసి సేవించుచున్నట్లు విగ్రహమును చేయవలెను.

38. స్వామికి ముందు ఒక భూతము నిలబడి, ఒక బలిపాత్ర నిండ రక్తము, మాంసముతోకూడిన అన్నమును ధరించియున్నట్లు చేయవలెను.

39. దాని (ఆ భూతము యొక్క) వస్త్రము కొంచెము అంగము కనుబడునట్లు అలంకరింపబడి యుండవలెను. చుటు నున్న ఆ భూతముల భార్యలు సంభ్రాంతలై చూచుచున్నట్లుండవలెను.

40. స్వామి విగ్రహమునకు నడుముపై కుడివైపున చిన్నకత్తిని, వేలాడునట్లు కట్టియుంచవలెను. అది బంగారు కాంతితో నిండుచు మొలతాడునుండి వేలాడుచుండును.

41. రెండు ప్రక్కలనున్న హస్తములు అనేక నాగములతో భూషింపబడి యుండవలెను. ఋషులు, దేవతలు, గంధర్వులు, సిద్ధులు, విద్యాధరులు,

42. హృదయములపై నమస్కారములను ధరించి, సంభ్రాంతమానసులై సర్వ నిత్యుడు, సదానందుడు, సురపూజితుడు నగు పరమేశ్వరుని ధ్యానించు చుందురు.

43. ఆ సమయమున వాయుదేవుడు వీధులనూడ్చుచున్నట్లును, మేఘుడు నీరు జల్లుచున్నట్లును, దేవతలు పుష్పవర్షము కురిపించుచున్నట్లును, ఋషులు, స్తోత్రపాఠములు చేయుచున్నట్లును వుండవలెను.

44. ఋగ్, యజు, సామాథర్వణములు, మాటిమాటికి వినిపించుచున్నట్లును, చర్మబంధము, కంచుతప్పెటలు, వీణ వేణువు,

45. శంఖములు కలిసి ధ్వనించుచున్నట్లును, పంచవాద్యము మ్రోగుచున్నట్టును తుంబురనారదులు జయవాద్యములు చేయుచున్నట్లును ఉండవలెను.

46. సూర్యచంద్రులు ప్రక్కన నిలబడి, దివ్య స్త్రీలతో చామరములు వీయించు చున్నట్లును, ఇంద్రుని యజ్ఞోత్సవమువలె సర్వలోకోపకారార్థము యీ మూర్తిని చేయవలెను.

47. స్వామికి ముందున్న భూతము ఎత్తు, యోనివరకే వుండవలెను. దానిని పంచతాళము కొలతలతో చేయవలెను. అది మానోన్మాన ప్రమాణములు కలిగియుండవలెను.

48. భూతము తలపైపాత్రను, రెండు చేతులతో పట్టుకొన్నట్లుండవలెను. ఆ పాత్రయొక్క విస్తారము 20 అంగుళములుండవలెను.

49. దాని లోతు 10 అంగుళములుండవలెను. దాని లావు 1 అంగుళము వుండవలెను. స్వామివారికి దక్షిణమున ఒక లేడికాలి ముడుపువరకు వుండు నట్లు లేడిని చేయవలెను.

50. దాని తలనుండి పాదములవరకు వున్న కొలత (పైన చెప్పబడినట్లు) స్వామి వారి ముడుపు వరకుండవలెను. దేవుని విగ్రహము పూర్వసూత్రముయొక్క స్పర్శనలు చెప్పబడుచున్నవి.

51. నాసాగ్రము మొదినుండి వామాంగుష్ట మూలము వరకు వ్రేలాడదీయవలెను జటాగ్రము 20, లేక 23 అంగుళములు వుండవలెను.

52. ఈ సూత్రము, నాసాగ్రమునుండి, కుక్షిమొదినుండి, అంగుష్ఠ మూలము వరకు వ్రేలాడవలెను. సూత్రము ఎడమవైపునుండి అంగుళిచివరి వరకు 6 అంగుళముల దూరముండవలెను.

53. ఈ సూత్రము నుండి కుడిపాదము బొటనవ్రేలి నీవము 4, 10, 11, లేక 12 అంగుళముల దూరములో నుండును.

54. సూత్రస్థానము కుడిపాదము పార్ష్ణినుండి, 22,23, అంగుళముల దూర ములో నుండును.

55. ఈ సూత్రము నుండి పార్ష్ణ్యంతము దక్షిణాంగుష్ఠనిమ్నకము 1,2,3,4, 5,6, అంగుళముల నీవములో నుండును.

56. పీఠమునకు కుడివైపున 4,5,6, అంగుళముల ఎత్తులో పాదతలమువరకు పాదుకలను చేయవలెను.

57. వాటి ఎత్తు 3 అంగుళములు. తర్జని అంగుష్ఠముల మధ్య ఒక పద్మము మొగ్గను ఏర్పరచవలెను.

58. దాని ఎత్తు 2 అంగుళములు. గుండ్రముగా నుండి సుందరముగ నుండ వలెను. రమ్యమైన కైలాసశిఖరమున శ్రీగంధ పరిమళము గల దేవనాయ కుడు.

59. ఋషుల మధ్య సంతోషముతో పరమేశ్వరుడు ఈ విషయమును చెప్పెను. మునుల గర్వమునణుచుటకు దండకారణ్యలీలగా యీ రూపము ధరింప బడినది.

60. బిచ్చగాని రూపములో మొల్లతాడులేక గుడ్డలు ధరింపక ఋషిస్త్రీల పాతివ్రత్యమునకు విఘాతము కల్పించు లీలపై,

61. నేను అక్కడకు వెళ్లితిని. ఈ కైలాసమును వీడి బ్రాహ్మణవాటిలో కంకాళమోక్షముకొరకు భిక్షాటనము చేసితిని. అని చెప్పగా,

62. మీరు వర్ణింపచేసిన కంకాళముయొక్క బలమెట్టిది అని కశ్యపుడు ప్రశ్నించెను.

63. దానికి శివుడిట్లు సమాధానము చెప్పదొడంగెను. నేను భిక్షాటనము చేయుచుండ అందరును భయకంపితులైరి.

64. సమస్త భువనములు కంపించెను. భయ నివృత్తికొరకు నన్ను ప్రార్థించిరి.

65. లోకముల సుస్థితికొరకు, లోకముల ఉపకారము కొరకు కంకాళమును వదలి భిక్షను యాచింపవలసినదని, అభయమిమ్మని వేడిరి.

66. అప్పుడు కశ్యపుడు యిది కంకాళమూర్తి వర్ణనమని చెప్పెను. కంకాళమూర్తి ముగిసినది. హరిహరార్ధమూర్తిని వినవలెను. అని చెప్పెను.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో కంకాళమూర్తిలక్షణమను డెబ్బదియవ పటలము

హరిహరమూర్తిలక్షణమ్

అధవక్ష్యే విశేషేణ హరిమర్ధహరం పరమ్।
ఆర్జవం స్వస్తికంపాదం స్థానకం సమపాదకమ్॥ 1

దక్షిణం చాభయం హస్తం పరశుంచోద్ధృతంతత:।
ఊర్ధ్వాశితం చ కటకంవామే శంఖం తత: పరమ్॥ 2

తథా వామేర్ధమకుటం జటామకుట మర్ధకమ్।
యామ్యం ప్రవాలకాంతి: స్యాత్శ్యామతేజస్సు వామకమ్॥ 3


దక్షిణే రాజసందృష్టిర్వామే దృష్టిస్తు సాత్వికమ్।
కించిత్ ప్రహసితం వామే యామ్యం తేజస్వంతరిముఖమ్॥ 4

శిరశ్చన్ద్ర ప్రకాశస్తు హరిహరద్వయాకృతి:।
పీతాంబరం వామభాగే దక్షిణం చర్మవస్త్రకమ్॥ 5

శిరశ్చక్ర విశాలస్తు సప్తభాగైక భాగికమ్।
శిరశ్చక్ర నాలస్య విస్తారమితి కథ్యతే॥ 6

ఘనం సువృత చక్రంచ పద్మాకృతి రితీరితమ్।
ఊర్ధ్వపుండ్రస్తు వామే స్యాత్తిర్యక్ పుండ్రస్తు దక్షిణే॥ 7

ఇతి కాశ్యప శిల్ప శాస్త్రే।
హరిహరమూర్తి లక్షణమ్
నామ షట్ సప్తతి తమ: పటల:



హరిహరమూర్తి

1. హరిహరమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. ఈమూర్తిని స్థానకముగా చేయవలయును. స్వస్తిక పాదముతోగాని, కుంచితపాదముతోగాని, చేయ వచ్చును.

2. కుడిచేతిలో అభయము, పైకెత్తినచేతిలో పరశువు, ఎడమచేతిలో క్రిందివైపు ఊరుహస్తము, పైకెత్తినచేతిలో శంఖమువుండవలెను.

3. తలమోద ఎడమవైపున మకుటము కుడివైపున జటామకుటము వుండ వలెను. కుడివైపున ప్రవాళకాంతియు, ఎడమవైపున శ్యామల కాంతియు నుండును.

4. దక్షిణమున రాజసదృష్టియు వామమున సాత్విక దృష్టియు నుండవలెను. ఎడమవైపున కొంచెము నవ్వుగల ముఖమును, కుడివైపున తేజస్వంతమైన ముఖమున వుండవలెను.

5. శిరస్సుపై చంద్రవంకను అలంకరింపవలెను. ఎడమభాగమున పీతాంబర మును, కుడివైపున చర్మవస్త్రమును అలంకరింపవలెను.

6. వెనుకభాగమున శిరశ్చక్రమును అలంకరింపవలెను. ఆ చక్రముయొక్క ఏడుభాగములలో ఒకభాగము దానినాళముయొక్క విస్తారముగాచేసి అమర్చ వలెను.

7. శిరశ్చక్రము పద్మముయొక్క ఆకృతిలో వుండవలెను. స్వామిముఖముమోద ఎడమవైపున ఊర్ధ్వపుండ్రమును, కుడివైపున తిర్యక్పుండ్రమును (అడ్డబొ ట్టును) అలంకరింపవలెను.

ఇది కాశ్యప శిల్పములో హరిహరమూర్తి వర్ణనము
అను డెబ్బది యారవ పటలము

భిక్షాటనమూర్తిలక్షణమ్

అథవక్ష్యే విశేషేణ భిక్షాటన మహేశ్వరమ్।
పాదౌ పాదుకసంయుక్తౌ వామపాదన్తు సుస్థితమ్॥ 1

ఈషద్ధృత్య యామ్య (సవ్యన్తు) పాదన్తు గమనోత్సుకమ్।
లలాటమధ్యమాత్ సవ్యే నవాష్టావాయవాంతరే॥ 2

నాసాగ్రే త్వధరేవామే హిక్కా మధ్యన్తు వామకే।
హృన్మధ్య నాభియామ్యేతు షోడశన్తు యవాంతరమ్॥ 3

న్యస్తాంఘ్రి గుల్పమధ్యేతు పూర్వసూత్రం ప్రలంబయేత్।
ఆభంగంనతం కార్యం సమభంగమథాపివా॥ 4

పాదౌ పాదుక సంయుక్తౌ పాదుకా రహితౌతువా।
సువికీర్ణ జటాభారో జటాజూటమేవవా॥ 5

వృత్తబంధ జటాభారం నగ్నరూపం నతాననమ్।
లలాటపట్ట సంయుక్తం కరోట్యర్ధేందు శేఖరమ్॥ 6


సర్వాభరణ సంయుక్తం కటిసూత్ర వివర్జితమ్।
శుద్ధశ్వేతాభం ప్రోక్తం నానానాగ విభూషితమ్॥ 7

దక్షిణే పూర్వహస్తేతు మృగన్యాసాంతకం భవేత్।
వామేతు పూర్వహస్తన్తు వరదంస్యాత్ కపాలధృత్॥ 8

దక్షిణే పరహస్తంతు డమరుంచ ధరేత్‌ద్విజ।
వామే హస్తే శిఖిపించం కర్తవ్యం సుమనోహరమ్॥ 9

సితవస్త్రోత్తరీయన్తు నాగేన కటివేష్టితమ్।
శ్వేతయజ్ఞోపవీతన్తు స్రీకంఠేచ త్రిపుండ్రకమ్।
పద్మపీఠో పరిస్థితం శేషం కంకాలమూర్తివత్॥ 10

ఇతి శ్రీః కాశ్యప శిల్పే
భిక్షాటనమూర్తి వర్ణనమ్ నామ
సప్త సప్తతి తమః పటలః



భిక్షాటనమూర్తి

1. ఇక భిక్షాటనమూర్తియొక్క లక్షణము చెప్పబడుచున్నది. ఈస్వామిపాద ములకు పాదుకలు అలంకరింపబడియుండును. వామపాదము సుస్థితముగ నుండును.

2. కుడిపాదము కొంచెము ఎత్తబడివుండును. ఎడమపాదము నడుచుచున్నట్లు గానే వుండును. ఈస్వామి విగ్రహమునకు మధ్యసూత్రము (బహ్మసూ త్రము) లలాటము మధ్యనుండి ఎడమవైపునకు ఎనిమిది, లేక తొమ్మిది యవలదూరములో వ్రేలాడుచు,

3. నాసాగ్రము మొదినుండి అధరము ఎడమవైపునుండి హిక్కామధ్యముయొక్క ఎడమవైపునుండి హృదయమధ్యమునుండి నాభికి కుడివైపునుండి పోవును. నాభినుండి పదహారుయవల దూరములో ఉండును.

4. పాదముయొక్క గుల్ఫముమధ్యనుండి ఐూ పూర్వసూత్రము వ్రేలాడును. ఆభంగ లక్షణములో నతమానము కల్పించవలెను. లేక సమభంగములో ఉండవలెను.

5. పాదములకు పాదుకలు వుండిగాని, లేకుండగా కాని చేయవచ్చును. విడివడిన జటాభారముతో జటాజూటమును కల్పించవలెను.

6. ఈజటాభారము వృత్తబంధముగా వుండవలెను. స్వామినగ్న రూపములో వుండవలెను. ముఖము వంగి ఉండవలెను. కరోటియందు చంద్రరేఖ ప్రకాశించుచుండవలెను.

7. సర్వాభరణములు అలంకరింపబడియుండును. కటిసూత్రము కనుపించకూ డదు. శరీరమంతయు తెల్లగా నుండవలెను. ఎన్నియోపాముల అలంకార ములు కల్పించవలెను.

8. కుడివైపున ప్రకిందిచేయి లేడిముక్కువరకు వ్యాపించి యుండును. ఎడమ వైపున ప్రకిందిచేయి వరదముద్రతో కపాలమును ధరించి యుండవలెను.

9. కుడివైపు పరహస్తము డమరును ధరించియుండవలెను. ఎడమవైపు పర హస్తమునందు నెమలిఫించము అందముగా కల్పించవలెను.

10. ఒక తెల్లనివస్త్రము వుత్తరీయముగను, ఒకపామును మొలత్రాడుగను, ఏనుగుతోలు వస్త్రముగను, ఒక యజ్ఞోపవీతమును శ్రీకంఠమును, త్రిపుం డ్రమును అలంకరించవలెను. పద్మపీఠముపై నిలచిన ఈమూర్తిని తక్కిన విషయములలో కంకాళమూర్తివలెనే చేయవలెను.

ఇది కాశ్యపశిల్ప శాస్త్రములో భిక్షాటనమూర్తి వర్ణనము అను డెబ్బది యేడవ పటలము

చండేశానుగ్రహమూర్తిలక్షణమ్


అథవక్ష్యే విశేషేణ చండేశానుగ్రహం పరమ్।
ఉమాసహితవత్ సర్వం వామే కించిన్నతాననమ్॥ 1

యామ్యే త్వభయం కార్యం తత్కరం వరదం భవేత్।
తద్వామే కటకం న్యస్య తత్కరం చండశీర్షకమ్॥ 2

హృదయాంజలి సంయుక్తం చండేశోభక్తి సంయుతః।
ఆసీనం పద్మపీఠేతు చండేశ: స్వర్ణసన్నిభ:॥ 3

దేవీ దేవేశ యోర్మధ్యే స్కంధమూర్తింవినాబుధః।
చండేశానుగ్రహం ఖ్యాతం, దక్షిణామూర్తి రుచ్యతే॥ 4

ఇతి శ్రీ: కాశ్యప శిల్పశాస్త్రే చండేశానుగ్రహ మూర్తి వర్ణనమ్ నామ
అష్టసప్తతి తమ: పటల:



చండేశానుగ్రహమూర్తి

1. చండేశానుగ్రహమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. ఈమూర్తిని అంతయు ఉమామహేశ్వరమూర్తివలెనే చేయవలెను.
2. దక్షిణమున అభయమును, లేక వరదమును అమర్చవలెను. ఎడమచేయి కటకముద్రలో అమర్చి, చండేశ్వరుని శిరస్సుపై పెట్టినట్లు వుంచవలెను.
3. చండేశ్వరుడు హృదయాంజలి ఘటించి వుండవలెను. అతడు పద్మపీఠముపై కూర్చుండి బంగారుకాంతితో వెలుగొందుచుండును.
4. దేవి, దేవులమధ్య స్కందమూర్తి వుండనక్కర్లేదు ఇది చండేశానుగ్రహమూర్తియొక్క లక్షణము. ఇకదక్షిణామూర్తిలక్షణము చెప్పబడును.

ఇతి కాశ్యప శిల్పశాస్త్రములో చండేశానుగ్రహమూర్తి లక్షణము అనుడెబ్బదియెనిమిదవ పటలము

దక్షిణామూర్తిలక్షణమ్

అధవక్ష్యే విశేషేణ దక్షిణామూర్తి లక్షణమ్!
లంబయేత్ దక్షిణంపాదం వామాంఘ్రి శయనాగ్రకమ్॥ 1

యామ్యోర్వ్యగం నిధాతవ్యం వామపాదన్తు శాయయేత్।
లలాట దక్షిణేయామ్యే నేత్రాంతం నాసికాగ్రకే॥ 2

హిక్కా మధ్యస్య వామేతు హ్యన్మధ్యస్యతు వామకే।
యవ్రత యాంతరం నీత్వా లంబ్యనాభేస్తు మధ్యమే॥ 3

మేఢ్రమూలన్తు మధ్యేస్యాత్ పూర్వసూత్రం ప్రలంబయేత్।
నతమధ్యర్ధ మాత్రంస్యాచ్చతుర్భుజ సమన్వితమ్॥ 4

దక్షిణే పూర్వహస్తన్తు జ్ఞాన ముద్రాన్వితం భవేత్।
దక్షిణే పరహస్తేతు అక్షమాలాధరం భవేత్॥ 5

వరదం పూర్వహస్తం స్యాద్యోగదండ (హస్త)మధాపివా।
వామజానూ పరిష్టచ్చ వరంకరతలం భవేత్॥ 6

వామజానూ పరిష్టత్తు యోగదండంచ కూర్పరమ్।
వామే చాపర హస్తన్తు వహ్నిర్వా వ్యాలమేవవా॥ 7

వికీర్ణ మూర్ధజావాపి కపర్ధరూపమేవవా।
వామే ధుతూత్తరనాగౌచ దక్షిణే చంద్రశేఖరమ్॥ 8

కించిత్ స్మితాననం శాంతం సర్వాభరణ భూషితమ్।
శుభవస్త్రోత్తరీయంచ సితయజ్ఞోపవీతినమ్॥ 9

త్రినేత్రం ధవళాంగంస్యాత్ వ్యాఘ్రచర్మాంబరాన్వితమ్।
కర్ణాతు శంఖపత్రంవా కుండలైర్వాధ మండితమ్॥ 10

రుద్రాక్షైర్వివిధ మాలాస్తు పుష్ప దామాది వాహితమ్॥
నారదో జమదగ్నిశ్చ వశిష్ఠో దక్షిణే భృగుః॥ 11

భరద్వాజశ్చ శౌనకశ్చాగస్త్య వామపార్శ్వకే।
వందితః సర్వదేవైశ్చ వటవృక్షసమాశ్రితః॥ 12

అపస్మారో పరిష్టత్తు వామే లంబపాదంస్యాత్।
సూత్రం తత్పాద పార్ష్ణ్యంతం వేదంస్యాన్మను మాత్రకమ్॥ 13

సూత్రం తత్పాద జానూస్తు ద్వ్యంతరం భానుమాత్రకమ్।
శ్యామవర్ణమ పస్మారం నాగలీలా సమన్వితమ్॥ 14

ధర్మ వ్యాఖ్యాన మిత్యేవం కల్పయేచ్ఛిల్ప విత్తమ:।
తదేవ వామపాదేన ఉత్కుటికాసన సంయుతమ్॥ 15

పూర్వహస్త ద్వయే వీణాధృతం యుక్త్వా ద్విజోత్తమ।
శేషంత్రపాగివ కర్తవ్యమేత ద్వీణాధరం పరమ్॥ 16

తదేవ వీణా రహితం యోగముద్రాన్వితం భవేత్।
ఉభయోర్జాను పాదాగ్రే అర్ధనిమీలితనేత్రే॥ 17

దక్షిణేతు పరేచాక్షమాలాం వామేబ్జ ముత్పలమ్।
యోగముద్రా హృదిస్థానే ఆర్జవం నిశ్చలంతను:॥ 18

కపర్దే చంద్రఖండన్తు పార్శ్వే దండకమండలు:।
హ్యున్మీలాకంఠమాలాద్యై రుద్రాక్షాది విరాజితమ్॥ 19

అపరే వృషంచ వృక్షంచ ఋషిదేవ పరివృతమ్।
త్రపాగివైవ కృతంశేషం సమస్తం యోగమూర్తికమ్॥ 20

యోగమూర్తి రితిఖ్యాతం ధ్యానే దు:ఖనివృత్తిదమ్।
యోగమూర్తి రితిఖ్యాతం సర్వపాపహరం పరమ్॥
ఏవంచానే కభేదేన దక్షిణామూర్తి లక్షణమ్। 21

ఇతిశ్రీ కాశ్యప శిల్పే దక్షిణామూర్తి వర్ణనమ్ నామ
ఏకోనాశీతితమ: పటల:



దక్షిణామూర్తి

1. ఇక దక్షిణామూర్తి లక్షణము చెప్పబడుచున్నది. స్వామియొక్క కుడికాలు క్రిందకు చాపివుంచి, ఎడమకాలును మడిచివుంచవలెను.
2. కుడితొడను సరిగాపెట్టి, దానిపై ఎడమపాదమును పరుండబెట్టవలెను. ఈవిగ్రహమునకు సూత్రమును లలాటమున కుడివైపునుండి బయలుదేరి కుడికన్ను తాకుచు ముక్కుచివరన తాకుచు,

3. హిక్కామధ్యమును తాకుచు, హృదయము ఎడమవైపునుండి మూడుయవల దూరములో తాకుచు, నాభిమధ్యము మీదినుండి,

4. మేఢ్రమూలమధ్యమువరకు పూర్వసూత్రమును వ్రేలాడదీయవలెను. ఈవిగ్రహమును $1\frac{1}{4}$ నతమానముతో చేయవలెను. నాలుగుభుజములు అలంకరింపవలెను.

5. కుడివైపు నిజహస్తములో జ్ఞానముద్రను కుడివైపు పరహస్తములో అక్షమాలను, ధరింపజేయవలెను.

6. ఎడమవైపు నిజహస్తములో వరదమును, పరహస్తములో యోగదండమును వుంచవలెను. లేక క్రిందిచేతిని ఎడమవైపు మోకాలిపైవుంచవచ్చును.

7. ఎడమ మోకాలుమీద యోగదండమును, దానిపై కూర్పరమును (లేక మోచేతిని) ఎడమవైపు, పరహస్తములో, అగ్నిగాని, పామునుగాని అలంకరింప వచ్చును.

8. విడివడిన జడలతోగాని, కట్టియుంచిన కపర్దముతోగాని, (తలముడితోగాని) అలంకరింపవచ్చును. ఎడమవైపున ధుత్తూర పుష్పమును (ఉమ్మెత్తపూవు) పామును, కుడివైపున చంద్రరేఖను అలంకరింపవలెను.

9. కొంచెము నవ్వుతోవున్న ముఖముతో శాంతుడై, సర్వాభరణభూషితుడై, తెల్లనివస్త్రము, ఉత్తరీయము, తెల్లని యజ్ఞోపవీతము ధరించి,

10. మూడుకన్నులతో, తెల్లనిశరీరముతో, పులితోలుతో విరాజిల్లుచుండును. చెవులకు శంఖపత్రముగాని, కుండలములుగాని, అలంకరింపవలెను.

11. రుద్రాక్షమాలలు, పుష్పమాలలు, మణిమాలలు అలంకరింపవలెను. కుడివైపున నారద, జమదగ్ని, వశిష్ఠ, భృగు, ఋషులును.

12. భరద్వాజ, శౌనక, అగస్త్య, ఋషులు ,ఎడమవైపునను, కూర్చుండి, ప్రార్థించుచున్నట్లును, వటవృక్షముక్రింద వీరందరు కూర్చున్నట్లును వుండవలెను.

13. ఎడమపాదము అపస్మారుని మీద వుండవలెను. ఆపాదముయొక్క పార్ష్ణి చివరివరకు సూత్రము 14 అంగుళముల దూరములో వుండును.

14. సూత్రమునుండి జానువు 12 అంగుళముల దూరములో వుండును. అపస్మారుడు నల్లగావుండును, పాములతో ఆడుకొనుచున్నట్లు.

15. స్వామి ధర్మము వ్యాఖ్యానించు చున్నట్లు శిల్పికల్పించవలెను. ఇదేమూర్తిని ఎడమకాలును వుత్కటికాసనముగా పెట్టిచేయవచ్చును.

16. క్రింది రెండు చేతులలోను వీణను అలంకరించి, మిగిలినదంతయు పైనచెప్పి నట్లే వుంచి, చేసినచో దానిని వీణాధర దక్షిణామూర్తి అందురు.

17. అట్లేవున్నమూర్తిలో వీణలేకుండా యోగముద్రపెట్టి, రెండుమోకాళ్లు సమానముగావుంచి, అర్ధనిమీలితలోచనములతో చేసినచో దానిని యోగ దక్షిణామూర్తి అందురు.

18. కుడివైపుచేతిలో అక్షమాలయు, ఎడమవైపుచేతిలో తామరపూవునుగాని, కలువపూవునుగాని, ఆమర్చి క్రిందిరెండుచేతులు హృదయస్థానమున చేర్చి, యోగముద్రతో అలంకరించి, నిశ్చలమైన శరీరమును, చేసి,

19. తలమీద చంద్రరేఖను, ప్రక్కనదండ, కమండలములను వీర్పరచవలెను. స్వామిని హృన్మాల, కంఠమాల, బాహుమాల, రుద్రాక్షమాల, మొదలైన వానితో అలంకరింపవలెను.

20. వెనుకవైపున మ్రరిచెట్టును, నందిని, మునులను, ఆమర్చి, యోగమూర్తిని చేయవలెను.

21. ఇట్టి యోగదక్షిణామూర్తిని ధ్యానించినచో దు:ఖములు తొలుగును. సర్వ పాపములు నశించును. ఇట్లు పలురకములైన దక్షిణామూర్తి విగ్రహముల లక్షణములు చెప్పబడినవి

ఇది కాశ్యప శిల్ప శాస్త్రములో దక్షిణామూర్తి వర్ణనము అను
డెబ్బదితొమ్మిదవ పటలము

కాలహామూర్తి లక్షణమ్

అధవక్ష్యే విశేషేణ కాలహామూర్తి లక్షణమ్॥
వసునంద దశాంశంవా నతమానం ద్విజోత్తమ॥ 1

ప్రథమం నృత్తమూర్తిస్తు దక్షిణేస్థితపాదకమ్।
తత్పద్మ పీఠేవాన్యాసం కుంచితం తలమిష్యతే॥ 2

వామపాదం సముద్ధృత్య కాలస్య హృదయేన్యసేత్।
త్రినేత్రం చోగ్రదృష్టి స్యాజ్జటా మకుటభూషితమ్॥ 3

లలాట దక్షిణేచైవ నేత్రమధ్యే తథైవచ।
హిక్కా మధ్యస్య వామేతు నూత్రమధ్యేయవాష్టకమ్॥ 4

కటిమూలస్య మధ్యాత్తు వామేతు షోడశంయవమ్।
స్థితాంఘ్రి గుల్పమధ్యేతు పూర్వసూత్రం ప్రలంబయేత్॥ 5

వసునంద దశాంశంవా నతమానం శిరోగకమ్।
చతుర్భుజ సమాయుక్త మష్టహస్తమథాపివా॥ 6

దక్షిణే పూర్వహస్తేతు ఖట్వాంగంచ త్రిశూలకమ్।
దక్షిణేపరహస్తన్తు పరశుం వరదం తథా॥ 7

వామేపూర్వకరం నాభిసీమాన్తం నూచ్యధోముఖమ్।
వామేతు పరహస్తన్తు విస్మయం పరికల్పయేత్॥ 8

సూచ్యగ్రం పూర్వసూత్రాంతం కలా మన్వంతరంతువా।
కర శూల ధరేహస్తే ...మణిబంధాన్తరం భవేత్॥ 9

హిక్కాసూత్ర సమంటంకం ప్రాక్కరద్వ్యంతరం ముఖమ్।
కర్ణాంతం మణిబంధాన్తం శూలహస్తే సమాంతరమ్॥ 10

ఆశ్చర్యకరయుగ్మన్తు పరహస్తా ఇతిశ్రుతమ్।
చతుర్హస్తాఖ్యమాఖ్యాత మష్ట హస్త మధోశృణు॥ 11

త్రిశూలం పరశుంవజ్రౌ ఖడ్గం యామ్యహస్త చతుష్టయే।
విస్మయంకటకంపాశం సూచీహస్తన్తు వామకే॥ 12


విద్రుమస్య నిభాకారం సర్వాభరణభూషితమ్।
కాలహామూర్తి మాఖ్యాతం తస్మాత్ కాలమిహోచ్యతే॥ 13

ద్విభుజం ద్విపదం దండం వివర్ణం పాశపాణికమ్।
కరండమకుటం చాధః పతితంరచయేద్యమమ్॥ 14

మహాబీభత్స దేహేవ హృదయాంజలి బద్ధకమ్।
వికీర్ణపాదాద్యాచ శాయయే దూర్ధ్వవక్త్రకః।
కాలహామూర్తిరేవంహి ప్రోక్తం లింగోద్భవంశృణు॥ 15

ఇతి శ్రీ

కాశ్యప శిల్ప శాస్త్రే కాలహా మూర్తి లక్షణమ్ నామ అశీతితమః పటలః



కాలసంహారమూర్తి

1. ఇక కాలసంహారమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. ఈ విగ్రహమువకు 8, 9, లేక 10 అంశముల నతమానము చెప్పబడుచున్నది.

2. మొదటిరకపు నటరాజమూర్తిలో కుడివె పుపాదము ఎట్లు వుంచబడునో అదే విధముగా యీ మూర్తికి కూడ పాదమును పద్మపీఠముపై అట్లేవుంచి కుంచితరీతిలో పాదతలము అమర్చవలెను.

3. ఎడమపాదమును ఎత్తి, యమని హృదయముపె వుంచవలెను. మూడు కన్నులు, భయంకరమైన దృష్టి జటామకుటము, యీ స్వామికి అలంక రింపవలెను.

4. పూర్వసూత్రము లలాట దక్షిణమునుండి, నైఋతిమధ్యమునుండి, హిక్కామధ్య మునకు ఎడమవెపునుండి పోవలెను. సూత్రమునకు, హిక్కాకుమధ్య ఎనిమిది యవల అంతరముండవలెను.

5. కటిమూల మధ్యమునుండి ఎడమవె పుగా పదునారుయవల దూరములో సూత్రముండును. స్థితపాదముయొక్క గుల్ఫము మధ్యనుండి పూర్వసూత్ర ము వేలాడును.

6. తలమొద, 8, 9, 10 అంశములు నతమానము వుండును. ఈ స్వామికి నాలుగు భుజములుగాని, ఎనిమిది భుజములుగాని అమర్చవచ్చును.

7. కుడివెపున నిజహస్తము నందు ఖట్వాంగమును, త్రిశూలమును ధరింప చేయవలెను. పరహస్తములలో పరశువునుగాని, వరదమునుగాని వుంచవచ్చును.

8. ఎడమవెపున నిజహస్తము సూచీముఖదలో నాభివరకు వుండవలెను. ఆ సూచీహస్తము కిందికి తిరిగివుండవలెను. ఎడమవె పున పరహస్తము విస్మ యముద్రలో కల్పించవలెను.

9. సూచీహస్తముయొక్క చివరనుండి పూర్వసూత్రము పదునాలుగు, పదునారు అంశముల దూరములో వుండును, శూలము ధరించిన హస్తమునకు మణి బంధమువరకు వుండును.

10. పైకెత్తినచేతిలో అలంకరింపబడిన టంకము హిక్కాసూత్రమునకు సమాన ముగా వుండును. అంతర్ముఖముగా వుండును. శూలము కర్ణాంతముగా వుండును. దానికింది చివర మణిబంధమువరకు వుండును.

11. పైకెత్తబడిన రెండు చేతులును ఆశ్చర్యముద్రలో వుండవలెను. ఇది నాలుగు చేతులుగల విగ్రహమునకు తగిన విషయము. ఎనిమిదిచేతులుగల విగ్ర హమును గూర్చి చెప్పబడుచున్నది.

12. కుడివైపునవున్న నాలుగు హస్తములలో త్రిశూలము, పరశువు, వజ్రము, ఖడ్గములును, ఎడమవైపునవున్న నాలుగుహస్తములలో విస్మయము, కటకము పాశము, సూచీహస్తములును, చెప్పబడినవి.

13. స్వామి వగడము రంగులో వుండును. అన్ని ఆభరణములు, అలంకరించుకొని వుండును. యముని సంహరించుటచే కాలహామూర్తియని చెప్పబడుచున్నాడు ఇక యముని లక్షణము చెప్పబడుచున్నది.

14. రెండు చేతులు, రెండు కాళ్లు, దండము, పాశములు ధరించి, కరండ మకుటముతో క్రిందపడివున్నట్లు యముని చేయవలెను.

15. మహాబీభత్స దేహముతో హృదయాంజలిబద్దుడై, కాళ్లుచాపుకొని, ముఖము పైకెత్తుకొని, పడివుండును. ఇది కాలహామూర్తి లక్షణము. ఇక లింగో ద్భవమునుగూర్చి చెప్పబడును.

ఇది కాశ్యప శిల్ప శాస్త్రములో కాలహరమూర్తి లక్షణము అను
ఎనుబదియవ పటలము

లింగోద్భవమూర్తి లక్షణమ్

ఆధవక్ష్యే విశేషేణ లింగోద్భవేశ్వరం శృణు।
లింగాకారస్య మధ్యేతు చంద్రశేఖర మూర్తివత్॥ 1

నళకాత్తు పదాంతంతు లింగే దృఢంభవేదిహా।
బ్రహ్మాపి హంసరూపేణ ఊర్ధ్వగో వామపార్శ్వకే॥ 2


విష్ణుః వరాహరూపేణ దక్షిణాంశే అధోముఖః।
విష్ణుర్దక్షిణ పార్శ్వేతు వామపార్శ్వే పితామహ:॥ 3

హృదయాంజలి సంయుక్తా స్థితా లింగం సమీక్ష్యచ।
రక్తశ్యామ హిరణ్యాభా ఈశవిష్ణు పితామహా:॥ 4

ఊర్ధ్వస్యోహంసరూపేణ శివాగ్రాయ విధిశ్చరః।
శివాగ్రాత్కేతకీచాధః పతత్ దదర్శతం వాధమ్॥
ఏవం లింగోద్భవంఖ్యాతం వృక్షసంగ్రహణంశృణు॥ 5

ఇతిశ్రీ

కాశ్యప శిల్ప శాస్త్రే లింగోద్భవ మూర్తి లక్షణమ్ వామ
ఏకాశీతితమఃపటలః



లింగోద్భవమూర్తి

1. లింగోద్భవమూర్తి లక్షణము చెప్పబడుచున్నది. లింగాకారము మధ్యలోనుండి దేవుడు వచ్చినట్లుగా కల్పించవలెను. ఈ మూర్తి చంద్రశేఖరమూర్తివలె ఉండును.

2. దేవునియొక్క కాలినళక నుండి పాదమువరకు వున్న భాగము శివలింగము లోపల ఉండును. దేవునిపైన ఎడమభాగము నుందు బ్రహ్మదేవుడు హంస రూపములో వుండును.

3. విష్ణువు వరాహరూపమున దక్షిణభాగము నందు అధోముఖుడై వుండును. లేక విష్ణువు దక్షిణభాగమునను ఎడమప్రక్కన బ్రహ్మను ఆమర్చవలెనను.

4. వారిద్దరు హృదయాంజలితో శివలింగమును చూచుచు విల్చొనివుందురు. శివుడు ఎర్రగను, విష్ణువు నల్లగను, బ్రహ్మదేవుడు బంగారువన్నెలో వుందురు.

5. శివునికి పైనుండి హంసరూపములో బ్రహ్మదేవుడు విహరించుచుండును. లేక మొగలిపూవు రూపముతోనైనను, చూపించవచ్చును. ఇట్లు లింగోద్భవ మూర్తిని చేయవలెను.

ఇది కాశ్యప శిల్ప శాస్త్రములో లింగోద్భవమూర్తి లక్షణమును
యొనుబది యొకటవ పటలము

వృక్షసంగ్రహణ విధిః

అథవక్ష్యే విశేషేణ వృక్ష సంగ్రహణం పరమ్॥
దేవానాం చైవ దేవీనాం శూలార్థం వృక్షముచ్యతే॥ 1

స్త్రీ పుం నపుంసకం చేతి వృక్షభేదం త్రిధాభవేత్।
సుషిరం స్నిగ్ధభూయిష్ఠా ఆర్జవం సుదృఢం ఘనమ్॥ 2

అల్పగంధ సమాయుక్తం ఫలం పుష్పం ధృఢం ఘనమ్।
శీతలోష్ణంచ సమ్మిశ్రం మనోహర సమన్వితమ్॥ 3

ఏత త్పుల్లింగ మాఖ్యాతం దేవానాం తదిహోచ్యతే।
స్నిగ్ధేశస్నిగ్ధాంచ భూయిష్ఠా వర్జ యిత్వాతి మార్దవమ్॥ 4

మూలాదగ్రం క్రమాత్ క్షీణం పుష్పం చైవ ఫలం దళమ్।
అతిమార్దవ సంయుక్తం అతిశీతల సంయుతమ్॥ 5

అతిస్నేహ సమాయుక్తం రస శ్చైవ సమారభేత్।
ఏతత్స్త్రీవృక్ష మాఖ్యాతం దేవీనాం శూలయోగ్యకమ్॥ 6

క్షీణమూలం సమాయుక్తం ఫలపుష్పం దళం తథా।
అతి దుర్బల మాఖ్యాతం యత్తత్ షండ ముదాహృతమ్॥ 7

చందనం చంపకం చైవ రక్తచందన మేవచ।
సాలంచ ఖాదిరంచైవ హేమశీర్షంచ కుంకుమమ్॥ 8

ఆర్జువం శింశుపంచైవ రాజాతన మధూ కకమ్।
పద్మజం క్రముకంచైవ సప్తపర్ణంచ ధన్వకమ్॥ 9

శూలయోగ్యం క్రమాత్ ఖ్యాతం తేష్వంతస్థ ధృఢంగ్రహేత్।
జీర్ణం వర్ణాంతరయుతం శిరశ్శూన్యం విశాఖికమ్॥ 10

స్వయం పతిత వృక్షంచ వాతాశనిహతం తథా।
వక్త్రకోటర సంయుక్తం వ్యాళ పక్షిసమాశ్రితమ్॥ 11

పాతం సన్నిహితం భగ్నం వల్మీజాతి భిరావృతమ్।
గుల్మ వల్మీక సంయుక్తం చండాలావాస మాశ్రితమ్॥ 12

రుద్ర మందిర సంస్థంచ కర్మకారాలయ స్థితమ్।
అగ్నిదగ్ధాశ్చ వృక్షాశ్చ కర్మాంతర నియోజితాః॥ 13

వర్జయేత్తు ప్రయత్నేన గృహీతే కర్తృవాశనమ్।
తస్మాత్సర్వ ప్రయత్నేన దోషాధ్యం పరివర్జయేత్॥ 14

శస్త పక్షర్ష వారేషు శస్త వృక్షాంశ్చ సంగ్రహేత్।
ఆచార్యః శిల్పికర్తాచ వృక్షస్థావంతు సంవ్రజేత్॥ 15

వృక్ష ధస్తాత్ తృణా దీని వ్యపోహ్య లేపనంకురు।
ఏతన్మంత్రం సముచ్చార్య అష్టదిక్షు బలిం క్షిపేత్॥ 16

"ఏత ద్వృక్షాశ్రితా దేవాః దానవాశ్చ పిశాచకాః।
నాగా గరుడ గంధర్వాః సిద్ధవిద్యా ధరాశ్చయే॥ 17

అయం బింబార్థ వృక్షాత్తు గచ్చ ధ్వం స్వహితాయవై।"
ఇత్యుక్త్వాచ బలిం దద్యాత్ దధ్యోదనం సపుష్పకమ్॥ 18

రక్తచందన సంయుక్తం గంధతోయ సమన్వితమ్।
వృక్షస్యేశాన దిగ్భాగే తతోహోమం సమాచరేత్॥ 19

స్థండిలం పైకతం కుర్యాత్ హస్త మాత్ర ప్రమాణకమ్।
అగ్న్యా ధానాదికం సర్వం అగ్నికార్యోక్త మాచరేత్॥ 20

సమిధాజ్య చరుభిస్తు హోమంకుర్యాత్స శిల్పికః।
సమిధో హృదయేనైవ మూలేనాజ్యంచ హోమయేత్॥ 21

అఘోరేణ చరుంహుత్వా ప్రత్యేకాష్ట శతాహుతీ।
జయాద్యైరభ్యా ధానైశ్చ రాష్ట్రభృద్భిశ్చ హోమయేత్॥ 22

తతస్త్వగ్నిం సముద్వాస్య వృక్షం ప్రోక్ష్య శివాంభసా।
శివాత్మకేతి మంత్రంతు జపే ద్వృక్షం స్పృశన్ బుధః॥ 23

వృక్షస్య పూర్వభాగేతు ముఖం పృష్ఠంతు పశ్చిమే।
దక్షిణం సవ్యపార్శ్వంస్యాత్ వామపాదం తధోత్తరమ్॥ 24

జ్ఞాత్వేవాలక్ష యిత్వాతు తస్యభేదన మాచరేత్।
అస్త్రమంత్రం జపన్వృక్ష మూలంత్రితిః ఛేద్యలక్షయేత్॥ 25

క్షీర తోయ ద్రుమశ్చేష్ట స్రుక్ స్రువార్హేతు శోభనమ్।
అస్త్రసువేణ మంత్రేణ శాంతిహోమం సమాచరేత్॥ 26

వృక్షమూల మశేషంతు స్థపతిః ఛేదయేత్క్రమాత్।
పూర్వేవా చోత్తరేదేశే వృక్షస్య పతనం శుభమ్॥ 27

అన్యదిక్పతితం వృక్షం వర్జయేత్తు ప్రయత్నతః।
స్కందచ్ఛేదం తతః కుర్యాదార్జవంతత్త దంతరమ్॥ 28

గవ్యైర్గంధోదకైః స్నాప్య గంధమాల్యై రలంకృతమ్।
వవవ్రేణ పంచాద్య దర్భైశ్చ సూక్ష్మ రజ్జునా॥ 29

ప్యన్దనే శిబికాయాం వారోప్య స్కంధే ధవా బుధః।
ధృత్వాశనైశ్చ వైర్దత్వా కర్మమండప మావిశేత్॥ 30

మండపం మార్జనం కృత్వాగోమయా లేపనం కురు।
పిష్టచూర్ణై రలంకృత్య తన్మధ్యేస్థల వాలుకైః॥ 31

స్థండిలం కారయేద్విద్వాన్ శాలాం ధీర్ఘ సమాయుతమ్।
విస్తారార్థం తదర్థంవా చతురంగుల మున్నతమ్॥ 32

ప్రాగగ్రం స్థాపయే త్తస్మిన్ భూలవృక్ష మధోముఖమ్।
ఆశుష్కం రక్షయే ద్విద్వాన్ మాసం పక్షమధాపివా।
పశ్చాదుక్తంతు కర్తవ్యం త్వరితంతు నకారయేత్॥ 33

ఇతి కాశ్యపశిల్పే వృక్ష సంగ్రహణ విధిర్నామా శీతితమః పటలః సమాప్తః

వృక్ష సంగ్రహణము

1. ఇక విశేషించి వృక్ష సంగ్రహణమును చెప్పచున్నాను. పురుష దేవతలకును, స్త్రీ దేవతలకును, శాలదారు నిర్మాణమునకై వృక్ష సంగ్రహణము చెప్పబడు చున్నది.
2. స్త్రీ వృక్షము, పురుష వృక్షము, నపుంసక వృక్షము అని వృక్ష భేదములు మూడు విధములు. గట్టిగాను, తడిగాను, ఉన్నటువంటి భూమిలో పుట్టియు వంకరలేనట్టియు బరువుగాను,
3. వ్వల్పమైన వాసనతో కూడియున్నట్టియు, పండ్లు పుష్పములు గట్టిగా పెద్దగా నున్నట్టియు, చలవ, ఉష్ణము, కలసియున్నట్టియు, కొద్దిపాటి చమురు కలిగినట్టిదియు, (ఇంపైనదియు) ఇట్టి గుణములు కలిగినది,
4. పురుష వృక్షమని చెప్పబడుచున్నది. ఇట్టి పురుష వృక్షము పురుష దేవతల యొక్క శాలదారు నిర్మాణమునకు బాగుగా పుండునని చెప్పబడినది. సారము గల భూమిలో పుట్టినటువంటిదియు మిక్కిలి మృదువుగా లేనిదియు,
5. మొదటినుండి కొనవరకు క్రమముగా కృశమైనదియు, పుష్పము రాలిపోవు టను, పుష్పము, ఫలము, ఆకులు, ఇవి చాల మృదువుగా నున్నదియు,
6. ఎక్కువ తడిగా యున్నదియు, చమురు కలిగి యున్నదియును, నీరు క్రలిగి యున్నదియును, ఇట్టి గుణములు కలది స్త్రీ వృక్షమని చెప్పబడును. ఇది స్త్రీ దేవతల శాలదారువు కొరకు యోగ్యమైనది.
7. మూలము సన్నదియని చెప్పబడినది. పండ్లు, పుష్పములు ఇవి చాల దుర్బల ముగా నున్న చెట్టు నపుంసక వృక్షమగును.
8. చందనపు చెట్టు, సంపెంగ చెట్టు, ఎర్రచందనపు చెట్టు, టేకు చెట్టు, నల్లతుమ్మ, హేమశీర్షము, కుంకుమ
9. మద్దిచెట్టు, శింశుపము, రాజాతనము, మధూకము, (ఇప్పచెట్టు) పద్మజము క్రముక వృక్షము, సప్తపర్ణము,
10. శాలము చేయుటకు యోగ్యమైనవి అని చెప్పబడుచున్నది. వాటి లోపలి భాగము గట్టిగానున్నదానిని తీసుకొనవలయును. రంగుమారిన చెట్టు, కొన లేనిది, కొమ్మలులేనిది,
11. మడతబడిన వృక్షము, తనకైతాను క్రిందబడినది, పిడుగుచేత భేదింపబడిన చెట్టు, గుల్మముచేత ఆవరింపబడినది, పుట్ట గలిగియున్నది, పాములు, పక్షులు చేరిన చెట్టు, సన్యాసులు నివసించిన చెట్లుగాని పనికిరావు.

12. శివాలయములలో నుండెడిది, కర్మకారులయొక్క ఇండ్లలో నుండెభీది, నిప్ప చేత తగలబడిన చెట్టుగాని, కొంత పనికి వాడగా మిగిలిన చెట్టు,

13. ఇవి అన్నియు ఉపయోగించుటకు పనికిరావు అని చెప్పబడుచున్నవి. ఇటువంటి చెట్లను గ్రహించిన యెడల ఆ కార్యము నశించిపోవును. లేక యజమానికి అష్టము కలుగును. కనుక సకలవిధములైన ప్రయత్నములచేత దోషములేని చెట్టునే తీసుకొనవలయును.

14. ప్రశస్టమైన నక్షత్రము, పక్షము, (శుక్లపక్షము) వారములలో శ్లాఘ్యమైన వృక్షమును గ్రహించవలయును. ఆచార్యులు, శిల్పి, దేవాలయ ధర్మకర్తలు, వీళ్ళు చెట్లుదగ్గరకు వెళ్ళి,

15. చెట్టు క్రిందనుండి గడ్డి మొదలైన వాటిని తీసివేసి, గోమయముచేత శుద్ధముచేసి, శూలములు క్రింద యంత్రమును వేసి వుంచవలయును. క్రింద చెప్పబడుచున్న బలి మంత్రముచేత ఎనిమిది దిక్కులలో బలిపెట్ట వలయును.

16. "ఈ వృక్షము నాశ్రయించియున్న దేవతలు, దానవులు, పిశాచములు, సర్పములు, గరుడ, (గరుత్మంతులు) గంధర్వులు, సిద్ధులు, విద్యాధరులు, మొదలైన వారు వారివారి మేలును ఉద్దేశించి ఈ చెట్టును విడిచివెళ్ళవలెను.

17. ఈ వృక్షము దేవతాబింబమును చేయుటకు ఆవశ్యకమైనది." అనే అర్థముగల ఈ మంత్రమును జపించి దధ్యోదనముచేత బలియిచ్చి, దానిపై వుప్పము,

18. ఎర్ర చందనము మంచివాసనతోకూడిన నీళ్లను విడువవలయును. తర్వాత చెట్టుకు ఈశాన్యదిక్కులో కర్త అయినవాడు హోమము చేయవలెను.

19. హోమము చేయుటకు ఒక మూర పొడవు, ఒక మూర వెడల్పుగలచోట ఇసుకచేత వేదిక చేయవలయును. అగ్న్యాధానము మొదలైన అగ్నికార్యములను చేయవలయును.

20. పుల్లలు, నెయ్యి, అన్నము వీట్లచేత సర్వేశ్వరునికి హోమము చేయవలెను. పుల్లలను హృదయ మంత్రముచేత, మూల మంత్రముతో నెయ్యిని,

21. ఆఘోర మంత్రముతో అన్నమును హోమము చేయవలయును. పుల్లలు, నెయ్యి, అన్నము, వీట్లతో ఒక్కొక్కదానివి 108 ఆహుతులు వేయవలయును. తరువాత జయాదిహోమముచేత అభ్యాతానమంత్రముచేతను రాష్ట్ర వృద్ధికి (రాజు) గ్రామమునకు మంచివాడు అయినవాడు హోమము చేయవలెను.

22. తరువాత అగ్నిని ఉద్వాసనముచేసి శివోదకమును చెట్టుమీద చల్లవలయును. తరువాత ఆచార్యుడు చెట్టును స్పృశించుకొని "శివాత్మకమ్" అను మంత్రమును జపించవలయును.

23. తూర్పుదిక్కులో వృక్షముయొక్క ముఖము పడమరలో వృక్షముయొక్క పృష్ఠ భాగము, దక్షిణము కుడి ప్రక్కగాను, ఉత్తరము ఎడమ ప్రక్కగాను,

24. చేసుకొని ఇట్లు ముఖము మొదలైన వాట్లను చక్కగా చూచుకొని తర్వాత దానిని ఛేదించవలయును. మొదలు అస్త్రమంత్రమును జపించుచు మూడు పర్యాయములు చెట్టును కొట్టవలయును.

25. ఛేదించిన స్థలము నుండి పాలు లేక నీరు (చెట్టుయొక్క రసము పాలు రంగుగానో, నీరు రంగువలెనో) కనిపించిన యెడల ఆ చెట్టు శ్రేష్ఠమైనది అగును. రక్తమువలె ఎర్రగా కనబడినయెడల చెడ్డదగును. గాన రక్తము కనబడిన, దానిచేత గలుగు దోషశాంతి కొరకు అస్త్రమంత్రముచేత శాంతిహోమము చేయవలయును.

26. తర్వాత స్థపతి జపించుచు చెట్టుయొక్క మూలభాగమును ఛేదించి తునుకలు చేయవలయును. ఛేదించబడిన చెట్టు తూర్పు లేక ఉత్తరము లేక ఈశాన్యములయందు పడినయెడల అది శుభఫలము నిచ్చును. మిగిలిన వాయువ్యము, పడమర, దక్షిణము, ఆగ్నేయము, నైఋతి ఈ దిక్కులలో పడినయెడల సర్వనాశనము అని తెలుసుకొనవలయును.

27. (ఈ శ్లోకములో మొదటి పాదమునకు అర్థము పై శ్లోకములోనే చెప్పబడినది. కనుక దీనికి అర్థము చెప్పనవసరము లేదు.) తర్వాత చెట్టుయొక్క లావుపాటి కొమ్మలను కొట్టవలయుడు.

28. తర్వాత ఆ చెట్టును ఆవుపాలచేతను, గంధోదకముచేతను, కడిగి చందనము పూసి, పుష్పమాలికలచేత అలంకారముచేసి, నూతన వస్త్రమును, దర్భపోచలు పెట్టి, చిన్న త్రాడుచేత అవి వూడిపోకుండ బాగుగా కట్టి,

29. ఆ చెట్టును, రథము, లేక పల్లకిలో పెట్టి, లేక భుజముపై పెట్టుకొని మెల్లగా శూలదారు నిర్మాణము చేయు మండపమునకు తీసికొని వెళ్లవలయును.

30. ఆ మండపమును బాగుగా ఊడ్చి, శుభ్రముచేసి, ఆవు పేడతో అలుకవలయును. (ఈ శ్లోకములో రెండవ పాదముయొక్క భావము 28వ శ్లోకములో చెప్పబడినది కనుక ఇక్కడ వ్రాయబడలేదు).

31. బియ్యపు పిండితో ముగ్గువేసి, తర్వాత ఆ మండపము యొక్క మధ్యలో వరిపిండితో అలంకరించవలయును. ఆ మండపము మధ్యలో ఇసుకచేత స్థండిలమును చేయవలయును. ఆ మండపము పొడవునకు సమానమైన వెడల్పు వుండవలెను.

32. ఆ శాలలో స్థండిలము విస్తారములో చెరిసగము, లేక అందులో సగము ఉండవలయును. స్థండిలముయొక్క ఎత్తు 4 అంగుళములుండుట ఉత్తమము. దానిమొద నుంచబడిన చెట్టును తూర్పు అగ్రముగాను, క్రింద ముఖముగాను పెట్టవలయును.

అది బాగ ఎండువరకు నెల, లేక పక్షమువరకు దానిని అచ్చటనే ఉంచవలయును. తర్వాత చెప్పిన ప్రకారము చేయవలయును. తొందర పడకూడదు.

ఇట్లు కాశ్యప శిల్పములో వృక్షసంగ్రహణవిధి అను 80వ పటలము ముగిసినది.

శూలస్థాపన విధిః

అథ చతుర శీతితమః పటలః

1. అథవక్ష్యే విశేషేణ శూలస్థాపన ముత్తమమ్।
కర్షణాదిక మాసేచ బుక్ట్వేవారే సులగ్నకే॥

2. నిశ్చిత్య స్థాపనం తస్యపురః కృత్వాంకురార్పణమ్।
ప్రాసాదస్యాగ్రతోదేశే మండపం చతురశ్రకమ్॥

3. పంచసప్తకరం వాధ నవహస్తమథాపివా।
పంక్తిహస్త సమాయుక్తం షోడశస్తంభ భూషితమ్॥

4. తలమష్టాంగులోత్సేధం పంక్తి వ్యాసాంఘ్రి తుంగకమ్।
యథాలాభ పరీణాహ మవశ్రకం నిర్వ్రణం దృఢమ్॥

5. వలయం వంశనాసాధ్యం నారికేళ దళాదిభిః।
స్థాపయేత్తు విధానేన ముక్తాగ్రం దర్భమాలికమ్॥

6. తరంగవేష్టనోపేతం ద్వారతోరణ సంయుతమ్।
చతుర్ద్వార సమాయుక్తం స్తంభవేష్టన సంయుతమ్॥

7. చతుర్ద్వారం వినాన్యత్ర నిశ్ఛిద్రం జాలకంతువా।
మండపస్యాతిభాగైకం వేదికోదయముచ్యతే॥

8. గుణాంగులం విశాలోచ్చం తస్యాధోచోపవేదికా।
దర్పణోదర సంకాశం కృత్వారూపం దృఢంలిఖేత్॥

9. పరితశ్చాగ్ని కుండాని అనేన విధినాకురు।
చతురశ్రం ధనుర్వృత్తం పద్మం పూర్వాది దిక్షుచ॥

10. శ్రకశంకర యోర్మధ్యేవృత్తకుండం ప్రకల్పయేత్।
కుండమేవం సమాఖ్యాతం కేవలానాం విశేషతః॥

11. గౌరీసహిత బింబంచేత్ తత్కోణే ష్వర్ధ్వపత్రవత్।
కుండాని కల్పయేచ్ఛేషం ప్రాగివైవ ప్రకల్పయేత్॥

12. కుండలక్షణ వత్కుర్యాత్ సర్వకుండాని దేశికః।
గోమయాలేపనం కుర్యాత్ పిష్టచూర్ణైరలం కృతమ్॥

13. బ్రాహ్మణాన్ భోజయేత్తస్మిన్ పుణ్యాహం వాచయేత్తతః
మహేంద్రస్తు పదంయావత్ హోమం కృత్వా విధానతః॥

14. వేదికాంచాగ్ని కుండంచ పర్యగ్నీకరణంకురు।
నిర్దిష్ట దివసాత్ పూర్వరాత్రేస్యాదధి వాసనమ్॥

15. స్థండిలం వేదికాయాంతు అష్టద్రోణైశ్చశాలిభిః।
కర్తవ్యం నళినం తస్మిన్ సాష్టపత్రం సకర్ణికమ్॥

16. తండులైస్తిల దర్భైశ్చలాజై: పుష్పైరలం కృతమ్।
శయనం చాహతేనైవ వస్త్రేణైవ ప్రకల్పయేత్॥

17. ధూప, దీపైస్సమాయుక్తం పుష్పగంధైస్సమర్చయేత్।
మండపస్యోత్తరే పార్శ్వ స్థానం శూలస్యకల్పయేత్॥

18. తన్మధ్యే దారుపీఠంతు న్యస్యతస్యోపరి ద్విజ!।
ప్రాఙ్ముఖం స్థాపయేత్ శూలం పంచగవ్యాభిషేచితమ్॥

19. శుచిహవ్యేతి మంత్రేణ స్నాప్య గంధోదకై: హృదా।
స్థాపయేద్దేవం దేవించ గంధపుష్పైస్సమర్చయేత్॥

20. కౌతుకం బంధయేద్దేవ తయోర్దక్షిణ హస్తయో:।
స్వర్ణకార్పాస సూత్రైర్వా కవచేనైవ బంధయేత్॥

21. లంబకూర్చ సమాయుక్తం నవవస్త్రేణ వేష్టయేత్।
నృత్తగేయ సమాయుక్తం వాద్యధ్వని సమాయుతమ్।
శయనే శాయయేత్ శూలం ప్రాక్ శీర్షం చోర్ధ్వవక్త్రకమ్॥

22. తస్యవామే హ్యమాదేవీ శూలంవై శాయయేత్ సుధీః।
తయోః శిరోగ్రకే దేశే స్థాపయేత్తు ఘటద్వయమ్॥

23. సూత్రం సర్వాభి ధానంచ సకూర్చం వస్త్రవేష్టితమ్।
ద్రోణం గంధాంబు సంపూర్ణం శివకుంభం తదుచ్యతే।

24. తస్యార్ఘంతోయ సంపూర్ణం ప్రాగ్వత్సూత్రాది భిర్యుతమ్।
గౌరీ బీజసమాయుక్తం గౌరీ కుంభమిదం పరమ్॥

25. మూలమంత్రంశివే కుంభేన్యస్య గంధాది భిర్యజేత్।
గౌరీకుంభేతు తస్యాస్తు మంత్రంన్యస్య విశేషతః॥

26. పరితోష్ట ఘటాన్యస్య సూత్రంవస్త్రాది భూషితాన్।
విద్యేశాన్ మూలమంత్రైశ్చ స్థాప్య గంధాదిభిః యజేత్॥

27. వాస్తు హోమాదికం కుండే అగ్నింసంస్థాప్య దేశికః।
అగ్న్యా ధానాదికం సర్వం అగ్నికార్యోక్త మాచరేత్॥

28. అగ్న్యర్ధం పూర్వకుండేతు వహ్నిమాగ్నేయగోచరే।
యామ్యే చౌదుంబరం ఖ్యాతం ఖాదిరంనై ఋతేద్విజ॥

29. బిల్వం పశ్చిమభాగేతు మయూరం వాయుగోచరే।
వటంవై సౌమ్యకుండేతు ఖాదిరం త్వీశకుండకే॥

30. ప్రధానే బ్రహ్మవృక్షఃస్యాత్ సమిద్భారీ సమన్వితమ్।
విద్యాకుండేషు కుండాని గౌరీహీనాని కారయేత్॥

31. సమిధో హృదయేనైవ పురుషేణ ఘృతాఽహుతీః।
అఘోరేణ చరుంహుత్వాలాజంవామేవ హోమయేత్॥

32. చరుమిశాన మంత్రేణ తిలంవై శిరసాహుతిః।
సర్వపం కవచేనైవ శిఖామంగళముచ్యతే॥

33. గతమస్త్రేణ మంత్రేణ ప్రత్యేకం జుహుయాత్ శతమ్।
హోమాంతే వ్యాహృతిం హుత్వాదేవీ దేవేశయోఃసుమమ్॥

34. జయాద్యైరభ్యధానైశ్చ రాష్ట్రభృద్భిశ్చ హోమయేత్।
దిశాస్వధ్యయనం వేదైః స్తోత్రైఃశృతి శిఖాముఖైః॥

35. ఆధ్యానంతు తతోదగ్రముపాంశుం హోమమాచరేత్।
దేవీ దేవేశయోరూర్మూలమంత్రైః కుర్యాదష్ట దశాహుతీః॥

హృదయాహుతించ కర్తవ్యం శూలం స్పృష్ట్వా పరస్పరమ్।
నృత్త గీతైశ్చ శేషార్తిం ఉపాదయేత్॥

36. ఘృతాహుతీస్తు కర్తవ్యం భస్మస్నాన మతఃపరమ్।
శుక్లవ స్త్రోత్తరీయంచ శుక్లయజ్ఞోప వీతధృక్॥
జలస్నానంచ కర్తవ్యం భస్మస్నానమతఃపరమ్॥

37. శుక్లమాల్యాను లేపాఢ్యఃపంచభూషణ భూషితః।
పవిత్రపాణి ర్విధివత్ సకలీకృత విగ్రహః॥

38. ఆచార్యఃసుప్రసన్నాస్యఃప్రతిష్టా కర్మవిత్తమః।
ప్రవిశ్య గర్భగేహంతు ఏకాశీతి పదంచరేత్॥
ఘటాదిభిస్స మభ్యర్చ్య ఆజ్యేనైవ విశేషతమ్।

39. మండూకాఖ్యపదం వాధ సప్తసప్తాంశ మేవవా।
గర్భగేహేతు కర్తవ్యం జ్ఞేయం బ్రహ్మోదయం పదమ్॥

40. స్థానకం ద్వైకాంశేతు ఆసనం మానుషేసదే।
గర్భగేహ పరేభాగే స్థాపయేత్ దేశికోత్తమః॥

41. ఆసనంభద్ర పీఠేన స్థానకం వేదికోపరి।
ప్రాగుక్త విధినా పీఠవ్యాసా యామాదయోమతాः॥
42. కర్తవ్యం సుందరం తస్మిన్ ఆధారాఖ్య శిలాంన్యసేత్।
పీఠవ్యాస త్రిపాదంతు ఆధారాఖ్యశిలా తలమ్॥
43. సమగ్ర మాయతంవాపి తదర్ధం తద్ఘనంభవేత్।
స్థానకం సకలంచేత్తు పాదా ధస్తాత్ ద్విజోత్తమ॥
44. ఆధారాఖ్య శిలాయాంతు రత్నగర్తం ప్రకల్పయేత్।
నిమ్నం షడంగులం ఖ్యాతం కర్తవ్యంస్యాత్ గుణాంగులమ్॥
45. మూలేతు నవరత్నాని హేమపాత్రం వినిక్షిపేత్।
శూలపాద తలాధస్తాత్ షణ్మాత్రం వాయుతాన్వితమ్॥
46. ముహూర్తే సమనుప్రాప్తే గురవేశం నివేదయేత్।
ఆచార్యः శూల మావాహ్యస్థపతి యామ ప్రదక్షిణమ్?
47. ప్రాగేవ కల్పయేద్ధీమాన్ స్థాపనార్ధం బలాన్వితమ్।
ఆసనాత్తు చతుర్మాత్రం వంశదండం తధైవహి।
48. ప్రవిశేత్ గర్భగేహంతు మూలమంత్రం సముచ్చరన్।
సర్వాలంకార సంయుక్తం సర్వవాద్యాది సంయుతమ్।
49. స్థాపయేత్తు పదేశూలం మూలమంత్రం దృధంతధా।
అష్టబంధం దృధం కృత్వాసుధయాచ విశేషతः।
తస్యవామే తధా స్థాప్య గౌరీశూలం విశేషతः॥
50. ఆధారాఖ్యశిలాయాంచ గర్భభాజన సంయుతమ్।
పంచషట్ సప్తమాత్రంవా గర్భవ్యాసాయతం సమమ్।
51. గర్భవ్యాసంతు తత్రైవ గర్భభాజన సంయుతమ్।
ప్రాగుక్తవిధినా సమ్యక్ గంధపుష్పాది భిర్యజేత్॥
52. స్థాపయేత్ పూర్వవత్ శూలం మూలంవై గర్భభాజనమ్।
అధాశేషంతు యత్కర్మ శిల్పిభిస్తు విశేషతः॥
53. కర్తవ్యం లక్షణోపేతం స్థపతిः శిల్పిరుచ్యతే।
స్థపతిः శిల్పకర్మజ్ఞः యోగ్యస్తన్నైర్న కారయేత్॥
54. కృతంచే దన్యధా విప్ర! కర్తురిచ్ఛానసిద్ధ్యతి।
ఆచార్యం పూజయేత్తత్ర వస్త్రహేమాంగులీయకైः॥
55. దక్షిణాం దాపయేత్తత్ర పంచనిష్కం హిరణ్మయమ్।
శూలస్థాపన మాఖ్యాతం రజ్జుబంధ మధశృణు॥

ఇతి కాశ్యపశిల్పే శూలస్థాపన విధిర్నామ చతురశీతితమः పటలः।

శూలస్థాపన లక్షణము

1. ఇప్పుడు విశేషించి ఉత్తమమైన శూలస్థాపన విధిని గురించి చెప్పుచున్నాను కర్షణమునకు (దున్నుటకు) చెప్పబడిన శ్రేష్ఠమైన నెలలో శుభకరమైన నక్షత్రం, వారం, లగ్నం, వీట్లలో,

2. శూలస్థాపనమును నిశ్చయించి దానికి ముందు అంకురార్పణమును చేయ వలయును ప్రాసాదమునకు (దేవాలయమునకు) చతురశ్రమైన మండప మును కల్పించవలయును.

3. దాని వెడల్పు పాడవు 5–7 లేక 9 మూరలు వుండవలయును. 10 మూరలుకూడ వుండవచ్చును. దానికి 16 స్తంభములు వుండవలయును.

4. దానికి క్రింది తలము 8 అంగుళములు ఎత్తుగాను వుండవలయును• దానిపాదము యొక్క పాడవు 10 అంగుళములు. దాని పరిణాహం (చుట్టు కొలత) దొరికిన కొలతకు వుండవచ్చును. అది వంకరలేకుండ దృడముగా వుండవలెను.

5. ఆ మండపమునకు నాల్గు ప్రక్కలలోను, బొంగులచేత వలయములను కట్టించవలయును. లోపలికి పోయివచ్చుటకు సాధనమైన ద్రోవలు వుండవల యును. అది కొంకాయ మట్టలు మొదలైన వాటిచేత అలం కారము చేయబడి వుండవలయును. దర్భలను అలలవలె చుట్టూ కట్టవలయును.

6. అలలవలె చుట్టు తోరణములను ద్వారములను కట్టవలయును. ఇట్లు 4 ద్రోవలలో స్తంభములను వస్త్రములచేత కప్పి అలంకరింపవలయును.

7. దాని మధ్యలో 3 అంగుళముల ఎతుగల చిన్న అరుగును కల్పించవల యును. అది అద్దమువలె అందముగాను, దృఢముగాను వుండేప్రకారం చేసి దానిలో రూపమును వ్రాయవలయును.

8. ఈ ద్వారములను తప్ప తక్కినచోట్ల సందు లేకుండా కప్పవలయును. (మూసివేయవలెను) మండపము మధ్యలోవున్న వేదిక (అరుగు) పాడవు మండపములో 3 లో 1 భాగం వుండవలయును.

9. ఈవేదిక చుటూ పైచెప్పబడిన ప్రకారము అగ్నికుండములను కల్పించ వలయును. చతురశ్రమైన కుండం, ధనస్సువలె, వృత్తము వంటిది, మరియు, పద్మ కుండమును—వీట్లను తూర్పు మొదలైన దిక్కులలో కల్పించవలయును.

10. తూర్పు, ఉత్తర వీట్లమధ్యలో వృత్తాకారకుండమును, నిర్మించవలయును. ఇట్లు కుండమునొక్క నిర్మాణము సాధారణముగా చెప్పబడినది.

11. విశేషముగా మూర్తి గౌరీదేవితో కూడియున్నయెడల ఆ కుండముల యొక్క కోణములో అర్ధ పత్రముతో అనగా సగం ఆకుతో సమానమైన రూపముతో చెప్పినట్లు చేయవలయును.

12. ఆచార్యుడు ఆయా కుండములకు చెప్పబడిన లక్షణముల ప్రకారము కల్పించవలయును. తర్వాత గోమయముచేత అలికించవలయును. బియ్యపు పిండితో ముగ్గు పెట్టవలయును.

13. తర్వాత ఆచోట బ్రాహ్మణులకు భోజనము పెట్టవలయును. తర్వాత పుణ్యాహవచనము చేయవలయును. హోమమునకు చెప్పబడిన మంత్రములో "మహేంద్ర" అను పదం వరకు విధిప్రకారం హోమముచేసి,

14 వేదికను అగ్నికుండమును పర్యగ్నీకరణము చేయవలయును. శూలస్థాపన మునకు నిర్దిష్టమైన దినమునకుపూర్వదినములో రాత్రి అధివాసం చేయ వలెను. ఉపవాసముండి ఆస్థలములోనే నివసించి యుండవలెను.

15. మండపము మధ్యలోనున్న వేదికవికాద 8 ద్రోణముల వడ్లచేత స్థండిల మును కల్పించవలయును. దాని మధ్యలో కర్ణిక 8 దళములుగల తామర పుష్పమును కల్పించవలయును.

16. దానిపై అక్షింతలు, నూవులు, దర్భలు, లాజలు (పేలాలు) పుష్పములు, వీట్లచేత అలంకరించి క్రొత్త వస్త్రముచేత పడకను కల్పించవలయును.

17. దానిని ధూపము, దీపం, చందనం, పుష్పం, వీట్లచేత పూజించవల యును. ఆచార్యుడు దాని మధ్యలో మండపముయొక్క ఉత్తరపార్శ్వ ములో శూలమును కల్పించవలయును.

18. దానిమధ్యలో దారుపీఠమును వుంచి దానిపైన పంచగవ్యములచేత అభిషే కము చేయబడిన శూలమును తూర్పుముఖముగా కల్పించవలయును.

19. "శుచిమో" అనే మంత్రముచేత శూలమును స్థాపించి హృదయమంత్రము చేత గంధోదకములచేత స్నానము చేయించి దేవేశుని, దేవిని స్థాపనం చేయవలయును. గంధపుష్పములు సమర్పించ వలయును.

20. తర్వాత దేవేశుడు, దేవీ వీర్లయొక్క కుడిచేతిలో కౌతుకబంధనం రక్షా బంధనం చేయవలెను. రక్షాబంధన సూత్రము బంగారము చేతగాని, పత్తిచేత చేయబడిన దారము చేతకాని వుండవలయును. కవచముచేత రక్షణకట్ట వలయును. పాడుగాటి కూర్చతోకూడిన క్రొత్తవస్త్రముతో దానిని చుట్టవలయును.

21. నృత్తగేయములతో వాద్యశబ్దములతో కూడుకొని వుండవలెను. తర్వాత శివశూలమును తూర్పువైపు విూదిచూపువున్నట్లు పొడవైన కూర్చముతో వాద్యఘోములతోను పరుండబెట్టవలెను.

22. దాని ఎడమవైపు ఉమాదేవియొక్క శూలమును పూర్వమువలె పరుండ బెట్టవలెను. ఆరెండు శూలములతో నెత్తివిూద పూర్వభాగములో రెండు వస్త్రములను రెండు ఘటములను వుంచవలయును.

23. ఆకలశములలో దారముచుట్టి, కూర్చములను వుంచి,వస్త్రమును చుట్ట వలయును. నాలుగు మానికల నీళ్లతోకూడిన కలశమునకు, శివకుంభము అనిపేరు. శివకలశములో నాలుమానికల నీళ్లు నిండియుండవలెను. ఇందులో సగము నీళ్లతో (2 మానికలు) నిలబడియున్న కలశము గౌరీకలశమగును.

24. ఇదియు శివకవచమువలె సూత్రం మొదలైన వాట్లచేత అలంకరింపబడి యుండవలెను. ఈ కలశములో గౌరీ బీజముతో పూజాదులచేయవలెను.

25. పరమేశ్వరుని మూలమంత్రముచేత పరమేశ్వర కుంభములో ఆవాహనాదు లను చేయవలెను. గంధపుష్పం మొదలైన వాట్లచేత పూజించవలెను. గౌరీకుంభములో విశేషముగా గౌరీమంత్రముచేత పూజించవలయును.

26. ఈరెండు కుంభములుచుట్టు సూత్రము వస్త్రము మొదలైన వాట్లచేత అలంకరింపబడిన 8 కలశములను వుంచి వాటిలో విద్యేశులను (కొన్ని ఆవరణ దేవతలను) ఆవాహనము చేసి, గంధం మొదలైన వాటితో పూజించవలెను.

27. కుండములలో అగ్నిస్థాపనంచేసి ఆగ్న్యాధానం మొదలైన అగ్నికార్యములను చేసి, వాస్తుహోమాదులను చేయవలెను.

28. తూర్పులోనున్న కుండములో అశ్వత్థ సమిధచేత (రావి) ఆగ్నేయము నుండే కుండములో శమీ (జమ్మి) సమిత్తు చేతను, దక్షిణములోనున్న కుండములో ఖదిరము.

29. పశ్చిమకుండములో బిల్వసమిధచేతను, వాయుకుండములో ఉత్తరేణిచేతను, ఉత్తర కుండములో వటవృక్షముచేతను, ఈశానకుండములో నల్లతుమ్మ చేతను, హోమము చేయవలెను.

30. ప్రధాన కుండములో రావిసమిధచేత హోమము చేయవలెను. ఈసమిధల చేత చేయబడు హోమము ఒకే సమయములో ఎనిమిది కుండలములలోను, చేయవలయును. విద్యేశులయొక్క కుండములో గౌరీదేవి లేకుండ హోమం చేయవలెను.

31. సమిధలను హృదయమంత్రముచేత, నెయ్యిని పురుష మంత్రముచేత, అన్న మును అఘోరమంత్రముచేతను, హోమం చేయవలెను. తర్వాత మొదటి సారిగా చెప్పబడిన సమిత్తును వామదేవ మంత్రముచేతను,

32. చరువు కవచమంత్రముచేతను, హోమం చేయవలయును. నూవులను శిరోమంత్రము చేతను, ఆవాలును కవచమంత్రముచేతను, హోమంచేయ చేయవలెను. శిఖామంత్రముచేత మినుములు హోమముచేయవలెను.

33. హోమమునకు చెప్పబడిన ఒక్కొక్క ద్రవ్యమును 100 పర్యాయములు మూలమంత్రముచేత హోమం చేయవలెను. హోమంచేసి ముగిసిన తరువాత వృహ్నాతులచేత హోమం చేయవలెను. దేవేశునికి దేవికి సమ ముగా హోమం చేయవలెను.

34. తర్వాత జయాది హోమము, అభ్యాధాన మంత్రము అనే హోమం ర్రాష్ట భృద్ధిమంత్రహోమము చేయవలెను. వేదమంత్రములచేత, ఉపనిషన్మం త్రములచేత దిగ్దేవతలను స్తోత్రము చేసిన తరువాత

35. ఏకాగ్రమనస్కుడై ధ్యానముచేసి దేవీదేవుడు వీర్లయొక్క మూలమంత్రము చేతను ఉపాంశుగా (మెల్లగా) మనస్సుతో 28 ఆహుతులు ఇవ్వవలెను.

36. ఈ 28 ఆహుతులు నెయ్యిచేత హోమం చేయవలెను. తరువాత ఆచా ర్యుడు భస్మస్నానముచేసి, తెల్లనైన వస్త్రములు ధరించి, తెల్లనిజందెము ధరించి,

37. తెల్లచందనం పుష్పమాలికలు వీట్లనుధరించి పంచభూషణములనుధరించి, యధావిధముగా సకలీ కరణము చేసుకొని ప్రసన్నముఖుడై,

38. ప్రతిష్ఠాకర్మవిధానకోవిదుడైన ఆచార్యుడు సుప్రసన్నుడై గర్భగృహములో ప్రవేశించి ఏకాశీతి పదములను, కల్పించవలయును. ఘటాదులను నేతితో విశేషించి, అర్చించి,

39. గర్భగేహములో మండూకపదమును కాని, సప్తసప్తాంశ పద్మమునుగాని కల్పించి బ్రహ్మోదయమును తెలుసుకొనవలయును.

40. గర్భగృహమునందు సగమునకన్న వెనుకవైపున దైవికపదములో స్థానక విగ్ర హమును, మానుష పదములో ఆసన విగ్రహమును స్థాపించవలయును.

41. ఆసన విగ్రహమును భద్రపీఠము మీదను, స్థానక విగ్రహమును వేదిక మీదను స్థాపించవలయును. ఈ పీఠములయొక్క వ్యాసము, ఆయా మముఁ అనునవి ముందు చెప్పబడిన రీతిగానే వుండవలెను. (పీఠలక్షణ ప్రకారము)

42. పీఠమునకు క్రింద సుందరమైన ఆధార శిలవుంచవలెను. పీఠవ్యాసములో 3 వంతులు ఈ ఆధారశిల వుండవలెను.

43. పొడవు దానిఅంతయే వుండవలెను. లావు దానిలో సగము వుండవలెను. స్థానక మూర్తి సకల విగ్రహమైనచో దాని పాదములక్రింద — (ఓద్విజోత్తమా)

44. ఆధారశిలలో రత్నములు వుంచుటకు ఒకగుంటను చేయవలెను. దాని లోతు 6 అంగుళములు వుండవలెను. వెడల్పు 3 అంగుళములు వుండవలెను.

45. ఆగుంటలో బంగారుపాత్రనువుంచి దాని మూలలో నవరత్నములను పోయవలెను. స్థాపించవలసిన శూలముయొక్క క్రింది భాగమును దానిపై వుంచవలెను. అది 6 అంగుళములు వెడల్పు వుండవలెను.

46. మునుపువలెనే స్థాపనకొరకు అన్నివిధములైన ఏర్పాట్లను చేసి, మూలమంత్రమును ఉచ్చరించుచూ ఆచార్యుడు గర్భగృహమున ప్రవేశించవలెను.

47. మూలమంత్రమును జపించుచూ శూలమును దానికి యోగ్యమైన స్థానములో దృఢముగా వుండునట్లు వుంచవలెను. తర్వాత అష్టబంధనముతో గట్టిగాచేసి, విశేషముగ సున్నముచేత గట్టిపరచవలెను.

48. ఆశూలము ఎడమవైపులో విశేషముగా గౌరీశూలమును స్థాపించపలయును. దాని యాధారశిలలో గర్భ భాజనమును (నవరత్నములతో కూడిన స్వర్ణపాత్రను) వుంచవలయును. దాని గర్భవాసము 5–6 లేక 7 అంగుళములు సమముగా వుండవలయును.

49. యా గర్భములో గర్భభాజనము వుండవలయును. దానిని ముందుచెప్పిన ప్రకారము గంధపుష్పాదులచేత పూజించవలయును.

50. ముందుచెప్పిన ప్రకారము దేవీశూలమును మూలమంత్రమును జపించుచూ గర్భభాజనముండే ఆధారశిలవిూద వుంచవలెను. పూర్వము చెప్పినట్టు అష్టబంధనము మొదలైన వాట్లను చేసి, గట్టిగా చేయవలెను. తర్వాత తక్కిన కార్యములన్నియు శిల్పులచేతనే చేయించవలెను.

51. శిల్పి విశేషించి లక్షణప్రకారము చేయవలెను. ఇచ్చట శిల్పులనుట స్థపతినే చెప్పను. చిత్రకర్మలను తెలుసుకొన్న యోగ్యమైనశిల్పి వీటిని తానే చేయవలయును.

52. తక్కినవారలచేత చేయించకూడదు. అట్లు చేసినయెడల కర్తయొక్క మనోరథం పూర్తికానేరదు. అచ్చటనే (ఆ ప్రదేశమునే) ఆచార్యునికి వస్త్రం బంగారు ఉంగరం వీట్లను బహుమానముగా యిచ్చి,

53. 5 సిష్కముల సువర్ణమును దక్షిణముగా ఇవ్వవలెను. ఇట్లు శూలస్థాపనము చెప్పబడినది. ఇకరజ్జుబంధనమును చెప్పెదను వినుము.

ఇది కాశ్యపశిల్పమున శూలస్థాపన విధియను 84 వ పటలము.

శూలదారు నిర్మాణవిధిః

శూలలక్షణమ్

1. అథవక్ష్యే విశేషేణ శూలలక్షణ ముత్తమమ్।
ఊర్ధ్వ (శుద్ధ) కాయసమం వేశ్మదండ దీర్ఘముదాహృతమ్॥

2. మధ్యోదర విశాలంస్యాత్ చతుర్భాగైక విస్తరమ్।
మూలా దష్టాంశ హీనేతు తస్యాగ్రస్యసమంభవేత్॥

3. నాభ్యంతం చతురశ్రంతు హిక్కాంతం వసుకోణకమ్।
తదూర్ధ్వ వృత్తమాఖ్యాతం శేషంవృత్తం తధైవచ॥

4. ద్వ్యాతింశ దంగులా యామంవైక (వక్ట్రో) దండాయతంభవేత్।
విస్తారం సార్ధషణ్మాతం సార్ధసప్తాంగులంతువా।
విస్తారార్ధం ఘనంఖ్యాతం పక్షదండాంతముచ్యతే॥

5. అగ్రం యుగాంగులం ఖ్యాతం మధ్యాదగ్రం క్రమాత్కృశమ్।
పక్షదండస్యమధ్యేతు ఛిద్రంసార్ధ గుణాంగులమ్॥

6. హిక్కాసూత్రా దధస్తాత్తు యావద్వై ద్వ్యంగులావధి।
వక్ట్రో దండోర్ధ్వ సీమాంతం వంశందండంతు యోజయేత్॥

7. షోడశాంగుల మాయామం కటిదండస్యదేశిక।
అష్టాంగులంతు తత్తారం ఘనం స్యాచ్చతు రంగులమ్॥

8. మధ్యేయుగాంగులం ఛిద్రం తారం పంచాంగులోన్నతమ్।
కటిదండోర్ధ్వ సీమాంతం వంశదండేతు యోజయేత్॥

9. వక్ట్రోదండా దధోవిప్ర! కటిదండాశయోపివా।
యధావక్త్ర శిఖాంకుర్యాదనేన విధినాకురు॥

10. ఏకద్వ్యతి చతుష్పంచ షట్సప్తాష్ట కరంతువా।
బింబోచితకరం యావత్సంఖ్యం వక్త్రశిఖాన్వితమ్॥

11. ద్వ్యంగులంతు శిఖాయామంహస్త సంఖ్యావిధీయతే।
వక్ట్రదండ విశాలంతు హస్తసంఖ్యా విభాజితే॥

12. శిఖావ్యాసం తదేకాంశం మూలాగ్రంతు క్రమాత్కృశమ్।
కటిదండాశయం ద్వ్యేకం శిఖాయామం గుణాంగులమ్॥

13. సార్ధాంగులంతు తత్తారం వృత్తం తత్సమ తద్ధనమ్।
స్థానకం సకలంచేత్తు ఊరు దీర్ఘోపరిద్విజ॥

14. అష్టాంగులం సమారోప్య ఊరు మూలాయతం భవేత్।
ఆసనేసకలేచోరు దీర్ఘమూర్ధ్వంనరోపయేత్॥

15. ఊరుమూలేతు సుషిరం కటిదండాగ్రయోఃబుధ।
శిఖాయాంతు సమాయోజ్య యావద్ధన్యంతరం యధా॥

16. జానుమాత్రం ద్విధాకృత్వా ఊరుజంఘాంత యోరపి।
ఆరోపయేత్ శిఖామానం తస్మాదారోప యేద్బుధః॥

17. గుణాంగులం శిఖామానం జంఘా దీర్ఘోపరిద్విజ।
మధ్యరంధ్ర సమాయుక్తం ఊర్ధ్వాగ్రంతు శిఖాన్వితమ్॥

18. జంఘామూలం త్రిభాగైకం శిఖావ్యాస ముదా హృతమ్।
ఊర్ధ్వాగ్రే యోజయేత్ స్నిగ్ధంజంఘాగ్ర శిఖరం బుధః॥

19. జానుసంధి వినావాధ స్థానకం సకలంకురు।
గుణాంగులం శిఖామానం జాను సంధ్యుచ్ఛ్రితావధి।
సంధి భిన్నాగ్రశూలంతు ఏక ఏవ విధియతే॥

20. జంఘా దీర్ఘోపరిష్టాత్తు తలమానంతు రోపయేత్।
ఊరుమధ్యే త్రిభాగైకం ఊరు దండస్య విస్తృతమ్॥

21. తస్యాగ్రంతు త్రిపాదంస్యాత్ జంఘా మూలంచ తత్సమమ్।
జంఘామూల త్రిభాగైకహీనం జంఘాగ్ర విస్తృతమ్॥

22. త్రిధాపాద తలాయామం కృత్వా భాగద్వయం తతః।
తలాగ్రవిస్తృతం తత్త్రిద్వ్యంశ విస్తృతాన్వితమ్॥

23. ఏతత్ పాదతలవ్యాసం మధ్యమూలాయతేపరే।
కర్తవ్యం సంషిరం తస్మిన్ జంఘాగ్రాదధి కాయతమ్॥

24. యోజ్యం స్నిగ్ధం దృఢం కుర్యాద్బాహు మూలమధోచ్యతే।
బాహుమూల విశాలంతుగుణాంగుల ముదాహృతమ్॥

25. అగ్రం ద్వయాంగుల వ్యాసం పృష్టమూలంచతత్సమమ్।
పార్శ్వద్వయాంగులం వాధపృష్టమూల విశాలకమ్॥

26. తనూమ్నల విస్తృతార్ధంస్యాత్ ప్రకోష్టాగ్ర విశాలకమ్।
బాహుప్రకోష్ఠ యోర్మధ్యే కూర్పరం జానువద్భవేత్॥

27. ద్వ్యంగులంతు శిఖామానం యోజయేత్ తద్వ్రడం యధా।
పార్శ్వయోఃవర్ధనంచైవ వంశదండేతు యోజయేత్॥

28. అతి పక్షాంతరం దీర్ఘం తద్వ్యాసంతు గుణాంగులమ్।
వంశదండ సమానచం ఊర్ధ్వకాయ సమాయతమ్॥
29. అగ్రేతు పక్షదండేతు మూలదండేతు యోజయేత్।
స్వాగ్రమూలేతదా తస్య పార్శ్వ వంశేద్వయోపరి॥
అగ్రేతు పక్షదండేతు మూలేతు కటిదండకే।
అగ్రమూలం నిరంధ్రంస్యాత్ పార్శ్వ వంశద్వయోపరి।
యోజ యేత్సు దృఢం ఛిద్రేగుణాంశద్వ్యతరాన్వితా॥
30. హస్తపాద తలాగ్రేఽత తామ్రపత్రేణ యోజయేత్।
ఆర్జయే ద్వ్రకబింబేవా శూలంచైవతధాకురు॥
31. దేవానాం శూలమేవంస్యాత్ దేవీనామధవక్ష్యతే।
మధ్యోదరం త్రిధాభజ్య ఏకాంశం వంశవిస్తరమ్॥
32. అష్టాంశ హీనమగ్రంస్యాత్ విశాలం తత్తు వృత్తకమ్।
బాహు పర్యంత విస్తారం తత్తస్యార్ధ వివర్జితమ్॥
33. పక్షదండాయతం శేషం తస్యార్ధం విస్తృతంభవేత్।
తదర్ధం బాహు దండంఖ్యాతం కటిదండ మధోచ్యతే॥
34. ఆసనే వంశదండంతు వసుమాత్రంతు రోపయేత్।
గుణాంశం పృష్ఠమానంతు శేషం తత్ పృష్ఠవేశనమ్॥
35. జంఘా దండాత్తు షణ్మాత్రం రోపయేత్ స్థానకే బుధః।
గర్భావర్త ప్రవేశార్ధం తలాధస్తాత్తు తద్భవేత్॥
36. శూలమేవం సమాఖ్యాతం ఉపశూల మధోచ్యతే।
భిత్తిమధ్యం సమారభ్య పక్షదండ కరాంతకమ్॥
37. ఉపశూలాయతం ప్రోక్త మష్టాంగులనతంభవేత్।
వేదాంగులంతు తన్నీవం శూలంయోజ్యం సమేబుధ॥
38. శూలావ్యాస సమం విద్యాచ్ఛిద్రం తద్వింశ దన్వితమ్।
భిత్తిమధ్యంతు మూలంస్యాత్ మూలం బద్ధ్వా దృఢం బుధః॥
39. వక్షోదండం కటిదండం ధృత్వాశూలాఖ్యశూలకమ్॥
ఛిద్రే దృఢతరం బద్ధ్వా తత్పరేకీలబంధితమ్॥
40. ఉపశూల విధానంచ వక్షదండపురం సమమ్।
ఉపశూల శిఖాయాంతు వంశాగే సుషిరంకురు॥
41. లోహజం దారుజంవాధ కీలకం యోజయే ద్దృఢమ్।
బింబార్ధం శూలమాఖ్యాతం తస్మాదుక్తం సమాచరేత్॥
శూలలక్షణ మాఖ్యాతం శూలస్థాపన ముచ్యతే॥

ఇతి కాశ్యపశిల్పే శూలలక్షణం నా మత్యుత్తిమః పటలః॥
సమాప్తః

శూలదారు నిర్మాణ లక్షణము

1. ఇక విశేషించి శూలలక్షణమును చెప్పచున్నాను. బేరముయొక్క మధ్యలో పెట్టవలసిన దండముయొక్క ఎత్తు ఊర్ధ్వకాయమునకు సమముగానుండ వలయును.

2. మధ్యోదరముయొక్క విశాలము 4లో ఒకభాగం విస్తారముగలదై ఉండవల యును. దానికొనక్రిందినుండి క్రమముగా 8లో ఒకభాగం వుండవల యును. దానికొనకు సమానముగా ఉండవలయును.

3. ఆది నాభివరకు చతురశ్రముగా దానిపై కంఠమువరకు అష్టాశ్రముగాను దానిపై తక్కిన ముఖము గుండ్రముగా నుండవలయును.

4. వక్త్రదండమునకు విూద (నాభికిపైగా కంఠాంతమైన దండముయొక్క) ఎత్తు 32 అంగగుళములగును. దాని వెడల్పు $6\frac{1}{4}$ అంగుళములును, లేక $7\frac{1}{4}$ అంగుళములు కూడ వుండవచ్చును. దానిమందము వెడల్పులో సరిసగము ఉండవలయును.

5. దాని కొనయొక్క మందము 4 అంగుళములు చెప్పబడినది. అదిమధ్య నుండి చివరినరకు క్రమముగా సన్నముగా వుండవలయును. వక్త్రదండము యొక్క మధ్యలో ద్వారము $3\frac{1}{2}$ అంగుళములు వుండవలయును.

6. కటిదండముయొక్క పొడవు (నాభిపర్యంతమైన దండముయొక్క పొడవు) 16 అంగుళములును, వక్త్ర దండముయొక్క వెడల్పు 8 అంగుళము లును, మందము 4 అంగుళము లగును.

7. ఆ వక్త్రదండము కంఠమునకు క్రింద 2 అంగుళములవరకు ఉండవల యును. వక్త్రదండము కొనయొక్క సీమవరకు వంశదండమును చేర్చ వలయును.

8. దానిమధ్యలో పల్లము (ద్వారము) 7 అంగుళములును వెడల్పు, 5 అంగు ళములు ఎత్తు వుండవలయును. కటిదండము నుండిపైన సీమాంతము వరకు వంశదండమును చేర్చవలయును. దీనిని వక్త్రదండాంతము వరకుగాని కటిదండమువరకు గాని చేర్చవచ్చును.

9. వక్త్రాంశమును (ముఖభాగమును) చెప్పిన ప్రకారము శిఖను కల్పించవల యును.

10. దిగువనుండి 8 అంగుళముల దూరములో పర్ణము చెప్పబడుచున్నది. చెప్పినప్రకారము క్రమముగా చేయవలయును. బింబమును సఖ్యముమొదలు కొని ముఖమును, బాహువును, శిఖను చేయవలయును.

11. శిఖాయామం 2 అంగుళములును, వక్షదండముయొక్క విశాలమును హస్త ములయొక్క సంఖ్యతో భాగించవలయును.

12. వాటిలో ఒకభాగము శిఖయొక్క వ్యాసమగును. ఇది మూలమునుండి కొనవరకు (కొండవలె) క్రమముగా కృశించి యుండవలయును. కటి దండమును చేరియుండిన ఒకేశిఖయందు పొడవు 3 అంగుళములు వుండ వలయును.

13. దానివెడల్పు 11 అంగుళములు. అది గుండ్రముగాను దానికి సమమైన మందముగలదై వుండవలయును. సకలమూర్తి స్థాపనమూర్తిగా

14. నున్నయెడల తొడయొక్క పొడవుకు పైన 8 అంగుళములుచేర్చి ఊరు మూలము యొక్క పొడవు వుండవలయును. ఆసనమూర్తిగా సకలమూర్తి వున్నయెడల తొడయొక్క పొడవుకు మించి వుండకూడదు.

15. ఊరుమూలములో ద్వారముచేసి కటిదండము యొక్క కొనలలో దాని శిఖతో చేర్చవలయును. దానిమధ్య మందముగా వుండవలయును.

16. మూలముయొక్క కొలతను 2 భాగములుగా చేసి తొడయొక్క కొలతలో సగము అదిపాదముయొక్క కొలతలో సరిసగము, లెక్కచేసి,

17. 3 అంగుళములు శిఖామానముగ లెక్క చేసుకొనవలయును. మోకాళ్ల కొలతలకంటె అధికముగా చెప్పబడిన కొలతయగును. మోకాళ్లమధ్యలో వెనుక ద్వారం వుండవలెను. దాని ఊర్ధ్వ్రగము శిఖతో అధికముగా చెప్పబడిన

18. జంఘామూలము 3 భాగములు శిఖయొక్క వ్యాసమగును. అందముగా చేర్చబడిన అదికాలుయొక్క కొనలో (తొడయొక్క కొనలో) చేర్చవలయును.

19. జానుసంధికి (మోకాళ్లసంధికి) మించి అధికముగా ఎత్తైవుండుట శిఖ యొక్క, కొలతగల 3 అంగుళములు అగును. సంధిలేని చవుకమైన శూలము ఒకటే విధించబడినది.

20. జంఘాపొడవుతో తలమానమును (పాదము యొక్క కొలతను) అధిక ముగా తీసుకొనవలయును. ఊరుదండముయొక్క వెడల్పు తొడమధ్యము యొక్క వెడల్పు 3 భాగములలో 1 భాగము వెడల్పు గలదై వుండ వలయును.

21. దానికొన 3 భాగముల వెడల్పుగలదై వుండవలయును; జంఘామూలం అట్లే 3 భాగములుగలదై వుండవలయును. అది కాలు కొన వెడల్పు దానికింద వెడల్పు 3 భాగములలో 1 భాగము తక్కువగా నుండవలయును.

22. పాదముకొనయొక్క వెడల్పు పాదముయొక్క పొడవులో 3లో 2భాగముల దగును. క్రమముగా పాదవిస్తారములో 3 భాగం, 1 భాగం, గలదై యుగును.

23. ఇచ్చట చెప్పబడిన వెడల్పు క్రమముగా పాదముయొక్క అగ్రభాగం మధ్య భాగం మూలభాగం వీటియొక్క వెడల్పు, వెడల్పైన స్థలములో మధ్యలో ద్వారం చేయవలెను. ఆద్వారం జంఘాగ్రద్వారమున కంటె (జంఘసంధి ద్వారమునకంటే) పెద్దదిగా నుండవలయును.

24. ఆ పాదమూల ద్వారములో మనోహరముగాను, ఘట్టిగాను వున్నట్లుచేయ వలయును. ఇప్పుడు బాహుమూలమును వివరించెదను. 3 అంగుళ ములు చెప్పబడున్నది.

25. దాని కొనవ్యాపము 2 అంగుళములు చెప్పబడినది. ప్రకోష్టమూలము దానితో సమానముగా చెప్పబడినది. ప్రకోష్టమూలముయొక్క వైశాల్యము $2\frac{1}{2}$ అంగుళములు చెప్పబడుచున్నది.

26. ప్రకోష్టమూలముయొక్క వెడల్పు అట్లే 2 అంగుళములు వెడల్పుగలదై వుండవలయును. లేక ప్రకోష్టమూలముయొక్క వెడల్పు $2\frac{1}{2}$ అంగు ళములు కూడ వుండవచ్చును. ప్రకోష్టముయొక్క మొదటిబాహువు యొక్క కొనయొక్క వెడల్పు దాని అడుగుయొక్క వెడల్పులో చేరిసగము వుండవలయును. బాహువు, ప్రకోష్టము, వీట్ల నడుమనున్న కూర్పరము మోకాళ్ల సంధివలె వుండవలెను.

27. మోచేయి సంధియొక్క కొలత 2 అంగుళములు అగును. గట్టిగా వున్నట్లు దానిని చేయవలెను. పార్శ్వవర్ధనమును (రెండు ప్రక్కలలోను శూలలను) వంశదండముతో వీపుమధ్యలో నుంచబడిన వంశదండముతో చేర్చవలయును.

28. దానిపొడవు పక్షమధ్య మునకు అధికముగా వుండవలయును, దావిన్యాసము 3 అంగుళములు అగును. అది వంశదండమునకు సమముగా వంగి ఊర్ధ్వకాయమునకు సమముగా వుండవలయును.

29. దానిని పక్షదండము యొక్క కొనలోను మూలదండములోను చేర్చ వలయును. పార్శ్వదండములు రెండును క్రింద విూద తగినచోట్ల చేర్చి యుండవలయును.

30. హస్తం, పాదతలం వీట్ల అగ్రమును తామ్రరేకుతో (రాగి) చేర్చి గట్టిగా చేయవలయును. బింబము సమముగా వున్నయెడల శూలము వేరుగా వుండవలయును. బింబము ఋజువుగా లేక కొంచెము వంకరగానున్న యెడల శూలమును అట్లే వుండవలయును.

31. ఇట్లు దేవతలయొక్క శూలము చెప్పబడినది. ఇప్పుడు స్త్రీదేవతలయొక్క శూలమును చెప్పెదను. మధ్యోదరముయొక్క విశాలమును 3 భాగములు చేసిన అందు ఒకభాగము దానియొక్క (ఉదరశూలముయొక్క) విస్తార మగును.

32. దావికొనయొక్క వెడల్పులో (దానికి చెప్పబడిన వెడల్పులో) 8 లో, 1 భాగము తక్కువగాను, గుండ్రముగాను వుండవలయును. బాహువు యొక్క వెడల్పు దానిలో సరిసగం వుండవలెను.

33. దానిశేషము పక్షదండముయొక్క పొడవు అగును. దానివెడల్పులో సరి సగము వెడల్పు అగును. దానిలో చెరిసగము కొలత అష్టదళమగును. ఇప్పుడు కటిదండమును చెప్పగలను.

34. కటిదండము ఎత్తు 5 అంశములు, 8 అంశములు దానిపొడవు అగును. మిగిలినవి ముందు చెప్పిన విధముగా చేయవలెను. తర్వాత వినుము.

35. వంశదండమును (వీపు ఎముక స్థానములో నున్న శూలమును) ఆసనములో (పీఠములో) 8 అంగుళములు దూర్చవలెను. దానిపై 3 అంగుళములు పృష్ఠభాగముయొక్క కొలత అగును. మిగిలిన శేషము శూలముయొక్క పృష్ఠభాగములో చేర్చబడిన భాగమగును,

36. బింబము స్థానకముగా నున్నయెడల దాని జంఘాయొక్క పొడవులో 6 అంగుళములు చేర్చుకొనవలయును. దాని మధ్యలో ద్వారముచేసి పైన సరిపగముగా కల్పించవలయును.

37. ఇట్లు శూలలక్షణము చెప్పబడినది. ఇప్పుడు ఉపశూలమును చెప్పెదను. భిత్తి మధ్యమునుండి భిత్తి (గోడ) దండకరాంతము ఉపశూలముయొక్క పొడవు అగును.

38. పల్లము (ద్వారము) 8 అంగుళములు దాని నిమ్నము 4 అంగుళము లగును. దీనిని సమతలములో చేర్చవలయును.

39. అందు వెడల్పునకు తగిన ద్వారము పుండవలయును. భిత్తిమధ్యం దాని మూలము అగును మూలమును గట్టిపరచవలయును.

40. పక్షదండము, కటిదండము, శూలదండములను చేర్చి ద్వారములో బంధించి కీలు బంధనమువచేయవలయును.

41. ఉపశూల విధానము ననుసరించి, వక్షదండము పుండవలయును. ఉప, శూలముయొక్క కొనలో వంశదండముయొక్క అగ్రభాగముయొక్కకొనలో ద్వారము చేయవలయును.

42. అందులో లోహమువకు సంబంధమైన దారువునకు సంబంధమైన కీలక మును (వేకు) దూర్చి గట్టిగా చేయవలయును. ఇట్లు బింబనిర్మాణ మునకు శూలము చెప్పబడినది. కనుక యాశూలమును చెప్పినప్రకారము చేయవలయును. ఇట్లు శూలలక్షణము చెప్పబడినది. ఇక శూలస్థాపన మును చెప్పెదను.

ఇట్లు కాశ్యపశిల్పములో శూలలక్షణ విధానమును 83వ పటలము ముగిసినది.

రజ్జు బంధన విధిః

అథ పంచాశీతమః పటలః

1. అథవక్ష్యే విశేషేణ రజ్జు బంధం సవిస్తరమ్।
పర్వశూలవ్య సంధిమ్తు తామ్రపత్రైః సువేష్టయేత్॥

2. శూలేష్టబంధ మాలిప్య రజ్జుబంధం తతః కురు।
శ్రీవేష్టకం కుందురుష్కం గుగ్గులంచ గుడంతథా॥

3. పర్జకం గైరికంచైవ ఘృతతైలేష్ట బంధనమ్।
శ్రీవేష్టకం చతుర్భాగం కుందురుష్కం గుణాంశకమ్॥

4. గుగ్గులం పంచభాగంచ ఏకాంశం గుడ ముచ్యతే।
పర్జకంచైవ వస్వంశం గైరికంతు గుణాంశకమ్॥

5. షడేతత్ సూక్ష్మచూర్ణంతు కృత్వాజ్య తైలమిశ్రితమ్।
మృత్పాత్రేతు వినిక్షిప్యపచేత్ క్వాథాదికం వరమ్॥

6. తధైవ శూలమాలిప్య రజ్జుబంధం తతః కురు।
రజ్జుబంధస్తు నాహేతు మధ్యం స్యాదూర్ధ్వగం త్రిధా॥

7. మఘమ్నా మధ్యమాఖ్యాతా పింగళా తస్యదక్షిణా।
ఇడావై వామభాగస్థా ప్రధానేనోర్ధ్వగాస్త్వమాః॥

8. ద్వ్యంగుళంతు పరీణాహ యుక్తాస్తావై త్రివర్తికాః।
తేషాంనాడీ త్రయాణాంతు మూలం మేఢ్రావసాదకమ్॥

9. తేనాస్థిమూల వద్భిన్నాః నాడ్యోష్టాదశ సమ్మతాః।
విమలాఘోషిణీ ప్రాయసంచాహ హసితేజసా॥

10. వాయవిర్గ తత్చైవ మర్దినీ ఘోషిణీతధా।
రసవర్తీ మృదంగీచ పింసనీచ తధైవచ॥

11. శబ్దస్పర్శాది పూర్ణాచ సుసింహీ వారిధారిణీ।
వాహినీతి సమాఖ్యాతా త్రిషట్‌సంఖ్యావిధానతః॥

12. మేఢ్రమూల విభిన్నాస్తు నాడయో ఽష్టాదశస్మృతాః।
విమలాఘోషిణీ పృధ్వీవాహినిచైవ తేజసీ॥

13. వాయసీ గమనిచైవ మర్దినీ ఘోషిణీతధా।
రసవర్తీ మృదంగీచ పంసినీచ తధైవచ॥

14. శబ్దస్పృశాంగీ పూర్ణాచ సుసింహీవారి ధారిణీ।
వాహినీ తామసీఖ్యాతా త్రిషట్‌సంఖ్యావిధానతః॥

15. ప్రత్యేకం త్రియవవ్యాసాః త్రిత్రివర్తి ద్వివర్తికాః।
తేష్వాదౌ రసనాడీతు సర్వపాదోరుమూలకమ్‌॥

16. ఊరుమూలైః క్రమావృత్త్యాపరితో నళికాంతకమ్‌।
ప్రత్యేకం త్రియవ వ్యాసాః త్రిత్రివర్త్యాః త్రివర్తగాః

17. తేష్వాదౌ రసనాఢ్యస్తు పవ్యపాదోరుమూలగాః।
ఊరుమూలం సమావృత్య పరితః నళకాంతకమ్‌॥

18. లంబితాస్తే సమాఖ్యాతాః సావై పింగళమూలకమ్‌।
శబ్దాధీనితు షట్‌సంఖ్యా ఇడామూలే సముద్భవః॥

19. ఏషాంవై రసనాడీనాం వామపాదేతు సవ్యవత్‌।
నళకాగ్రం సమావృత్య షణ్ణామగ్రైక వర్తితాః।

20. సుషుమ్నా మూలజాః శేషాః వంశపార్శ్వంగరోహితాః।
పక్షదండో పరిష్థాత్తు తిర్యగ్బాహు గతాస్త్వమాః॥

21. గమనీ మర్దనీచైవ రోహిణీ దక్షబాహుగాః।
రసవర్తీ మృదంగీచ ప్రసంసినీ వామబాహుగాః।
బాహుమూలం సమావృత్య తదగ్రం చైకవత్‌ భవత్‌॥

22. తదగ్రా దష్టశాఖాస్తు దక్షిణే–దక్షిణేతథా।
బాహుమూలాత్‌ తథాఽతంతునాడయోష్టౌ ప్రసారితాః॥

23. తేషామగ్రైకపాణి బంధైక ప్రణవావృతమ్‌।
[తదగ్రాణ్యేకతాం ప్రాప్యబంధైక ప్రణవానిచ]।
ఏవంవామేపి దృష్టం స్యాద్దస్తే ప్రవణమాచరేత్‌॥

24. ఏవంహి ప్రతిమానాంతు నాడీ నామష్ట వింశతిః।
ప్రధాననాడ యప్యేవం కల్పయేత్‌ తంత్రవిత్తమః॥

25. తతోభిన్నాస్తథావిప్ర అష్టాష్టౌ నాడయస్తథా।
తాభ్యస్త్వనేకధా నాడ్యః సర్వాంగంతు సమావృతాః॥

26. ద్విసప్తతి సహస్రంతు నాడయః పరికీర్తితాః।
నాడిభిస్తా వృతాః శూలాః జీర్ణకః శూలపాత్రవత్‌॥

27. నారికేళ ఫలేపక్వే అత్యల్ప పలిలావ్వితే।
చర్మంసారం గృహీత్వాతు సారాదన్యత్‌వ్యపోహ్యచ॥

28. నాడయశ్చాపి సంకల్ప్య పశ్చాదావృత నాడికాః।
షడ్యవంతు పరీణాహం రజ్జుమాపాదయేద్ దృఢవ్॥

29. పశ్చాన్నీరంధ్రకం రజ్జుం బంధయేత్ దక్షిణావృతవ్॥
హృత్పద్మం సాష్టపత్రంతు రజ్జునాబంధయేత్‌బుధః॥

30. తస్యనాళంతు వాభ్యంతం యోజ్యం సుషుమ్నయాసహా।
జీవస్థావంతు తత్పద్మం ఇత్యుక్తం హేమయాధునా॥

31. మూలమంత్ర మనుస్మృత్య రజ్జుబంధం తతః కురు।
రజ్జుబంధ మితిఖ్యాతం మృత్సంస్కారమతః పరవ్॥

ఇతి కాశ్యపశిల్పే రజ్జుబంధన లక్షణం నామ పంచాశీతితమః పటలః॥

సమాప్తః

రజ్జు బంధన విధిః

1. ఇప్పుడు రజ్జుబంధనవిధిని విశేషముగా చెప్పెదను. శూలముయొక్క సంధులన్నిట్లోను తామ్రపత్రములను గట్టిగా చుట్టి, సంధులను గట్టిపరచవలెను.

2. తరువాత శూలములో అష్టబంధనము పూసి, తరువాత రజ్జుబంధనము చేయవలెను. శ్రీవేష్టకము, కున్దురుక్కం, గుగ్గులం, బెల్లము.

3. సర్జకం, గైరికము, మంచినూనె, నెయ్యి, ఇవి ఎనిమిది అష్టబంధన ద్రవ్యములు. వీటిలో శ్రీవేష్టకము, 4 భాగములు కుందురుకం 3 భాగములు.

4. గుగ్గులం, 5 భాగములు. బెల్లం 1 భాగము, సర్జకం ఎనిమిదిభాగములు. గైరికం 3 భాగ ములు.

5. ఈ ద్రవ్యములను బాగపొడిచేసి, దానిలోనెయ్యి నూనే, కావలసినంతవేసి, బాగ పిసికి, దానిని మట్టిపాత్రలో నుంచుకొనవలయును. ఈఆరుద్రవ్యముల కల్కమును తీసి శూలము మొద అంతటను పూయవలెను.

6. తరువాత శూలము మొద రజ్జుబంధనం చేయవలెను. రజ్జుబంధనములో నాభినుండి పైకి వెళ్ళినాడిలు 3 అగును. రజ్జుబంధనము చేసేటప్పుడు మొదట నాడుల 3 త్రాళ్లను కల్పించి వాట్లను నాభిమధ్యలో మండి పైకివెళ్ళేటట్లు శూలములో పెట్టికట్టి, దానిపైగా రజ్జుబంధనము చేయవలెను. అని ఆర్థము.

7. ఆ 3 నాడులలో మధ్యలో నుండు నాడికి సుషుమ్న అనిపేరు. కుడినాడికి పింగళయనియు, ఎడమ ప్రక్కనున్ననాడికి ఇడా అనిపేరు. ఈ 3నాడులును పైకివెళ్ళే ముఖ్యనాడులు.

8. ఈ 3 నాడులు 2 అంగుళములు చుట్టుకొలత కలిగివుండును. దాని మందము 3 యవలు వుండవలెను. ఈ 3 నాడులలో ప్రకిందిభాగము నుండి మేఢ్రమువరకు పొడవుగా వుండవలయును.

9. మేఢ్రమూలమునుండి 18 నాడిలు వేరేగా పోవుచున్నవి. ఆనాడీలయొక్క పేర్లు క్రమముగా వివలా, ఘోషిణీ, పృథ్వీ, వాహినీ, తేజసీ,

10. వాయసీ, గమనీ, మర్దినీ, ఘోషిణీ, రసవర్తీ, మృదంగీ, పిత్తంసనీ,

11. శబ్ద స్పృశాంగీ, పూర్ణాసుసింహి, వారిధారిణి, వాహినీ, తామసి ఇవి.

12. ఈనాడిలు ఒక్కొక్కటి 3 యవల విస్తారము కలిగి వుండును. ఇవి 3 –3సార్లు నాడి విధముగా 2 భాగములుగా భిన్నమై 3 చోట్లకు వెళ్లుచుండును. వీట్లలో మొదట చెప్పబడిన 6 నాడిలు, కుడితొడకు పోవుచున్నవి.

13. అచ్చట అవిక్రింద తొడవరకువెళ్లి అరికాలువరకు చుట్టుకొనివుండును. ఈనాడిలు ఒక్కొక్కటి 3 యవల వ్యాసము కలిగివుండును. 3నాడిలు క్రమముగా నుండవలెను.

14. మొదట చెప్పబడిన 6 నాడిలు కుడిపాదము, ఊరువునకు పోవుచున్నవి. క్రిందితొడ సమమైన ఆకారము నుండి అరికాలువరకు చుట్టుకొనివుండును.

15. కొన్ని వేలాడునట్లుగూడ వుండవలెను. ఈనాడిలు ఆరును పింగళఅనే నాడియొక్క ఆడుగునుండి భిన్నమై పోవును. శబ్దస్పృశాంగి మొదలైన 6 నాడిలు "ఇడా" అనే నాడినుండి భిన్నమై అగును.

16. ఈనాడిలు ఆరును ఎడమకాలుయొక్క తొడలో చుట్టుకొని అచ్చటనుండి అరికాలు వరకువచ్చి చుట్టుకొనివుండును.

17. మధ్యనాడిలో 6 నాడులును సుషుమ్నానాడినుండి భిన్నమై పోవును. ఇవి వంశదండముయొక్క రెండుప్రక్కల మార్గముగా అడ్డంవెళ్లి బాహుమూలమును చేరుచున్నవి.

18. మధ్యనాడులు 6లో గమనీ, మర్దినీ, మరియు రోహిణి, అనే 3నాడులు కుడి చెయ్యికి పోవుచున్నవి. రసవాహి, మృదంగీ, స్తింసనీ అనే ఈ 3 నాడులు ఎడమచేయికి పోవుచున్నవి. ఇవి బాహుమూలమును చుట్టుకొని ఒకే నాడివలె అగుచున్నవి.

19. దానికొననుండి 8 భాగములుగా విరిగి చెయ్యికొనవరకు పోవుచున్నవి. వాట్లకొనలు ఒకటిగా చేర్చి, మణిబంధమును కుడిగా చుట్టుకొంటున్నవి.

20. ఇట్లు రెండు చేతులలో నాడులు చేరియున్నట్లు జోడించవలయును. అనగా కల్పించవలయును.

21. ఇట్లు ప్రతిమలకు 28 నాడులు చెప్పబడుచున్నవి. తంత్రములను తెలుసుకొన్నశిల్పి ముఖ్యమైన ఈ 28 నాడులను యిచ్చట చెప్పినట్లు కల్పించవలయును.

22. ఈనాడులు ఒక్కొక్కదానిలోను 8 నాడులు భిన్నభిన్నమౌతున్నవి. వాట్లనుండి వేరైననాడులు అనేకములు. ఈనాడులన్నియు సకల అంగములకు పోవుచున్నవి.

23. ఇట్లు శరీరములో మువ్వనాడులు 72000, అని గుణించి చెప్పబడుచున్నవి. గట్టివైన దారుపట్టలు లేక నారులచేత అల్లబడిన త్రాళ్లచేత.

24. పూర్తిగా పండిపోకుండా కొంచెము తడిగల మృదురైన టెంకాయలోనున్న గట్టి నారలు లేకుండ తీసివేయవలెను. అందులో సారముగల నారలను తీసి (చర్మములో సారమైన నారలు)

25. వాట్లచేత నాడులు కల్పించుటకైన త్రాళ్లను ఆ నాడులున్న శూలములో పెట్టి, అల్లి, దానిపై చుట్టు కట్టవలసిన త్రాళ్లను కల్పించవలయును ఆ త్రాడు 6యపల మందము గలదై వుండవలయును. గట్టిగాబంధించ వలయును.

26. తర్వాత నాడులతోకూడిన శూలమును త్రాళ్లచేత బాగాచుట్టి పడకుండా బాగకట్టవలయును. త్రాళ్లచేతనే 8 దళములతో కూడిన హృదయ పద్మ మును కల్పించవలయును.

27, దానివి హృదయస్థావములో సుషుమ్నానాడిలో చేర్చి కలపవలయును. దాని నాళము బొడ్డువరకు వుండవలయును. ఆ హృదయపద్మమే జీవస్థాన మగును. దీనివి సుషుమ్నా నాడితో పెట్టికట్టి తర్వాత త్రాడుచేత కట్టవలయును.

28. రజ్జుబంధము చేపేటప్పుడు మూలమంత్రమును జపించవలయును. ఇట్లు రజ్జుబంధనవిధి చెప్పబడినది. తరువాత మృత్ సంస్కారమును చెప్పెదను.

ఇట్లు కాశ్యపశిల్పములో రజ్జుబంధనవిధి అను 85వ పటలము
సమాప్తము

మృత్సంస్కార లక్షణమ్

1. మృత్సంస్కార మహంవక్ష్యేసంక్షేపాత్ శృణు సువ్రత।
జాంగలంచాను రూపంచ సంవ్రిశం మృత్ ప్రతిధాభవేత్॥

2. అశక్యం ఖననేత్యంతం సుదృఢం జాంగలం భవేత్।
తనువాలుక సంయుక్త మక్లేశాత్ ఖనవక్ష్యమ్॥

3. ప్రతిహస్తం మనోరమం యత్ర దృష్టః తదనురూపకమ్॥
తయోర్మ్రశమివాతారం మిశ్రకం తదుదాహృతమ్॥

4. తేష్వ శోష్యజలోపేత శుద్ధభూమౌ మనోరమే।
నదీతీరే తటాకేవా శ్వేతాసృక్పీత కృష్ణలమ్॥

5. పంకం సంగృహ్యాపాత్రేషు జలమాత్రావయేత్తువా।
పా। తస్థం శోషయేత్పంకం యావదల్పదృఢంభవేత్॥

6. తావద్రక్ష్యేచతుః క్షీరవృక్షత్వగుద్భవైః జలైః।
ఖదిరార్జునతో యైశ్చపాత్రే పంకంతు మర్దయేత్॥

7. తతః పిండక్షమం యావత్ తావత్సంశోష యేత్పునః।
ప్రతిఫలోషితాంభసా విప్ర! మర్దయిత్వాతు శోషయేత్॥

8. ఈషద్రవ సమాయుక్తం పిండం కృత్వాతు తన్మృదా।
పిండేహస్తతలరేఖా యథా దృశ్యా తథాకురు॥

9. యవతారాష్ట కోణాఢ్యం కల్ప్యమానం తలేనతు।
ముద్రాంగుళ పరీణాహం ప్రస్థమాత్రముదా హృతా॥

10. పికతంచ శిలాచూర్ణం సదృశంకల్పయేద్బుధః।
మృచ్చతుర్థాంశ మాత్రంతు యోజయేత్తు మృదాసహా॥

11. మర్దయేత్రి ఫలాతోయైః దశాష్ట స్సప్తవాసరమ్।
యవం గోధూమకం మాష మతసీచూర్ణ సన్నిభమ్॥

12. మృదష్టాంశం సమాయోజ్య నారికేళ ఫలోదకైః।
పాత్రేతు మర్దయేత్ సమ్యక్ దశాహంతు తలేనవై॥

13. శ్రీవేష్టం గుగ్గులంచైవ కుందురుష్కం తధైవచ।
తధాసర్జర సంచూర్ణం మృత్కలాంశం శివాంశకమ్॥

14. పాత్రేమృదా సమాయోజ్య దధినామర్దయేత్సుధీ:।
శుణ్ఠీచ పిప్పలీచైవ మరీచం రజనీతథా।

15. పసుం చూర్ణంతు సంయోజ్య మృద్భాంశంతు యోజయేత్।
మధుక్షీర ఘృతైరేవ మృదా పాత్రేతు ధారయేత్॥

16. కపిత్థ, బిల్వనిర్యాసచూర్ణా ర్ధ్వాసమతాంకురు।
మృద: పంచదశాంశేన మృదాత్రైలేవ సంయుతమ్॥

17. మర్దయేత్కమ సామర్థ్యం కుష్టగైరికతాలకమ్।
చందనాగరు కర్పూర గోరోచనాని తత్పమమ్॥

18. చూర్ణం కృత్వాతు సంగ్రాహ్య మృత్తింశాంశ సమన్వితమ్।
అతసీస్నేహ సంయుక్తం మర్దయేద్దేశికోత్తమ:॥

19. సువర్ణ రజతంచూర్ణం యథాలాభంతు యోజయేత్।
ఋగ్వేశాన్తాది సస్యాది సాగరేచహలప్రలే॥

20. గజదంతే వృష శృంగే గోమృగైశ్చ విశేషత:।
(వల్మీకాది వదిక్షేత్ర కౌళీరహ్రద సాగరా:।
గజదన్త గోవిషాణ హలాగ్రస్థామృదోదశ)
సంయోజయే ద్యథాలాభం నానాగంధ సమన్వితమ్॥

21. కపిత్థ నిర్యాసజలై: మధునావా థ మర్దయేత్॥
పంచరాత్ర మితీక్కృత్య వారికేళ ఫలంతథా।

22. త్వక్సారం పరిగృహ్యాథ ఏకపారం ద్వయాంగులమ్।

24. సార్ధ ద్వయాంగులం వాధ మాసేన భేదయేద్బుధాః।
పంచర్తౌషితం కుర్యాత్ నారికేళ ఫలేతధా॥

23. త్యక్వారం పరిగృహ్యాధ ఏకసార్ధ ద్వయాంగులమ్॥
సార్ధ ద్వయాంగులంవాధ సారేణ సేచయేద్బుధః॥

24. మృచ్ఛతుర్ధ సమాయుక్తం మధ్యమేవా తమారభేత్।
రాజ్యంధేను మృదం లిప్యతతోపి రజ్జువేష్టనమ్॥

25. తద్రజ్జుం నరంవిప! ఏకద్విత్ర్యంగులంతువా।
మృచ్ఛతుర్థాంశ పంయుక్తం మృల్లేపంతు సమాచరేత్॥
రజ్జూ పరిదృడం లిప్యతతోరజ్జుంచ వేష్టయేత్।
తత్తరజ్జ్వంతర్గం విప! ఏకద్విత్ర్యంగులం భవేత్।
తతోవై మృత్ సమాలిప్య యావత్‌శోషణకం ద్విజ।

26. తావన్నిరీక్ష్య కర్తవ్యం మృల్లేపంతు శనైః శనైః॥
శూల బాహ్యాగతం వ్యాసం చతుర్భాగ విభాజితమ్॥

27. ఏకాంశా వధికంలిప్య ఆమరూప ముదాహృతమ్॥
ద్వ్యంశాధికతు విఘ్నశంస్యాత్ తృతీయాంశంతు క్షాంగలమ్।

28. తత్తద్దేశ మృదేనైవ తత్తద్యోగ్యం సమాలిపేత్॥
శేషంజలేన సం పూర్య వేదాంశంతుసవల్కలమ్॥

29. శేషం కార్పాస తూలాది యుక్తం కల్కంతు కల్పయేత్।
మృత్సంస్కార మిదం ఖ్యాతం కల్కసంస్కారముచ్యతే॥

ఇతి కాశ్యశిల్పే మృత్సంస్కార లక్షణం
నామ షడశీతితమః (86) పటలః॥

మృత్సంస్కార లక్షణము

1. హేమవ్రతా! ఇప్పుడు మృత్సంస్కార విధిని సంగ్రహముగా చెప్పుచున్నాను మృత్తు జాంగలం, అనూపం; మిశ్రకం అని మూడు విధములు.

2. సులభముగా ప్రత్వితీయుబడిన మృత్తునకు మిక్కిలి గట్టియైన భూమి నుండి తీయబడే మృత్తునకు (మట్టికి) జాంగలం అనిపేరు. చిన్నఇసుక కలిసిన అధిక

3. శమలేకుండ ప్రత్వి తీయబడిన మట్టి మూడు మూరల లోతువరకు రమణీయమై ఉండినయెడల ఆ భూమినుండి తీయబడిన మట్టికి "అనూపం" అనిపేరు. ఇట్టి రెండువిధములైన మట్టి కలిసియున్న దానికి మిశ్రకం అనిపేరు.

4. ఎప్పుడు నీళ్ళుండి శుద్ధముగాను, మనోహరముగాను ఉండి నదీతీరం లేక పుష్కరిణినుండి మట్టివి తీయవలెను. అమట్టి తెల్లది, ఎర్రది, పచ్చది, నలుపు అని 4 విధములగును.

5. బురదను తీసిదానిని నీళ్ళలో కలిపి కొత్త వస్త్రము చేత వడియబోసి తీయవలయును. దానిని మట్టిపాత్రలో ఉంచి నీళ్ళు శుష్కించే వరకు ఉంచవలయును. దానిని నీళ్ళు శుష్కించే వరకు భద్రముగా కాపాడ వలెను.

6. తర్వాత నాలుగు వృక్షముల తాటి యొక్క రసమును లేక కషాయం పోసి ఆ మట్టిని బాగా పాత్రములో మర్దించ వలయును. దానిని ఉండలా అయ్యే వరకు మరల నీరును శుష్కింప చేయవలయును.

7. తర్వాత కరక్కాయ—తాడికాయ—ఉసిరికాయ. (త్రిఫలా) వీట్లయొక్క పొడిని నీళ్ళలో నానవేసి ఆనీరుపోసి ఆమట్టిని బాగా పిసికి దానిని మరల నీళ్ళు శుష్కింపచేసే రీతిగా పెట్టవలయును.

8. పిండపు చేయుటకు యోగ్యమైనంతవరకు మట్టిని ఎండపెట్టి దానిని ఉండగా చేయనలయును. ఆమటివి 8 కోణముగల వుండగా చేతితో చేయ వలయును. ఆ మట్టి వుండయొక్క చుట్టుకొలత 11 అంగులములు వుండవలయును. ఆ మట్టి ఒకశేరు కొలతగా నుండవలయునని లెక్క చేయబడివది.

10. తర్వాత పాడి ఇసుకమ, చిన్న చిన్న రాళ్ళుపాడిని పనుకొలతగా చేర్చి వాని మట్టిలో 4 లో ఒకభాగము తీసి మట్టితో కలిపి,

11. త్రిఫల కషాయముచేత బాగా మర్దించి 10–8 లేక 7 దినములు ప్రతి దినము మర్దించి వుంచవలయును. తర్వాత యవ, గోధుమ మినుములు, అతసిగింజలు పాడిచేసి

12. మట్టిలో 8లో ఒకభాగంతీసి మట్టితో కలిపి ముదిరిన టెంకాయచిళ్ళు టెంకాయను మట్టి పీసుతో దంచి పిసికి తీసిన రసము లేక లేత టెంకాయ రసము పోసి పాత్రములో నుంచి చేతితో మర్దించి 10 రోజులు పెట్టుకొన వలయుము.

13. శిలేష్మకం, గుగ్గులం, కుందురుక్కం, నర్జరసం వీటిను పాడిచేసి మట్టిలో 16లో ఒక భాగము

14. మట్టిలో కలిపి పేరిపోని పాత్రములలో మర్దించవలయును తర్వాత శొంఠి పిప్పళ్ళు, మిర్యాలు, పసుపు వీట్లు యొక్క పాడిని సమభాగముగా

15. చేర్చి దానిని మట్టిలో 10లో ఒక భాగము మట్టిలో కలిపి తేనె, పాలు నేయి వీట్లను పోసి పాత్రములో మర్దించ వలయును.

16. వెలగకాయ జిగురు (రసము), బిల్వకాయయొక్క జిగురు వీట్లను పాడి చేసి సమబాగముగా చేర్చి దానిని మట్టిలో 15లో ఒక బాగము మట్టిలో కలిపి మంచి నూనెతో బాగా మర్దించవలయును.

17. తర్వాత కోష్టకం, గైరికం, తాలనం చందనం, పచ్చకర్పూరం,, గోరోజనం వీట్లను పాడిచేసి.

18. సమభాగముగా చేర్చి మట్టిలో 30లో ఒకభాగము మట్టితో కలిపి బాగా మర్దించవలయును. అతసీకుసుమం యొక్క నూనెతో దేశికోత్తముడు మర్దించవలయును.

19. బంగారము, వెండియొక్కయు పాడిని అనుగుణముగా పెట్టుకొనవలెను. 1 పర్వతము 2 నదీ 3. పైరువుండే స్థలము 4. సముద్రము 5. నీళ్ళుశుష్కించని స్థలము.

20. 6 ఏనుగుయొక్క దంతము తగిలిన మట్టి, 7. ఆవు లేక ఎద్దుయొక్క శృంగముతో త్రవ్విన మట్టి 8 నాగలియొక్క కొనతగిలినమట్టి 9. ఎండ్రకాయ బొరియలో ఉన్నమట్టి 10. సరస్సులో ఉన్న జాగాల నుండి తీయబడిన మట్టి ఇవి దశమృత్తికలు. వీట్ల మట్టి దొరికినంత వరకు సంపాదించి, వాట్లతో వాసన ద్రవ్యాలను చేర్చి,

21. వెలగకాయ జిగురును తేనెపోసి బాగా మర్దించవలయును, తర్వాత ముదిరిన సొంకాయ మట్టితో దంచి దాని రసమునుతీసి దానిని దశమృత్తికలమీద 1–1½–2 లేక

22. 2½ అంగులములు పుండే లాగుపోసి 5 రోజులు పుంచవలయును వారి కేళముతో పుంచవలయును

23. (పై చెప్పబడిన అర్ధమే మరల ఇక్కడ చెప్పబడుచున్నది.)

24. ఆదశ మృత్తికను మట్టి 4లో ఒకభాగము మట్టితో కలిపి మర్దించి దానిని రజ్జు బంధనము మీద పూయవలయును. దానిపై మరల రజ్జు బంధనము చేయవలయును. మొదట రజ్జుబంధనమునకు పైన మట్టిని పూసి మరల చేయబడు రజ్జు బంధమయొక్క

25. ముందము 1,2,3 అంగులములు ఉండవలయును దాని తర్వాత మట్టిని పూసి, దానిని ఎండబెట్టి

26. దానిని ఎండబెట్టే ముందు గమనించి అవశ్యమైన స్థలములలో మెల్ల మెల్లగా మట్టిని పూయవలెను. రెండు పర్యాయములు రజ్జుబంధనము చేసిన తర్వాత

27. ఆనాలుగు భాగములలో ఒకముందం మట్టినిపూయుటకు "అనూపం" అనిపేరు. దానిపై రెండు భాగం మట్టిపూసినదానికి మిశ్రశం" అనిపేరు. దానిపై 3 భాగం మట్టిపూసిన దానికి "జాంగలం" అనిపేరు.

28. ఆమట్టి పూతలను ఆయాదేశముల మట్టిని కలిపి సమంజసముగా కల్పించ వలయును. క్రింద చెప్పబడిన 3 భాగములు పోగా తక్కిన 4 భాగము లును 4వ భాగముగా పూయవలసిన మట్టితో జనుము మొదలైన వాట్లను.

29. కల్కముతో బాగా కలిపి మర్దించి ఆకల్కముచేత కాలకనములలో లేపనం చేయవలెను. ఇట్లు మృత్సంస్కారము చెప్పబడినది. తదుపరి కల్క సంస్కారము చెప్పబడుచున్నది.

ఇట్లు కాశ్యప శిల్పములో మృత్సంస్కార లక్షణము
86వ పటలము సమాప్తము

కల్కసంస్కారవిధి

(సప్త శీతము: పటలం:

కల్కసంస్కారవిధిః

1. అథకల్క విధానంతు వక్ష్యేసంక్షేపతః క్రమాత్।
నద్యాంవాపి తటాకేవా దీర్ఘికాయామథాపివా॥

2. సస్యక్షేత్రేథవా విప్ర నిరూషర జలేశుభే।
సుదృఢా శుద్ధబలజా సూక్ష్మవాలుక ముద్ధృతా॥

3. సంగ్రాహ్యశర్కరా హ్యేషాతస్యాః ప్రక్షాళనం కురు।
శర్కరా శోషణం కృత్వాసూక్ష్మచూర్ణంతు కారయేత్॥

4. త్రిఫలోదేన సంమిశ్ర్యపిండం కృత్వాతు శోషయేత్।
కపిత్థ నిర్యాసజలం త్రివిధం ప్రోచ్యతే ద్విజ॥

5. నిర్యాసస్య పంచగుణం సార్ధపంచాధ షడ్గుణమ్।
ప్రసవం ప్వచ్చంచ సేకంచ త్రివిధంచ క్రమోదితమ్॥

6. స్వచ్ఛసేకజలైః పిండం పేషయేన్నవనీతవత్।
కార్పాస తూలకైశ్చాపి మృదం సంమిశ్ర్య పేషయేత్॥

7. కల్కం భిన్నంతు యత్తత్తు కదళీ భిన్నదండవత్।
ఏతత్కల్కం సమాలిప్య ప్రథమం కల్కమోరితమ్॥

8. నిర్యాస త్రిగుణంసార్ధ త్రిగుణంచ చతుర్గుణమ్।
మధ్యబంధ జలంహ్యేవం త్రివిధం పరిపఠ్యతే॥

9. తేష్వంతిమ జలాభ్యంతు మర్దయేత్తు పునః పునం:।
క్రమేణ లేపయేత్ కల్కం ద్వియువం త్రియువం ఘువమ్॥

10. శనైస్తు లేపయేత్ కల్కం భిన్నచ్ఛిద్ర వికర్షితమ్।
దివ్వాసం పార్ధవాసం వావాసం వాశోషయేత్తతః॥

11. కూర్చంన్యస్తాతతో విప్ర! పేషయేదండజైః క్రమాత్।
తతః స్వచ్ఛజలైః కల్కం ప్రమాణాంతంతు లేపయేత్॥

12. బహుకృత్వా ప్రమాణంతు శోధ్యమానం సమంనయేత్।
అంగోపాంగంచ ప్రత్యంగం కల్పయేత్ లక్షణాన్వితమ్॥

13. మహాంగమంగం చోపాంగం ప్రత్యంగంచ చతుర్విధమ్।
మహాంగంతు శిరఃప్రోక్తం గళంచ హృదయోదరమ్॥

14. మేథ్రంచాంగ మితిప్రోక్తం పాదం కరమువాంగకమ్।
ప్రత్యంగం భూషణం ప్రోక్తం షడంగం కల్పయేత్ క్రమాత్॥

15. కపిత్థస్యతు నిర్యాసాత్ సార్ధద్వితిగుణాంభసా।
పటాచ్ఛాదంతు కర్తవ్యం కల్కాలేప యేత్తతః॥

16. కల్కాలేపం యవాష్టాంశం దశాహానంతరం తతః॥
నిర్యాసతోయం కూర్చేన సమ్యగా లక్ష్యలేపయేత్॥

17. ముండనాని తదూర్ధ్వంతు ముండయేత్ లక్షణాన్వితమ్।
పశ్చాత్ కల్కం సమాలిప్య శ్వేతం వర్ణం ప్రలేపయేత్॥

ఇత్యేవం కల్కసంస్కారః ప్రోక్తః సకలస్యతుద్విజ।

ఇతి కాశ్యపశిల్పే కల్కసంస్కార విధిః
సప్తాశీతి తమః పటలః
సమాప్తః

కల్కసంస్కారవిధిః

1. ఇప్పుడు కల్కవిధిని సంక్షేపముగా చెప్పుచున్నాను. నదీ, పుష్కరిణీ, చెఱువు
2. పైరుగలభూమి వీట్లలో ఉప్పనీరు లేకుండ శుద్ధమైన నీరుగలచోట ఇసుకతో కలిసియున్న, పెద్ద ఇసుకలేక,
3. ఎండిన శోంఠివంటి రంగుగలదైనదీ చూచితీసి దానిని కడిగి బాగా ఎండ బెట్టి దానిని బాగా పొడిచేయవలయును.
4. ఆపొడిలో త్రిఫలా కషాయమునుపోసి బాగా మర్దించి, పిండముగా చేసి దానిని ఎండబెట్టవలయును. వెలగపండు జిగురు మూడు విధములుగా అగును.
5. అవిక్రమముగా జిగురు 5 భాగములు, 5½ భాగములు, 6 భాగములు నీళ్లతోకూడినదై అగును. వీట్లకు క్రమముగా స్వరూపం. స్వచ్ఛం, సేకం అని పేర్లు మూడు విధములుగా చెప్పబడుచున్నవి.
6. ముందు స్వచ్ఛం, సేకం అనే రెండు విధములైన నీళ్లనుపోసి మృత్పిండ మును బాగా వెన్నవలె మర్దించి, పెట్టుకొనవలెను. దానిలో దూదిపింజ లను ముద్దగా చేసి కలపవలెను.
7. ఈ కల్కమున విరిచిన ముఖము, విరిచిన అరటిబొంద వలె స్థలమున నుండును. ఇటువంటి కల్కమునే మొదట పూయవలెను. మధ్యబంధము కల్కము మూడు విధములగును.
8. అవి క్రమముగా జిగురుకు 3 భాగములు, 3½ భాగములు, 4 భాగములు నీళ్లతో కూడినదైయగును. మధ్య బంధకల్కము 3 విధములుగాఅగును.
9. వీట్లలో వెనుకటి రెండువిధములైన నీళ్ళను విడిచి మట్టిని బాగుగమర్దించవలయును. ఆమట్టిని 2 లేక 3 యవల మందముగా పూయవలెను.
10. మట్టిని మెల్లమెల్లగా పూయవలెను. శూలములో సందులేకుండ చూచి పూయవలయును. ఇట్లు మట్టిని పూసిన తరువాత దానిని 2 నెలలు, 1½ నెల, 1 మాసముగాని ఎండబెట్టవలయును.
11. ఓ బ్రాహ్మణుడా! దాని తరువాత కూర్చమును పెంచి మట్టితో అండజ ములను కలిపి మర్దించవలెను. తరువాత స్వచ్ఛజలమును పోసి, మర్దించి ఆ కల్కమును అంగముల యొక్క ప్రమాణాంతముగా పూయవలయును.

12. అంగములయొక్క ప్రమాణములను పలుమారు బాగా గమనించి చూచి, అంగములయొక్క మానము సమముగా హెచ్చుతగ్గులు లేకుండ వున్నట్లు కళ్ళకలేపనం చేయవలెను. అంగం, ఉపాంగం, ప్రత్యంగం, వీట్లను లక్షణములుగా నున్నట్లు కల్పించవలయును.

13. మహాఅంగం, అంగం, ఉపాంగం, ప్రత్యంగం, అని వాల్ల విధములగును. శిరస్సుకు మహాంగం అనిపేరు. కంఠము, హృదయము, కడుపు,

14. మేర్రధము వీట్లకు కంఠమునుండి మేర్రాంతమైన భాగమునకు అంగం అనిపేరు. కాలు, చేయి, మొదలయిన వానికి ఉపాంగములు అనిపేరు వీట్లతో షడంగములను కల్పించవలయును. శబ్దము, స్పర్శము, రూపము, క్రియ, గంధము, ఇవి క్రమముగా చెవి, శరీరం, కన్ను, వాలుక, ముక్కు, చేతులు, కాళ్లు వీట్లయొక్క గుణములగును. ఆవస్తువులలో ఆగుణములు అమరియున్నట్లు అంగములను కల్పించవలయును.

15. వెలగకాయ జిగురు $2\frac{1}{2}$ భాగములు లేక 3 భాగములు నీళ్లమపోసి బాగు మరిందించి, ఆనీళ్లలో కొత్తవస్త్రమును బాగుగా నానబెట్టి ఆవస్త్రముచేత బింబమును బాగుగా కప్పవలయును. దానిపై కళ్ళకలేపనముచేసి 10 రోజులుంచవలయును.

16. కళ్ళకలేపనము యవలో 1 భాగము మందము వుండవలయును. 10 రోజుల తరువాత కూర్చముచేత జిగురుయొక్క జలమును (నీరును) అంగములపై బాగుగా పూయవలయును.

17. దానిపైన అలంకారములను అందముగా కల్పించవలయును. తరువాత మరియొకసారి కళ్ళకలేపనంచేసి దానిపై తెలుపురంగును పూయవలెను. సకల మూర్తులయొక్క కళ్ళ సంస్కారము ఇట్లు చెప్పబడినది.
ఇట్లు కాశ్యప శిల్పములో కళ్ళసంస్కారము అను 87వ పటలము.

సమాప్తము

వర్ణలేపన విధిః

1. అధవక్ష్యే విశేషేణ వర్ణలేపన ముత్తమమ్।
శైలకాసపిష్ట కార్హా త్రిధావై వర్ణలేపనమ్॥

2. శైలజే వర్ణపేక్షా చేదంగోపాంగ ఖిలావధి।
శైలేష్టక దారుగర్భం త్రివిధం వర్ణలేపనమ్।
శైలజే వర్ణలేపార్హే మహోంగాది శిలామయమ్।
ఉపరిష్టాత్ పటమాచ్ఛాద్య తస్యోర్ధ్వం శర్కరాంలిపేత్॥

3. తదూర్ధ్వం చిక్కణం లిప్యశ్వేత వర్ణాదయస్తతః।
బింబోచితం ప్రలిప్యాథ ప్రతిష్ఠాం సమ్యగాచరేత్॥

4. అధవా శైలజేబింబె పటాచ్ఛాదం వినోర్ధ్వతః।
శర్కరాం యవమానంతు లిప్యచిక్కణలేపనమ్॥

5. శ్వేతంచ బింబవర్ణంచ క్రమేణై వోపలేపయేత్।
శిలాగర్భమిదం ఖ్యాతం వర్ణభిన్నాశ్చ భేదతః॥

6. శూలస్థాపన కర్మాది దారుగర్భంతు పూర్వవత్।
చిత్రం వాప్యర్ధ చిత్రంవా పార్శ్వేష్టక సుధావ్రితమ్॥

7. అంగసంపూరణం కృత్వాపటమాచ్ఛాద యేత్తతః।
శర్కరాదీని సర్వాణి శైలజేతు యథాతథా॥

8. కర్తవ్యమిష్ట కాగర్భం తద్ధారు మిశ్రకంతువా।
ఏవంత్రివిధ గర్భేతు వర్ణలేప ముదాహృతమ్॥

9. ఆదౌశ్వేత నిభంలిప్య సర్వాస్వస్వసవైర్జలైః।
క్రమేణ శ్వేతవర్ణంతు త్రిభక్త్యా వానులేపయేత్॥

10. తదూర్ధ్వం పాండురం వర్ణం లేపయేత్ ద్విజసత్తమ।
సితబింబ నిభంచైవ సమంమిశ్రంతు పాండురమ్॥

11. సితవర్ణంతు బింబానాం మధువర్ణనిభంభవేత్।
రక్తపేన నిభం యత్తత్ పాండువర్ణం ప్రకల్పితమ్॥

12. బద్ధం స్వచ్ఛంచ మధ్యంచ మేదురంచ త్రిధాభవేత్।
కపిత్థ నిర్యాసేనైవ త్రిబంధంతు ప్రకల్పయేత్॥

13. స్వచ్ఛం తైలోపమం భ్యాతం పథ్యమం మధుసమంభవేత్।
తరుణం దధిసాదృశ్యం స్నిగ్ధం తన్మేదురం భవేత్॥

14. మేదురేణ భవేత్సేవం సంధాన మాచరేత్।
(మేదురేణాష్ట కల్పస్య సంధానంతు సమాచరేత్॥)
కల్కమర్ధన కార్యంతు కారయే న్మద్యవారిణా।

15. కల్కం స్వచ్ఛ జలేనైవ పేషణంతు సమాచరేత్।
సుధాకర్మ జలోపేతం మహిషే మేష చర్మయోః॥

16. తస్యసారంతు బద్ధంస్యాత్ జలతారకం భవేత్।
జలహీనం భవేద్యుక్త కాపిత్థజం ద్విజ॥

17. నిర్యాస జలసంబంధ ముక్తాదన్యంన కారయేత్॥
కల్కంషోడశ ధాభజ్య షట్పంచ చతురంశకమ్॥

18. కపిత్థ నిర్యాసేనైవ స్వచ్ఛేనైవ జలేనతు।
సకృచ్చిక్కణ లేపంతు కారయేత్ ద్విజసత్తమ॥

19. చిక్కణం కల్కసారంచ ద్వివిధం చిక్కణం భవేత్।
జలపాత్రే సుధా కుంభే చిక్కణం శర్కరదవమ్॥

20. చిక్కణం ద్వివిధంచైవ కల్పయేత్తు యథోచితమ్।
చిక్కణం కల్కబంధంతు దశభాగ విభాజితే॥

21. ఏకాంశ రహితంబంధం శిలాలేపన యోగ్యకమ్।
చిక్కణం బంధ తుల్యంవా సితలేపన కర్మణి॥

22. సితబంధ సమంవాధ తద్వింశాంశ విహీనకమ్।
ఏవం వర్ణస్య బంధస్యాతిః కృత్వాపాండులేపనమ్॥

23. షడ్వర్ణంతు తతోలేప్యం క్రమేణైవతు దేశికః।
బింబస్య సర్వతః వర్ణం షట్కృత్వా సంలిపేత్తథా॥
పాండు వర్ణంతు వింశాంశే త్వంశహీనంతు వర్జయేత్।

24. షడ్ పదాధిక వర్ణస్య బంధమిత్యుచ్యతే మయా।
(షట్ ప్రభేదక వర్ణస్య బంధ లక్షణముచ్యతే।
తదానీం వర్ణ బంధంతు వింశాంశేంశ విహీనమ్॥

25. ద్వితీయం వర్ణబంధంస్యాత్ ఏకాంశ న్యూనకంతతః।
షణ్ణామపి వర్ణానాం బంధమేపం క్రమోదితమ్॥

26. ప్రథమే తూచ్యతే బంధోషడ్విధ్వం చలిపేత్ క్రమాత్।
పత్రంబంధంచ మున్వంతం — — — — నతథా।
(పత్రంచరహితం బిందుం ధూపముద్వర్తనం తథా।
ప్రవర్తనం షడేతాని వర్ణలేపే క్రమం విదుఃII

27. దీర్ఘపత్రమితి ఖ్యాతం తతోన్యచ్చ ద్విభాజితమ్।
(దీర్ఘం పత్రమితి ఖ్యాతం రహితం తిర్యగంకితమ్।)
సర్షపాస్తరణం యద్వత్ తదిదం బిందురుచ్యతే।

28. సూక్ష్మ బిందుస్తు ధూపంస్యాత్ తస్మాత్ సూక్ష్మంతు బిందువత్।
ఊద్వర్తనం సమాఖ్యాతం తతః సూక్ష్మంప్రవర్తనమ్॥

29. స్వర్ణచూర్ణ సమాయుక్తం వర్ణలేపం ప్రకల్పయేత్।
షడ్వర్ణ క్రమమేవంహి లేపయేత్తు విచక్షణఃII

ఇతి కాశ్యపశిల్పే వర్ణలేపన విధిర్నామ అష్టాశీతి తమః పటలః

సమాప్తః

వర్ణలేపన విధి

88 వ వటులము

1. ఇప్పుడు విశేషించి వర్ణలేపనమును చెప్పచున్నాను. వర్ణలేపనము శిలా గర్భము ఇష్టికాగర్భం, దారుగర్భం అవి 3 విధములు.

2. వర్ణలేపనము చేయవలసిన బింబము శిలామయముగా నున్నయెడల దాని మహోంగము మొదలైనవి శిలామయముగా నుండవలయును. దానిపై పట మును కప్పి దానిపై శర్కరాలేపనం చేయవలయుము.

3. దానిపై చిక్కణమును పూశి దానిపై తెలుపు మొదలైన వర్ణములను పూయవలెను. తర్వాత యా బింబమునకు దగిన వర్ణముపూశి మూర్తివి బాగా ప్రతిష్ఠ చేయవలయును.

4. లేక బింబము కైలజముగా నుంటె పటాచ్ఛాదనం చేయక 1యవ ప్రమా ణం శర్కను వూసి దానిపై చిక్కణలేపనంచేసి

5. తెల్లవర్ణముపూసి బింబమునకు పూయవలెను. ఇది శిలయొక్క వర్ణము వేరేగానుండిన యెడల అటువంటి శిలాగర్భమునకు చెప్పబడినదగును.

6. బింబము దారువర్ణమైతే శూలస్నానం మొదలు ముందు చెప్పినట్లు చేయ వలయును. బింబము ఇష్టకాగర్భమైతే అది చిత్రముగానో అర్ధచిత్రము గానో వుండినయెడల ఇష్టిక (ఇటుక) చేత సుధచేతను

7. అంగ పూరణము చేసి దానిపై పటాచ్ఛాదనం చేయవలయును. తర్వాత కైర్భగలమునకు చెప్పినట్లు శర్కరాలేపనం మొదలైనవాట్లను చేయవల యును.

8. ఈ ప్రకారం ఇష్టికాగర్భం, దారు మిశ్రం వీట్లను చేయవలయును. ఇట్లు శిలాగర్భం ఇష్టికాగర్భం దారుగర్భం అనే 3 విధములైన బింబములకు వర్ణలేపనం చేయవలయును.

9. మొదలు తెల్లరంగుని దానికి చెప్పబడిన నీళ్లలో కలిపి పూయవలెను. ఇట్లు తెల్లరంగును 3 పర్యాయములు పూయవలెను.

10. తెలుపుమీద పాండుర వర్ణమును పూయవలయును. సిత వర్ణముతో కలిసేలాగు చేరియుండే పాండు వర్ణమేయగును.

11. ఎరుపు నురగవలెనున్న వర్ణము కల్పితమగును తెలుపువర్ణము ఎఱనురుగు వలె పాండుర వర్ణమువలె కనబడినయెడల అది కల్పిత వర్ణమగును అని భావము.

12. బంధము, స్వచ్ఛము, మధ్యం మేదురం అని 3 విధములు. ఈ 3 విధములైన బింబములను కపిత్థ నిర్యాసముచేత వెలగపండు జిగురుచేత కల్పించవలయును.

13. తైలమువలె నుండునది స్వచ్ఛబంధము అని చెప్పబడును. తేనెవలెనుండు నది మధ్య బంధము పెరుగువలె చిక్కగా నుండెడిది మేదురం అని చెప్పబడును.

14. మేదుర నీరుచేత అష్టకల్క సంధానమును చేయవలెను.
మధ్యము నీరుచేత కల్కమర్ధనం చేయవలయును.

15. స్వచ్ఛ జలముచేత కల్కపేషణం చేయవలయును. సుధాకర్మకు మేక, మహిష చర్మముతోకూడిన నీరును ఉపయోగించవలెను.

16. అది నీరు ఎండిపోయినయెడల అందులో మరల నీరు పోసుకోవలయును. అందు అసలు నీళ్ళులేకుంటె అవశ్యమైన యెడల వెలగకాయపిందెయొక్క నీరు ఉపయోగించుకోవలయును.

17. ఐతే నిర్యాసజలమును చెప్పబడిన పనికితప్ప తక్కిన వాటికి ఉపయోగించ కూడదు.

18. వెలగకాయపిందె నీళ్ళచేత పూయవలెను. ఇది చిక్కణం అని చెప్పబడును. దీనిని ఒక పర్యాయము పూయవలెను.

19. చిక్కణము చిక్కణమనియు, కల్కసారమనియు 2 విధములు వర్ణము వేయవలిసియున్న యెడల అప్పుడు కల్పించిన నిర్యాస జలమును సుధతో చేర్చవలయును దీనికి కల్కసారం అనిపేరు.

20. రెండు విధములైన చిక్కణమును కావలిసినట్లుగా కల్పించుకొనవచ్చును చిక్కణం లేక కల్క బంధము 10 భాగములు చేయవలయును.

21. 10లో ఒకభాగం తక్కువైన బంధమైతే చిక్కణం లేక కల్కబంధములో కలిపేలాగు చెప్పబడిన వెలగపిందె నీరులో 10లో 1 ఒకభాగం తక్కువ చేర్చబడిన బంధమై యుండును. శిలాలేపము శిలాబింబము మీద పూయుటకు యోగ్యమగును.

22. తెలుపును పెట్టువలిసి ఉంటె చిక్కణబంధమునకు చెప్పినట్లు వుండవలెను. ఇది తెలుపు పెట్టుటకు చెప్పబడినది. తర్వాత షడ్వర్ణ లేపనమును క్రమముగా చేయవలయును.

23. బింబము చుట్టు షడ్వర్ణలేపమును చేయవలయును. పాండువర్ణ లేపనమును అంశహీనముగా చేయకూడదు.

24. ఇప్పుడు 6 విధములైన వర్ణబంధలక్షణమును చెప్పెదను. అప్పుడు వర్ణ బంధము 20 భాగములు తక్కువగా యుండును.

25. అందులో ఒకభాగము తగ్గి 2వ వర్ణబంధమగును. వర్ణలేపనము 6 విధములుగా చెప్పబడియున్నది.

26. ప్రథమ బంధములో 6 విధములైన లేపనమును క్రమముగా చేయవలయును. వర్ణలేపనము, భద్రంరహితం, బిందు, ధూపం ఉద్వర్తనం ప్రవర్తనం అని 6 విధములు.

27. దీర్ఘముగా కల్పించబడే వర్ణలేపనమునకు భద్రం అనిపేరు అడ్డముగా కల్పించినందుకు రహితం అనిపేరు. ఆవాలు చల్లినట్లు కల్పించినందుకు బిందు అనిపేరు.

28. దానికంటె చిన్నదిగా కల్పించినందుకు ఉద్వర్తనం అనిపేరు. దానికంటె ఇంకా సూక్ష్మముగ కల్పించినందుకు ప్రవర్తనం అనిపేరు

29. ఈ వర్ణలేపనమును బంగారు చూర్ణముతో కలిపి కల్పించవలయును. సమర్థుడైనవాడు ఇట్లు 6 విధములైన వర్ణ లేపనమును కల్పించ వలయును

ఇట్లు కాశ్యపశిల్పములో వర్ణలేపనవిధి అను 88 వ పటలము

సమాప్తము

వర్ణసంస్కార లక్షణమ్

ఏకోననవతి తమఃపటలః

1. సుధాకర్మార్హకం వర్ణం వక్ష్యేహం ద్విజసత్తమ।
పీతాభమశ్మపీతం స్యాత్ తాదృశం చూర్ణవత్ కృతమ్॥

2. నారికేలోదకై ర్మిశ్రం దాహేరక్తవిభం భవేత్।
తత్సుధా కర్మరక్తం స్యాత్ శంఖం దగ్ధం సితం భవేత్॥

3. రాజావర్తంచ శ్యామం చ పాషాణేద్వాచ పూజితా।
ఇతరాభా వశస్తాః స్యుః సుధాకర్మసు సువ్రత॥

4. అథ సంస్కారవర్ణాంస్తు వక్ష్యేహం ద్విజసత్తమ।
పీతం రక్తం సమం మిశ్రం గౌరవర్ణముదాహృతమ్॥

5. సితం పీతం సమం మిశ్రం యత్తత్ కర్పూరకం భవేత్।
సితం కృష్ణం సమం మిశ్రం ధూమ్రవర్ణ ముదాహృతమ్॥

6. శ్వేతం రక్తం చ పీతం చ సమభాగం తు మిశ్రితమ్।
శ్వేతం రక్తం చ పీతం చ సమ్మిశ్రక ముదాహృతమ్॥

7. రక్తం పీతం సమం మిశ్రం వకుళస్య ఫలాకృతిః।
జ్వలనచ్ఛవిరాఖ్యాతం అగ్నివర్ణ మిదం పరమ్॥

8. పీతస్య ద్విగుణం రక్తం మిశ్రం తత్త్వతి రక్తకమ్।
ఉభయాత్సమ మన్యేన ద్వ్యర్ణ మిత్యుచ్యతే మయా॥
(ఉభయోః సమయోగేన వర్ణమేవ ముదీరితమ్)

9. రక్తస్య ద్విగుణం కృష్ణం మిశ్రితం గులవర్ణకమ్।
పీతస్య చ తదర్ధం తు మిశ్రితం కపిలం భవేత్॥

10. సిత వేదాంశ రక్తార్ధ్యం కర్పూరస్య సమం భవేత్।
తదేవ నీల మధికం ధాన్యాంకుర ముదాహృతమ్॥

11. శ్యామస్యారి తలార్ధ్యం చ కుంకుష్టారి తలార్ధకమ్।
(శ్యామార్ధం హరితాలం చ కుంకుమం హరితార్ధకమ్)
మిశ్రితం సస్యశ్యామం స్యాత్ కృష్ణం లాక్షం చ సంమితమ్॥

12. జంబూ ఫలసమం త్వేతత్ వర్ణ మిత్యుచ్యతే ఽధవా।
జాతీ ఫలసమం లాక్షాసారం లోహిత ముచ్యతే॥

13 కృష్ణం నీలం సమం మిశ్రమం కేశవర్ణ ముదాహృతమ్।
కృష్ణస్య ద్విగుణం పీతం మానుషం వర్ణ ముచ్యతే॥

14. మానుషం రక్త మధికం హరితం సముదాహృతమ్।
తేషు యత్త్వల్పమానేన బహుమానం సమన్వితమ్॥

15. బాహుసామేతి తత్ ఖ్యాతం ద్రవ్యాల్పేన సమన్వితమ్।
అల్పసార మిదం ఖ్యాతం సుధాకర్మార్హకం విదుః॥

16. వర్ణనా మానుకూలస్య సమమేవ సమాశ్రితమ్।
(వర్ణనా మానుకూల్యార్థం సారమేవ ముదీరితమ్)
కృష్ణస్య ద్విగుణం రక్తం మిశ్రితం తు కషాయకమ్॥

17. శ్వేతస్య దిగుణం పీతం మిశ్రం పింగళం భవేత్।
శ్వేతస్య త్రిగుణం పీతం మిశ్రం కల్హార సన్నిభమ్॥
(కృష్ణస్య ద్విగుణం పీతం మిశ్రితం చాంబు సంనిభమ్॥)

18. తదేవ నృణాం వర్ణం స్యాత్ కృష్ణపీత సమం తు వా।
హరితాభ్యాము సంమిశ్రం శుక.....భవేత్॥
(హరితాళం సమం కృష్ణం శుకపక్ష సమం భవేత్)

19. తదేవ పీతమధికం ధాన్యాంకుర సమం భవేత్।
శ్యామస్యార్ధరి తాలార్ధ్యం కుకు..... తలార్తకమ్॥
(శ్యామార్ధం హరితాలంచ కుంకుమం చతదర్ధకమ్)

20. మిశ్రితం సస్యశ్యామం స్యాత్ కృష్ణం లాక్షా సమన్వితమ్।
జంబూఫల సమానం తు వర్ణమిత్యుచ్యతే బుధైః॥

21. జాతీ లింగ సమం లాక్షాసారం లోహిత ముచ్యతే।
సుష్కరక్త మాధిక్యం కర్ణరూక్షా హరీతకమ్॥
(లోహితం రక్తమధికం వర్ణం రూక్షం హరీతకమ్)

22. కృష్ణం నీలం సమం మిశ్రం కేశవర్ణ ముదాహృతమ్।
సస్యశ్యామం సమం రక్తం మిశ్రం మాంజిష్ట వర్ణకమ్॥

23. కృష్ణం రక్తం సమం వర్ణం మధువర్ణ ముదాహృతమ్।
తదేవ రక్త (పీత) మధికం మానుషం వర్ణ ముచ్యతే॥

24. స్యాద్రక్త మధికం వర్ణం రూక్షం వర్ణ హరీతకమ్।
తస్మాత్ శ్యామాధి కోపేతం ధూమ్రవర్ణ ముదాహృతమ్॥
వర్ణనా మానుతుల్యేన సారమేవం సమీరితమ్॥
(అత్ర గ్రంథాంతరే అధికతయా సముదాహృతాः కేచన వర్ణాత్వపి
ప్రకరణోపయోగిత్వాత్ నిరూప్యంతే।)

25. శ్వేతం రక్తం చ పీతం చ సమం సార ముదీరితమ్।
శ్వేతం కృష్ణం చ పీతం చ సమం మిశ్రం తు మిశ్రికమ్॥

26. కృష్ణాత్తు ద్విగుణం రక్తం మిశ్రితం తు కషాయకమ్।
కృష్ణస్య ద్విగుణం పీతం మిశ్రితం నీర సన్నిభమ్॥

27. కృష్ణం పీతం సమం మిశ్రం తృణవర్ణ ముదీరితమ్।
హరితాలం చ శ్యామం చ సమాంశం శుకపక్ష వత్॥

28 తాళాధికం తదేవ స్యాత్ ధ్యాన్యాంకుర సమ్ప్రభమ్।
కృష్ణం రక్తం సమం మిశ్రం మధువర్ణ ముదీరితమ్॥

29. సస్యశ్యామం చ రక్తం చ సమం మాంజిష్ట వర్ణవత్।
తదేవ రక్త ముధికం మానుషం వర్ణ మీరితమ్॥

30. మానుషం రక్త ముధికం రూక్షవర్ణ ముదాహృతమ్।
తస్మాత్ శ్యామనిభోపేతం నాకృత వర్ణ ముదీరితమ్॥

31. బహుద్రవ్య సమాయుక్తం బహుసార ముదీరితమ్।
అల్పద్రవ్య సమాయుక్తం అల్పసార ముదాహృతమ్॥

32. సారం వర్ణానుకూలం తు మిశ్రయేత్ వర్ణవిత్తమః

ఇతి కావ్యపశిల్పే వర్ణసంస్కార లక్షణం నామ ఏకోననవతి తమః పటలః

సమాప్తః

వర్ణసంస్కార లక్షణము

1. ఓ ద్విజోత్తమా! సుధచేత నిర్మింపబడు మూర్తులకు తగిన వర్ణమాలను చెప్పెదను. పీత వర్ణమైన రాయిపీతం అని చెప్పబడును (పసుపు వర్ణము) ల పుసుపురంగుగల రాయిని బాగా పొడిచేసి

2. అందులో సెంకాయ నీళ్లను (లేత సెంకాయ) పోసికలిపి దానిని నివ్వలో పెట్టి పుటంచేసిన అది ఎఱ్ఱవర్ణమగును. అదియే .ఎఱ్ఱగా చేయబడిన సుధాకర్మకు తగినదగును.

3. రాజావర్తం, శ్యామం అనే రెండువిధములైన రాళ్లు సుధాకర్మకు శ్రేష్ఠ మగును తక్కిన వర్ణములు సుధాకర్మకు యోగ్యముకానివి.

4. ఇప్పుడు సంస్కార వర్ణములను చెప్పెదను. (అనగా) ఒకవర్ణముతో మరొక వర్ణమును కలిపితే కలిగిన వర్ణములను చెప్పెదను. తెలుపు ఎరుపును ఈ రెండును సమ భాగములుగా కలిపితే అది గౌరవర్ణ మనబడును.

5. తెలుపు పసుపు ఈరెండును సమభాగముగా కలిపిన అది కర్పూరకంమగును. తెలుపు నలుపు ఈరెండును సమ భాగముగా కలిపిన అది ధూమ్ర వర్ణ మగును.

6. తెలుపు ఎరుపు పసుపు వీట్లను సమముగా కలిపితే అది మిశ్రవర్ణకం అని చెప్పబడును. ఎరుపు, పసుపు నలుపు వీట్లను సమముగా కలిపిన అది మిశ్రకం అని చెప్పబడుచున్నది.

7. ఎరుపు పసుపు వీట్లను సమముగా కలిపిన అది వకుళ ఫలవర్ణమగును. (పాగడపండు) పసుపు ఒకభాగం, ఎరుపు రెండుభాగములు కలిపిన అది రక్త వర్ణమగును. అతి ఎరుపుఅగును. ఇది జ్వలనచ్ఛవి అగ్నివర్ణము అని చెప్పబడును.

8. పసుపు, ఎరుపు రెండుభాగములు కలిపిన అది ఎరుపు వర్ణము. అని చెప్ప బడినది. రెండువర్ణములు సమముగా కలుపుట చేతకలిగిన వర్ణము. ఇట్లు చెప్పబడినది.

9. ఎరుపు ఒకభాగం, నలుపు రెండుభాగములు చేర్చికలిపిన అది గుడవర్ణ మగును (బొల్లము) పసుపు ఒకభాగము, ఎరుపు అర్ధభాగం చేర్చిన అది కపిల వర్ణమగును.

10. తెలుపు, ఒకభాగం ఎరుపు ½ భాగం చేర్చిన అది కర్పూర వర్ణమగును అదియే నీలము అధికముగా చేర్చబడిన ధాన్యాంకురమగును (పైరుమొలక)

11. పచ్చదానిలో సగము అరితాళము అందులో చెరిసగము కుంకుష్టం (కుంకుమ) కలిస్తే అది పైరువలే వచ్చగానుండును. నలుపు, లాక్షాసారమును సమభాగముగా చేర్చిన అది

12. జంబూఫల వర్ణమగును. జాతిఫలము, లాక్షాసారము సమముగా చేర్చిన అది లోహిత వర్ణమగును.

13. నలుపు, నీలము సమభాగములుగా చేర్చిన అది తేనెవర్ణమగును. నలుపు దాని రెండింతలు పసుపు చేర్చిన మానుషవర్ణమగును.

14. పచ్చ (పైరువంటి రంగు) ఎఱుపు చేర్చిన అది మాంజిష్ట వర్ణమగును. ఈ వర్ణములో తక్కువ భాగముతో అధికభాగము చేర్చిన అది బహుసారం అనిచెప్పబడును.

15. బహుసారము చెప్పబడినది. అధిక భాగముతో తక్కువ భాగమువచేర్చిన అది అల్పసారమని చెప్పబడును.

16. వర్ణములకు అనుకూలమైన వర్ణమును కల్పించుకునేటందుకు సారవర్ణము. చెప్పబడియున్నది. నలుపు ఒకభాగం, ఎరుపు రెండుభాగములు, చేర్చిన అది కషాయవర్ణమగును.

17. తెలుపు ఒకభాగం, పసుపు 2భాగములు చేర్చిన అది పింగళవర్ణమగును. తెలుపు ఒకభాగము, పసుపు 3 బాగములు చేర్చిన అదికర్పూర వర్ణమగును.

18. నలుపు ఒకభాగం, పసుపు 2బాగములుచేర్చిన అది జలవర్ణమగును, నలుపు పసుపు బాగమును, సమభాగముగా చేర్చిన అది మానుష వర్ణమగును. అరితాలం నలుపు సమముచేర్చిన చిలుకపచ్చగును.

19. ఇందులో పసుపు అధికంగా 2 బాగములు చేర్చిన అది ధాన్యాంకురమగును. నలుపుదానిలో ½ బాగంచేర్చి పసుపు ½బాగము కుంకుమ కలిపిన అది పైరుపచ్చఅగును.

20. నలుపు లాక్షాసారము సమముగా కలిపిన అది జంబూఫల వర్ణమగును. ఈ విధముగా వర్ణములు చెప్పబడుచున్నవి.

21. జాతిలింగము లాక్షాసారం సమముగా కలిపిన అదిలోహిత వర్ణమగును. లోహిత వర్ణములో ఎరుపురంగు అధికముగా కలిపిన అదిరూక్షాహరీతిక వర్ణమగును.

22. నలుపు నీలం సమముగాకలిపిన అదికేశవర్ణ మగును. సస్యశ్యామము ఎరుపును సమముగా కలిపిన అది మాంజిష్ఠవర్ణ మగును.

23. నలుపు, ఎరుపు సమముగా కలిపిన అది తేనెవర్ణమగును. ఆవర్ణము ఎరుపు పసుపు అధికముగా కలిపిన మానుష వర్ణమగును.

24. పసుపులో కొంచెము అధికముగా ఎరుపు కలిపిన దానిని రూక్ష హరిత వర్ణమనబడును. ఆవర్ణములో పచ్చరంగు అధికముగా కలిపిన ధూమ్ర వర్ణమగును. వర్ణములకు, తగినట్లు వుంటడుటకు ఉద్దేశించి సారవర్ణము చెప్పబడినది.

ఇతర కొన్ని గ్రంథాలలో అధికముగా కొన్ని వర్ణములుచెప్ప బడియున్నవి. అవి ఉపయోగకరము గనుక అవి ఇచ్చట చేర్చబడినది.

25. తెలుపు, ఎరుపు పసుపు వీట్లను సమభాగముగా కలిపిన యెడల అది సార వర్ణమగును. తెలుపు నలుపు పసుపు సమ భాగముగా కలిపిన, అది మిశ్రము వర్ణమగును.

26. నలుపు 1 భాగము ఎరుపు 2 బాగములు కలిపిన అది కషాయవర్ణమగును. నలుపు 1 భాగము, పసుపు 2 భాగములు కలిపిన జలవర్ణమగును.

27. నలుపు పసుపు సమభాగముకలిపిన అది తృణవర్ణమగును. (గడ్డి) పసుపు నలుపు సమముగా కలిపిన అది చిలుకయొక్క రెక్కలవర్ణమగును.

28. అదియేతాళం, పసుపు అధికముగా కలిపిన ధాన్యాంకుర వర్ణమగును.నలుపు, ఎరుపు సమముగా కలిపిన అది తేనెవర్ణమగును.

29. పైరు వర్ణమును, ఎరుపును సమముగా కలిపిన మాంజిష్ఠ వర్ణమగును. దానిలో ఎరుపును అధికముగా కలిపిన అది మానుషవర్ణమగును.

30. మానుష వర్ణములో ఎరుపు అధికముగా కలిపిన అది రూక్షవర్ణమగును. రూక్షమనగా (కోయుటకు సిద్ధముగానున్న పైరువర్ణము) దీనికంటె పచ్చ లేక నలుపు అధికమైన వర్ణము చెప్పబడలేదు.

31. వర్ణములలో అధికముగా ద్రవ్యములను కలిపితే అది బహుసారం అనబడును. ద్రవ్యములను స్వల్పముగా కలిపితే అల్పసారమగును. వర్ణములకు అనుకూలముగా ద్రవ్యములను కల్పవలయును.

ఇది కాశ్యపశిల్పములో వర్ణసంస్కార లక్షణము అను 89 వ పటలము

సమాప్తము

వర్ణసంస్కార లక్షణమ్

ఏకోన నవతితమః పటలః

1. అథవక్ష్యే విశేషేణ వర్ణసంస్కార లక్షణమ్।
శివాత్పరమ సద్భావాత్ అవ్యక్తం శాంతి సంభవమ్॥

2. శివాత్ శక్తిః సముత్పన్నాత స్యాన్నాదస్సముత్థితః।
తస్మాద్వ్యోమ సముత్పన్నం తస్మాదనిల సంభవం॥

3. అనిలాదగ్ని సంభూతిః తస్మాద్వైజల సంభవః।
తస్మాత్తు పృథివీజాతా భూతేభ్యో వర్ణసంభవః।

4. శ్వేతం రక్తం తథాపీతం కృష్ణంచేతి చతుర్విధమ్।
జలేశ్వేతం సముత్పన్నం అగ్నౌరక్త సముద్భవః॥

5. భువిపీతం సముత్పన్నం వాయౌ కృష్ణం సముత్థితమ్।
విష్ణుర్మహేశ్వరో గౌరీ రుద్రో వర్ణాధిపాః క్రమాత్॥

6. విప్రక్షత్రియ విట్శూద్రాః సితవర్ణాదయః క్రమాత్।
శ్వేతం రక్తంచ పీతంచ కృష్ణంచైవ చతుర్విధమ్॥

7. శ్వేతం శుక్లంచ ధవళ మవదాతం చతుర్విధమ్।
ముక్తాభం చేన్దు వర్ణాభం శ్వేతవర్ణం ద్విధామతమ్॥

8. శంఖవర్ణ సమంశుక్లం వర్ణమిత్యుదితం బుధైః।
రజతా భంచగోక్షీర సదృశం ధవళం భవేత్॥

9. తారకాస దృశం వర్ణమవదాత ముదాహృతమ్।
అరుణం రక్తశోణంచ పాటలంచ చతుర్విధమ్॥

10. అరుణం శశరక్తాభం జపాపుష్పాభ రక్తకమ్।
శోణం కింశుక పుష్పాభం లాక్షాసారంతు పాటలమ్॥

11. స్వర్ణం పిశంగం పీతంచ హరితంచ చతుర్విధమ్।
స్వర్ణ సువర్ణసంకాశం పిశంగంతు తత్సమమ్॥

12. హరిద్రాభంతు హరితం, పీతంతు హరితాభపత్।
నీలం శ్యామంచ కాలంచ కృష్ణంచైవ చతుర్విధమ్॥

13. మేఘవర్ణ సమంనీలం శ్యామంచైవ నవాయసమ్॥
శిఖిగ్రీవనిభం కాలం కృష్ణం భ్రమర పత్రవత్॥

14. ఏవం షోడశ భేదేన వర్ణావిన్యాస: స్వతంత్రత:॥
ధరణీజ సమున్చిష్టం రక్తం త్రాపాగ సంభవమ్॥

15. ధరణీజంతుమృత్ శ్వేతం రక్తం హంసాంఘ్రి సన్నిభమ్॥
అథవాజాతి లింగాభం రక్తాభాసం ద్విధామతమ్॥

16. గోదావర్యాంతు సంభూతం హరితాల ముదాహృతమ్॥
అతసీ పుష్పసంకాశం రాజా వర్తాశ్వ ముచ్యతే॥

17. శ్యామపాషాణ సారంతు శ్యామమిత్యభిధీయతే॥
దీపోద్భూత రజోవర్ణం కృష్ణవర్ణ ముదాహృతమ్॥

18. ఏవ మాదికలావర్ణా: తస్మిన్ తస్మిన్నవేకధా॥
శ్వేతంచ లాక్షాసారం చదీపోద్భవరజస్తధా॥

19. పద్మాభంచైవ నీలాభం ధాతురిత్యభిధీయతే॥
ఏవంస్వత: ప్రమాణంతు వర్ణం బింబార్హకంభవేత్॥

ఇతి కాశ్యపశిల్పే వర్ణసంస్కార లక్షణం
నామ ఏకనవతి తమ: పటల:

సమాప్త:

వర్ణసంస్కార లక్షణము

1. ఇప్పుడు విశేషముగా వర్ణసంస్కారలక్షణమును చెప్పెదను. శివతత్వము కంటే శ్రేష్ఠమైనది వేరేదియునులేదు. అది చెప్పలేని శాంతికలిగించునది.

2. శివమునుండి శక్తిగలిగినది. దానినుండి నాదము కలిగినది. దానినుండి ఆకాశం, ఆకాశంనుండి వాయువు

3. వాయువునుండి అగ్ని, నిప్పునుండి జలము, జలమునుండి భూమి మొదలైన భూతములనుండి వర్ణములు కలిగినవి.

4. తెలుపు, ఎఱుపు, పసుపు, నలుపు, అని వర్ణములు 4విధములు. జలము నుండి తెలుపు, అగ్నినుండి ఎరుపు

5. భూమినుండి పసుపు, వాయువునుండి నలుపురంగును, వచ్చినవి. విష్ణువు, మహేశ్వరుడు, గౌరీదేవి, రుద్రుడు వీరు క్రమముగా వర్ణాధిదేవతలు.

6. విప్రులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, ఈజాతులకు క్రమముగా తెలుపు, ఎఱుపు, పీతం (పసుపు) నలుపు అని నాల్గువిధములు రంగులు చెప్పబడుచున్నవి.

7. శ్వేతం, శుక్లం, ధవళం, అవదాతం అని తెలుపు నాల్గువిధములు, శ్వేత వర్ణము, ముక్తాభము, ఇందు వర్ణాభము అని రెండువిధములగును.

8. శంఖముయొక్క వర్ణముతో సమముగానుండు తెలుపురంగును శుక్లమందురు. వెండిరంగుతో సమానమైన రూపము ఆవుపాలువలె రూపము గలది ధవళము అనబడును.

9. నక్షత్రమువంటి వన్నెకలిగినది అవదాతమనబడును. ఎరుపురంగుకాడ అరుణం, రక్తం, శోణం, పాటలం, అని నాల్గువిధములు.

10. కుందేటి రక్తమును బోలినది అరుణం అనబడును. జపాపుష్పమువలె ఎఱ్ఱగావున్నది రక్తవర్ణమనబడును. మోదుగు పూవువలె ఎఱరంగు కలిగివని శోణం అనబడును. లక్కరంగువలె ఎరుపు కలిగినది టలం అనబడును.

11. పసుపురంగు స్వర్ణం, పిశంగం, పీతం, హరితం, అని నాల్గువిధములు. బంగారంవలె వర్ణము కలిగినది స్వర్ణవర్ణమనబడును. పెరుపురంగు కలిగినది, పిశంగం అవబడును.

12. పసుపుకొమ్మువలె రంగు కలిగినది హరితం అనబడును. హరితాళమువలె రంగుగల దానికి పీతం అనబడును. నలుగ్గురంగు నీలం, శ్యామం, కాలం, కృష్ణం, అని నాల్గువిధములు.

13. నీరుగల మేఘమువలె వున్నందుకు నీలం అనిపేరు. అడవికాకి కంఠమువలె వున్నందుకు శ్యామం అనిపేరు. నెమలికంఠమువలె వున్నందుకు కాలం అనిపేరు. తుమ్మెదరెక్కవలె వున్నదానికి కృష్ణం అనిపేరు.

14. ఇట్లు 16 విధములైన వర్ణములు స్వత: చూడబడుచున్నవి. భూమి నుండి పుట్టుచున్న ఎరుపురంగులు క్రింద చెప్పబడుచున్నవి.

15. తెల్లవర్ణమైన మట్టి, హంసపక్షియొక్క, కాలువలె ఎర్రనిరంగుగల మట్టి యు భూమినుండి పుట్టుచున్నవి, అనగా రక్తాభాసము రెండు విధము లగును.

16. గోదావరిలో పుట్టినమట్టి హరితాళం అని చెప్పబడుచున్నది. అతసీ పుష్పమువంటి కాంతికలది రాజావర్తమనబడును.

17. శ్యామపాషాణ సారమునకు శ్యామం అనిచెప్పబడుచున్నది. దీపముపొగవలన ఏర్పడిన మసి కృష్ణవర్ణం అని చెప్పబడుచున్నది.

18. ఈవిధముగా వర్ణములు అనేక రకములు. శ్వేతం, లాక్షారసం, దీపపు కొడివంటివి ఏర్పడినవి.

19. పద్మకాంతి సీలవర్ణమువంటి ప్రకృతి సిద్ధములయిన వానిని "ధాతువు" లని చెప్పబడును.

ఇట్లు స్వభావత: వున్నట్టి వర్ణములన్నియు బింబములు చేయుటకు శ్రేష్ఠమైనవి.

ఇట్లు కాశ్యపశిల్పములో వర్ణసంస్కార లక్షణమను 89 వ పటలము

సమాప్తము

భక్తలక్షణమ్

అథ నవతితమః పటలః

1. అథవక్ష్యే విశేషేణ భక్తానాం లక్షణం పరమ్।
పర్వేషామపి భక్తానాం పదం చతుర్విధం భవేత్॥

2. సాలోక్యం చైవసామీప్యం సాయుజ్యంచ తథైవచ।
సారూప్యంచ పదం విప్ర! చతుర్భేద ముదాహృతమ్॥

3. పుమాంసో వాప్తియోవాధ తేషుయత్పద మాశ్రితమ్।
తత్తత్ పాదానుకూల్యం వాసాలోక్య పదమాశ్రితమ్॥

4. సజాతి చిహ్నసంయుక్తాః సాలోక్య పదమాశ్రితాః।
తదంశ సంయుతాస్త్వన్యేశేషాస్తత్ పదమాశ్రితాః॥

5. బాలాయువానో వృద్ధాశ్చ త్రివిధాస్తే ప్రకీర్తితాః।
త్రి వర్షాది కలాబ్దాంతం వయసా బాలసంజ్ఞితాః॥

6. తతస్సప్తతి వర్షాంతం వయసాయోవనా మతాః।
తదూర్ధ్వవయసోపేతాః వృద్ధాస్తు పరికీర్తితాః॥

7. బాలానాం పంచతాలః స్యాత్ శేషాణాం వసుతాలకమ్।
స్థానకం చాసవం చైవ యూవం వృత్తం తథైవచ॥

8. ఏవంచతుర్భిః కర్తవ్యం కర్తవ్యం మానుషాత్మకమ్।
ఆభంగం సమభంగంవా స్థావకంతు సమాచరేత్॥

9. సవ్యం వామస్య పాదంతు కుంచితం త్వితరత్ భవేత్।
ద్వాస్వజానుచితాం కృత్వాహృదయేంజలి మథవా॥
(హస్తౌ జాన్వంచితా కృత్వా హృదయేంజలికం త్వధ)

10. లంబ్యం దక్షిణపాదంతు హస్తం పూర్వవదేవహి।
స్వజాతిచిహ్న సంయుక్తం పంచముద్రాసమన్వితమ్॥

11. హృజయాంజలి సంయుక్తం కటకం వరదం త్వధ।
స్థావకం హ్యేవమాఖ్యాత మాసవం శృణు సువ్రత॥

12. పద్మోవా భద్రపీఠేవా వామపాదంతు సుస్థితమ్॥
దక్షపాదం కుంచితంచ హస్తం పూర్వవదేవహి॥

13. ఆసనంహ్యేవ మాఖ్యాతం తతోయావం వదామ్యహమ్॥
టుంకం దక్షిణేహస్తేతు పాశం వామకరే ధృతమ్॥

14. అధవా దక్షిణే చేషుం ధనుశ్చ వామహస్తకే॥
గమనోత్సుక వక్త్ర కల్ప్యం యావమూర్తిం ద్విజోత్తమ॥

15. వృత్తం త్రివిధ ముద్దిష్టం సాత్వికం రాజసంతధా॥
తామసంచేతి విఖ్యాతం క్రమాత్ బాలాంతరాంతకమ్॥

16. వయసాపేత భక్తాహాం యోగ్య మిత్యుదితం మతమ్॥
తేషాదే సాత్వికం వృత్తం వక్ష్యేహం శృణు సువ్రత॥

17. భక్తాహా ముదయం చాపి కల్పయామో క్తవత్ భవేత్॥
కల్ప్య మష్టాంగులం పాదనతమానం విధీయతే॥

18. స్థావకం వామపాదంతు పదమవ్యత్తు కుంచితమ్॥
ఉద్ధృతం దక్షిణం పాదం పీఠాద్వై వేదమాత్రకమ్॥

19. పంచషట్ సప్తమాత్రంవా ఉద్ధృతాం త్రిపుస్తు మానకమ్॥
తత్సమం బ్రహ్మసూత్రాత్తు తదర్ధాగుష్టమానకమ్॥

20. లలాట మధ్యాన్నాపాగే హిక్కా మధ్యే తధైవచ॥
స్థితాంగ్రి వళకామధ్యే బ్రహ్మ సూత్రం ప్రలంబయేత్॥

21. తత్సూత్రాత్ వామతో నాభిమధ్యం సార్ధాంగులం భవేత్॥
సూత్రాత్ స్థితాంగ్రిజాన్వంతం

22. లలాటాత్ గుల్ఫాంత సూత్రాంతర (ముక్షసూత్రం)
మధ్యసూత్రం ప్రలంబయేత్॥
నాసాగ్ర ముదరం మధ్యం తత్సూత్రం సంస్పృశేదపి॥

23. అధవా దక్షిణం పాదం పీఠస్థిత మధాపివా॥
ఉన్నతం వామపాదంతు శేషం తదనుకారితమ్॥

24. సర్వాభరణ సంయుక్తం బాలం చేన్నగ్నమేవవా॥
నానామాలా సమాయుక్తం నానావస్త్ర విభూషితమ్॥

25. సాత్వికం వృత్తమాఖ్యాతం రాజసం శృణు సువ్రత॥
శుచిర్వినా తధస్తాత్తే శకదండంతు వాంజలిః॥

26. దశ వందాష్ట మాత్రంవా పీఠాత్ పాదోద్ధృతం భవేత్।
శేషం ప్రాగివ కర్తవ్య మేవం రాజసమేవహి॥

27. దండహస్తం వినావాపి హస్తంవా ...స్పృశేత్।
దండ దక్షిణ హస్తేతు దృక్పతీన్న తాననవ్॥

28. ఏకం ద్విత్రిపాదంవా మాత్రం వామే దృశ్య సంభవవ్।
భస్మోద్ధూళిత సర్వాంగ మక్ష మాలైర్వరలం కృతవ్॥

29. తామసం హ్యేవ మాఖ్యాత మేవంస్యాత్ భక్తలక్షణవ్।
ప్రణవాద్యం వమోంతంచ స్వనామ పదమధ్యమవ్॥
భక్తావాం మంత్రమాఖ్యాతం తేనైవార్చన మాచరేత్।

ఇతి కాశ్యపశిల్పే భక్తలక్షణం నామ నవతితమః పటలః

సమాప్తః

భక్త లక్షణము

90వ పటలము

1. ఇక విశేషించి భక్తలక్షణమును చెప్పచున్నాను. భక్తులు అందరకును స్థానములు 4 విధములగును.

2. ఆ 4 విధములైన స్థానములు క్రమముగా సాలోక్యం, సామీప్యం, సాయుజ్యం, సారూప్యం, అని చెప్పబడును.

3. పురుషులు లేక స్త్రీలు ఏ స్థానములో నుందురో ఆ స్థానములో అనుకూలముగా సాలోక్యములో నున్నవార్లను మొదట కల్పించ వలయును. సాలోక్య పదములోనున్న వారు,

4. సజాతి చిహ్నముతో (దేవతాచిహ్నముతో) వుండు వారలు అగుచున్నారు. ప్రక్క స్థానములో నున్నవారు అందులోని కొన్ని అంశములనుమాత్రము ధరించుచున్నవారై వుండగలరు. తక్కినవారు ఆ యాస్థానములో మున్న వారగుదురు.

5. వారు బాలురనియు, యువకులనియు, వృద్ధులనియు, మూడు విధములుగా చెప్పబడుచున్నారు. 3 సంవత్సరములు వయస్సు మొదలుకొని 16 సంవత్సరముల వయస్సు వరకు బాలురగుదురు.

6. దానిపై 7 సంవత్సరముల వయస్సు వరకు యువకులు అగుదురు. దానిపై వయస్సుకలవారు వృద్ధులగుదురు.

7. బాలురకు కొలత పంచతాలమగును. తక్కిన వారలకు అష్టతాలమగును. ఆ బింబములు మనుష్య లోపముగా స్థానకమూర్తిని ఆభంగము లేక సమభంగముగా కల్పించవలయును.

8. 4 విధములుగా కల్పించ బడతారు. స్థానకమూర్తిని ఆభంగము లేక సమభంగము కల్పించవలయును

9. కుడికాలు సుస్థితముగాను, ఎడమకాలు కుంచితముగాను వుండవలయును. చేతులను మోకాళ్లలో నుంచవలెను లేక రెండుచేతులు అంజలీ బంధము చేసి హృదయములో నుంచవలెను.

10. కుడికాలు క్రవేలాడు చుండవలయును. చెయ్యి పూర్వము చెప్పినట్లు యగును. తన జాతికలిగిన గుర్తును. పంచముద్రయు ధరించి యుండవలయును.

11. హృదయములో అంజలి బంధము వుండవలయును లేక కటుక హస్తము గాను వరదహస్తముగాను వుండవలయును. ఇట్లు స్థానక మూర్తి చెప్పబడినది. ఇక ఆసనమూర్తి లక్షణము చెప్పెదను వినుము.

12. పద్మాసనము లేక భద్రాసనము మీద ఎడమకాలు స్థితముగాను కుడికాలు కుంచితముగా చెయ్యి ముందు చెప్పినట్లే వుండవలెను.

13. ఇట్లు ఆసనమూర్తి చెప్పబడెను. ఇప్పుడు యానమూర్తిని చెప్పెదను.

14. కుడిచేతిలో బాణమును, ఎడమచేతిలో ధనుస్సును ధరించి యుండవలయును. ఓ బ్రాహ్మణుడా! యానమూర్తిని వడచుటకు తయారుగా వున్నట్లు చేయవలయును.

15. నృత్తం, స్థానికం, రాజసం, తామసం అని 3 విధములు అవి క్రమముగా బాలురు.

16. యువకులు వృద్ధులు వీరికి తగివచ్చి ఉండును. వాట్లలో మొదట స్థానిక నృత్తము చెప్పెదను వినుము.

17. భక్తుల యొక్క ధైర్యమును వారివారికి చెప్పబడిన కొలతల ప్రకారం, కల్పించుకోవలయును. (బాలురకు పంచతాలము. తక్కిన వార్లకు అష్ట తాలము. పాదముయొక్క వతమానము 8 అంగులములు విధింపబడి యున్నది)

18. ఎడమకాలు స్థానకముగాను, కుడిపాదము కుంచితముగాను వుండవలయును పైకి ఎత్తబడివకాలు పీటకొలతకు మీద 4 అంగులములు మీదుగా ఎత్తుగా నుండవలయును.

19. లేక పీఠమునుండి 5–6 లేక 7 అంగులములు ఎత్తుగా ఉండవలెను. దానికి సమముగాఉన్న బ్రహ్మసూత్రము ఆకాలుయొక్క పెద్ద వ్రేలుకు చెరిసగం కొలతలోనుండవలెను.

20. లలాటము మధ్యనుండి నాస్యాగ్రం కంఠమధ్యం స్థితాంఘ్రి (నిలబడియున్న పాదముయొక్క) వ్రేళకా మధ్యనుండి ఈ స్థలములలో బ్రహ్మ సూత్రము వ్రేలాడ దీయవలెను.

21. ఆసూత్రమునుండి ఎడమ భాగములో నాభి మధ్యము కి అంగుళము దూరము వుండవలయును. బ్రహ్మసూత్రమునుండి స్థిత పాదముయొక్క మోకాళ్లకు దూరము వుండవలెను.

22. లలాటము నుండి అరికాలువరకు మధ్య సూత్రమును వ్రేలాడదీయ వలెను.

23. లేక కుడికాలు పీఠములో వుంచబడిన ఎడమకాలుమీద లేపబడి యుండవలయును. తక్కిన దానికి అనుకూలముగా నుండవలయును.

24. మూర్తి సకల ఆభరణములు ధరించి, సకల విధములైన వస్త్రములు ధరించి యుండవలయును. అది బాలరూపముగా నగ్నమై యుండవలయును. అనేకమైన పుష్పమాలలు ధరించి యుండవలయును.

25. ఇట్లు స్థానిక నృత్తలక్షణము చెప్పబడినది. ఇప్పుడు రాజసనృత్త లక్షణము చెప్పెదను వినుము. రాజసనృత్తములో క్రింది చేయి దండముతో కాని, అంజలీ బద్ధముతో గాని వుండవలయును.

26. పీఠమునకు పైగా లేపబడిన కాలుయొక్క దూరము 10–9 లేక 8 అంగులములు అగును. ఇట్లు రాజస నృత్తము చెప్పబడినది.

27. హస్తము దండహస్తముగా ఉండి లేకుండా కూడ తాకి యుండవలయును కుడి చేతిలో దండముండి దిక్కులు చూచునట్లుగా వుండవలయును.

28. 1, 2 లేక 3 అంశముల ఎత్తుతో ఎడమవైపు చూచుచున్నట్లుగా వుండవలయును. సర్వాంగములకు విభూతిపూసుకొని రుద్రాక్షమాలికలను ధరించి యుండవలయును.

29. ఇట్లు తామస నృత్త లక్షణము చెప్పబడినది. ఇట్లు భక్తుల లక్షణములు చెప్పబడినవి. "ఓం" మొదటను భక్తుని పేరు మధ్యను నమః చివరను ఇట్లు భక్తులకు మంత్రములు చెప్పవలయును. ఇట్లు పూజించవలయును.

ఇట్లు కాశ్యప శిల్పశాస్త్రములో భక్తలక్షణం 90 వ పటలము

సమాప్తము

చండికేశ లక్షణమ్

91 వ పటలము

1. అధవక్ష్యే విశేషేణ చండేశలక్షణం పరమ్।
రుద్రస్యైవతు రూక్షాంశం: చండికేశ ఇతిస్మృతం॥

2. గణేశావారుణే జలంతు తతోభవేత్।
తత్తత్పాద దీర్ఘమాయామం చండేశముచ్యతే॥
(ప్రథమా వరణే చైవ స్నానకం కౌబేరకే భవేత్।
అధమం దశతాలంతు మానం చండేశముచ్యతే।

3. తదాది చండమూర్తిస్తు యుగం ప్రతి విశిష్యతే।
చిహ్నాన్యపిచ వాహాని నామభేదంచ వర్ణకమ్॥

4. కృతేయుగే ప్రచండాఖ్య: శ్వేత వర్ణసమాయుత:।
దోర్భి: షోడశభిర్యుక్త: వాహనంతు గజోభవేత్॥

5. శూలం పరశు: వజ్ర: ఖడ్గ: కోశస్తధైవచ।
క్ష్వరికాచా ఽ భయం దండ: దక్షిణాష్టాయుధం భవేత్॥

6. ఖేటకం ఖిండి వాలంచ పాశం ఘంటా తధైవచ।
వరదం వ్యాఘ్ర హస్తంచ సూచీ హస్తంచ వామకే॥

7. జటామకుట సంయుక్తం రుద్రాక్షాభరణాన్వితమ్।
శ్వేతా యామష్ట హస్తస్తు అతి రక్తసమ్ప్రభమ్॥

8. నామ్నాతు సువికీర్ణ జటాన్వితమ్।
వాహనంతు హయం విద్యాత్ కించిత్ ప్రహసితాననమ్॥

9. శూలం పాశంచ ఖడ్గంచ పరశుం దక్షిణేకరే।
వరదం ఖేటకం పాశం ఘంటాంవా గుడకం ధృతమ్।

10. ద్వాపరేతు చతుర్దోర్భి: పాద సింహాసనం మతమ్।
జటా మండల సంయుక్తం సదాయజ్ఞే

11. దంష్ట్రా కరాళవదనం టంకం శూలంచ దక్షిణే।
పాశం చాప్యంకుశంవామే భద్రపీఠో పరిస్థిత:॥

12. కలౌతు ద్విభుజం జ్ఞేయం జటామండల మండితమ్।
జటా మకుట సంయుక్తం కేశంబంధరహితోపివా॥

13. కృష్ణాభంవాఽథ రక్తాభం సౌమ్యనేత్రాన నాన్వితమ్।
ఆభంగం సమభంగంవా సమపాద స్థానకంతువా॥

14. భంగం చేద్దక్షిణం పాదం కుంచితం చతురంగులమ్।
అథవా దక్షిణంపాదం సుస్థితం వాథ కుంచితమ్॥

15. ఖ్యతం చండేశ నామ్నాతు స్థానకం వాసనంతువా।
ఆసనం చేత్తు వామాంఘ్రిం శాయయేదన్యత్ లంబయేత్॥

16. టంక హీనంతువా పుష్పమాల యాంజలి సంయుతమ్।
ఈశ దక్షిణపార్శ్వేతు ప్రభీతానన మేవహి॥

17. పాదావాసంతు వావృషభంస్యాత్ శ్వేత వర్ణయుక్।
ఏవం చతుర్విధం చాపి చండేశ ముభిధీయతే॥

18. కన్యసం దశతాలేన సర్వాంగం పరికల్పయేత్।
చండేశ లక్షణం ప్రోక్తం

ఇతి కాశ్యప శిల్పే చండేశ లక్షణం నామ ఏక నవతితమః పటలః॥

సమాప్తః॥

చండికేశ లక్షణము

91వ పటలము

1. ఇకవిశేషించి చండికేశ లక్షణమును చెప్పుచున్నాను. పరమేశ్వరుని రౌద్రాంశము చండికేశము అని చెప్పబడుచున్నది.

2. శివావరణములలో మొదటి ఆవరణములో కుబేర దిక్కులో చండికేశునికి స్థానము చెప్పబడినది. చండికేశునియొక్క కొలత అధము దశము తాలమగును. ఇది చండికేశ మూర్తి యగును.

3. చండికేశ మూర్తి ప్రతియుగములో విశేషము గలదై అగును. వాహనం, పేరు రంగు పీట్లలో విశేషముగలదై యుండును.

4. వీరికి కృతయుగంలో ప్రచండులని అని పేరు. వీరియొక్క రంగుతెలుపు చేతులు 16, వాహనం ఏనుగు

5. 1 శూలం 2 పరశు 3 వజ్రం 4. ఖడ్గం 5 కోశం 6. క్షురికం (చిన్నసుత్తె) 7. అభయ హస్తము 8. దండము ఈ ఆయుధములు కుడివైపున చేతిలో ఉండగలవు.

6. 1. చేటకం 2. భిండి 3. పాలం 4. పాశం 5. ఘంట 6. వరద హస్తము 7. వ్యాఘ్రహస్తము 8. శూచీ హస్తము ఈ 8 ఆయుధములు ఎడమవైపు చేతులలో వుండవలెను.

7. చండికేశమూర్తి జటామకుటము ధరించి, రుద్రాక్ష మాలలు ధరించి, ఆభరణములను ధరించి వుండవలయును. చండికేశమూర్తి త్రేతాయుగములో చాలా ఎఱని రంగుకలదై యుండును.

8. అనే పేరును విప్పివున్న జటాభారమును, చిరునవ్వుగల ముఖమును గుఱ్ఱము వాహనములో

9. కుడివైపు చేతులలో 1. శూలం 2. పాశం 3. ఖడ్గం 4. పరశు లేక 1. వరదం 2. చేటకం 3. పాశం 4. ఘంట ధరించియుండగలరు.

10. ద్వాపరయుగములో చండికేశుడు 4 చేతులతోను పసుపు రంగుతోను భయంకరమైన కోఱలు కలిగిన ముఖముతో కుడిచేతులలో టంకము శూలము, ఎడమచేతులలో పాశం అంకుశమును ధరించి భద్రపీఠముతో సుఖాసనముగా వుండగలరు.

కలియుగములో చండికేశమూర్తి రెండు చేతులు గలదై జటాముకుటము లేక కేశ బంధము ధరించి యుండగలదు.

నలుపు లేక ఎరుపు రంగుకలదై వుండును. సౌమ్యమైన నేత్రములతో సౌమ్యమైన ముఖముగలదై వుండును. ఆభంగము లేక సమభంగము లక్షణములతో సమపాద స్థానక మూర్తి యగును.

భంగము కలిగి వున్నయెడల కుడికాలు 4 అంగుళములు కుంచితమై యుండును. కుడికాలు సుస్థితముగానో కుంచితముగానో వుండును.

15. వీరికి చండికేశులు అనిపేరు. ఈమూర్తి స్థానకముగానో ఆసనముగానో వుండగలదు. ఆసనమూర్తి అయిన యెడల ఎడమకాలు పరుండజొట్టిన నట్లును కుడికాలు లంబితముగాను వుండవలయును.


16. చేతిలో టంకము లేనిమూర్తి అయిన అంజలిలో పుష్పమాలను ధరించి నట్లు, వుండవలయును పరమేశ్వరుని యొక్క కుడి ప్రక్క భయముగల ముఖభావము గలదై వుండవలయును.

17. దానికాలి వద్ద తెల్లరంగుగల వృషభము వుండవలయును. ఇట్లు 4 విధములుగా చండికేశమూర్తి చెప్పబడియున్నది.

18. చండికేశునియొక్క సకల అంగములను అధమ దశతాలములో కల్పించ వలెను. ఇట్లు చండికేశ లక్షణము చెప్పబడినది.

ఇది కాశ్యప శిల్పశాస్త్రములో చండికేశలక్షణమును 91 వ పటలము


సమాప్తము




చండికేశ్వరమూర్తి (కలియుగము)




చండి కేశ్వర (త్రేతాయుగము)




శ్రీ చండి కేశ్వర మూర్తి (ద్వాపరయుగము)




చండి కేశ్వర (కేతాయుగము)














































































































































































































































ద్వాదశభుజ షణ్ముఖ స్వామి




షడ్భుజ షణ్ముఖ స్వామి




ద్విభుజ షణ్ముఖ స్వామి



శ్రీ క్షేత్రపాలక



శ్రీ పితృదేవతలు



శ్రీ పితృదేవత

425

426

Check List

Book Number	Ashok kumar	Date	29-7-2022
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	C.I, IV, VI, VIII, 12, 24, 485		
Missing Pages	NO		
Prepared By	Prathyusha	Cutting By	Prathyusha
Scanned By	Mounika	Pages	453